

శ్రీ హంస రామ ఆశ్రమము - కాకివాయి




14-1-1998 న ఆశ్రమములో జరిగిన పంచ సహస్ర కుండీయ
ద్వాదశ రాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞపు పర్పాట్లు




స్మర్తుగామి సిద్ధక్షేత్రము





నిర్మాణంలో ఉన్న సప్తఋషుల కుటీరాలు




Printed & Published by Editor, P. Sita Ramudu, Swarnayugam,
Gayatri Building Constructions, Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. Pin-534 202

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక



సంపుటి - 1 సెప్టెంబర్ 1997 సంచిక - 8




## మనం మారితేనే
## యుగం మారుతుంది

**21వ శతాబ్ది ఉజ్వల భవిష్యత్తు**

వెల : రూ. 10/-

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | స్వర్ణయుగము | 1. |
| 2. | శ్రీరామకృష్ణ సందేశం | 2 |
| 3. | కవర్ పేజీ కథనం - సర్వాంతర్యామికి సమర్పణ (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ) | 5 |
| 4. | ప్రకృతి ఎల్లప్పుడు కరెక్టే - ( nature is always right) (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ) | 11 |
| 5. | జీవనవిద్యను నేర్పే గురువు సూర్యుడు (పండిత శ్రీరామశర్మ ఆచార్య) | 20 |
| 6. | భగవానుని అద్భుత సృష్టి మానవశరీరము (పండిత శ్రీరామశర్మ ఆచార్య) | 23 |
| 7. | ఆరోగ్యానికి సర్వశ్రేష్ఠ మార్గము (పండిత శ్రీరామశర్మ ఆచార్య) | 26 |
| 8. | ప్రాణాంతక వ్యసనములు - సినిమా - అశ్లీల సాహిత్యము - వ్యభిచారము (పండిత శ్రీరామశర్మ ఆచార్య) | 29 |
| 9. | ప్రజ్ఞా పురాణం (పండిత శ్రీరామశర్మ ఆచార్య) | 33 |



From :- ☏ 231755.
P. SITA RAMUDU,
8-3-5, R.T.C. Depot Back Road,
BHIMAVAR 534 203


**స్వర్ణయుగము చందా**
6 నెలలు - 60-00
సంవత్సరము - 120-00
(పోస్టు ఖర్చులతో కలిపి)

ఎమ్.ఒ. లేదా డి.డి. ద్వారా
~~పి. సీతారాముడు, ఎడిటర్, స్వర్ణయుగము,~~
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202 ప॥గో॥జిల్లా



# స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారములు,

కేవలము 12 మంది చందాదారులతో సైక్లోస్టైయిల్ చేయించిన 100 ప్రతులతో గత ఫిబ్రవరి నెలలో శ్రీరామకృష్ణ పరమహంస జన్మదినమునాడు ప్రారంభమయిన ఈ పత్రిక ఇప్పటికి 162 మంది చందాదారులతో ఈ స్వరూపాన్ని సంతరించుకోవటానికి కారణము గురువులయొక్క అనుగ్రహమే కాకుండా మీ యొక్క ఆదర ప్రోత్సాహములు కూడా. ఈ రోజులలో మంచికి సహాయపడేవాళ్ళు లేరని చాలా మంది అంటూ ఉంటారు. కాని మన 'స్వర్ణయుగము' విషయములో ఆ అభిప్రాయము తప్పని నిరూపించబడుతోంది. ఈ సందర్భంగా స్వర్ణయుగము పత్రికను ప్రారంభించటంలో గల ఉద్దేశ్యాన్ని ఈ పత్రికకు అప్పజెప్పబడిన బాధ్యతను మీతో చర్చించాలని ఉంది.

ఈ పత్రికయొక్క ప్రధానమైన ఉద్దేశ్యం ఏమిటి అంటే 'ఒక స్వర్ణయుగము రాబోతోంది అనేటటువంటి భావనని కలగజేయటం'. ఇప్పటికే స్వర్ణయుగ వాతావరణం ఏర్పడింది. 2000వ సం॥ తర్వాత దాన్ని స్పష్టంగా చూడగలము అని చెబుతున్నారు. మరి దీనిని గుర్తింపచేయటం ఎలా అన్నదే పత్రిక ముందు ఉన్న ప్రశ్న.

ఈ శతాబ్దంలో (యుగసంధి కాలంలో) మిగిలిఉన్న ఈ 2 సం॥ 3 నెలల కాలము మానవజాతి మనుగడకే అత్యంత సంక్షోభ సమయమని అనేక మంది గురువులు, మహాత్ములు, భవిష్యవేత్తలు చెప్తున్నారు. మరి ఈ సంక్షోభపరిస్థితిని మనం గుర్తించామా అంటే లేదనే చెప్పుకోవాలేమో! ఇది గుర్తించాలంటే ప్రస్తుతము ఏర్పడుతున్న ఈ సంక్షోభానికి గల కారణాలను, ఈ పరిస్థితి నుండి మానవజాతిని గట్టెంక్కించటానికి మరియు పృథ్విపై స్వర్గీయ వాతావరణాన్ని నిర్మించటానికి గత 5,000 సంవత్సరాలుగ అనేక మంది గురువులు, మహాత్ములు చేస్తున్నటువంటి ప్రయిత్నాలను మనం అర్థం చేసుకోవాల్సి ఉంది. విశ్వమానవుని యొక్క ఏ ఆలోచనా విధానం వల్ల అతను సంక్షోభంలో చిక్కుకున్నాడు, ఏ విధానాలవల్ల అతను తన ఆలోచనా విధానాన్ని మార్చుకుని దేవమానవుడుగా మారగలడు, ఇందుకు భారతదేశం ఏవిధంగా జగద్గురు పాత్రను పోషించబోతోంది అనే విషయాల్ని కూడా మనం అర్థం చేసుకోవాల్సి ఉంది. ఇవి మనకు అర్థం కానట్లయితే 'స్వర్ణయుగము' రాబోతోంది అనే అవగాహన కలగడం కష్టమే. కాబట్టి ఈ దిశలో మనం ఆలోచిద్దాం.

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యగారి రచనలలోను, మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సందేశాలలోను, ప్రసంగాలలోను పై విషయాల్ని అర్థం చేసుకోవటానికి అవసరమైన వివరణ మనకు లభిస్తుంది. కాబట్టి వాటిని అందరకు అందించటానికి ప్రయత్నం చేద్దాము. ప్రస్తుతము ఉన్న పరిస్థితులలో 'స్వర్ణయుగము' రాబోతోంది అనే భావన అందరిలో కలిగించాలంటే అందుకు ఏ స్థాయిలో ప్రయత్నం జరగాలో గుర్తించే ఉంటారు. కాబట్టి ఈ ప్రయత్నములో మనందరము చేతులు కలిపి కలసిమెలసి ముందుకు వెళతాము. మహాకాలుని ద్వారా జరుగుతున్న ఈ యుగపరివర్తన ప్రక్రియలో మనము కూడా భాగస్వామ్యము వహించి, భరతమాతను జగద్గురు పీఠం పై అధిష్టింపచేయటంలో మనము కూడా పాలుపంచుకున్నామనే తృప్తిని పొందుదాము. అందుకు అవసరమైన ప్రేరణ, శక్తిసామర్థ్యాలను ఆ భగవంతుడు, గురుసత్తా మనకు అనుగ్రహించాలని కోరుకుందాము.

**జై మహాకాల్ - జై జై మహాకాల్**

# శ్రీరామకృష్ణ సందేశం

50, సుకృతవిల్లా
వేణుగోపాల నగర్
గుంటూరు - 522 004
తేది 21-8-97, 7-10 P.M

ప్రియమైన సహోదర సాధకులారా!

ప్రపంచంలో ఈ భూమిపైకి ఆవిర్భవించిన చాలా మంది తమ అస్థిత్వం లేదా మనుగడ దేని కొరకు అన్న విషయాన్ని పరిగణించకుండానే అంతరిస్తూ వుంటారు.

ఋషులు, యోగులు, మునులు, దైవజ్ఞులు మరియు దివ్య పురుషులు, 1997-2000 సంవత్సరాల మధ్యకాలము యొక్క సంక్షోభ ప్రాధాన్యాన్ని ముక్త కంఠంతో నొక్కి వక్కాణించటంలో ఏనాడు కూడా అలసిపోరు. మనలో చాలా మందిమి తమ జీవితాలనూ, పరిస్థితులనూ చక్కపెట్టడానికీ, భూమిని పవిత్ర గ్రహంగా రూపొందించడానికి తమ జీవితాలను నిబద్ధం చేస్తామనీ, దానికి కట్టుబడి వుంటామనే వాగ్దానాన్ని మన వ్యక్తిగత గురువులకు చేసి, ఈ భూమిపైకి అవతరించాము.

మనం అనంత కాలవాహినిలో ఒక భౌతిక శరీరంలో వుండవలసిన ఆవశ్యకత కొసమని ఇద్దరు జీవిత భాగస్వాములను మన తల్లిదండ్రులుగా ఎన్నుకున్నామే తప్ప- వారు మన ధ్యేయానికి సరిపోయిన వారనో లేదా సమర్థులయిన వారనో కాదు.

మనం నిర్దేశింపబడిన తల్లిదండ్రులకు జన్మించాము. సహజంగా మనతోపాటు ఒకే గర్భం నుంచి జన్మించినవారు (తోబుట్టువులు) మనకు రక్త బంధువులవుతారు. వారు మన దృష్టిని తమవైపు మళ్లించుకుంటారు. కాని మనం ఈ భూమిపైన మన అస్థిత్వాన్ని ఎవరి కోసం కల్గివున్నామో ఆ గురువుకి తప్ప ఈ ప్రపంచంలో మరెవరికీ మనకాలం మీదగాని, ధనం మీదకాని, మన శక్తి సామర్థ్యాల మీద కాని హక్కు లేదనే విషయాన్ని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

కాని కుటుంబ మరియు సామాజిక నిర్మాణంలోకి త్రోయబడటం వలన మనం మన జీవితాలలో కర్మ ప్రతీకలను నెలకొల్పడానికి నిస్సహాయ ప్రయత్నం చేస్తున్నాం. సహజంగా మనం అసాధ్యమైన దానికోసం ప్రయత్నం చేస్తున్నాం. అయ్యో ! ఇది ఎంత దురదృష్టకరం.

కాబట్టి నేను చివరిసారిగా హెచ్చరిస్తున్నాను. ఇది నేనిస్తున్న తుది హెచ్చరిక, మరియు సందేశం. మీరు మీ బంధుత్వాలను, సౌకర్యాలను, అవసరాలను, వ్యక్తిగత సమస్యలను విస్మరించి మీ భౌతిక, మానసిక, ఆత్మిక శక్తితో కార్యాచరణలోకి దూకి మహాకాలుడు నిర్దేశించిన సాధనాకార్యక్రమాలను స్వీకరించండని మరల పునరుద్ఘాటిస్తున్నాను. ఆ మహాకాలుని ఆత్మస్వరూపులే సప్తఋషులు. ( సూర్యుని సప్తకిరణాలు)

మీకు ఎలాంటి భౌతిక, మానసిక, సాంఘిక సమస్యలున్నప్పటికీ. ఓ ప్రియమైన స్నేహితులారా! ఈ క్రింది చెప్పబడిన కార్యక్రమాలను వెను వెంటనే ప్రారంభించమని నేను హృదయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

1. మీ కాళ్ల మీద మీరు నిలబడి సంపాదించుకోవడానికి ప్రయత్నించండి. కుటుంబానికిగాని, సమాజానికిగాని పరాన్నభుక్కులులా తయారు కాకండి. సంపాదనలో చట్టబద్ధమైన మార్గాలను అనుసరించండి. కానీ గురువుల యొక్క ఆజ్ఞాలను నెరవేర్చటం కొరకే ఈ శరీరపోషణ, దాని కొరకు సంపాదన అనే విషయాన్ని విస్మరించకండి. ఏ రకమైన ఉద్రేకాలకు లోను కాకూడదు. అవి మీ యొక్క గమ్యాన్ని దెబ్బతీయకూడదు.



2. "ప్రతి దినము పునర్జన్మే, ప్రతి రాత్రీ ఒక మరణమే" అన్న గురువులయొక్క సూక్తిని గుర్తుంచుకోండి. ఈ భూమి మీదకు మనం ఎందుకు జన్మ ఎత్తామో, దాని మహోన్నత ఆశయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రతిదినం మీరు చేస్తున్న కార్యక్రమాలను సమీక్షించండి.మరియు బేరీజు వేసుకోండి. మరుసటి రోజు ఉదయాన్నే మీరు నిద్ర లేచినపుడు ఆ రోజు చేయవలసిన కార్యక్రమాల గూర్చి ఆలోచించండి. వాటికి సంబంధించిన వివరాలన్నీ నేను మీకు వ్రాత పూర్వకంగాను, సంభాషణల ద్వారా చాలాసార్లు తెలియ జేసి వున్నాను, అవసరమొచ్చినప్పుడు వివరాలు కావాలంటే వాటిని సంప్రదించండి.

3. మీకెన్ని వ్యక్తిగతమైన ఇబ్బందులున్నా, పరిస్థితులు బాగాలేకున్నా, కనీసం 6 గంటలపాటు నియంత్రింపబడిన సాధనలను కొనసాగించండి. ఏ రకమైన సాధన మీరు ఏ విధంగా స్వీకరిస్తారో అది మీ వ్యక్తిగతమైన ఎంపిక మీద ఆధారపడి వుంటుంది.

4. మీరందరూ బృందంగా సాధనా కార్యక్రమాలు కొనసాగించమని మాటిమాటికి నేను సలహాలిస్తూనే ఉన్నాను. కానీ, దురదృష్టం - బృందాలు ఏర్పడటానికి బదులు అవి చెదిరి పోవడాన్ని గమనించాను. ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోండి! బృంద నిర్మాణమనేది ప్రేమ యొక్క ఫలితమే గాని అహంకారం వల్ల కాదు. మీలో ఒక్కొక్కరు 108 మంది సాధకులుతో కూడిన ఒక బృందంగా ఏర్పడగలిగితే నేనెంతో సంతోషిస్తాను. కాని ఈ సాధకులందూ తమ ప్రాణాలను సహితము, అర్పణ చేయగలిగిన స్థితిలో వుండాలి. ఈ కరపత్రాన్ని చదువుతున్న ఓ మిత్రమా ! ఆ గమ్యాన్ని ఒక మాసంలో సాధించగలవా? ఆలోచించు !

5. ఆధ్యాత్మికత అనేది జీవితంలో ఆచరించవలసిన విషయమని మాటిమాటికి నేను చెబుతూనే ఉన్నాను. ఆధ్యాత్మికత నీ జీవితంలో ఉద్దీపనం చెందుగాక ! సూర్యుడు (గాయత్రి ) చంద్రుడు (షోడశి ) రెంటి కలయిక వల్ల అగ్ని విద్య (యజ్ఞ విద్య లేక ధుని ) సంప్రాప్తిస్తుంది.

భౌతికవాంఛలను, అహంకారాన్ని మరచిపోయి లేక ప్రక్కకు నెట్టి ఈ సవాలును స్వీకరించండి. మన పాత్రలను సరిగ్గా నిర్వహించినా నిర్వహించకపోయినా భారతదేశం గురుపీఠాన్ని అధిష్టించి తీరుతుంది. అయినా భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని పునరుద్ధరించటంకోసం అశ్రునయనాలతో మిమ్ములను వేడుకుంటున్న ఋషుల యొక్క ముఖారవిందాలను పరికించండి.

రండి ! మీ హృదయాలను, ఆత్మలను అనుసంధించి ప్రార్థించండి. చేయి చేయి కలపండి. మీ ప్రార్థన ఆచరణకు స్పష్టమైన ప్రకటన కావాలని నేను గాఢంగా హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను.

- మీ శ్రీరామకృష్ణ

9-9-97.

# శ్రీరామకృష్ణ సందేశము - 2

విజయవాడ,
కెనరా టవర్స్, ప్లాట్ నెం. 33,
26-7-97, 7-45 P.M.

మహాకాలుని ప్రియ పుత్రికా, పుత్రులకు,

గత సంవత్సరంలో మొదలెట్టిన దేవమాత గౌతమి ట్రస్టు ఆధ్వర్యంలో సకల సమర్థ సద్గురువాణి విశ్వ విద్యాలయము యొక్క మొదటి సంవత్సరము కోర్సు పూర్తి అయినది. కాకువాయిలో స్మర్తుగామి సిద్ధక్షేత్రం, శ్రీ హంస రామ ఆశ్రమము స్థాపించబడ్డాయి. అన్నపూర్ణాలయము త్వరితగతితో నిర్మిత మవుచున్నది.

ఇన్ని కార్యక్రమాల హడావుడిలో, సహస్రకుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్రపాద యజ్ఞ పరంపరలలో మన ఉద్దేశ్యాన్ని మరువకూడదు. పూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య మరియు గురుసత్తా కోరిక లక్షా 25 వేలమంది వ్యక్తులు గల అధ్యాత్మిక ఆత్మాహుతి దళం తయారుచేయుట. దీనిలో భాగంగా మనము ఏర్పరచిన ప్రతిజ్ఞా శిబిరాలు దానిలోపాలుపంచుకున్నవాళ్ళు తమ ఉత్సాహాన్ని, వేడిని కోల్పోతున్నారా అనిపిస్తొంది. నిత్యము ప్రతిజ్ఞా పత్రాలు చదువుకుంటూ మీయొక్క సర్వస్వాన్ని కాలపురుషుని చరణాలకు సమర్పించే సాహసాన్ని అభివృద్ధి చేసుకోండి. అంతేకాక నెలకి ఒకసారి అయిన ఇదివరకుఇచ్చిన నియమాలను పాటిస్తూ కొత్త కొత్త ప్రతిజ్ఞా శిబిరాలను ఏర్పరచుకుంటు పై గురుపూర్ణిమకు కనీసము 5 వేల మంది ఇళ్ళల్లో ఈ ప్రతిజ్ఞ తీసుకున్న వ్యక్తులను తయారుచేసే బాధ్యత మీమీద పెడుతున్నాను. ఇక స్థాపించబోయే అనుగ్రహ పీఠాలు ఇళ్ళల్లో కాకుండా ఒక ఆదర్శమైన దేవాలయాలుగా రూపొదించగలిగే స్థలాలలో మాత్రమే పెడతాను. దానికి కావలసిన నియమావళి స్థల వైశాల్యము త్వరలోనే మీకు అందజేస్తాను.

సకల సమర్థ సద్గురువాణి విశ్వవిద్యాలయము యొక్క రెండవ సంవత్సరపు కోర్సు భారతదేశంలో ప్రపంచానికి మొత్తము శక్తినిచ్చే శ్రీచక్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైల స్థలానికి పునః ప్రాణప్రతిష్ఠ చేయటం. దీనికొరకు రాగి రేకులమీద గీతలు గీసుకొని చేసే శ్రీచక్ర ఉపాసకులు కాక, మన ప్రాచీన ఋషులు, తరువాత ఆదిశంకరా చార్యులు దిగ్బంధనము చేసిన శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని తిరిగి ప్రాణవంతము చేయవలసిన బాధ్యత ఈ రెండవ సంవత్సర పాఠ్యాంశమును స్వీకరించే జాగృత ఆత్మలమీద ఉన్నది. ఈశ్వరీయ శక్తి రాగిరేకుల మీద, విగ్రహాలలోను ఉండదు అన్న సత్యాని మరువకూడదు. జగద్గురు పీఠము వహించబోయే భారతమాత యొక్క అతి పవిత్ర పుణ్యక్షేత్రాలలో, మన ఆంధ్రులకే గర్వకారణమైన శ్రీశైల పుణ్య క్షేత్రాన్ని, శ్రీచక్ర సిద్ధ పీఠముగా జాగృతము చేయవలసిన బాధ్యత. దీనిని అర్థము చేసుకున్న వ్యక్తులమీద ఆధారపడి ఉంటుంది. ఈ బృహత్ కార్యానికి ఒకవైపు జనశక్తి, రెండవవైపు ఆధ్యాత్మికశక్తి చాలా అవసరమవుతాయి.

దీనికి మొదటి ప్రయత్నముగా శ్రీశైలానికి తూర్పు ద్వారమైన త్రిపురాంతక పుణ్యక్షేత్రము నుంచి బయలుదేరి గురుపూర్ణిమకు సుమారు 5 వేల మందితో గురుచరణాలకు నివాళులు అర్పించి జ్యోతిర్లింగము, శక్తి పీఠము కలసి ఉన్నటువంటి శివ-శక్తి క్షేత్రమైన మల్లికార్జునభ్రమరాంబికలను దర్శించి చంద్రకళలో పాడ్యమి యొక్క "కామేశ్వరి-నిత్య"లో చాలా తక్కువ మందికి తెలిసిన అతి కష్ట సాధ్యమైన స్థలములో ఉన్న ఇష్టకామేశ్వరిదేవి దర్శనము చేసుకొనుట జరిగినది. ఇదే కార్యక్రమాన్ని పశ్చిమ ద్వారమైన ఆలంపూరు, ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వరము, దక్షిణ ద్వారమైన (సిద్ధవటము)లో చేయవలసి ఉన్నది. అంతేకాక తూర్పు ద్వారమైన త్రిపురాంతకాన్ని ఒక ప్రసిద్ధ సిద్ధ క్షేత్రముగా మలచుటకు కావలసిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని నిర్మించటానికి మొదటి ప్రయత్నముగా ఒక త్రిరాత్రి సాధన ఆగష్టు 7 రాత్రి నుంచి 10 మధ్యాహ్నం వరకు జరపటానికి ప్రయత్నాలు జరుగుచున్నాయి. ఇలాంటి కార్యక్రమాలే ప్రతినెల ప్రతి పౌర్ణిమకి 4 ద్వారాలలో జరుగుచూ శ్రీశైలానికి భవిష్యత్తులో ఉండబోయే అత్యద్భుతమైన ప్రాభవానికి మన అందరి సమిష్టి కృషి శ్రీ చక్ర సాధన అనే పేరుతో మీకు అందిస్తున్న సకల సమర్థ సద్గురువాణి యొక్క రెండవ సంవత్సర కార్యక్రమము.

పైన ఇచ్చినది ద్వితీయ సంవత్సరము యొక్క ప్రాక్టికల్స్ మాత్రమే. సిద్ధాంతపరమైన, వ్యక్తిగత సాధనలు కొంచెము క్లిష్టంగా ఉన్నప్పటికి మీరందరూ మాత్రమే కాక ఇంకా చాలామందిని ఈ సాధన చేయమని ప్రేరణ యిస్తారని ఆశిస్తున్నాను. వీటి వివరాలు శ్రావణ పౌర్ణమి నాటికి మీకు అందజేస్తాను. ఈ లోగా మొదటి సంవత్సరపు పాఠ్యాంశములో మీరు వదలి వేసిన, మీరు చేయని కార్యక్రమాలేమైన ఉంటే వాటిని త్వరగా నేర్చుకోమని కోరుతున్నాను. ఈ బృహత్తర కార్యక్రమాలలో త్రికరణశుద్ధిగా సహాయ సహకారాలను నిరంతరము గురుసత్తాకు లభిస్తాయని ఆశిస్తూ, ఇంతటి సదవకాశాన్ని మీరు వదులుకోరని ఆశిస్తూ,

**- మీ శ్రీరామకృష్ణ**



# కవరు పేజీ కథనం

# సర్వాంతర్యామికి సమర్పణ

( కాకివాయిలోని శ్రీహంస రామ ఆశ్రమములో శక్తినవరాత్రులలో జరిగిన 'గురు సత్తా విశేష అనుగ్రహాభిషేక సాధనా శిబిరము'లో 19-10-96న మాష్టారి ద్వారా యివ్వబడిన ఈ సాధనా వివరణ ఒక విధంగా ఈ సంచిక కవరుపేజీ కథనంగా కూడ భావించవచ్చునేమో! శ్వాస అనగానే ఈ మధ్య కాలంలో ఈ రంగంలో నిష్ణాతులైన హంసయోగ అనుగ్రహకారకులైన లాహిరీ మహాశయ గుర్తుకు వస్తారు. లాహిరీ మహాశయ ద్వారా ప్రపంచానికి తిరిగి ఈ యోగాన్ని అందించిన బాబాజీయే పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యాగారి మార్గదర్శకులైన దాదా గురువులు (సర్వేశ్వరానందజీ) కూడా. శ్రీరామకృష్ణ పరమహంస, శారదా మాత తిరిగి శ్రీరామశర్మ ఆచార్యా, మాతా భగవతీదేవిలుగా అవతరించి ఒక ప్రధానమైన భూమికను నిర్వర్తించి యుగపరివర్తనకు కావలసిన వాతావరణాన్ని నిర్మాణం చేశారు. శ్రీరామకృష్ణ పరమహంస శరీరం విడిచిపెట్టిన తర్వాత ఆయన యొక్క కార్యక్రమాలను కూడ తన చేతిలోకి తీసుకున్న షిర్డిసాయి (సత్యసాయి) ఈ గురుతత్వాన్ని ఎంత వేగంగా ఇంటింటికి తీసుకుని వెళుతున్నారో మనం గమనించవచ్చు. గురువుల మధ్య ఉండే ఈ సంబంధాలను మనం అర్థం చేసుకోగలిగితే మనకున్న స్థూలశరీరధారి గురువుకి సంబంధించిన అపోహలు తొలగించుకుని ఆ అంతర్యామిత్వాన్ని పట్టుకోగలుగుతామేమో!

**సాధనా విధానము :** కూర్చుని నడుము, మెడ నిటారుగా పెట్టుకొని ఊపిరితిత్తులలోని గాలిని పూర్తిగా బయటకు విడుస్తూ, నాభి వెన్నుపూసకు తగిలేంతగా కడుపును లోపలికి తీసుకెళ్ళాలి (stumuck in). తర్వాత శ్వాసను నెమ్మదిగా, సహజంగా ఊపిరితిత్తుల నిండా తీసుకుంటూ, వదులుతూ మిగతావి మాష్టారు యిస్తున్న సూచనలు పాటిస్తూ చేయాలి.)

శ్వాసని, స్టమక్ ఇన్ లోపలి పెట్టుకోండి. మీరు పీలుస్తున్న ప్రతీ శ్వాసలో ఆ గురువు ఉండాలి. అంతర్ బహిశ్చ లోపల, బయట అన్ని చోట్లా గూడ, సర్వత్రా గూడ, పురుష సూక్తం చెప్తొంది అది. కాని ఎవడు ఏం సూక్తం చెప్పినా అర్థం ఇదే. మీ శ్వాస ద్వారా గురువుని లోపలికి వెళ్లనివ్వండి. మీ శ్వాస ద్వారా గురువుని బయటకి రానివ్వండి. బయటకి రానిస్తూ మీ బాహ్య జీవితంలో మీ బాధ్యతలు, మీకు కావలసిన కోరికల ప్రకారం జీవించటానికి ప్రయత్నం చేయండి. జరుగుతే ఓ.కె., జరగలేదు ఓ.కె. దీనికి ఓ.కే.యే దానికి ఓ.కే.యే అది, ఆ మానసిక స్థితిని అర్థం చేసుకోండి. ఏ ఆలోచన లేకుండా ఒక కర్రపుల్లలాగ, ఒక రాయిముక్కలాగ కూర్చోకండి.

నిత్య జీవితంలో మీకు ఎలా నచ్చితే అలా జీవించండి. జీవించేటప్పుడు గురువుకు చెప్పుకోండి. నేను జీవిస్తున్నాను ఇలా. నీకు ఇష్టం లేకపోతే ఆపేయ్. నువ్వు ఆపేస్తే ఆగిపోతాను. అది ఏదైనా కావచ్చు. అప్పుడు మీరు Nature says అనొచ్చు. కాని నాకు పులిహోరవేస్తూ ఉంటే తింటాను, కాని స్వీటు వేస్తే నేను తినను, డయాబెటిస్ ఉంది నాకు అని మీరే నిర్ణయించుకుంటే గురువుల దగ్గరికి వెళ్ళకండి. గురువు చెప్పినట్టు ఏది కనిపిస్తే అదే నేను తింటాను, దాని వల్ల నాకేమి అవదు అనే నమ్మకముంటే, ఈ దత్త సాంప్రదాయంలో జరిగేది అదే, ఏది అపథ్యమో ఏది తినకూడదో అదే తినమంటాడు గురువు. రోగం నయమైపోతుంది, మీరు చదివుంటారు కదా కథలు, అందుకనే నేను రిపీట్ చేయటంలే. కాని దాన్ని మీరు గుర్తించటం లేదది. అది చదివి మీరు ఊరుకుంటున్నారు తప్ప, మీరు కూడ ఆ విధంగా జీవించాలని. 'ఇప్పుడు మాకు నచ్చింది మాష్టారు. ఇది ముందే చెప్పుంటే నేను ఎంతో బాగా తినేసుండేవాడిని. డయాబెటిస్ అని తినలేదు' మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి, అది మీ కోరిక. గురువు తినమంటే తినాలి. మీకిష్టమై తినకూడదు. జాగ్రత్తగా ఉండండక్కడ. మీరు నియమాన్ని పాటించాల్సిందే. స్ట్రిక్టుగా. కాని గురువు అది తినమంటే ఇంక ముందు వెనుక ఆలోచించాల్సినటువంటి పనిలేదు.

షిర్డిసాయి చరిత్రలో ఒక భక్తుడు ఉల్లిపాయ తినేవాడు కాదు. ఆయన, షిర్డిసాయి కూర్చునున్నారు. ఉల్లిపాయ తినమన్నాడాయన, తినేశాడు. షిర్డిసాయి తిన్నాడు, తనూ తిన్నాడు. ఇద్దరూ కలిసి ఉల్లిపాయలు, ఉత్త ఉల్లిపాయలు ఎలా తిన్నారో వాళ్లు, కాని తిన్నారు వాళ్ళు. తిన్న తర్వాత మిగతా వాళ్లు మెల్లి మెల్లిగా భక్తులు జేరటం

మొదలెడితే, షిర్డిసాయి బాబా వాడ్ని వెక్కిరించటం మొదలెట్టాడు. ఏడిపించటమే యాక్చువల్‌గా, వీడు ఉల్లిపాయలు తిన్నాడు. మాట్లాడుతుంటే వీడు ఉల్లిపాయ తిన్నాడు. వీడు మహాభక్తుట్ట, వీడు ఉల్లిపాయ తిన్నాడు. తినకూడదు అని చెప్తూ ఉంటాడు. వీడికి కళ్ళమ్మట నీళ్ళొచ్చేసి "ఛ, అలా ఏం కాదు, నేను బాబా తినమంటే తిన్నాను. నేనేనా ఏంటి బాబా కూడా తిన్నాడు" అని ఆయన మీద విరుచుకు పడ్డాడు. నేను తినలేదనేశాడు బాబా, ఠట్ తిన్నాడు కాదు అంటే "అవుతే సరే నేను కక్కిచూపిస్తాను" అన్నాడు. అని కక్కుతాడు. కక్కగానే అందులో ఉల్లిపాయలేం లెవక్కడ. కానీ వీడున్నాడే, వాడు ఆ కక్కిన ఉచ్ఛిష్టాన్ని తినేస్తాడు, ఆపుతున్నాగూడా.

ఇలాంటి కథలు గురు చరిత్రలో చాలా వస్తాయి. మీరు చేయకండి ఇలాంటి పనులేవీని. ఆ స్థాయి గురువు వచ్చినపుడు చేద్దురుగాని. కాని ఆ కథలోని అంతరార్ధాన్ని చూడండి. మన వీరబ్రహ్మంగారి చరిత్రలో గూడ, దారిలో నడుస్తూంటారు వీరబ్రహ్మంగారు, ఆయన శిష్యులు - ఆయన శిష్యుని పేరేంటి సిద్దప్పకదా! సిద్దయ్యేగా. దారిలో ఒక కుక్క యొక్క మలం పడుంటుందక్కడ. ఇతను అంటే వీరబ్రహ్మం గారికి చాలా ఇష్టం. సహజంగా ప్రతీ చోటా ఉండే గందరగోళమే అది, గురువు అంటే  ఇష్టం ఉంటుందిగాని, శిష్యుల్లో ఒకళ్ళ కంటే ఒకళ్లకు పడదు. అంచేత ఏం చేశారు, ఎలాగో అలాగ  ఈ సిద్దయ్య గార్ని గెంటాలి. ఏదో ఒకటి. ఇది ఈయనకి తెల్సింది, వీరబ్రహ్మంగారికి కూడ. అందరు శిష్యులు వెళుతూ వుంటారు. వెళుతూ ఉంటే, ఆగిపోతాడు ఆయన. అక్కడ కుక్క అక్కడే మలవిసర్జన చేసింతర్వాత వెళ్ళిపోతే అది తినండంటాడు. ఒక శిష్యుడూ ముందుకు రాడు, తెలివైన శిష్యుడు. మూర్ఖుడైనటువంటి శిష్యుడున్నాడు, సిద్దయ్య తింటాని క్యూర్చుంటాడు. తింటాని క్యూర్చుని నోట్లో పెట్టుకోబోతే ఏముందక్కడ, అంతా స్వీటే. ఏమి లేదక్కడ, అప్పుడు వీళ్ళనుకున్నారు, ఓరేయ్ నాకిది ముందే తెలుసుంటే నేను చేసుండేవాడిని అని.

ఇదంతా ఎందుకు చెప్తున్నాను అంటే, ఆ పిచ్చి పనులు చేయమని కాదు, సమర్పణ అంటే ఇది అని. గురువు యొక్క వాక్కు, సమర్పణ ఈ స్థాయిలో ఉంటేనే ఈ మేజిక్కులన్నీ జరుగుతాయి. ఆ స్థాయి సమర్పణ లేకుండా నా జీవితంలో ఏది మేజిక్కులు అంటే ఏ మేజిక్కు జరుగదు. స్టమక్ ఇన్, ఆ శ్వాస పీల్చుకుంటున్నప్పుడు, సర్వాంతర్యామి అయినటువంటి ఆ గురువును బయట వెతకక్కరలేదు మీరు. బయట లేడసలు ఆ గురువు. ప్రతీ గురువు చెప్పేదేంటి అంటే, ఈ 5 1/2 అడుగుల శరీరంలో ఉన్నటువంటి వ్యక్తిని చూడకండి మీరు. సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఏ శక్తి అవుతే ఉన్నదో ఆ శక్తిని చూడండి మీరు. కొన్ని కారణాల వల్ల, మానవజాతి అదృష్టం వల్ల కొంతమంది వ్యక్తుల శరీరము ద్వారా ఆ సర్వాంతర్యామిత్వము బహిర్గతమవుతుంది. వాడు లేకపోతే ఇంకొక్కళ్ళ ద్వారా బహిర్గతమవుతుంది. ఆ సర్వసమర్థమైనటువంటి శక్తికి ఫలానా శరీరమే కావాలని ఏం లేదు.

రామకృష్ణ పరమహంస చరిత్రలోనే ఇది కూడా నిరూపిస్తాడు. చదవం మనం ఈ కథలు ఆ యాంగిల్లో. వివేకానందగారు, రామకృష్ణ పరమహంస గారికి కేన్సరొచ్చింది. చావు బతుకుల మధ్య ఉన్నాడు. ఇవాళో రేపో పరిస్థితి అది. ఈయనెప్పుడూ టెస్టే గురువుని. ఏంటక్కడ, ఈయన నిజంగా గురువవుతే, ఒక ప్రక్క గురువంటూ ఏమంటున్నాడు "ఈయన నిజంగా గురువవుతే తన శక్తిని ఈయన నిరూపించు కోవాలి", నీరసంగా అప్పటికే రెండు, మూడు నెల్లపట్టి ద్రవాహారం తప్పఏమీ లేదు ఆయనకి. అప్పటికి అయిదారు రోజుల నుంచి ఆ ఆహారం కూడా ఇమట్టం లేదు. అప్పుడు వివేకానంద ఆయనకి సేవ చేస్తూ మనసులో అనుకుంటాడు. అంత నీరసంలో ఉన్నటువంటి ఆయన గబుక్కున లేచి కూర్చుని అంటాడు "ఏదవుతే  రాముడో, ఏదవుతే కృష్ణుడో అదే ఇది" ఏంటి అదే ఇది అని, ఆ నీరసంగా పడి ఉన్న శరీరమా? కాదు కదా! ఏంటి అదే ఇది, ఆ చేతనత్వము, ఆ జ్ఞానము.

చివర్రోజు ఇంక వెళ్ళిపోతాడు అన్నటువంటి రోజుకి ఒకరోజు ముందు. వివేకానంద, రామకృష్ణ పరమహంస తిండిలేని బాధ, అందులో రామకృష్ణ పరమహంసకి తిండి మీద విపరీతమైన వ్యామోహం. శారదా మాతకి అదొక్కటే కోపం. ఈయనెప్పుడు ఏదో ఒకటి అనేవాడు " అదిచేయలేదు, నువ్వు ఇది చేయలేదు, అది చేయలేదు, ఈ వంట బాగోలేదు, ఆ వంట బాగోలేదు, ఇది ఇవాళ రుచిగా వండలేదు. ఇవాళ అది వండలేదు" అని ఎప్పుడు అనేవాడు, పదిమంది ఉన్నప్పుడు. ఎప్పుడు ప్రాబ్లెమ్, ఎప్పుడు మనిషికి అహంకారం వల్ల ఎలా వస్తోంది అంటే, ఒక్కళ్ళు ఉన్నప్పుడు తిట్టినా పర్వాలే. చితక్కొట్టేయొచ్చు, విరగొట్టేసినా పర్వాలే. పదిమంది ముందు మాత్రం నువ్వు చాలా గొప్పవాళ్ళు అనాలి. ఈయనకి, పాపం అమాయకుడు కదా! తెలిదా విషయం ఈయనకి, అలా తిట్టకూడదు భార్యని



అని. తిట్టేవాడు "ఇదిగో నువ్వు అది బాగా చేయలేదు, ఇది బాగా చేయలేదు"' మరి ఈవిడ నచ్చచెప్పాలి ఆయనకి. మీరు ఇలా నన్ను తిడితే బాగోలేదు అంటే బాగుండదు కదా! ఆ కాలపు భార్య. అంచేత ఆయనతో చెప్పిందట, మీరు చాలా గొప్పగురువులు, మీరు వీతరాగులు, మీరు పూర్తి వైరాగ్య సంపన్నులు అని అందరూ అనుకుంటున్నారు నాథా, మొగుడా అందో, ఏదో అనుంటుంది. నువ్వు ఇలా అందరు ముందు ఇది కావాలి, ఇది కావాలి, అది కావాలి అంటున్నావు నువ్వు బాగుండదు చూసేవాళ్ళకి అంది.

రామకృష్ణ పరమహంస అంటాడప్పుడు "'ఏ రోజు అవుతే నేను నిన్ను ఏవీ కావాలి అని అడగనో, గుర్తుంచుకో అప్పటికి మూడు రోజులలో నేను చచ్చిపోతాను. ఈ శరీరాన్ని నిలబెట్టుకోవటానికి అది ఒక్కటే వంక ఉంది నాకు. ఏవిధమైనటువంటి కోరికలు నాకు లేవు ప్రపంచంలో. కాని ప్రపంచంలో నిలదొక్కుకోవటానికి ఒక వెయిట్ కావాలి. ఒక బరువు కావాలి. ఆ బరువు కోసమని నేను ఈ తిండిని నేను నా వీక్ పాయింట్‌గా పెట్టుకున్నాన్నేను. ఆ వీక్ పాయింట్ ఉన్నంతవరకు కూడ నా శరీరం ఉంటుంది.  ఏ రోజు అవుతే నేను నిన్ను తిండి గురించి సాధించటం మానేస్తానో,  అప్పట్నుంచి మూడో రోజు నేను చచ్చిపోతాను " అన్నాడు. ఇది వివేకానందక్కూడా తెలుసు. ఇప్పుడు నేను చెప్పబోయేటటువంటి సంఘటన ఆయన తిండి అడగటం మానేసిన రెండోరోజు అవుతుంది. తెలిసిపోతుంది, శారదామాతకి తెలుసు వివేకానందకి తెలుసు.  ఇది ఇంక చివరిరోజు ఆయనిది అని, next day. ఎంచేతంటే ఆయనే చెప్పాడు ఎప్పుడు నేను భోజనం మీద ఉన్నటువంటి ఈ ఆర్తి, ఈ. . .  ఏమంటారు దాన్ని, లేకితనమనాలా, జాహ్వ చాపల్యాన్ని కనక నేను వదిలివేసుకుంటానో అప్పుడింక నేనూ వెళ్ళిపోతాన్నేను.  అందుకని వివేకనంద, గురువుని మోసం చేయటానికి ఎన్ని ప్లాన్లు వేస్తారో చూడండి. వివేకానంద రామకృష్ణపరమహంసతో చెప్పాట్ట. ఠాకూర్ అని పిలిచేవాడు గురువుని బెంగాలీ భాషలో, మాస్టారు అని అర్థం. " ఠాకూర్ ఇంత మందికి నువ్వు  రోగాలు నయం చేస్తున్నావు కదా, ఎందుకు చేస్తున్నావు" అన్నాడు. వాళ్ళ బాధ చూడలేక అన్నాడు రామకృష్ణ పరమహంస. మరి నువ్వు బాధపడుతుంటే అమ్మకిష్టం ఉంటుందా ? ఏ తల్లి అయినా కొడుకు బాధపడుతుంటే చూడగలదా ? ఈ మాత్రం మీకు అర్థం కాలేదా ? అంచేత మీరు అమ్మనడిగేయండి, ఇంత మంది బాధని మీరు అమ్మనడిగి నయం చేశారు కదా! మీ బాధను కూడ మీరు అమ్మనడిగి నయం చేసుకోవచ్చు కదా అమ్మనడిగి. మీ కోసం చేసుకోకండి, అమ్మకోసం చేసుకోండి అన్నాడు. గురువు గారూ 'నా కోసం నేనేం అడగటం లేదు' ఇంకొక్కళ్ళ కోసం అడుగుతారు చాలా మంది. అలాగ "అమ్మ ఎంత బాధపడుతుంది, అమ్మ ఎంత కరుణామయి. మీరు అమ్మ యొక్క పరమప్రియ పుత్రులు. మీరు  బాధపడుతూ  ఉంటే  అమ్మ  బాధపడదా?  అంచేత  ఇవాళ  రాత్రే  అడగండమ్మను"   అంటాడు.  ఎంచేత, రామకృష్ణ పరమహంస  అడుగుతే దుర్గ, కాళికాదేవి కాదనదు. ఈయన అడుగుతాను అని చెప్పేక అడిగి తీరుతాడు. ఈయన అడుగుతే అమ్మ కాదనదు కనక మళ్ళా ఈయన తిరిగి కొన్నాళ్ళు జీవిస్తాడు అని.

ఈ మూడు రోజులు జరుగుతున్న సంఘటన్ని చెప్తూన్నానే ఇదే మూడు రోజులు షిర్డీలో  షిర్డిసాయి శరీరం వదిలేస్తాడు. రామకృష్ణ పరమహంస చచ్చిపోవటానికి మూడు రోజులు ముందు షిర్డిసాయిబాబా తన ప్రాణాన్ని వదిలేస్తాడు. వదిలేసి తన దగ్గర ఉన్నటువంటి శిష్యుడికి చెప్తాడు "మూడు రోజులపాటు నా శరీరాన్ని నువ్వు కాపాడు. మూడో రోజు నేను రాకపోతే సరే నీ ఇష్టం, ఇంక శరీరాన్ని సమాధి చేస్తారో, కాల్చుకుంటారో మీ ఇష్టం. బ్రతికొస్తే సరే ఇంక నేనే చూసుకుంటాన్లే మీరేం చేయకండి" అంటాడు. అన్నాడో లేదో నాకు తెలీదు. అలా అనుంటాడు, చెప్తున్నా. ఇక్కడ  షిర్డిసాయి రెడీ అవుతున్నాడు శరీరం వదిలేయటానికి. రెండు రోజులయిపోయింది. భజన్లమీద  భజన్లు జరుగుతున్నాయి. ఇదే రోజు షిర్డిసాయి బాబా నిర్యాణం చెందినటువంటి రోజు, ఈ రోజే.  రెండు రోజులు అయిపోయింది.

అక్కడ ఇదే నవమిరాత్రి వివేకానంద, రామకృష్ణ పరమహంసకి ఏమనాలి దీన్ని, డైలాగ్స్ అందామా, జరిగాయి. సరే అడుగుతాను అమ్మని అన్నాడు. అంత అమాయకుడు రామకృష్ణ పరమహంస. ఎందుకడిగాడు, వివేకానంద . . . nature says. వివేకానంద రూపంలో కూడ అమ్మే ఇది అడగమంది అనుకున్నాడు. అడిగాడు ఆ రోజు రాత్రి. ఆ రోజు రాత్రి వివేకానంద నిద్రపోలేదు, శారదామాత నిద్రపోలేదు. పరీక్షకి రిజల్ట్సు వస్తే ఎంత టెన్షనుంటుందో,  ఎంచేతంటే  అటు  శారదామాతకి  తెలుసు,  వివేకానందకి  తెలుసు  రామకృష్ణ  పరమహంస బ్రతుకుతాడా బ్రతకడా అన్నది ఆ రోజు రాత్రి అమ్మ ఇచ్చిన జవాబు మీద ఉంటుంది అని. ఏమిస్తుందో? టెన్షన్‌లో

బ్రతికాక రాత్రి గడిచింది, లేస్తాడు రామకృష్ణ పరమహంస మామూలుగా. గొంతునొప్పి అలాగే ఉంటుంది, కదలలేని స్థితిలో ఉంటాడు. నమ్మలేకపోతాడు వివేకానంద. రామకృష్ణ పరమహంస అడిగినా, రామకృష్ణ పరమహంస తలుచుకున్నా రోగనివారణ జరగకపోవటమేంటి అని. ఉండబట్టలేక ఇంక సస్పెను, రిజల్టు తొందరగా తెలుసుకోవాలని పరిగెత్తుకెళ్తారు రైల్వే స్టేషను దగ్గరికి. ప్రింటయిన రిజల్టు చూసుకొవటానికి. కాసేపు ఆగుతే ఇంటి దగ్గరకే వస్తుంది పేపరు. కాని ఆతృత అలా ఉంటుంది కదా! వెళ్లి అడుగుతాడు ఏమంది అమ్మ అని. "అడిగాన్నేను, ఇంత మంది నోళ్ళలోంచి తింటుంటే సిగ్గులేదా నీకు ఇంకో నోటితో తింటావా అని తిట్టిందిరా" అన్నాడు. ఆ ఆవేదన, అమ్మను నేను అడగాల్సి వచ్చిన దుస్థితి వచ్చింది అనే బాధ ఆ మాటలో తెలుస్తుంది.

శిష్యుడు కాని, భక్తుడు కాని భగవంతుణ్నేమీ అడగడు. అడిగితే బిక్కచచ్చిపోయి, ఇంకేంటంటే అంతకంటే తుచ్ఛమైన పరిస్థితి లేదు అనే ఫీలిగుంటుంది వాడికి. ఇలా తిట్టిందిరా అన్నాడు, కాని ఇందులో చాలా అంతరార్థాలు ఉన్నాయి. కాని అందులో అసలైన అంతరార్థము ఏంటి అంటే సర్వవ్యాపకమైనటువంటి ఆ చేతనత్వానికి ఫలానా శరీరం ద్వారానే తినాలి. అనేటటువంటి కారణం ఏం లేదు. కాని అక్కడ షిర్డిలో మేజిక్ జరుగుతుంది. ఎప్పుడైతే రామకృష్ణ పరమహంస తన శరీరాన్ని వదిలేయటానికి అన్ని సన్నాహాలు చేసుకుని ఇవాళ వదిలేయాలి అనుకుంటాడో, ఆయన లేచి కూర్చుంటాడక్కడ. ఆయన లేచి కూర్చుని పైవాడు ఒప్పుకోవటం లేదు. గదాధారుడు ఇంక నేను చేయలేను, అలసిపోయాను, ఈ బాధ్యత నేను నిర్వర్తించలేను అన్నాడు. అంచేత ఆ పని కూడ నేను చేయాల్సి ఉంటుంది అని చెప్పి లేచి కూర్చుంటాడు. అప్పుడు ఇప్పుడున్నటువంటి ఈ కమ్యూనికేషన్ సిస్టం లేదు. అంచేత గదాధరుడెవడో ఎవడికి తెలీదు. బెంగాల్‌లో ఇప్పటికి చాలామందికి తెలీదు గదాధరుడెవడో. రామకృష్ణ పరమహంసకి అసలు పేరు గదాధరుడు. రామకృష్ణ పరమహంసకి ఆ పేరు ఎవరు పెట్టారో ఎవడికి తెలీదు. అది ఎవరూ అడగలేదు. రామకృష్ణ పరమహంస, మీకు ఎవరు ఈ పేరు పెట్టారు అని. ఆయనకు ఏ గురువు ఆ పేరు పెట్టలేదు.

కాని ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చాను అంటే, ఆ సర్వవ్యాపకత్వమయినటువంటి ఆ గురువులు అందరూ కూడ ఈనాటికి సజీవులే. మీరు మీలోకి వాళ్ళను ప్రవేశించనిస్తే ఇప్పుడూ ప్రవేశిస్తారు. శ్వాసద్వారా ఆ గురువుల్ని పీల్చుకోండి. ఎలాంటి గురువులో అర్థమయ్యారు కదా! ఇలాంటి గురువుల్ని పీల్చుకోండి. పీల్చుకున్నప్పుడు ఇంక మీరు మీ బాధ్యతల్ని నిర్వర్తించండి తప్ప ఏమీ కోరకండి వాళ్ళని. ఏమి జరిగినా జరగనివ్వండి. ఎవ్వరు మిమ్మల్ని ఎలా ఉపయోగించుకోదల్చుకున్న ఉపయోగించుకోనివ్వండి. వీళ్ళు ఇది మంచిదా, ఇది చెడ్డదా అర్థం చేసుకోండక్కడ. వాళ్ళ జీవితాల్లో షిర్డిసాయి జీవితాల్లో చాలాసార్లు కనిపిస్తుంది కదా! ఒకడెవడో వచ్చి బలాబలాలు తేల్చుకుందాం రా అంటాడు. ఏంటది సవాల్, డిష్యుం డిష్యుం. ఓడిపోతాడు షిర్డిసాయి. ఇంకంతే ఇంకేం మాట్లాడడు, మళ్ళా ఆ వ్యక్తి ఉన్నంత వరకు అతనికే సేవచేస్తూంటాడు షిర్డిసాయి.

ఆ సమర్పణ, సర్వశక్తి ఉన్నా, సర్వజ్ఞుడు అయినా ప్రకృతి నిన్ను ఎలా ఉంచితే అలా ఉంచని. ప్రకృతి నిన్ను పరమోచ్ఛస్థితిలోకి తీసుకు వెళ్ళినా, ప్రకృతి నిన్ను పరమనీచ స్థితిలో పడవేసినా నువ్వు ఎక్కడ ఉంటావో అక్కడ నీ బాధ్యత ఏంటో జాగ్రత్తగా అర్థం చేసుకుని, బాధ్యతలు ఎలా తెలుస్తాయి, కుటుంబ బాధ్యతలు సమాజం నిర్ణయిస్తుంది. కుటుంబంలో నువ్వు చెయ్యివలసినటువంటి పనులేంటి? ఒక తండ్రిగా నువ్వెలా ఉండాలి, ఒక కొడుకుగా నువ్వెలా ఉండాలి ఈ రిలేషన్‌షిప్స్ ఉన్నాయే, ఈ రిలేషన్‌షిప్స్ సమాజం నిర్దేశిస్తుంది. వ్యక్తిగతంగా నువ్వు ఎలా జీవించాలి? అది నువ్వు నిర్ణయించుకో. దాని మీద ఎవరి అథారిటి లేదు. వ్యక్తిగతంగా అంటే నీకు మాత్రమే చెందినటువంటి జీవితం. అక్కడ నో కండిషన్స్. గురువు దగ్గర ఎలా జీవించాలనుంటే అలా జీవించండి. బాహ్యప్రపంచంలో మీరు ఏ సమాజంలో జీవిస్తున్నారో ఆ సమాజం మీ మీద ఏ నిబంధనలు పెడుతుందో ఆ నిబంధనలను పాటిస్తూ జీవించండి. అలాంటి స్థితిలో కళ్ళు మూసుకొని, స్టమక్ ఇన్.

గురువులని ఈ అద్భుతమైనటువంటి గురువు మీలోకి ప్రవేశిస్తున్నాడు. ప్రతీ శ్వాసలో ఈ క్షణంలో కూడా, మీకు తెలిసినా తెలియకపోయినా. మీలోకే కాదు ప్రతీ ప్రాణిలోకి. అందువల్లే గురువుకి అవసరమైనపుడు ఏ ప్రాణినైనా ఉపయోగించుకోగలడు. గేదె ద్వారా వేదాలు చెప్పిస్తాడు, జ్ఞానేశ్వర్. గేదే కాదు అక్కడ గాడిద ఉండుంటే గాడిద ద్వారా చెప్పించి ఉండేవాడు. చీమ ద్వారా చెప్పించదల్చుకుంటే చీమద్వారా చెప్పించేవాడక్కడ. అక్కడ ఆ



క్షణంలో గేదె ఉందక్కడ. ఆ గేదె అదృష్టం. అంచేత ఆ జ్ఞానేశ్వరుడే, చాంగదేవుడని అతని సమకాలికుడైనటువంటి ఒక తాంత్రికుడు ఉండేవాడు. అతనికి జంతు ప్రపంచం మీద పూర్తి అథారిటి ఉండేది. అంచేత ఒక పులి మీద ఎక్కి ఒక సర్పాన్ని చేతిలో విప్‌లాగా పెట్టుకుని ఈయన దర్శనం చేసుకోవటానికి వస్తాడు. జ్ఞానదేవుడు, అప్పుడు జ్ఞానదేవుడు. ముక్తాబాయి, నామ దేవుడు ఇంకొకడెవడో నలుగురు వాళ్ళు అన్నదమ్ములు, ఒక పిట్టగోడమీద కుర్చోనుంటారు. ఆయన పులిమీద వస్తున్నాడు కదా! ఈయన గోడను ఇలా అంటాడు, గోడ కదులుతుంది. గురువు యొక్క సత్తా అదే. జడమైన వస్తువును కూడా నడిపించగలడువాడు. మీలాంటి చదువుకున్నవాళ్ళు, అవగాహన చేసుకోగలిగినటువంటి వ్యక్తులు మిమ్మల్ని గురుసత్తా నడిపించటం గురువులకి చాలా తేలిక అనుకుంటున్నారేమో, కాని గోడల్ని నడిపించటం గురువులకి చాలా తేలిక. మనల్ని కంట్రోల్ చేయటం కంటే కూడా. అది కూడా మనస్సులో గుర్తుంచుకోండి.

ఇది చేస్తూ గురువుకి ఎక్కువ ఇబ్బంది కలిగించకుండా నడుములు తిన్నగా పెట్టుకుని శ్వాసపీల్చుకోండి, వదలండి. ఆ అనుభూతి చెందండి. శ్వాసద్వారా మీలోకి ఆ గురువు ప్రవేశిస్తున్నాడు, బయటకు వస్తునప్పుడు కూడా ఆ గురువే. సర్వత్రా ఆ గురువే వ్యాపించి ఉన్నాడు. "నీటిలో మునిగిన కుండ, కుండలో కూడ నీళ్ళు ఉన్నాయి. కుండ బయటకూడ నీళ్ళు ఉన్నాయి. లోపలా బయటా కూడా నీళ్ళు ఉన్నాయి" అంటాడు కబీరుదాసు. అంచేత ఆ గురువు మీ లోపలా ఉన్నాడు, మీ బయట ఉన్నాడు. మీరు నడుస్తున్న ప్రతీ వాతావరణంలోను కూడ ఆ గురువు ఉన్నాడు అనేటటువంటి భావనతో గాలి పీల్చుకుంటూ ఉంటూ మధ్య మధ్యన నేను చెప్పే మాటలు వింటూ ఉండండి. కానీ శ్వాసద్వారా గురువును లోపలికి పీల్చుకోండి. పీల్చుకోండి. అదీ ఇంపార్టెంటు. నేను ఎంత కబుర్లు చెప్పినా మీకేం అవదు. మీరు పీల్చుకోగలిగితే లోపలకి వెళ్ళిపోతాడు గురువు. ఆ సాధన విజయదశమినాడు ఆ విజయాన్ని సాధించండి. మీరు ప్రక్కకి తప్పుకోండి. మీలోకి గురువుని ప్రవేశించ నివ్వండి. ఎలా జరుగుతుందో అలా జరగనివ్వండి. కాని జడుడు వలె జీవించకండి. మీకు కూడ ఏది మంచిదో ఏది చెడ్డదో తెలుసు కనక మీకు తెలిసినంత వరకు కరెక్ట్‌గా చేయ్యటానికి ప్రయత్నించండి. జరిగింది ఓ.కే. జరగలేద ఓ.కే.

పీల్చుకోండి. లోతుగా గాలి పీల్చుకోండి. ఈ రోజు నుంచి ఒక అద్భుతమైనటు వంటి దివ్య శక్తితో మీకు సన్నిహితం ఏర్పడింది. ఆ సన్నిహిత్వాన్ని ఉంచుకోండి. అది మీది బాధ్యత గురువుది కాదు బాధ్యత. మీదే. రానివ్వండి గురువుని మీలోకి. మీ అణువణులో గురువుని ప్రవేశించనివ్వండి. మీరేమి యుద్ధం చేయటం లేదు, గత కొన్ని వందల శ్వాసలు లేకపోతే కొన్ని సంవత్సరాలుగా గాలి ఎలా పీల్చుకుంటున్నారో అలాగే పీల్చుకోండి. కాని తేడా ఏంటి? ఇన్నాళ్ళు గాలి లోపలకి వెళుతుంది వస్తోంది. మీరు గమనించలేదు. ఇప్పుడు గమనించండి. గమనించటమే కాదు గాలి ద్వారా సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సర్వ సమర్థుడు, సర్వవ్యాపకుడు అయినటువంటి ఆ గురువు నాలోకి ప్రవేశిస్తున్నాడు. ఆయనే నేను. నేనే ఆయన.

**అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్**
**యత్పధం దర్శితం యేన తస్మై శ్రీగురవేనమః**

ఆ భావనని కనక పటిష్టం చేసుకొని మిమ్మల్ని మీరు పూర్తి సమర్పణ ఆ గురుసత్తాకి చేసుకోండి. ఒక వ్యక్తికి చేసుకోకండి మీరు. ఆ చేతనత్వానికి చేసుకోండి. వ్యక్తినొద్దు. వ్యక్తిని వదిలేయండి. సర్వవ్యాపకమైనటువంటి ఆ చేతనత్వానికి మిమ్మల్ని మీరు సమర్పించేసుకోండి పూర్తిగా. ఆ సమర్పణ స్థితిని అనుభవించండి. అలాగే ఉండిపోండి. ఇంక కదలకండి మీరు. గురువు కదలమంటేనే కదలండి ఇంక మీరు. లేకపోతే మీరెందుకు కదలటం? కూర్చుండిపోండి అలాగ. ఆ సమర్పణ.

ఆ సమర్పణ ఎలా చేసుకోవాలో, మీ జీవితాన్ని ఎలా మలుచుకోవాలో మీరు ఇక్కడ్నుంచి ఇంటికి వెళ్ళాక చేసేటటువంటి గురు చరిత్ర పారాయణలో అండర్‌లైన్ చేసుకోండి. మీరు పుస్తకాన్ని ఎంత ఖరాబ్ చేస్తే అంత మంచిది. ఎన్ని గీతలు పెట్టగలిగితే పుస్తకంలో గీతలు పెట్టుకోండి. ఇది నేను జీవించాల్సినటువంటి విధానము. ఇలాగ నేను జీవించాలి. ఈ సంఘటన నా జీవితానికి ఉపయోగపడుతుంది. నేను షిర్డిసాయి చరిత్ర మాత్రమే పారాయణ చేయమన్నాను. కాని నా ఉద్దేశ్యమేంటి అంటే ఎంతమంది గురువుల చరిత్రలు మీరు పారాయణ

చేయగలుగుతే అంతమందివి చేయండి. ఒకటి రెండు కాదు. ఎన్ని మీకు దొరికితే, ఎన్ని మీకు లభిస్తే అన్నిమంది గురువుల చరిత్రను పారాయణ చేయండి. ప్రతీ జీవిత చరిత్రలోను మీరు చేసే తప్పులకి, మనం జీవించే విధానంలోని లోట్లకి ఎక్కడో అక్కడ సవరణ దొరుకుతుంది మీకు. అది నాకు వ్రాయండి. ఇదీ నేను తెలుసుకున్నాను. ఫలానా గురువు చరిత్ర చదువుతున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటన నా జీవితానికి సంబంధించిన సంఘటన కూడా. ఇది నేను చేస్తున్నటువంటి తప్పు ఇన్నాళ్ళు, ఈ తప్పు ఇంక నేను చేయను సరిదిద్దుకుంటాను అనేటటువంటి భావన. ఆ భావనతో మిమ్మల్ని మీరు ఆ గురువుకి సమర్పించుకోండి. ఇవాళే ఈ క్షణంలోనే సమర్పించుకోండి. ఎప్పుడో ఏంటి, మళ్ళా దానికి ముహూర్తం ఎందుకు, సమర్పణకి. ఇచ్చేయటానికి గూడ ముహూర్తం కావాలా, తీసుకోవటానికి అవుతే ముహూర్తం గాని. మిమల్ని మీరు పూర్తిగా ఇచ్చేసుకోండి. ఆ ఇచ్చుకోవటంలోనే మిమ్మల్ని మీరు నియంత్రించుకోగలుగుతారు. మీరు కూడ జగద్గురువులైపోతారు. మీరు కూడా సర్వవ్యాపకులై పోతారు. మీరు కూడా సర్వజ్ఞులైపోతారు. మీరు కూడా సర్వసమర్థులైపోతారు. అదీ మొత్తం సాధన యొక్క కీలకం.

ఆ పరమ ఉత్కృష్టమైనటువంటి సమర్పణాస్థితిని పొందండి. కడుపులోపలకి ఉంది, ఊపిరితిత్తుల నిండా గాలి పీల్చుకుంటూ మిమ్మల్ని మీరు అర్పించుకోండి. చేయండి ఆ పని మానసికంగా. కబుర్లు చెప్పకండి సమర్పణ అని. చేయండి సమర్పణ . . .

ఆ సమర్పణ స్థితిలో మిమ్మల్ని మీరు గురువుకి, గురుశక్తికి, ఆ అనంతమైనటువంటి శక్తికి అనుకూలమైన పనిముట్టుగ మారటానికి శరీరాన్ని కొంచెము రిమౌల్డు (Remould) చేసుకోవాల్సివస్తుంది మీరు. శరీరము అతి ఉచ్ఛమైనటువంటి శక్తిపాతానికి అనుగుణ్యంగా మార్చుకోవాలి అంటే దానికి తగినట్టుగా శరీరము మారాలి కనక, ఆ మార్పుకి కావలసినటువంటి అక్షర సముదాయాన్నే నేను అష్టమి నాడు మీకు అందజేశాను. (అనుగ్రహమాల మంత్రం). 15 నిమిషాలపాటు నేను అన్నాక మీరు అంటం జరుగుతుంది. నాతోపాటు కలిపి అనకండి మీరు. ఇప్పటి నుంచి 15 నిమిషాల పాటు నిరంతరము ఆ మంత్రం, నేను అంటాను ముక్కను, తర్వాత మీరు అనండి. తర్వాత ముక్కను అంటాను, తర్వాత అనండి. తర్వాత ముక్కను అంటాను, అనండి. కళ్ళు మూసుకునే ఉండండి. హాయిగా రిలాక్స్‌డ్‌గా. ఎట్టి పరిస్థితులలోను అదుతప్పనివ్వకండి శరీరాన్ని, అలాంటి ఫీలింగ్‌వస్తే లేచి నించోండి. హాయిగా బయటికెళ్ళి నడచిరండి. అదుపుతప్పిన కారు ఎందుకు పనికొస్తుంది ? ఎందుకూ పనికిరాదు. ఏ ప్రయాణం చేయటానికి పనికిరాదు. ఎక్కడికో పడేస్తుంది మిమ్మల్ని అందర్ని కూడా. అలాగే అదుపు తప్పిన భావాలు అదుపు తప్పినటువంటి శరీరము ఉపయోగపడదు సాధనకి. అంచేత మీరు ఈ మంత్ర జపం చేస్తున్నపుడు భావావేశానికి లోను కావద్దు. నిరంతర జాగరూకతతో ఉండండి. ఎప్పుడైనా మీకు అలాంటి ఇబ్బందికరమైన పరిస్థితి వస్తే, మంత్ర జపం ఆపేసి, లేచి నించొని పచార్లు చేయండి, మెదలెడదాం. ముందు సమర్పణ స్థితి.

ఓం. . . . అనండి (3సార్లు)
గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పధం దర్శితంయేన తస్మై శ్రీ గురువే నమః
**ఓం భూర్ భువః స్వః హ్రీం శ్రీం క్లీం**
**తత్ సవితుర్ వరేణ్యం భర్గోదేవస్య ధీమహి**
**ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం**
శ్రీం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం

*(ఈ అనుగ్రహ మాలామంత్రమును ఒక రోజు ఉపవాసానంతరము మాష్టారి వాణి ద్వారా (క్యాసెట్టు ద్వారా) దీక్ష తీసుకున్నట్లయితే* ***మంత్రదీక్షతో పాటు ప్రాణదీక్ష కూడా లభిస్తుంది.*** *క్యాసెట్టును మీకు అందుబాటులో ఉన్న కార్యకర్తల నుండి గాని, పత్రిక కార్యాలయం నుండి గాని పొందవచ్చును.)*



# ప్రకృతి ఎల్లప్పుడు కరెక్టే

## NATURE IS ALWAYS RIGHT

(ది. 11-5-97 నుంచి 15-5-97 వరకు నెల్లూరుకు 65 కి.మీ. దూరంలో ఉన్న కాకివాయి గ్రామమునకు సమీపములోగల స్మర్తుగామీ సిద్ధ క్షేత్రమునందు దేవమాత గౌతమి సమాఖ్య వారిచే ఏర్పాటు చేయబడిన శ్రీ హంస రామ ఆశ్రమము నందు నిర్వహించబడిన గోవర్ధనగిరి ఉత్థాన శిబిరమునందు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారిచే ఈ సందేశము యివ్వబడినది.)

కేంప్ నుండి నుంచి ఇంటికి వెళుతున్నప్పుడు కొన్ని విషయములను మనం మళ్ళీ పునరావలోకనం చేసుకుని అసలు మనం చేస్తున్నదేమిటి, అర్థం చేసుకుందాం. మనది ఒక ఆధ్యాత్మిక సంస్థ కాదు. మొదట మీరు అది చాలా బాగా మనసులో పెట్టేసుకోండది. మీకు వచ్చేటటువంటి అనేక అనుమానాలు కాని, అనేక సందేహాలు కాని ఎందుకొస్తాయంటే మీరు మిగతా ఆశ్రమాలతో దీన్ని పోల్చుకుంటున్నారు. మిగతా ఆశ్రమాలకి దీనికి ఏ విధమైనటువంటి సంబంధము లేదు.

ఇది ఒక ప్రకృతిలో జరిగేటటువంటి విషయాలను మీకు తెలియజేయటానికి ఏర్పరచబడినటువంటి, అందరికి సానుకూలంగా ఉండటానికి, కలుసుకోవటానికి వీలుగా ఉండేటటువంటి స్థలం మాత్రమే. అది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇది ఓ దేవాలయము కాదు . ఇది ఒక ఆధ్యాత్మిక సంస్థ కూడ కాదు. ప్రకృతిలోని శక్తులు ఏ విధంగా ఒక లాబరేటరీలో అనుసంధానం చేసి, రీసెర్చి చేసి. చేసిం తర్వాత దాన్ని ఎక్కడ ఉపయోగిస్తాం మనం? బయట జగత్తులో ఉపయోగిస్తాం. మానవ జాతికి ఉపయోగపడాలి అది. ఒక ఎ.సి. ఎవరైనా తయారు చేసినా, ఒక టేప్ రికార్డర్ ఎవడైనా తయారు చేసినా, ఒక ట్యూబ్ లైట్ ఎవరైనా తయారు చేసినా. అది ఎంత మందికి వెలుగిస్తోంది ట్యూబ్ లైటు? ఒక ఫ్యాను ఎంత మందికి గాలి ఇస్తోంది? మన జీవితాలు అలా మారాలి. అదీ మన ఉద్దేశ్యం.

మన జీవితాలు అలా మారాలి అంటే, మనం ముందు జీవించటం నేర్చుకోవాలి. మనం జీవించటం లేదు. జీవింపబడుతున్నాం. ప్రక్కవాళ్ళు మన గురించి ఏమనుకుంటారో, నాన్న ఏమంటాడో, పెళ్లాం ఏమంటుందో, చెల్లెలు ఏమంటుందో? విపరీతమైనటువంటి భయాలు మనకి. ఎందుకు భయం? అలా పెంచబడ్డాం మనం. సమాజం ఏమంటుందో? ముందు అది అర్థం చేసుకోండి. ఫస్ట్ స్టెప్ అది. దైవీ సంపత్తిలో మొట్టమొదట మీరు నేర్చుకోవల్సిన విషయం ఏమిటీ అంటే 'అభయం'

నా 8వ యేట అప్పుడే స్కూల్లో అడుగు పెట్టాన్నేను, మొట్టమొదటిసారిగ. ప్రొద్దున 10 గంటలకి స్కూలు, సెంట్రల్ హిందూ స్కూలు, నడిచి వెళ్ళాలి. ప్రొద్దున 4 గంటలకే లేచిపోయి నడిచి వెళ్ళాన్నేను. 6 గంటలకి స్కూలు ఆవరణలో ఉన్నా. స్కూలు ఎన్ని గంటలకి అంటే 10 గంటలకి ఇప్పటికీ మా స్నేహితులకి నాతో ప్రయాణం చేయటమంటే ఇబ్బందే పాపం. ఒక గంట ముందు రైల్వేస్టేషన్‌లో ఉండాలంటాన్నేను. భయం. ఎందుకా భయం అనేది మనం అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకుంటే ఆ భయం ఉండదేమో!

దైవీ సంపత్తిలో 16 వ అధ్యాయంలో భగవద్గీతలో శ్రీకృష్ణుడు మొట్టమొదట చెప్పినటువంటి లక్షణమే అది. అభయం. మొదట అది నేర్చుకోండి మీరు. ఆ పండితుడేమంటాడో, ఈ శాస్త్రజ్ఞుడేమంటాడో, మనం ఇలా చేస్తున్నాం, ఇలా ఉచ్చారణ చేస్తున్నాం, ఈ ఉచ్చారణ రైటో కాదో? మీ కనవసరం అదంతాను. మీరు చేస్తున్నది రైటే అనేటటువంటి ధైర్యం కావాలి ముందు మీకు. సాహసం కావాలి. ఎప్పుడు వస్తుంది ఆ సాహసం? ప్రకృతికి అనుగుణ్యంగా మీరు జీవించటం నేర్చుకుంటే. అదీ మొట్టమొదట మీరు అర్థం చేసుకోవాలి. ప్రకృతికిఅనుగుణంగా జీవించటం అంటే ఏమిటో అర్థం చేసుకోండి.

విజయవాడ నుండి గుంటూరు రావటానికి చాలా మంది ఏముంది బస్సెక్కి రావటమే కదా అంటారు. బస్సెక్కి

వచ్చేస్తున్నారు మీరు, మీ ఉద్దేశ్యమేంటి మీరు, మీరు రావాలి అనుకున్నారు కనుక వస్తున్నారు. తప్పు అది. ప్రకృతి మిమ్మల్ని రానిచ్చింది అని మీరు గుర్తించటంలా. ఆ బస్సు టైర్ పంచరవుతే చాలు మీరేం చేయలేరు. ఆగిపోతుంది ఆ బండి అక్కడ. ఒక ఘెరావ్ వస్తే ఆగిపోతుంది. చాలా అడ్డంకులు ఉంటాయి, మీరు టైంకి ఎక్కాల్సినటువంటి బస్సుకి సకాలంలో జేరవల్సినటువంటి ఆటో డ్రైవరు, టైంకి మిమ్మల్ని జేర్చకపోతే ఆగిపోతుంది. విశాలమైనటువంటి ప్రకృతి అనేక రకాలుగ మీకు ప్రతీ అడుగు అడుగునా సహకరిస్తేనే మీరు ఏదైనా ఒక పనిచేయగలుగుతున్నారు. అది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మనిషి ఆర్థిక సమస్యలు వున్నా, ఆరోగ్యపరమైనటువంటి సమస్యలు వున్నా, కుటుంబ పరమైనటువంటి సమస్యలు వున్నా వీటన్నింటికి ఆధారభూతమైనటువంటి ఒక మంత్రం ఉంది. ఈ మంత్రాన్ని కనక మీరు ఉపయోగించుకోగలుగుతే, ఆ సమస్యలు ఏమవుతాయో నేను చెప్పలేను కాని ఆ సమస్యల ప్రభావం మీ మీద ఉండదు. ఆ మంత్రం ఏంటీ అంటే,

## *Nature is always right*

### ప్రకృతి ఎల్లప్పుడూ కరెక్టే

అది అర్థం చేసుకోండి ఎప్పుడూ కూడ. చాలా మందికి రైల్వే ట్రాక్ మీద తలుపు వేసేస్తారు. ఎంత వాళ్లు గందరగోళం పడిపోతారో వాళ్ళు, తలుపు తెరిపించుకుని వెళతారు. టైముండి తలుపు తెరిపించుకోగలుగుతే తెరిపించుకోండి. దాన్ని వద్దు, తప్పు అని నేనుపట్టుకోవటంలే. అది కూడా nature is always right. మీ మాట వినే గేట్‌మన్ అక్కడ ఉండి వాడు తెరవటమన్నది కూడా ప్రకృతి మీకు అక్కడ పెట్టినటువంటి ప్రసాదమే కదా! అంచేత మిమ్మల్ని ప్రకృతి మీకు ఇచ్చినటువంటి ప్రతీ అవకాశాన్ని ఉపయోగించకోవటమే చాతవ్వాలి తప్ప, లేనిది ప్రకృతి నుండి పొందుదాము అనేది కోరికుండగూడదు. అదొక్కటి మంత్రము మీరు ఆలోచించుకోగలుగుతే, అర్థం చేసుకోగలుగుతే nature is always right.

ప్రకృతి ఎలప్పుడూ కరెక్టే. మీరు మార్చలేరు దాన్ని. దాన్నే చాలాసార్లు శ్రీకృష్ణుడు భగవద్గీతలో 'కాలోస్మి' అని చెప్పాడు. నేనే కాలాన్ని అని. ఈ క్షణంలో మనం ఇక్కడ ఉన్నాం మనం. నేను గుంటూరులో ఉండలేను ఈ క్షణంలో, కొందరు అమలాపురం దగ్గర ఉండలేరు. మీరు, మీరు మీ మీ ఊళ్ళ దగ్గర ఉండలేరు. ఈ క్షణంలో ఇది కరెక్టే. మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా మీరు ఇక్కడ ఉన్నారు, కదా! దీన్ని మీరు మార్చలేరు, ఈ క్షణాన్ని. కాని మీరు దేన్ని మార్చగలరు? రాబోయే క్షణాన్ని మార్చగలరు. మీరు ఇక్కడే ఉంటారా లేకపోతే రాబోయే క్షణాల్లో బస్సెక్కి మీ ఊరు వెళ్ళిపోతారా అనే నిర్ణయం మీకుంది. ఇది అర్థం చేసుకోండి. మనం ఎప్పుడూ కూడ పాత సంఘటనల బరువులో జీవిస్తాం. మాష్టారు నిన్న కోపం పడ్డారు. అటు మొన్న కోపం పడ్డారు. ఇది చేశారు, అది చేశారు, జరిగి పోయింది ఆ సంఘటన. దాన్ని గురించి కాదు మీరు ఆలోచించాల్సింది. ఈ క్షణంలో మనము ఏం చేయాలి? ఏ విధంగా జీవించాలి? కరెక్టు నిర్ణయం మీరు ఎప్పుడూ తీసుకోగలుగుతారు అంటే ఇప్పుడున్న పరిస్థితి కరెక్ట్ అని మీరు నమ్మితే. "నాకు అవకాశం లేదు. నాకు వీలు కలిగించలేదు. నేనే కనక ఎమ్మెల్యేని అయివుంటే, నేనే కనుక హోమ్ మినిస్టర్‌ని అయివుంటే ఆ ఆశ్రమం ఇలా ఉండేదా?" అర్థరహితమైన ఆలోచనలు. ఇప్పుడు ఉన్నది ఉన్నట్టు స్వీకరిద్దాం మనం. స్వీకరించిన తర్వాతేం చేయాలి మనం? దీన్ని మార్చుకోవటానికి ట్రై చేయాలి. దీన్ని మార్చుకోవటానికి ట్రై చేయటమంటే ఆశ్రమాన్ని కాదు మార్చటం, మీ ఆలోచనా విధానం ముందు మారాలి. రిపీటెడ్‌గా చేప్తున్న విషయం నేనది.

మీరు మారండి. మీరు మారుతే పరిస్థితులు మారతాయి. పరిస్థితులు మారవు. పరిస్థితులను మార్చగలిగేటటువంటి శక్తి మీకు ఉంది. ఆలోచనా శక్తి, సంకల్ప శక్తి. పరిస్థితులను మార్చటానికి కావలసినటువంటి ఆ సంకల్ప శక్తిని ఏ విధంగా అయినా మార్చేసుకోవచ్చా? ఖచ్చితంగా ఏ విధంగా అయినా మార్చేసుకోవచ్చు. కాని టైం పడుతుంది. మీరు అడిగిందాన్ని బట్టి; మీ సంస్కారాలను బట్టి, మీకు ఇది వరకు ఉన్నటువంటి బ్యాక్‌గ్రౌండ్‌ను బట్టి, ఇప్పుడు నేను సంగీతజ్ఞుడ్ని అయి. పోవాలి అంటే అవలేను నేను ఈ జన్మలో. కొన్ని జన్మల వరకు, సంగీతజ్ఞుడ్ని అవటానికి నా జీవితాన్ని వెచ్చిస్తాను అని నిర్ణయించుకుంటే ఖచ్చితంగా ఏదో ఒక జీవితంలో నేను సంగీతజ్ఞుడ్ని అవుతాను. ఈ ఉదాహరణ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి, మన భారత జాతి మీ యొక్క ప్రతీ కోరిక తీరుతుంది అని గ్యారంటీ



యిస్తోంది. కాలం నిర్ణయించదు, కాలం మీరు నిర్ణయించుకుంటారు, మీ ఆవేదన, మీ యొక్క పరిశ్రమ బట్టి కాలం తగ్గుతూ ఉంటుంది, పెరుగుతూ ఉంటుంది.

ఇక్కడ మనం చేస్తూ ఉన్నది చాలా జాగ్రత్తగా అర్థంచేసుకుని దానికి తగినట్టు మీ ఆచరణ పెట్టుకోండి. ఏమని పేరు పెట్టాం ఇక్కడ, సకల సమర్థ సద్గురువాణి విశ్వవిద్యాలయం అని. ఆ పేరు పెట్టటానికి ఒక కారణం ఉంది. చెప్పాను కదా నాకు గురువుల సంఖ్య చాలా ఉంది నాకు. ఏ గురువు చెప్పిన సాధనని పరిపూర్ణతకి తీసుకువెళ్లకుండా ఉండ లేదు. వాళ్ళు చెప్పిన ప్రతీ సాధన, వాళ్ళు ఏ విధమైనటువంటి ఫలితాలు ఇస్తుందో అంతకంటే కొన్ని చోట్ల ఎక్కువ ఫలితాలొచ్చాయి. వాళ్లకి ఆశ్చర్యం వేసింది, ఇలాంటి ఫలితాలు ఈ సాధనల వల్ల వస్తాయని అనుకోలేదు రామకృష్ణా అని కూడా చాలాసార్లు చెప్పారు వాళ్ళు. కాని నా బాధ ఏంటంటే వీళ్ళందరూ కూడా నన్ను తప్పుదోవ పట్టించారు. చాలా కష్టపడాల్సి వచ్చింది, ఆ దారి నుంచి బయట పట్టానికి. ఆ దారి నుంచి బయట పట్టానికి కారకుడైన వ్యక్తినే నేను నా గురువుగా స్వీకరించాను, శ్రీరామశర్మ ఆచార్య.

ఎక్కడ గురువులందరు నన్ను తప్పుదోవ పట్టించారు, ఎక్కడ శ్రీ రామశర్మ ఆచార్య నన్ను బయటపడేశాడు అంటే గురువులు చెప్పినటువంటి విద్య మాత్రమే స్వీకరించాలి తప్ప మనము, గురువుని, శరీరాన్ని స్వీకరించకూడదు. మనం చేసేటటువంటి తప్పు అది. మిగతా అన్ని విద్యలలో మనం విద్యను స్వీకరిస్తున్నాం. గురువుని స్వీకరించామా? మీకు ఇంగ్లీషొచ్చు, తెలుగు వచ్చు. ఎలిమెంటరీ స్కూల్ దగ్గర్నుంచి M.Sc. లెవెల్ వరకు ఎంతమంది గురువులు మీకు పాఠాలు చెప్పారో? చాలామంది గురువుల యొక్క పేర్లు కూడా మీకు తెలీదేమో! ఎలిమెంటరీ స్కూలు వాళ్ళలో మీకు బాగా నచ్చిన వాళ్ళు ఎవరో ఉంటే తప్ప వాళ్ళ పేర్లు గుర్తుంటాయి. ఈనాడు వాళ్ళ స్వరూపాలు ఎలా ఉన్నాయో కూడ మీకు తెలీదు. తెలియాల్సిన అవసరము లేదు. ఏంటి అవసరమున్నది, వాళ్లు చెప్పినటువంటి విద్య మీకు అర్థమవ్వాలి. కెమిస్ట్రీ చదువుకున్నాన్నేను. కెమిస్ట్రీ, 5వ క్లాసు, 6వ క్లాసు నుంచి మొదలెడతాం. నేచురల్ సైన్సెస్ అని. టెన్త్ క్లాసులో చదువుతాం కెమిస్ట్రీ. ఇంటర్మీడియేట్‌లో చదువుతాం కెమిస్ట్రీ. B.Sc.లో చదువుతాం కెమిస్ట్రీ. M.Sc. లో కెమిస్ట్రీలో Ph.D. డిగ్రీ ఇవ్వటానికి 20 మందో 30 మందో ప్రొఫెసర్సు, రీడర్సు, లెక్చరర్స్ కలిసి ఉంటారు. వీళ్ళెవరు నాకు గుర్తు లేదు నాకు ఇప్పుడు. ఎవరో ఒకరిద్దరు నా మనస్సును బాధ పెట్టిన గురువులైనా గుర్తు ఉండి ఉంటారు కెమిస్ట్రీలో లేకపోతే నాకు చాలా దగ్గరగా వచ్చి, వాళ్ళ జ్ఞానాన్ని నేను అర్థం చేసుకుని నా జీవితాన్ని వాళ్ళ లాగా మలుచుకోగలగాలి అని ప్రేరణ యిచ్చినటువంటి గురువులు నాకు గుర్తున్నారు. మిగతా వాళ్ళు గుర్తుండరు. కాని 5వ క్లాసు, 6వ క్లాసు నుంచి నేను చదువుకుంటూ వచ్చినటువంటి కెమిస్ట్రీ సబ్జెక్టు ఉందే అది మర్చిపోలే నేను. అది గుర్తుంచుకోవాలి.

కాని ఈనాటి సమాజంలో ఒక గురువు ఉంటే రెండో గురువు ఉండకూడదు. ఒక మంత్రం ఉంటే రెండో మంత్రం ఉండకూడదు. ఎంత ప్రమాదకరమైనటువంటి ఆ ధోరణి ఉందో ఆ ధోరణి నుంచి ముందు మీరు బయటపడగలగాలి. ఇతరులను బయటపడవేయాలి. ఎంచేత, భుక్తికి పనికివచ్చేటటువంటి అపరా విద్య, ఈ కెమిస్ట్రీలు, ఫిజిక్సులు. వీటన్నిటిని మన యోగభాషలో, వేదాంత భాషలో అపరా విద్య అంటాం. దీన్ని నేర్చుకోవటానికి మీకుఎంతమంది గురువులు కావలసివస్తోంది, మీరు రఫ్‌గా లెక్క చూడండి. కనీసం 30, 40 మంది గురువులు ఉంటే గాని మీకు డిగ్రీ రాదు. ఏంటక్కడ మళ్ళా మీ కొలీగ్ ఎవడైనా, సహపాఠి కొన్ని మీ డౌట్స్ తీర్చుండవచ్చు. మీ నాన్న కొన్ని డౌట్స్ తీర్చుండచ్చు. మీ తల్లి కొన్ని డౌట్స్ తీర్చి ఉండవచ్చు ఆ విషయంలో. వీళ్ళను మళ్ళీ మనం మన గురువులుగా లెక్క పెట్టుకోవటంలా. మామూలు అఫీషియల్, అన్‌ఆథరైజ్డ్ గురువులను వదిలేద్దాం. వాటికే మీకు 20, 30 మంది గురువులు కావలసి వస్తే, సంపూర్ణ జగత్తుని అర్థం చేసుకోవటానికి పనికొచ్చేటటువంటి ఆధ్యాత్మిక విద్య, అది ఒక జన్మలో మీరు పొందలేరు. జన్మజన్మల సంస్కారాలను బట్టి ఒక జన్మ తర్వాత ఒక జన్మ ఒక జన్మ తర్వాత ఒక జన్మ లలితా సహస్ర నామం చాలా స్పష్టంగా చెప్తుంది ఇది. చరమే జన్మని తథా. చివరి జన్మలో శ్రీవిద్య మీకు అర్థమవుతుంది.

ఇప్పుడు నేను చెప్తున్నటువంటి విద్యని కంప్లీట్‌గా మీరు అర్థం చేసుకోదలుచుకుంటే శ్రీవిద్య అని పేరుపెడతాం. చివార్లో పేరు పెడతాం దానికి. ఎంచేతంటే ఇప్పుడు శ్రీవిద్య అని నేను చెప్తే ప్రచారంలో ఉన్నటువంటి శ్రీవిద్యకి

ఇప్పుడున్నటువంటి శ్రీవిద్యకి లింక్ లేదు. విద్య అదే. సబ్జెక్ట్ అదే, పదాలు అవే, అవగాహన అదే. కాని ఇప్పుడు ప్రచారంలో ఉన్నటువంటి శ్రీవిద్య మీకు ఉపయోగపడనటువంటి శ్రీవిద్య. నేను చెప్తోన్నటువంటి శ్రీవిద్య నిజంగా మీకు 'శ్రీ'ని ఇచ్చేటటువంటి విద్య. ఇది ఒక జన్మలో రాదు. అనేక జన్మలలో వస్తుంది. అందుకే మీతో చెప్తూ ఉంటాను, మాష్టారు మాకు అర్హత ఉందా అని, అర్హత లేకపోతే మీరు రారు. కొందరు ముందు వస్తారు, కొందరు వెనకాల వస్తారు. అక్కడ మీరు నిర్ణయము తీసుకుని, ఇదేదో మీకు కనక స్పష్టంగా అర్థమవుతే ఇంక టైంవేస్ట్ చేయకుండా ఈ దారిలో పడిపోతారు. లేకపోతే నాతో పరిచయం ఉన్నటువంటి చాలా మంది 7 ఏళ్ళ తర్వాతో 8 ఏళ్ళ తర్వాతోఈ పరిధిలోకి వచ్చి మాష్టారు ఏడేళ్ళు waste అయిపోయింది, ఎనిమిదేళ్ళు waste అయిపోయింది అంటారు. వేస్ట్ చేసుకున్నది మీరు నేను కాదు. కాని ఇదంతా ఎన్ని జన్మలబట్టి వస్తోంది. మీకు తెలియదు, నాకు తెలుసు. తెలుసు కనకే మొదట్లోనే మా స్నేహితులకి చాలా మందికి చెప్తాను, ఎదురు తిరిగిన వాళ్ళు వీళ్ళెందుకు పనికిరాని వాళ్ళు అని చెప్తారు మా స్నేహితులు, వాళ్ళే చాలా పనికి వస్తారు చూసుకుంటూ ఉండు, తర్వాత వీడు చాలా దగ్గరవుతాను (డు) అని చెప్తూ ఉంటాన్నేను. అవుతూనే ఉంటారు వాళ్ళు దగ్గర. ఎంత అద్భుతంగా తెలుసుకున్నారో మాష్టారు అంటారు. తెలుసుకోవటానికేముంది కన్పిస్తూంటే ఎదురుగుండా వీడు మావాడు అని.

కాని ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చాన్నేను. ఆధ్యాత్మిక విద్యలో ఒక జన్మలోనే పూర్తి కానటువంటి విద్యకి ఎంతమంది గురువులు మీకు కావాలి? ఊహించుకోండి. ఒక గురువుతో అవదు అది. గురుపరంపర ఉంటుంది. ఆ గురుపరంపర బట్టే మీకు గురువులు లభిస్తూ ఉంటారు బాహ్య జగత్తులో. అది కూడ అర్థం చేసుకోండి. ఎక్కడ ఎప్పుడు ఏ గురువు గురించి మీరు విన్నా, ఏ మహాత్ముడి గురించి విన్నా తప్పనిసరిగా వాళ్ళ దగ్గరకు వెళ్ళండి. వాళ్ళు చెప్తున్నది వినండి. చెప్తున్న దాంట్లో ఉపయోగపడేది తీసుకోండి. వీరు గొప్పా, వాళ్ళు తక్కువా అని విశ్లేషణ చేయకండి. ఏ గురువుని మనం వదలము. ఎంచేత, ప్రకృతిలో ఉన్నటువంటి సమస్తమైనటువంటి జ్ఞానాన్ని ఒక్క గురువు మీకు ప్రసాదించలేడు. ఉపనిషత్స్‌లోనే మీరు చూస్తారు, ఒక ఋషి ఇంకో ఋషి దగ్గరకి పంపిస్తూంటాడు. 'శ్రీకృష్ణ'లోనే మీరు చూశారు కదా! గర్గ మహర్షి ఎక్కడికి పంపిస్తాడు, సాందీపని దగ్గరకి పంపిస్తాడు. తనే చెప్పొచ్చుగా. అలాగ ఋషులు పరస్పరము తమ శిష్యులను ఒక చోట నుంచి ఒకటికి పంపించి వాళ్ళ జ్ఞాన సంపద ప్రోది చేసుకుంటూ శిష్యుడు మళ్ళీ తిరిగొచ్చి ఆ శిష్యుడు తన కొడుకైనా, శ్వేతకేతువు నడుగుతాడు ఉద్దాలక ఋషి "ఏది నేర్చుకుంటే అన్నీ నేర్చుకుంటావో ఆ విద్యను నేర్చుకునే వచ్చావా." అంటే అర్థమేంటి. తండ్రే పెద్ద ఋషి, పెద్ద ఋషి అయినా కూడ తన కొడుకుని ఇంకోచోటకి పంపించాడు. ఇది అర్థం చేసుకోండి. సకల సమర్థ సద్గురువాణి విశ్వవిద్యాలయం. ఏ గురువు ఏం చెప్పాడో మీరు అర్థం చేసుకోలేకపోవటంవల్ల ఈ గందరగోళం వస్తోంది. ఒకే గురువు ఒకే విషయాన్ని ఒకేలాగ చెప్పడు. అలాంటిది ప్రకృతిలో ఉన్నటువంటి అనేక శక్తుల గురించి చెప్పటానికి గురువులు ఎన్ని రకాలుగా చెప్తారు. ఒక్కొక్క గురువు ఒక్కొక్క విషయాన్ని స్ట్రెస్ చేస్తారు. మనకి అవసరమైనటువంటి ఈ దేశ, కాలానికి అనుకూలంగా ఉన్నటువంటి పన్నెండుగురు గ్రూప్‌ని నేను ఎన్నుకున్నాను. ఇంకా లేరా. చెప్తున్నా కదా, సకల సమర్థ సద్గురువాణి, వాళ్ళందర్ని కలుపుకుంటాం మనం. కాని కలుపుకుని గురువులయొక్క శరీరాన్ని మనం పట్టుకోము. వాళ్ళు ఏ విద్యనైతే బోధిస్తున్నారో దాన్ని అర్థం చేసుకుని, ఆ విద్య మీ సొంతం అవ్వాలి, అది గుర్తుంచుకోండి. సాధనా రహస్యం, ఆ విద్య మీ సొంతం అవ్వాలి.

ఇప్పుడు కెమిస్ట్రీ ఉంది. కెమిస్ట్రీలో ఏదైనా ప్రాబ్లెమ్ వస్తే మళ్ళీ నేను కెమిస్ట్రీ పుస్తకం తియ్యను. మీకొచ్చినటువంటి ప్రాబ్లెమ్స్‌ని నా జ్ఞానంతో సాల్వ్ చేస్తాను. ఇంజనీరింగ్ చదివాడు, పాసయ్యాడు, డిగ్రీ తీసుకున్నాడు. డిగ్రీ తీసుకున్న తరువాత ఇంజనీరింగ్ సమస్య ఏదైనా వస్తే మళ్ళీ అతను పుస్తకాల జోలికి వెళ్ళడు. ఆ ఇంజనీరింగ్ విద్య అతని సొంతం అయిపోయింది కనక ఆ క్షణంలోనే ఏం చెయ్యాలో నిర్ణయించుకుని చెయ్యవలసింది చేస్తాడు. ఓ డాక్టరు ఉన్నాడు. ఆ డాక్టరీ విద్య తన సొంతం అయిపోయింది కనక ఏదైనా పనిచేస్తూ ఉందొచ్చతను, కానీ బాధతో వచ్చినటువంటి ఏదైనా వ్యక్తి వస్తే ఆ వైద్యవృత్తి తనకి సొంతం అయిపోయింది కనక దాన్ని ఉపయోగించుకుని ఆ క్షణంలోనే ఆ వ్యక్తికి కావలసినటువంటి రిలీఫ్ ఇవ్వగలుగుతాడు.

మరి ఆధ్యాత్మిక విద్య మన సొంతం అవుతోందా? అది మీరు ప్రశ్నించుకోవలసింది. ఆధ్యాత్మిక విద్య మీకు సొంతం అవ్వాలి అంటే, 14 కండిషన్స్ ఉన్నాయి. ఏవిటా 14 కండిషన్స్ గుర్తుంచుకోండి. ఇది గుర్తు ఉంటే మీరు



ఎంత ముందుకు వెళుతున్నారో ప్రతీ రోజు మీరే అంచనా వేసుకోవచ్చు. 6 చక్రాలు 5 కోశాలు, 3 బంధాలు ఇవే ఉన్నాయ్, మానవ శరీరాన్ని అర్థం చేసుకోవటానికి. ఆరు, అయిదు, పదకొండు, పదకొండు ప్లస్ మూడు పద్నాలుగు (6+5=11; 11+3=14). ఈ దిశలో మీరు చేస్తోన్నటువంటి సాధన ఎందుకైనా ఉపయోగపడుతోందా? పడితే కరెక్ట్ అది. పడకపోతే వేస్ట్. సాధన కరక్టవ్వచ్చు, మీ మనస్సు దాని మీద లేనపుడు అది రాదు. ఇపుడు సూర్యనమస్కారాలే ఉన్నాయి, ఫిట్‌నెస్ కోసం ఉపయోగిస్తున్నారు చాలా చోట్ల యోగాసనాలు. నాకెంత బాధేస్తుందో. యోగాసనాలు ఎక్సర్‌సైజెస్ కావవి. యోగానికి సంబంధించినటువంటి Postures. దాన్ని మీరు దేనికి వాడుతున్నారు. నేను చాలా చోట్ల చూశాన్నేను. ఆరోగ్యం కోసం మాత్రమే వాడుతున్నారు. దానివల్ల ఏమవుతోంది, దీని యొక్క ఇతర లాభాలను మీరు పొందలేకపోతున్నారు. కష్టపడుతున్నారు మీరు. యోగాసనాలు నేర్చుకుంటున్నారు. నేర్చుకోండి యోగాసనాలు. యోగాసనాలు నేర్చుకోవటంలో ఏమీ తప్పులేదు. కానీ యోగాసనాలు ఏ యోగాన్నిస్తాయి మీకు. మహావీరుడికి ఆధ్యాత్మిక విద్య యొక్క పరాకాష్ఠ అయినటువంటి సమాధి, గోదూహ ఆసనంలో లభించింది అని శాస్త్రాలు చెప్తాయి. గోదూహ ఆసనం అంటే తెలుసు కదా! ఆవుపాలు పితకటానికి కూర్చునేటటువంటి పోజ్.

యోగవిద్యకు అనుకూలమైనటువంటి అనేక ఆసనాల గురించి మనం చెప్పుకుంటూ ఉంటాం. కాని ఆ ఆసనంలో కూర్చున్నప్పుడు మన మనస్సులో ఈ విషయం మీకు చాలా స్పష్టంగా గుర్తుండాలి. 5 కోశాల గురించి సాధన చేస్తున్నారా, 6 చక్రాల గురించి సాధన చేస్తున్నారా, 3 గ్రంథుల్ని భేదించటానికి సాధన చేస్తున్నారా? ఇది మీరు మర్చిపోతే మీరు ఏ సాధన చేసినా వేస్టే. ఎందుకు చేస్తున్నారో మీకు తెలీదు. ఇది తెలుస్తే ప్రతీ రోజు మీరు చేసినటువంటి సాధన స్టెప్ బై స్టెప్ మిమ్మల్ని అక్కడకు తీసుకెల్తుంది. అందుకే మనం దత్త ప్రదక్షిణలు చేసినా, సూర్య నమస్కారాలు చేసినా, ఓం ద్రాం అనేటటువంటి సాధన చేసినా, నెక్ ఎక్సర్‌సైజెస్ చేసినా, ఖేచరీ ముద్ర చేసినా దానితోపాటు ఆధ్యాత్మికతతో లింక్ కలుపుతున్నాం. మీ మనస్సులు మారాలీ అని. కానీ బాధ ఎక్కడొస్తోంది మనస్సులు మారటం లేదు.

ప్రకృతి మనల్ని ఎక్కడ ఏవిధంగా ఉంచిందో అదే కరెక్ట్ అన్న భావన మీకు రానంత వరకు ఆధ్యాత్మికతలో అడుగు పెట్టలేరు. మళ్ళీ చెప్తున్నాను అర్థం చేసుకోండి. షట్చక్ర జాగరణ జరగవచ్చు, పంచకోశ జాగరణ జరగవచ్చు 3 గ్రంథులు విడిపోవచ్చు, రావణాసురుడికి జరిగిందది, హిరణ్యకశిపుడికి జరిగింది. వాళ్ళందరూ సద్బ్రాహ్మలే. కాని రాక్షసులుగా పేరు పొందారు వాళ్ళు. యుగాలు మారిపోయినా వాళ్ళ రాక్షసత్వాన్ని మనం మర్చిపోలేకుండా ఉన్నాం. యుగాలు మారిపోయాయి. కానీ రావణాసురుడు అనగానే రాక్షసుడు గుర్తొస్తాడు తప్ప వాడు బ్రహ్మ యొక్క పుత్రుడే. అతన్ని చంపినందుకు రాముడికి బ్రహ్మహత్యా దోషం చుట్టుకొంది అన్న సంగతి మనకి ఎప్పుడూ గుర్తు రాదు. కారణం ఏమిటి. ఆధ్యాత్మికత ప్రకృతితో జోడింపబడలేదు. నేను మీ దగ్గర కోరుకునేటటువంటి లక్షణం ఇది. మీరు ఎక్కడున్నారో సుఖంగా లేరు, ఆర్థిక సమస్యలు పీడిస్తున్నాయి, కుటుంబ సమస్యలు పీడిస్తున్నాయి, అది కరెక్ట్. ఇటీజ్ రైట్ అన్న భావన మీరు అర్థం చేసుకోండి. ఇది మిమ్మల్ని సంతోషపర్చటానికి చెప్పేటటువంటి మాటలు కాదు. ఇదే నిజమైనటువంటి ఆధ్యాత్మికత అర్థం చేసుకోండి మీరు.

మీరు ఎక్కడున్నా, ఎంత మానసికమైనటువంటి అసంతులలో ఉన్నా మీకున్న కష్టాలు మిగతా భక్తులకు వచ్చినటువంటి కష్టాలతో పోల్చిచూసుకుంటే ఏంటిట. అర్జునుడు, భీముడు, నకుల సహదేవుడు, ధర్మరాజులాంటి వాళ్ళ భార్యని వాళ్ళ కంటి ముందే, వాళ్ళ తాలూకువాళ్ళే అవమానిస్తూ ఉన్నారు. ఇంతకంటే పెద్ద అవమానం ఈ కలియుగంలో మీరింకోటి ఊహించగలరా? జరిగిందా ఇట్లాంటి అవమానం ఎవరికైనా, కలియుగం కలియుగం అని ఉత్తినే మనం యుగాన్ని దోషిస్తాం గాని. ఊహించండి ఆ అవమానం ఎంతదో, అందులో ఎలాంటివాళ్ళు ఒక్కొక్కడు చీల్చి చెండాడై గలడు అందర్ని. కాని ఎందుకు ఊరుకున్నారు. "Nature is always right", ప్రకృతి కరెక్ట్. ఏవి చేసినా కరెక్టే చేస్తుంది. మీకు అవమానం కావచ్చది. మీ అహంకారాన్ని అది తృప్తిపర్చటం లేకపోవచ్చది. రామాయణ, మహాభారతాల్లో మీరు నేర్చుకోవల్సింది, అదీ ఆధ్యాత్మికత అంటే. శక్తి సంపన్నులు కారా పాండవులు? కనీసం వాళ్ళు ప్రయత్నించవచ్చు కదా ద్రౌపదిని సంరక్షించటానికి. ప్రయత్నించక్కరలేదు. మీరు నిజంగా ప్రకృతి కరెక్టే అని ఎప్పుడైతే స్వీకరిస్తారో, పరిపూర్ణమైనటువంటి స్వీకరణ ఎక్కడౌతే వుంటుందో అక్కడక్కడ ఆ గురువు యొక్క అనుగ్రహము మిమ్మల్ని ఆ కష్టాన్ని దాటిస్తుంది. కష్టాన్ని దాటిస్తుంది, కష్టాన్ని తీసివేస్తుందో లేదో అది ప్రకృతిని నిర్ణయించుకోనివ్వండి. అది మనం నేర్చుకోవాలి. "nature is always right".

కష్టం రానివ్వండి. బాధగా ఉందా, రానివ్వండి. బాధపడండి. బాధపడలేదు పాండవులు అని ఎవరైనా చెప్పారా? చాలా ఆనందంగా ఉన్నారు, భజనలు కీర్తనలు పాడుకుంటున్నారా ద్రౌపదికి అవమానం జరుగుతూంటే, లేదే. ఏమీ భజనలు అవీ పాడుకోలేదు, పళ్ళు ఎంతగా కట కట కటలాడించుకున్నారంటే భయంకరమైనటువంటి ప్రతిజ్ఞలు చేసుకున్నారు వాళ్ళు. కాని ఎప్పుడా ప్రతిజ్ఞలు తీరుస్తారు, ప్రకృతి దానికి అనువైన కాలం ఇచ్చినపుడు. ఎన్నాళ్ళకు, ఎన్ని సంవత్సరాల తర్వాత యిచ్చింది ప్రకృతి తెలుసుకదా మీకు. మరి మనకి ఓ రెండు సంవత్సరాలో, మూడు సంవత్సరాలో కష్టకాలం వచ్చేసరికి ఆ కష్టకాలాన్ని మీరు ప్రకృతి కరెక్టే అని ఎందుకు అనుకోలేకపోతున్నారు, మీరు అనుకున్నా అనుకోలేకపోయినా అది కరెక్టే. మీరు చెయ్యగలిగిందేం లేదు. అది అర్థం చేసుకోండక్కడ, ఏమీ చెయ్యలేరు మీరు. అరటి తొక్కమీద ఐన్‌స్టీన్ కూడా కాలుపెట్టాడు. అమ్మో ఈయన ఐన్‌స్టీన్, నోబుల్‌ప్రైజ్ విన్నర్, కాలు జారకూడదు అని ఏం ఉండదు ప్రకృతిలో. నేచర్, ప్రకృతి.

తను సకల భోగ్యాలు అనుభవించగలిగేటటువంటి స్త్రీ. శ్రీకృష్ణుడులాంటివాడు ఆమెకు దాసోహం, ద్రౌపదికి. తన భక్తి అంత పరాకాష్ట. ఎప్పుడైన K.M. మున్షీ యొక్క పుస్తకం దొరికితే చదవండి, ద్రౌపది యొక్క కేరెక్టర్ ఎలా ఉంటుందో మీకు తెలుస్తుంది. K.M. మున్షి వ్రాసినటువంటి "కృష్ణావతార" మున్షీ, మరీ మరీ చదవండి. నా జీవితాన్ని పూర్తిగా మార్చివేసినటువంటి సీరీజ్ ఇవి. మున్షి కృష్ణావతార. 60లో ఆ సీరియల్ పడింది, భవన్స్ జర్నల్‌లో. పుట్టటమే సర్వాలంకార భూషితగా పుట్టింది, 16 యేళ్ళ వయస్సుతో. ద్రోణాచార్యుడు మీద కసి తీర్చుకోవటానికి ద్రుపదుని యొక్క ప్రతీక. సాధారణ స్త్రీ కాదది. యజ్ఞకుండములోంచి ఉద్భవించినటువంటి స్త్రీ. 'చిదగ్ని కుండ సంభూతా దేవకార్యసముజ్జ్వలా' అటువంటి స్త్రీ సైరంధ్రిగా పని చేయాల్సొచ్చింది. పని మనిషి ఇంకో బాషలో చెప్పుకోవాలంటే. అందులో ఏమి డౌట్ లేదు. ఈనాడు మన పనిమనిషి ఎంతో, ఆనాడు సైరంధ్రి అంత. కీచకుడు, దృష్టి పడింది. ఏం చేయగలిగింది? ఎందుకిది చెప్తున్నాను, nature is always right అనేదే భక్తుల చరిత్ర మనకు చెప్పేది. అది మర్చిపోతాం మనం. ఇది చెయ్యలేకపోయామే, అది చేయలేకపోయామే, ఎందుకిది ఇంత వివరంగా చెప్తున్నాను, "గడువు లోపల కొన్ని పన్లు మేం చేయలేకపోయాం కనక నేను చేతకాని వాణ్ణి". మీరు చేతకాని వాళ్ళెవరో నాకు తెల్లీదు. నాకు తెలిసిన విద్య ఏంటీ అంటే అదీ రైటే! మీరు చేయగలిగితే ఓ.కె. చెయ్యలేకపోయినా ఓకేయే. నా మనస్తత్వం అదే. మీ మనస్తత్వం కూడా అలా అవ్వాలి. కానీ కండిషను ఒక్కటి తేడా. ఏంటి కండిషను, మీరు చేయవలసినంత ప్రయత్నము పరిపూర్ణంగా చేశారా, లేదా. నేను కోపగించుకున్నా, ఆనందించినా ఆ ఒక్క కండిషన్‌నే చూస్తాన్నేను. రిజల్ట్ ఏవయిందో నాకనవసరం.

ఓ పాంప్లెట్ ప్రింట్ చేస్తే పది తప్పులుంటే అది ఖచ్చితంగా నాకు కోపం రావల్సిన విషయమే. nature is always right కాదది. మీరు వాడికి డబ్బు ఎందుకిస్తారు, మీకు కావలసినట్టు వాడు ప్రింట్ చెయ్యాలని. వాడు విసుక్కుంటున్నాడు మాష్టారు, విసుక్కుంటే వాడి దగ్గరకి వెళ్ళకండి. వాణ్ణి మీరూ విసుక్కోండి. కాని వాడు విసుక్కుంటున్నాడు అని చెప్పి పాంప్లెట్‌లో కూడా తప్పొస్తే ఒక పేజీలో, అర్థం ఏముంది. అక్కడ కోపం నాకు. అది nature is always right అంటే ఒప్పుకోన్నేను. ఎందుకు nature is always right, మరి ప్రూఫ్ రీడింగ్ ఎందుకింక. అర్థమైందా తేడా ఎక్కడ మీరీ ఫార్ములాను ఉపయోగించుకోవాలో. పరిస్థితి మీ చేతిలో లేనప్పుడు మీరు శాయశక్తులా ప్రయత్నం చేసినప్పుడు కూడా పరిస్థితి (మారకపోతే అప్పుడు Nature is always right) (రికార్డింగ్ అంతరాయం).

తల్లీ అంటాం మనం, ప్రకృతి మాతా అంటాం మనం. తల్లి ఎవర్నీ బాధపెట్టదు. బాధపెట్టలేదు ప్రకృతి ఎవర్ని. మీరు బాధపడతారు. ప్రకృతేం బాధపెట్టదు, ఎండాకాలం ఎందుకొస్తుంది. రేపు పంటలు పండాలి కనక. రేపు పంటలుపండకపోతే మీకు తిండుండదు. చ. . .ల్ల. . .గా ఉందనుకోండి వాతావరణం, Next year no food, అంచేత ప్రకృతి మాత యొక్క తీవ్రత కూడా మీకు వరదానమే. ఇది అర్థం చేసుకుని వెళ్ళండి ఇక్కడ్నుంచి. మీ కష్టాలు తీర్చేటటువంటి బాధ్యత గురువుది ఉంది, తీరుస్తాడు. తీర్చాడు, ఏ భక్తుడికీ తీర్చలేదు మీరు చెప్పండి. కాని ఎప్పుడు తీర్చాలి. గురువుని నిర్ణయించుకోనివ్వండి. మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా నిర్ణయం గురువుదే అది. మీరు చేయగలిగిందేం లేదు అక్కడ. you are helpless. కాని ఆ helplessness లోనే ఆనందముంది. శిష్యుడి యొక్క helplessness గురువుకి ఎంత ముచ్చటగా ఉంటుందో. కాని ఆ helplessness లో కూడా మీరు



చేయగలినటువంటి ప్రత్యామ్నాయ పరిస్థితులు మీరు ఎన్నుకున్నారా? మిమ్మల్ని మీరే క్వశ్చన్ చేసుకోండి. పని పూర్తయిందా లేదా, ఈ కార్యక్రమాలు ఎప్పటికీపూర్తికావు. ఒక యుగాన్ని నిర్మించేటటువంటి కార్యక్రమాలకి మీరు ఒక సంవత్సరం గోల్ పెట్టుకుంటారా? తాత్కాలికమైనటువంటి goals అవి. 2000వ సంవత్సరమని, అంటే 2000వ సం॥ తర్వాత ఇంక పనేం ఉండదా? మనం చాలా పిచ్చివాళ్ళం అసలు.

రామాయణం చదువుతాం. రావణ వధ అయిపోయింది. రామ పట్టాభిషేకం అయిపోయింది. అయిపోయాక రాముడు ఎంత కష్టపడ్డాడో మీకేమైనా అవగాహన ఉందా. రామరాజ్యం, రాముడు పట్టాభిషేకం మీద కూర్చోగానే వచ్చేసిందనా మీ ఉద్దేశ్యం. చంపేయటం ఏముంది ఒకరోజు పని. నిర్మాణ కార్యము ఎన్ని సంవత్సరాలు పట్టిందో రాముడికి, తెలియదు మీకు. ఎంతలాగ ఆ నిర్మాణ కార్యాలలో రాముడు మునిగిపోయాడు అంటే యముడు రావాల్సి వచ్చింది ఆయనకి గుర్తు చేయటానికి "నాయనా నువ్వు ఇక్కడ కాదు ఉండాల్సింది" అని. చదివారా ఆ కథ మీరు? అంటే ఎంతలాగ ఆయన నిర్మాణ కార్యాలలో మునిగిపోయాడోమీరు ఆలోచించుకోండి. ఆయనకి టైమే గుర్తు లేదసలు. తనో అవతారం. నేనీ అవతారాన్ని చాలించాలి అన్నది మర్చిపోయాడాయన. మీరు, మీరు చేస్తున్నటువంటి పనుల్లో అలా మరవగలుగుతున్నారా అన్నది ఆలోచించుకోండి. అదీ రామ కార్యమంటే. రాముడి యొక్క పని ఏ మూడ్‌లో. చేయాలో సీతాదేవిని వెతకటానికి వెళ్ళాడు, వచ్చాడు. అక్కడే రాక్షససంహారం హనుమంతుడొక్కడు చేయగలడు అని మీకు నమ్మకం ఉంది కదా! మరి ఎందుకు చేయలా. Nature is always right. అప్పుడు చెయకూడదది. ఎప్పుడు ఏ టైంలో ఏది చేయాలో మరి మాకెలా తెలుస్తుంది మాష్టారు. మీకు తెలియాల్సిన పనిలేదు. ప్రకృతికి తెలుసు. ప్రకృతికి తెలుసును అన్న నమ్మకం మీకు ఉంటే చాలు, ప్రకృతికి అంతా తెలుసు. ప్రకృతి ఒడిలో ఉన్నటువంటి మనము చేయగలిగినటువంటి పనులు మనస్ఫూర్తిగా మన లోటు లేకుండా చేస్తూ ఉంటాము అనేటటువంట ఏకైక దీక్ష, ఆధ్యాత్మికత.

బాధలుంటాయి, ఉంటాయి. ఆనందకరమైనటువంటి పరిస్థితులు వస్తే ఎగిరి గంతేయాల్సిన పనిలేదు. ఉన్నాయి, ఆనందకరకరమైన పరిస్థితులు ఉన్నాయి. అవుతే ఏంటిట. కాని మీ లక్ష్యం వేపు మీరు వెళుతున్నారా ఏమిటా లక్ష్యం 6 చక్రాలు, 5 కోశాలు, 3 గ్రంధులు. వీటి పరిధిని మీరు దాటగలుగుతున్నారా లేదా? నేనిచ్చినటువంటి సాధనలే కనక చూసుకుంటే ప్రతీ అడుగడుగునా మీరు ఈ direction లో ఎలా వెళుతున్నారో మీకు తెలుస్తూ ఉంటుంది కనక, మీరు ఏ గురువు దగ్గరకి వెళ్ళినా నీకు అభ్యంతరం లే. ఆ గురువు ఏమి చెప్పినా ఈ పద్నాల్గింటిలోనే ఏదో ఒకటి చెప్పాలి ఆయన. 15వది లేదు. ఆ గురువు చెప్పినటువంటి ఏ విధానమయినా సరే మీ 6 చక్రాల జాగరణకి అయినా ఉపయోగపడుతుంది, మీ పంచకోశాల నిర్మాణానికి అయినా ఉపయోగపడుతుంది, లేక మీకు ఉన్నటువంటి 3 గ్రంధులను ఛేదనం చేయటానికి అయినా ఉపయోగపడుతుంది. అప్పుడు మీరు ఏ గురువు దగ్గరికి వెళితేనేం?

నన్ను చాలా మంది అడుగుతూ ఉంటారు, మాష్టారు ధ్యానం, ఏ ధ్యానం చేయమని. 360 రోజులు ఉన్నాయి కదా, 360 రకాల ధ్యానం చేసుకోమని చెప్తాన్నేను. ఒకే ధ్యాన పద్ధతి అవలంబించాల్సిన పనిలే. ఇష్టముంటే ఓ.కె. ఎంచేత, ధ్యానము అనేది చేసేది కాదు అని మీకు గుర్తుంచుకోవాలి అని నా ఉద్దేశ్యము. నిద్ర పోవాలి. ఇవాళ చాప మీద పడుకున్నాం. ఇవాళ కాకివాయిలో పడుకున్నాం, ఇసుకలో పడుకున్నాం. రేపు A/C రూమ్‌లో ఏదో హోటల్‌లో పడుకుంటాం. ఎల్లుండి మామూలుగా మన మంచం మీద ఫ్యాన్లు క్రింద పడుకుంటాం. ఎన్ని రకాల పరిస్థితులలో పడుకుంటున్నారు మీరు. రోజు రోజుకి పరిస్థితులు మారొచ్చు కదా! కాని ప్రతీ రోజుమీరు పడుకుంటున్నారు కదా, పడుకోవటంలో ఏమైనా తేడా వచ్చిందా. నిద్ర స్థితిలో తేడా రాలే. మరి మీరు యే మార్గంలో ధ్యాన స్థితిలోకెళితే నాకేం. ధ్యానస్థితికి వెళ్ళండి మీరు. ధ్యాన స్థితికి వెళ్ళటానికి తలగడా పెట్టుకుని ధ్యానస్థితికి వెళతారో, u-foam bed మీద పడుకుని ధ్యాన స్థితిలోకి వెళతారో, మీ ఇష్టం. కాని మనం ఎంత పిచ్చివాళ్ళమో, ధ్యానస్థితిలోకి వెళ్ళే మార్గాన్ని ధ్యానం అనుకుంటున్నాం మనం. ఏ యంత్రం మీద ధ్యానం చేయాలి. ఏ యంత్రం మీద అయినా ధ్యానం చేయండి. ధ్యానస్థితిలోకి మీరు వెళ్ళిపోతే ఈ యంత్రాలేం అవసరంలే అక్కడ. అర్థమయిందా పాయింట్.

అలాగే ఏ గురువు చెప్పినటువంటి సాధన మీరు చేసినా, చేసుకోండి. ఇవాళ ఫలానా గురువు చేసింది చేసుకోండి.

మీరు ఏదో భక్తుడి జీవిత చరిత్ర చదువుతారు, మీకు మూడ్ వస్తుంది. ఆ భక్తుడు చేసిన మంత్రం చేసుకోండి, ఏమీ అభ్యంతరం లే. రేపు ఇంకో మంత్రం చేసుకోండి. మంత్రం మార్చేస్తే ఏమవుతుంది. ఏమీ అవదు మంత్రం మార్చేస్తే, మంత్రం వల్ల జరగాల్సిందేంటీ, మననం చేసుకోవటం నేర్చుకుని మీ మనోమయ కోశము గట్టిపడటం. మనోమయ కోశము గట్టిపడటానికి మీరేం చేయాలి. మననం చేసుకోండి. ఇవాళ వాకింగుకెళతారు, రేపు యోగాసనాలు వేస్తారు, రేపు జిమ్నాసియంకి వెళతారు. ఇవంతా దేనికి శారీరక ఆరోగ్యానికి. ఎవడైనా అడుగుతున్నాడా ఇవాళ వాకింగు చేశావు కదా జిమ్నాసియంకెందుకు వెళ్ళావయ్యా అని. వెళ్ళు. ఆ రోజు వెళ్ళాలనిపిస్తే జిమ్నాసియంకి వెళ్ళు. కాని ఇవంతా దేనికి ఉపయోగపడుతున్నాయ్ ? శరీరము యొక్క ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతున్నాయో ఏ ఆధ్యాత్మిక సాధన మీరు చేస్తున్నా కూడా ఈ 14 పాయింట్స్ మీదే లింక్ అయి ఉన్నాయి. ఈ 14ని శాస్త్రబద్ధంగా, లయబద్ధంగా on to all కవర్ చేసుకుంటూ one to all స్టెప్ వైజు వెళ్ళవచ్చు మనం. దానికి ఈ ప్రయత్నం మనం చేస్తున్నాం.

కాని ఈవిధంగా సంపాదించుకున్నటువంటి ఆరోగ్యం మీకు ఎక్కడ ఉపయోగపడాలి? ఆశ్రమంలో కాదు. మీ ఇళ్ళల్లో ఉపయోగపడాలి. ఇళ్ళల్లో ఉపయోగపడని ఆధ్యాత్మికత waste కనక, ఎవడైన ఈ ఆసనాలు వేయటం మొదలెడితే ఇంట్లోవాళ్ళు ఆపుతారు. ఎంచేతంటే వాడు పారిపోతాడని భయం. ఎంచేతంటే ఇంటికి ఉపయోగపడడు. ఈనాడు ఆధ్యాత్మికత ఎంత గొప్ప పేరు తెచ్చుకుంది అంటే టెర్రర్ ఇంట్లో వాళ్ళకి. వీడు మొదలెట్టాడంటే ఇంకెందుకు పనికిరాడు ఇంట్లో అని. కాని నిజమైన ఆధ్యాత్మికత మీరు చేస్తే మీ ఇంట్లో వాళ్ళకే కాదు, మీరు సమాజానికి ఉపయోగపడతారు. ప్రపంచానికి ఉపయోగపడతారు. ఈనాడు మీరు చేసినటువంటి సాధనలు అవి ఇక్కడితో ఆగిపోవు, రేపు రాబోయే తరాలకి కూడ ఉపయోగపడతాయి ఇవి. అందుకే కదా C.V.V. వాళ్ళు అలా ఉండి పోయారు. మరి మీ జీవితాల్లో అంత అదృష్టమైన మార్పు తెచ్చుకోవటానికి కొన్ని కఠోరమైనటువంటి మాటలు మాట్లాడినా భరించండి దాన్ని. కాని భరించి "నాకంటే గొప్పవాడెవడైనా ఉంటాడేమో చూసుకో" లోపల అహంకారం ఉందేమో చూసుకోండి. నేను తప్ప ఇంకోడు చేయలేడు. రామకృష్ణకి ఇంకోడు గతి లేదు, నన్ను తప్ప ఎవర్ని పెట్టుకుంటాడు అనుకుంటున్నారు ఏమో! ఆ అహంకారంతో వస్తే మీరు దెబ్బతింటారు. లేదు, నేను పూర్తిగా సహాయపడతాను కాని నన్ను మాత్రం చాలా మృదువుగా నిమరాలి. కుదరదది. వాతపడాల్సి వచ్చినపుడు వాత పడాల్సిందే. nature is always right.

కాని ఒకటి మాత్రము దేనితోను సంబంధం లేకుండా నేను చెప్పగలిగేదేమిటి అంటే ఇంత అద్భుతమైనటువంటి వ్యక్తుల సమూహము నాకింత తొందరగా దొరుకుతుంది అని మాత్రము నేను కలగనలేదు. ఇంత తొందరగా దక్షిణానికి వచ్చి ఇంత సులభంగా, నేను ఇంకా రెండు మూడు జన్మలు ఎత్తాల్సి వస్తుందేమో అనుకునేవాడిని నేను. అనెస్ట్‌గా చెప్పేటట్టువంటి మాటలు ఇవి. మీ ఆర్తిగాని, మీ భావనగాని అద్భుతంగా ఉన్నాయి. కావల్సింది ఒక్కటే, కొంచెం అహంకారాన్ని మర్చిపోయి, మీ శరీరగతమైనటువంటి భావనల్ని మర్చిపోయి, పని అంతా చేస్తున్నారు కష్టపడి, నేను చేస్తున్నాను అనుకుంటున్నారు. మీరు చేయటం లేదు, మీరు చేయలేరు. అదీనేను చెప్పేది. కాస్త తలనొప్పి వస్తే మీరు నా మాటలు వినలేరు. మిగతా సంగతి ఎందుకు. మీరు చేయలేరు మీరు.

మీ ద్వారా జరుగుతోంది, అది మీ అదృష్టం. అది అర్థం చేసుకోండి ఎప్పుడు. nature is always right అంటంలో నా ఉద్దేశ్యం, మీరు ఇంకా మర్చిపోలేకుండా ఉన్నారు. నేను చేస్తున్నాను ఈ పని అనుకుంటున్నారు. మీరు చేయలేరమ్మా. . . మీరు చేయలేరు. అసంభవం. ప్రకృతి ఒప్పుకోకపోతే మీ శరీరాన్ని, చెప్తున్నాను కదా ఇప్పుడే కాస్త తలనొప్పి వస్తే నేనీ లెక్చరేం కొడతాన్నేను. అక్కడికి పోయి పడుకుంటాన్నేను, కదా! అంచేత మేము చేస్తున్నాము అన్నది మర్చిపోండి. మీ ద్వారా జరగుతోంది, చాలా ఆనందించండి. నేను చాలా కష్టపరిస్థితులలో ఉన్నాను, ఉండు. నేను చాలా సుఖ పరిస్థితులలో ఉన్నాను, ఉండు. మీరు కష్టంగా ఉన్నారా, సుఖంగాఉన్నారా మర్చిపోండి మీరు. సుఖ దుఃఖే సమేకృత్వా లాభాలాభౌ జయాజయౌ తతో యుద్ధాయ యుద్ధస్య.

ఒక మహత్తరమైనటువంటి కారణము కోసము మనం ఎంత చేయగలుగుతామో కలసి మెలసి అంతా చేస్తాము అనేటటువంటి దీక్షను తీసుకుంటూ మళ్ళీ ఇవాళ ఇచ్చినటువంటి మంత్రాన్ని గుర్తుంచుకోండి. nature is always right. ఎక్కడ మీరు ఎప్పుడు ఎక్కడ ఉన్నారో అదే కరెక్ట్. గబగబగబా మీరు ఇక్కడికి వచ్చేయాలనుకున్నారు. కొన్ని కారణాలచేత ఆ రోజు అక్కడికి రాలేకపోయారు. ఇంక అదే మనస్సులో , నేను కాకివాయికి వెళ్ళాలనుకున్నాను.



రాలేకపోయాను. ఊహు మీరు అక్కడ ఉండటమే కరెక్ట్. కరెక్ట్ కనకే ప్రకృతి అక్కడ ఉంచింది మిమ్మల్ని. కాని బాధవల్ల మీరేం చేస్తున్నారు? అక్కడ చేయవలసిన పనిని మీరు సక్రమంగా నిర్వర్తించలేకపోతారు. అది తప్పు. ఎక్కడ మీరు ఉన్నారో అక్కడ మీ కార్యక్రమాలను చాలా కరెక్ట్‌గా నిర్వర్తించుకోండి. ఇక్కడ ఉంటే ఇక్కడ, అక్కడుంటే అక్కడ. కాని ఎక్కడున్నా కూడా పరిస్థితుల్ని మార్చుకోవటానికి చేసే ప్రయత్నం చేస్తూ, పరిస్థితులు ఎలాగున్నా కూడా దాన్ని పూర్తిగా స్వీకరించటమే నిజమైనటువంటి ఆధ్యాత్మికత. ఇది మనస్సులో పెట్టుకుని వెళ్ళండి.

ధృతరాష్ట్రుడు, దుర్యోధనుడు అవినీతిని ఇంక వదలరని నిర్ధారణ కావించుకొన్న విదురుడు వారి సాన్నిధ్యం, వారి ద్వారా లభించే అన్నము కూడా తన చిత్తవృత్తులను, ఆచరణను మలినపరుస్తామని గుర్తించి నగరానికి బయట ఒక కుటీరం వేసుకొని భార్యా సమేతంగా జీవించనారంభించాడు. అడవి నుండి తెచ్చుకొన్న కందమూలాలు, కూరగాయలతో కడుపు నింపుకొంటూ సత్కర్మాచరణతోను, ప్రభు స్మరణతోను రోజులు గడపసాగేరు. సంధి నిమిత్తం శ్రీకృష్ణుడు దూతగా వచ్చినప్పుడు సంధి ప్రయత్నాలు విఫలమవ్వగా కృష్ణుడు విదురుని ఇంటికి భోజనాన్కి వెళ్ళటం సంభవించింది. విదురుడు తాను తింటున్న ఆకులు అలములు కృష్ణపరమాత్మకు పెట్టలేక బాధతో "ప్రభూ! భోజన సమయం అయి ఉండి ఆకలితో ఉండి కూడా ద్రోణుడు, ధృతరాష్ట్రుడు మొ॥న పెద్దలు యేర్పాటు చేసిన షడ్రసోపేతమైన విందు స్వీకరించక ఎందుకు వదలి ఈ పేదవాని ఇంటికి వచ్చారని ప్రశ్నిస్తాడు.కృష్ణ పరమాత్మ మందస్మిత వదనారవిందుడై తండ్రీ! ఏ భోజనం నీ గొంతు దిగక, నీచే అపవిత్రమైనదిగా భావించబడి తృణీకరించబడిందో దానిని నేను మాత్రం ఎలా స్వీకరించగలను. నీకు పవిత్రంగానూ, ప్రీతి పాత్రంగాను అనిపించినది ఎలాంటి భోజనమైనా నాకు రుచిస్తుంది. త్వరగా వడ్డించు, ఆకలవుతోంది అంటూ పరమాత్ముడు కోరగా విదురుని కన్నులు ఆనంద బాష్పాలతో నిండేయి.

కేవలం ప్రభుస్మరణ మాత్రాన మనకు పదార్థాలు కాక, సంస్కారాలే ప్రియమైనవిగా తోచినపుడు పరమాత్మ యొక్క ఆకలి తీర్చగలిగేది భావనేగాని, పదార్థాలా? ఆ భావనకు విదురదంపతుల వద్ద కొరత ఏమున్నది. కేవలం శాకపాకాల ఆధారంతోనే ఇక్కడ దివ్యమైన అనుభూతిని ఇచ్చి పుచ్చుకోవటం జరిగింది. ఇరువురూ ధన్యులయ్యారు.

స్వార్థపరులు ఓదార్యంతో సౌకర్యాలు కల్పించాలని ఆరాటపడేది ఏదో ఒక స్వార్థంతోనే గాని కర్తవ్య భావనతో మాత్రం కాదు. తమకు ఉన్న వాటిని కొద్దో గొప్పో సమర్పించి దానికి పది రెట్లు పొందాలనే కోరికతోనే భగవంతునికి కూడా అనేక మంది అనేకం సమర్పిస్తూ ఉంటారు. కానీ ఇటువంటి తుచ్ఛమైన ఔదార్య ప్రకటన భగవంతుడు కాదు కదా భగవత్ భక్తుడు కూడా ఏమాత్రం స్వీకరించడు. ఈ చెడు సాంప్రదాయం, అలవాటు నుండి దైవం, దైవభక్తులు కూడా వీలైనంత దూరంగా పారిపోవాలని చూస్తూ ఉంటారు.

# జీవనవిద్యను చక్కగా నేర్పే గురువు సూర్యుడు

సూర్యుడు పైకి కనిపించేటట్లు మన కందిస్తాడు వెలుగును, వేడిమిని, శక్తిని. అంతకన్న గొప్ప విశేషమైన కానుకలను మనకు అదృశ్యంగా ప్రసాదిస్తాడు ప్రేరణ రూపంలో. అంతఃకరణలో గ్రహణశీలత తగినంతగా పెరిగితే ఆ విషయం అర్ధమవుతుంది. సూర్యుడు కేవలం ప్రాణదాత మాత్రమే కాదు. ఏ విధంగా జీవించాలి అనే విషయాన్ని మనకు నేర్పే గురువు గూడా. సౌరమండలం మీద తత్సంబంధమైన గ్రహ నక్షత్రాల మీద, వాటి గతి విధులమీద, మనం దృష్టి సారిస్తే విశ్వము యొక్క విశాలత్వమేగాక, ఆ విశ్వనిర్మాత యొక్క గొప్పతనం కూడా తెలుస్తుంది. మనం ఏ విధంగా జీవితాన్ని గడపాలనే రీతి, నీతి గూడా అవగత మవుతుంది.

సమస్త గ్రహనక్షత్రములు, సదా క్రియాశీలంగానే వుంటాయి. ఆ గతి శీలతపైనే వాని మనుగడ ఆధారపడి వుంటుంది. సమస్త పిండాండములు తమ పరిధిలో తిరుగుతూ వుంటాయి. దానితో పాటు కేంద్రం మీద గూడా ధ్యానం వుంచి, సంబంధం కలిగి వుంటాయి. తమకు శక్తి నందించే, తమకు సంరక్షణను, సుస్థిరత్వాన్ని అందించే కేంద్రమైన సూర్యుని చుట్టూ గూడా పరిభ్రమిస్తాయి.

ఈ ప్రక్రియను జాగ్రత్తగా గమినిస్తే, పరమ నియంత యొక్క యిచ్ఛ మనకు కొంచెం అర్ధమవుతుంది. అప్పుడు మనం ఆనందంతో ఆయన అను శాసనం ప్రకారం నడచుకునేటందుకు సంసిద్ధులం కాగలుగుతాము. గ్రహాలు, ఉపగ్రహాలూ తమ కక్ష్యలో పరిభ్రమణం చేస్తుంటాయి. వ్యక్తిగత జీవనము యొక్క సువ్యవస్థత, ఆలోచన, నియమపాలన, క్రమబద్ధతా వీటినన్నిటినీ గ్రహాల, ఉపగ్రహాల గతి తప్పని పరిభ్రమణాన్ని గమనించి నేర్చుకోవాలి. ఆ విధంగా అవి నడుచుకోకపోతే వాటి గతి దుర్గతియే గదా! మనుష్యుని విషయంలో గూడా, యిదే సూత్రం వర్తిస్తుంది. అతడు సోమరితనంతో, క్రమశిక్షణ లేకుండా ప్రవరిస్తే, పరమేశ్వరుని యిచ్ఛను ఉల్లంఘించినట్లే. దానికి తగిన దండనను గూడా అనుభవించి తీరవలసిందే. అటువంటి క్షుద్ర గ్రహ కీటకముల (ASTEROIDS) ఒక శృంఖల గూడా ఈ బ్రహ్మాండంలో తిరుగాడుతూ ఉంటుంది. అది దాని గతి విధులను ఉల్లంఘించినప్పుడు దాని అస్తిత్వాన్నే కోలుపోతుంది.

మనం మన పరిధిలో నియమిత రూపంలో క్రమ శిక్షణతో ప్రవర్తించడమే గాకుండా సంఘం, సమాజం అనే కేంద్రం బిందువుయడల గూడా మన ప్రవర్తన సవ్యంగా ఉంచుకోవాలి. సూర్యుని చుట్టూ గ్రహ, నక్షత్రాలు గతి తప్పకుండా పరిభ్రమిస్తున్నట్లుగానే, సమాజం యడల తన కర్తవ్యాన్ని పరిపాలిస్తూ మనుష్యుడు మెలకువగా, చురుకుగా ప్రవర్తించాలి. సౌరమండలంలోని గ్రహాలన్నీ సూర్యునివద్ద నుండి కొద్దిగానో, గొప్పగానో ప్రయోజనం పొందుతున్నాయి. అది బందయిపోతే, అవి మృత స్థితికి చేరుకుంటాయి. సమాజము నుండి మనం పొందుతున్నది బందయిపోతే మన గతీ అంతే. మన మనుగడకే ప్రమాదం సంభవిస్తుంది. సుఖములు, సదుపాయాలు వ్యక్తి ఏకాకిగా అనుభవించడానికి ఉద్దేశింపబడలేదు. సమాజం యొక్క సహకారంతో మాత్రమే వ్యక్తి యొక్క సుఖ, సౌభాగ్యాలు వికసిత మవటం సంభవం. సమాజము నుండి మనం పొందిన దానికి ఋణం తీర్చుకోవడానికి సమాజానికి మనం యివ్వవలసింది యివ్వాలి. సౌరమండలము యొక్క సహకారం లేకపోతే, సూర్యుని మనుగడకు గూడా ప్రమాదం వాటిల్లవచ్చు. అందువలన నియమిత రూపంలో గ్రహములు సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తూ, తమ శక్తిని సామర్థ్యాన్ని పొంది ఉంటే సూర్యుడు తన అనుదానాన్ని గ్రహములకు అందిస్తూ ఉంటాడు. పాలన, పోషణల విషయం చూసుకుంటాడు. ఈ అన్యోన్యాశ్రయ ప్రక్రియయే సౌరమండలము యొక్క స్థిరత్వానికి వెన్నెముక. అది విరగిపోతే, ఈ సుందర సౌరపరివారం తన అస్థిత్వాన్నే కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది.

వ్యక్తికీ, సమాజానికీ మధ్యగూడా యిటువంటి సుధృఢమైన విధి వ్యవస్థ నడుస్తూ ఉండాలి. సమాజము యొక్క మూస (అచ్చు) గూడా వ్యక్తులను వికసింపచేయగలిగే రీతిలో ఉండాలి. అప్పుడు వ్యక్తి సమాజాన్ని తీక్షణంగా, శక్తివంతంగా ఉంచడంలో తన సహకారాన్ని అందిస్తాడు. సౌర మండలంలో గల సువ్యవస్థ, వ్యక్తి -సమాజ సంఘటనలో గూడా ఉండి తీరాలి.

ఇందులో మనం అందరి సౌభాగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. క్షుద్రమైన క్రిమికీటకాదుల రీతిలో



జీవించడం కాదు. జీవితాన్ని అమృతోపమం చేసుకోవాలి. ఇతర గ్రహగోళాలలో లేని సాధన సంపత్తి మన గ్రహంపై ఉన్నందున మన అదృష్టానికి మనం గర్వపడుతూ సక్రమంగా జీవించఢం నేర్చుకోవాలి. అందరి సౌభాగ్యానికీ బాధ్యత మన అందరిపైనా ఉన్నది. అప్పుడు మనను సృష్టించిన పరమాత్మ వాంఛ నెరవేరుతుంది.

వైజ్ఞానికులు సౌరమండల స్థితిని అధ్యయనం చేసి, భూమికి సూర్యునికీ మధ్య గల దూరం తొమ్మిది కోట్ల ఇరవై ఐదు లక్షల మైళ్ళుగా అంచనా వేశారు. ఒక మనిషి వేరేదీ చేయకుండా అదే పనిగా నిమిషానికి వందలెక్కిస్తూ ఉంటే 9.25 కోట్లు లెక్క పెట్టటానికి అన్నం, నీళ్లు, నిద్ర గూడా లేక పోతేనే పదకొండు నెలలు పడుతుంది. సూర్యుని వ్యాసార్థం భూమి వ్యాసార్థం కంటే 109 రెట్లు ఎక్కువ. అందువలన సూర్యుని ఘన పరిమాణం 109×109×109 రెట్లు. పదమూడు లక్షల భూగోళాలను కలిపితే ఒక సూర్యగోళంతో సమాన మవుతుంది.

సూర్యుని ఆకర్షణ శక్తితో 7900 మైళ్ళ వ్యాసం గల భూగోళం తన చుట్టూ తాను తిరుగుతుంది. 23 గంటల 56 నిమిషాలలో తన చుట్టూ తాను ఒకసారి తిరుగుతుంది. అందువల్ల పగలు, రాత్రి ఏర్పడతాయి. మనం భూమి మీద నివశిస్తూ ఉండటం వల్ల భూమి యొక్క పరిభ్రమణం మనకు కనిపించదు. అందువలననే కనిపించేది మాత్రమే నిజం కాదనీ, వివేక విచారములనే గీటు రాళ్లతో సిద్ధాంతాల మేలిమిని స్వీకరించాలి.

ప్రపంచ మందలి ప్రతి అణువూ గతి శీలంగానే ఉన్నది. ఇచ్ఛలు, అభిలాషలు, జడములుగానో, మృతి చెంది గానీ ఉంటే మాత్రమే అక్కడ గతిశీలత వుండదు. భూమి తన చుట్టు తాను తిరగడంతోనే సంతృప్తి చెందటం లేదు. సూర్యుని గురుత్వాకర్షణ శక్తితో బంధింపబడి తన చూటూ తాను నర్తిస్తూ, సూర్యుని చుట్టూ తిరుగుతున్నది. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి 365 1/4 దినములు పడుతుంది. దినంలో 1/4 భాగం ఎక్కువ పడుతుండటంవలన 4 సంవత్సరాల కొకసారి లీపు సంవత్సరం వచ్చి అందులో 366 రోజులు వుంటాయి.

సూర్యునికి అతి సమీపంలో వున్న అతి చిన్న గ్రహం బుధుడు. దాని వ్యాసం 3000 మైళ్ళు మాత్రమే. బుధగ్రహం సూర్యునికి 3 కోట్ల 60 లక్షల మైళ్ళ దూరంలో సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నది. బుధగ్రహం తన చుట్టూ తాను తిరగడానికి 88 రోజులు పడుతుంది. అంటే బుధగ్రహంలో పగలు, భూమి మీద 44 రోజులతో సమానం. రాత్రి 44 రోజులతో సమానం. మనం భూమి మీది పరిస్థితులనే గాక, యితర గ్రహాలలోని పరిస్థితులను గమనిస్తేగాని సృష్టి వైచిత్ర్యం అర్థంగాదు. విశ్వంలోని ఒక బిందువు వద్ద అసలు రాత్రీ గానీ, పగలుగానీ ఉండనే ఉండదు.

బుధునివలెనే శుక్రుడు గూడా అంతర్గ్రహమే. అంతర్గ్రహం అంటే భూమికీ, సూర్యునికీ మధ్య ఉండే గ్రహం. శుక్రుడు గూడా గతిశీలమైన పిండమే. శుక్ర గ్రహం తన చుట్టూ తాను తిరగడానికి 30 రోజులు, సూర్యునిచుట్టూ ప్రదక్షిణం చేయడానికి 225 రోజులు పడుతుంది. ఆలోచించి చూస్తే ఆశ్చర్యజనకంగా భయానకంగా ఉంటుంది. అక్కడ పగలు 112.5 రోజుల రాత్రి 112.5 రోజులు. దీనిని బట్టి చూస్తే, మన మనుగడ కొరకు భగవంతుడు భూమి మీద ఎంతటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాడో అర్థమవుతుంది.

ఇప్పుడు కొంచం అవలి దిశ వైపు పయనించి చూస్తే, భూమికి 4 కోట్ల 90 లక్షల మైళ్ల దూరంలో కుజగ్రహం ఉన్నది. అది తన చుట్టూ తాను తిరగడానికి 24 గంటల 37 నిమిషాలు పడుతుంది. అంటే అక్కడ పగలు రాత్రి దాదాపుగా భూమితో సమానంగా ఉంటాయి. కుజగ్రహం సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేయడానికి 687 రోజులు పడుతుంది.

దాని తరువాత బృహస్పతి (గురు) గ్రహం ఉన్నది. అది దాదాపుగా భూమికి వెయ్యి రెట్లు పెద్దది. సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేయడానికి గురుగ్రహానికి 12 సంవత్సరాలు పడుతుంది. అంటే ఆ గ్రహంలో 4 సంవత్సరాలు వేసవి, 4 సంవత్సరాలు 4 అతిశీతలం, 4 సంవత్సరాలు సామాన్య వాతావరణం ఉంటుంది. అంతటి భారీ గ్రహమైన గురువు. తన చుట్టూ తాను తిరగడానికి 9 గంటల 50 నిమిషాలు మాత్రమే పడుతుంది. అంటే పగలు 4 గంటల 55 నిమిషాలు, రాత్రి 4గం॥ 55 ని॥ మాత్రమే. ఇంకా విచిత్రం, అంత చిన్న రాత్రిలో 12 మంది చంద్రులు ఒక్కసారిగా వెన్నెల కాస్తారు.

శనిని చెడు గ్రహంగా భావిస్తారు. కాని అది వాస్తవం కాదు. అది సార్వభౌమిక నియమాలను పాలించడం మాత్రమే చేస్తుంది. తన చుట్టూ తాను తిరగడానికి 10 గం॥ 14ని॥ పడుతుంది. సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేయడానికి 29 1/2 సంవత్సరాలు పడుతుంది. యురేనస్ తన చుట్టూ తాను తిరగడానికి 10 గంటల 48ని॥ పడితే సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేయడానికి 84 సంవత్సరాలు పడుతుంది. నెప్ట్యూన్ తన చుట్టూ తాను తిరగడానికి 15 గం॥ 48ని॥ పడితే, సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేయడానికి 165 సంవత్సరాలు పడుతుంది. ప్లూటో తనచుట్టూ తాను తిరగడానికి 6 1/2 రోజులు పడుతుంది. సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేయడానికి 248 సంవత్సరాలు పడుతుంది.

మన సౌరమండలమందలి ఈ మహాసదస్యులే గాక మరి కొన్ని క్షుద్ర గ్రహాలు గూడా కనిపిస్తూ ఉంటాయి. కొన్ని కక్ష్యలను, మరికొన్ని గతిని, మార్చుకుంటూ ఉంటాయి. అందువల్ల ఈ అతిక్రమణవల్ల అవి పొందే లబ్ధి ఏమిటి? అస్తవ్యస్తంగా, వ్యవస్థారహితంగా తయారువుతాయి. ఎగతాళి చేయబడి, క్షుద్రంగా పరిగణింపబడతాయి. ప్రకృతికి వ్యతిరేకంగా నడవడం వల్ల అవి నష్టపోవడమే గాక యితరులకు కూడా కష్టం కలిగిస్తాయి. అవి తప్పుకు పోవడానికి గూడా పరిమితి ఉంటుంది. మహత్వాన్ని కోల్పోయి, క్షుద్రత్వాన్ని పొందుతాయి. అదే విధంగా మానవుడు ప్రకృతి నియమాల నుల్లంఘిస్తే మహత్వాన్ని కోలుపోయి, క్షుద్రతనే పొందుతాడు. దుర్దశలోపడతాడు.

ఖగోళ శాస్త్రజ్ఞులు ఈ క్షుద్ర గ్రహాలకు పేర్లు పెట్టకుండా నంబర్లు మాత్రమే యిచ్చారు. ఇవి వస్తుతః చంచలమైనవి. 133వ నంబరు క్షుద్రగ్రహం ఈరాన్ అనేది కొన్ని కోట్ల మైళ్ళ దూరంలో తిరుగుతూ భూమికి 2 1/2 కోట్ల మైళ్ళ దూరానికి వచ్చింది. 15, 66 నంబరు గ్రహాలు 1968 భూమికి దాపునకు వచ్చి ఢీకొన బోయినాయి. ఇవి కొన్ని సూర్యునికి, బుధునికి మధ్యగల అత్యుష్ణ ప్రదేశంలోనికి గూడా ప్రవేశించాయి.

హెర్మెస్ అనే గ్రహం గూడా 1937లో భూగ్రహవాసులకు భయం కలిగించేటంత దగ్గరకు వచ్చింది. అది ఏమైపోయిందో తెలియదు. సూర్యుడు తన చుట్టుతాను తిరుగుతూ, తన గ్రహాలనన్నింటినీ సంరక్షిస్తాడు. ఒక్క సూర్యుడే గాదు, బ్రహ్మాండమునందలి ప్రతిపిండమూ గతిశీలమే.

సమస్త సృష్టి ఒక కేంద్రం నుండి ఉద్భవించింది. అది విరాట్ బ్రహ్మాండానికి నాభి. విరాట్ చేతన దాని అంశయే. ఆ సార్వభౌమిక దివ్య చేతనను దర్శించడమే ధ్యేయంగా, నిర్జీవ గ్రహాలన్నీ ప్రవర్తిస్తుంటే మానవీయ చేతన ఎందుకు ప్రయత్నం చేయడం లేదు ?

ఆకాశంలోగల సూర్యుడు, సౌర కుంటుంబమూ, ఆకాశమునకు శోభ చేకూర్చడం మాత్రమేగాక, జీవన విద్య యొక్క మహత్వపూర్ణ శిక్షణను గూడా యిస్తున్నాయి. సూర్యుని ఆధ్యాత్మిక మహత్వాన్ని గ్రహించలేకపోయినా ప్రత్యేక గతివిధులనుబట్టి జీవితాన్ని సువ్యస్థితం చేసుకోవడం నేర్చుకోవచ్చు. సూర్యుడు బ్రహ్మాండమునకు అధిపతి. అందువల్లనే గ్రహ, నక్షత్రాలన్నీ సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయి. ఎవరైనా గ్రూపు లీడరు, జనసామాన్యానికి మార్గదర్శనము నిచ్చే సృజేతస్థాయి వ్యక్తికీ ఏ లక్షణాలు ఉండాలో సూర్యభగవానుని కార్యకలాపాలు నుండి నేర్చుకోవాలి. అట్టి శిక్షణ పొందిననాడు మనం సూర్య భగవానునివలె మన జీవితాన్ని సఫలం చేసుకొని కీర్తి, ప్రతిష్ఠలను పొందవచ్చు.

> డాక్టరు మహేంద్రనాథ్ సర్కార్ కలకత్తాలోని ప్రఖ్యాతి చెందిన వైద్యుడు. ఆయన రామకృష్ణ పరమహంసను కలుసుకోవాలని వెళ్ళి తోటలో తిరుగుతున్న పరమహంసను చూచి తోటమాలిగా భావించి ఓ కూలీ! కొద్దిగా పూవు లియ్యవయ్యా, పరమహంసకు సమర్పించుకోవాలి అని అడగటం జరిగింది. చిరుదరహాసంతో మంచి మంచి పూవులను త్రుంచి పరమహంస డాక్టరుకి ఇస్తారు. ఇది జరిగిన కొంత సేపటికి సత్సంగం హాలులో కూర్చుని ఉన్న పరమహంసను దర్శించాలని ఉవ్విళ్లూరుతూ పుష్పగుచ్ఛాలతో ప్రవేశించిన డాక్టరు సిగ్గుతోను, ఆశ్చర్యంతోను తలమునకలవుతాడు. ఇటువంటి వినమ్రతే వ్యక్తిని మహాత్ముడుగా మారుస్తుందని గుర్తించిన డాక్టరు పరమహంస పాదాలపై మోకరిల్లుతాడు.



# భగవానుని అద్భుతసృష్టి మానవ శరీరము

ఏ కాయకళేబరంలో ప్రాణాగ్ని సముచ్చయ రూపంలో కుండలినీశక్తి మూడున్నర చుట్టలు చుట్టుకుని వెలుగుతున్నదో, అది స్వయంగా విలక్షణతలో తక్కువదేమీకాదు. రక్త మాంసములతో కూడిన ఈ పిండం అనుపమ కళాఖండంగా చెప్పబడింది. ఇందులో అనంతమైన అలౌకిక శక్తుల భాండాగారము నిద్రాణమై పడివున్నది. స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలరూపంలో ఇందు సక్రియత, విచారణ, భావన, నిష్ఠ, ప్రజ్ఞ, శ్రద్ధల వంటి విభూతులు వెలుగుతుంటాయి. వీటిని జాగృతం, వికసితం చేయడంతో మనుష్యుడు క్షుద్రుడుగాక, మహాత్ముడుగా, నరుడుగా, నారాయణుడుగా మారతాడు.

పంచతత్వాలతో తయారైన ఈ కాయం, విశ్వ బ్రహ్మాండంలో గల అన్నిటికంటే విలక్షణ శక్తిని కలిగివున్న POWER HOUSE వంటిది. వైజ్ఞానిక శిరోరత్నమైన ఐన్‌స్టెయిన్ తన శక్తి సిద్ధాంతంలో $E= MC^2$ అని ప్రతిపాదించాడు. ఒక పరమాణువు నుండి 3,50,000 క్యాలరీల శక్తి ఉత్పాదన జరుగుతుంది. మనుష్య శరీరం విశ్వ బ్రహ్మాండంలోని సమస్త స్థూల, సూక్ష్మ, అదృశ్యకణ సముదాయంతో నిర్మింపబడింది. సగటున అరవై కిలోగ్రాములు బరువుగల స్థూల శరీరంలో ప్రత్యక్ష రూపంలో, దివ్య తత్వాలతో తయారు చేయబడిన సూక్ష్మ, కారణ శరీరాలలో ఎంత అధిక శక్తి భాండాగారం దాగి ఉన్నదో, దాన్ని గురించి అనుమానమేమీ లేదు. శక్తి పుంజం కావటం వల్లనే దాన్ని "జ్యోతిషాం జ్యోతి" అని పిలుస్తారు. శరీర మాద్యం ఖలు ధర్మసాధనం అంటే అర్థం, ఋషుల భాషల్లో శరీరము యొక్క సాధన, జాగృతి, సునియోజనలను లోకమంగళ హేతువులుగా చేయమనే నిర్దేశం.

మనిషి శరీరంలోని అంగ, ప్రత్యంగాల కార్యకలాపాలను గమినిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. హృదయాన్ని తీసుకుంటే, రక్త ప్రవాహం నదీ ప్రవాహం వంటిది గాదు. ఒక శక్తివంతమైన పవరుతో, పీడనశక్తితో జోడించిన నీటివలె ప్రవహిస్తుంది. గుండె ఒక నిమిషములో 72 సార్లు కొట్టుకుంటుంది. ఒక్కొక్కసారి గుండె కొట్టుకోటంతో లెక్కపెట్టలేనన్ని విద్యుత్తరంగాలు చలిస్తాయి. వీటిని ఎలక్ట్రోకార్డియాగ్రాం, హిజ్జండల్ కార్డియో గ్రామ్ ద్వారా గమనించవచ్చు. సెకండులో 0.83 కాలం మాత్రమే గుండెకు విశ్రాంతి దొరుకుతుంది.

హృదయంతోపాటు ఊపిరితిత్తులు గూడా జాన్మాంతం వరకూ విశ్రాంతి ఎరుగవు. అవి 20 నుండి 30 అంగుళాల ప్రమాణంలో గాలిని నింపుకుని చలిస్తూ ఉంటాయి. శ్వాస నిమిషానికి 18 నుండి 20 సార్ల వరకూ వుంటుంది. శరీరానికి ఆక్సిజన్‌ను అందించి, చెడు వాయువును బయటకి నెట్టటం జరుగుతూ వుంటుంది. వాయుకోష్టములు సంఖ్య వేలల్లో ఉంటుంది. వీటిని ఒకదాని వెంట ఒకటి పేరిస్తే శరీరానికి 55 రెట్లు ఉంటుంది. మూత్రపిండాలు బూడిద రంగు ఆపిల్ ఆకృతిలో 150 గ్రా॥ బరువు వుంటాయి. ఒక్కొక్క మూత్ర పిండం 4 అంగుళాల పొడవు, ఒకటిన్నర అంగుళం ఎత్తు, 2 అంగుళాల వెడల్పు ఉంటుంది. శ్వాసకోశాలు వాయువును శుద్ధి చేసినట్లుగా, ఇవి జలాన్ని శుద్ధి చేస్తాయి. అనవసరమైన నీటిని మూత్రం రూపంలో బయటికి పంపిస్తాయి. వీటిలో 10 లక్షలకు మించిన నాళికలు వున్నాయి. ఒక్క గంటలో ఇవి శుద్ధిచేసిన రక్తం బరువు మన శరీరం బరువుకు రెట్టింపు వుంటుంది.

అమాశయం పని ఆహారాన్ని జీర్ణం చేయటం. ఇది అత్యంతం జటిలం, విలక్షణం గూడా. ఇది ఒక చిన్న రసాయనశాల వంటిది. ఇందులో ఎన్నోరకాల రసాయన పదార్థాలు వినియోగింపబడతాయి. కళ్ళు, చెవుల అన్నిటి పనీ చూస్తే అన్నీ ఆశ్చర్యజనకంగానే ఉంటాయి.

చర్మం శరీరానికి రక్షణ కవచంగా పనిచేస్తూ వుంటుంది. మనుష్య చర్మాన్ని పరీక్షిస్తే సుమారు 250 చ.అ. వుంటుంది. దీని బరువు సుమారు 3.3/4 కి.గ్రా. వుంటుంది. ఒక చదరపు అంగుళం చర్మంలో 82 అడుగుల పొడవు గల నాడులు వుంటాయి. 12 అడుగుల పొడవుగల రక్త నాళాలు వుంటాయి. రోమకూపాలు రోజుకు ఒక పౌను చెమటను బయటకి నెడతాయి.

శ్వాసక్రియ ఒక్క శ్వాసకోశాల ద్వారానే కాక చర్మం ద్వారా గూడా జరుగుతుంది, చర్మంలో వ్యాపించివున్న

జ్ఞాన తంతువుల పొడవు 450 మైళ్ళు ఉంటుంది. త్వచయొక్క "మెలేనిన్" రసాయనం చర్మం రంగు తెలుపు, పసుపు, నలుపు రంగులకు కారణభూతమవుతుంది.

సాధారణంగా చర్మం 0.3 నుండి 3 మి.మీ. వరకు మందం ఉంటుంది. అన్నిటికన్నా పీలగా 0.5 మి.మీ మందం కాళ్ళ మీద ఉంటుంది. అరికాలిపైన మందం ఎక్కువగా సుమారు 6మి.మీ ఉంటుంది. చర్మంలో లెక్కకు మించిన చిన్నచిన్న రోమకూపాలు ఉంటాయి. సుమారుగా 3 1/2 కోట్లు ఉండవచ్చు. ఎనాటమీ ఆధారంగా శరీరం 6 పొరలుగా వుంటుంది. వాటి కార్యక్రమాలు విభిన్నంగా ఉంటాయి.

సువిఖ్యాత వైజ్ఞానికుడు డా॥ లోగన్ క్లెన్‌డేనింగ్ దీన్ని ఒక విలక్షణమైన రహస్యమయ సంరచనగా వర్ణిస్తాడు. శరీరం మీద చర్మం అంతటా వ్యాపించి నిష్క్రియంగా ఉండక సక్రియమైన అవయవంగా వర్ణిస్తాడు. చర్మము యొక్క ముఖ్యమైన పని స్పర్శ. ఈ సన్నని ఆవరణలో గొప్ప శక్తులు ఇమిడి వున్నాయి. ఇవి వికసిస్తే ఇంద్రియాలన్నీ చక్కగా పని చేస్తాయి. వికసించి ప్రశిక్షితమైన చర్మం, నాలుక, ముక్కు, చెవులు, కండ్లు చేసే పనులలో అతీంద్రియ శక్తులను వెలికితీయగలడు. రాబోయే రోజుల్లో చర్మం యొక్క శక్తులు నిదానంగా మనకు తెలుస్తాయి. చర్మంతోనే చూడగలగటం, రుచి చూడటం జరుగుతుంది. గ్రుడ్డివారు, చెవిటివారు చర్మంతో చూడగలరు.

మానవుని మెదడు నిర్మాణం ఇంకా విలక్షణమైనది. 26 చ.అం. పరిమాణం గల చిన్న చుట్టలో 3 పౌండ్ల బరువు గల మెదడు భవిష్యత్తుకు వర్తమానానికి సంబంధించిన సమస్త జ్ఞానాన్ని తనలో ఇముడ్చుకుని ఉన్నది. కాని, నిద్రాణమైవున్నది. అందులో సంపూర్ణ ఈశ్వరీయ శక్తులు బీజరూపంలో ప్రకాశిస్తున్నాయి. మనిషి మెదడులో 24 కోట్ల కోశాలు తంత్ర పరంగానూ, 2400 కోట్ల, 5 లక్షల తంతువుల గ్రేమేటర్ పేరుతో పసుపుపచ్చ, తెలుపు రంగుల ద్రవం నిండి వుంటుంది. ఈ మెదడు సమస్త శారీరక ప్రక్రియలను, మాంస కండరములను, శ్వాస ప్రశ్వాసలను నియంత్రణ చేస్తుంది. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలుగా మన చుట్టూ వ్యాపించివున్న పంచతన్మాత్రలతో మార్పు చేర్పులను ఇది గ్రహిస్తుంది. వాటిని విశ్లేషించి గ్రహిస్తుంది. అంతే గాక పూర్వ విషయాలు, ఇప్పటి విషయాలు, పూర్వజన్మలు, ఈ జన్మ సంస్కారాలు, సుఖ దుఃఖాల అనుభూతులు, అన్నీ మెదడులో ఉంటాయి. దీన్ని వైజ్ఞానికుల గూడా ధృవపరిచారు.

అంతః స్రావ గ్రంథులు, బహిః స్రావ గ్రంథుల సంరచన, కార్య ప్రణాళిక చూస్తే ఒక గారడీలాగా కనిపిస్తుంది. ఈ గ్రంథులు మనిషి శారీరక నిర్మాణానికి సహకరించటమే గాక చేతన, అచేతన మస్తిష్కాలపై గూడా రహస్య రీతిలో ప్రభావం చూపుతాయి.

శరీరంలోని జీవకోశాలు చిన్నవిగా ఉంటాయి. శరీరమంతటా ఈ జీవకోశాల సముద్రం వ్యాపించి వుంటుంది. అందులో 65 శాతం జలం. అందులో సైటోప్లాజమ్, నాభిక, జైవిక తత్వాలు తేలియాడుతూ ఉంటాయి. ఈ తత్వాల నిర్మాణంలో కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్, నైట్రోజన్, ఫాస్ఫరస్ మొదలైన ధాతువులు ఉంటాయి. శరీరశాస్త్రాన్ననుసరించి మానవ శరీరంలో 6 కోట్లు కోరికలు ఉంటాయి. వీటి నిర్మాణం భౌతికశాస్త్ర పరిధికి అతీతంగా చెప్పబడింది.

జీవకోశాలలోని సైటోప్లాజం మధ్యలో ఒక మధ్యవర్తి నాభి కేంద్రం ఉంటుంది. ఇందులో 23, 24 గుణసూత్రాలు (CROMOZOMES) ఉంటాయి. GENES అంటారు. ప్రతి జీవకోశంలోను ఇది 5000 నుండి 1,20,000 వరకూ వుంటాయి. వీటిని సంరచన గూడా D.N.A., R.N.A. రసాయనాలతో జరుగుతుంది. ఇది సూక్ష్మతకు చరమసీమ. వంశాను క్రమరీతి అంతా వీటిపైన ఆధారపడి వుంటుంది. పూర్వీకులు లక్షణాలన్నీ ఇందులో ఉండి సమయానుకూలంగా ప్రకటితమవుతాయి.

మనకు కనిపించేది తల్లి, తండ్రి బాలునికి జన్మనివ్వటం. సంతానం గూడా వారివలెనె ఉంటారు. కానీ జీన్స్ (GENES) ననుసరించి, తల్లిదండ్రుల పోలికలతో పాటు ఇంకా అసాధారణమైన విషయాలు పిల్లలు పెద్దవారైన కొద్ది బయటికి వస్తాయి. సంతతి విలక్షణత ఆశ్చర్యకరంగా ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మికత పరిభాషలో పూర్వ జన్మ సంస్కారమని పిలుస్తారు.



మనుష్యుని నిర్మించిన జీవశక్తి యొక్క సామర్థ్యం చూస్తే మనకు నిశ్చేష్టులను చేస్తుంది. బీజం నుండి అంకురం, అంకురం నుండి మొక్క, మొక్క నుండి మానుగా పెరగటం ఆశ్చర్యకరంగా ఉంటుంది. వీటికన్నా ఆశ్చర్యం పురుషార్థం వికసించటం.

శుక్రాణువు ఎంత చిన్నదంటే అది సూది మొనలో కొన్ని వేల వంతు వుంటుంది. రతి క్రియలో యోనిలో విద్యుత్ స్పందనలు కలుగుతాయి. వానిచే ఉత్తేజితమై శుక్రాణువు తనసహచరి డింబం (OVUM) కోసం వెదుకుతుంది. దాని వేగం చిరుత పులివలె ఉంటుంది. డింబాణువును పట్టుకోటానికి అది పరిగెత్తటం మనుష్యుడు భూమిచుట్టూ ప్రదక్షిణం చేసినంత ఉంటుంది.

శరీరం లోపల ఇటువంటి రహస్యాలు ఇంతవరకూ ప్రకటితం కాలేదు. హార్మోనులు, వంశానుక్రమం, జీవకోశాల అద్భుత శక్తి సామర్థ్యాలు, ఆచేతన మనస్సు, భావసంవేదన, అతీంద్రియ సామర్థ్యం. స్వసంచాలిత జీవన పద్ధతి. ప్రభావ తేజోవలయం, రసాయనిక పదార్థాలు, ప్రాణాగ్ని రూప దైవీ శక్తి పుంజం, ఏంచేసేది మనకు అర్థం కాదు. ఇవన్నీ ఎవరి దర్శకత్వంలో నడస్తున్నవో ఆ శక్తి సూక్ష్మ శరీరంతో జరిగే పనిగా చెప్పి మనను మౌనంగా ఉంచింది.

మానవ శరీరం విషయంలో వైజ్ఞానికుడు లార్డ్ హెర్బర్టు చెప్పింది.

Who soever concedes the study of ANATOMY, can never be an atheist శరీర విజ్ఞానాన్ని గ్రహించిన వాడెవడూ నాస్తికుడు కాజాలడు అని. అది పరబ్రహ్మ శక్తి యొక్క ఒక చక్కని చిత్రకారుని, సృజనాత్మక శక్తి రూపంలో స్వీకరించి, మానవ శరీరంలోని, స్థూల, సూక్ష్మములను రెండింటినీసరిగా, సదుపయోగం చేసుకుని జీవితాన్ని సఫలం చేసుకోవాలి.

ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను నిర్ధారణ గావించి, వాటిని తత్పరతతో నిర్వహించటం వల్లనే విజ్ఞులు అనేక సత్ఫలితాలను పొందగలిగేరు. "కాలం " ఈశ్వరుని ద్వారా లభించిన సంపద. దానిని ప్రణాళికా బద్ధంగా వినియోగించలేని వ్యక్తులు ఆయుష్షు ఎంత ఉన్నప్పటికీ వారిని అల్పజీవులుగానే భావించవచ్చు. సమయ సంపదను మనోయోగ పూర్వకంగా వినియోగించి వివిధ సిద్ధులు, సంపదలు పొందవచ్చు. అలా కాక సమయాన్ని జారవిడచుకొంటే జీవితాన్ని కూడా జారవిడచుకొన్నట్లే.

ఎవరు ఎంత కాలం జీవించేరు అనేది జన్మదినం నుండి మరణించిన రోజు వరకు లెక్కకట్టి చెప్పటంకాక వారు వారి కాలాన్ని ఎంత వరకు మహత్ కార్యాలకు వినియోగించారో చూచి ఆ కాలాన్ని వారి జీవితకాలంగా పేర్కొనవలసి ఉన్నది.

ఆదిశంకరాచార్య 32 సం॥లు మాత్రమే జీవించాడు. వివేకానందుడు 36 సం॥లు మాత్రమే జీవించాడు. రామతీర్థుడు 33 సంవత్సరాలే జీవించాడు. ఇటువంటి అనేక మంది వ్యక్తులకు జీవించే కాలవ్యవధి తక్కువే అయినా వారు వారి కాలాన్ని ఉత్కృష్ట ప్రయోజనాలకు తత్పరతతో వినియోగించారు. అందువల్లనే వారు నూరు, నూట యాభై సంవత్సరాలు జీవించినా లభించని ఆత్మ తృప్తిని , ఆనందాన్ని , కీర్తిని పొంది ధన్యులయ్యేరు.

దీర్ఘకాలం జీవించినా ఎందరో కాలాన్ని తినటానికి, కనటానికి పరిమితం చేసి వ్యసనాలకు బానిసలై చిక్కుల్లోపడి ఏడుస్తూ కన్నుమూసేరు. జీవితం అంతా స్వార్థం, సోమరితనానికి బానిసలై గడిపి, జీవితానికి వీడ్కోలు చెప్పే సమయానికి కన్ను విప్పినా ఎట్టెదుట మిగిలేది గాఢాంధకారమే. కాలదేవత యొక్క పూజారి కాలదేవతను విధి విధానాలతో అర్చిస్తాడు. క్షణకాలం కూడా వృథా చేయడు.

# ఆరోగ్య రక్షణకై సర్వ శ్రేష్ఠ మార్గము

ఎవరైతే ప్రకృతి నియమాలను అనుసరించి వారి జీవన పద్ధతిని పాటిస్తారో, వారి ఆరోగ్యం ఎల్లప్పుడూ బాగా ఉంటుంది. మరియు ఎప్పుడైనా ఏదైనా సంఘటన ద్వారా ఏదైనా రోగం వస్తే అది సాధారణ పరిచర్యలతో లేక పరిచర్యలు లేకుండా శీఘ్రంగా చక్కబడుతుందనే దానిలో ఎలాంటి సందేహం లేదు. భారత దేశపు ప్రాచీనవాసులు తరచుగా ప్రకృతి సహవాసంతో నివసిస్తూనే జీవనం సాగించేవారు. ఆ కాలపు ఋషులు, మునులు పట్టణాలకు దూరంగా ప్రకృతివిరుద్ధంగా జీవితానికి ఎలాంటి సామగ్రి లభ్యంకాని వనాలు, అడవులలో నివశించేవారు. అంతేకాక ఇచట గ్రామీణ జనులు కూడా అన్ని విధాల తమ కాళ్ళ మీద తాము నిలబడి ఉండేవారు. మరియు వారి అవసరాలకు సరళమైన సాదాతనము గల వస్తువలను స్వయంగానే తయారుచేసుకునేవారు. అందుచేత వారి జీవనంలో కూడా కృత్రిమానికి ఆడంబరానికి ఏలాంటి స్థానము ఉండేది కాదు. కేవలము లెక్కకు రాని సంఖ్యగల పెద్దనగరాలలో విలాసవంతమైన కొన్ని సామన్లు దొరికేవి మరియు అక్కడే కొద్దో గొప్పో విరుద్ధంగా ప్రవర్తించేవారు ఎక్కువమంది కనిపించేవారు. పరిస్థితులు చాలా మారిపోయాయి మరియు జనాభా పెరిగిన మీదట రకరకాల పరిశ్రమలు స్థాపింపబడిన కారణాన వాతావరణంలో ఇంతకు ముందువలె శుభ్రత ఉండుటలేదు. అయినా కూడా మనం ప్రకృతిని అనుసరిస్తూ అన్నపానాలలోను, నివసించే విధానంలోనూ కృత్రిమాన్ని వదిలివేస్తే మన ఆరోగ్యం ఇప్పటి కంటే అనేక రెట్లు బాగా ఉంటుంది. మన దైనిక జీవన పద్ధతిని ఎట్లా ఉంచాలంటే దానితో ఆరోగ్యం స్థిరంగా ఉండి జబ్బుపడే అవసరము రాకూడదు. అలాంటి కొన్ని విషయాల సారాంశాన్ని సంక్షిప్త రూపంలో మేము దిగువనిస్తున్నాము :-

1 ప్రాతఃకాలము బహిర్భూమికి వెళ్ళే ముందు ఒక గ్లాసుడు నీటిని త్రాగండి. దీనితో మలము శుభ్రపడుతుంది మరియు రాత్రి జీర్ణంకాని ఆహారం జీర్ణమగుటలో సహాయపడుతుంది.

2. మీకు తేలికైన వ్యాయామం అవసరం. ఉదయం సాయంకాలం వేగంగా నడుస్తూ, రెండు చేతులూ కదుపుతూ, రొమ్మువిరుస్తూ చాలాదూరం వరకు షికారు చేయాలి. ఈ షికారు ఎంతవరకూ చేయాలంటే శరీరంలో తగినంత వేడి పెరగాలి మరియు కొద్దిగా చెమటపట్టాలి. బలహీన వ్యక్తులకు ఇది సర్వోత్తమమైన వ్యాయామం. దీనితో సమస్త రక్తము యొక్క ప్రసరణ చాలా ఎక్కువవుతుంది. శరీరంలోని భాగాలు సరియైన విధంగా పనిచేయటం ఆరంభిస్తాయి.

3. ప్రాతఃకాలంలో భరించగలిగేటంత ఎండను శరీరంమీద పడనీయండి. దీనితో రోగక్రిములు నశిస్తాయి మరియు జీవశక్తి ప్రాప్తిస్తుంది.

4. స్నానానికి ముందు శరీరంపై మెల్లి మెల్లిగా నూనెతో మాలిష్ చేయండి. వేసవికాలంలో ఆవనూనెను, శీతాకాలంలో నువ్వుల నూనెను ఉపయోగించాలి. నూనెమాలిష్ ఉపయోగపడే ఒక పెద్ద వ్యాయామం.

5. అరు బయట గాలి తీవ్రంగా వీచని స్థలంలో స్నానం చేయండి. ముతకగా ఉన్న ఒక గట్టి తువ్వాలును నీటిలో ముంచి దానితో మెల్లమెల్లగా చాలాసేపు వరకు శరీరం అంతా రుద్దాలి. దీనితో చర్మం ఎర్రబడి శరీరంలోని రంధ్రాలన్నీ తెరుచుకుంటాయి. దీనితో శరీరంలోని విషపూరితమైన వేడి బయటకు వెలువడి చర్మానికి కండరాలకి వ్యాయామం అవుతుంది. రోగగ్రస్తులు చాపమీద పడుకుంటూనే వేడినీటిలో తువ్వాలు ముంచుకుని లేక తడపకుండా రాపిడిస్నానం చేయగలరు.

6. ఉపాహారం తీసుకొనుట విసర్జించండి. తీసుకొనాలనుకుంటే పాలు, మజ్జిగ, నిమ్మషర్బత్‌లాంటి ఏదైనా తేలికైన పదార్థాన్ని స్వల్పంగానే తీసుకొనండి. మధ్యాహ్నం, సాయంకాలం రెండుమార్లు మాత్రమే నియమిత సమయంలో భోజనం చేయండి. ఆకలికంటే తక్కువ తినండి. ప్రతి ముద్ద బాగా నలిగిపోయేటట్లుగా నమలండి. పొట్టలో నాల్గవంతు కాళీ ఉంచాలి. గబగబా తిని రోజస్తమానూ మేకవలె నోరు ఆడించే వారు వారి దంతాలతో వారివారి సమాధిని త్రవ్వకుంటారు. భోజనంతోపాటు ఎక్కువ నీరు త్రాగాలి.



7. జీర్ణమయ్యే రుచిగల పండు, కూరగాయలు మొదలైన ఆకు కూరలు సర్వోత్తమమైన ఆహారం. పచ్చివి తినలేనివారు ఆకుపచ్చ కూరగాయలు ఉడకబెట్టి తినాలి. బాదాములాంటి ఎండు ఫలములు పుష్టికరమైనవి. అన్నాన్ని జావ లేక కిచిడీ రూపంలో ఉడకబెట్టి రుచిగా తయారుచేస్తే అది రొట్టెకంటే తేలికగా ఉంటుంది. పాలు, పెరుగు, మజ్జిగ మూడు ఉపయోగకరమైనవే.

వేయించిన పూరీలు, పిండివంటలు, మిఠాయిలు, రుచికరమైన పకోడి, వేపుడు పదార్థాలు ఎక్కువ నెయ్యి, నూనె, ఐస్‌క్రీం, మిర్చి మసాలా, కుళ్ళిన పదార్థాలు ఎప్పుడూ హానికరములే. ఆహారము తాజాగా ఉండాలి మరియు శుభ్రంగా తయారుచేయబడినవి తినాలి.

8. తేనీరు, పాలులాంటి ఏ పదార్థాలు వేడిగా తీసుకొనకూడదు. మరియు ఐసు లేక ఐస్‌తో కలిసిన అధిక శీతల పదార్థాలను సేవించరాదు. దీనితో పళ్ళు, ప్రేగులు రెండింటిలోనూ మార్పు కలుగుతుంది.

9. నీరు బాగా త్రాగండి. శీత కాలంలో రోజుకు 5, 6 గ్లాసులు మరియు వేసవికాంలో 8,10 గ్లాసులు కనీసం నీరు త్రాగవలెను. నీరు ఒక్కసారి గుటుక్కున త్రాగకూడదు. అంతేగాదు గుక్కలు గుక్కలుగా త్రాగండి. దీనితో నోటిలోని ఉమ్మి దానిలో తగినంతగా కలుస్తుంది. పాలు, మజ్జిగ లాంటి ఇతర పానీయాలు కూడా ఇదే ప్రకారంగా త్రాగవలెను.

10. తేనీరు, పొగాకు, భంగు, నల్లమందు, సారాయిలాంటి మత్తుపదార్థాల నుండి ఇంగువ, గరం మసాలా, మిర్చి, వెల్లుల్లి లాంటి ఉత్తేజకరమైన వేడి పదార్థాల నుండి అట్లే మాంసము, చేపలులాంటి తిన కూడని వస్తువుల నుండి దూరంగా ఉండండి. ఈ వస్తువులు ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. వీటన్నింటిని పూర్తిగా విసర్జించలేకపోతే ఎంత తక్కువ తీసుకోగలిగితే అంత మంచిది.

11. బట్టలు సాధ్యమైనంత వరకూ తక్కువ ధరించాలి. ధరించే బట్టలు బిగుతుగా ఉండరాదు. శరీరానికి ఎల్లప్పుడూ గాలి తగులుతూ ఉండాలి. నోరు తెరచి పరుండరాదు. పరుపుని ఎండలో ఎండబెడుతూండాలి. చెమటి పట్టిన వారి శరీరాన్ని తాకినవారు బట్టలు రోజూ ఉత్కుక్కోవాలి.

12. శక్తిని ప్రోగుచేయుటకై బలహీనులు, రోగగ్రస్తులు బ్రహ్మచర్యాన్ని అవలంభించాలి. ఎంత తక్కువ కామ క్రీడ జరిపితే అంత మంచిది.

13. రాత్రి పెందలకడే పడుకోండి పెందల కడే లేవండి. ఎక్కువ రాత్రి వరకూ మేలుకుని కళ్ళకు శ్రమ కల్గించే పని వలన ఆరోగ్యానికి అది హానికరము అవుతుంది.

14. సోమరితనము, అధిక పరిశ్రమ రెండు చెడ్డవే. అత్యధికంగా మెదడుతో పనిచేయుట ఆరోగ్యంమీద చెడు ప్రభావం కలుగజేస్తుంది. విచారం, కోపం, భయం, నిరాశ, శోకం, వ్యాకులత, తత్తరపాటు, ఈర్ష్య, ద్వేషము, మోసము, కపటంలాంటి మనోవికృతుల నుండి దూరంగా ఉండండి. ఎందుచేతంటే ఎవరి మెదుడలో ఇవి ఉంటాయో అది వారి ఆరోగ్యాన్ని సర్వనాశనం చేస్తుంది.

15. వారంలో ఒక రోజు ఉపవాసం చేయవలెను. ఎలాంటి ఆహారం తీసుకొనకుండా ఉండుట అన్నిటికన్నా మంచిది. అది కాక పోతే ఒక సమయం పండ్లు, పాలులాంటి తేలికైన పదార్థాలు స్వల్పపరిమాణంలో తీసుకొనుట కూడా ఉపవాసమే అవుతుంది. ఇది కూడా కాకపోతే ఒక పూట సగ్గుబియ్యం లాంటి వాటిని నీళ్ళలో ఉడకబెట్టి దానిని తీసుకోగలరు. ఉపవాసం రోజున నీళ్ళు బాగా త్రాగాలి. ఇష్టమయితే నీటిలో నిమ్మకాయ, సోడా, ఉప్పు లేక తేనె కలుపగలరు.

16. ఒక ఎనిమా గొట్టాన్ని బజారు నుంచి కొనుక్కోండి లేదా ఏదైనా ఒక వైద్యుడు నుంచి అడిగి పుచ్చుకోండి. ఉపవాసానికి ప్రాతఃకాలం మలవిసర్జన తరువాత ఒక శేరు గోరువెచ్చని నీటిని ఎనిమా ద్వారా పొట్టలోకి ఎక్కించండి. నీరంతా పొట్టలోకి వెళ్ళిన తరువాత దానిని ఆపండి. దాని తరువాత మలవిసర్జన చేయండి.

ఈ ప్రక్రియలో కడుపు శుభ్రత చాలా చక్కగా అవుతుంది. రోగాలకి హేతువు పొట్ట అవుతుంది పొట్ట శుభ్రం అవగానే వ్యాధి తగ్గిపోతుంది. మరియు చికిత్స చేయడంవలన అది శీఘ్రముగా జడత్వం నుండి సమూలంగా పోతుంది.

17. బలహీనులు, రోగగ్రస్తుల కొద్ది సమయం పూర్తి విశ్రాంతి కొరకు సమయాన్ని కేటాయించడానికి ప్రయత్నం చేయాలి. రోజూ పనుల్లో తగినంత శక్తి ఖర్చు అవతూంటూంది. ఆ శక్తిని కూడబెట్టినచో ఆ కూడబెట్టిన శక్తి రోగాన్ని నివారించుటలో సహాయపడుతుంది.

18. గాలి, వెలుతురు బాగా వచ్చేచోట నివసించాలి. ఉండటానికి ఇల్లు ఎలా ఉండాలంటే దానిలో ఎండ మరియు గాలి చక్కగా వస్తూ ఉండాలి. ఎక్కువ గాలి, నీరు ఉన్నచోటు నివసిస్తే పోయిన ఆరోగ్యం బాగుపడుతుంది. శరీరం, మనస్సు, బట్టలు, ఇల్లు, భోజనపాత్రలు మరియు ఉపయోగించే యితర వస్తువుల శుభ్రతయందు పూర్తి ధ్యాస ఉంచాలి. మురికి ఆరోగ్యానికి శత్రువు మరియు శుభ్రత మిత్రుడు.

19. మనస్సును ప్రసన్నంగానూ, ముఖాన్ని మందహాసంగాను మెదడును శాంతంగా ఉంచుటకై పదేపదే ప్రయత్నం చేయవలెను. రోజూ అనేకసార్లు ఈవిధంగా ప్రయత్నం చేసినట్లయితే ఆనందంగా ఉండే అలవాటు ఏర్పడుతుంది, అది ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది.

20. ఇంతవరకు ఏలాంటి చెడు ఆహారం విహారాల అలవాటైనా వుంటే వాటిని పట్టుదలతో వదిలిపెట్టే ప్రతిజ్ఞ తీసుకోవాలి. మరియు ఆ ప్రతిజ్ఞలను పూర్తిచేయుటలో సహాయాన్ని అందించుటకై రోజూ పరమాత్మునికి సహృదయంతో ప్రార్థన చేయవలెను.

ఇంద్రియాలలో రెండు అతి ప్రధానమైనవి. 1. జిహ్వ 2. జననేంద్రియం. జిహ్వపట్ల నియంత్రణ లేకుండా ఏదిపడితే అది మాట్లాడటం, రుచులు కోరుతూ భుజించటం మనం చేసే పెద్ద పొరపాటు. జిహ్వకు శరీరారోగ్యానికి సరాసరి సంబంధం ఉన్నది. అవసరం లేకపోయానా రుచికి ప్రాధాన్యతనిస్తూ మనం జిహ్వ ద్వారా స్వీకరించే అహార పదార్థాలు అనేక రోగాలకు కారణమై హాని కల్గిస్తున్నాయి. ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి కాపాడు కోవలస్సిన వ్యక్తి జిహ్వ పట్ల నియంత్రణ లేకపోవటం వల్ల రోగాలని తనకి తానే ఆహ్వానించి రోగిగా తయారవుతున్నాడు.

అలాగే జననేంద్రియాల కర్తవ్యం మలిన పదార్థాలను విసర్జించటం, సంతానాన్ని ప్రసాదించటం. జననేంద్రియాలను నియబద్ధంగా ఉపయోగించుకొని నియంత్రణను పాటిస్తే మనోబలం వృద్ధి చెందుతుంది. అలాకాక నియమ నియంత్రణలను ఉల్లంఘిస్తే దురాలోచనలు, మానసిక రోగాలు వ్యక్తిలో ప్రవేసించటమే కాక నికృష్టమైన సంతానాన్ని కూడా కనవలసి వస్తుంది. కాబట్టి ఈ రెండు ఇంద్రియాలను చాలా పవిత్రంగా ఉపయోగించుకోవాలి.



# ప్రాణాంతక వ్యసనములు

## సినిమా వినాశమా ? లేక వినోదమా ?

సభ్యత అను ఆవరణములో అన్నిటికంటే ఎక్కువ కాముకత్వమును, నీతి బాహ్యతను, వ్యభిచారమును వృద్ధిచేసిన వినోదము సినిమా. మరియు మన దుష్ట వికారములను ఉద్రేకపరుచు ఫిల్ములు, వానిలో అర్ధనగ్న చిత్రములు, అశ్లీల గీతములు, అమెరికన్ ఫిల్ములను అనుకరించుచు మనదేశములో ఇట్టి చిత్రములు ఎక్కువగా నిర్మింపబడుచున్నవి. వానిలో ముద్దులు కౌగిలింతలు మున్నగు దుష్టచేష్టలు, ఉత్తేజకరములగు పాటలు, ప్రేమసంబంధములగు సంభాషణలు ఎక్కువగా ఉంటున్నవి. రేడియో ద్వారా అశ్లీల సంగీతము ద్వారా కాముకత్వ ప్రచారమును మనము సహించుచున్నాము. ప్రతి యింట పిన్నలు పెద్దలు, యువతులు, యువకులు అశ్లీలములగు పాటలను తల్లిదండ్రుల యెదుటనే వినుచున్నారు. సినిమా సంగీతము చాలా తక్కువ స్థాయికి చెందినది. దానిని ఉదహరించుట కూడా మహా పాపమే. రామాయణము, గీత, తులసీ, సూర్, కబీర్, నానక్ మున్నగువారి మంచి రుచిగల భజనలను జ్ఞాపకము చేసికొనుచూ తిరుగవలసిన చోట ఆర్డర్ ఇచ్చి తెప్పించిన రికార్డులోని అశ్లీల గీతములను వినుచూ స్వేచ్ఛగా తిరుగుచున్న అమాయిక బాలురను చూచి మనము తలవంచుకొనవలసి వచ్చుచున్నది. వారిని కాదను వారుగాని, అడ్డగించువారుగాని ఎవ్వరూ లేరు. యౌవ్వనపుపొంగు వారి మనస్సులో పుట్టగా ఈ గీతములు యొక్క సినిమా యొక్క అసభ్య ప్రదేశములకు చెందిన కుత్సిక కల్పనలు వారిని అనవసరముగ ఉద్రేకపరుచును. వారు వ్యభిచారము వైపు ప్రవృత్తులగుదురు. సమాజములో వ్యభిచారమును వ్యాపింజేయుదురు. అసభ్యములైన అవినీతికరములైన ప్రేమ సంబంధములను నెలకొల్పుకొందురు. సందులలో అంటించిన చిత్రములు, వ్రాయబడియున్న అశ్లీలములగు మాటలు, కుత్సిక ప్రదర్శనలు, స్త్రీలను కాముకత్వ దృష్టితో చూచుట ప్రత్యక్ష విషము వంటిది. వృద్ధిచెందు తరమునకు ఈ కామాంధత ప్రమాదకరమైనది. చిన్న తనములోని దుష్ట సంస్కారములు మన దేశమును సభ్యతా హీనముగా చేయును.

సినిమా వలన జనులు దొంగతనములోని మెళుకువలను నేర్చుకొనిరి, దోపిడి చేయుట నేర్చిరి. సిగ్గులేనితనమును నేర్చిరి. సినిమా వలన మన యువతీ యువకులలో ఏవిధమగు స్వేచ్ఛాప్రవృత్తి పెరిగినదో దానికి నిజమైన ఉదాహరణలు చాలా మన యెదుట ఉన్నవి. దీని ప్రభావము ఎంతమంది యువతీ యువకుల మీద పడుచున్నదో చెప్పలేము. ఆయనను దీనిని మనము వినోదమని తలంచుచున్నాము. సమాజమునకు పాపమైన దీనిని తొలిగించవలెను. లేనిచో అవినీతి, వ్యభిచారము స్వేచ్ఛ, సామాజికములైన కట్టుబాట్లు పాడు అగును, సినిమా సమాజములో బహిరంగముగ అశ్లీలతను; అసభ్యతను, దుశ్చేష్టలను, వ్యభిచారమును, అసహ్యకరములగు యౌవన సంబంధములను, త్రాగుబోతుతనమును, ఫ్యాషన్‌లను, దుష్టములైన ఆలోచనలను వృద్ధి చేసినది. అశ్లీలములైన సినిమాలు ఇట్లే నడుచున్నచో జాతి ప్రవర్తన ఇంకను ఎక్కువగా బలహీనపడను. మన యువతీ యువకులు నాయికానాయకుల వేషములను లేదా దుస్తులను, శృంగారమును, మేకప్‌ను, ఫ్యాషన్‌లను, ఫ్యాంట్లను, బుష్‌షర్టులను, చీరలను గ్రుడ్డిగా అనుకరించుచున్నచో నిగ్రహములేని వాసన ద్వారా అడ్డులేని వారగుదురు. చెడు సినిమాలు నిరంతరము మన యువకులను మానసిక వ్యభిచారము వైపు లాగుచున్నవి. వారి మనస్సు నిరంతరము నాయికల రూపములలనోను, సౌందర్యములోను, ఫ్యాషన్లలోను, తళుకు బెళుకులలోను తుమ్మెదల వలె చిక్కుకొని పోవుచున్నది. ఈ చెడు కల్పనలను దగ్గరి స్థానములలో ప్రేమికను అన్వేషించి కుచేష్టలతో చరితార్థము చేసికొనుచున్నారు. ఈ అశ్లీల ప్రచారముపై ప్రభుత్వము గట్టి నిబంధనలను విధించవలెను.

# అశ్లీలములైన, ఉత్తేజకరములైన తలంపులు

చివరకు పట్టణములలో రోగములు ఎందుకు పెరుగుచున్నవి? ఈ ప్రశ్నకు విశ్లేషించుచు ఆచార్యవినోబాభావే ఇట్లు వ్రాసెను. "పట్టణములలోను జనులు సరిగా వ్యాయామము చేయరు, ఇండ్లలో కూర్చొని ఉందురు. వారికి మంచిగాలి లభించదు, ఎక్కువగా దుస్తుల ధరించి యుందురు. దానివలన సూర్యకిరణములు సోకవు. ప్రకృతి నుండి దూరముగా ఉండునట్లుగ ఇండ్లను కట్టుకొందురు, పనిలో గూడా ప్రకృతి వలన ఎట్టి ప్రయోజనము లేనట్లు ఉందురు. రాత్రివేళ మేలుకొని యుందురు. సినిమాలను చూచుచుందురు, అభ్యంతరకరములైన పుస్తకములను చదివెదరు. ఈ విధముగా తమ శరీరమును మనస్సును వికృతము చేసికొనుచుందరు. అందువలన రోగములు పెరుగును"."

అశ్లీలము అసభ్యమునగు విషయ భోగములకు సంబంధించిన సాహిత్యము ఎంతో నష్టమును కలిగించును. మంచి ఆరోగ్యము కలవారికి కూడా అది విషమగును. నూతన యౌవనములో జీవితానుభవము ప్రపంచానుభవము కలుగనిచో వారు అశ్లీత వైపు మ్రొగ్గును. యౌవనపు పిచ్చి అను తుఫానులో హీన సాహిత్య అణిగియున్న కామ ప్రవృత్తులను అపరిపక్వమైన వయస్సులో ఉద్దీప్తము చేయును. నేడు ఎట్టు చూచినను ఉద్రేకమును కలిగించు చిత్రములు, వాసనా సంబంధములగు తుచ్ఛమైన ప్రేమకథలు, అశ్లీలములైన నవలలు, ప్రకటనలు మున్నగునవి ముద్రింపబడుచున్నవి. సినిమా అయితే విలక్షణమైన అంధకారమును వ్యాపింపజేసినది. నేటి సినిమాలు నీచమైన రొమాన్స్‌తో నిండిన కథలను తీసికొని నిర్మింపబడుచున్నవి. అనుభవము లేని యౌవనపు పొంగులో పిచ్చి ఎక్కించుచున్న వయస్సుగల నవ యువకుల ఈ మిథ్యా జగత్తును సత్యముగా తలంచి స్త్రీలను ఆకర్షించుటకు చెడుగా ప్రవర్తించుచున్నారు. దీనివలన సామాజిక నైతిక స్థాయి దిగ జారుచున్నది. వ్యవస్థ దెబ్బతినుచున్నది. సమాజములో నీచ సాహిత్యమును నిరోధించనిచో తప్పని సరిగ అన్ని వైపుల స్వేచ్ఛ, వికారము వ్యాపించగలదు, స్త్రీ పురషులు తేజోహీనులు, లంపటలు, బలహీనులు అగుదురు. వానివలన ఉన్నతములైన పారమార్థిక కార్యములు జరుగవు.

తుచ్ఛ సాహిత్యము నీతికి, ధర్మమునకు శత్రువు. ఇది పశుత్వమును పెంచును. సమాజములో దీనివలన ఆధ్యాత్మికము ఏ కొంచెముగ గూడ లభించదు. జనులను ఈ తుచ్ఛ సాహిత్యము యొక్క దోషముల నుండి, రొమాన్స్‌కు సంబంధించిన దూషిత కర్మల నుండి సావధానము చేయవలెను.

ఆలోచన ఒక ప్రచండ శక్తి. మనస్సులో తుచ్ఛమైన అనర్థకారకమైన ఆలోచన ప్రవేశించినచో వాసనలు ఉద్దీప్తములగును. అదుపులేనిచో మనస్సు అశ్లీలతవైపు, వాసనలవైపు పరుగిడును. ఒక్కమారు ప్రేమసంబంధమైన సినిమాను, ఉద్రేకపరుచు దృశ్యమును, లేదా నగ్న చిత్రమును చూచినచో మానవుని మనస్సులో దాని స్మృతి చిత్రము అంకితమగును. ఇది గుప్తముగ మనస్సులో స్థిరపడును. రాత్రివేళ కలల రూపమున స్మృతి పథమునకు వచ్చి ఆ మానవుని ఇబ్బంది పెట్టును. పెరుగుచున్న వాసనలు అదృశ్యములైన ఇచ్ఛలను, కాముకత్వముతో గూడిన వాతావరణమును సృష్టించును. ఇట్టి తల్లిదండ్రుల సంసర్గములోను, లేదా ఈవిధమగు వాతావరణములోను పెరుగు పిల్లలు త్వరగానే కాముకులగుదురు.

తల్లిదండ్రుల, గురువుల కర్తవ్యమేమనగా వారు తమ పిల్లలకు ఆరోగ్యమును, సాత్త్వికమును, అధ్యాత్మికశక్తిని, బలమును, పౌరుషమును, సద్గుణములను పెంపొందింపజేయు సాహిత్యమును చదువుకొనుటకు ఈయవలెను. పిల్లలు రహస్యముగా బజారులో అమ్మబడు చౌకయైన, తుచ్ఛమైన కథలు గలిగిన పుస్తకములను కొనకుండునట్లు శ్రద్ధ వహించవలెను. సినిమాలకు సంబంధించిన తుచ్ఛమైన పత్రికలను, చలనచిత్ర నాయికల అర్ధనగ్న చిత్రములను కొనకుండగ చూడవలెను. సినిమాలలోని అసహ్యకరమైన పాటలను పాడుచు తిరగకుండగ చూడవలెను.

మీరు యువకులైనచో మనస్సును అదుపులో నుంచుకొనుడు. లేనిచో పతనమునకు ఇక హద్దు అంటూ ఉండదు. వాసనల వైపు ఆశకొలపు నేత్రములతో చూచువాడు ఏదో ఒక నాడు వ్యభిచారి అగును. గౌరవమర్యాదలు



మంటగలియును. మిమ్ములను మీరు మీ ఉత్తమశక్తులు వికసించుటకు సహాయపడునట్టి, శ్రమ సంకల్పము దృఢమగునట్టి, వ్యాయామమును దీర్ఘాయువును, పౌరుషమును, కీర్తిని, భజనను, పూజను పెంచునట్టి అధ్యాత్మికముగా లేదా సాంసారికముగ ఉన్నతిని కలిగించునట్టి పుస్తకముల వాతావరణమున ఉంచుకొనుటకు ప్రయత్నించుడు.

శూన్యమైన మనస్సు పిశాచమునకు దుకాణమగును. చింతనము, మననము, విచారము మున్నగు శక్తులను ఏకాగ్రపరచునట్టి ఏదో ఒక విషయము మనస్సునకు కావలెను. చింతనకై దానికి మీరు ఏదో ఒక ఉత్తమము లేదా నింద్యమునగు విషయమును ఈయవలెను. మీరు ఆలోచించుటకు దానికి శుభము, సాత్వికము, ఉత్కృష్టమునగు విషయములను ఒసంగుడు. ఉత్తమ విషయములను గూర్చి ఆలోచించుడు. దేశములో వ్యాపించియున్న నానావిధ విషయములను గూర్చి ఆలోచించుడు. వాటిపై మీ అభిప్రాయమును చాటుడు. హీనసాహిత్యము నుండి బయటపడుటకు ఉత్కృష్ట సాహిత్యమున నిమగ్నులుకండు. శుభ చింతనమునందు, సత్సంగమందు, సద్గ్రంథావలోకనమునందు నిమగ్నమగుట వలన అశ్లీల సాహిత్యము నుండి బయటపడగలరు.

ఈ విషయము (ఇంద్రియ సుఖము) ఎంతో తుచ్ఛమైనది. దీని చర్చా మాత్రముచే హృదయము కంపించును. తత్ఫలితముగ సమాజములో వ్యభిచారమునకు సంబంధించిన గుప్తము మరియు ప్రత్యక్షమునగు పాపవృత్తాంతము హృదయమును కంపింపజేయును. వ్యభిచార సాదనములు నేడు ఉన్నంత చౌకగా పూర్వము లేవు. పెద్దపెద్ద పట్టణములలో వ్యభిచార గృహములు పెంపొందుచున్నవి. అక్కడ దేశము లోని నవయువకులు యౌవనమును, తేజస్సును, ఆరోగ్యమును, పౌరుషమును పాడుచేసికొనుచున్నారు. సమాజములో వ్యభిచారమును ప్రోత్సాహపరచునట్టి లేదా తాము ఏజంట్లుగా ఉండి నింద కర్మను చేయునట్టి వ్యక్తులెందరో గలరు. వ్యభిచారము మనుష్యుని ద్వారా చేయబడు నీచాతినీచమైన పాపకార్యము. దాని శిక్షను మనము ఈ జన్మలోనే పొందెదము.

దురాచారమువలన కలుగు రోగముల సంఖ్య ఎక్కువయే. వీర్యపాతము వలన ఉష్ణత, మూత్రనాళమునకు సంబంధించిన అనేక రోగములు కలుగును. వాని బాధ నరకతుల్యమే. ఇంతే కాక వేశ్యాగమనము వలన శరీరము బలహీనమై దానితో తలనొప్పి, అజీర్ణము, వెన్నునొప్పి, అపస్మారము, కన్నుల బలహీనత, గుండె కొట్టుకొనుట పెరుగుట, ప్రక్కటెముకలో నొప్పి, అతి మూత్రము, పక్షవాతము, వీర్యపాతము, శీఘ్రస్ఖలనము, ప్రమేహము, నపుంసకత్వము, క్షయ, పిచ్చి మున్నగు మహా భయంకర వ్యాధులు కలుగును. జీవన శక్తి క్రమముగ తగ్గిపోవును. వ్యభిచారమునకు సమాజములో అంతట తిరస్కారమున్నది. ఉన్నత వ్యక్తులలోనికి వెళ్ళుట, వచ్చుట మొదలైనవి ఆగిపోవును.

ఇట్టి నీచమైన ప్రవర్తనకు కారణములేవి ? దీనికి సమాదానమిట్లున్నది. మన దోషపూరిత వివాహ పద్ధతి, స్త్రీల గౌరవమును తెలిసికొనకపోవుట, అసత్యమైన పౌరుష కల్పన, పరదా, బీదతనము, మూఢ విశ్వాసములు, మన భౌతికవాదము, సంకుచితత్వము, కామోద్రేకము, అనిష్టకారకమగు వాతావరణము వ్యభిచారము పెరుగటకు కారణములు. భక్తి పేరుతో మఠములలోను, మందిరములలోను స్త్రీలపై చక్కగా అత్యాచారములు జరుగుచున్నవి. వివాహితులైనవారు భార్యమీదగల అతి సహవాసమువలన కాముకుల, భ్రష్టులునై నిస్తేజులు, వీర్యహీనులు అగుచున్నారు. వ్యభిచారియగు పురుషుని యొక్క దాంపత్య జీవితము కపటము, మోసముతో గూడినదై యుండును. అవసరమగుచో తన భార్యను గూడ మోసగించును.

ఇట్టి నీచకార్యము తరచుగ దొంగతనము. భయము, సిగ్గు, పాపము మున్నగువాని సంకోచముతో చేయబడును. బయటి స్త్రీలు పురుషులతో అక్రమ సంబంధమును పెట్టుకొనుటకు పాప సమూహము వారి మనస్సులో బయలుదేరును. ఈ పాప వృత్తులు కొంతకాలము అలవాటు అయినచో మానువుని మనస్సులో గట్టిగా నిలబడిపోవును. తరువాత వాని స్వభావములో అక్రమ సంబంధములగు విషయములలో ఆసక్తి, నీచమైన మాటలను ఉపయోగించుట, తిట్టుట, మర్మావయవములను మాటిమాటికి తాకుట, గృహిణీలను వాసనాత్మకములైన దృష్టులతో చూచుట, మనస్సులో నీచ ఆలోచనల వలన లేదా పాపమయములగు కల్పనల వలన పెనగులాట, అస్థిరత్వము, అకర్షణ నిరంతరము జరుగుచుండును. అందువలననే వ్యభిచారులు తరుచుగ దొంగలు, సిగ్గులేనివారు, దుస్సాహసులు, పిరికివారు, అసత్యమాడువారు, మోసగాండ్రు అగుదురు. తమ వ్యాపార

వ్యవహారములలో తమ ఈ దుష్ప్రవృత్తులను వెల్లడించుచుందురు. జనుల మనస్సులలో వారిపై విశ్వాసము, ప్రతిష్ఠ, అదర భావన ఉండవు. సరియగు సహకారము లభించదు. దాని వలన జీవత వికాసమునకు చెందిన ఉత్తమమైన మార్గములు మూయబడును.

వ్యభిచారమునకు చెందిన పాపవృత్తులు మనస్సులో నిలబడిపోవుట వలన అంతఃకరణము కలుషితమగును, మానవుని ప్రతిష్ఠ, విశ్వాసము స్వయముగ తమ దృష్టిలోనే తగ్గిపోవును. ప్రతి రంగములోను నిజమైన స్నేహము లేదా సహకార భావన లబించదు, ఈ విషములన్నియు దారుణమైన యాతనలవలె కష్టకరములగును. వ్యభిచారుల తాము చేసిన దుష్కర్మల ఫలితములను ఈ జన్మలోనే పైన చెప్పబడిన విధముగ నిత్యము అనుభవించవలసి వచ్చును.

ఇట్టి నీచ ప్రవృతిగల పురుషుల సంపర్కము వలన అనేక విధములగు రోగములు, దోషములు స్త్రీయొక్క బలహీనమైన అంతశ్చేతనను వికృతపరుచును. వ్యభిచారియగు పురుషుని లంపటత్వము, వాసన ఏవగింపు, ఈర్ష్య, ఉద్రేకము అట్లే స్త్రీ యొక్క నానావిధములగు గుణమలు, కర్మలు, స్వభావము పరస్పరము ఘర్షణ పడును. దాని వలన ఆమె మనస్సు వికృతమగును.

దురాచారిణులగు స్త్రీల స్వభావము గూడ దూషితమగును, వారిలో కస్సు బస్సుమనుట, విసుగుదల, తత్తరపాటు, ఆవేశము, ఆస్థిరత్వము, కోపగించుకొనుట, కామలోలుపత్వము, అసత్యము, మోసము, అసంతృప్తి మున్నగు దుర్గుణములు అభివృద్ధి పొందును. వారికి శరీరములో తలనొప్పి, మలబద్ధకము, వెన్నునొప్పి, రుచి లేకపోవుట, దప్పిక నిద్రలేమి, అలసట దుఃస్వప్నములు, దుర్వాసన మున్నగు వికారములు కలుగును. వేశ్యావృత్తి చేయు స్త్రీల సాన్నిధ్యము అనిష్టకారకమగును. పాఠకులారా ! వ్యభిచారము వైపు ఆకర్షితులు కావద్దు. అది ఎంతగా ఆశగొల్పునో అంతగా దుఃఖమును కలిగించును. ఇది అగ్నివలె బంగారము వలె ప్రకాశించును. కాని కొద్ది పొరపాటుతో ఇది వినాశమును కలిగించును. ఏమాత్రము దానిలో చిక్కుకొన్నను ఇది వినాశమును కలిగించును. సర్వనాశనకరమగు ఈ మార్గమున వెళ్ళవద్దు. ఎందుకనగా ఇటువైపు ఎవడైన అడుగు వేసినచో వానికి పెద్ద రోగము, నష్టము, ఆపద కలుగును. దాని వలన చేతుల నలుపుకొనుచు పశ్చాత్తాపపడవలసి వచ్చును. వ్యభిచారము అన్నింటికంటే చాలా విశ్వాసఘాతకమైనది. ఎందుకనగా నీవు ఏ స్త్రీ దగ్గరకైనా పోయినచో ఆమె ఇంటివారు నీకు నమ్మకమును కలిగింతురు. పరిచయములేని ఏ యింటికైన ధైర్యముతో వెళ్ళగలిగినవాడు, ఆమెతో చక్కగా సంభాషించువాడు ఎవడు ఉన్నాడు ? అందువలన పాపమునకు భయపడుము. సంసారము మీద, మానమర్యాదల మీద శ్రద్ధ వహించుము. వ్యభిచారము వలన గలుగు పాపము, ఏవగింపు, చెడుపేరు, కళంకము, రోగములు, మున్నగువాని వలన నీకు ఏమాత్రము భయములేదా? ఇరుగు పొరుగు స్త్రీలను తన కూతురు లేదా తల్లివలె చూచు వాడు సద్గృహస్థు. పరాయి స్త్రీని పాపదృష్టితో చూడనివాడు వీరుడు. స్త్రీలను తల్లివలె, చెల్లెలు వలె, పుత్రిక వలె చూచుచు వారి చరణములకు నమస్కరించువాడు స్వర్గవైభమునకు అధికారి యగును. వ్యభిచారము వంటి పాపము నుండి జాగ్రత్తగా ఉండుము.

> శక్తి బంఢారమంతా నియంత్రణాపరుల సొత్తు. దయానంద మహర్షికి బీరనేర్ మహారాజుకి మధ్య గాఢమైన మైత్రి ఉండేది. మహారాజు తరచుగా తన బ్రహ్మచర్యం యొక్క శక్తిని ప్రదర్శిస్తూ బ్రహ్మచర్యం యొక్క గొప్పతనాన్ని స్వామీజీకి చెపుతూ ఉండేవాడు. కానీ స్వామిజీ నవ్వి ఆ మాటలు పట్టించుకొనేవాడుగాదు. ఒక రోజు ఉదయాన్నే రాజు నాలుగు గుఱ్ఱాల బండి ఎక్కి ప్రాతఃకాల భ్రమణానికి బయలుదేరాడు. నాలుగు గుఱ్ఱాల కళ్లాలు లాఘవంగా చేతితో పట్టుకొని తన నైపుణ్యాన్నంతను చూపెడుతూ బండిని నడపటానికి రాజు విశ్వప్రయత్నం చేశాడు. కానీ గుఱ్ఱాలు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. రాజు ఆశ్చర్యంతో దిక్కుతోచక వెనుతిరిగి చూసేసరికి స్వామీజీ ఒక వేలుతో పట్టుకొని బండిని ఆపుచేశాడు. ఆ వేలు తీయగానే బండి కదిలింది. రాజు అసలైన నియంత్రణ, బ్రహ్మచర్యం యొక్క ప్రభావానికి చకితుడై దయానందునికి నమస్కరిస్తాడు.



# ప్రజ్ఞాపురాణం

> మానవుని ఎట్టెదుట సాక్షాత్కరించే అనేక సమస్యలకు పరిష్కారాన్ని తెలిపే కథలు, ప్రసంగాలు అనేకం భారతీయ ఇతిహాసాలలోను, పురాణాలలోను వ్రాయబడి ఉన్నాయి. కాలం యొక్క అవసరాన్ని, ఈనాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఈ యుగ సమస్యలను పరిష్కరించగల కొన్ని ప్రసంగాలను, కథలను ఈ "ప్రజ్ఞా పురాణంలో" పొందుపరచాను. యుగ వేదాంతం నిండి ఉన్న ఈ పురాణంలోని శ్లోకాలు, సందర్భాలు నవీనమైనవిగా ఉన్నా దీనిలో పొందుపరచిన సత్యాలు సనాతనమైనవి, శాశ్వతమైనవి. దీనిలో సమగ్ర మానవ ధర్మానికి వన్నె తెచ్చే అనేక ఇతిహాస పురాణ కథలే కాక ఇతర మతాలకు చెందిన వారి కోసం ఇతర ధర్మావలంబులైన ప్రజల కోసం కూడా అనేక కథలు సేకరించటం జరిగింది.
>
> లోకశిక్షణకు గోష్ఠులు, సభలు సమావేశాలు ఎంతో అవసరం. కానీ వేదాంతపరమైన ఉపన్యాసాలు అక్కడ వినిపించడం వల్ల సామాన్య జనులకు అర్థంగాక విసిగి పారిపోయి పలాయన వాదానికి అలవాటు పడతారు. కానీ ఈ పురాణంలోని కథలు ప్రసంగాలు నెలల తరబడి వినిపించినా ఇంకా వినాలనపించేటంత ఆసక్తికరంగా ఉంటాయి. హృదయానికి హత్తుకొంటాయి. కాబట్టి యుగశిల్పులకు, ప్రజ్ఞాపరిజనులకు లోక శిక్షణార్థం ఒక అమూల్యమైన "నిధి" ప్రజ్ఞాపురాణ రూపంలో అందజేయబడింది. కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతీ ప్రజ్ఞాపీఠంలోను ప్రతీ శిక్షణా కేంద్రంలోను, ప్రతీ సభలోను, ప్రతీ సమావేశంలోను ప్రజలకు "యుగసందేశం" గా ప్రజ్ఞాపురాణాన్ని వినిపించండి.

సమర్పణ : చందన వృక్షం దగ్గర మొలకెత్తి పెరిగే ప్రతీ మొక్క కూడా సుగంధ భరితమై, చందనం అమ్ముడు పోయిన ధరకే అమ్ముడుపోతూ ఉండడం సర్వవిదితమే. అలాగే నీరు కూడా పాల ధరకే అమ్ముడు పోతున్నాయి. పారసమణి స్పర్శతో నికృష్టమైన చవకబారు లోహాలు కూడా విలువైన బంగారు లోహం పొందే గౌరవాన్ని పొందుతున్నాయి . స్వాతివాన చినుకుల ద్వారా లాభాన్ని పొందటం వలన ఉపేక్షభావంతో చూడబడే ఆలుచిప్పలు కూడా విలువైన ముత్యాలను ఉద్భవింపచేయగల శ్రేయస్సుకి అధికారులవుతున్నాయి.. నేలమీద ప్రాకి మట్టికొట్టుకుపోతున్న తీగ, వృక్షాన్ని ఆశ్రయించటం వలన తనను తాను చూసుకొని గర్వించేటంత ఉన్నతికి ఎదిగిపోతోంది. చెట్టుయొక్క సాన్నిధ్యం. అల్లుకోవటమనే పురుషార్థంవల్ల దౌర్భల్యం సునాయాసంగా దూరమై భగవదనుగ్రహం వంటి లాభాలకు అధికారం లభిస్తోంది. ఈ ఉదాహరణలన్నీ వివిధ విధాలుగా మనకు తెలియజేస్తున్నదేమిటంటే భగవానుని కోర్కెతోపాటు వ్యక్తి తన కార్యక్రమాలను మేళవించ గల్గిననాడు కోరకుండానే ఊహించని విధంగా అనంతమైన సౌభాగ్యం ఎట్టెదుట సాక్షాత్కరిస్తుంది.

భగవంతుడు సాంప్రదాయవాది కాడు. యుగం యొక్క అవసరాన్నిబట్టి ఆయన వివిధ రూపాలను ధరిస్తూ సమయానుకూలంగా మారుతూ ఉంటాడు. అవతార ప్రకటీకరణయొక్క ఆంతర్యం ఇదే. తన వలెనే తన భక్తులను కూడా యుగధర్మాన్ని బట్టి వారి వారి కార్యప్రణాళికలను మార్చుకోవాలని ఆయన ఆశిస్తూ ఉంటాడు. దేవర్షి నారదుడు కూడా ఈ కారణం వల్లనే తన పద్ధతిలో మార్పు తెచ్చుకొని వ్యక్తి వ్యక్తిలోను ఉత్కృష్ట భావాలను, ఆదర్శవాదాన్ని నెలకొల్పాలని సంకల్పించుకోవటం జరిగింది.

భగవంతుని భక్తి యొక్క స్వరూపం కూడా కాలానుగుణంగా పరివర్తన చెందుతూ ఉంటుంది. భక్తి అనేది అందరకూ అనివార్యమే. కాని కర్మ, జ్ఞానం లోపించిననాడు ఆ భక్తి వ్యర్థమవ్వక మానదు. జ్ఞానం వల్ల అజ్ఞాన జనితమైన భ్రాంతులు తొలగిపోతాయి. కర్మవల్ల దుఃఖం, దరిద్రం నివారించబడే, ఆదర్శం పట్ల వ్యక్తి యొక్క సమర్పణకు ఒక రూపం ఏర్పడి సాధనను సఫలీకృతం చేస్తుంది.

యుగధర్మాన్ని అనుసరించియే సమర్థగురు రామదాసు సన్యాసి వేషధారియై "జై శ్రీ రఘువీర్ సమర్థ్" అనే నినాదాన్ని చేస్తూ పోరాటాన్ని ఆహ్వానించి ఆగంతకులకు, ఆక్రమణకారులకు విరుద్ధంగా పోరు సల్పటానికి కావలసిన సామర్థ్యాన్ని సమీకరించాడు. నినాదాన్ని విని, ఛత్రపతి శివాజీ తో సహా అనేక జాగృతాత్మలు ముందుకు ఉరికి, ఆపత్ కాలంలో ధర్మాన్ని, సంస్కృతిని రక్షించగల్గేరు. భక్తి ఆనాడూ ఈనాడూ కూడా అవసరమే. కానీ యుగాను కూలంగా దాని రూపం మారితీరాలి. ఈనాడు వ్యక్తి ఆలోచనల్లో పేర్కొన్న భ్రష్టత్వం, అంతరంగంలో నిండిన అసురీతత్వం, నివారించాలంటే ఆదర్శవాదాన్ని ప్రచారం చేయటం తప్ప వేరే గత్యంతరం లేదు. ఆదర్శం అంటే మరేదో కాదు. భక్తి యొక్క స్వరూపమే. గుహుడు నావ దాటించి, శబరి ఎంగిలి పండ్లు తినిపించి, ఉడుత ఇసుకను దులిపి, జటాయువు రెక్కలను సమర్పించి తమ భక్తిని ప్రకటించుకున్నాయి. అవన్నీ భగవంతుని పట్ల తమకు గల భక్తిని తెలయజేసికోటానికి ఒకేవిధమైన భక్తి మార్గాన్ని ఎందుకు ఎంచుకోలేదు? అందరూ పండ్లిచ్చో, అందరూ ఇసుకనే దులిపో భక్తిని నిరూపించుకోవచ్చును కదా? అని ఎవరైనా ప్రశ్నిస్తే ఆ ప్రశ్నకర్త మూఢుడని భావిస్తాము. రెక్కలను సమర్పించవలసి వచ్చినపుడు ఇసుక దులిపితే అతడిని కాలం యొక్క అవసరాన్ని గుర్తించలేని వివేకహీనుడుగా భావిస్తాము.

పాణిని వ్యాకరణం వ్రాస్తే పతంజలి యోగ సూత్రాలను తెలిపాడు. వ్యాసుడు పురాణాలు వ్రాస్తే చరకుడు వనస్పతి జగత్తుని అన్వేషించాడు. నాగార్జునుడు రసాయనశాస్త్రాన్ని అనుసంధానం గావిస్తే చాణుక్యుడు రాజనీతిని లక్ష్యంగా పెట్టుకొన్నాడు. అలాగే బుద్ధుడు, గాంధీల అహింసావాదం కూడా భిన్నమైనదే గానీ ఒకటి కాదు. ఐనప్పటికీ యుగ పరివర్తన దృష్టితో వారి త్యాగనిరతిని సమానంగానే శ్లాఘించటం జరిగింది. పరశురాముని గొడ్డలి, ధన్వంతరి అమృతభాండము, ఆకృతి, ప్రకృతుల దృష్ట్యా పూర్తిగా భిన్నమైనవి. కాని లక్ష్యం అనేది ఒకటే. చైతన్య జగత్తులో సదా సమయం యొక్క అవసరాన్ని తీర్చి వీటికి తగిన నిర్ణయ నిర్ధారణలే పని జరుపుతూ ఉంటాయి. ఇలా కాక వీటిని ఉపేక్షించి పురాతనమైనవీ, శాశ్వతమైనవీ అంటూ వాటినే పట్టుకొని వ్రేలాడేవారు మొండిపిల్లల మోస్తరుగా తల్లిదండ్రుల కోపానికి, శిక్షకు గురికాక తప్పదు.

చైతన్య జగత్తులో ఉప్పొంగే పరివర్తన భగవత్‌శక్తి ప్రవాహంలోని భాగమే. స్వల్పంగానూ, సాధారణంగానూ కనిపించే ఈ పరివర్తన రాబోయే కాలంలో యుగాంతర భూమికను నిర్వహించి తీరుతుంది. ఈ విధంగానే సూక్ష్మ జగత్తులో ప్రవహించే ప్రవాహపు ప్రక్రియలు కూడా సర్వవిదితమే. లోక ప్రవాహంలో అవాంఛనీయత యొక్క విషం నిండి ప్రవహించేటపుడు పతనం, పరాభవం వంటి విపత్తులు తలఎత్తటం సహజం. వాటి నివారణ కూడా సూక్ష్మ జగత్తులో జరుగుతూ ఉంటుంది. ఈ తుపాను యొక్క ప్రభావం వాతావరణాన్నంతటినీ తల్లక్రిందులు చేసేటంతటి శక్తి గల్గినది.

తుపాను వచ్చినపుడు చిన్న చిన్న గడ్డిపోచలు కూడా ఆకాశం అంత ఎత్తుకి ఎగిరిపోతూ ఉంటాయి. పెద్ద పెద్ద వర్షాలు కురిసేటప్పుడు ఆ నీటి బిందువుల తాకిడికి శక్తివంతమైన భవనాలు కూడా కూలిపోతాయి. దావానలం యొక్క తీవ్రత సముద్రాన్ని సహితం విపసురాల్నిగా చేసి ఆవిరిగా మార్చి వేస్తుంది. ఈ విధంగానే కాల ప్రవాహంతో పాటు ఎండుటాకులు, గడ్డిపోచలు వంటి మానవులు కూడా కొట్టుకొనిపోతూ ఉంటారు. వరద పొంగి ప్రవహించేటపుడు ఆ మార్గంలోని వృక్షాల కొమ్మలు, మొక్కలు వంగి ఉంటాయి. దీనినే ప్రవాహపు ఒత్తిడి అంటారు. మరోవైపు ప్రఖర ప్రతిభావంతుల సమిష్టి చైతన్యం ఇదేవిధంగా వాతావరణ నిర్మాణానికి కారణమౌతుంది. ఓజస్వి, మనస్వి, తపస్వి స్థాయికి చెందిన ప్రతిభావంతులు తమ ప్రచండ తేజస్సుతో వాతావరణంలో వేడిని పుట్టిస్తారు. దీనివల్ల పరిస్థితుల ప్రవాహంలో అసాధారణమైన మలుపు తిరిగి పరివర్తన వచ్చి తీరుదుంది.

సృష్టి యొక్క ప్రేరణ ఇటువంటి ప్రయాసలకే జన్మనిస్తూ వచ్చింది. భగవంతుడైన శ్రీరాముని ఆహ్వానం మేరకు దేవశక్తులు నల, నీల, వానర రూపులు దాల్చి సేతు బంధనానికి కదలివచ్చాయి. అలాగే శ్రీకృష్ణునితో కలిసి ఈ దైవీశక్తులు గోవర్ధన పర్వతాన్నే ఎత్తించేలా చేశాయి. బుద్ధ భగవానుడు వివేకం, ధర్మ, సంఘటిత శక్తి వీటిని శరణు వేడటం కోసం జాగృతాత్మలనే ఆహ్వానించాడు. అవాంఛనీయ పరిస్థితులను రూపుమాపటానికి యుగదేవత



పిలుపు మేఱకు బౌద్ధ బిక్షువుల విశాల సముదాయం ఆయన వెంట నడిచింది. ఇదే చరిత్ర ఈనాడు తిరిగి పునరావృతం కాబోతుంది. నేటి విధి విధానాలు అటువంటి సమిష్టి ప్రయాసల అభిన్న అంగములే.

మహాకాలుని పిలుపు విన్న తక్షణం జాగృతాత్మలు ఆత్మతత్వం మీద వ్యాపించియున్న సంకీర్ణ స్వార్థపూరిత కషాయ కల్మషాలను కడిగివేసికొని యుగ దేవత యొక్క ఆహ్వానాన్ని ఆనందంతో స్వీకరిస్తూ యుగధర్మ నిర్వహణకై ముందుకు ఉరుకుతారు. ఒక్క దీపం అనేక దీపాలను వెలిగించినట్లు, చిన్న అగ్ని కణం పెద్ద పెద్ద అగ్ని జ్వాలలుగా మారి ఉష్ణాన్ని, వెలుగును ప్రసాదించునట్లు, అతి చిన్న విత్తనం మహావృక్షంగా మారి పలు లాభాలను కలుగజేసినట్లు మనం చూస్తూ ఉన్నాము. కానీ మానవుడొక్కడు మాత్రమే నా ఒక్కని వల్ల ఏమవుతుందిలే అని భావించి, భావనాత్మక కృపణతవల్ల కాలదేవత మేల్కొల్పుని ఆలకించక, ఆలకించినా ఒకసారి ఆవలించి మళ్లీ నిద్రలోకి జారుకొంటున్నాడు. ఆమె ఆదరంగా వచ్చి ఎట్టెదుట నిలబడినా చూడనట్లు నటియించి, ముఖాన్ని ప్రక్కకు త్రిప్పుకొని మాయ యొక్క భవబంధనాలలో పడి కొట్టుకుంటున్నాడు.

కథ 1: నరపశువులు, దేవమానవులు అని మానవులను కూడా రెండు రకాలుగా నిర్ధారించటం జరిగింది. నరపశువులు శరీర సౌకర్యాలు, ఇంద్రియ సుఖాలతో "నేను", "నాది" యని విఱ్ఱవీగుతూ సంపద, సౌకర్యం సర్వస్వంగా భావించి, అహంకారంతో భౌతిక జీవితానికి ప్రాధాన్యతనిచ్చి జీవిస్తూ ఉంటారు. పైకి వీరు మనుష్యులుగానే కన్పించినప్పటికీ, వాస్తవం చెప్పాలంటే వీరిని జడకళేబరులని అనవలసి ఉంది. ఇక రెండవ వర్గానికి చెందిన దేవమానవులను వరిష్ఠులని అంటారు. వీరు తమ శ్రేష్ఠమైన వ్యక్తిత్వమే సర్వస్వంగా భావించి తమ పురుషార్థం ద్వారా ప్రతి సమస్యను తమకు తామే పరిష్కరించుకొంటూ మిగిలిన పురుషార్థాన్ని పరులను ఉద్ధరించటానికి ఉపయోగిస్తూ ఉంటారు.

మానవులలో దేవతలను, నరపిశాచులను గుర్తించటం ఎలాగని ఒకసారి వివేకానందుడు పరమహంసను ప్రశ్నిస్తాడు. ఇతరులకు మేలు కల్గే పక్షంలో తమకు ఎంతటి హాని సంభవించినా భరించటానికి సిద్ధపడే వారిని దేవతలని, తమ మేలు తాము చూసుకుంటూ ఇతరులకు కూడా మేలు చేయాలని ఆశించే వారిని మానవులని, ఇతరులకు ఎలా హాని కల్గుతుంది అని నిరంతరం ఆలోచిస్తూ, ఇతరులకు హాని కల్గే పక్షంలో తాము ఎంతటి ఇబ్బందులైనా ఎదుర్కోడానికి సిద్ధపడే వారిని నరపిశాచులని పరమహంస వివేకానందునకు తెలియజేయటం జరిగింది.

కథ 2 : మానవదేహంలో వ్యక్తి మూడు రూపాలతో నివసిస్తూ ఉంటాడు 1. సత్‌పురుషుడు 2. సంస్కర్త 3. అమరవీరుడు. వీరు సాధారణ మానవుల స్థాయికంటే అతి ఉన్నతమైన స్థాయికి చెందినవారు కావటం వల్ల వీరిని అవతార పురుషులుగా పేర్కొనడం జరిగింది. సత్ పురుషుడు తన సజ్జనత్వంలో మానవ జీవితాలు సద్వినియోగ మయ్యేటందుకు తోడ్పడుతూ ఉంటాడు. సంస్కర్త జనజీవనాల చుట్టూ అల్లుకొనియున్న భ్రష్ట చింతనలూ, దుష్టాచరణల నివారణకు తన పరాక్రమాన్ని చూపిస్తూ ఉంటాడు. ఇంక అమరవీరుడు పరమార్థానికి తనను తాను పూర్తిగా సమర్పించి వేసికొంటాడు. శరణాగతి అంటే ఇదే. స్వార్థపూరితమైన భవబంధనాలన్నింటినీ త్రుంచి వేసుకొని తన లక్ష్యాన్ని విశ్వమంతటా వ్యాపింపజేసి ధర్మసంస్కృతుల పునరుద్ధరణ కోసం ప్రాణాలను కూడా లక్ష్యపెట్టక తమను తాము పూర్తిగా అర్పించి వేసికొనుట అమరవీరుల ధ్యేయమై ఉంటుంది.

ఒకానొకప్పుడు ముగ్గురు అసురులు సోదరులుగా జన్మించి మూడు మాయా నగరాలను సృష్టించుకొని వారి గారడీ విద్యలతో లోకాన్నంతను భ్రమింపచేస్తూ యథేచ్ఛగా జీవించేవారు. ప్రజలంతా వీరి మాయలలో చిక్కుకొనటం వలన ధర్మం సమూలంగా నశించి ఎటుచూసినా అధర్మమే తాండవమాడ నారంభించింది. ధర్మదేవత సహించలేక ప్రజాపతి వద్దకు వెళ్ళి మొరపెట్టుకొని దుఃఖించగా ఆయన మహాకాలుడైన ఈశ్వరునికి ఈ పనిని ఒప్పగిస్తాడు. ఎందుకంటే పరివర్తనకు పరమేశ్వరుడే అధిష్ఠానదైవం. విషయాన్ని విన్న పరమశివుడు పైకి వేరువేరుగా కన్పిస్తున్నా ఆ ముగ్గురు అసురులు ఒక్కటిగానే కలసి ఉన్నారని గమనించి, అలాగే ఒక అస్త్రంతోనే ఆ ముగ్గురూ మరణించాలని కోరుతూ వరాన్ని కూడా సంపాదించియున్నారని తెలిసికొంటాడు. ఇందువలన

[illegible] త్రిశూలాన్ని తయారుచేసి ముగ్గుర్నీ ఒకేసారిగా సంహరిస్తాడు. మహాకాలుని యొక్క దిగ్విజయం సర్వత్రా వ్యాపించి అభినందనల వర్షం కురిపిస్తూ త్రిపురాసుర సంహారియని ఆనాటి నుండి పరమేశ్వరుని పిలవసాగేరు ధర్మదేవతను దుఃఖింప చేసిన ఈ ముగ్గురు అసురులు వాస్తవానికి అసురులు కారు. లోభం, మోహం, అహంకారం అనేవి మాత్రమే.

**లోభం** : [illegible] అనవసర సేకరణగావిస్తూ, ఇంద్రియాలను అదుపులో ఉంచక, విలాసంగా యథేచ్ఛగా సుఖభోగాలను అనుభవించాలనుకోవటమే లోభం.

**మోహం** : ఇష్టమైన ఏ కొద్దిమంది వ్యక్తులనో, వస్తువులనో మాత్రమే తమవిగాను, తమ వారుగాను భావించటం మోహం.

**అహంకారం** : తన క్షుద్ర సంపదపట్ల గర్వించటం, అశాశ్వతమైన తనువును చూసుకొని విఱ్ఱవీగటం అహంకారం.

సంహరించవలసిన నిజమైన అసురులు వీరే. వీరికి లొంగి ఈనాడు మానవులు సర్వనాశనమై నికృష్ట జీవితాలు గడుపుతున్నారు. కొద్దిమంది వివేకవంతులు మాత్రం దూరదృష్టితో తనలోని ఆదర్శాలను వికసింపచేసికొంటూ, సాహసంగా ఈ ముగ్గురు అసురులతో పోరాడి వీరిని నశింపచేసి, తమ ప్రచండ పురుషార్థం ద్వారా ధర్మదేవతను రక్షించగల్గుతున్నారు.

**కథ 3** : అరుణోదయానికి ముందే ప్రసరిస్తున్న వెలుగు రేఖలను గమనించి కోడి తెల్లవారుతోందంటూ ముందుగానే లోకాన్ని మేల్కొల్పుతుంది. కేవలం ఈ జాగరూకత వల్లనే చిన్న క్షుద్రపక్షి 'కోడి' దాని కూత కూడా విశ్వవిఖ్యాతి నొందటం జరిగింది. ఎప్పుడో ఒకప్పుడు, సృష్టించబడ్డ ప్రతీ పక్షి మేల్కొంటూనే ఉంటుంది. కాని వాటి కూతకు కోడి కూతకుఇచ్చిన విలువ, ప్రామాణికత ఎవ్వరూ ఇవ్వరు. అలాగే సూర్యభగవానుడు రోజంతా వెలుగును, వేడిని ఇస్తూ కంటికి ఎదురుగా కనిపిస్తూనే ఉన్నప్పటికీ, ఉదయ భానునికి మాత్రం అందరూ భక్తిశ్రద్ధలతో నమస్కరిస్తారు. శుక్లపక్షంలో మొట్టమొదటగా చంద్రదర్శనం కోసం ప్రజలు ఆతృత చెందుతారు. జీవితంలో ఎన్ని జన్మదినాలు జరుపుకొంటున్నా, జన్మించిన రోజుకి ఒక విశిష్టత ఉన్నది. ఇదే విధంగా మనకు ఎన్నో జన్మలు, ఎన్నో రకాల జీవితాలు లభిస్తూ వస్తున్నప్పటికీ అవతార పురుషులతో సహకరించటానికి ముందుకు వచ్చి, నూతన సృష్టికి తమ సహకారాన్ని అందించిన వ్యక్తుల జీవితాలు మాత్రమే వందనీయమైనవి. ఇటువంటి జీవితానికి ఉన్న సార్థకత ఏ జన్మలోను ఈ జీవితానికి రాదు.

**కథ 4** : ప్రాచీనకాలంలో సహస్రబాహుడనే రాజు నిరంకుశత్వంతో జీవిస్తూ సాక్షాత్తు జమదగ్ని వంటి మహర్షిని హతమార్చటం జరిగింది. అతని పుత్రుడైన పరశురాముడు ఈ వార్త విని కృద్ధుడై, ఇది కేవలం తన యొక్క వ్యక్తిగత హానిగా భావించక సామూహిక సమస్యగా గుర్తించి పాలకుని అవినీతిని, ప్రజల అజ్ఞానాన్ని అంతం చేయ సంకల్పించి, మహాకాలుని గూర్చి కఠోర తపస్సు ఆచరిస్తాడు. లోకకల్యాణాన్ని కోరివచ్చిన ఈ సాధకునికి మహాకాలుడు 'పరశువు' అనే అస్త్రాన్ని ప్రసాదించి దానితో పాపపంకిలమైన, అవినీతితో నిండిన మస్తిష్కాలను ఖండించమని ఆదేశిస్తాడు. లోకానికి హానిని కల్గించే శిరస్సులన్నిటినీ పరశురాముడు గొడ్డలితో ఖండించాడు అనే దానికి అలంకారిక ప్రయోగం యేమంటే ఆయన వారి మస్తిష్కాలలో అమూలాగ్రం పరివర్తనను తెచ్చి అవినీతిపరులను నీతిమంతులుగా మార్చాడు అని అర్థం. 'పరశువు' అంటే ప్రబల ప్రచారం, సమర్థ జ్ఞాన యజ్ఞము అని అర్థం. జనమానస పరిష్కారానికి ఇది అత్యంత అవశ్యకమైన ప్రక్రియ. శిరస్సును ఖండించడమంటే ఆలోచనల్లో మార్పును తీసికొనిరావటం. మహాకాలుడు సహకారానికి ప్రచండ ప్రతీకయైన పరశువుని, పరశురామునికి సాఫల్యాన్ని పొందమని ఆశీర్వదిస్తూ ఇస్తాడు. ఈయన యొక్క రచనాత్మక, సంఘర్షణాత్మక శక్తులు మహాకాలుడు నిర్ధారించబడిన దిశగా సాగి, లోకుల మనస్సులలో అత్యంత ప్రభావాన్ని నింపాయి.

విశ్వనిర్మాణం, యుగాంతర పరివర్తన వంటి ప్రక్రియలు ముందుగా ఆత్మక్షేత్రం నుండే ఆరంభమౌతాయి.



ఆత్మనిర్మాణాన్ని గావించుకోగల్గిన వ్యక్తి మాత్రమే నూతన సృష్టికి వ్రతశీలుడు కాగల్గుతాడు. భావావేశంతోను, స్వార్థ లాభంతోను, హఠాత్తుగా ఈ రంగాలలోనికి ఉరికి, ఈ మార్గాన్ని చేపట్టినా తాత్కాలిక శ్రేయస్సును, లాభాన్ని పొందితే పొందవచ్చు. కానీ తనను తాను గానీ, లోకాన్ని గానీ ఎంతమాత్రము ఉద్ధరించలేరు. మహామానవులందరూ సంస్కరణ కార్యక్రమాలను తమతోను, తమ కుటుంబ సభ్యులతోను ఆరంభించి పరిశోధనలు జరిపి ఆ అనుభవం, ఆ శక్తి ఆ పవిత్రత ఆధారంగానే లోకోద్ధరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి జీవితాలను సార్థకం చేసికోగలిగారు.

తమలోని కుసంస్కారాలను, తన కుటుంబంలోని అవినీతి, అజ్ఞానం, అభావాలను దూరం చేసుకోకుండా సమాజాన్ని ఉద్ధరించే సత్తా వ్యక్తికి ఎంతమాత్రం ఉండదు. తనలోని కుసంస్కారాలను పోగొట్టుకొనకుండా ఆత్మ నిర్మాణం అనేది వ్యక్తికి ఎంతమాత్రం సాధ్యం కాదు. ఈ సాధన లేకుండా మిగిలిన యే సాధనలు ఫలించవు. మానవుని దేవమానవునిగా మార్చే ఏకైక సాధన ఇదే.

పవిత్రమైన అగ్నిహోత్రాన్ని ఆచరించే మానవులకు అగ్నిహోత్రం ఇస్తున్న ప్రేరణ కూడా ఇదే. యజ్ఞాగ్నిని వేదాలు "పురహితుడనీ" మార్గదర్శకుడనీ తెలపటం జరిగింది. ఈ సత్యాన్ని గ్రహించిన అనేక మంది మానవులు మహామానవులు కాగల్గేరు. అగ్ని పరోక్షంగా ఇస్తున్న పంచ సందేశాలు యేమిటంటే :

1. అగ్ని మండుతూ ఉన్నంత వరకూ వేడిని, వెల్గును ఇస్తుంది. కాబట్టి అగ్నిని పూజించేవారు జీవించి ఉన్నంత వరకూ సక్రియలు, ప్రకాశంతులుగా ఉండాలి.
2. అగ్నిలో ఏది వేసినా దానికి అగ్ని తన రూపాన్ని ప్రసాదిస్తుంది. కాబట్టి, వ్యక్తి తన సంపర్కంలోనికి వచ్చిన ప్రతి వారినీ తనంతవానిగా చేసి ఉత్కృష్టమైన మార్గాన్ని చూపటానికి కృషి చేయాలి.
3. అగ్ని ఎప్పుడూ ఊర్ధ్వ ముఖంగానే వెల్గుతూ ఉంటుంది. కాబట్టి వ్యక్తికి ఎటువంటి పరిస్థితులు ఎదురైనా తన వ్యక్తిత్వాన్ని దిగజారనీయక ఉత్కృష్టంగానే ఉంచుకోవటానికి ప్రయత్నించాలి.
4. అగ్ని తనకేది సమర్పించినా తాను గ్రహించక, వెంటనే విశ్వవాతావరణంలో సర్వత్ర వ్యాపింపచేస్తుంది. కాబట్టి అగ్నిహోత్రం చేసేవారు ఉదారులు, పరమార్థ పరాయణులుగా మారాలి.
5. యజ్ఞావశేషం భస్మం. జీవితం యొక్క అవశేషం కూడా భస్మమే. కాబట్టి లోభమోహాలలో పడి కొట్టుకుంటూ, ఉన్న వైభవాన్ని చూచి విఱ్ఱవీగుతూ, మరణాన్ని విస్మరించి జీవించకు అని యజ్ఞావశేషం హెచ్చరిస్తోంది.

యేది చేయగల్గినా చేయులేకున్నా వ్యక్తి ఈ ఐదు సందేశాలను విస్మరించకుండా జీవిస్తూ సదా ఆచరణలో పెడుతూ ఉంటే చాలు. ఈ ఐదు సూత్రాలు అతని జీవితాన్నే మార్చివేస్తాయి.

**కథ 5** : స్వామి రామతీర్థునితో ఒక శిష్యుడు, "స్వామీ! లోకంలో వ్యాపించిన ఈనాటి విపత్కర పరిస్థితులను నిర్మూలించి స్వర్గీయ వాతావరణాన్ని నెలకొల్పే మార్గమేదైనా ఉన్నాదా?" అని ప్రశ్నించినపుడు ఆయన గట్టిగా, స్పష్టంగా "తప్పకుండా ఉన్నది నాయనా! భూమిపై ఆచరించే యజ్ఞాలలో వ్యక్తులు దేవతలను సంతృప్తి పరచటంకోసం ధనకనక వస్తువాహనాదులను గాక తమలోని ఈర్ష్యాద్వేషాలను, క్రోధాన్ని ఆహుతులుగా వేయగల్గినపుడు ఆ యజ్ఞఫలం భూమిమీద స్వర్గావతరణ గావిస్తుంది" అని తెలియచేస్తాడు.

సంస్కృతిని పునరుద్ధరించి వైదిక విలువల్ని ప్రచారం చేయటం ద్వారా కుమారిలభట్టు "సత్ప్రవృత్తుల సంవర్ధన" అనే దేవదక్షిణ గురించి ప్రచారం చేస్తాడు. అలాగే స్వామీ వివేకానందుడు విశ్వధర్మాన్ని, మానవ ధర్మాన్ని విస్తరింప చేయటం ద్వారా ఈ దేవదక్షిణ గురించియే తెలియచెప్పటం జరిగింది. ఆది శంకరాచార్యుడు ఆధ్యాత్మ క్షేత్రంలో వ్యాపించిన మూఢాచారాలను, వివేక శూన్యమైన వదంతులను నిర్మూలించటం ద్వారాను, జాగృతి కేంద్రాలను నిర్మించటం ద్వారాను 'దేవదక్షిణ' అనే కార్యప్రణాళికను చేపట్టడం జరిగింది. వివిధ రూపాలుగా పైకి దర్శనమిస్తున్నప్పటికీ ఈ జరిగినవన్నీ యుగధర్మానికి తగిన దేవదక్షిణా కార్యక్రమాలే తప్ప వేరొకటి ఎంతమాత్రం కాదు.

## రాబోయే యుగం య క్క సమగ్ర స్వరూపం - స్వభావం

1. విశ్వ ధర్మాన్ని మానవ సంస్ తిని అందరూ ప్రేమ పూర్వకంగా స్వీకరిస్తారు.
2. ప్రజలు తమ నికృష్ట మా ్గాలను త్రోసి పుచ్చి, ఉత్కృష్ట మార్గంలోకి సాహసంతో ఉరుకుతారు.
3. మానవుల ఆలోచనలు, ఆ రణలు, శీలము విశేషంగా మార్పు చెందుతాయి.
4. ఏకత్వమే తప్ప భిన్నత్వాని తావు లేదు.
5. ఒకే రాష్ట్రం, ఒకే భాష, ఒకే ర్మం నీడలో వ్యక్తులంతా జీవించటమే గాక, భారత దేశం అతి ఉత్కృష్టమైన పాత్రను ోషిస్తుంది.
6. వేల సంవత్సరాలుగా వి ్వమంతా వ్యాపించిన కళంకితమైన కారు చీకట్లు కడిగి వేయబడి మానవత్వం యొ క్క ప్రాచీన ఉజ్జ్వల గౌరవం పునః స్థాపించబడుతుంది.
7. మానవులు మానవుల వలె ాక దేవ మానవుల వలె జీవిస్తారు.
8. ఈ యుగం గడిచిన కాల ోని సత్య యుగం కంటె కూడా శ్రేష్ఠమైనది.

మహాకాలునికి ఎవరు ఎ త సహకారాన్ని అందిస్తారో, అలాగే నూతన సృష్టి కార్యక్రమంలో ఎవరు ఎంత ధైర్యం, సాహసం ు పిస్తారో అంతగానూ వారు యుగ పరివర్తనా కార్యప్రణాళికలో భాగస్వాములై తమ మహత్వ పూర్ణ ్తున పాత్ర పోషణ ద్వారా జీవితాలను చరితార్థం చేసుకోగలరు.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య

*Printed Bo Packet*

*To*

Printed & Pul lished by Editor, P. Sitaramudu,
Swarna Yuga , Gayatri Building Contructions,
Near Nataraj Thea re, Bhimavaram, W.G. Dist. 534 202.

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 అక్టోబర్ 1997 సంచిక - 9

**గాయత్రీ మహామంత్రం**

ఓం భూర్భువః స్వః
తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి
ధియో యోనః ప్రచోదయాత్



**షోడశీ మంత్రం**

శ్రీం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం

ఆదిగురువు

గాయత్రి



**అనుగ్రహ మాలా మంత్రం**

ఓం భూర్భువః స్వః
హ్రీం శ్రీం క్లీం
తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్
హ్రీం శ్రీం క్లీం ఓం
శ్రీం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం

లలిత



వెల : రూ. 10/-

# విషయసూచిక


1. శ్రీరామకృష్ణ సందేశము 1.
2. యుగశక్తిగా గాయత్రి అవతరణ - ప్రజ్ఞావతరణ - (పండిత శ్రీరామశర్మ ఆచార్య) 3
3. గాయత్రీ మంత్ర మహోత్మ్యము - (పండిత శ్రీరామశర్మ ఆచార్య) 6
4. స్త్రీలు - గాయత్రీ అధికారము (పండిత శ్రీరామశర్మ ఆచార్య) 13
5. పృథ్విపై స్వర్గావతరణ జరిపిస్తున్న మహాపురుషులు - (గురుచరిత్రలు - అధ్యయనము) (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ) 16
6. త్రిపురాంతకం సాధనా శిబిర ప్రారంభోపన్యాసము (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ) 27
7. శ్రీవిద్య- ఒక పరిచయము (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ) 29



**స్వర్ణయుగము చందా**

6 నెలలు - 60-00

సంవత్సరము - 120-00

(పోస్టు ఖర్చులతో కలిపి)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా

**పి. సీతారాముడు**, ఎడిటర్, స్వర్ణయుగము,

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, నటరాజ్ థియేటర్ వద్ద,

**భీమవరం** - 534 202 ప॥గో॥జిల్లా




## శ్రీరామకృష్ణ సందేశం


సుకృత విల్లా,
ప్లాట్ నెం. 50
వేణుగోపాల్ నగర్
గుంటూరు 522006

18-9-97, 10-04 A.D.

**ప్రియమైన సాయుధధారులైన మిత్రులారా,**

కాలచక్రము తనపని నిరంతరము, నిర్విరామంగా మన యొక్క పరిస్థితులను గమనించకుండా తిరిగి పోతూనే వుంది. మాఘమాసములో గురుసత్తా ముందు మనమందరము ఒక ప్రతిజ్ఞ తీసుకొని వున్నాము. ఆ ప్రతిజ్ఞలో 12గురు వ్యక్తుల సాధనా విధానాలను మన నిత్య జీవితములో వుపయోగించుకొని మన యొక్క సమిష్టి కృషి వలన పృధ్వీమాతకు సంబంధించినంత వరకు అతిత్వంలో ఆమె తీసుకొన భోపుచుస్త దీక్షకు ఆమె పుత్రులుగా మనము వ్యక్తిగతంగా మరియు సామూహికంగా చేయవలసిన సాధనలు, క్రియాకలాపాలు, పండుగలు ఒక క్రమపద్ధతిలో వేసుకొని నిర్వర్తించవలసి వుంటుంది. దాని కొఱకు మీరు మీ నెత్తురు యొక్క చివరి బిందువు వరకు సాధనలలో అర్పించవలసి వుంటుంది. కానీ ఒక విషయం మాత్రము గుర్తుంచుకోండి. మీ వ్యక్తిగత మరియు కుటుంబ/ఉద్యోగ బాధ్యతలను పరిపూర్ణంగా నిర్వహించగలిగితేనే మహాకాలుడు మీకు యిచ్చే ఈ అద్భుత అవకాశములో పాలుపంచుకోవటానికి స్వీకృతి లభిస్తుంది. మీ వ్యక్తిగత, కుటుంబ/ఉద్యోగ బాధ్యతలను పరిపూర్ణంగా నిర్వహిస్తూ మిగితా సమయమంతా వీలయితే నిద్రను కూడా మానుకొని ఒక క్రమబద్ధమైన లక్ష్యశుద్ధి కలిగిన వ్యక్తిగత, సామూహిక సాధనా విధానాలను తక్షణమే అమలు పరచండి.

'యుగసైనికులు' అని పేరుపెట్టుకున్న మనలో నిజంగా సైనిక స్వభావము అభివృద్ధి చేసుకొనదలస్తే 7-10-97 లోపల మీ బయోడేటా నాకు పంపించండి. దానిలో వుండవలసిన వివరాలు ఈ దిగువ క్రమములో వుండాలి.

1. పేరు :
2. గోత్రము :
3. పుట్టిన తేదీ :
4. మీరు స్వీకరించిన గురువుల పేర్లు:
5. వ్యక్తిగత, కుటుంబ బాధ్యతల వివరాలు, లక్ష్యాలు:

(వాటిని ప్రతిరోజా ఏ విధమైనటువంటి ప్రణాళికలు వేసుకొని, ఎంత కాలములో సాధించదలచుకున్నారో వివరంగా వ్రాయండి. ఉదాహరణకు వ్యక్తిగతంగా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవటానికి కాయక, వాచక, మానసిక ఆరోగ్యాలు ఏమీ చేయదలుచుకున్నారు. కుటుంబములో పెళ్ళిళ్లు, పిల్లల చదువుల కొరకు ఆర్థికముగా మరియు విద్యాపరంగా ఏమి చేయదలచుకున్నారు. తల్లిదండ్రులు, రక్తసంబంధీకుల గురించి మీరు ఏవైనా ఆలోచిస్తూవుండి వుంటే దాని కొరకు మీరు ఏమి చేయదలచుకున్నారు)

6. పై 5 పాయింట్ల గురించి ప్రతిరోజా మీరు ఉద్యోగం చేసే టైము కాకుండా 5 గంటల వరకు వినియోగించిన తరువాత మాత్రమే ఈ పాయింటుకు రండి. ఇక్కడ గురుచరిత్రలు చదివి, వారి ప్రణాళికలో మీరు విశ్వప్రణాళికలో భాగంగా ప్రతిరోజా 4 గంటలకు తక్కువ కాకుండా చేస్తాన్న వ్యక్తిగత, సామూహిక సాధనలు తద్వారా ఏ లక్ష్యాన్ని సాధించబోతున్నారో సుస్పష్టముగా వ్రాయండి. ఇటువంటి వారు 7-10-97 లోపల తమ జీవితాలను పైన ఇచ్చిన బయోడేటా పరంగా క్రమపద్ధతిలో పెట్టుకోండి.

'మహాష్టమి' నాడు అర్ధరాత్రి 12 గంటలకు గురుస్పర్శ లభిస్తుంది. ఎక్కడ వున్న వారు అక్కడ ఆరోజు అనగా

రానున్న 'మహాష్టమి' (9-10-97) రాత్రి 12 గంటలకు సమావేశమై (వీలయిన వాళ్ళు 'అహోబిలం'లో జరుగనున్న సాధనా శిబిరమునకు ఆ రోజుకు రావచ్చు) యుగసైనికులుగా గురుస్పర్శకు ప్రతిధ్వనిగా ప్రతిజ్ఞ చేసుకోండి. ఈ ప్రతిజ్ఞ తీసుకున్న వ్యక్తులు గురువుల చేతిలో యంత్రముగా మారి తమ తనువులను, మనస్సులను, ధనమును, ప్రతిభను, పూర్తిగా గురువుకి సమర్పించి ఇంక చనిపోయేంత వరకు గురువు యొక్క ప్రణాళికలే అతని వూపిరి కావాలి. ఇక్కడ వాడిన పదాలను గమనించండి. గురువు అనలేదు. గురువు యొక్క ప్రణాళిక అన్నాము. ఒక విశిష్ఠ కాల అవధిలో ఆదిగురువు యొక్క ప్రణాళిక కొన్ని కోట్ల సంవత్సరాల ముందే ప్రతి చిన్న విషయముతో సహా పరిపూర్ణంగా, వివరముగా నిర్ణయించబడి వుంటుంది. అందుకే ఈ మహా ప్రణాళికలో, మహాభారత నిర్మాణంలో పాలుపంచుకునే వ్యక్తులు హనుమంతుడు, అర్జునుడి స్థాయిలో వుంటూ కూడ నిమిత్తమాత్రులే అవురాదు.

ఈ 'దుర్గాష్టమి' (9-10-97) నుంచి మనము వ్యక్తిగతముగా కాని, సామూహికముగా కానీ చేసే ప్రతీ కార్యక్రమము పరస్పరము ఒకదాని మీద ఒకటి పూర్తిగా ఆధారపడి, వ్యక్తి మరియు కొంతమంది వ్యక్తులు చేసే విభిన్న ప్రయత్నాలు ఎల్లప్పుడు ఆదిగురువు యొక్క లక్ష్యప్రాప్తి కొరకే" అన్నది నిరంతరము గుర్తుంచుకోవాలి. ఆ మహా లక్ష్య సిద్ధి కొరకు ఒక్కొక్క యుగసైనికుడు ఎక్కడెక్కడ ఎంత మందితో కలసి ఏ విధమైనటువంటి కార్యక్రమాలు చేపట్టాలో త్వరలోనే మీకు పంపిస్తాను. నా యుగసైనికుడిగా 'సమోదు' కాదలచుకున్న వాళ్ళు యివ్వబడిన ప్రణాళికను ఎటువంటి వ్యక్తిగతమైన, కుటుంబ పరమైన, ఉద్యోగ పరమైన సొకాల్డ్ ఇష్టంకులు వచ్చినా నిర్వర్తించ గలిగే మానసిక సాహసము వుండాలి. అటువంటి వాళ్ళు మాత్రమే నాకు మీ యొక్క "యుగ సైనికుడిగా మారుతాను అనే ఆవేదన పత్రాన్ని 'పంపించండి' ఇది ఏ భౌతిక సుఖాలను పెంచటానికి షార్ట్‌కట్ అని మాత్రము ఎట్టి పరిస్థితులలోనూ అనుకోకండి. దీని కొరకు మీరు చేయబోయే త్యాగాలను, బలిదానాలను లిస్టు వేసుకొని గొప్పగా చెప్పుకోవద్దు. గురువు యొక్క ఆచరణాలకు మీ జీవితాన్ని నివేదించారు. అంతే సత్యము. ఏమి అవుతుందో? ఎలా జరుగుతుందో? ఎక్కడికి చేరుకుంటామో? నాకు, మీకు ఆ విషయాలు అనవసరము. 9-10-97 'దుర్గాష్టమి' తరువాత ఈ సూక్ష్మ మహాభారతములో మనము పూర్తిగా నిమగ్నమై వుంటాము. కనుక స్మర్తుగామి సిద్ధక్షేత్రములో ఎవరికి, ఏవిధమైనటు వంటి భౌతిక, ఆర్థిక, శారీరక, మానసిక కష్టాలు వున్నా 'కాకివాయి' లోని ధుని వద్ద 'గురుచరిత్ర'ను పారాయణ చేస్తూ 3 రాత్రుళ్ళు గడిపితే తప్పక ఉపశాంతి లభిస్తుంది. దాని కొరకు ఎవరూ నా వద్దకు రానవసరము లేదు. దయచేసి దీన్ని గమనించ ప్రార్థన. నాకు వుత్తరాలు గూడా వ్రాయక్కరలేదు. 'స్మర్తుగామి' సిద్ధ క్షేత్రానికి వ్యక్తిగతముగా వెళ్ళలేని వాళ్లు రిప్లైపెయిడ్ కవరును పెట్టి మీ సమస్యలను వివరంగా

C/o. స్మర్తుగామి సిద్ధక్షేత్రము, కాకివాయి (P.O) (వయా) కలువాయి, నెల్లూరు (Dt), పిన్ : 524 343

అను చిరునామాకు వ్రాసి మూడు రోజులపాటు కేవలము ద్రవాహారాన్ని స్వీకరిస్తూ, గురుచరిత్ర పారాయణ మీరున్న చోటనే చేయండి. సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు, సర్వవ్యాపి అయిన ఆ గురు సత్తా తప్పక మీకు దారిచూపిస్తుంది.

కేవలము ఆ ఆదిగురువు యొక్క విశ్వప్రణాళికలను లక్ష్యముగా పెట్టుకున్న వ్యక్తులు మాత్రమే దాని కొరకు వివరాలు తెలుసుకొనుటకు మాత్రమే నన్ను సంప్రదించండి. 9-10-97 తరువాత ఎట్టి పరిస్థితులలోనూ వ్యక్తిగత సమస్యలకు మీరు, మీకు చేనైనంతగా యితరులకు తెలిపి, వారూ కాకివాయిలోని స్మర్తుగామి సిద్ధక్షేత్రములో మీకు వచ్చిన అనుభవాలను పదిమందికి తెలుపుతూ వారిని కూడ ఈ సిద్ధక్షేత్రాన్ని వుపయోగించుకోమని ప్రేరణనిస్తూ, మీ అనుభవ వివరాలను మీకు నచ్చిన పత్రికకు పంపించుకోవచ్చును. యుగసైనికులను ఆహ్వానిస్తూ అనేక జన్మల మన బంధము ఒక సుశిక్షిత సైనికవాహినిగా రూపుదాలుస్తుందని ఆశిస్తూ.

ఇట్లు,

- మీ శ్రీరామకృష్ణ

P.S. : శ్రీ హంస రామ ఆశ్రమానికి స్మర్తుగామి సిద్ధ క్షేత్రానికి సంబంధం లేదు. స్మర్తు క్షేత్రము ప్రపంచంలోని వ్యక్తుల సమస్యలు తీర్చడానికి వుపయోగించుకోండి. శ్రీ హంసరామ ఆశ్రమము యుగ సైనికులకు ప్రశిక్షణ యిచ్చే మిలటరీ ట్రైనింగ్ సెంటర్‌గా మాత్రమే వుంటుంది. ఎట్టి పరిస్థితులలోనూ అనుమతి లేనిదే ఆశ్రమములోనికి ప్రవేశము ఉండదు. వారు ఎవరైనా సరే అనుమతి కొరకు నన్ను సంప్రదించండి.



# యుగశక్తిగా గాయత్రి అవతరణ
# ప్రజ్ఞావతరణ




వ్యక్తి వద్ద వివిధ రకాలైన భౌతిక సామర్థ్యములు ఉన్నాయి. వాటని ఉపయోగించి అతను వ్యక్తిగతముగా లేక ఇతరులకు ఎంతో కొంత ఉపయోగపడతాడు. కాని అతని యొక్క అనంత సామర్థ్యములను చూడదలచుకుంటె మానసీయ చేతనత్వము యొక్క అంతరాళాలలో ప్రవేశించవలసి ఉంటుంది. అంతరంగములను తెలుసుకొని దానిని పరిష్కరించి సమర్థవంతముగా మలచుకొని, జాగృతమైన అంతఃసామర్థ్యమును సదుపయోగము చేసుకొనగలిగే విజ్ఞానమునే బ్రహ్మ విద్య అంటారు. బ్రహ్మ విద్య యొక్క అనంతమైన విశాల శరీరం యొక్క బీజ సూత్రము గాయత్రి. ఒక విధముగ మానవ గరిమ యొక్క అంతరాళములో ప్రవేశించి, అచ్చట ఉన్న రహస్యమయ శక్తులను ప్రకటీకరణ చేయగలిగే సామర్థ్యమును గాయత్రి అంటారు. నవయుగ సృజనకు సంపూర్ణముగా ఉపయోగపడునది ఈ దివ్యశక్తియే.

వ్యక్తి యొక్క బహిరంగ భౌతిక పక్షము సామాన్యమైనది. అతని అంతరాళము లేక అంతఃకరణము అసామాన్యమైనది. ఈ రహస్యమయ క్షేత్రము యొక్క విశిష్ఠ ఉత్పాదనలతో గాయత్రి మంత్ర విజ్ఞానము ద్వారా అద్భుతమైన సఫలతలు పొందవచ్చును. యుగ పరివర్తన ఈ కాలపు సునిశ్చితమైన వాస్తవము. విశ్వ ఉద్యాన సృజేత సాటిలేని తన కళాకృతి అయిన మానవ సముదాయమును నష్టము పోనివ్వడు. వైభవము పెడత్రోవ పట్టి, బుద్ధి అనే భస్మాసురుడు సంస్కృతి అనే పార్వతిని పొందటానికి, శివుణ్ణే నాశనము చేయటానికి ప్రయత్నిస్తున్న ఈ తరుణములో 'యదా యదాహి ధర్మస్య' అనే హామీ నిష్క్రియముగా ఉండజాలదు. చర్మ చక్షువులు బ్రాహ్మీ ముహూర్త ఆగమనమును గుర్తించలేక పోయినా కొంచెము సంవేదన శీలత కలిగిన వ్యక్తులు ఉషోదయము కానున్నదని గుర్తించగలరు. ఇంత వరకు సంభవించిన అవతారాలలో వరాహుని కోరలు, నరసింహుని గోళ్ళు, పరశురాముని గొడ్డలి, రాముని ధనుస్సు, కృష్ణుని చక్రము, అప్పుడు ఉన్న దుష్టులను సంహరించడానికి శస్త్రములుగా ప్రయోగించారు. అవి అప్పటి కాలానికి పూర్తిగా ఉపయోగపడ్డాయి. కాని ఈ కాలములో దుష్టత్వము కంటె భ్రష్టత ఎక్కువగా రాజ్యమేలుతోంది. దీని నివారణ బుద్ధుని పరంపర ద్వారానే సంభవం. ఆ జ్ఞానము స్వర్గము నుంచి జ్ఞానగంగ పృథ్వీపై అవతరించినపుడే తొలగించుట సంభ వము అవుతుంది. అందువల్ల రాబోయే అవతారము ఋతుంభరా ప్రజ్ఞగా అవతరించబోతున్నది. బుద్ధిలో, ఆలోచనా సరళిలో, విశ్వాసాలలో లోతుగా చొచ్చుకుపోయిన భ్రష్టతను బాహ్యసాధనాల వలన, శాసనాల వలన, రాజతంత్రము వలన నివారించలేము. ఈనాడు యుగపరివర్తన కొరకు ఏ "ధర్మక్షేత్ర" రూపమైన విశాల యుద్ధభూమి విస్తరించి ఉన్నదో దానిని ప్రజాభిప్రాయము (Public Opinion) అని అనవచ్చు. దీనిలో మార్పు తీసుకురావడానికి, దీనిని పరిష్కరించడానికి, అనేక సేనాపతులు తమ తమ శిబిరములను ఏర్పరచుకొన్నారు. ఆలోచనా విధానమును మార్చకుండా ఈనాడు ఉన్న తుచ్ఛ వాతావరణాన్ని, రాబోవు భయంకర వినాశనాలను మార్చలేము. ఆలోచనా సరళి దిశాధారను సువ్యవస్థితము చేసే దివ్యప్రకాశమునే యుగాంతర చేతన అంటాము. ఇదే యుగశక్తి గాయత్రి. యుగ పరివర్తన గంగోత్రి.

# వేదమాత-దేవమాత-విశ్వమాత

గాయత్రీ మంత్రము సామాన్య దృష్టిలో హిందూ ధర్మములో ప్రచారములో ఉన్న పూజ, ఉపాసనలో ప్రయుక్తమయ్యే ఒక మంత్రము అని అనుకొంటాము. కాని వాస్తవికత చాల విశాలమైనది. గాయత్రీ మంత్రము యొక్క శక్తిని ప్రత్యక్షముగా 24 అక్షరముల కూర్పుగా చూడవచ్చును. ఇది భారతీయ ధర్మము యొక్క మేరుదండము. భారతదేశపు గౌరవమయ పురాతన వైభవము, మాతృభూమిని "స్వర్గాదపి గరీయసీ" చేయుటమే కాక సమస్త ప్రపంచమును సుసంపన్నము చేసే దేశమానవులు చరిత్ర. ఈ దేవమానవుల అంతఃకరణము ఏ మూస ద్వారా నిర్మింపబడుతుందో అదే **గాయత్రి తత్వజ్ఞానము, తప విధానము.**

గాయత్రీ మహాశక్తి ప్రథమ అవతరణ వేదమాతగా జరిగినది. మనిషికి కావలసిన జ్ఞానము విజ్ఞానము ఈ ఉద్గమ కేంద్రము నుండే నాల్గు వేదములుగా ప్రకటీకరింపబడినది.

శరీరము మీద మనస్సు యొక్క పూర్తి ప్రభావము ఉన్నది. ఆలోచనలు ఏ దిశలో ప్రవహిస్తాయో అటువంటి ఆచరణలే చేయబడతాయి. ఉత్కృష్ట ఆలోచనల పరిణతి ఆదర్శ కర్తృత్వముగా జరుగుతుంది. గుణకర్మ స్వభావములో ఉత్కృష్టత కలిగిన వ్యక్తులే దేవతలు. వేదమాత ద్వారా లభించిన జ్ఞాన విజ్ఞానముల ద్వారా శ్రేష్ఠ వ్యక్తిత్వ నిర్మాణము వల్ల స్వర్గీయ వాతావరణము ఏర్పడుటవల్ల, వేదమాత యొక్క ప్రగతి చెందిన స్వరూపమును దేవమాత అన్నారు. ఆ కాలన్ని దేవయుగము అన్నారు. అనాటి భారతదేశమునకు చక్రవర్తిత్వము, జగద్గురు పీఠము లభించాయి.

వేదమాతగా అవతరించి, అభివర్ధన చెంది దేవమాతగా పరిణతి చెందిన గాయత్రీ మహాశక్తి ప్రౌఢత పొంది పరిపూర్ణ ప్రచండతను పొంది, విశ్వమాతగా సువిస్తృత రూపము పొందనున్నది. సాధారణముగా చాలా తీవ్రముగా క్షతగాత్రులైన వారికి పెద్ద శస్త్ర క్రియ చేయవలసి వచ్చినపుడు, కుశల చికిత్సకుడు ఒకేసారి దానిని నిర్వర్తించడు. సరియైన కాలవ్యవధులలో అనేకచోట్ల అవసరాన్ని బట్టి చాలాసార్లు శస్త్ర చికిత్స చేస్తాడు. ఒకేసారి నీరసముగా ఉన్న వ్యక్తికి అనేక అవయవములు క్షతి చెందినపుడు అన్ని అవయములు ఒకేసారి సరిదిద్దడానికి చేసే ప్రయత్నము ప్రమాదకరము అవుతుంది కూడా. అందువల్ల లోకమానసమును పరిష్కరించడానికి చాల లోతుగా పాతుకొని పోయిన వికృతులను పెకలించడానికి మహాకాలుడు పైన చెప్పిన పాక్షిక ఉపచారమును ఎన్నుకొన్నట్టున్నాడు. దీనికి ప్రథమ చరణముగా బౌద్ధిక క్రాంతి బుద్ధుని నేతృత్వములో 2,500 సం॥ క్రితము ప్రజ్ఞావతరణ యొక్క మొదటి ఖండము "ధర్మచక్ర పరివర్తన"గా అవిర్భవించింది. "బుద్ధం శరణం గచ్ఛామి" అనే ఉద్ఘోష లోకమానసమునకు బుద్ధి యొక్క శరణు పొందమని ప్రేరణ ఇచ్చినది. ఆ కాలములో సుమారు రెండున్నర లక్షల స్త్రీ పురుషులు కాషాయము ధరించి తమ జీవితమును సమర్పణ చేసుకుని భారతదేశములోనే కాక సుదూర దేశములకు వెళ్ళి "ధర్మం శరణం గచ్ఛామి" అనే మార్గదర్శక సూత్రమును ఇంటింటికి అందించారు. సప్తఋషుల నుండి, అనేక మహా మానవుల చరిత్రలో బౌద్ధిక పరిష్కారములు జరిగినా బుద్ధుని జీవితములో ఈ బౌద్ధిక క్రాంతి స్పష్టముగా కనిపిస్తుంది.

కొన్ని వేల సంవత్సరాల నుండి, అంధకార యుగంలో జరుగుతున్న నైతిక, బౌద్ధిక, సామాజిక స్థాయి భ్రష్టతల వల్ల సూక్ష్మ జగత్తు యొక్క సంపూర్ణ వాతావరణము దోష పూరితమయి పోయింది. వ్యక్తిగత విశిష్ఠత ఎంత ఎక్కువ ఉన్నా వాతావరణము యొక్క ప్రభావమును అతిక్రమించ లేము. వాతావరణము యొక్క ప్రచండ ప్రభావము అడుగడుగునా కన్పిస్తుంది. వాతావరణ ప్రభావము వల్లనే మనుష్యుల ఆకృతి ప్రకృతిలో తేడాలు వస్తాయి. శారీరకంగా కాక స్వభావములో కూడా తేడాలు స్థూల, సూక్ష్మ వాతావరణముల వల్లనే ఏర్పడతాయి. పశువులు, వనస్పతులు చివరికి ఖనిజ పదార్థములలో కూడ వాతావరణములోని భిన్నత్వము వలన మార్పులు కనిపిస్తాయి. విభిన్న వాతావరణములలో ఉత్పన్నమైన ఔషధములు ఒకే నామ రూపములు గలవి అయినా వాటి రసాయనిక సంరచన, గుణములలో చాలా తేడాలను చూపిస్తాయి. పక్షి, క్రిమికీటకములలో కూడ దీని ప్రభావమును గుర్తించవచ్చును. పృథ్వీమీద లభించే వివిధ పదార్థములు, పరిస్థితులు కేవలము మానవుని శక్తి కాదని అనేక సూక్ష్మశక్తుల ప్రభావం ఉంటుందని విజ్ఞానవేత్తలు తెలుసుకొన్నారు. సూర్యునిలో ఏర్పడే కళంకాలు పృథ్వీపై అత్యంత తీవ్రమైన మార్పులు తీసుకు వస్తాయని గుర్తించారు. అంతరిక్షము నుండి వచ్చే అదృశ్యశక్తి ధారలవల్ల పృథ్వీమీద అనేక హిమయుగములు వచ్చాయి. అంతే కాక జలప్రళయములు, సముద్ర స్థితిలో మార్పు, ఖండ ప్రళయములు కూడా అదృశ్యశక్తి ధారలవలనే వస్తాయి. వ్యక్తి తన నిజ



జీవితములో స్వశక్తుడు, స్వతంత్రుడు అయినప్పటికీ విశాల బ్రహ్మాండములోని గతిశీలమైయున్న శక్తిధారలు, పరిస్థితుల ముందు అతను ఎందుకూ కొరగాడు. పరిస్థితుల మీద అతనికి ఏ విధమైన అధికారం లేదు.

మానవుని యొక్క వ్యక్తిగత జీవితమే కాక సామాజిక వ్యవస్థ కూడా వాతావరణము వల్ల ప్రభావితము అవుతుంది. (Heat wave, Cold wave) ఎండా కాలము, చలి కాలము వలెనే అనేకసార్లు ఆలోచనాత్మక, భావనాత్మక తరంగాలు ఏర్పడుతుంటాయి. చూస్తూ చూస్తూ సంపూర్ణ సమాజము వాటి ప్రభావానికి లోనయిపోతుంది. యుద్ధము జరుగుచున్నపుడు దేశంలోని ప్రజలు యుద్ధోన్మాదగ్రస్తులై ఎవరూ ఏమీ చెప్పకుండానే ఒక విచిత్ర ఆవేశానికి లోనై ప్రాణాలైనా త్యజించడానికి సిద్ధమవుతారు. అలాగే విభిన్న ఆలోచనా తుఫానులు లక్షలాది మందిని తమ ప్రవాహములోనికి తీసుకొని పోతాయి.

ఒక కాలములో ప్రజాతంత్రము యొక్క తరంగము ప్రపంచమంతటా ఉన్న అనేక రాజ తంత్రములను చిన్నాభిన్నము చేసి వాటి స్థానములో ప్రజాస్వామ్య పరిపాలనను స్థాపించి చమత్కారము సృష్టించింది. సామ్యవాదపు తరంగం రష్యా యొక్క నేతృత్వములో ఏషియా, యూరపులోని అనేక దేశాలలో తన అనుయాయులను నిర్మించుకొన్నది. ఈనాడు ప్రపంచంలోని సగము మంది మనుష్యులు సామ్యవాద ఆలోచనా సరళిని పూర్తిగ లేక పాక్షికంగా సమర్థిస్తున్నారు. ప్రజాతంత్ర, సామ్యవాద ఆలోచనా ప్రవాహాలను ఈ యుగపు ప్రచండ శక్తి ప్రవాహాలుగా లెక్కింప వచ్చును. చిన్న చిన్న తరంగాలలో అధినాయక వాదము, జాతి వాదము, సామ్రాజ్య వాదం, పెట్టుబడిదారీ వాదం, సామంత వాదం మొదలగునవి అప్పుడప్పుడు తమ ప్రభావమును చూపించాయి.

జన సమర్ధన, జన సమాయోగం కొరకు ప్రచార సాధనముల కంటే వాతావరణము, ముఖ్యముగా సూక్ష్మ వాతావరణం యొక్క అనుకూలత చాల అవసరము. వాతావరణం ద్వారా మనుష్యులు ప్రభావితము అవుతారు అనేది సత్యమే. అదే విధంగా ప్రఖర వ్యక్తిత్వం గల ఓజస్వీ, మనస్వీ మరియు తపస్వీ స్థాయి ప్రతిభగల వ్యక్తులు తమ యొక్క ప్రచండ ప్రాణశక్తులతో వాతావరణంలో అనుకూలతను ఏర్పరచగలుగుతారు. ఆంతరిక ఉత్కృష్టత కలిగిన వ్యక్తిత్వములు తమ అంతఃశక్తితో అనేక మందిని ప్రభావితము చేసిన సంఘటనలు చరిత్రలో లభిస్తాయి. యుగ పరివర్తనలో రెండూ జరుగుతాయి. తపస్సంపన్నులు, తమ ప్రచండ ఆత్మశక్తితో వాతావరణమును ప్రభావితము చేసి రావలసిన మార్పులకు అనుకూల వాతావరణాన్ని ఉత్పన్నం చేస్తారు. అదే విధముగా విశిష్ట ఉపాయాలను ఉపయోగించి వాతావరణములో అతి వ్యాపకమైన తీవ్రతను ఏర్పరుస్తారు. దీని ఒత్తిడి వల్ల పరిస్థితులు సహజంగానే మారుట మొదలుపెడతాయి. ఈ రెండింటిలో ఏది ముఖ్యం అనేది అనవసరమైన చర్చ. ఒక విధముగా రెండూ పరస్పరం ఒక దాని మీద ఒకటి ఆధారపడతాయి. యుగ సృజేతలు ఈ రెండింటినీ పోషించాలి. బుద్ధుడు, శంకరాచార్యులు, వివేకానందుడు, గాంధి అరవిందులు మొదలగువారు సృష్టించిన ఆలోచనల వేడి స్వాతంత్ర్య సంగ్రామము నుంచి ఈనాటి వరకు తన ప్రభావాన్ని చూపిస్తున్నది.

త్వరలో రానున్న నవయుగానికి స్వర్గతుల్య పరిస్థితుల నిర్మాణానికి సూక్ష్మ వాతావరణం అనుకూలంగా మార్చవలసి ఉంటుంది. అనేక మంది తపస్సంపన్న వ్యక్తులు తమ వ్యక్తిగత సాధనను అనేక మంది చేసే సాధనా సంపత్తిని ఉపయోగించి సూక్ష్మ జగత్తులో కావలసిన వేడిని తయారు చేయవలసి ఉన్నది. ఈనాడు జరగవలసిన యుద్ధము మనస్సులో, బుద్ధిలో చాల లోతుగా పాతుకుపోయిన విషాక్త సంస్కారముల మీద ప్రకటించవలసి యున్నది. ఒక విధంగా సంపూర్ణ జనమానసం నీతి, సదాచరణ, ఆదర్శముల మీద తన నమ్మకాన్ని పోగొట్టుకుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఈనాడు మనం తుడిచిపెట్టవలసినది ఒక్కటే అది విశ్వాస రాహిత్యము.

దీని నివారణకు సాధన సంపత్తి కంటే భావనలలో, ఆలోచనల్లో మార్పు రావాలి. దీనిని సాధించడానికి యుగశక్తిగా గాయత్రిని అందరికీ పరిచయము చేయాలి. యుగ పరివర్తన కొరకు లోక పరంపర, జన మానసము, సర్వజనీన అభిరుచి, చరిత్రనిష్ఠ, ఆదర్శముల మీద అభిరుచి కలుగజేసే విధంగా మలచాలి. దీని కొరకు ఒక సర్వజనీనమైన సంవిధానము, ఆచార సంహిత ఏర్పరచాలి. అది వాస్తవ పూర్ణమైన తర్కం ద్వారా నిరూపించబడాలి. ఈ కాలపు అవశ్యకతలను పూర్తి చేసే భావనాత్మక విపుల భాండాగారము బీజరూపములో గాయత్రీ మంత్రములో ఉన్నది. రాబోయే ప్రజ్ఞావతారముగా గాయత్రీ మంత్ర ఉపాసన, సాధన ఆరాధన గాయత్రీ మంత్రమును యుగాంతరీయ చేతనగా ప్రకటీకరిస్తుంది అనుటలో సందేహములేదు.

# గాయత్రి మంత్ర మహాత్మ్యము

**వేదమాత గాయత్రి యొక్క ఉత్పత్తి** : వేదము అనగా జ్ఞానము. దీనికి నాలుగు రకాలు ఉన్నాయి. ఋక్, యజు. సామ. అధర్వములు. ఏ ప్రాణి యొక్క స్థూల సూక్ష్మ లేక బాహ్య, అంతర క్రియాకలాపముల గంభీర వైజ్ఞానిక విశ్లేషణ చేసినా దాని సమస్త చేతనత్వము ఈ నాలుగు క్షేత్రములలోనే ప్రవహిస్తున్నట్లు తెలుస్తుంది. (1) ఋక్- మంగళకరమైన (ధర్మము) (2) యజు-పౌరుషము (మోక్షము) (3) సామ-క్రీడ (కామము) (4) అధర్వము (అర్థము). బ్రహ్మ నాల్గు ముఖములు, విష్ణువు నాల్గు భుజములు వీటినే తెలుపుతాయి. బాలకుడు క్రీడావస్థలో, యువకుడు అర్థావస్థలో (వనరుల సమీకరణలో) వానప్రస్థుడు పౌరుషావస్థలో, సన్యాసి కళ్యాణ స్థితిలో ఉంటారు. ఈ విధముగా సూక్ష్మ గాయత్రి. నాలుగు వేదములుగా దర్శనం ఇస్తుంది.

బ్రహ్మ నాలుగు వేదములను రచించుటకు పూర్వము స్థూల గాయత్రిని 24 అక్షరముల కూర్పుతో మంత్రముగా రూపొందించాడు. ప్రతి అక్షరములోనూ ఒక సూక్ష్మ తత్త్వమును ఆరోపించాడు.

**గాయత్రి యొక్క సూక్ష్మ శక్తులు** : అనాది పరమాత్మ తత్త్వము బ్రహ్మను ఉత్పన్నము చేసింది 'అతని'లో సృష్టి చేయాలి అనే సంకల్పము ఏర్పడినది. (ఏకో2- హమ్ బహుస్యామ) రెండు రకముల సృష్టి ఏర్పడినది

(1) చేతనత్వ సృష్టి. ఇది ఒక స్వతంత్ర సృష్టి. దీనిలో ఇచ్ఛా, అనుభూతి, అహంభావన గల అన్ని జీవములు వస్తాయి. వీనినే విశ్వము యొక్క 'ప్రాణమయ కోశము' అంటారు. నిఖిల జగత్తులో సంవ్యాప్తమైన ప్రాణశక్తి భావ, సంకల్ప, ఆలోచనలుగా - మూడు రకాలుగా వర్గీకరింపబడినది. వీటి ద్వారా కారణ, సూక్ష్మ లింగ శరీరములు ఏర్పడుతాయి.

(2) జడ సృష్టి దీనిని నిర్మించుటకు 'బ్రహ్మ' పంచ భూతములను నిర్మించాడు. పృధ్వి, జల, వాయు, తేజ ఆకాశముల ద్వారా విశ్వము యొక్క "పరమాణుమయ పదార్థములు" ఏర్పడ్డాయి. ప్రాణుల స్థూల శరీరములన్నీ ఈ పంచ భౌతిక పరమాణువుల సంయోగ క్రీడయే.

చేతన-జడ సృష్టిలో పనిచేసే ఈ రెండు శక్తులను సంకల్ప శక్తి మరియు పరమాణు శక్తి అని అంటారు. చేతనత్వ ప్రకటీకరణకు సంకల్పము, దానికి కావలసిన సాధన-సంపత్తి కొరకు జడ (పరమాణు) శక్తి ఉపయోగించబడుతుంది.

ఈ విధంగా ఒకే అవ్యయ, నిర్వికార, అజర, అమర పరమాత్మ (అద్వైతము) నుంచి ఆదిశక్తి గాయత్రి ఆవిర్భవించింది. ఇది (1) సత్య (హ్రీం- సరస్వతి- చేతనత్వ శక్తిగా (2) తమ-(క్లీం)- కాళీ-జడ శక్తిగా (రెండు శక్తులు- ద్వైతము) మారింది. ఈ రెండింటి కలయికతో (3) రజ-(శ్రీం)-లక్ష్మి-రసానుభూతి శక్తి ఏర్పడినది. ఈ మూడింటినీ. గంగ-యమున కలయిక వల్ల ఏర్పడిన సరస్వతి-త్రివేణీ సంగమము లేక త్రివిధా ప్రకృతిగా అర్థము చేసుకొనవచ్చును. గుణ, కర్మ స్వభావముల (సూక్ష్మ ప్రకృతి) శక్తి ప్రభావము "ప్రాణ సంచారముగా" పనిచేస్తుంది. తద్వారా స్థూల పంచతత్త్వముల (భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము) కలయికతో స్థూల ప్రకృతి నిర్మించబడుతుంది.

నేటి వైజ్ఞానికులు పంచతత్త్వముల వరకు పరిమితమైన స్థూలప్రకృతితో సంబంధ మేర్పడుటకు, అత్యంత విలువైన యంత్రములను అత్యంత కష్ట సాధ్యమైన, సమయ సాధ్యమైన, ధన సాధ్యమైన, శ్రమ సాధ్యమైన విధానములు ఉపయోగించుకొంటున్నారు. కాని ఋషులు కేవలము తమ శరీరములోని శక్తి కేంద్రములను ఉపయోగించి, సూక్ష్మ ప్రకృతితో సంబంధమేర్పర్చుకొని అసంభవము అనిపించే ఆశ్చర్యజనకమైన పనులను సాధించారు. అవే - అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తిః, ప్రా కామ్యమ్, ఈశత్వం, వశత్వం అనెడి అష్టసిద్ధులు' పద్మ, మహాపద్మ, శంఖ, మకర, కచ్ఛప, ముకుంద, కుంద, నీల ఖర్వము అనెడి నవ నిధులు.

సాధన ద్వార "తమ" తత్త్వ సంబంధ భౌతిక చమత్కారములే గాక, రజ, సత్త్వ క్షేత్రముల ప్రయోజనాలను ఆనందములను పొందవచ్చును. (1) పాశ్చాత్య భౌతిక వైజ్ఞానికులు, క్లీం లేక కాళీ శక్తి అన్వేషణ ఆరాధనలో నిమగ్నులై ఉన్నారు. (శ్రీరామకృష్ణ -వివేకానందుని విదేశాలకు సందేశం) (2) బుద్ధివాదులు, సమాజ సేవకులు, సంస్కర్తలు, శ్రామికులు, మొదలగువారు శ్రీం లేక లక్ష్మీ శక్తి ఉపాసనలో ఉన్నారు. (3) యోగులు, భక్తులు, తత్త్వదర్శులు,



పరమార్థ వ్యక్తులు హ్రీం లేక సరస్వతీ శక్తి సాధనలో ఉన్నారు. ఈ విధంగా ఈ మూడు వర్గాలు ఆదిశక్తి గాయత్రి యొక్క ఒక్కొక్క పథమును ఉపాసిస్తున్నాయి. గాయత్రి త్రిపాదములు లేక మూడు చరణములు కలది.

## ప్రపంచంలోని దుఃఖాలకు మూడు కారణాలున్నాయి.

(1) అజ్ఞానము - దీనిని హ్రీం శక్తి ద్వారా, (2) అశక్తి - క్లీంశక్తి ద్వారా (3) అభావము (లేమి)- శ్రీం శక్తి ద్వారా నివారించవచ్చును. గాయత్రీ సాధన ఈ మూడింటి సమన్వయ సాధన. మాతా అరవిందులు - Synthesis of Yoga - శక్తి అవతరణ -, నేడు గురుదేవుల యజ్ఞ విధానం ద్వారా ప్రజ్ఞావతరణ - దీనినే సాధించే ప్రయత్నంలో ఉన్నారు.

## గాయత్రీ సాధనవల్ల శరీరములోని శక్తి కోశాల జాగరణ


ఏ విధంగా అయితే ఇంటిలో ఉన్న టీ.వి. ద్వారా దేశవిదేశాల నుంచి ప్రసారమయ్యే తరంగాలను పట్టుకొని సంఘటనలను చూడగల్గుతున్నామో, వినగల్గుతున్నామో అదే విధంగా ఆత్మశక్తి యొక్క విశ్వవ్యాపిత గాయత్రి శక్తితో సంబంధం స్థాపించుకొని, సూక్ష్మ ప్రకృతిని ఇచ్ఛానుసారంగా భౌతిక, మానసిక, ఆత్మిక క్షేత్రాలలో ఉన్న అన్ని సంపదలను పొందగలము.


జిహ్వ ద్వారా ఉచ్ఛారణ కంఠము, అంగుటి, కొండ నాలుక, పెదవులు, దంతములు, జిహ్వ మూలము మొదలగు నోటిలోని విభిన్న అంగములను ప్రభావితం చేస్తుంది. ఈ అంగముల నుండి నాడులు శరీరము అంతా వ్యాపిస్తాయి. కొన్ని నాడులు కలిసి గ్రంధి ఏర్పడుతుంది. సుషుమ్న నాడికి సంబంధించిన షట్ చక్రములు చాలా ప్రసిద్ధమైనవి. యోగులు శబ్దోచ్ఛారణ వల్ల వివిధ గ్రంధుల మీద ఎటువంటి ప్రభావము కలుగుతుందో తెలుసుకొని, ఒక విశిష్ట క్రమ పద్ధతిలో నిరంతర జపమువల్ల ఆ గ్రంధిని జాగృతము చేసుకొని తత్సంబంధిత శక్తి భాండాగారము పొందుతారు. గాయత్రీ మంత్రము జాగృతము చేసే గ్రంథులు వాటిలో నిబిడీకృతమైన శక్తులు శరీరములోని కేంద్రములు ఈ దిగువ నీయబడ్డాయి.

ఓం -- శిరస్సు పైన సుమారు ఆరు అంగుళములు
భూః -- కుడి కన్ను పైన 4 అంగుళములు.
భువః -- మూడవ నేత్రము పైన 3 అంగుళములు
స్వః -- ఎడమ కన్ను పైన 4 అంగుళములు

| అక్షరము | గ్రంధిపేరు | నిబిడీకృతశక్తి | శరీరంలోని కేంద్రం |
|---|---|---|---|
| 1. తత్ | తాపిని | సఫలత | ఆజ్ఞాచక్రము |
| 2. స | సఫలత | పరాక్రమము | ఎడమకన్ను |
| 3. వి | విశ్వ | పాలన | కుడికన్ను |
| 4. తుః | తుష్టి | మంగళకరము | ఎడమ చెవి |
| 5. వ | వరద | యోగము | కుడిచెవి |
| 6. రే | రేవతి | ప్రేమ | నాసికా మూలము |
| 7. ణి | సూక్ష్మ | ఘనము | పై పెదవి |
| 8. యం | జ్ఞాన | తేజము | క్రింది పెదవి |
| 9. భర్ | భర్గ | రక్షణ | కంఠము |
| 10. గో | గోమతి | బుద్ధి | కంఠ కూపము |
| 11. దే | దేవిక | దమనము | ఎడమ ఛాతీ అగ్ర భాగం |
| 12. వ | వరాహి | నిష్ఠ | కుడిఛాతీ అగ్రభాగం |
| 13. స్య | సింహని | ధారణ | ఉదరముపైన చివరి పక్కటెముకలు (Ribs) కలిసే స్థానము |
| 14. ధీ | ధ్యాన | ప్రాణ | కాలేయము |
| 15. మ | మర్యాద | సంయమము | ప్లీహ్యము |
| 16. హి | స్ఫుట | తపము | నాభి |
| 17. ధి | మేధ | దూరదర్శిత | వెన్నుపూస చివరి భాగము |
| 18. యో | యోగమాయ | జాగృతి | ఎడమ భుజము |
| 19. యో | యోగిని | ఉత్పాదన | కుడి భుజము |
| 20. నః | ధారిణి | సరసత | కుడి మోచేయి |
| 21. ప్ర | పభవ | ఆదర్శము | ఎడమ మోచేయి |
| 22. చో | ఉష్మ | సాహసము | కుడి మణికట్టు |
| 23. ద | దృశ్య | వివేకము | కుడి అర చేయి |
| 24. యాత్ | నిరంజన | సేవ | ఎడమ అరచేయి |

గాయత్రీ మంత్ర జపము, సాధకునిలో ఈ 24 శక్తులను, పైన చెప్పబడిన 24 గ్రంథుల జాగరణ వలన అనేక సిద్ధులను సాధకునిలో ప్రకటీకృతం చేస్తుంది.




మంత్రజపము చేయుచున్నపుడు శరీరములో పైన చెప్పిన భాగములలో అక్షరముల ఉచ్చారణతోపాటు దృష్టిని పెట్టగలిగితే తత్ ఫలితంగా సునిశ్చితముగా క్రమపద్ధతిలో శక్తి జాగరణ జరుగుతుంది.

**గాయత్రీయే కామధేనువు** : పురాణములలో దేవతలవద్ద కామధేనువు కలదని వర్ణించబడినది. ఇది ఇచ్చే పాలను త్రాగి దేవతలు నిరంతరమూ సంతుష్టులై ప్రసన్నులుగా సుసంపన్నులై ఉంటారు. అన్ని దుఃఖములకు మూలకారణములు- 1. అజ్ఞానము 2. అశక్తి 3. అభావము. ఈ మూడింటిని ఎవరు ఎంత వరకు నిర్మూలించుకొనగలరో ఆ స్థాయిలో వ్యక్తి సమర్థుడై సుఖమును పొందగలడు.

గాయత్రీ ఉపాసనవల్ల సాధకుడు ఆ తల్లి యొక్క అమృతోపమ దుగ్ధపానము చేసి సమస్త అజ్ఞానమును, అశక్తులను, అభావములను పోగొట్టుకొని మనోవాంఛిత ఫలితాలను పొందగలుగుతాడు.

**గాయత్రీయే కల్ప వృక్షము** : దేవలోకములో ఉన్న కల్పవృక్షము వలె పృథ్వి మీద గాయత్రీ మంత్రము ఉపయోగపడుతుంది. కల్పవృక్షము అనగా దాని క్రింద కూర్చొని కోరిన ప్రతి కోరిక తక్షణమే ఫలిస్తుంది. గాయత్రీ మంత్రము అటువంటి కల్పవృక్షమే.

స్థూల దృష్టికి దీనిలో 24 అక్షరములు ఉన్నప్పటికీ, దీనిని 9 శబ్దముల క్రమముగా తెలుసుకొనవచ్చును. గాయత్రీ కల్పవృక్షము యొక్క ఈ 9 ఆకులు నవరత్నముల వలె అత్యంత విలువైనవి. ఈ నవరత్నములు ఎవరి వద్ద ఉంటాయో వారు అన్ని రంగములలోనూ ఉన్నతిని పొందుతారు.

గాయత్రీ కల్పవృక్షమును పైన చూపిన విధముగా ఊహించుకొని ధ్యానం చేసుకొనవచ్చును.

ఓం-ఇది కల్పవృక్షము యొక్క భూమి నుండి పైకివచ్చే మూలకాండము. ఇది ఆస్తికతను, ఈశ్వరపరాయణతను తెలుపుతుంది.

ఈ కాండము పైకి వెళ్ళి 3 శాఖలుగా విభజింపబడుతుంది. భూః- అనగా ఆత్మజ్ఞానము, భువః-అనగా కర్మయోగము, స్వః- అనగా స్థిరత్వము లేక సమాధి.

ఈ మూడు శాఖలలో ప్రతిదాని నుండి మూడు మూడు ఉపశాఖలు ఉద్భవిస్తాయి. ఈ 9 గుణములే సాధకునిలో నవరత్నములుగా ప్రకాశించి కల్పవృక్షమువలె ఫలితాలను ఇస్తాయి. భూః- ఆత్మ జ్ఞానము అనే శాఖ నుండి ఉత్పత్తి అయ్యే మూడు శాఖలు 1. తత్ - జీవన విజ్ఞానము 2. సవితుః-శక్తి సంచయము 3. వరేణ్యం- శ్రేష్ఠత్వ సంపాదన.



భువః అనే కర్మయోగి కాండము నుండి అవిర్భవించే మూడు ఉపశాఖలు

1. భర్గో నిర్మలత్వము 2. దేవస్య- దివ్యదృష్టి 3. ధీమహి- సద్గుణములు.

స్వః- అనే స్థిరత్వము లేక సమాధి అనే శాఖ నుండి ఉత్పన్నమయ్యే మూడు శాఖలు 1. ధియో- వివేకము 2. యోనః - సంయమము 3. ప్రచోదయాత్- సేవ.

పైన చెప్పబడిన 9 లక్షణాలను తన మనోభూమిలో నాటుకొన్న సాధకునిలో గాయత్రీ కల్పవృక్షము వికసిస్తుంది. ఇది సాధకునిలో ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే నాల్గు సంపదలతో పరిపూర్ణులుగా పృథ్వి మీద కుబేరులుగా తీర్చి దిద్దుతుంది.

**గాయత్రి, సవితల సంబంధం** : శాస్త్రములలో గాయత్రీ మంత్రము యొక్క మంత్రాధిష్ఠాన దేవతగా సవితను వర్ణించారు. 'ఏ సవితా దేవత మా బుద్ధిని ధర్మాచరణకు ప్రేరేపిస్తాడో అతని శ్రేష్ఠమైన భర్గమును (తేజస్సును) ఉపాసన చేస్తాము" అనేదే గాయత్రి మంత్రార్థము. త్రికాల సంధ్యావందనములలో ప్రాతఃమధ్యాహ్నం సాయం సమయములలో గాయత్రీ యొక్క హంసారూఢ బ్రాహ్మీశక్తి, గరుడా రూఢ వైష్ణవీ శక్తి, వృషభారూఢ శాంభవీశక్తులను ఉపాస్య దేవతలుగా నిర్దేశించారు. సవితా దేవత ప్రాతఃకాలము ఋగ్వేద, మధ్యాహ్నము యజుర్వేద, సాయంకాలము సామవేద రూపముగా ఉంటాడు. ఋక్, యజు, సామవేదములు, ధ్యాన, కర్మ, భక్తి యోగములతో సంబంధము కలిగి ఉంటాయి. ఉపనిషత్తులలో సూర్య శక్తిని సకల పాపనివారణ కొరకు ఉపయోగించుకొన్నారు- "జగత్ప్రేరకుడైన **సూర్యుడు క్రోధాది వృత్తులవల్ల పాపముల నుండి నన్ను రక్షించుగాక. మనస్సు, వాక్కు, చేతులు కాళ్ళు, ఉదరము, ఉపస్థేంద్రియముల ద్వారా రాత్రి నేను చేసిన పాపములు లుప్తమగుగాక. నన్ను నేను సూర్యజ్యోతి రూపమైన పరమాత్మలో - ఆ అమృత యోనిలో స్వాహా అని ఉచ్చారణ చేస్తూ ఆహుతిగా నన్ను నేను సమర్పించుకొనుచున్నాను.**

ఐతరేయోపనిషత్తులో ఋషి ఈ విధముగ తెల్పుచున్నాడు. "నేను ప్రాణమును చూసాను. సాక్షాత్కరించుకొన్నాను. ఈ ప్రాణము అన్ని ఇంద్రియముల రక్షకుడు. ఇది ఎప్పుడూ నాశనము కాదు. ఇది నాడుల ద్వారా శరీరమంతా పరుగిడుతుంది. నోరు, నాసికద్వారా ఇది లోపలికి బయటకు వస్తుంది. శరీరములో వాయురూపముగా వున్న ప్రాణశక్తి బ్రహ్మాండములో సూర్యునివలె ఉన్నది.

నిజానికి గాయత్రీ మంత్రాధిష్టాన దేవత అయిన సవిత ఈ ఉద్దీపమాన సూర్యుని కంటె కూడ చాలా పైస్థాయిలో అసంఖ్యాక భౌతిక సూర్యులయొక్క నియామకుడు. విధాత, ప్రజాపతి, ఈ సవితాశక్తినే సావిత్రి అన్నారు.

పై వివరణ వల్ల గాయత్రీ కంటె సావిత్రి భిన్నమైనదిగా భావించకూడదు. ఇది ఒకే శక్తి యొక్క రెండు నామములు. భౌతిక ప్రయోజనముల కొరకు ఉపయోగించినపుడు సావిత్రి అని. దానినే ఆధ్యాత్మిక ప్రయోజనముల కొరకు ఉపయోగించినపుడు గాయత్రీ అని అంటారు. ఒకే అగ్నిని, మృతశరీరమును దహనం చేయుటకుపయోగించినపుడు లోహిత అని, భోజనం తయారు చేయుటకు ఉపయోగించినపుడు రోహిత అని అంటారు. అదేవిధంగా ఒకే మహాశక్తిని అపరాస్థాయిలో సావిత్రిగా, పరాస్థాయిలో గాయత్రిగా గుర్తిస్తాము. సవితాతత్వముతో సంబంధం కలిగి ఉండుట వలన దీనిని సావిత్రి అన్నారు.

సూర్యుడు గాయత్రీ మంత్రం యొక్క స్థూలప్రతీక. గాయత్రీ మహామంత్రం యొక్క శక్తి వెలుతురు, వేడి మాత్రం ఇచ్చే అగ్నిపిండమైన సూర్యునిమీద మాత్రమే ఆధారపడి లేదు. గాయత్రీ మంత్రం యొక్క ఉపాస్య సవితా దేవత, మనకు కనిపించే సూర్యుని యొక్క ఆత్మలేక మహా ప్రాణమే సవిత. మానవుని శరీరానికి ఆత్మకి వున్న తేడాయే సూర్యునికి సవితకి వున్నది. ఉపనిషత్తులలో దీనిని అనేక విధములుగా వివరించారు. విశ్వరూపుడు, వ్యాపకుడు, అందరికీ ఆధారం, ప్రకాశవంతుడు, సప్తకిరణములు గల ఈ సూర్యుడు సమస్త జీవుల యొక్క ప్రాణ స్వరూపుడై ఉదయిస్తున్నాడు. సూర్యుని నుండే అన్ని ప్రాణులు ఉత్పన్నం చెంది, దాని ద్వారానే పోషింపబడి, దానిలోనే లయం చెందుతాయి. ఆ "సూర్యుడనే నేను". సూర్యుడు ఉదయించినపుడు సంపూర్ణ విశ్వంలో ప్రాణాగ్ని యొక్క సంచారం జరుగుతుంది. "సహస్ర కిరణములుగల ఈ ప్రాణం 100 రకములుగా ప్రజలను ఉత్పన్నం చేసే సూర్యుడే".

విశ్వరచనలో రెండు ప్రధానతత్వములున్నాయి. (1) ప్రాణం దీనిని ఆధ్యాత్మిక భాషలో దేవత అని కూడా అంటారు. (2) పంచతత్వములు లేక పంచ భూతములు : పంచభూతములు లేక పదార్థములు ప్రాణ శక్తి లేకుండా స్పందించలేవు. భౌతిక జగత్తులో ఎక్కడ ఈ జీవన తత్వమైన ప్రాణము వున్నదో దానినే గాయత్రీ అన్నారు. ఈ గాయత్రీ శరీరం, ప్రాణం, మనస్సు అనే త్రిపుటిగా ఒక సమగ్రరూపము దాలుస్తుంది.

వనస్పతులు, వృక్షములు తాము వికసించటానికి నూటికి 95 శాతం సూర్యుని నుండి ఫోటోసింథసిస్ ద్వారా శక్తిని పొందుతాయి. పృథ్వి నుండి వాటి వికాసమునకు అవసరమయ్యే వనరులు 5 శాతం మాత్రమే స్వీకరిస్తాయి. మన శరీర వికాసానికి కూడ సూర్యుని యొక్క ఈ దృశ్య ప్రకాశ శక్తియే కారణము. మనము స్వీకరించే అన్నం, ఫలములు, పుష్పములు, ఆకులు అన్నీ ఈ ప్రకాశ కణములను 95 శాతం స్వీకరించినవే. సూర్యుని ద్వారా ప్రసారము గావింపబడిన ఈ కాంతి మనిషి శరీరంలో ప్రాణవిద్యుత్తుగా పరివర్తన చెందుతుంది.

సూర్యునికి మానవ జీవితముతో ఉన్న సంబంధము తెలుసుకొనుటకు, వైజ్ఞానికుల భౌతిక ప్రయోగ ఫలితాలు మాత్రమే తెలుసుకొని మనము సంతుష్టులము కాకూడదు. దానిని మన భారతీయ ఆధ్యాత్మికతతో కలుపుకొని విశ్లేషణ చేసుకొనవలెను. వైజ్ఞానికుల ప్రకారము సూర్యుడు వాతావరణం, వృక్ష సంపద, దృశ్యజగత్తులో మార్పులకు ముఖ్యకారకుడు. భారతీయ ఋషుల ప్రకారము మనిషియొక్క భావనల, ఆలోచనల యొక్క అతి ఘనిష్ట సంబంధం కూడ సూర్యునితో ఉన్నది. అన్ని రకములైన సూక్ష్మ ప్రాణశక్తులు సూర్యునితో సంబంధము కలిగి ఉన్నాయి. ప్రకాశ రూపముగ సూర్యుని నుండి వచ్చే ప్రాణశక్తి ద్వారానే పృథ్వి మీద ప్రాణికోటి ఆవిర్భవించింది. సూర్యుని ప్రకాశములో విద్యుత్తు, వేడి, గతి అనే మూడు గుణాలు వున్నాయి. అవే గుణముల ప్రాణశక్తికి కూడ ఉన్నాయి. సవితా దేవత యొక్క స్థూల ప్రతీకయైన సూర్యునిలో హైడ్రోజన్ హీలియంగా మారుతుంది. ఈ రసాయనిక చర్యవలననే శక్తి, వేడి, కాంతి ఉత్పన్నమవుతాయి. నిజానికి సూర్యుడు సర్వవ్యాపి, సర్వాంతర్యామి అయిన ప్రాణపుంజము అయినప్పటికీ, సమగ్ర సౌర మండలమంతా చేతనా రూపములో వ్యాపించి ఉన్నప్పటికీ, పైన చెప్పిన రసాయన చర్య జరిగే స్థలము మాత్రమే దృగ్గోచరమవుతుంది. కాని ఈ అగ్ని గోళమును దూరదర్శిని ద్వారా అధ్యయనం చేసినపుడు సూర్యుని నుండి యజ్ఞకుండము నుంచి వచ్చు అగ్నిశిఖల వంటివే కాక అనేక ఊర్జా చక్రవాకములు (energy pulasations) కాంతి, వేడి, విద్యుత్తుల సమ్మిశ్రణగా అన్ని వైపులకు వెదజల్లబడుట చూడగలము. ఈవిధమైన అదృశ్య స్పందనలే ఆలోచనల రూపముగా మన శరీరంలో కూడా జరుగుచున్నవి. సూర్యుడిని ఈ విధమైన భావనల, ఆలోచనల అతివిశాల, అనంతశక్తి భాండారముగా తెలుసుకొనగలిగితే వ్యక్తి తను కోరిన శారీరక, మానసిక, సామాజిక, భౌతిక మొదలగు అనేక వరదానములు పొందగలడు. గాయత్రీ మంత్రము ద్వారా ఈ విద్య యొక్క రహస్యోద్ఘాటనే పృథ్వి మీద తెలియజేయబడినది.

శాంతముగా ప్రసన్నముగా ఉన్న వ్యక్తి వద్దకు ఎవరైన వెళ్ళి వినమ్రుడై ఏదైనా కోరినపుడు ఆశించిన దానికంటె ఎక్కువ పొందగలుగుతారు. పూజ్యగురుదేవులు వ్యక్తి గతంగా కాక సంపూర్ణ సమాజ రాష్ట్ర, విశ్వ, సుఖ సమృద్ధి, శాంతి కొరకు అక్టోబరు 1958లో సహస్రకుండి యజ్ఞ ప్రయోగము చేసారు. ఆ తరువాత ఖగోళ శాస్త్రజ్ఞులు జులై 1, 1957 నుండి 31 డిశంబరు 1958 వరకు అంతర్ రాష్ట్రీయ శాంత సూర్య సంవత్సరముగా తెలిపినారు. ఈ1 1/2 సంవత్సరముల కాలములో సూర్యుడు మిక్కిలి శాంతముగా ఉన్నాడు. ఈ అవధిలోనే గురుదేవుల సహస్ర కుండీయ యజ్ఞ ప్రయోగము జరిగినది. ఒక సంవత్సరము ముందుగానే సాధకుల ద్వారా గాయత్రీ మంత్ర విశేష పురశ్చరణలు ప్రారంభింపబడి అక్టోబరు 1958లో 4 రోజుల పాటు సహస్ర కుండములతో యజ్ఞము నిర్వహించబడి శరత్ పూర్ణమినాడు పూర్ణాహుతి అర్పించబడింది.

ఆ యజ్ఞము తరువాత ప్రపంచంలో వచ్చిన మార్పులే కాక ఈనాడు జరుగుచున్న అశ్వమేధ యజ్ఞముల అద్భుత ఫలితాలు భారతదేశానికే కాక సంపూర్ణ విశ్వానికి సునిశ్చితంగా లభిస్తుంది. కాని దీని ప్రత్యక్ష భౌతిక ఫలితాలు 1999 తర్వాత నుండే కన్పిస్తాయి.

నిత్య జీవితంలో సూర్యుని యొక్క శాంతస్థితి ప్రాతః, సాయం సంధ్యా సమయాలలో ఉంటుంది. అందువల్ల భారతీయులు ఈ సమయమును జపానికి చాల అనుకూలము అని నిర్ధారణ చేసారు. నవరాత్రి విశేష సాధనలుకూడా ఈ ఆధారముగానే నిర్మించబడ్డాయి.



దీర్ఘకాలీన చక్రములో 2000 A.D. సం నాటికి అత్యధిక తీవ్రాతితీవ్ర గతిలో మార్పులు జరుగనున్నవి. భారతదేశము మీద ముస్లిమ్, బ్రిటిష్ సభ్యతాభావము సుమారు గత 1,500 సం॥ నుండి ఉన్నది. సూర్యవిద్య ఆధారముగా 1500 సం॥ల చక్రము ఈ శతాబ్ది అంతానికి పూర్తి అవుతుంది.

సూర్యుని చుట్టూ పృథ్వి ఒక 'ప్రదక్షిణ' పూర్తి చేసుకొని తిరిగి అదే కక్ష్యలోనికి రావడానికి 1461 సం॥లు పడుతుంది. 1461 సం॥ల ఈ క్రమము 2000 A.D. నాటికి పూర్తి అవనున్నది. ఈ మధ్య కాలములో "1995-2000" సూర్యుని యొక్క ప్రచండ శక్తి ప్రవాహాలవల్ల మానసికంగా ఆధ్యాత్మిక దృష్టి కోణములేని అన్ని శక్తులు నాశనమయిపోతాయి. సూర్యశక్తితో సంబంధము పెట్టుకొన్న ఉపాసకులు భయంకర ఆటు, పోటులు వచ్చినపుడు సముద్రములోని పెద్ద పెద్ద ఓడలు నాశనమయిపోయినా సముద్రంలో పువ్వులకు ఏ విధమైన హాని వాటిల్లనటుల రక్షింపబడతారు. ఈ విషయములను అర్థము చేసుకొన్న వ్యక్తులు గాయత్రీ సాధన లోతులలోనికి ప్రవేశించి సాధన, జ్ఞానార్జన, సంయమములలో వారి ప్రవృత్తి పెరిగి రానున్న కాలములో సంపూర్ణ విశ్వమునకు మార్గదర్శకులవుతారు.

గాయత్రీ యొక్క అనేక ముఖములు : ఈనాడు గాయత్రీ మాతయొక్క భిన్న భిన్న ఆకృతులు చిత్రముల రూపములో కాగితము మీద ముద్రింపబడి మనకు లభిస్తున్నాయి. అందువల్ల సామాన్య సాదకులకు ఎన్ని రూపాలలో గాయత్రీ మాత ఉన్నది? అవన్నీ ఒకే శక్తి విభిన్న రూపాలా? లేక భిన్న శక్తులా? లేనియెడల ఎందువల్ల ఇన్ని విభిన్న అకృతులున్నాయి అనే అనుమానాలు కలుగుతాయి.

ఏక ముఖి, హంసారూఢ, పుస్తక, కమండలధారిణి బ్రాహ్మి గాయత్రి యొక్క చిత్రము గాయత్రీ తపో భూమి, యుగ నిర్మాణ యోజన ద్వారా ప్రచారము చేయబడుచున్నది. గాయత్రీ మాత యొక్క ఈ స్వరూపము ఆదిశంకరాచార్యుని ద్వారా ప్రతిపాదింపబడిన మూడు రూపాలలో మొట్టమొదటిది, అతి ముఖ్యమైనది. త్రికాల సంధ్యలలో బ్రాహ్మి వైష్ణవి, శాంభవి రూపాలు, బ్రహ్మ విష్ణు, రుద్ర స్వరూపాలతో సంగతీకరణము చేయబడి వారి పోలిక వున్న స్త్రీ రూపాలతో గాయత్రీమాత రూపము చిత్రించబడినది. ఉదయం హంసారూఢ, మధ్యాహ్నము గరుడా రూఢ, సాయంత్రము వృషభారూఢ రూపములలో ఉపాసించ బడుచున్నవి. ఈ వాహనాలే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల వాహనాలు.

స్తోత్ర రత్నాకరములో పంచముఖములు గల దశ భుజములుగల గాయత్రీ మాత స్వరూపము ఈనాడు ఎక్కువ ప్రచారములో ఉన్నది.

నిజానికి గాయత్రీ స్త్రీ కాదు, పురుషుడు కాదు. అది విశుద్ధ దివ్య చేతన, దానికి భౌతిక స్వరూపమివ్వదలచుకొంటే, దానికి దివ్య ప్రకాశ స్వరూపమే ఇవ్వగలము. కాని శ్రద్ధ, ప్రేమలు ప్రోది చేసుకొనుటకు స్వరూపము చాలా అవసరము. దీని కొరకు హంసా రూఢయైన ఏకముఖి గాయత్రీ రూపము ఏర్పరచబడినది. ఆయుధ వాహనాల ఆధారముగా మహా మహిమామయి శక్తి సాక్షాత్కరము సాధకుడు సాధించుటకు చాల సహకరిస్తాయి. హంస శ్వాసకు, పుస్తకము సద్జ్ఞానానికి, కమండలము సదాచరణకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి.

పంచముఖీ గాయత్రీ 5 చేతనత్వముల ప్రతీక. 5 కోశముల జాగరణ ఈ స్వరూపము యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

మొదటి కోశము విశుద్ధ పదార్థపరమైన అన్నమయ కోశము. దీనిని సిద్ధించుకొనుటవల్ల రోగరాహిత్యము, దీర్ఘజీవనము, చిరంజీవిత్వము లభిస్తుంది. అన్నమయ కోశ సాధన ప్రారంభము స్వాదేంద్రియ, కామేంద్రియ నిగ్రహముతో ప్రారంభమవుతుంది. ఉపవాస, బ్రహ్మచర్యములు దీని ముఖ్య చరణాలు.

రెండవ కోశమైన ప్రాణమయకోశము పదార్థము యొక్క ఊర్జాక్షేత్రముగా గుర్తించవచ్చును. ప్రాణతత్వమును ఒక చేతన శక్తిగా తెలుసుకొనవచ్చును. భౌతిక విజ్ఞానుసారము ఊర్జ ఆరు రకములు 1. వేడి 2. కాంతి 3. అయస్కాంతము 4. విద్యుత్తు 5. ధ్వని 6. ఘర్షణ లేక యంత్రశక్తి. పై శక్తులు నశింపబడవు, రూపాంతరణ చెందగలవు.

యోగ గ్రంథములలో శరీరములోని విభిన్న క్రియలను సంచాలనము చేసే ప్రాణతత్వములను విభిన్న పేర్లతో తెలిపారు. సంపూర్ణ శరీరములో ఒక చివర నుండి వేరొక చివర వరకు జరిగే విద్యుతీయ నంవాహన ప్రక్రియ ద్వారా

జరిగే సంచార క్రమవ్యవస్థను భారతీయ ఋషులు "వ్యానము" అని అన్నారు.

అమాశయము ప్రేగులలో తీసుకొన్న అహారము జీర్ణము అయి అనుకూలమైన రసాయనిక రసములుగా మారుతుంది. ఈ రసములు ప్రేవుల నుండి ఒక అతి సన్నని పొర నుండి దాటి శరీరమంతటా సంచరిస్తాయి. కొన్ని రసాయనిక పదార్థములు సామాన్య సంచరణ క్రమములోని రక్తములో కలుస్తాయి. కొన్ని రసములు శరీర రక్తప్రసరణలో కలవడానికి శరీరము కొంత శక్తిని ఖర్చు చేయవలసి వస్తుంది. సోడియం కణములలో ధనధృవ ఆవేశాలు మార్చటం వల్ల అవి సెల్ యొక్క గోడలను సులభంగా దాట గలుగుతాయి. దీని సంసర్గము వల్ల పోషక రసముల శక్తి పెరుగుతుంది. ఈ ప్రక్రియకు పంచ ప్రాణాలలోని "ప్రాణము" అనే దానితో సామ్యము కుదురుతుంది.

పైన చెప్పిన ప్రక్రియ  ప్రతీసెల్‌లోనూ జరుగుతుంది. పాచన ప్రక్రియ ప్రేవులలోనే కాక శరీరములోని ప్రతీసెల్‌లోను జరుగుతుంది. ఏ శక్తి ద్వారా ఈ ప్రక్రియ  జరుగుతుందో దానిని భారతీయ ప్రాణ విద్యావేత్తలు "సమానము" అన్నారు.

ఇదే విధముగా ప్రతికోశములో రస పరిపాకము జరిగేటప్పుడు ఏర్పడ్డ మలము విసర్జించుట కొరకు జరిగే విద్యుత్ రసాయన క్రియను "అపానము" అన్నారు.

శరీర అవయవములను దృఢంగా ఉంచే ఎలక్ట్రికల్ స్టిమ్యులైజేషన్‌కి కారణమైన ప్రాణశక్తిని **"ఉదానము'** అంటారు. దీని కొరకు లోమవిలోమ ప్రాణాయామము చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది.

ప్రాణమయ కోశ జాగరణ వల్ల సాహస, శౌర్య, పరాక్రమ ప్రతిభా సంవర్ధనే కాకుండా ఆకర్షక వ్యక్తిత్వము కూడా ఏర్పడుతుంది.

ఈ రెండు కోశములు తర్వాత చేతనత్వ క్షేత్రము మొదలవుతుంది. వ్యక్తి యొక్క జ్ఞానము రెండు భాగములుగా విభజింపబడుతుంది 1. జ్ఞాతము 2. అవిజ్ఞాతము. జ్ఞాత  క్షేత్రమును మనోమయ కోశ ప్రశిక్షణ ఆలోచనలు, బౌద్ధిక ఇచ్చి పుచ్చుకొనుట వల్ల జరుగుతుంది. మనస్సు బుద్ధులయొక్క శక్తులను ఉపయోగించి స్వాధ్యాయ, సత్సంగ, మరన ప్రక్రియ ఉపయోగించుకొనబడుతుంది. తద్వారా పరిస్థితులను మార్చగలిగే సామర్థ్యము ఏర్పడుతుంది.

చిత్త, అహంకారముల కలయిక విజ్ఞానమయ కోశము, ఇక్కడ నుండే అతీంద్రియ సామర్థ్యము వికసిస్తుంది. సూక్ష్మ జగత్తులో ప్రవేశించి తన ప్రపంచము యొక్క కారణాలను తెలుసుకొనగల్గుతాడు. వాటితో సంబంధము ఏర్పడుతుంది. మనో వైజ్ఞానికులు ఈ స్థాయిని సూపర్ కన్షస్‌నెస్ (అతి మానసిక స్థాయి) అంటారు. విజ్ఞానమయకోశ జాగరణ వల్ల అతీంద్రియజ్ఞానము, అపరోక్షానుభూతి, దివ్యదృష్టిలాంటివి లభిస్తాయి.

ఆనందమయికోశము యొక్క అనావరణ అయమాత్మా బ్రహ్మ, తత్వమసి సోహం అస్మి మొదలగు ప్రతిపాదనల ద్వారా సూచింపబడుతుంది. ఈశ్వర సాక్షాత్కారము, జీవన్ముక్తి దీని ఫలితాలు.

ఈ విధంగా గాయత్రీ సాధన అనేక విధానాలలో అనేక ఉద్ధేశ్యములను పూర్తి చేసుకొనుటకు ఉపయోగపడుతుంది.

గాయత్రి సాధన-నేటి పరిస్థితుల  : నేటి పరిస్థితులలో విజ్ఞానము పదార్థము యొక్క అంతిమ అవధిని దాటి శక్తి క్షేత్రములో ప్రవేశించుచున్నది. సూర్యునిలో జరిగే మార్పులు కూడా అస్తికతను పెంపొందించటానికి అనుకూలముగా ఏర్పడుచున్నాయి. అందువలన ఈనాటి సాధకులందరూ ఒక కర్మ కాండగా కాక విశుద్ధ వైజ్ఞానిక ప్రక్రియ ద్వారా సాధించగలిగే ఆత్మ విజ్ఞానముగా తెలుసుకోగలగాలి. దాని కొరకు కర్మ, జ్ఞాన, భక్తి సమన్వయము ద్వారా ధారణ, ధ్యాన, సమాధులను ఉపయోగించి ప్రజ్ఞావతరణకు కావలసిన పరిస్థితులను నిర్మించాలి. గాయత్రీ మంత్రాన్ని ఉపయోగించి సవిత యొక్క ఆలోచనలను, సంకల్పాలను భూమి మీదకు దింపటానికి సామూహిక తీవ్ర ప్రయత్నాలు జరపాలి. ఆస్తికత యొక్క వైజ్ఞానికతను తెలుసుకొనే అభిరుచి కలవారికి ఈ చిన్న పుస్తకము మార్గదర్శక సూత్రాలను అందివ్వగలదు.



# స్త్రీలు- గాయత్రీ అధికారము

(గాయత్రీ మహావిజ్ఞాన్ నుండి)

## పండిత మదనమోహన మాలవ్యా నిర్ణయము

స్త్రీలకు వేదమంత్రముల అధికారమున్నదా? లేదా? ఈ ప్రశ్నపై కాశీలోని పండిత ప్రకాండుల మధ్య వివాదమేర్పడినది. కాశీలోని హిందూ విశ్వ విద్యాలయమందలి వేద విభాగమునందు కళ్యాణి అను పేరుగల విద్యార్థిని ప్రవేశమునకు దరఖాస్తు పెట్టుకొన్నది. అప్పుడచట ప్రచారములో నున్న సాంప్రదాయము ప్రకారం విశ్వవిద్యాలయం ఆమె దరఖాస్తును తిరస్కరించి ఆమెకు ప్రవేశార్హత లేదని నిర్ణయించినది. అధికారుల కథనం ప్రకారము స్త్రీలకు వేద మంత్రముల నభ్యసించుటకు అర్హత లేదు కనుక.

ఈ విషయం ప్రస్తావిస్తూ అనేక పత్రికలలో చాలా దినములవరకు వివాదము చెలరేగినది. వేదాధికారాన్ని సమర్థిస్తూ "సర్వదేశిక" యను పత్రిక అనేక లేఖలను ప్రచురించినది. తద్విరోధంగా 'సిద్ధాంత' యను పత్రికలో అనేక లేఖలు వెలువడినవి. ఆర్య సమాజము తరపున ఒక డెప్యుటేషన్ విశ్వవిద్యాలయాధికారులను కలిసినది. దేశమంతటా ఈ సమస్యపై చర్చ జరిగినది.

చివరకు విశ్వవిద్యాలయపు మహామనీషి మదనమోహన మాలవ్యా అధ్యక్షతన ఈ ప్రశ్నను పరిశీలించుటకు ఒక కమిటీ నియమింపబడినది. ఈ కమిటీలో అనేక మంది ప్రసిద్ధి చెందిన ధార్మిక విద్వాంసులున్నారు. ఆ కమిటీ ఈ విషయాన్ని గురించి వివేకంతో "స్త్రీలకు పురుషులవలె వేదాధికారమున్నది" యని నిష్కర్షగా నుడివినది. ఈ నిర్ణయఘోషణ **1946, ఆగస్టు 11వ తేదీన**, సనాతన ధర్మాన్ని ప్రాణప్రదంగా భావించే శ్రీ మదనమోహన మాలవ్యా గావించారు. తదనుసారంగా కళ్యాణిదేవి హిందూ విశ్వవిద్యాలయంలో వేద విభాగంలో చేర్చుకొనబడినది. మరియు శాస్త్రీయ ఆధారంపై విశ్వ విద్యాలయంలో స్త్రీలు వేదాధ్యయనము గావించుట కెటువంటి ప్రతిబంధకము లేర్పరచరాదు. స్త్రీలు గూడా పురుషులవలెనే వేదాధ్యయనము జేయగలరు అని నిర్ణయింపబడినది.

మహా మనస్వి మాలవ్యాజీ, వారి సహాధ్యాయులు, తదితర విద్వాంసులు సనాతన విరోధులని సందేహించ గూడదు. సనాతన ధర్మంలో వారి ఉనికి ప్రసిద్ధమైనది. అట్టి మహా వ్యక్తులచే ఈ ప్రశ్నకు  సమాధానము లభించి నప్పటికీ, సామూహిక యుద్ధమొనర్చుటకు కొందరు సిద్ధపడి, స్త్రీలకు గాయత్రీ అధికారము లేదంటున్నారు. వారి బుద్ధిని మన మేమనవలె? తెలియడం లేదు!

పండిత మదనమోహన మాలవ్యా సనాతన ధర్మానికి ప్రాణము. వారి శాస్త్రజ్ఞత, విద్వత్తు, దూరదర్శకత్వము, ధార్మిక దృఢత్వమును గురించి ఎట్టి సందేహము లేదు. మహాపండితులు, ఇతర అనేక ప్రామాణిక విద్వాంసులు పరామర్శించిన నిర్ణయంపై వెలిబుచ్చువారి మూర్ఖధర్మాన్ని తొలగించుటకా బ్రహ్మకైనను కష్టమే.

విచారకరమైన విషయమేనగా, అటువంటి వ్యక్తులు కాలపు పోకడను గుర్తించరు. హిందూ సమాజపు పతనావస్థపై ధ్యానముంచరు. కేవలము పది లేక ఇరువది కల్పిత శ్లోకములను, (అవి గూడా జోడించబడినవి) ఆధారంగా దేశమునకు, సమాజమునకు హితవుగాని విధంగా ప్రవర్తిస్తున్నారు. ప్రాచీనకాలంలో అనేకమంది విదుషీ నామములు ఇపుడు గూడా ప్రసిద్ధముగానున్నవి. వేదములలో శతాధిక స్త్రీ ఋషులచే ఉల్లేఖింపబడిన మంత్రములు రచయిత్రుల రూపంలో మనకు గోచరిస్తారు. ఈ సంగతిని గుర్తించక, మధ్య కాలంలో ఋషుల పేరుతో స్వార్థపరులద్వారా పుస్తకములో ప్రక్షేపించబడిన వాటి ఆధారంగా, సమాజోద్ధరణ పవిత్ర కార్యాన్ని వ్యర్థంగా కలుషితం జేస్తున్నారు. అట్టి వ్యక్తులనుపేక్షించి, మాలవ్యాజీ సమ్మతి ప్రకారం అనుసరించుట సమాజ సేవకుల కర్తవ్యము.

## స్త్రీలు అనధికారిణులు కారు

వేదశాస్త్రములలో ప్రతిబంధములు లేవని, ధార్మిక కార్యము కొరకు, సత్‌జ్ఞానమును పొర్షించుటకు, వేదశాస్త్రమును వినుటకు, మననము జేయుటకు ఆటంకములుండగూడదని, ప్రతి ఆలోచనాపరుడు సహజంగా అంగీకరిస్తాడు. హిందూ ధర్మము విశ్వధర్మము. అందులో ఈ విధమైన ఆలోచనలకు తావు లేదు. స్త్రీలను ధర్మము, ఈశ్వరుడు వేద

విద్యాభ్యాసము మొదలైన ఉత్తమ మార్గములనుండి మళ్ళించి వారిని అవనత అవస్థలోనుంచి, వివశులను చేయవలెనా! ప్రాణికోటిపై అనంత దయ, కరుణ గలిగిన ఋషులు, మునులు అట్టి కఠినులు కాజాలరు. వారు వేదముల వలన ఈశ్వరీయ జ్ఞానమును స్త్రీలు పొందకుండ వంచితులను గావించి ఆత్మకళ్యాణ మార్గమును మూసివేయుదురా! హిందూ ధర్మము అత్యధిక ఉదారమైనది. విశేషంగా స్త్రీల యెడ హిందూ ధర్మంలో మిక్కిలి ఆదరణ, శ్రద్ధ, ఉచ్చస్థానమున్నది ఇట్టి దశలో, గాయత్రీ ఉపాసనలాంటి ఉత్తమ కార్యమునకై స్త్రీలు అయోగ్యులనుట ఎట్లు సంభవం?

ఎక్కడో ఐదు, పది శ్లోకములు స్త్రీలను వేద శాస్త్రాధ్యయనము నుండి నిషేధించినవి. పండితులు వీటిపై ధ్యానముంచవలె. ప్రారంభములో చాలాకాలం వరకు స్త్రీలు వేదము లభ్యసించ గూడదని నిషేధము సమాజము గావించినది. కాని శాస్త్ర విజ్ఞానము విస్తరించి అన్వేషణ అధికంగా కావలసి వచ్చినది. క్రమక్రమంగా, ఈ ప్రతిబంధన శ్లోకములు మధ్య కాలములో సామంతరాజుల ఆచారములకు ప్రాతినిధ్యమని తెలిసినది. ఆ సమయంలోనే ఇటువంటి శ్లోకములు గ్రంధములలో కలుపబడినవి. సత్య సనాతన వేదోక్త భారతీయధర్మపు వాస్తవికాలోచన స్త్రీలపై ఏవిధమైన ప్రతిబంధనము ఏర్పరచలేదు. అందులో స్త్రీలకు గూడా ఈశ్వరోపాసన వేదశాస్త్రములనాశ్రయించుట నుండి ఆత్మలాభమును పొందుటకు పరిపూర్ణమైన అవకాశమీయబడినది.

ప్రఖ్యాతి జెందిన గణనీయులైన విద్వాంసుల అభిప్రాయముగూడా నిదియే. సాధన, యోగము యొక్క ప్రాచీన పరంపరను తెలుసుకొనిన మహాత్ములు, స్త్రీలు ఎల్లప్పుడూ గాయత్రీ ఉపాసన జేయుటకు అధికారిణులని వ్రాక్రుచ్చారు. స్వర్గీయ మాలవ్యాజీ సనాతన ధర్మమునకు ప్రాణము. ప్రప్రథమంలో వారు స్త్రీలు వేదములను పఠించుటను నిషేధించారు. కాని విశేష రూపంలో పండిత మండల సహకారంతో దీని గురించి పరిశోధించి స్వయంగా నిష్కర్షగా శాస్త్రములు స్త్రీలకు ప్రతిబంధములుగావనే నిర్ణయమునకు వచ్చారు. విరోధంగా వాదించువారిని కించిత్ గూడా లెక్క చేయలేదు. హిందూ విశ్వవిద్యాలయంలో స్త్రీలకు ప్రవేశార్హత గలిగించారు.

ఇపుడు గూడా అనేక మంది మహానుభావులు స్త్రీలకు గాయత్రీ అధికారం లేదని అంటున్నారు. అటువంటి వారి కళ్లు తెరిపించుటకు అసంఖ్యాక ప్రమాణాలలో కొన్ని ప్రమాణాలను మాత్రమే ఈ పుస్తకంలో పొందుపరచాను. అజ్ఞానం వలన కొన్నిటిని మనము నిరోధించుట సంభవము. మొండి పట్టుదలతో వివాదానికి అంతుండదు. తన మాటలను నెగ్గించుకోవాలనే మూర్ఖపు పట్టుదల వ్యక్తులకు శోభనివ్వదు. వివేకవంతుల సిద్ధాంతము సత్యమేదో అది మనది యని. అవివేకులు మనము వచించినదే సత్యము అని సిద్ధాంతీకరించుటకు వితండ వాదమును వీడరు.

మేధతో ఆలోచించు వ్యక్తులు తమంతట తాము ఏకాంతము నేర్పరచుకొని కూర్చొని ఈ ప్రశ్నలను వేసుకొనవలె.

1. స్త్రీలు గాయత్రీ ఉపాసనకుగాని, వేదమంత్రములభ్యసించుటకుగాని అనర్హులైతే, ప్రాచీన కాలంలోని స్త్రీలు వేదమంత్ర ద్రష్టలు, ఋషికలు ఎలాగైనారు?
2. స్త్రీలు వేదాధికారులు కానట్లయితే యజ్ఞములు మొదలైన ధార్మిక కృత్యములలో; షోడశసంస్కారములలో వారినెందుకు భాగస్వాములుగా సమ్మిళిత మొనరించినారు?
3. వివాహాది సమయములలో స్త్రీల ముఖము నుండి వేదమంత్రోచ్చారణ ఎందుకు చేయిస్తారు?
4. వేద మంత్రములు లేకుండ నిత్య సంధ్య, హవనములను స్త్రీలెట్లు నిర్వర్తిస్తారు?
5. స్త్రీలు అనధికారిణులైతే, అనసూయ, అహల్య, అరుంధతి, మైత్రేయి, మదాలస మొదలైన అగణిత స్త్రీలు వేదశాస్త్ర పారంగతులెటులైనారు?
6. జ్ఞానము, ధర్మము ఉపాసన మొదలైన అధికారముల నుండి, తెలివిగల వారిని వంచించుట అన్యాయము, పక్షపాతము కాదా?
7. స్త్రీలను ఆధ్యాత్మిక దృష్టి నుండి మరల్చిన, వారికి జన్మించే సంతానము ధార్మికులగుదురా?
8. స్త్రీ పురుషుని అర్థాంగి యైనపుడు, సగము అంగము అధికారము గలిగి, సగము అనధికారి ఎట్లు అగును?

పై ప్రశ్నలపై ఆలోచించిన యెడల నిష్పాక్షికమైన ప్రతి వ్యక్తికి గూడా, స్త్రీలపై ధార్మిక ఆంక్షలు విధించుట న్యాయసంగతము గాదని, అంతరాత్మ జవాబిస్తుంది. వారికి గూడ పురుషులకువలె గాయత్రీ మొదలైన మంత్రములకు అధికారము కావలె. మేము గూడ ఈ నిర్ణయమునకొచ్చినాము. మాకు వందలకొద్ది స్త్రీ మాతలతో పరిచయమున్నది.



వారు శ్రద్ధతో వేదమాత గాయత్రీ నుపాసించారు. వారుగూడా పురుషులవలె సంతోషజనకమైన ఫలితములను పొందారు. అనేకసార్లు పురుషులకన్నా అధికంగాను, శీఘ్రంగాను ఫలితాలొచ్చాయి. కన్యలకు ఉత్తమ గృహముల నుండి వరులు లభించారు. విధవలు సంయమనముతో ధనోపార్జనగావించి ఆశాజనక ప్రయోజనములను అనుభవించారు.

ఆత్మ స్త్రీ గాదు. పురుషుడు గాదు. ఆత్మ విశుద్ధ బ్రహ్మ జ్యోతి యొక్క ప్రకాశించు రవ్వ. ఆత్మిక ప్రకాశాన్ని పొందుటకు పురుషులకు గురవెంత అవసరమో, స్త్రీలకు గూడానంతే. తాత్పర్యమేమనగా సాధనాక్షేత్రంలో స్త్రీ పురుషులకు బేధం లేదు. సాధక్ ఆత్మ అవుతుంది. స్త్రీ పురుషులనక, ఆత్మయని తెలియవలె. సాధనా క్షేత్రమందు ఆత్మలన్నియు సమానమే. లింగభేదాన్ననుసరించి అయోగ్యతను ఆరోపించి చెంపదెబ్బ వేయగూడదు.

పురుషుని కంటె స్త్రీలలో ధార్మికతత్వము ఎక్కువ మోతాదులో ఉంటుంది. పురుషులపై చెడు వాతావరణ ప్రభావము, వ్యావహారపు ఛాయ అధికముగా నుంటుంది. అందులో అధికంగా చెడు ఉంటుంది. ఆర్థిక సంఘర్షణలకు లోబడి, చోరత్వము, నిజాయితీ లోపము మొదలైన అవసరములను ఎదుర్కొనవలె. కాని స్త్రీల కార్యక్షేత్రము బహు సరళము, సుగమము, సాత్వికము. గృహములందే కార్యములు జరిగినప్పటికీ, అందు సేవజేయుట అనునది అధికంగా వుంటుంది. వారు ఆత్మనిగ్రహము గలిగివుంటారు. కష్టములను సహించెదరు. కాని బిడ్డలపై, భర్తపై అత్తమామలయందు, బావలు, మరుదులయందు, తమ (స్త్రీల) వ్యవహారము సౌమ్యంగాను, సహృదయతతోను సేవాపూర్ణంగాను, ఉదారంగాను, శిష్ట సహిష్ణుతతో నుంటుంది. వారి దినచర్య సత్వగుణ ప్రధానంగా వుటుంది. ఆ కారణము వలన వారి అంతఃకరణము పురుషులకంటె పవిత్రంగా వుంటుంది. చౌర్యము, హత్య, మోసగించుట, దూర్తత్వము, స్వార్థపరత్వము, నిష్ఠూరము, వ్యసనము, అహంకారము, సంయమనము లేకుండట, అసత్యము పురుషులే ప్రధానంగా అలవాటు గావించుకొంటారు. ఈ పాపములు స్త్రీలలో బహు తక్కువగా ఉంటాయి. కాని ప్రస్తుతము ఫ్యాషనులయందు మోజు, నిలకడలేనితనము, కర్కశత్వము, పనిచేసి మనస్సును ఆకర్షిచండం మొదలైన చిన్నచిన్న చెడులు స్త్రీలలో అభివృద్ధి చెందుతున్నాయి. కాని పురుషులతో పోలిస్తే స్త్రీలు నిస్సందేహంగా శతాధిక సద్గుణులు. వారి దుర్గుణములు చాల తక్కువ పరిమితి గలవి. అట్టిస్థితి యందు పురుషులకంటే స్త్రీలలో ధార్మిక ప్రవృత్తి ఉండడం స్వాభావికము. వారి మనోభూమిలో ధార్మిక బీజాంకురము శీఘ్రంగా నాటుకుంటుంది. పుష్పిస్తుంది. ఫలిస్తుంది. అవకాశం ఉన్న కారణంచే గృహంలో పూజ, ఆరాధన నియమపూర్వకంగా జేయగలుగుతుంది. తన బిడ్డలపై ధార్మిక సంస్కార ప్రభావము శ్రేష్టంగా ప్రసరింప జేయగలదు. ఈ సద్విషయాలన్నంటిని గమనిస్తే, మహిళలు ధార్మిక సాధనకొరకు ఉత్సాహంగా పనిచేయవలసిన అవశ్యకత ఉన్నది. దీనికి వ్యతిరేకంగా వారిని నీచులుగాను, అనధికారిణులుగాను పరిగణించడం ఏవిధంగా ఉచితమో అర్థంగావడం లేదు.

స్త్రీలు వేదశాస్త్రములను స్వంతం జేసుకోనుటకు గాయత్రీ సాధన చేయుటకు అసంఖ్య ప్రమాణములు గ్రంథముల నిండా వున్నవి. గమనించకుండా కళ్ళు మూసికొని, నాలుగైదు శ్లోకాలను పట్టుకొని కూర్చొని వాటి ఆధారంపై స్త్రీలకు అనధికారిణులుగా నిర్ణయించుట బుద్ధిమంతుల లక్షణముగాదు. ధర్మము వైపు ఎవరికీ అలాంటి ప్రవృత్తిలేదు కాని ప్రత్యేకంగా స్త్రీలకు ఉత్సాహము, సౌకర్యము ఉన్నపుడు వారిని అనధికారిణులుగా ఘోషించుట, జ్ఞానము, ఉపాసనా మార్గములను మూసివేయుట వివేకము గాదు.

మేము చాలా ఎక్కువగా శోధించాము ఆలోచించాము మననము, అన్వేషణ గావించినందున, స్త్రీలు పురుషుల వలె గాయత్రోపాసనకు అర్హులని విశ్వాసము కలిగినది. వారు గూడా గాయత్రీ మాత ఒడిలో నుందుటకు, ప్రవేశించుటకు, ఆ మాతృదేవి చేలాంచలమును పట్టుకొనుటకు, అమె స్తన్యపానమొనరించుటకు సంపూర్ణమైన అధికారులు. వారన్ని సంకోచములను విడచి ప్రసన్నతా పూర్వకంగా గాయత్ర్యోపాసన జేయవలె. దీనివలన వారి భవబంధములు వీడిపోతాయి. జన్మ మరణములను ఉరిత్రాటి నుండి విముక్తులౌతారు. జీవన్ముక్తులై స్వర్గీయ శాంతిని పొందుటకు అధికారులౌతారు. దీనితో బాటు తమ పుణ్య శక్తి వలన తమ కుటుంబ సభ్యులకు ఆరోగ్యము. సౌభాగ్యము. వైభవము, సుఖ శాంతులు దినదినాభివృద్ధి జెందుటకు తోడ్పడుతారు. నిజమైన అర్థంలో, గాయత్రిని స్వంతము జేసుకొనే స్త్రీలు దేవీ స్వరూపిణులౌతారు. వారి దివ్య గుణములు ప్రకాశించుతాయి. తదనుసారంగా, వారికి సర్వత్రా ఆదరణ ప్రాప్తిస్తుంది. అదియే వారికి ఈశ్వరప్రదత్తమైన జన్మ జాత అధికారమై యున్నది.

# పృథ్వీపై స్వర్గావతరణ జరిపిస్తున్న మహాపురుషులు

## గురుచరిత్రలు - అధ్యయనం

(ది.11-5-97 నుండి 15-5-97 వరకు నెల్లూరుకు 65 కి.మీ. దూరంలో ఉన్న కాకివాయి గ్రామమునకు సమీపములో ఏర్పాటు చేయబడిన శ్రీ హంస రామ ఆశ్రమమునందు దేవమాత గౌతమి సమాఖ్య వారిచే నిర్వహించబడిన గోవర్ధనగిరి ఉత్థాన శిబిరమునందు ది 14-5- 97 న సాయంత్రం గం॥ 6-30 నుండి 7-20 వరకు మాస్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారిచే ఈ సందేశము యివ్వబడినది).

ఆధ్యాత్మిక జీవితంలో మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోవలసింది, అధ్యయనం చేయవలసినది, అధ్యయనం చేసి ఆచరణలో పెట్టుకోవలసినది గురుచరిత్ర. మన భారతదేశ సంస్కృతి, వేద సంస్కృతి, సనాతన సంస్కృతి, శ్రీ చక్రోపాసన, రకరకాల ఉపాసనలు మనకి. లెక్కలేనన్ని ఉపాసనలు ఉన్నాయి. వేలాదివేల దేవతలు, ఆ వేలాది వేల దేవతలకి కావలసినటువంటి ఉపాసనా క్రమాలు. వీటన్నిటినీ గూడ ఒకే ఒక దెబ్బతో, పార్లమెంటులో చూడండి విప్ జారీ చేస్తారు. ఓటింగ్ చేస్తోన్నప్పుడు ఓట్ చేయటానికి నీ ప్రాథమిక హక్కు అంటాం. నీ ఇష్టం వచ్చిన వాళ్ళకి నువ్వు ఓట్ చేసుకోవచ్చు అంటాం. అన్నీ చెప్తాం మనం. కొన్ని కొన్ని ఎక్స్ట్రీమ్ కండిషన్సు వచ్చినప్పుడు ఏది ఉచితమో, ఏది అనుచితమో...

మొన్న హైద్రాబాద్ వెళ్ళినపుడు మీకు చెప్పినట్టులేను ఇక్కడ. లైబ్రరీకి వెళ్ళాను, ఒక లైబ్రరీకి. ఒక లైబ్రరీకి వెళ్తే ఒక పుస్తకం కనిపించింది అక్కడ నాకు. ఓ మూడు, నాలుగు వందల పేజీలుంది ఆ పుస్తకం. విష్ణువు యొక్క చేతిలో శంఖము, చక్రము ఉంటాయి గదా! గద, పద్మాల గురించి అతను వ్రాయలేదు ఎందువల్లో. శంఖము, చక్రము ఉంటాయి కదా అవి ఎడమ చేతిలో ఉంటుందా, కుడి చేతిలో ఉంటాయా? ఎడమ చేతిలో శంఖం ఉంటుందా, కుడి చేతిలో శంఖం ఉంటుందా నేను రీసెర్చ్ చేశాన్నేను. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకు ప్రయాణం చేశాను నేను. కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టాన్నేను. చాలా సంవత్సరాలు తిరిగాను, పండితుల్ని కలుసుకున్నాను, శంకరాచార్యులు వాళ్ళందర్నీ కలుసుకున్నాను... చాలా ఆసక్తిగా చదివాను. నా జీవితంలో అక్షరం అక్షరం చదివిన పుస్తకం అదొక్కటేనేమో! లేకపోతే సాధారణంగా నా అలవాటేంటంటే పేరాగ్రాప్ బై పేరాగ్రాప్ చదువుతూ ఉంటా పుస్తకాన్ని నేను. పూర్తిగా చదివాక అతను వ్రాశాడు పుస్తకంలో "చివరికి నాకు శంఖం కుడిచేతిలో ఉండాలా, ఎడం చేతిలో ఉండాలా అన్నది అర్థం కాలేదు నాకు. రెండు చేతుల్లో ఉండవచ్చునేమో" అని వ్రాశాడు. అదీ మన ఆధ్యాత్మిక సంస్కృతి యొక్క విశాల రీసెర్చి.

ఆసేతు కన్యాకుమారి తిరిగి మహా మహానుభావుల్ని వెతుక్కుని నువు సాధించింది ఏంటయ్యా, ఒక బొమ్మలో కుడిచేతిలో నువ్వు శంఖాన్ని పెట్టావా, ఎడం చేతిలో నువ్వు శంఖాన్ని పెట్టావా? కొంచెం ఆలోచించండి, అది ఎంత మహా మూర్ఖత్వమో! ఎంత అద్భుతమైనటువంటి అవకాశాన్ని ఆ పుస్తకం వ్రాసినటువంటి వ్యక్తి జారవిడుచుకున్నాడో? అనేక మంది మహానుభావులు అతనికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఖచ్చితంగా నాకు తెలుసు ఇంటర్వ్యూలో అతన్ని వాయించి పారేసి ఉంటారు వాళ్ళు అని. పిచ్చివాడా! కుడిచేతిలో శంఖం ఉంటే ఏముందీ, ఎడం చేతిలో శంఖం ఉంటే ఏముందీ, ముందు ఉపయోగించుకోవటం నేర్చుకో. ఎడం చేత్తో గరిట తిప్పితే ఏం, కుడి చేత్తో గరిట తిప్పితే ఏం? కూర మాడిపోకుండా చూసుకో, కూర మాడకుండా చూసుకుంటే చాలు, వంట మాడకుండా చూసుకుంటే చాలు. ఏ చేత్తో నువ్వు గరిట పట్టుకుంటే ఏవుంది అని ఖచ్చితంగా వాళ్ళు తిట్టి ఉంటారు వాళ్ళు. అది వ్రాయలే అతను. ఎంచేతంటే నిజంగా కుడిచేతిలోనో, ఎడం చేతిలోనో ఏదైనా ప్రాముఖ్యత ఉండి ఉంటే ఎవరో ఒకళ్ళు చెప్పిఉండేవారాయనకి. కాదు బాబు ఇది ఇక్కడుండాలి, అది అక్కడుండాలీ అని. అది లేదు, కానీ తమాషా ఏంటంటే ఆ పుస్తకం నేను నోట్ చేసుకుంటం మర్చిపోయాను నేను. నాకు చాలా నచ్చిందసలు ఆ పుస్తకం, ఒక ఉదాహరణగా ఇవచ్చూ అని.

అంచేత మన భారతదేశంలో వేదాలు శాస్త్రాలు మిగతా వాటన్నిటికంటే గూడా ఎక్కువ ప్రాముఖ్యత సంతరించుకుని మీ జీవితంలో తక్షణము మార్పు తెచ్చేటటువంటి గ్రంథము, గురుచరిత్ర. తక్షణం తెస్తుంది మీకు. అందుకే మన



సిలబస్‌లో 12 గురు మహాపురుషుల యొక్క గురుచరిత్రలను చదవమని చెప్పాను నేను. కానీ ఆ పన్నెండుగురు ఋషుల యొక్క గురుచరిత్ర వాళ్ళ పేర్లుగూడా నేను మీకు చెప్పే ఉంటాను. మళ్ళా వినదల్చుకున్న వాళ్ళు, మళ్ళీ జ్ఞప్తి చేసుకోదల్చుకున్నవాళ్ళు గుర్తు చేసుకోండి.




మాస్టర్ C.V.V.



మేడమ్ బ్లావెట్స్కీ

C.V.V., బ్లావెట్స్కీ, చదవటం కాదు మీరు, మాస్టారు చదవమన్నారు. C.V.V. చరిత్ర చదివేశాను, కుంభకోణంలోపుట్టాడు. ఏదో తోకచుక్కట. తోకచుక్క ఆయనింట నెత్తిమీద పడిందిట. ఆయనలో పడిందిట, ఇలా ఏకరువు పెట్టటం చదవటం కాదు My life is message (నా జీవితమే నా సందేశం). మీ నెత్తిమీద తోకచుక్క పడేసుకునేటటువంటి శక్తి అది చదవటం వల్ల మీకు వచ్చిందా అది నేను కోరుకునేది. అలా చదవండి. బ్లావెట్స్కీ, అద్భుతమైనటువంటి జీవితచరిత్ర ఆవిడది. చిన్నప్పట్నుంచీ కూడా అదృశ్యమైనటువంటి సహచరులతో జీవిస్తూ ఉండేది ఆవిడ. మీరు, ముఖ్యంగా పల్లెటూళ్ళలో ఉన్నటువంటి వాళ్ళు ఈ అదృశ్య సహచరులతో జీవించటం చాలా సులభం. దేశంలో సిటీస్‌లో ఉండేవాళ్ళకి ఇది సాధ్యం కాదు. ఈ అదృశ్య సహచరులతో జీవించగలిగేటటువంటి విధానం మనం బ్లావెట్స్కీ జీవితచరిత్ర చదివి నేర్చుకోగలమా? అది మీరు నేర్చుకోవలసిందక్కడ. అందుకు ఆ పుస్తకాలు చదవమనేది, ఉత్తినే చదివితే ఏం లాభం మీకు.



లాహిరి మహాశయు



పరమహంస యోగానంద

లాహిరీ మహాశయ, శ్రద్ధ, విశ్వాసము పూర్తిగా లేనటువంటి రోజుల్లో, లేదు మనకి ఎవరికి శ్రద్ధ, విశ్వాసము, ఉంది అంటాం మనం. అయిదేళ్ళ ఒక కుర్రవాడు హిమాలయాలలో వాళ్ళ తండ్రి దలైలామా దగ్గర, అప్పటి దలైలామా దగ్గర 1870-73 ఆ సంవత్సరంలో అప్పటి దలైలామా దగ్గర చాలా ఉచ్ఛస్థితిలో ఉన్నటువంటి మంత్రి. తన కొడుకు అయిదేళ్ళో, ఆరేళ్ళో ఉన్నటువంటి కొడుకును హిమాలయాలలో ఉన్నటువంటి గురుకులాలలో దాన్ని లామాసరాయిల్

అంటాం, హిమాలయాలలో ఆ గురుకులాల్లో జేర్పించటానికి పంపించాడు ప్రొద్దునే మూడు గంటలకి తలుపులు తెరవలేదు, మంచుపడుతోంది. పెద్ద తలుపులుంటాయి ఆ పెద్ద భవంతులకి, ఆ గురుకులాలకి. చిన్న తలుపు కూడా ఉంటుంది ఎవరొచ్చారో చూట్టానికి. అందులోంచి ఒక కొవ్వొత్తి, అగ్గిపెట్టి ఇచ్చి, నున్నగా గుండు గీసుకుని ఉన్నాట్ట అతను. 'నువ్వు తల మీద ఇది పెట్టుకో, అగ్గిపెట్టె పెట్టి వెలిగించుకో. కూర్చో అలా గేటు ముందు" అని చెప్పి తలుపులు వేసేశారు. ఒక రోజు గడిచింది. రాత్రి అయింది. మళ్ళీ రోజు గడిచింది. పెద్దవుంటాయి హిమాలయాలలో ఉండేటటువంటి ఇవి 5 రోజులు, 6 రోజులు కాలేటట్టు ఒక పెద్ద స్తంభాల్లా ఉంటాయి అవి, జ్యోతులు. అది కాల్చుకుని పెట్టుకుంటారక్కడ. పెద్దగాలి, మరీ పెద్దగాలి, పెనుతుపాన్ వస్తే తప్ప ఆరవు అవి. నెత్తిమీద పెట్టుక్కూర్చున్నాడు, అది కారుతూంది కొవ్వు. కాని ఆ బాబు 3 ఏళ్ళ, 6 ఏళ్ళవాడు, 5 ఏళ్ళవాడు శిరస్సు మీదపడుతోంది. 4 రోజులు అయిన తర్వాత తలపు తెరచి సరే లోపలికిరా అన్నాడు. అంత శ్రద్ధ మీకు ఎవరికైనా ఉన్నదా. ఆ శ్రద్ధ లాహిరీ మహాశయ జీవితంలో మీకు తెలుస్తుంద. ఎంచేత తెలుస్తుంది, అంత శ్రద్ధలేని వ్యక్తులకి ఆధ్యాత్మిక జీవితంలో భవిష్యత్తు ఏమైనా ఉందా అంటే, లేదూ అని జవాబు ఇస్తుంది. శ్రద్ధ లేనివాడికి, విశ్వాసం లేనివాడికి ఆధ్యాత్మిక జీవితంలో ఏవిధమైనటువంటి భవిష్యత్తు లేదు.

మరి శ్రద్ధ లేదు ఈ కాలంలో, ఎవరికి శ్రద్ధ లేనటువంటి ఈ కాలంలో, ఈ కలియుగంలో ఆధ్యాత్మిక జగత్తు వేపు వెళ్ళగలగటానికి ఏదైనా మనం మార్గం చెప్పగలమా? ఇదే లాహిరీ మహాశయ యొక్క గొప్పతనం. మీకు నమ్మకం అక్కర్లే, దేవుడున్నాడు అని నమ్మక్కర లేదు, గురువు ఉన్నాడని నమ్మక్కర్లేదు. ఎవరూ ఉన్నారని నమ్మక్కరలేదు. లాహిరీ మహాశయయొక్క జీవితంలో కేవలము మీరు ఊపిరి పీల్చుకుంటున్నారు అన్న నమ్మకం ఉంటే చాలు మీకు. మీరు ఊపిరి పీల్చుకుని వదులుతున్నారు అనేటటువంటి నమ్మకం మీకు ఉంటే చాలు. 5 సంవత్సరాల 4 నెలల 9 రోజులలో వేదాలు ఏ సమాధిస్థితి గురించి చెప్తున్నాయో, ఋషులు ఏ ఋతుంబరా ప్రజ్ఞ గురించి చెప్తున్నారో, ఉపనిషత్తులు ఏ తురీయస్థితి గురించి చెప్తున్నాయో తీసికెళ్ళిపోతుందది. కేవలము 5 సంవత్సరాల 4 నెలల 9 రోజులలో. నమ్మకం అక్కర్లేదక్కడ, ఆచరణ కావాలి. మీరు నమ్మాల్సిన పన్లే. స్విచ్‌వేస్తే కరెంట్ వస్తుంది అని మీరు నమ్మాల్సిన పనేమీ లేదు. కాని ఏం చేయాలి మీరు, మీ యింటికి వైరింగ్ వేయించుకోవాలి, స్విచ్చులు పెట్టుకోవాలి. ఆ స్విచ్చులు రూలు ప్రకారం పెట్టుకోవాలి. రూలు ప్రకారం పెట్టుకున్న తర్వాత రూలు ప్రకారము ఆ స్విచ్‌కి బయట ఉన్నటువంటి స్టేషన్‌తో, ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్‌తో లింకు పెట్టుకోవాలి మీరు. మీకు నమ్మకం ఉందా, లేదా అనవసరం అక్కడ. ఎలక్ట్రిసిటీ ఉందా, లేదా అనే చర్చ అనవసరం. ఎలక్ట్రిసిటీ కుడివేపు నుండి ప్రవహిస్తుందా, ఎడం వేపు నుంచి ప్రవహిస్తుందా అనే చర్చ కూడా అనవసరం. వచ్చేస్తుంది 5 సంవత్సరాల 4 నెలల 9 రోజులు. గ్యారంటీ అది. మరి అది మీకు లాహిరీ మహాశయ జీవిత చరిత్ర చదివి బోధపడి ఉంటే మీలో ఎంతమంది ఆ 5 సంవత్సరాల 4 నెలల 9 రోజుల కాలన్ని మేము వెచ్చిస్తాము అని ధైర్యంగా ముందుకు వస్తారు. చదవలేదు మీరు ఆ ఛాప్టరు. చదివాను అంటున్నారు మీరు చాలా మంది లాహిరీ మహాశయ యొక్క జీవిత చరిత్ర. చదివి ఉంటే నన్నడిగి ఉండేవారు వాళ్ళు, మాష్టారూ ఇంతకీ ఆ సంవత్సరాలలో లాహిరీ మహాశయ సాధించింది ఏమిటి?

5 సంవత్సరాలు ఆయన మామూలు గృహస్థుగానే బ్రతికాడు. ఎక్కడికి వెళ్ళలేదు. ఏ ఆశ్రమాలు ఆయన స్థాపించలేదు. ఏ గురువుల్నీ ఆయన నమ్ముకోలేదు. కానీ కలకటాలో ఆయన పనిచేస్తోన్నప్పుడు తెల్లదొరలు ఉండేవాళ్ళప్పుడు ఆఫీసులో. పెద్దపెద్ద ఆఫీసుల్లో, పోష్టుల్లో హిందువుల్ని వేసేవారు కాదు. చాలా విచారంగా కూర్చొని ఉన్నాడా తెల్లదొర ఒక రోజు. చాలా విచారంగా కూర్చొని వస్తే, గురువులందరికీ కూడా ఒక కండిషన్ ఉంటుంది. దయార్ద్ర హృదయులవుతారని. దయలేనటువంటి వాడు గురువు అవనే అవడు. అంచేత తెల్లదొర కదా మనకే అనుకోకుండా ఈయన ఆయన దగ్గరుకు వెళ్ళి లాహిరీ మహాశయ 'ఏమి స్వామి, మీరెందుకు బాధలో ఉన్నారు' అని అడిగాట్ట "ఏమీ లేదయ్యా మా భార్య చాలా సీరియస్‌గా ఉందని ఉత్తరం వచ్చింది, ఇవాళేను. మా స్నేహితుడు కూడా తన ఉత్తరాన్ని జతపరిచాడు అందులోను. ఇదిగో ఉత్తరాన్ని చూడు. ఇంక బ్రతకుదట ఆవిడ. నేనేమో వెళ్ళటానికి టైము లేదు". ఆర్నెల్లు పట్టేది ఇది వరకు ఇంగ్లాడ్ నుంచి ఇండియాకు ఇండియా నుంచి ఇంగ్లాడుకి వెళ్ళటానికి. అంత టైము ఎక్కడుంది రెండు మూడు రోజుల్లో, ఈ పాటికి అంతా అయిపోయి ఉంటుంది అని చాలా విచారంగా ఉన్నాను, బాధలో ఉన్నాను" అంటే మీరు అనుమతి ఇస్తే నేను ఇక్కడ కాసేపు కూర్చుంటాను అన్నాట్ట, ఆఫీసరు యొక్క



రూమ్‌లో. కూర్చో అన్నాట్ట. కూర్చొని ఓ అరగంట తర్వాత లేచి మీ భార్యకేం కాలేదు. చాలా హాయిగా ఉంది. ఇవాళే ఆవిడ బయల్దేరింది మీ దగ్గరకు రావటానికి, 3 నెలల్లో మీ దగ్గరకు వచ్చేస్తుంది. మీరేం కంగారు పడకండి అన్నాడు. ఆ దొర చాలా ఆనందం బాబూ, భారతీయులు మంచి వాళ్ళు అని విన్నాను. కానీ ఇంత మంచి వాళ్ళు అని నేను అనుకోలేదు. నన్ను మభ్యపెట్టటానికి, కొన్నాళ్ళయినా నేను ఆనందంగా ఉండటానికి కదా నువ్వు ఈ అబద్ధాలు చెప్తున్నావ్ నువ్వు. అందులో వ్రాసుందయ్యా ఇవాళో, రేపో అని. నీకు తెలీదు ఇంగ్లీషు అంత బాగా. ఆ ఉత్తరంలో వ్రాసుంది, ఇంక అయిపోయే ఉంటుంది ఇవాళ. నువ్వేమో ఆవిడ బయల్దేరింది అంటున్నావ్ బయల్దేరటమే కాదు 3 నెలల్లో, 4 నెలల్లో ఇక్కడకు వస్తుంది అని చెప్తున్నావ్. కానీ నాకు చాలా సంతోషం, నా యొక్క అనుచరుడు నా క్రింద పనిచేసేవాడు ఈ మాత్రం నా బాధని పంచుకోటానికి ప్రయత్నం చేశాడు అని అతను వీపు తట్టి పంపించేస్తే, ఇతనికి వచ్చిరాని ఇంగ్లీషులో చెప్తాట్ట నో సార్, యస్సార్ అని. వస్తుందావిడ తప్పనిసరిగాను, మీరేమీ కంగారుపడకండి అని.

3 నెలలు గడుస్తాయి, ఆవిడ దిగుతుంది. దిగ్గానే ఆఫీసుకి వస్తుందిగదా, ఆఫీసుకి ముందు లాహిరీ మహాశయ సీటు, దాని తర్వాత ఆఫీసరు యొక్క రూము. పట్టుకుంటుంది ఇతన్ని, కౌగిలించుకున్నంత పనిచేసి గబగబా ఇతన్ని లాక్కుపోయి This is the man, this is the man అని అరుస్తుందిట. చదివారా లాహిరీ మహాశయ యొక్క జీవిత చరిత్రలో ఈ సంఘటన. చదువుతే మరి మీకు ఆ శక్తి రావాలి అని మీకు ఎందుకు కోరిక కలగటం లేదు. గురుచరిత్రలు ఎందుకు చదివి. ఓహో, ఆహా అనుకోవటానికా. తతఃకిమ్ తతఃకిమ్ తతఃకిమ్ తతఃకిమ్. ఆయన చేస్తే ఏంటిటా అనా తతఃకిమ్. లేకపోతే ఆ శక్తి మనకు రానంత వరకు నేను కష్టపడతాననా తతఃకిమ్. ఆ తతఃకిమ్ అంటంలో అర్థం ఏమిటి అని అశ్చర్యపోతాడాయన. " ఈ వ్యక్తిని నేను చూశాను" తన హజ్బెండుతో చెప్తుంది, తన భర్తతో. ఆ రోజు డాక్టర్లు చేతులెత్తేశారు. ఇంక అయిపోయినట్టే, అయిపోయింది నా పరిస్థితి. అప్పుడీయన వచ్చాడు He ordered the lord of god death. చావుకి కంట్రోల్ చేసేటటువంటి ఆ దేవతకి ఈయన ఆర్డర్ ఇచ్చాడు, శాసించాడు. నేను వద్దూ అంటున్నాను, నీకు ఎంత ధైర్యం నా ముందు తీసుకెళ్ళిపోవటానికి ఈ ఆత్మని. అటువంటి గురుచరిత్రలు చదివి, అటువంటి గురుచరిత్రల యొక్క వాతావరణంలో మీరు ఉంటూ కూడా ఎందుకున్నాయి మీకు బాధలు నాకు అర్థం కావటంలే అసలు, నాకు ఇప్పటికీ అర్థం కానిదదే. అసలు ఎందుకు మీకు ఇన్ని బాధలున్నాయి అని, ఉండటానికి వీల్లేదు. ఎక్కడో తప్పు చేస్తున్నాం మనం.

అంతేనా, కాశీ అనేటటువంటి ఒక శిష్యుడుండేవాడు లాహిరీ మహాశయకి. అప్పటికి పరమహంస యోగానంద ఇంకా పరమహంస యోగానందగా మారలేదు. ఇంకా చిన్నగా ఉన్నాడు. కలరా వచ్చింది ఊళ్ళో. వ్యాధులు చాలా ప్రబలి పోయాయి. ఈ యోగానంద యొక్క శిష్యుడుకి యోగానంద, ముకుందుడు అతని పేరు, అతను యోగానంద కాకముందు అతని పేరు ముకుందుడు. ముకుందుడు యొక్క స్నేహితుడు పేరు రామ్ కాశీరామ్. అతని క్కూడా కలరా సోకింది. బ్రతకడు అని తేల్చేశారు డాక్టర్లు. ఇంక ఇవాళ రాత్రి చచ్చిపోతాడు అని. పరిగెత్తుకొచ్చాడు లాహిరీ మహాశయ దగ్గరికి. ధ్యానంలో కూర్చొని ఉన్నారు లాహిరీ మహాశయ. ఏ ధ్యానంలో, పద్ధతిలో నిన్న సాయంత్రం నేను మిమ్మల్ని కూర్చోపెట్టినటువంటి స్థితిలో. మీరు ఆ క్షణంలో లాహిరీ మహాశయులు ఏ స్థితిలోనున్నారో ఏవిధమైనటువంటి అనుమానము లేదు, ఆ స్థితిలోనే ఉన్నారు. దిగజారి పోతున్నారు అందుకు నా బాధ, కోపం గూడా. అంత అద్భుతమైనటువంటి స్థితిలో మిమ్మల్ని తీసుకెళ్ళి కూర్చోపెడితే ఎందుకు దిగజారిపోతారు. కూర్చోలేరా రాత్రల్లా? మళ్ళీ మళ్ళీ దొరుకుతుందా ఇలాంటి అవకాశము? నేను మీకు లభిస్తానో, లభించనో? గురువులు మీకు లభిస్తారో, లభించరో? లభించినప్పుడు ఆ స్థితలో కూర్చోకుండా ఏంటిట కళ్ళు తెరిచేసి మీరు మళ్ళీ మామూలు స్థితికి వచ్చేసి సాధించేది? ఇంటి దగ్గరకు పోయి మాళ్ళీ అవేగా! ఆ చేసుకునేదేదో ఇక్కడ చేసుకోవచ్చుగదా! ఆ స్థితిలో కూర్చుని ఉన్నాట్ట లాహిరీ మహాశయా. పిలిచాడు ఈయన. చాలా కష్టం మీద కళ్ళు తెరుస్తాడు, ఆ యోగస్థితి నుంచి. ఏంటి అంటాడు. జై గురుదేవ్ అన్నాడు. ఏంటి జై గురుదేవ్ మన స్నేహితుడున్నాడే, అంతే వాడిపని అయిపోయింది ఇంక. అయిపోయిందా, అదిగో ఆ వత్తి వెలుగుతోంది కదా ఆముదపు వత్తి. పూర్వకాలంలో అప్పుడు ఆముదపు దీపం వెలుగుతూ ఉండేది. అందులో ఉన్నటువంటి ఆముదం 5, 6 చుక్కలు తీసుకెళ్ళి అతని నోట్లో పొయ్యి అన్నాడు. ఎలా పరిగెట్టాడో అద్భుతంగా వర్ణిస్తాడు, ఆటోబయోగ్రఫీ ఆఫ్ యోగిలో లాహిరి మహాశయ యొక్క ఆ పరిస్థితిని, ఆ భావాన్ని

యోగానందుల వారు తన ఆత్మకథలో ఆటోబయోగ్రఫీ ఆఫ్ యోగిలో అద్భుతంగా వర్ణిస్తాడు ఆ మానసిక స్థితిని. 5, 6 చుక్కల ఆముదాన్నితీసుకుని ఎలా పరిగెట్టాడో, చెప్పులు ఎలా విడిచేశాడో, దారి ఎలా కనిపించలేదో, ఎన్నిసార్లు దొర్లాడో చీకట్లో, కాశీలో అన్నీ సన్నటి గలీలు. చివరికి వెళ్తాడు. ఆ . . ఆ. . అంటున్నాడు. చివరిస్టేజ్ అందరూ ఏడుస్తున్నారు గొళ్ళుమని. ఈయన మాత్రం ఏమీ చేయకుండా 5, 6 చుక్కలు నోట్లోవేసి ఆముదం కూర్చున్నాడు. రెండో రోజుకి లేచి కూర్చున్నాడు.

అలాంటి గురువులున్నటువంటి భారతదేశం. మరి ఎందుకు మనకు ఇన్ని బాధలు? బాధల పరంపర. ఒక లాహిరి మహాశయయేనా? యోగానంద యొక్క జీవితము. డబ్బు లేకుండా మనిషి జీవించగలడా అని యోగానంద ప్రయత్నం చేశాడు. లాహిరీ మహాశయలు ఇందాక చెప్పాను గదా శ్వాస ద్వారా ఏవిధమైనటువంటి నమ్మకం లేకుండా కేవలము సంఖ్యలో ఇన్ని శ్వాసలు మీరు రోజుకి శ్వాసలు పీల్చుకుంటూ ఉండండి, వదులుతూ ఉండండి. మీరు ఆ స్థితికి వెళ్ళిపోతారు. దానికి క్రియాయోగమని పేరు పెట్టారు. నా దగ్గరికి చాలా మంది వచ్చి గురువుల మీద ఇంకొక అభాండం వేస్తారు. మాష్టారూ, క్రియా యోగం రహస్యంట కదా! క్రియాయోగం అక్కడకు వెళ్ళే నేర్చుకోవాలిట కదా! ఇంకోళ్ళు ఎవరూ క్రియాయోగం చెప్పటానికి వీలులేదు కదా! మీరు పుస్తకం చదవలేదు కదా అని నేనంటా. పుస్తకంలో ఇచ్చేశాడాయిన క్రియాయోగం మొత్తం. ఏ గురువూ ఏదీ దాచుకోడు. దాచుకున్నవాడు గురువు కానే కాదు. వాడు లాంటి పరమచెత్తవాడు ఎవడూ ఉండడు. రహస్యమేం ఉండదు గురువు దగ్గర. రహస్యం అంటూ ఉంటారు అంతే. ఎందుకంటే చేయదల్చుకోనివాడు బాధపడకుండా ఉంటానికి. చేయదల్చుకోని వాడు "అబ్బే, అది అంత రహస్యం కదా! మరి నేను ఎలా చేస్తాను, నేను చాలా మంచివాడ్ని. అది రహస్యం కాకపోతే నేను చేసేసి ఉండేవాణ్ణి అని తన్ను తాను, అంటే ఏంటి అలాంటి వాళ్ళను కూడా బాధపడకుండా ఉంచటానికి కావలసినటువంటి దయాసాగరులు వాళ్ళు. కానీ రహస్యం ఏవీలేదు. డైరెక్ట్‌గా లాహిరీ మహాశయ పుస్తకం యొక్క డైరీలలోంచి తీసిన పుస్తకం అది. డైరీలలో ఆయన ఏమి వ్రాసుకున్నాడో డిటో దింపేశాక కూడా రహస్యం ఉంది అనుకుంటే నేను చేసేదేమీ లేదు. కాస్త జాగ్రత్తగా చదవండి మళ్ళీ.

యోగానంద పుస్తకానికి వస్తే చిన్నవాడు పదేళ్ళో, పదకొండేళ్ళో, డబ్బు ఎందుకు, డబ్బు అవసరం లేదు మనిషికి జీవితంలో. ఎక్కడికైనా వెళ్ళి వచ్చేయ్యొచ్చు అనుకుని, ఒక్కరూ వెళ్ళరుగా చిన్నపిల్లల, ఆ ప్రక్కనున్నటువంటి వాళ్ళ అన్నకొడుకు నాకు పేరు గుర్తు రావటం లేదు. ఎవరూ వాళ్ళ అన్నకొడకు జతీంద్రా? ఆ జతీంద్ర అనేటటువంటి వాణ్ణి వాళ్ళ అన్నకొడుకుని కూడా గిల్లుతాడు, నువు కూడా నాతోరా అని. వాడు దొంగతనంగా ఓ పదిరూపాయలు జేబులో పెట్టుకు వస్తాడు స్టేషన్‌కి. ఈయనకి ఒళ్ళుమండి ఆ పది రూపాయలు అక్కడ దానం ఇప్పించేసి ఉత్తి, ఏమీ లేదు వీళ్ళ దగ్గర. ఒక్క నయాపైసా గూడా లేదు. ఎక్కారు ట్రైను. ఇది ఎక్కటానికి అంతటికీ కారణం ఏంటో తెలుసా? ముకుందుడి యొక్క అన్న, ఆ ముందు రోజు ముకుందుడికి వాళ్ళ అన్నకి పెద్ద డిస్కషను. నువ్వు చదవటం లేదు. నువ్వు అల్లరి చిల్లరగా తిరుగుతున్నావ్. ఎప్పుడూ భగవంతుడూ ఇదీ అంటావ్, మీ భగవంతుడు ఏం చేయగల్డు. నేను ఉద్యోగం చేసి మిమ్మల్నందర్నీ పోషిస్తూ ఉంటే నువ్వేమో ఈ వేషాలన్నీ వేస్తున్నావ్. ఏదీ ఒక ఊరు తిరిగిరా. బృందావనానికి వెళ్ళిరా చూస్తాను. బృందావనంలో ఉన్నటువంటి ప్రతీ దేవాలయము నువు చూడాలి. మళ్ళీ రెండో రోజు సాయంత్రానికి కలకటా వచ్చేయాలి. కండిషన్ ఇది సరే ఒప్పుకుంటాడు, వాళ్ళ అన్నతో ఆ ఛాలెంజ్. ట్రైను దిగుతారు వీళ్ళు బృందావనంలో.

..అయివుంటే వీళ్ళకి పదేళ్ళో, పదకొండేళ్ళో, పిల్లవాళ్ళు. బృందావనంలో బాష తెలీదు. బెంగాలీవాళ్ళు వాళ్ళు, బృందావనంలో మామూలు హిందీ గూడా అర్థం కాదు అక్కడ. వ్రజ భాష అని చెప్తారు. ఇంకో తమాషారకమైనటువంటి హిందీ అక్కడ మాట్లాడుతారు, ఏం చేయాలో అర్థం కాదు. కాసేపున్నాక ఒక కారు వస్తుంది, స్టేషన్‌కి. కారు వచ్చి చూసిం తర్వాత ఆ కారు ఎవరికోసమో వచ్చింది. ఎవరో వస్తారు అని, ఓ మహాపురుషుడు ఎవరో. అతను దిగలేదు రైలు. దిగకపోతే చుట్టూరా చూసుకుంటూ ఆ కార్లోంచి వచ్చినటువంటి కార్యకర్తలు ఇద్దరు చిన్నపిల్లలూ ఉంటం చూసి మీరెవరూ అని అడుగుతారు. బృందావనం చూట్టానికి వచ్చాం మేము, మాకిక్కడ ఎవరూ లేరు అని.అయితే కారెక్కండి అన్నారు వాళ్ళు. కారెక్కి తిన్నగా ఓ ఆశ్రమానికి తీసుకెళ్ళిపోతారు. పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం పెట్టి



కారిచ్చి మొత్తం తిప్పించి మళ్ళీ సాయంత్రం ట్రైన్ టైముకి వచ్చి దింపేస్తారు. జతీన్ అని రెండోవాడు ఉన్నాడు కదా వాడు చెవి కొరుకుతూ ఉంటాడు. ఇంత వరకు బాగానే ఉంది. ఇప్పుడు మనం కలకటాకి వెళ్ళాలి కదా టిక్కెట్లు ఎలాగ? నాకేం తెలుసు అంటాడు. సరే వాళ్ళు, కార్లో వచ్చినవాళ్ళు కూర్చుని ఉంటారు వీళ్ళతోపాటు, ట్రైన్ వస్తుంది. ట్రైన్ ఎక్కిస్తారు, ఎక్కించి రెండు టిక్కెట్లు చేతిలో పెడతారు. ఇదుగోనయ్యా అని. మరి అది చదివినా భగవంతుడు మీద మనకు నమ్మకాలు ఎందుకు రావటం లేదు? ఎందుకు ఆ గురుచరిత్రలు చదవటం? రామకృష్ణ మాష్టారు పారాయణ చేయమన్నారు అని చేయటానికా అది మీకు చెప్పేదది? చదవండి అది. ఎంత మీకు ఆధ్యాత్మిక శక్తి ఆ పుస్తకాల ద్వారా వాళ్ళు అందజేయటానికి ప్రయత్నం చేశారో తెలీదు. గురువులు వాళ్ళ ఆత్మకథలు వాళ్ళు వ్రాసుకున్నప్పుడు, వాళ్ళ జీవిత చరిత్రలు వాళ్ళు వ్రాసుకున్నప్పుడు ముఖ్యంగా ఆ జీవిత చరిత్ర డైరీలమీద ఆధారపడి ఉన్నప్పుడు. అంటే వాళ్ళు స్వహస్తాలతోనే వ్రాసుకున్నప్పుడు, అది ఎంత గొప్పదైనటువంటి ఆశీర్వాదశక్తి అందులో నింపుకుని ఉంటుందో మీకు తెలీదు అది. ఒక్క పుస్తకం ఉంటే చాలు అక్కడ. ఇంకదాన్ని చదువుతే?



రామకృష్ణ పరమహంస, ఎంత అద్భుతమైనటువంటి వ్యక్తో! అసలా వ్యక్తిని గుర్తించలేరు మీరు. రామకృష్ణ పరమహంసని గురువు అని అనుకుంటున్నారేమో మీరు, అసలు ఆయన గురుసత్తాకే అందనటువంటి వాడు. గురువులకే గురువు. అసలు మీ ఊహకే అందదు ఆయన యొక్క స్థాయి అసలు. మహామహా పండితులు శాస్త్రాలలో ఒక అవతారమూర్తి యొక్క సాధన ఎలా ఉంటుందీ, ఒక అవతారమూర్తి యొక్క అనుభవాలు ఎలా ఉంటాయి అన్నది అర్థం కాకపోతే ఈయన దగ్గరకు వచ్చేవారు. పాయింట్ అర్థం చేసుకోండి. శాస్త్రాలు అర్థం కాకపోతే, శాస్త్రాలలో చెప్పినటువంటి అనుభూతి అర్థం గాకపోతే ఈయన దగ్గరకు వచ్చి ఈ అనుభూతి ఇలా ఉంటుందా అని ఆశ్చర్యపోయేవారు. అవతారమూర్తులకే అవతారమూర్తి. ఆ రామకృష్ణ పరమహంస యొక్క జీవితచరిత్ర చదివి కూడా మనకి అనుగ్రహం కలగటంలేదు అంటే అసలు మనం చదివుతే కదా ఆ జీవిత చరిత్ర. వివేకానందని ఆదరించాడు రామకృష్ణ పరమహంస. అందరికీ తెలుసు మనకి. మనలో కూడా ఎక్కడో మనం కూడా వివేకానందులం అంతటి వాళ్ళం అయిపోతే ఎంతో బావుంటుంది అనే అభిలాష కూడా ఉంటుంది మనకి. లేకపోతే ఇక్కడకు రాము. ఇంత ఎండలో ఇక్కడ ఎందుకు కూర్చుని ఉంటాం మనం.

కానీ వివేకానంద, వివేకానంద ఎలా అవ్వగలిగాడు? ఏ మానసికస్థితి వివేకానందలో ఉండటంవల్ల రామకృష్ణ పరమహంస వివేకానందని ఎంచుకోగలిగాడు? అనేక మంది శిష్యులు వందలు, వందలు సంఖ్యలో శిష్యులు వస్తూ ఉండేవారు. శిష్యులు కాదు భక్తులు. ఆయన సాధనాసంపత్తి యొక్క ఫలితాలు పొందటానికి, వాళ్ళ బాధలు చెప్పించుకుని ఆ బాధలునుంచి ముక్తి పొందటానికి. చాలా ప్రేమగా, రెండు చేతుల్తోనూ కూడా రామకృష్ణ పరమహంస తన సాధనాశక్తిని పంచిపెట్టాడు. పంచిపెట్టినా సాయంత్రం అయ్యేసరికి డాబా మీదకి ఎక్కేవాడు. ఇంకా రాలేదే, ఇంకా రాలేదే, ఇంకా రాలేదే? ఎవడూ, వివేకానంద. ఇంకా రాలేదే అని కూర్చుని తపించి పోతూ ఉండేవాడు. ఎందుకు వివేకానంద రాలేదే అని తపించి పోయేవాడు? వస్తున్నారుగా రోజూ వందల మంది శిష్యులు, వందలమంది భక్తులు. మరి వందల మంది భక్తులు, వందల మంది శిష్యులూ వస్తోన్నప్పటికీ కూడా అవతారాలకే అవతారమూర్తి కాదగినటువంటి స్థాయి కలిగినటువంటి ఒక వ్యక్తి. శాస్త్రాలలో ఇది వరకు ఎప్పుడూ, ఎవరూ అనుభవించని, చవి

చూడనటువంటి అనుభూతులు పండితులకు ఎరుకపరచటానికి వచ్చినటువంటి వ్యక్తి ఏమో! శాస్త్రాలలో వ్రాసినటువంటి కొన్ని అనుభూతులు చాలామంది రామకృష్ణ పరమహంస రాకముందు వరకు ఏమనుకునేవారు అంటే హైపర్‌బోల్స్ ఏమో,అత్యుక్తులు అంటామే అలా ఉత్తినే భగవంతుడు యొక్క గొప్పతనాన్ని గురించి చెప్పటానికి చెప్పినటువంటి అత్యుక్తులు ఏమో! నిజంగా అలాంటి స్థితి ఉండదేమో అనుకునేవారట. రామకృష్ణ పరమహంసని చూశాక మాత్రమే వాళ్ళకి అర్థమైంది. అలాంటి స్థితి గూడా ఉంటుంది అని. మరి అటువంటి వ్యక్తి కూడా వివేకానందుడి గురించి పరితపించాడు అంటే ఏమిటుంది వివేకానందలో ఉన్నటువంటి ఆ ప్లస్‌పాయింట్? ఏమిటి ఆకర్షించింది ఆ గురువుల యొక్క గురువుని, ఆ అవతారాల యొక్క అవతారమూర్తిని? కొంచెం అర్థం చేసుకోండది. అది మీరెందుకు సాధించుకోలేరూ మీ జీవితంలో.

జమిందారీ కుటుంబంలోనే పుట్టాడు వివేకానంద. ఆర్థికంగా పెద్ద సమస్యలేవీ లేవు అతనికి అప్పుడు. కానీ సడన్‌గా వాళ్ళ నాన్నగారు చనిపోయారు. ఎక్కడలేని ప్రాబ్లమ్సు వచ్చాయి, ఆస్తికలహాలు వచ్చాయి, కోర్టులో కేసులు వెళ్ళాయి.ఏడుగురు అప్పచెల్లెళ్ళు తనూ. సంఖ్య కరెక్టుగా గుర్తులేదు. చాలా పెద్ద ఫేమిలీ. చితికి పోయారు మొత్తం ఆర్థికంగా. తింటానికి తిండలేని స్థితి ఎలాంటి తింటానికి తిండీ లేని స్థితి అంటే కొంచెం అన్నం, కొంచెం బియ్యం ఉండేది ఇంట్లో. అమ్మ అన్నం వండేది. ఇంక పిల్లల కోసం ఎదురుచూస్తూ ఉండేది. వివేకానంద వస్తాడు, మిగతా కూతుళ్ళు వస్తారు అని . వీళ్ళేం చేసేవారు. అమ్మ! ఫలానా వాళ్ళింట్లో నామకరణం జరిగింది, ఫలానా వాళ్ళింట్లో ఆ పండగ జరిగింది, ఫలానా వాళ్ళింట్లో ఈ ఉత్సవం జరిగింది, అంచేత మేం అక్కడ తినేశాం అని అబద్ధం చెప్పేవాళ్ళు. ఎందుకు అబద్ధం చెప్పేవాళ్లు అంటే ఆ మిగిలిన కొంచెం అన్నం అమ్మ తింటుంది అని. అలాంటి ఆర్థికపరిస్థితి. పరమ దరిద్ర పరిస్థితిలో ఉన్నటువంటి ఆ కుటుంబానికి ఒక వ్యక్తి చెప్పాడు. నీకు తెలీదా వివేకానందా, నరేన అని అప్పుడతని పేరు, దక్షిణేశ్వరంలో ఒక పిచ్చి బ్రాహ్మడు ఉన్నాడు, పగళా ఠాకూర్ ఉన్నాడు. అతని దగ్గరకు వెళ్ళు. అతని నోటంట ఏదైనా మాటవస్తే అయిపోతుందిట, ట్రై చేసుకో నీ అదృష్టాన్ని, ఏమో నీ దారిద్ర్యం దీనితో తీరిపోతుందేమో! 5, 6 సార్లు చెప్పినా వివేకానంద విన్లేదు. కానీ ఒక రోజు రాత్రి, ఒక రోజు ప్రొద్దున్న ఇలాంటి ఎండలే, మే నెలేమో కూడా అది కూడా. ఇలాంటి ఎండల్లోనే ఇంటికి వచ్చాడు వివేకానంద. తల్లి మూర్ఛపోయి పడుంది. ఆకలితో శోషవచ్చి, తింటానికి ఏమీ లేదు. అప్పుడు గుర్తు వచ్చింది. ఎవడో చెప్పాడు గదా! దక్షిణేశ్వరంలో ఒక పిచ్చి బ్రాహ్మడున్నాడు, అతను ఏదైనా ఒక మాట అంటే జరిగిపోతుంది గదా, ఇంక తల్లి యొక్క ఆ దుస్థితి చూడలేక పరిగెడతాడు. 12 కి.మీ. కలకటా నుంచి దక్షిణేశ్వరం. మండుటెండలో తారు రోడ్డు. తారు కరుగుతోంది. పరిగెడుతున్నాడు. చెప్పులు తెగిపోయాయి. చెప్పులు విసిరేశాడు. అరికాళ్ళు మండుతున్నాయి. పరిగెడుతూ, పరిగెడుతూ, పరిగెడుతూ చివరకి దక్షిణేశ్వరం జేరుకుంటాడు.

కూర్చుని ఉన్నాడు రామకృష్ణ పరమహంస కాళికాదేవి ఆలయంలో. 'ఏం కావాలి' ? 'ఇది పరిస్థితి'. నన్నడుగుతావేమిటి అమ్మనడుగు. అదిగో లోపలుంది తలుపులు తెరుచుకుని అమ్మనడుగు. నువ్వు ఏవడిగితే అమ్మ అది ఇస్తుంది. వెళ్ళాడు అక్కడికి, ఎటువంటి ఆలయం అది రామకృష్ణ పరమహంస ద్వారా చైతన్యవంతమైనటువంటి కాళికాదేవి ఆలయం, అది మనం గుర్తుంచుకోవాలి. మామూలు ఆలయం అవుతే ఏం అయివుండేదో మనకు తెలీదు. కాళికాదేవి అక్కడ ప్రాణప్రతిష్ట చేయించుకుంది. రామకృష్ణ పరమహంస ద్వారా. అక్కడికి వెళ్ళేసరికల్లా అతని మనస్సులో ఆలోచనలు ముసురుకున్నాయట. ఈ పూట తింటాం. రేపు తింటాం. రెండోపూట తింటాం. 50 సంవత్సరాలు తింటాం. తిన్నాక, తిన్నాక నిజమే తిన్నాక ఏమవుతాం? తింటూ ఉంటాం అంతేకదా! దీనికొఅకు ఈ జగతి అంతటిని పరిపాలించే ఆవిణ్ణి అడగాలా నేను? ఆవిడకి తెలీదా నాకేం కావాలో, నేను ఆకలిగా ఉన్నాను అని తెలీదా? ఎందుకు ఆవిడ్ని ఇది అడగాలి అని చెప్పి తల్లీ నాకు జ్ఞానం ఇయ్యి అని అడుగుతాడు. ధనం ఇయ్యి అని అడగడు. డబ్బియ్యి అని అడగడు. తిండి ఇయ్యి అని అడగడు. తల్లీ. . . . (రికార్డింగ్ అంతరాయం)

జ్ఞానం ఇయ్యి అని అడిగాను అన్నాడు. నువ్వు నాకంటే పిచ్చివాడులాగ ఉన్నావే. ఓ ప్రక్క తింటానికి తిండిలేదు, నీ తల్లక్కడ ఆకలితో చచ్చిపోబోతూ ఉంటే ఇప్పుడు జ్ఞానం ఏం చేసుకుంటావయ్యా, నాలిగ్గీసుకోవటానికి, కాస్త డబ్బు అడుక్కోవచ్చుగదా! ఉద్యోగం అకుడుక్కోవచ్చుగదా! పోనీలే మళ్ళీ వెళ్ళు అంటాడు. మళ్ళీ జ్ఞానం ఇయ్యి అని



అడుగుతాడు. మళ్ళీ ఇంకోసారి వెళ్ళు అని అడుగుతాడు. మళ్ళీ జ్ఞానం ఇయ్యి అని అడుగుతాడు. అప్పుడు వివేకానందునికి తనశక్తికి వారసుణ్ణి చేసి అతని కుటుంబం యొక్క బాధ్యతే తీసివేయటమే కాక ఆయన ఆధారంగా ఆయన చరిత్రలు చదివిన ప్రతీవాడూ కూడా బాధారహిత స్థితిలోకి వెళ్ళగలిగేటటువంటి శక్తిని ఆపాదిస్తాడు రామకృష్ణ పరమహంస. ఆ రామకృష్ణ పరమహంస చరిత్ర చదివి, ఆ వివేకానందుని యొక్క చరిత్ర చదివి ఆ శారదా మాత యొక్క చరిత్ర చదివి ఎందుకు మనకి ఆ దారిలో వెళ్ళాలని అనిపించుట లేదు? అది నేను అడిగేటటువంటి ప్రశ్నలు. ఎక్కడో ఆ పుస్తకం వ్రాసిన వాళ్ళలోనే లోపం ఉందేమో మనలో లోపం ఉండదని కదా మన ఉద్దేశ్యం. మనం చాలా గొప్పవాళ్ళం. గురువులకే చాతకాదు పాపం మనల్నెలా మార్చాలో చదవండి కాస్త జాగ్రత్తగా ఆ గురుచరిత్రలు. ఎందుకు ఆ గురుచరిత్రలు సిలబస్‌లో పెట్టుకోవటం మీకు ఏవీ మారకపోతే?


షిర్డి సాయి


సత్యసాయి

షిర్డిసాయి, ఒక విజయదశమికి మూడు రోజుల ముందు విపరీతమైనటువంటి ఆస్తమాతో, దగ్గుతో బాధపడుతూ ఆ రోగాన్ని తట్టుకోలేక శరీరాన్ని వదిలేస్తాడు. ఆ బాధ తట్టుకోలేక. అనేక మందికి బాధ తగ్గించగలిగినటువంటి ఆ షిర్డిసాయి తను ఆస్తమా యొక్క బాధను భరించలేక పోయాడు అంటే ఆ ఆస్తమా యొక్క బాధ ఎంత సీరియస్‌గా ఉండుంటుందో మీరు ఊహించుకోండి. ఖండ యోగము చేయగలిగినటువంటి యోగి. ఒక యోగి పురుషుడు, సాధనలో పరాకాష్ఠ చెందినటువంటి షిర్డి సాయి, శారీరక బాధను తట్టుకోలేక శరీరాన్ని వదిలేస్తాడు. చాలా మందికి తెలీదు ఆయన ఆ మూడు రోజులలో శరీరాన్ని ఎందుకు వదిలేశాడో. దాని కంటేముందు ఒక నెలా, నెలా పదిహేను రోజుల్నుంచి ఆస్తమాతో బాధపడుతూ ఉంటాడతను. ఇంక ఆ బాధను తట్టుకోలేక ఇక బాబోయ్ నేను ఈ బాధను భరించలేను, షిర్డిసాయి చేత అనిపించగలిగారు ఆ ఆస్తమా వాళ్ళు ఎవరో, అనిపించి శరీరాన్ని వదిలేస్తాడు. వదిలేసినా బాధతో శరీరాన్ని వదిలేయటం అనేది యోగి లక్షణం కాదు కనక ఆ సూక్ష్మ జగత్తుల్లో ఉన్నటువంటి ఆయనకి కూడా మార్గదర్శనం చేయగలిగేటటువంటి. వ్యక్తుల దగ్గరికి వెళ్ళి కొన్ని కారణాల చేత మళ్ళీ మూడు రోజుల తర్వాత తిరిగి వస్తాడు. తిరిగి వచ్చినప్పుడు ఆయనేం చెప్తాడో తెలుసా? నామీద ఇంకొక బాధ్యత పడింది. గదాధరుడు అనేటటువంటివాడు భక్తుల యొక్క రాపిడికి తట్టుకోలేక. భక్తుల యొక్క కోరికలు తీర్చుకోవటానికి కావలసినటువంటి శక్తి తనంతట తాను ఇచ్చుకోవటానికి యిష్టపడక, లేక కాదు యిష్టపడక ఇంక శరీరం వదిలేయదల్చుకున్నాడు. కాని అతను గనక శరీరం వదిలేస్తే అతని తర్వాత వచ్చేటటువంటి వివేకానందునికి కావలసినటువంటి అనుకూలమైనటువంటి వాతావరణం ఏర్పడదు కనక ఆ గదాధరుడి యొక్క మిగిలి పోయినటువంటి పంచే కార్యక్రమం, పట్టాలు పంచుతూ ఉంటారు చూశారా. అలాగే ఆయన ఆధ్యాత్మిక శక్తి యొక్క పట్టాలు పంచేటటువంటి కార్యక్రమం కూడా నేనే తీసుకోవాల్సి వచ్చింది అని చెప్ప మళ్ళా తిరిగి వస్తాడు.

తమాషాగా ఉంటాయి గురువుల మధ్య ఉన్నటువంటి ఇంటర్నల్ లింక్స్. మరి ఈ లింక్ మీలో ఎంత మందైనా గుర్తించారా? మరి గుర్తించకపోతే షిర్డిసాయి చరిత్ర మీరు చదవటం ఎందుకు? తేడాలేం లేవు, రామకృష్ణ పరమహంస ఎక్కడ ఫుల్‌స్టాప్ పెట్టాడో అక్కడ్నుంచి షిర్డిసాయి కంటిన్యూ చేశాడు. షిర్డి సాయి ఎక్కడ ఫుల్‌స్టాప్ పెట్టాడో, అక్కడ్నుంచి సత్యసాయి కంటిన్యూ చేశాడు గురు చరిత్రలో. ఒక చరిత్రకి ఒక చరిత్రకి మధ్య తేడా లేదే. ఒకే

కార్యక్రమాన్ని ఒకళ్ళ నుంచి ఒకళ్ళు అందుకుంటూ పనిచేస్తూ ఉంటే ఆయన శిష్యులు ఇంత పరమమూర్ఖులుగా ప్రవర్తిస్తూ ఉంటే ఏమనుకుంటారో వాళ్ళు కాస్త ఆలోసించండి.

అలాంటి పరిస్థితి కనీసం గురువుకు రానివ్వకుండా ఉంటే, అందరి కార్యక్రమాలు ఒకటే అని మనం కనక తెలుసుకోగలుగుతే, ఏం వెళ్తాం అప్పుడు, అరవిందో దగ్గరికి వస్తాం.



శ్రీ మాతామిర్రా యోగిఅరవిందో

1911లో పాండిచ్చేరిలో తను తన పూర్ణయోగసాధన మొదలెడతాడు.

1911 లో శ్రీరామశర్మ ఆచార్య జన్మ తీసుకుంటాడు. 1911లో హిట్లర్ ఒక విశిష్టమైనటువంటి బళ్ళెం దగ్గర తన విశ్వయుద్ధానికి ప్రణాళికలు వేస్తూ ఉంటాడు అన్నీ ఇంటర్ లింకులే. దాని గురించి చెప్పే టైమూలేదు ఇప్పుడు నాకు. అవసరము లేదు. కాని ఈ 1911 ఎంత ముఖ్యమైనటువంటి సంవత్సరమో.

అదే సంవత్సరములో (1911) పరమాణు రచనగూడా అర్థం చేసుకోవడం మొదలైంది సైంటిష్టులలో.

ఇదంతా ఒకదానికొకటి లింక్. అరవిందో యొక్క పూర్ణయోగ సాధన మొదలు, శ్రీరామశర్మ ఆచార్య యొక్క జననము. హిట్లర్, హిట్లర్‌ని చంపినటువంటి ఒక వ్యక్తి రుడాల్ఫ్‌స్టీనర్ అని ఒక వ్యక్తి ఉన్నాడు. ఆ వ్యక్తే ఉండి ఉండకపోతే ప్రపంచ చరిత్రలో, ఈనాడు మనమందరము గూడా, హిట్లర్ ఇంకా బ్రతికే ఉండి ఉండేవాడు ఈ కాలానికి. ఎంచేతంటే అతను అమృతత్వాన్ని పొందేశాడు అప్పటికే. అతని చేతుల్లో ఉన్నప్పుడు ఎలా ఉండేదో మన దశ, తెలీదు. రాముడే కాకుండా రామరావణ యుద్ధంలో రావణుడే గెలిచి ఉంటే ఈనాడు ఈ ధునిలు అవీ లేకుండా 10 తలకాయలు ఉన్నటువంటి రావణాసురుడ్ని గూడా అక్కడ పెట్టుకుంటూ మనం చప్పట్లు కొట్టుకునేవాళ్ళమేమో. అంచేత ఆ అరవిందో యొక్క సాధన సావిత్రిగా పరాకాష్ట చెందింది. గాయత్రీ మంత్రం యొక్క ఒక స్వరూపము. ఆ గాయత్రి మంత్రం యొక్క సావిత్రీ స్వరూపమే గాయత్రీ స్వరూపముగా మార్చటానికి చేసే ప్రయత్నము శ్రీరామశర్మ ఆచార్య చేశాడని మనం ఏం గుర్తించగలిగాం? అరవిందో చేసిన పనే శ్రీరామశర్మ ఆచార్య చేస్తున్నాడు. తేడా ఏంటి ఆయన సావిత్రిగా దాన్ని పలుచుకుంటే ఈయన గాయత్రిగా మార్చాడు.

ఇంతకీ గాయత్రికి, సావిత్రికి మలుపు ఎక్కడ్నుంచి వచ్చింది? ఎప్పుడైనా సావిత్రి అనేటటువంటి పుస్తకాన్ని తీసి చూస్తేగా. ఎంత అద్భుతమైనటువంటిది ఆ పుస్తకం? అరవిందుల వారియొక్క మానసికస్థితి ఎంత గొప్పది అంటే భగవద్గీత మీద ప్రొద్దున 5 ఉపన్యాసాలు వ్రాసేవాడు, ఆర్యన్ సివిలైజేషన్ మీద మధ్యాహ్నానికి ఓ 5 ఉపన్యాసాలు వ్రాసేవాడు టైప్‌రైటర్ మీద టైప్ కొడుతూ, సాయంత్రం ఎవరో వచ్చి వేదాలు గురించి మాకు అర్థం కావటంలేదండి, వేదాలు అర్థం అయ్యేటట్టు చెప్పండి అంటే వేదాలు మీద ఓ పుస్తకం వ్రాసేవాడు సాయంత్రానికి. అంత మేధావి 'సావిత్రి' అనేటటువంటి పుస్తకం వ్రాయటానికి 49 సంవత్సరాలు తీసుకున్నాడు. వ్రాసాడు మొదటి సంవత్సరం, నచ్చలేదు. మళ్ళీ వ్రాశాడు, నచ్చలేదు. మళ్ళీ వ్రాశాడు, నచ్చలేదు. అలా 49 సంవత్సరాల పాటు వ్రాసిందే వ్రాయటం. వ్రాసిందే వ్రాయటం. ఇక్కడొక కామా సవరించటం, అక్కడొక అక్షరాన్ని సవరించటం. ఆవిధంగా 49 సంవత్సరాలపాటు ఒక



మహాయోగి వ్రాసినటువంటి ఆ పుస్తకాన్ని చదవటానికి మీకు టైమ్ దొరకటలేదు. చూడాలనే అనిపించటం లేదు. ఏవిటా ఖర్మ? కనీసం ఒక మ్యూజియంలో పెట్టుకుని చూసినట్టైనా చూసుకో వచ్చుకదా! అమృతత్వాన్ని భూమ్మీదకు దింపాను అని ఛాలెంజి చేసినటువంటి వ్యక్తి, ప్రతి సంవత్సరము దాన్ని పోలిష్ చేస్తో వస్తూ 49 సార్లు దాన్ని నిగారింపుకు తెచ్చి, మానవజాతికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది అని ఆశతో అందిస్తే సావిత్రీ అనేటటువంటి బుక్‌లో ఏం వ్రాసి ఉందో ఎవడికీ తెలీదు! తమాషా అది.

మనమందరు గూడా భారతీయులమే, సిగ్గుపడాలి భారతీయులమని చెప్పుకోవటానికి. మనమనందరము సాధకులమే, ఇంకా ఎంత సిగ్గుపడాలో? ఒక్కసారి ఆ పుస్తకం తీసి ఏం చెప్పాడో చూడాలని పించటంలే మీకు. సాధన యొక్క పరాకాష్ట. భారతీయులే గనక సాధన చేస్తే ఏ స్థితికి వెళ్ళగలరో ఎంత అద్భుతంగా అందులో సంఘటనలు వ్రాస్తూ ఉంటాడో.

ఫ్రెంచ్. ఫ్రాన్సు. జర్మనీ మధ్య హోరాహోరీగా యుద్ధం జరుగుతూ ఉంటుందప్పుడు. అప్పుడు కొన్ని పద్యాలు వ్రాశాడాయన సావిత్రిలో. ఆ పద్యాల వల్ల ఓడిపోవలసినటువంటి ఫ్రాన్సు గెలిచింది అని ఎంత మందికి తెల్సు. అసలు ఎప్పుడైనా తీసి చూస్తేగా! ఎంత అద్భుతమైనటువంటి మంత్రశక్తి, ఒక దేశాన్ని గెలిపించేటటువంటి మంత్రశక్తి ఆ సావిత్రి పుస్తకంలో ఉంది. దేశాలనే గెలిపించింది అది.

ముస్సోలినీని చంపించింది. హిట్లర్‌ని చంపించింది. జపాన్‌దేశంలో వరల్డ్‌వార్ అయిపోయింతర్వాత గుర్తు తెలియనటువంటి ఒక అతి పిచ్చివ్యాధి ముదిరింది. తెలీదు ఆ వ్యాధి ఏంటో ఎవరికి, డాక్టర్లకి అంతుపట్టలేదు. సావిత్రిలో వ్రాస్తున్నప్పుడు మథర్ చెప్పింది అరవిందోకి, ఇలాంటి పరిస్థితి ఉందక్కడ అని. ఆ సావిత్రి సాధనలోనే ఆయన రెండు శ్లోకాలు, శ్లోకాలు కాదు, స్టాంజాస్ వ్రాస్తాడాయన. జపాన్‌లో ఆ వ్యాధి ఎగిరిపోయింది. ఉన్నాయి అవంతాగూడా చదవం మనం. ఉత్తినే పెట్టామనుకుంటాం.

? ? చాలా మంది అడుగుతారు కదా, ఇంకో గురువును ఎందుకు పెట్టలేదండి? అక్కడ క్రైస్తుని ఎందుకు పెట్టలేదండి? అసలు ఎందుకు పెట్టానో తెలుస్తేగా ! మీకు ఆ గురువుల మధ్య ఉన్నటువంటి సంబంధాన్ని ఆ గురుచరిత్రని మీరు చదువుతే అసలు ఈ పిచ్చిప్రశ్నలు వెయ్యేనే వెయ్యరు మీరు.

సావిత్రీ నుంచి గాయత్రీ వరకు వచ్చినటువంటి శ్రీరామశర్మ ఆచార్య ప్రయత్నాలు.

23 నవంబరు 1926 నాడు కృష్ణ చేతనత్వము దిగగింది అని చాలా గొప్పగా చెప్పుకొంటాడు అరవిందో. సిద్ధిడే అని చెప్పుకుంటారు దాన్ని. ఆ రోజుఎవరి పుట్టినరోజో మీకు తెలిసే ఉంటుంది. సత్యసాయి పుట్టిన రోజు. ఆ రోజు రాత్రి పుట్టాడు సత్యసాయి.ఆ రోజే అరవిందో చెప్పాడు కృష్ణచేతనత్వము భూమ్మీద దిగింది అని. ఒకదానితో ఒకటి లింకు మనం పెట్టుకోగలుగుతే కదా!



శ్రీరామశర్మ ఆచార్య



మాతా భగవతి దేవి

మరి శ్రీరామశర్మ ఆచార్య ఏం చేశాడు. విశ్వకుండలినీ జాగరణ. మీ కుండలినీ జాగరణ చేయటానికే మీరు అవస్థపడుతూ ఉంటారు. అమ్మో కుండలినీ జాగరణా అని. ఒక వ్యక్తిది కాదు, 8 వందల కోట్ల భారతీయులది కాదు,

ప్రపంచంలో ఎన్ని గ్రహాలు ఉన్నాయో మీకు తెలీదు. ఐడియా ఉందా ఎన్ని గ్రహాలు ఉన్నాయో, ఎన్ని సౌరకుటుంబాలు ఉన్నాయో? ఈ సౌరకుటుంబాల యొక్క కుండలినీని మొత్తమూ లేపేసినటువంటి మహావ్యక్తి. ఆ మహావ్యక్తి దగ్గరకు వెళ్ళి మనం ఏం అడుగుతాం? మాకు తలనొప్పి ఉంది, తలనొప్పి తీసేయండి. ఏం అనేది మనం?

అంచేత ఆ గురుచరిత్రలు జాగ్రత్తగా చదువుకోండి. ఆ గురుచరిత్రల యొక్క మహిమలుమీరు తెలుసుకోండి. ఆషామాషీగా చదవకుండా ఆ గురువుకి సమర్పణ అయిపోయి చదువు కోండి. మీలో ఎంతమంది వివేకానందలు బైటికి వస్తారో మీకే తెలీదు, మీ యొక్క సామర్థ్యం. Each soul is potentially divine అంటూ ఉండేవాడు వివేకానంద. మీరు కూడా ఆ స్థాయికి ఎదగ్గలరు, నిర్ణయం తీసుకుంటే.

ఇప్పటికయినా మించిపోయింది ఏమీ లేదు. ఆ దారిలో కనక వెళ్ళేవాళ్ళెవరయినా ఉంటే, ఎలాంటి పరిస్థితులు ఎదురువచ్చినా భౌతిక జగత్తులో మాకు సంబంధం లేదు. తింటే తింటాం, తినకపోతే తినం. బ్రతుకుతే బ్రతుకుతాం. బ్రతక్కపోతే బ్రతకం. చస్తే చస్తాం మాకేమీ అభ్యంతరం లేదు కానీ ఈ భారతీయ సంస్కృతియొక్క అంతాన్ని ఇటో అటో కాచివడపోసేస్తాం ఈ జీవితములో అనే దమ్మునటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే వాళ్ళందరికీ నా ఆహ్వానమే. కాని అందువల్ల మీ బాధలేవైనా ఉంటే ఖచ్చితంగా చెప్పుకోండి. ఉత్తరాలు వ్రాయండి. మీ బాధలు తీర్చటానికే గురువులక్కడ ఉన్నారు. తల్లిదండ్రులు కాదంటానికి నేనెవర్ని.

కానీ నాకు కూడా ఒక బాధ్యత అప్పగించారు. ఏంటి అంటే నేను నవ్వుతూ ఉండేవాడ్ని గురువుగార్ని చూసి మాష్టారూ, మీకు ఎన్నుకోవటము రాదు. మీకు చాతకాదు నేను చేసి చూపిస్తాను అని. వెయ్యిమందివివేకానందులే కదా మీరు కావాలి అంటున్నారు. నేను లక్షమందినిఇప్పిస్తాను నేను మీకు. మీకు చేతకాలేదు చెప్పటం అంతేను. స్పష్టంగా మీరు చెప్పేసి ఉంటే ఇదయ్యా కావాలి నాకు. మీ ప్రాణాలు ఇచ్చేయండి అని మీరు డైరెక్ట్‌గా అడిగేయండి. ఇవ్వగలిగేవాళ్ళు చాలామంది ఉన్నారు. మీరది అడక్కుండా వాళ్ళను ఇన్‌డైరెక్టుగా ఎందుకు అడుగుతారు.

మీ బాధలు నాకొద్దు, మీరెలా జీవిస్తారో నాకొద్దు, మీ కుటుంబ విషయాలు నాకొద్దు, నేను మిమ్మల్ని వివేకానందులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటున్నాను. అంతే మన సంబంధం. అంతే మన రిజిస్ట్రేషన్. ఆవిధంగారిజిష్టర్ చేసుకునేటటువంటి ఉత్సాహం ఉన్నటువంటివాళ్ళు, కేవలము మీ పంచప్రాణాలను ఇచ్చేయగలిగేవాళ్ళు ఎవరైనా ఉంటే కాస్త మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి ఈ రోజు రాత్రి. ఉంటే రేప్రొద్దున్న నన్ను కలవండి. ఏం చేద్దామో ఆలోచిద్దాం.

కానీ ఇదంతా ఉంటూ మీరు కష్టపడమని నేనేం చెప్పటం లేదు. మీ బాధలు, బాధలు చెప్పుకుంటూనే ఉండండి. కర్మవశాత్తు నేను చేయగలిగిందంతా, గురువులు చేయగలిగిందతా ఖచ్చితంగా మీ బాధలు, ఖచ్చితంగా తీరుతాయి అయి. గురువు దయార్ద్ర హృదయుడు కదా! అతని ముందు ఉన్నవాడు బాధపడుతూ ఉంటే అతను చూళ్ళేడు. కానీ ఆ బాధలు అలా వస్తూనే ఉంటాయి తరంగాల్లాగా, ఆ బాధలకు అంతెక్కడ ఉంది? కూతురు పెళ్ళి తరువాత మనవడి పెళ్ళి, మనవడి పెళ్ళి తర్వాత మునిమనవరాలి పెళ్ళి, మునిమనవరాలి పెళ్ళి తర్వాత ఇంకా అది అలా వస్తూనే ఉంటుంది. ఎప్పుడో అక్కడ దానికి మీరు ఫుల్‌స్టాప్ పెట్టేసుకోవటానికి ఎప్పుడో అనుకోకుండా ఆ బాధ్యత అంతా గూడా గురువుల మీద పడేసి, దాని గురించి మేము ఏవిధంగాను బాధపడకుండా మీరేదో చెప్తున్నారు గదా, ఈ సావిత్రి అని, విశ్వకుండలినీ జాగరణ అని దాని గురించి మేం చదువుకోవాలని ఉంది. మాకు నేర్చుకోవాలని ఉంది. కేవలమూ ధాని గురించేమేం మాట్లాడుతాం. దాని గురించే మీతో మాట్లాడుతాం అనేవాళ్ళు ఎప్పుడూ అర్ధరాత్రయినా నాదగ్గరకు వచ్చేయ్యొచ్చు. ఇవాళ కూడా వచ్చేయవచ్చు. ఆ మూడ్‌లో ఉన్నవాళ్ళు ఎవరైనా ఉంటే రాత్రి 9 గంటలకి C.V.V. ప్రేయర్ అయి పోయింతర్వాత త నేను ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చేయండి.

ఆ గురువుల యొక్క అనుగ్రహము మీ మీద సర్వదా వర్షించాలని, భారతదేశములో పుట్టినటువంటి మనము ఆ గురువుల యొక్క అనుగ్రహానికి పాత్రులు అవుతూ ఉండాలని కోరుకుంటూ, మీరు ఎల్లప్పుడూ సుఖంగా ఉండాలని ఆశిస్తూ. . .

స్వస్తి.



# త్రిపురాంతకం సాధనా శిబిర ప్రారంభోపన్యాసము



అగస్త్య మహర్షి

(ది. 7-8-97 నుండి 9-8-97 వరకు త్రిపురాంతకంలో జరిగిన శ్రీవిద్యోపాసన విశిష్ఠ సాధనా శిబిరములో 7-8-97 రాత్రి గం॥ 11-15 లకు మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారిచే యివ్వబడిన శిబిర ప్రారంభోపన్యాసము).

మళ్ళీ నేను కళ్ళు తెరవమనేంత వరకు మీరు తెరవకుండా చాలా జాగ్రత్తగా వినండి. లలితా సహస్రనామం ఒక అత్యద్భుతమైనటువంటి సహస్రనామం. చరమే జన్మని తథా శ్రీవిద్యోపాసకో భవేత్ అంటాడు. హయిగ్రీవుడు, అగస్త్యుడు, ఈ ఇద్దరూ కూడ అద్భుతమైనటువంటి ఆ గురుశిష్యులు ఇద్దరూ కూడ ఎలాంటి గురుశిష్యులు అంటే ఆ గురువు అతనికి కొన్ని మంత్రాలు ఇవ్వలేదు అని చెప్పి మూడు సంవత్సరాలపాటు పట్టుకున్నటువంటి కాళ్ళు వదలేట్ట ఆయన. ఈయన మూడు సంవత్సరాలపాటు ఏమీ చెప్పలేదు. అర్ధం చేసుకోండి ఆ స్థితి. ఎలాంటి గుడిలో మీరు ఉన్నారో? వర్షత్రయం, మూడు సంవత్సరాలపాటు ఆ గురుశిష్యులు, శిష్యుడు గురువు కాళ్ల వదలడు, గురువు నోరు విప్పడు. ఎప్పుడు నోరు విప్పుతాడు, స్వయముగా లలితా దేవే ప్రత్యక్షమై వీడు యోగ్యుడు, వీడికి అర్హత ఉంది. వీడికి నువ్వు తప్పని సరిగా ఆ జ్ఞానాన్ని ఉపదేశించు అన్నప్పుడే ఆయన ఉపదేశిస్తాడు. లలితాదేవి యొక్క మొదటి 16 శ్లోకాలు లలితా సహస్రనామంలో, ఈ త్రిపురాంతక గుడిలో మూర్తీభవించి ఉన్నాయి. First 16 stanzas అద్భుతమైనటువంటి క్షేత్రానికి వచ్చి మీరు కంప్లీట్ మౌనంగా ఉండిపోండి. ఇంక ఇక్కడ కేవలం ఏదో వంట సామాన్లు తెచ్చేవాళ్లో, ఎవరో కార్యకర్తలో, వాళ్ళు కూడా నా కోరిక ఏంటీ అంటే పెదిమలు చాలా తక్కువ విప్పి చెవి దగ్గర నోరుపెట్టి మాట్లాడండి. చాలా శాంతంగా ఉండండి. మీరు ఎంత శాంతంగా ఉంటే మీకు అంత లాభం. ఎక్కడ్నుంచో వచ్చాం. కూర్చున్నాం ఇక్కడ. ఇక్కడ కూడా మిగతా మాటలు, మిగతే విషయాలు ఏవీ లేకుండా ఈ క్షణం నుంచీ గూడా నిరంతరము కళ్ళుమూసుకుని మీ హృదయంలోకి జొచ్చుకోటానికి ట్రై చేయండి. ఎంత మంది ఉన్నాం మనమిక్కడ, వేరువేరుగా. ఎవ్వరూ ఎవరితోనూ మాట్లాడకండి. ఎంత అవసరమైనా మాట్లాడకండి. చెప్పకండి ఎవరికీ ఏమి. చాలా సైలెంట్‌గా, మౌనంగా ఇవాళ రాత్రి గడుపుదాం మనం. ఆ గడపుతోన్నపుడు మీకు నిద్రవస్తే నిద్రపోండి. దానికి కావలసిన ఏర్పాట్లు చేసుకుందాం. మాట్లాడద్దు అన్నాను కానీ మిగతా ఏర్పాట్లు చేసుకోవద్దు అని అనటం లేదు.

కానీ గుడి ప్రాంగణంలో మనతోపాటు అనేకమంది ఋషులూ, అనేక మంది దేవతలు కూడా ఈ క్షణంలో తిరుగుతున్నారు అన్నది మీరు నిరంతరం గుర్తుంచుకోండి. అంచేత మీరు అడుగుతీసి అడుగులేస్తోన్నప్పుడు ఏ దేవత మీద కాలుపడుతోందో, ఏ ఋషి యొక్క శరీరం మీద కాలుపడుతోందో మీకు తెలీదు. చాలా జాగ్రత్తగా తడుముకుంటూ చాలా కేర్‌ఫుల్‌గా కనుక మీరు అడుగువేస్తే ఖచ్చితంగా మీరు ఆ ఋషులు, దేవతల యొక్క దర్శనాన్ని పొందగలుగుతారు. మీరు చూడాలది అంతే. చాలాసార్లు నేను ఉదాహరణలు చెప్తాను కదా! ఇప్పుడక్కడ ఆ మండపం మీద కొన్ని కర్రస్తంభాలు పాతి ఉన్నాయి. ఎన్ని స్తంభాలు ఉన్నాయి. తెలీవుమనకి. ఇప్పుడు కళ్ళు తెరచి లెక్కపెట్టుకోవాలి మనం. ఎంచేత, ఇందాక మనము గమనించలేదు వాటిని. ఉన్నాయి అవి అక్కడ. అలాగే ఈ ప్రాంతంలోనే, ఈ క్షణంలోనే చాలా మంది దేవతా శక్తులు, ఋషులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నారు అన్నది ఏ విధమైనటువంటి అనుమానమూ లేదు. గ్యారంటీ అది. మీకు ఆ అనుభూతి కావాలి అంటే ముందు మీ నోరు కాదు సైలెన్స్ అవటం, నోరుతో పాటు మనస్సు కూడా సైలెన్సు అవ్వాలి. నేను నోటితో మాట్లాడుతూ ఉంటాను మాష్టారు, మనసు సైలెన్స్ అంటే అసంభవం అది. The reverse is not true. భౌతికంగా మీరు మౌనంగా ఉంటే మనస్సు సైలెన్స్ అవుతే అవుతుంది. అవకపోతే అవదు. అవకపోవచ్చు. కానీ మనస్సు సైలెంట్ అవుతే మాత్రం మీరు మాట్లాడలేరు. అంచేత సైలెన్స్ ప్రాక్టీస్ చెయ్యండి. మాట్లాట్టం నేను ఇంక ఆపేస్తాను.

కార్యక్రమాల వివరణ రేపు 'అమ్మ' ఎలా చెప్తే అలా చేద్దాం. కానీ కార్యక్రమాలలో మూడు ఐటమ్స్ మాత్రం మనం ఖచ్చితంగా జేస్తాం మనం. ఒకటి ఏంటీ అంటే గాయత్రీ మంత్రజపం ఒక గంట, టైమింగ్స్ మనం ఇప్పుడు నిర్ణయించుకోవద్దు. కానీ గాయత్రీ మంత్రజపం ఒక గంట చేస్తాం మనం. షోడశీవిద్య మంత్రజపం ఒక గంట జేస్తాం వేరు వేరుగా. అనుగ్రహ మాలా మంత్రాన్ని నిద్రలేవగానే ఒకసారి మాత్రమే ఇక్కడా చేసుకుంటాం. తరువాత రేపటి కార్యక్రమంలో ఒక గంట గాయత్రీ మంత్రజపం, ఒక గంట షోడశీవిద్య మంత్రజపం. దాని తర్వాత మూడు సార్లు పొద్దున్న, మధ్యాహ్నం, సాయంత్రం లలితా సహస్రనామము, దత్తనామ సహస్రనామము జరుగుతాయి. ఇవి సాధనాత్మంగా జరుగుతాయి. ఇవి కాకుండా ఒక రెండు గంటల పాటు మనం వీలు తీసుకుని లలితా సహస్రనామాల్లో ఉన్నటువంటి నామాలయొక్క ఆ పదహారు శ్లోకాలతో మనం ఏ దేవి యొక్క సమక్షంలో, ఏ మాత యొక్క సమక్షంలో కూర్చుని ఈ సాధన నిర్వహిస్తున్నామో ఆ దేవి యొక్క మొదటి 16 శ్లోకాల గురించి క్రమక్రమంగా ఈ రెండు రోజుల్లోనూ తెలుసుకుందాం. స్వస్తి. కళ్ళు తెరవకండి. లేవకండి గబుక్కుని ఒక 10ని॥ 15ని॥ కూర్చోండి. పడక ఏర్పాటు చేసుకోదలచుకున్న కార్యకర్తలు మత్రమే లేచి చూడండి దాని గురించి ఏర్పాట్లు.

ఋషుల స్పర్శ మీరు పొంది తీరుతారు. మనము ఎంత ఆతృతగ వాళ్ళ గురించి ఆలోచిస్తున్నామో, అంతకంటే ఎక్కువ ఆతృత వాళ్ళు చూప్తిన్నారు. కానీ మనం వాళ్ళని గమనించేటటువంటి స్థాయిలో ఉండటం లేదు. కొంచెం ప్రయత్నం చేయండి. కనీసం ఈ కేంప్‌లో అయినా గర్వంగా నేను ఒక మాటా మాట్లాడలేదు, అనుకోండి. మీలో చాలామందికి మాట్లాడాల్సిన అవసరం లేదు, కార్యకర్తలు మాత్రమే మాట్లాడాల్సి వస్తుంది. మిగతావాళ్ళసలు మేం కార్యక్తలం కాదు అని చాలామందికి తెల్సు, వాళ్ళు మాట్లాడకండి. కార్యకర్తలు కూడా 99.9% సౌజ్ఞలే. అర్థం కాకపోతే అర్థం అయ్యేట్టు ట్రై చేయండి, చెప్పటానికి సౌజ్ఞలతో. అప్పటికే అర్థంగాకపోతే చెవి దగ్గరికి నోరుపెట్టి ఎంత మంద్ర స్వరంలో మీరు చెప్పగలుగుతారో శ్రీ శైలంలో ఉన్నటువంటి భ్రమరాంబికాదేవి యొక్క స్వరూపం అదీ, ఆ మౌన స్వరూపము, భ్రమరనాదము. అంచేత ఋషుల స్పర్శ, దేవతల స్పర్శ, ఋషుల స్పర్శ, దేవతల స్పర్శ అనుభూతి చెందండి. ఇక్కడే ఉన్నారు వాళ్ళు. ఇంత దూరం మనం వచ్చాం. అద్భుతమైనటు వంటి వాతావరణము వదులుకోకండి దాన్ని. కళ్ళు మూసుకునే ఉండండి. కార్యకర్తలు మాత్రమే ఎరేంజ్‌మెంట్స్‌కి ఇద్దరో, ముగ్గురో లేవండి. అదిగూడా రామసుబ్బయ్య వచ్చి మిమ్మల్ని ముట్టుకున్నప్పుడు కదలండి కార్యకర్తలు. మిగతావాళ్ళు సాధ్యమైనంతవరకు మాట్లాడకండి. ఒకవేల వర్షపు చినుకులు అవీ పడినా మాట్లాడుకోము. సైలెంట్‌గా గుడిలోపలికి వెళ్లిపోతాం మనం.

స్వస్తి



# శ్రీవిద్య - ఒక పరిచయము



(ది. 7-8-97 నుండి 9-8-97 వరకు త్రిపురాంతకంలో జరిగిన శ్రీవిద్యోపాసన విశిష్ట సాధనా శిబిరములో 8-8-97 రాత్రి గం॥ 7-40 లకు మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారిచే యివ్వబడిన శ్రీవిద్య)

ఓం. . . ఓం. . ఓం. . .
గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవేనమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పధం దర్శితంయేన తస్మై శ్రీ గురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం చందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్ (3 సార్లు)

ఈ కేంప్ పెట్టటంలో ఉన్న ముఖ్య ఉద్ధేశ్యము మీకు తెలియాలి, తెలిశాక దాన్ని మీరు సాధించగలరు అని విశ్వసిస్తూ, దీని వెనకాతల ఉన్న 5000 సంవత్సరాల చరిత్రను క్లుప్తంగా చెప్తాన్నేను మీకు. ఇవాళ ఈ సాధనా కేంప్‌లో పాలుపంచుకొంటున్న వాళ్ళందరూ కూడా కారణ జన్ములే. ఇది అతిశయోక్తి కాదు. మిమ్మల్ని ఉత్సాహపరచటానికి చెప్పినటువంటి మాటలు కావు. Facts. కానీ కారణజన్ములకి వాళ్ళు కారణ జన్ములు అని తెలీదు. ప్రతీ అవతారానికీ జరిగేటటువంటి గందరగోళం ఇదే. ప్రతీ అవతారానికీ కూడా మన గురుదేవుల యొక్క చరిత్ర గనక మనం చూస్తే ఆయన ఇదివరకు జన్మలు అద్భుతమైనటువంటి జన్మలు. కబీర్‌దాస్ మామూలు వ్యక్తా? సమర్థగురు రామదాస్, ఎంత అద్భుతమైనటువంటి వ్యక్తిత్వం అది! శ్రీరామకృష్ణ పరమహంస. కాని 16వ యేట వరకు అసలు అయనకి చదువు అబ్బలే. వాళ్ళ తల్లిదండ్రులు ఆయన్ను చదువుకోమని పోరాడారు. చదువు అబ్బలేదు. కర్మసిద్ధాంతం ప్రకారం మీరు కాస్త జాగ్రత్తగా ఆలోచిస్తే తెలుస్తుంది. ఎందుకు చదువు అబ్బలేదో.

కబీర్‌దాస్ చాలా గొప్పగా రాసుకుంటాడు "మసి కాగద్ హాథ్ లగియోం నహి." తెలుసా అర్థం ఏంటో? మసి అంటే మసి అనికాదు, ఇంక్, కాగితాన్ని అసలు నా జీవితంలో ఎప్పుడూ ముట్టుకోలేదన్నాడు. సమర్థగురు రామదాస్, మొదట్నుంచీ తండ్రి లేడు కనక అన్నయొక్క బాధ్యతారహితమైనటువంటి ఆదరణకులోనై అల్లరిచిల్లరగా తిరుగుతూ, తల్లి ప్రయత్నం మీద పెళ్ళిపీటల వరకు వచ్చి పారిపోతాడు. బాధ్యతారాహిత్యం అక్కడ గుర్తుంచుకోండి. ఏం, ఎందుకు ఇదంతా నేను ఉదాహరణ ఇస్తున్నానూ అంటే నేను సమర్థ గురు రామ ‐ని, శివాజీకి గురువుని,భారతదేశ స్వాతంత్ర్యానికి కావల్సినటువంటి బ్యాక్‌గ్రౌండ్, పృష్ఠభూమిని నేను తయారు చెయ్యాలి అని ముందే తెలిసివుంటే నిజంగా ఆయనకి పెళ్ళివరకు వచ్చేది కాదు ఆ కండిషన్. అందుకు మీకు అర్థం అయ్యేటట్లు చెప్తున్నా. అక్కడ అర్థం అయింది. ఏమర్థమయ్యింది, తనేదో గొప్పవర్క్ చెయ్యాలి అని కాదు. తను ఏదో ఇరుక్కుంటున్నాడు. ఇరక్కోపోతున్నాడు అనుకొని. ఆ విధంగా అక్కడ పెద్ద చదువురాలే. రామకృష్ణ పరమహంస 5వ క్లాస్. మరి తరవాత జన్మలో ఎన్ని క్లాసులు చదువుతాడు? కర్మసిద్ధాంతం గురువులకి కూడా వర్తిస్తుంది. ఇది ఎందుకు స్పెసిఫిక్‌గా చెప్పాను అంటే చాలామంది తల్లిదండ్రులు నా దగ్గరకి వచ్చి మా పిల్లవాడు యూనివర్సిటీ ఫస్ట్ రావాలి అని అడుగుత్తారు. ముగ్గురు తల్లిదండ్రులు ఒకేసారి అడుగుతారు. నేను కన్‌ఫ్యూజ్ అయిపోతా. ఒకే సంవత్సరంలో ఒకే క్లాసులో ముగ్గురు పిల్లలకి యూనివర్సిటీ ఫస్ట్ ఎలా వస్తుంది అని, రాదు. ఇది ఎందుకు చెప్తున్నాను అంటే చదువు కాదు ముఖ్యం అక్కడ. కబీర్‌దాస్ చదువుకోలే, సమర్థగురు రామదాస్ చదువుకున్నట్టు దాఖలాలేం లేవు. శ్రీరామకృష్ణ పరమహంస చదువుకున్నట్టు దాఖలాలేం లేవు. శ్రీరామశర్మ ఆచార్య ఖచ్చితంగా చదువుకోలేదు. ఎలిమెంటరీ స్కూలు గూడా నేను ఒక రోజో రెండు రోజులో వెళ్ళాన్నేను, తరువాత వెళ్ళలేదు అని ఆయన "ఆత్మకథ"లో వ్రాసుకుంటాడు.

కానీ ఇంత గొప్ప వ్యక్తిత్వం కలిగినటువంటి వాడికి కూడా తన 42వ ఏట వరకు ఏమి చేయాలో తెలీలేదు. జాగ్రత్తగా అర్థం చేసుకోండది. 42వ యేట వరకు ఆయనకి స్పష్టమైనటువంటి అవగాహన లేదు. ఏదో చేయాలి, ఏదో సాధించాలి అనేటటువంటి తపన ఉంది కాని ఆయనకి, ఆ తపనవల్ల ఆయనేదో చేశాడు, ఉపాసన చేశాడు, సాధనచేశాడు తప్ప ఆ సాధనలను నేను ఈవిధంగా ఉపయోగించుకోవాలి అనేటటువంటి బాక్‌గ్రౌండ్ లేదు. కారణ జన్మలను గురించి చెప్తున్నాన్నేను. మనము కూడా ఇక్కడ ఏకత్రితమవటానికి వెనకాతల 5000 సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ గుడికి ఎంత పాత చరిత్ర ఉందో అంత పాత చరిత్ర ఉంది. కబీర్‌దాస్‌కి, రామకృష్ణ పరమహంసకి, శ్రీరామశర్మ ఆచార్యకి వాళ్ళ భవితవ్యం ఎలా తెలీలేదో అలాగేమనకీ తెలీటం లేదు.

C.V.V., ఈయనకి రెండో పెళ్ళయి 42వ ఏట బ్లావెట్స్కీతో కొన్ని గంటలపాటు కూర్చోగలిగినటువంటి పరిస్థితి ఏర్పడేంత వరకూ కూడా ఆయనకి spiritualism మీద ఏమీ అవగాహన లేదు. నథింగ్ జీరో, ఏ జీరో. బ్లావెట్స్కీతో కూర్చున్నాక కుంభయుగానికి నేను, ఎక్వేరియన్ ఏజ్‌కి, నూతన యుగానికి నేను రూపకల్పన చెయ్యాలి. బ్లావెట్స్కీతో కూర్చున్నాడు. ఏం అనుభూతులు వచ్చాయో మనకు తెలీదు. వచ్చే ఉంటాయి అనుభూతులు. ఒక రోజే కూర్చున్నాడు బ్లావెట్స్కీతో. తర్వాత సీక్రెట్‌డాక్ట్రిన్ చదివాడు. ఆ సీక్రెట్ డాక్ట్రిన్ నుంచి ఒక చిన్నమెడిటేషన్ టెక్నిక్ ఇచ్చాడు మనకి ఆయన. చాలా చిన్న మెడిటేషన్ టెక్నిక్. అది C.V.V. ని కించపర్చటానికి నేను చెప్పటంలే. తినలేని బ్రాహ్మలు ఎదురుగుండా అనంతమైన బండారం, జ్ఞానబండారం ఉన్నా, ఉపయోగించుకోలేము. సీక్రెట్ డాక్ట్రిన్ బుక్ చదివి ఒకడు C.V.V. అవ్వగలుగుతే, మనం ఎందుకు కాలేకపోతున్నాం? ఎందుకు కాలేకపోతున్నాం ఎందుకు కాలేకపోతున్నాం అంటే, నమస్కారమ్స్ మాస్టర్ C.V.V. మా తిండి కూడా నువ్వే అరగదియ్, మా ఉద్యోగాలు కూడా నువ్వే చెయ్, మా పిల్లల్ని గూడా నువ్వే చదివించు. మన పారాసైట్, గురువుమీద ఆధారపడటం చాలా ఎక్కువయిపోయింది మనకి.

మిగతా విద్యలలో గురువు మీద మీరు ఆధారపడరు. గురువు మీద మీరు ఏం చేస్తారూ, డైరెక్షన్ తీసుకుంటారు. దిశ తీసుకుంటారు. ఒక మేథమేటిక్స్ కాని, ఒక కెమిస్ట్రీకాని, ఓ ఫిజిక్స్ కాని, ఓ ఆర్ట్స్ కానీ ఎనీథింగ్, ఎనీ సబ్జెక్ట్. గురువు దగ్గర మీరు కేవలము డైరెక్షన్ తీసుకుంటారు. తరువాత మీరేం చేయరు. ఎం.ఏ. ఇంగ్లీషు చదివేస్తారుమీరు. ఎం.ఏ. ఇంగ్లీష్ చదివిన తరువాత షేక్స్పియర్ చెప్పినవే నేను వింటాను. షేక్స్పియర్ వ్రాసిన పుస్తకాలే చదువుతాను అని అంటారా ఎవరైనా? అనరు. కానీ ఎం.ఎ. ఇంగ్లీష్ చదవటంలో మన అంతరార్థం ఏంటీ, ఇంగ్లీషు భాషలో ఏ పుస్తకం వ్రాసినా అర్థం చేసుకునేటటువంటి సామర్థ్యాన్ని నేను పెంచుకుంటున్నాను. ఇదీ మాస్టర్ ఆఫ్ ఇంగ్లీష్ అంటే ఎం.ఏ.



డిగ్రీ అంటే. అలాగే హిస్టరీ డిగ్రీ అంటే, ఎకానమిక్స్ అంటే. అంతే తప్ప ఆ డిగ్రీ పొందినటువంటి వ్యక్తి ఆ సబ్జెక్ట్ మీద ఉన్న ప్రతీ పుస్తకాన్ని చదువుతాడు అని మనం అనుకోం గదా! ప్రతీ పుస్తకం చదవం. కానీ ఏమవుతుంది ఆ డిగ్రీ పొందుతే ఫిజిక్స్‌లో ఎం.ఏ. చేస్తే, ఖచ్చితంగా మనం ఏం చెప్పగలం అంటే ఫిజిక్స్‌లో ఏదైనా పుస్తకం అచ్చవుతే వాడికి అర్థం అవుతుంది. వాడు చదవగలడు. చదివి మనకు అర్థం అయ్యేటట్టు చెప్పగలడు. అలాగే 'లా'లో చేశాడు, M.L. చేశాడు. అంటే 'లా'లో ఎన్నో పుస్తకాలు అచ్చయి ఉంటాయి. అన్నీ చదువుతాడనా, అవసరం అవుతే వాడి దగ్గరకి ఏదైనా ఒక 'లా' పుస్తకాన్ని తీసుకువెళితే అర్థం చేసుకోగలడు. 'లా' పరంగా, న్యాయశాస్త్రపరంగా.

మనము రెండు మంత్రాలు ఇవాళ ఇక్కడ చేస్తున్నాం మనం. పొద్దున్న గాయత్రీమంత్రం, నిన్న సాయంత్రం గాయత్రీ మంత్రమే చేయమని చెప్పాను చాలా మందికి ఇవాళ ఇప్పుడు ఏం చేయమని చెప్పాను. చేశారా? షోడశీమంత్రం చేయమని చెప్పాను నేను. ఇవి రెండు మంత్రాలు. ఈ రెండు మంత్రాలు చేయమనటంలో, మీరు చేయటంలో అంతరార్థం ఏమిటి అంటే ఈ రెండు మంత్రాల వెనక ఎంత ప్రాచీన చరిత్ర ఉన్నదో ఆ ప్రాచీన చరిత్ర మొత్తానికి మీరు వారసులు. లేకపోతే ఇక్కడికి రాలేరు. వస్తామనుకొని మానేసిన వాళ్ళు చాలామంది ఉన్నారు. దీని కొరకు రానివాళ్ళు ఇక్కడ ఉండిపోయారు. కారణం అర్థం చేసుకోండది. కానీ ఎప్పుడూ జరిగేటటువంటి ప్రమాదం ఏంటి అంటే ఎంట్రన్స్ కోసం MBBS, ఇంజనీరింగ్ ఎంట్రన్స్ కోసం EMCET పరీక్షలు రాస్తారు పిల్లలు, ర్యాంక్ వస్తుంది. ర్యాంక్ వచ్చాక ఇంజనీరింగ్ కాలేజీలో జాయిన్ అవుతారు, మెడికల్ కాలేజీలో జాయిన్ అవుతారు. తరవాత చదవటం మానేస్తారు, చాలమంది పిల్లలు. నాకు చాలామంది పిల్లలు ఉత్తరాలు వ్రాస్తూ ఉంటారు. EMCET లో ర్యాంక్ వచ్చి జాయిన్ అయిపోయిం తర్వాత మాష్టారు మేం చదవలేకపోతున్నాం, మరి చదివింది గుర్తుండటం లేదు. కారణం ఏంట? EMCET పరీక్ష వ్రాసి అంతా గుర్తున్న వ్యక్తులకి బిగినింగ్స్‌లో First year of Engineering కాని MBBS లో కాని గుర్తు ఉండకపోవటానికి కారణం ఏమిటీ అంటే అంతవరకు ఉన్నటువంటి ఆ ఇంట్రస్ట్ అంతవరకు మీకు ఉన్న ఆ లక్ష్యం మీద ఉన్నటువంటి గోల్ పోయింది. ఇప్పుడూ అదే జరుగుతోంది.

మీరు గాయత్రీ మంత్రం చేస్తున్నారు, షోడశీమంత్రం చేస్తున్నారు, దేనికొఱకు? మీకు ప్రమోషన్స్ రావటానికా? మీ జీవితంలో ఉండేటటువంటి కుటుంబ సమస్యలు నివారించుకొనుటకా? అవి కూడా నివారించబడతాయి. అవి సైడ్ ప్రోడక్ట్స్. మిలట్రీలో మనిషి జాయిన్ అవుతాడు. ఒక కెప్టెనో, కల్నలో, లెఫ్టినెంట్ కల్నలో ఏదో అవుతాడు. వాడు అయిన మరుక్షణం ఏమవుతుంది వాడికి క్వార్టర్స్ ఇస్తారు. ఫ్రీ క్వార్టర్స్ ఇస్తారు. వాడు ఎక్కడికి వెళ్ళాన్నా కూడా కారో, జీపో రెడీగా ఉంటుంది. వాడి పిల్లలకి ఫ్రీగా సీట్లొస్తాయి. కోటా ఉంటుంది వాళ్ళకి సర్వీస్‌మెన్ కోటా అని. కాని ఇదంతా ఎందుకొచ్చిందీ అంటే వాడు మిలట్రీలో జాయిన్ అయ్యాడు కనక కాదు, మిలట్రీలో వాడు ఎందుకు జాయినయ్యాడు దేశాన్ని రక్షించటానికి, అవసరం వచ్చినప్పుడు. అవసరం వచ్చినప్పుడు దేశాన్ని రక్షించటానికి మిలట్రీలో జాయిన్ అయ్యాడు కనక, దానికి తగినట్టు సైడ్‌ఎఫెక్ట్స్ వస్తూ ఉంటాయి. అదేవిధంగా గాయత్రీ యొక్క సైడ్‌ఎఫెక్ట్స్ సౌభాగ్యం, షోడశీ యొక్క సైడ్ ఎఫెక్ట్స్ భోగము, మోక్షము రెండూ. గురువు యొక్క సైడ్‌ఎఫెక్ట్స్, దత్తాత్రేయుడు యొక్క సాధనయొక్క సైడ్‌ఎఫెక్ట్స్ భోగమోక్ష ప్రదాయనమః రెండూఇస్తాడు. సైడ్ ఎఫెక్ట్స్ అవి. 'మోక్షము' కూడా సైడ్ ఎఫెక్టే, మీరు అర్థం చేసుకోండి నేను చెప్తానదేదో. సుఖాలు ఒక్కటే సైడ్‌ఎఫెక్ట్ అనటంలే నేను, మోక్షము కూడా సైడ్‌ఎఫెక్టే.

మోక్షము కోసము సాధన చేయలేదు మన ఋషులు. సుఖాల కోసం మన ఋషులు సాధన చేయలేదు. మరి దేని కోసం 'సాధన' చేశారు, దేనికోసం ఈ మంత్రాలు కనిపెట్టారు, దేని కోసం ఈ గుడి ప్రాదుర్భ వించింది? ఈ గుడి యొక్క బ్యాక్‌గ్రౌండ్ ఏమిటీ అంటే ప్రపంచానికి భారతదేశం చాలా ఇచ్చింది.

అంకెలు ఇచ్చింది మేథమెటిక్స్‌లో.

జ్యోతిశ్శాస్త్రాన్ని ఇచ్చింది.

ఆయుర్వేదాన్ని ఇచ్చింది.

ఇంకా ఆయుర్వేదాన్ని ఎందుకిచ్చిందో ఎవడికి తెలియటంలే అసలు మెడిసిన్‌లో. మెడిసిన్, ఇప్పుడున్నటువంటి మెడిసిన్ ఏంటీ అంటే రోగం వచ్చాక చెయ్యికోసేయ్, కాలు కోసేయ్, తల తీసేయ్, గుండె తీసేయ్. రోగం వచ్చాక.

రోగం రాకముందు ఏం చేయలేడు డాక్టరు. ఏ డాక్టరయినా ఈ కాలంలో అంతే కదా! రోగం రాకముందు మందేం ఇస్తాడు. రోగం వచ్చాక అబ్బా, ఆ సీరియస్‌నెస్ ఆఫ్‌దట్ మెడిసిన్. కానీ మెడిసిన్ గురించి మాటవస్తే నాకు ఇంకోసారి బాగా నవ్వు వస్తుంది. అసందర్భమే ఈ విషయం. MD DmXYZ డాక్టరు, XYZ అంటే నాకు గుర్తులేదు. చాలా పెద్దతోక ఉంది. MDDMXYZ కార్డియాలజీ, వెళ్ళాన్నేను ఆయన దగ్గరికి. ఏదోలెండి కొంచె ఆరోగ్యం బాలేదు, గుండె టక్ టక్, తుక్ తుక్ అంటోంది అన్నా. అలాగా అన్నాడు. ఏం చేశాడు రిఫర్, ఎవరికి రిఫర్ చేశాడు 8వ క్లాసు ఫెయిల్ అయినటువంటి వాడు ఒక లాబ్ ఓపెన్ చేశాడు. ECG మిషను కొనుక్కున్నాడు వాడు, ECG మీటలు నొక్కుతాడువాడు. వాడు మీటలు నొక్కాక వాడు రిపోర్ట్ రాశాడు. ఫలానాచోట ఇలా వుంది. ఫలనా చోట ఇలావుంది అని. ఆ రిపోర్ట్ వాడు చదివాడు, చదివి మందిచ్చాడు. నాకు ఈనాటికీ డౌటే MD DM XYZ నాకు మందిచ్చాడా, 8వ క్లాసు ఫెయిల్ అయినవాడు నాకు మందిచ్చాడా అన్నది ఇప్పటికీ నేను తేల్చుకోలేకపోయాను. అనుమానం నాకు.

కాని ఆయుర్వేదం ఏమిటి, అసలు మీకు రోగరహితమైనటువంటి శారీరక స్థితి. అసలు రోగమే రాకూడదు మీకు. నందామ శరదః శతమ్ . . . . శరదః శతమ్. ఇవాళ పొద్దున్న గాయత్రీ మంత్ర దీక్ష ఇస్తోన్నప్పుడు ఋషులు ఇచ్చినటువంటి వాక్కుని వినుంటారు. రంగనాథ్ ఉన్నాడా, కనిపించటం లేదే ఆ అక్కడ. ఏంటక్కడ మన ఉద్దేశ్యం 100 ఏళ్ళు హాయిగా బతకాలి, సుఖంగా బతకాలి, ఆనందంగా బతకాలి. చూపు సమానంగా ఉండాలి. చెవులు సమానంగా ఉండాలి. నాకు వినికిడి సమానంగా ఉండాలి అని ఆ మంత్రం అర్థం. అంతే తప్ప నాకుమోక్షం కావాలి అని కాదు అర్థం. అది ఆయుర్వేదం. అదేది, ఇంకా అసలు ఆ వైద్య విధానమే రాలేదు. కాని ఆ వైద్యవిధానానికి కావలసినటువంటి బీజము గాయత్రీ మంత్రము.

**ఆయుర్వేదానికి బీజము గాయత్రీ మంత్రం**

**వేదానికి బీజము గాయత్రీ మంత్రం.**

**దేవతా శక్తులకి బీజము గాయత్రీ మంత్రం.**

అన్నిటికీ సమస్తంగా దృశ్యమాన జగత్తు, విజిబుల్ వరల్డ్, జడ జగత్తు మొత్తానికి గాయత్రీ మంత్రమే బేసిస్.

**ఓం భూర్భువః స్వః**
**తత్సవితుర్వరేణ్యం**
**భర్గో దేవస్య ధీమహి**
**ధియో యోనః ప్రచోదయాత్.**

అనేటటువంటి ఆ మంత్రాన్ని కనక మీరు ఉపయోగించుకోవటం నేర్చుకుంటే, జపం చేస్తే సరిపోదు. కాని ఉపయోగించుకోవటం ఎలా నేర్చుకుంటారు మీరు, ఎక్కడ్నుంచి వస్తుంది? దీనికి ఈనాడు మనం చాలా గౌరవించేటటువంటి కొన్ని వ్యక్తిత్వాలు కొన్ని ఉన్నాయి. ఐన్‌స్టీన్, న్యూటన్, డాల్టన్, ఎవరు వీళ్ళందరూ, సైంటిస్ట్‌లు. మనం చాలా ఎక్కువ విలువ ఇస్తాం సైంటిస్ట్‌లు చెప్పేదానికి. సైంటిస్ట్ ఏదైనా చెప్పాడంటే మనం క్వశ్చన్ చేయడం, వాడు సైంటిస్ట్ అని వాడు పేరు పెట్టేసుకుంటే. అసలు అంచేత మన పిల్లవాడికి సైంటిస్ట్ అని పేరు పెడితే పోతుందేమో అసలు మిగతా పేర్లేమి పెట్టకుండా. ఇంక వాడు ఏంచెప్తే అది వేదం కదా! ఎంచేత వాడు ఏం చెప్తే అది వేదమైంది, వాడు ఎప్పుడూ కూడా సత్యం వేపే వెళ్తున్నాడు కనక. ఎలా వెళ్తున్నాడు వాడు సత్యం వేపు, ఒక లక్ష్యాన్ని పట్టుకొని, ఆ లక్ష్యానికి కావలసినటువంటి ప్రయోగాలు చేస్తున్నాడు వాడు. సత్యంవేపు మీరు ప్రయోగాలు చేయకుండా వెళ్ళలేరు. నేనెప్పుడు చెప్తూ ఉంటాను గదా, మా శ్యామన్నయ్య ఒకసారి 'హరిద్వార్' వెళ్ళి వాళ్ళింటికి నన్ను కాపలా పెట్టాడు. అంటే వాళ్ళ పిల్లలు చదువుకుంటున్నారు. సెప్టెంబరు పరీక్షలు ఏవో ఉన్నాయి వాళ్ళకి. అప్పుడే ఆయన హరిద్వార్ వెళ్ళాల్సి వచ్చింది గనక నేను అక్కడున్నా. వాళ్ళింట్లో, 'మైసూర్‌పాక్' చేశాన్నేను. పుస్తకం తీసి అద్భుతంగా చేశాన్నేను. కాని ఏంటయిందంటే బొగ్గు అయింది అది. మా కెమిస్ట్రీ లెక్చరర్ ఒకాయన ఉన్నాడు. ఆయన భార్య వంట చేస్తుందిట. ఆయన చెప్తాడు, ఇవాళ ఏంటి అంటే అండి పొటాటో ఫ్రై చేసింది మా ఆవిడ, బొగ్గు. రెండవ రోజు వంకాయ కూర ఫ్రై చేసింది, బొగ్గు. 3వ రోజు అరటికాయ కూర ఫ్రై చేసింది, బొగ్గు. అంటే మొదటిసారి



మీరు ఏది చేసినా సవ్యంగా రాదు అని చెప్పటానికి చెప్తున్నా ఈ ఉదాహరణలు. కాని అదే ప్రయోగం అదే పరిస్థితుల్లో అలాగే చేస్తాం మళ్ళీ మనం. ఏవీ మార్చం. అదే కుంపటి, అదే మూకుడు, అదే కూరలు, అదే కత్తి, అదే ముక్కలు. కాని ఒకసారికి రెండు సార్లు, రెండుసార్లకి మూడు సార్లు చేసేసరికల్లా ఏమవుతుంది మీకు, స్పెషలిస్ట్ అవుతారు. ప్రయోగాలు చేసుకోవటం వల్ల.

మన ఋషులు మనకు ఇచ్చినటువంటి మొట్టమొదటి సందేశం ఏంటీ అంటే, ప్రయోగాల కోసం మీరు ప్రయోగశాలల జోలికి వెళ్ళక్కర్లేదు. మీ శరీరాన్నే ప్రయోగశాలగా చేసుకోండి. మర్చిపోకండి అది, ఇక్కడ్నుంచి. ఇవాళ నుంచైనా మీరు గుర్తుంచుకోండి. గాయత్రీ మంత్రం యొక్క ప్రయోగము మీరు ఎక్కడ చేయబోతున్నారు, మీ శరీరం మీద చేయబోతున్నారు. మీ శరీరం ఫ్రై అయిపోవచ్చు. కాని ఫర్వాలే, మీరు మీ శరీరాన్ని కనక తపస్సు శాస్త్రబద్ధంగా చేసుకోగలుగుతే, ఎక్కడ చేసుకోగలరు శాస్త్రబద్ధంగా దేవాలయాలలో మాత్రమే శాస్త్రబద్ధంగా మీ శరీరాలను ప్రయోగశాలగా చేసుకోనగలరు. ఎప్పుడయితే దేవాలయాలలో తపస్సు చెయ్యటం మనం మానేశామో మన సంస్కృతి దేవాలయాలు, తపస్సుకి మధ్య వికృతి ఏర్పడిందో తపస్సుకి, దేవాలయాలకి మధ్య వేర్పాటు ఎప్పుడు ఏర్పడిందో నాశనమైపోయింది మొత్తం భారతీయ సంస్కృతి. దేనికొరకు చెప్తున్నానో అర్థం అయింది కదా మీకు. 5000 సంవత్సరాల చరిత్ర, మీ యొక్క చరిత్ర చెప్తున్నానేను. అనేక జన్మలు మీరు గాయత్రి మంత్రాన్ని 'ప్రయోగశాల'గా మీ శరీరం మీద ఉపయోగించుకొని ఉన్నారు. ఇవాళ మీరేదో కొత్తగా చేసేదీ లేదు, మీరు కొత్తగా నేర్చుకునేదీ లేదు. మర్చిపోయారు.

ఎలా మర్చిపోతాం మాష్టారు మొన్న ఋషి ప్రభాకరజీ గుంటూరులో ఓ మీటింగ్ పెట్టారు. నేను అటెండ్ కాలేదు కాని, ఆ మీటింగ్‌లో చెప్పినటువంటి ఒక విషయం మాత్రం చాలా అద్భుతమైనటువంటి సత్యం. ఇప్పుడు కనక ఏ క్లాస్ లెక్చరర్ ఆ క్లాసు పరీక్ష వ్రాస్తే, వాడు ఫెయిలవుతాడు. నేను కెమిస్ట్రీ లెక్చరర్‌ని కదా, B.Sc కెమిస్ట్రీ పేపరు నాచేత రాయించండి, ఖచ్చితంగా ఫెయిల్ అవుతాను నేను. ఎందుకంటే నాకు ఫిజికల్ కెమిస్ట్రీ చెప్పటం అలవాటు 17 సంవత్సరాల బట్టీ. ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఇనర్గానిక్ కెమిస్ట్రీ పేర్లు ఇంకా గుర్తున్నాయి నాకు. రాయల్నేన్నేను. ఈనాడే, ఈ జన్మలోనే M.Sc లో చదివినటువంటి కెమిస్ట్రీ నాకు గుర్తులేకపోతే జన్మ జన్మల క్రిందట చేసి నటువంటి ప్రయోగాలు ఏం గుర్తుంటాయి. కాని ఒకటి గ్యారంటీ, నేను గనక మళ్ళీ ఇనార్గానిక్, ఆర్గానిక్ కెమిస్ట్రీ చదువుతే మళ్ళా పరీక్ష పాసవుతా. మళ్ళీ కష్టపడి అది అర్థం చేసుకోవటానికి మళ్ళా ఓ లెక్చరర్ పెట్టుకొని, ఓ ట్యూషన్ మాష్టర్‌ని పెట్టుకుని, వాడికి మళ్ళా డబ్బిచ్చుకుని చెయ్యక్కర్లే. ఎంచేత, చదివి ఉన్నాను కనక. అలాగే మీరందరూ కూడా ఈ గాయత్రీ మంత్రసాధన ఇది వరకు చేసి ఉన్నారు కనక దాన్ని మళ్ళీ గుర్తు చేసుకోండి.

మొత్తము భారతీయ ఆధ్యాత్మికత ఒకే ఒక మాటమీద ఆధారపడి ఉంటుంది. ధియో యోనః ప్రచోదయాత్. ఆ ప్రేరణ ఇయ్యి, ప్రేరణ ఎక్కడుంది, లోపలుంది. మీలో, మీ బ్రెయిన్ సెల్స్‌లో అనేక జన్మల సంస్కారాలు మీలో నిక్షిప్తీకృతమై ఉన్నాయి. వాటిని లేపండి. ఆ లేపటానికి ఈ దేవాలయాలు ఇవీ ఉపయోగపడతాయి. మేము ఇంటి దగ్గర చేసుకుంటాము మాష్టారు, మా యింటి దగ్గర మేం సాధనలు అద్భుతంగా చేసుకోగలం మాష్టారూ, రావు. అందుకోసమని మళ్ళా దేవాలయాలలో సాధనా శిబిరాలు పెట్టవలసినటువంటి అవసరం వచ్చింది. మొట్టమొదట నేను గూడా దేవాలయాలలో పెట్టేవాడ్ని కాదు. నాతో ఇదివరకు పరిచయం ఉన్నవాళ్ళకి తెల్సు. ఏ కళ్యాణ మండపంలోనో ఎక్కడో పెట్టేవాడ్ని నేను. కాని తర్వాత, తర్వాత, తర్వాత దేవాలయాలను ఉపయోగించుకోకుండా చెయ్యవచ్చునేమోఅని చాలా ఆశించాను నేను. కాని నా ఆశ ఎందుకు దెబ్బతిందీ అంటే మనమే. నియమాలను పాటించము. మా ఎక్స్‌హెడ్, ఇప్పుడున్న హెడ్ కాదు, ఇది వరకు రిటైర్ అయిపోయిన హెడ్ అంటాం. అసలు నియమాలు ఎందుకున్నాయో తెలుసా రామకృష్ణ అనేవాడు. ఎందుకున్నాయి అంటే to break బ్రేక్ చేయటానికే గదా నియమాలున్నాయి అనేవాడు. లేకపోతే నియమాలు ఎందుకు అన్నాడు.

**అలాగే మౌనంగా ఉండండి సార్ అని గత కొన్ని వేల జన్మల నుంచి కాబోలు నేను మొత్తుకుంటున్నాన్నేను. మౌనంగా ఉండలేకపోతున్నాం. కాని దేవాలయాలలో మీరు ఉండగలుగుతారు అని నా నమ్మకం. ఎందుకు మీరు ఉండలేకపోతున్నారో ఆలోచించుకోండి మీరే. అసలు మాట్లాడ వద్దు అన్నా. మర్మరింగ్ సౌండ్స్ కూడా పర్మిషన్ ఇస్తే Miss use అవుతోంది.**

అంచేత ఇంక ఈ క్షణం నుంచీ నో మర్మరింగ్. పిల్లల్ని వదిలేయండి. పిల్లల మీద మీ ప్రతాపాలు చూపించకండి. వాళ్ళ నోరు కట్టేయక్కర్లేదు మీరు. బాలా లీలా వినోదిని బాలా త్రిపురసుందరి ఆలయంలో పిల్లలకి ఫుల్ ఫ్రీడమ్. పెద్దలకు మాత్రము ఫ్రీడమ్ లేదు. మీరు దయచేసి నోరు మూసేయ్యండి. ఇంక మాట్లాడకండి. ఎందుకు మాట్లాడ వద్దన్నానూ అంటే గాయత్రీ మంత్రంతోపాటు గాయత్రీ మంత్రం యొక్క పాయింట్ నేను మీకు అర్థం అయ్యేట్టు చెప్పగలిగాను అనుకుంటాను. చాలాసార్లు చెప్పాన్నేను. భౌతిక జగత్తులో భౌతిక జగత్తు అంటే ఋషులు యొక్క భౌతిక జగత్తు, మీరు అనుకునేటటువంటి భౌతిక జగత్తుకి చాలా తేడా ఉంది. మనకి భౌతిక జగత్తు ఏంటంటే మీరు మెలకువగా ఉంటే కంటికి కనిపించేది భౌతిక జగత్తు. కాని ఋషులకి మీ కలలు కూడా భౌతిక జగత్తే. మీ నిద్ర కూడా భౌతిక జగత్తే. భూర్ భువః స్వః లేకపోతే మీ జాగ్రదావస్థ మీ స్వప్నావస్థ, మీ నిద్రావస్థ సుషుప్తావస్థ కూడా జడమే వాళ్ళ దృష్టిలో. ఋషులు చాల లోతుగా వెళ్ళారు. అక్కడికి గాయత్రీ మంత్రం మిమ్మల్ని తీసుకెళుతుంది. కానీ మీరు ఈ జాగ్రదావస్థని అధిమించగలుగుతే కదా మీరు లోపలికి వెళ్ళేది. సూక్ష్మ జగత్తులోకి. ఎప్పుడు మీరు అధిగమించగలరు, మౌనాన్ని పాటిస్తే. రిపీటెడ్‌గా నేను చెప్తోన్నదందుకే. మీరసలు ఇక్కడే కాదు అసలు, ఇంటి దగ్గర కూడా మౌనం అయిపోండి. మాట్లాడకండి మీరు.

దేని గురించి మీరు మాట్లాడుతారు, నాకు చాలా ఆశ్చర్యం వేస్తూ ఉంటుంది. మాస్టారికి ఏది ఇష్టం? వాళ్ళలో వాళ్ళు నిర్ణయించుకుంటారు తప్ప, ఇంతవరకు ఎవరూ నన్నడగలే నాకు ఏది ఇష్టమో. నాకు గుర్తులే. ఎవరూ అడగలే మాస్టారు మీకు ఏది యిష్టమని. ఒక చిన్న పాప మాత్రం అడిగింది ఇవాళ. వాళ్ళే నిర్ణయించేసుకుంటారు. తమాషా ఏంటంటే అనంతపూర్ క్వార్టర్స్‌లో ఉంటోన్నప్పుడు మా ఫాదర్‌కి చాలా దగ్గర కొలీగ్ K.S.N. మూర్తిగారని ఉండేవారు. వాళ్ళావిడ ఒకసారి కాకరకాయ కూర చేసింది. వాళ్ళ కుటుంబంలోనే ఆవిడ కాకరకాయ కూర చాలా బాగా చేస్తుంది అని ఆవిడ ఆ కూర వడ్డిస్తూ నాతో చెప్పింది. నాకు నచ్చలే కూర. టేప్ చేస్తున్నావవా? చెయిలే ఫర్వాలేదు, ఆవిడేం అనుకోదు. ఆ కూర నచ్చలే. కాని ఆవిడ కూర వడ్డిస్తూ ఏం చెప్పింది "అసలు నేనే, మా ఇంట్లోనే కాదు రామకృష్ణా, అసలు మా కుటుంబంలోనే అసలు నా అంత బాగా కాకరకాయ కూర ఎవరూ చెయ్యరు అని అంటారు" అన్నప్పుడు నేను మొహమాటపడి 'ఓ బ్రహ్మాండం' అని అన్నాను. అంతే ఆనాటి నుండి ఇప్పటికి కూడా వాళ్ళింటికి వెళితే నాకు ఆ కాకరకాయ స్పెషల్ పెట్టవలసిందే. నేను తినవలసిందే. ఇప్పటికీ, ఈవెన్ టుడే రామసుబ్బయ్య నా మీద అనుగ్రహించి ఈ కేసెట్ వినిపిస్తే తప్ప ఆవిడకి ఇప్పటికీ కూడా. అంచేత మాస్టారుకి ఏది ఇష్టం? మీరెందుకయ్యా నిర్ణయించుకోవడం. సింపుల్‌థింగ్. మీరు డైరెక్ట్‌గా అడిగేస్తే తెలిసిపోతుంది మాస్టారుకి ఏది ఇష్టమో. మీరు నిర్ణయించి, మీ యొక్క నిర్ణయాలు ఇంకోళ్ళ నెత్తిమీద రుద్ది, మీరు మీరు గందరగోళంలో పడి, చివరికి నాకు ఉపయోగపడకుండా తయారువుతారు మీరు. అదీ చాలా ప్రమాదం జరిగేది.

అంచేత ఈ భూర్భువః స్వః గాయత్రీ మంత్రాన్ని మీ మీద ప్రయోగం చేసుకోండి. ట్రై చేయండి ఇక్కడ. ఇంకా టైముంది. ఇవాళ రాత్రి ఉంది. రేపు సాయంత్రం వరకు టైముంది. మీరు ట్రై చేయండి. మీ జీవితాలలో అనేక జన్మల సంస్కారాలున్నాయి. మీకు తెలుసు ఇది. అనేకసార్లు మీరు చేసి ఉన్నారు. పిల్లలతో సహా చెప్తున్నాన్నేను. చిన్నపిల్లలు వింటోన్నటువంటి వాళ్ళ క్కూడా ఇది ఫేక్టే. చేసి ఉన్నారు మీరు. మీరు అటువైపు చూట్టంలే మీరు. తమాషా అది. కోల్‌తారు మీద ఒక సైంటిస్ట్ Experiment చేస్తున్నాడు 1940స్‌లో. కోల్‌తారు ఫ్రాక్షనల్ డిస్టిలేషన్ ఏదో చేస్తున్నాడు అతను. సరే రెండు రోజులు, మూడు రోజుల బట్టీ చేస్తున్నాడు. వాళ్ళావిడ ఫోన్ చేసింది కాబోలు, నాకు తెలీదు, ఇదంతా నా కల్పితమే తిట్టింది కాబోలు ఆయన్ని. ఏంటయ్యా, 3 రోజుల బట్టి నువ్వు లాబ్‌లోనే ఉంటావా? ఫలానా కొత్త పిక్చర్ రిలీజ్ అయింది, చిరంజీవిది. చూడాలది. ఇప్పుడవుతే ఆయన 'మెగాస్టార్' అంటున్నారు. ఇంకో రెండు సంవత్సరాలు పోతే ఆయన గురించి ఎవరూ పట్టించుకోరు. అప్పుడు చూస్తే ఏం లాభం ఆ మెగాస్టార్ సినిమా, అంటే ఇంగ్లాడ్‌లో ఉన్న సైంటిస్ట్‌కి, చిరంజీవికి సంబంధం ఏంటి అని అడక్కండి. చెప్పాను కదా నా ఊహని ఇదంతా, ఏదైనా ఊహించవచ్చు. సరే ఇంతకీ ఏమైంది, ఆవిడ తిట్టిందో ఏదో చేసింది. ఈయన గబ గబ గబ చేతులు కడుక్కున్నాడు పూర్తిగాను, నిర్మాసోప్‌తో. బాగా కడుక్కుని ఇంటి కెళ్ళాడు. ఇంటికెళ్ళి భోంచేస్తున్నాడు, డైనింగ్ టేబుల్ మీద. ఏది నోట్లో పెట్టుకున్నా 'విపరీతమైన' తీపి . ఏది పెట్టుకున్నా 'విపరీతమైన' తీపి. తిట్టాడు పట్టుకుని, ఏంటి వంట ఇలా తగలెట్టావ్ అసలు, రేషన్ కార్డు మీద వచ్చిన పంచదారంతా ఇవాళే పూర్తి చేశావా నువ్వు, రేపటి కేమైనా మిగిల్చావా'



"అసలు నేను పంచదార ఎందుకేస్తాను ఆ ఐటమ్స్‌లో, పంచదార వేయలేదు" అని ఆవిడ గొడవ. సరే నాచురల్‌గా జరిగేదే కదా ఈ ప్లేటు అక్కడ పడింది, ఆ ప్లేటు ఇక్కడ పడింది, సరే అంతా గందరగోళం అయింది అది వేరే విషయం. చివరికా సైంటిస్ట్‌కి డౌట్ వచ్చింది. సాధారణంగా మా ఆవిడ అబద్ధమే చెప్తుంది గాని, ఇంత అబద్ధం చెప్పదులే, అసలు తీపి ఎక్కడ్నుంచి వచ్చిందీ అని. అంచేత ఏదో రీసెర్చి చేస్తూ కోల్తారు మీద ఆ సైంటిస్ట్ 'డయాబెటిస్' రోగులకి పనికి వచ్చేటటువంటి ఆ తీపి మందు కనిపెట్టాడు. ఏంటి దాని పేరు 'శాకరిన్'. ఏక్సిడెంట్ అది. దృష్టి, దానిమీద ఆయనకు దృష్టిలేదు. శాకరిన్, ఆ రోజు చిరంజీవి, మెగాస్టార్ సినిమా చూడాలని లేకపోతే అసలు ఇంత గందరగోళమే జరిగి ఉండేది కాదు. pure accident కదా!

అలాగే మీరు కూడా, ఎందుకు ఈ ఉదాహరణ చెప్పానో అర్థం చేసుకోండి. మీ కంటి ముందే జరగుతూ ఉండదచ్చు. గాయత్రీ మంత్రాన్ని మీరు జపం చేస్తూ ఉన్నప్పుడు గాయత్రీ మంత్రం యొక్క ఆ సూక్ష్మ జగత్తులోకి మీరు వెళ్తూ ఉండవచ్చు. ఇక్కడ ఈ స్థలంలో కనీసం నాకు తెలిసి 18,000 మంది దేవతా, ఋషి ఆత్మలు మీకు సహాయం చెయ్యటానికి రెడీగా ఉన్నాయి. సంఖ్య అతిశయోక్తి కాదు. యాక్యురేట్ సంఖ్య చెప్పాన్నేను. 18,000 మంది జాగృతమైనటువంటి ఆత్మలు, దివ్యమైనటువంటి ఆత్మలు ఇక్కడ ఉన్నాయి కనక, సాధకులు కాకుండా మిగతావాళ్ళు వస్తే ఈ వాతావరణం తగలదుతుంది కనక ఆపాను. బ్రేక్ చేయటానికి ట్రై చేస్తున్నాన్నేను. కానీ ఈ నా ప్రయత్నం మీకు ఉపయోగపడకపోతే ఏం లాభం? వచ్చారు మీరు, 18,000 మంది దేవతాశక్తులు మీకు హెల్ప్ చేయటానికి రడీగా ఉన్నా కూడా మీరు హెల్ప్ తీసుకోలేకపోతే తప్పు ఎవరిదీ అంటే మీరు అత్రి, అనసూయా; అత్రి, అనసూయా మర్చిపోయారు.

పొద్దున్నే చెప్పాన్నేను. భౌతిక జగత్తు నుంచి ఏ భౌతిక జగత్తు నుంచి అర్థం చేసుకోండి, ఋషులు చెప్పిన భౌతిక జగత్తు, మీ భౌతిక జగత్తు కాదు. మీరు ఏమనుకుంటున్నారు భౌతిక జగత్తు నుంచి మీ మనస్సులు ప్రక్కకు వెళ్ళాలీ అంటే, నేను ఉద్యోగం గురించి ఆలోసించకూడదు కాబోలు, పిల్లల గురించి ఆలోసించకూడదు కాబోలు, భౌతికజగత్తులో నేనేమీ కోరుకోకూడదు కాబోలు అని అనుకుంటారు మీరు. అసలు ఋషులు దాని గురించి పట్టించుకోరసలు. ఈ ఈ భౌతిక జగత్తు వాళ్ళ దృష్టిలో Value less, use less తుచ్ఛమైనదసలు. హేయమైన దసలు. హేయమైనది అంటే నీచమైనది కాదు. It is so simple. నువ్వు ఐన్‌స్టీన్ దగ్గర కెళ్ళి ఒకడు వెలాసిటీ ఆఫ్ లైటెంత అని అడిగాడు. నిజంగా జరిగిన సంఘటన ఇది. ఐన్‌స్టీన్ దగ్గరకి వెళ్ళి. ఏమన్నాడో తెలుసా ఐన్‌స్టీన్? పుస్తకం చూసుకో అన్నాడు. అలా ఉంటుంది భౌతిక జగత్తులో జరిగేటటువంటి పరిస్థితుల్ని గురించి సాధకుడు ఆలోచిస్తే, ఐన్‌స్టీన్‌దగ్గరకి వెళ్ళి Velocity of Sound ఎంత Velocity of light ఎంత అని అడిగినట్టు నువ్వు వాళ్ళ దగ్గరకెళ్ళి Theory of reletivity అడగండి, unified field theory అడగండి చెప్తాడు. లెవెల్ వేరసలు.

మీ సాధన యొక్క స్థాయి వేరు. కాని మీరసలు ఎదగటం లేదే, ఎంత చెప్పినా మరలా కిందకి వెళ్ళి పోతానంటున్నారు తప్ప, మీరు పైకి లేస్తానంటం లేదు. అది మీ హంబుల్ నెస్సో తెలీదు, మీ బాధ ఏంటో అర్థం కాదు. నేను నా గురించి నేను పట్టించుకోవటంలే. అసలు వాళ్ళకు అర్థం కావటంలే. అసలు ఏ యాంగిల్ నుంచి మీ దగ్గరకు రావాలో. ఎందుకు రాలేకపోతున్నారో మాత్రం నేను ఖచ్చితంగా చెప్పగలను. ఎంచేతంటే మీరు మాట్లాడుతున్నారు.

ఒక తండ్రి చాలా ఆదుర్దాగా, కొడుకు ఆరోగ్యం బాలే. STD చేశాడు, ISTD చేశాడు. STD ఎందుకు ISTD యే చేద్దాం. చేసి ఆరోగ్యం బావుందా, తలనొప్పి బావుందా, కాలు బావుందా, చెయ్యి బావుందా, పన్ను బావుందా . . . ఇక అడుగుతూనే ఉన్నాడు. ఒక్క క్షణం వీడు ఆగుతే వాడు జవాబిస్తాడు కదా!

మీ ప్రశ్న పరంపరలే తప్ప, మీ ఆలోచనా పరంపరలే తప్ప, మీరు ఒక్క క్షణం మౌనంగా ఉండి మీ మనస్సుని అపుకుని గాయత్రీ మంత్ర తరంగాలు మీ మీద ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తున్నాయో గుర్తించటానికి ట్రై చేయండి. అందుకు ఇంతలా నేను చెప్పేది. కానీ మీరు గుర్తించటానికి ప్రయత్నం చేస్తే మీకు వచ్చేటటువంటి అనుభూతుల్ని కూడా ఋషులు భౌతికమే అన్నారు. జడమే అన్నారు.

సూక్ష్మజగత్తు ఋషుల దృష్టిలో అది కూడా valueless. కానీ సూక్ష్మజగత్తులో value less అనేటటువంటి దాని యొక్క శక్తి ఎంత గొప్పది అంటే 'అఘటనాఘటన సమర్థుడు' అంటాం గురువుని మనం. He can do any thing. ఏదైనా చేసేయ్ గలడు. ఆ ఏదైనా చేసేయి గలిగేటటువంటి శక్తి 'సూక్ష్మజగత్తు'లో ఉంది. నడుస్తూ ఉన్నాం, మనం కలగంటున్నాం, సూక్ష్మజగత్తు అంటే కల, కలల ప్రపంచం. నడుస్తూ, నడుస్తూ మనం హయగ్రీవుడుగా మారిపోవచ్చు, అగస్త్యుడుగా మారిపోవచ్చు, వశిష్ఠుడుగా మారిపోవచ్చు. ఏం అబ్జక్షను లేదు కదా! ఈ క్షణంలోనే మార్చేయ్యొచ్చు. గురువులు, అనేకసార్లు మహామహా పండితులు వాళ్ళ దగ్గరికి వాదనకొస్తే దార్లో పోతున్నటువంటి ఒక చాకలాడ్ని పట్టుకుని 7గీతలు గీశాడు. దత్త చరిత్రలో అక్కడా చదివే ఉంటారు కదా మీరు. ఒకొక్కగీతా వాడుదాటుతూ ఉంటే వీడి నోటిలోంచి, ఏవైనా చేయించేయిగలరు. ఆ సూక్ష్మజగత్తుయొక్క ఎఫెక్ట్. కాని అది కూడా వేస్ట్ అంటున్నాడు వాడు, గురువులు. ఇక్కడికి వచ్చిన మీరు, ఇక్కడికి వచ్చినటువంటి మీ సాధనా సంపత్తి స్థాయి ఎంతవరకూ వెళ్ళిందీ అంటే సూక్ష్మజగత్తు కూడా వదిలెయ్యండి, కారణజగత్తునుకూడా వదిలెయ్యండి.

కారణజగత్తు గురించి మీకు అర్థం అయ్యేటట్టు చెప్పటానికి కావలసినటువంటి వర్డ్స్ లేవు. గాఢనిద్ర గురించి చెప్పండి. ఏం చెప్తారు మీకు అనుభూతి ఉండి ఉంటే గాఢనిద్ర నేను చెప్పిన మాట అర్థం అవుతుంది మీకు. అంతే కదా! మీరందరూ గాఢంగా నిద్రపోయి ఉన్నారు కనక, అది దాని గురించి చెప్తున్నాను, ఆ స్థితి గురించి చెప్తున్నాను. కాని ఆ స్థితిలో మీరేం చేశారు, గాఢనిద్రలో? ఎవరైనా ఏమైనా చెప్పగలరా? మనమందరము ఎప్పుడో అప్పుడు, ఇప్పుడు పట్టకపోవచ్చు గాఢనిద్ర. దానికేం ఉంది. కాని చిన్నప్పుడు, ఎప్పుడో. అందులో నాకు చాలా గర్వం నాకు. "ఆంధ్ర కుంభ కర్ణ' అని బిరుదు నాకు. మా బాబాయి ఇచ్చాడు. మరి ఇప్పుడు నిద్రపట్టటంలే. "ఆంధ్ర కుంభకర్ణ' కే నిద్రపట్టటంలే. కానీ ఆ గాఢ నిద్ర, మరి ఆ గాఢ నిద్రలో ఏం చేశారు మీరు. గురకపెట్టి ఉండొచ్చు, కానీ అది పక్కవాళ్ళు చెప్తారు. మీకు తెలీదుగా. మీకు తెలుసా మీరు గురకపెట్టాం అని మరి. కాని ఋషులు ఏం చెప్తున్నారు... మీ జీవితానిక్కాదు, మీ యొక్క ఇండివిద్యువల్ లైఫ్‌కి కాదు. ఈ సంపూర్ణ సృష్టికే అది కారణం కనక దాన్ని కారణ జగత్తు అన్నారు.

కాని దాన్ని కూడా భూర్ భువః స్వః అక్కడతో ఆపేయ్ నాయినా, ఇది వద్దు నాకు, ఓం భూర్భువః స్వః అనటంలో ఉద్దేశ్యం ఏంటో తెల్సుసా ఇదంతా నాకు కావాలని కాదు. ఈ మూడు నాకు వచ్చులే. ఈ చిన్న చిన్న విషయాల గురించి నేనేమీ ప్రార్థన చేయటము లేదు. దీని తరవాత ఉంది ఒక మహత్తరమైనటువంటి తలము. ఓం మహః మహత్తరమైన తలము. దానిపేరే మహః ఆ తలములో ఉన్నటువంటి ఆత్మల్నే మహాత్ములు అంటాం మనం. భూర్భువః స్వః మహః మహాత్ములు అంటే అది. మహత్త్యము, ఆ స్థితిలో జరిగినటువంటి సంఘటనలు. ఆ ప్లేన్, ఆ ప్లేన్ ఆఫ్ ఎగ్జిస్టెన్స్, గాఢనిద్రగురించి మనకు తెలీనపుడు ఆ Plane of Existence గురించి మనకేం అర్థమవుతుంది? కాని ఆ Plane of Existence అక్కడ ఉంది. బ్రెయిన్‌లోఉందని మనకు తెలుసు కదా! ఆ గాఢనిద్ర నేను పోయాను, నాకు నిద్రపట్టింది, నేను ఇలా జీవిస్తున్నాను, నేను అలా జీవిస్తున్నాను ఇదంతా దేన్ని బట్టి మనకు తెలుస్తోంది. బ్రెయిన్. ఈ బ్రెయిన్ సెల్స్‌ని యాక్టివిటీ చేసేటటువంటి విద్యను 'శ్రీవిద్య' అంటాం.

ఆ శ్రీవిద్య యొక్క బాల్యావస్థకి సంబంధించినటువంటి గుడి ఇది. 'బాలా' అది అర్థం చేసుకోండి, Background ఎక్కడ్నుంచి ఎక్కడకు వస్తోందో. ఇదంతా మీకు అర్థం అవుతోంది. అర్థం అవుతోంది అంటే మీరు ఇదంతా ఎప్పుడో, ఏ జన్మలోనే చేశారు. మహాత్ములుకి కూడా ఎవరో ఒకళ్ళు వచ్చి చెప్తే తప్ప వాళ్ళకి ఆ అవకాశం ఉపయోగించుకోటం చాతకాలే.

గాంధీకి కూడా ఆ అవకాశం ఉపయోగించుకునేటటు వంటిది ఎప్పుడు వచ్చింది, తోశారు, రైల్వే కింపార్ట్ మెంట్ నుంచి, ఆఫ్రికాలో,నాకు ఊరు పేరు గుర్తులేదు. ఫస్ట్ క్లాస్ టికెట్ కొనుక్కున్నారు గాంధీగారు, లాయరు. ఎక్కాడు ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్. ఆ కంపార్ట్‌మెంట్ ఆయన ఎక్కినప్పుడు తెల్లదొర ఎవడూ లేడక్కడ. ఓ రెండు, మూడు స్టేషన్స్ దాటిం తర్వాత సౌత ఆఫ్రికాలో ఇద్దరు తెల్లదొరలు ఎక్కారు. నువ్వు ఇక్కడ కూర్చోవటానికి వీలేదయ్యా అన్నాడు. ఈయన 'లా' చదివాడు కదా! వాట్ నాన్సెన్స్ అన్నాడు. నోర్మూయ్ అన్నాడు తెల్లదొర. తోశాడు లిటరల్లీ. తోశారు అన్నది అబద్ధం కాదు. తోసిపారేశాడు అతను పెట్టిన పెట్టెని, ఆ ఎవడు T.T. టికెట్ కలెక్టర్ వచ్చి 'లాభం లేదయ్యా' నువ్వు



కొంటే కొన్నావుగానీ, నువ్వు తెల్లవాళ్ళతో పాటు ఎలా కూర్చుంటావు కంపార్ట్‌మెంట్‌లో? ఆ ఒక్కచిన్న సంఘటన జీవితాన్ని మార్చేసింది. లేకపోతే ఏమో కోటీశ్వరుడు అయ్యిండేవాడేమో గాంధీ. తెలివైనవాడేగా. కాని మహాత్మాగాంధీ అయ్యేవాడు కాదు. మహాత్మ మహః, భూర్ భువః స్వః దాటి ఈ చిన్న సంఘటన.

ఈనాడు మీరు ఇక్కడ ఏకత్రితమైనటువంటి చిన్న సంఘటన మీ జీవితాన్ని మార్చగలుగుతే, ఎప్పుడు మారుస్తుంది? గాయత్రీ మంత్రాన్ని 'అత్రి' మహర్షిగా వాడుకోండి. అందుకనే ఒక సంవత్సరం కిందట్నుంచి మీ చేత గురువుల చరిత్రలు చదివిస్తున్నాను. భారతదేశంలో 'అత్రి' స్థాయిని దాటినవాడే గురువు. గురువులు, భౌతిక జగత్తుమీద యావ వున్నవాళ్ళు గురువులు కాదు. అదీ మన భారతీయ సంస్కృతి. కదా! 'అత్రి', ఈ మూడూ వద్దు మాకు భూర్భువః స్వః వద్దు మాకు. వద్దు మాకు అంటే ఇక్కడ వదిలేస్తున్నారా వాళ్ళు. మీకు కావలసినటువంటి సంపద యివ్వగలరు వాళ్ళు. కావలసినటువంటి సంపద యిచ్చారు గూడా శిష్యులకి. లేకపోతే ఆ శిష్యులు ఎక్కడ్నుంచి పనిజేశారనుకుంటున్నారు మీరు? సమర్థ గురు రామదాస్ పని చేయాలి అంటే శివాజీ హెల్ప్ కావాలి. శివాజీ ఎందుకు హెల్ప్ చేశాడు? కావాలి సంపద. గురువులకి కూడా కావాలి. సంపద వద్దు అనటంలే ఎప్పుడూ గూడా. కానీ సంపద ఉపయోగించుకోవటానికి కావలసినటువంటి బ్యాక్ గ్రౌండ్ అర్థం చేసుకోండి. ఇక్కడ. ఆ బ్యాక్ గ్రౌండ్ మీకు శ్రీవిద్య ద్వారా మాత్రమే వస్తుంది. 'శ్రీవిద్య'ను ఎప్పుడైతే మనం మానేశామో, గాయత్రీ మంత్రం మానేశాము. అది వేరే విషయం. కానీ గాయత్రీ మంత్రం చాలా మందికి కొంచెం కొంచెమైనా తెల్సు. కాని శ్రీవిద్య అసలు ఎవరికీ తెలీదు. ఆ శ్రీవిద్యను మళ్ళీ పునర్‌జాగృతం చెయ్యాలీ అంటే, Science effective అవ్వాలి అంటే దాని ప్రాక్టికల్ అప్లికేషన్ ఉండాలి, పుస్తకాల్లో ఉంటే ఏం లాభం? అలాగే 'శ్రీచక్రం' శ్రీయంత్రం ఓ బొమ్మ మీరు ఇంట్లో పెట్టుకుంటే ఏం లాభం? ఆ శ్రీ చక్రము, ఆ శ్రీయంత్రము భౌతిక జగత్తులో ఎక్కడుంది? Where can you find it ?

ఎలక్ట్రిసిటీ మనకు కావాలీ అంటే వాటర్ పాల్స్‌కావాలి, నీరుండాలి, హైడ్రొజెక్ ప్రాజెక్టు అవుతే. అలాగే ఆ శ్రీ చక్రము, ఏ శ్రీచక్రం గురించి నేను మాట్లాడుతున్నాను అర్థమైంది కదా! జడ జగత్తుని అధిగమించి ఏ మంత్రంతో గాయత్రీ మంత్రంతో, గాయత్రీ మంత్రంతో జడజగత్తుని అధిగమించినటువంటి వ్యక్తులు మరి ఎక్కడ ఎలా అధిగమిస్తారు? ఏ శక్తిని ఉపయోగించుకుని అధిగమిస్తారు అంటే 'శ్రీవిద్య'ను ఉపయోగించుకుని అధిగమిస్తారు మీరు. ఆ శ్రీవిద్యే మన జీవితంలో ఓ అద్భుతమైనటువంటి సౌందర్యలహరిగా ప్రవహిస్తుంది కనక, శంకరాచార్యుల వారు ఆ 'శ్రీవిద్య'కు పేరు సౌందర్యలహరి అని పెట్టారు. సౌందర్యలహరి అన్నా శ్రీ విద్య అన్నా ఒకటే. మరి ఇక్కడ ఎందుకు ఈ విషయాల గురించి నేను మిమ్మల్ని స్పెషల్‌గా తీసుకొచ్చి చెప్పాను అంటే, ఆ శ్రీవిద్య యొక్క బీజాలు శంకరాచార్యుల వారు ఇక్కణ్నుంచి స్టార్ట్ చేశారు. ఈస్ట్ నుంచి స్టార్ట్ అవుతుంది ఎప్పుడూ కూడా. East and west అని చెప్తూ ఉంటాం. గదా! ప్రతీ, అనాడు ఉన్నటువంటి ఋషి పరంపర, ఈనాడున్నటువంటి ఆధ్యాత్మిక వేత్తలందరికీ కూడ ఈ సమన్వయం కావాలీ అని కోరిక. తూర్పు పశ్చిమాల, ప్రాక్ పశ్చిమాల సమన్వయం. తూర్పు నుంచి మొదలెడుతున్నాం మనం. దేన్ని మొదలెడుతున్నాం 'శ్రీ విద్య' భౌతిక జగత్తులో ఎక్కడ ఉన్నది? అదీ మన ప్రశ్న. అదీ మన లక్ష్యం. కీలితమై ఉందది. ఎంచేత భౌతికజగత్తునే దాటగలిగే స్థితిలో లేం మనం. సూక్ష్మజగత్తును దాటాలి. కారణ జగత్తును దాటాలి. ఈ స్థూల, సూక్ష్మ, కారణ జగత్తును దాటిన తర్వాత కావలసినటువంటి 'శ్రీవిద్య'ని మీ హృదయంలో, మీ మనస్సులో, మీ బ్రెయిన్‌లో పట్టుకోవాలి మీరు. అంచేత ఇన్నాళ్ళు శ్రీవిద్య గురించి పుస్తకాలలో కూడా విశేషంగా చెప్పబడి లేదు. చెప్పబడి ఉన్నా ఎవరూ స్పష్టంగా దీని గురించి చెప్పలేదు. కాని ఇవాళ మిమ్మల్ని ఆ శ్రీవిద్యా మంత్రము ఉచ్ఛారణ చేయమని చెప్పాను.

శ్రీం క ఏ ఈ ల హ్రీం

హ స క హ ల హ్రీం

స క ల హ్రీం

కోడ్ ఇది. మీ మనస్సుల్లో పొరల్ను దాటి వేసి, బుద్ధి యొక్క పొరల్ను కూడా దాటివేసి చిత్తముయొక్క పొరల్లోకి తీసుకువెళ్ళటానికి మీరు ప్రయోగించేటటువంటి కోడ్ అది. అర్థం ఉందా, లేదా? అర్థం గురించి మీరు వర్రీ కాకండి ఇవాళ. 'శ్రీం' మన భారతదేశములో శ్రీ అనే పేరు లేకుండా ఎవరిముందైనా వ్రాస్తే వాడు చాలా అమర్యాదగా

ఫీలవుతాడు. 'శ్రీ' అని చెప్పాలి మనం ఎవర్తైనా. ఎంచేత? 'శ్రీవిద్య' భారతదేశంలోనే ఉంది కనక. శ్రీ అనే ఎందుకు రాయాలి. ఓం అని వ్రాయచ్చుగదా? ఢం డమా ఢం అని వ్రాయవచ్చు గదా! వింటానికి చాలా బావుటుంది. ఇవేం వ్రాయం మనం. ఏం వ్రాస్తాం ముందు, 'శ్రీ' ఎందుకంటే That is the fundamental sound, basic sound. యూనివర్సల్‌లో ఉన్నటువంటి అత్రి స్థితి నుంచి దాటి వెళ్ళేటటువంటి మహాత్మా స్థితికి మీరు వెళ్ళగలగాలీ అంటే 'శ్రీం' అనే సౌండ్ ఉపయోగించుకుంటేనే తప్ప ఆ particular chapter ఓపెన్ కాదు ప్రకృతిలో. కాని ఆ ఛాప్టరు మీరు ఓపెన్ చేశారు. 'శ్రీం' బీజాన్ని మీరు ఉపయోగించుకున్నారు. శ్రీం బీజాన్ని మీరు తీసుకు వచ్చారు. ఎక్కడ తీసుకొస్తారు మీరు, భౌతిక జగత్తులో తీసుకురండి.

భౌతిక జగత్తులో తీసుకురావటానికి హిమాలయాలలో కూడా శ్రీ విద్యను నాటటానికి ఋషులకి చాతకాలేదు. హిమాలయాలలో శ్రీ విద్యలేదు. అస్సాంలో కొంచెం, కొంచెం ఉంది కాని, కొంచెం నెగెటివ్‌గా వెళ్ళిపోయిందది. రివర్స్ గేర్‌లో కొట్టిందక్కడ. మనిషిని పిట్టగా మార్చెయ్యటం, అంటే ఏంటన్నమాట అక్కడ, మన సినిమా ఇది వరకు బ్రహ్మాండంగా ఆడేవి. ఎవరది విఠలాచార్య సినిమా. అది అస్సాం నుంచి వచ్చిందే. అంటే అస్సాంలో ఉండేటటువంటి శ్రీవిద్యోపాసకులు చేయిగలుదురు. అసంభవం అనుకోకండది. కాని ఇప్పుడూ ఎవరూ లేరు. గాభరా పడకండి. అప్పుడుండేవి ఆ విద్యలన్నీ కూడ. హిమలయాస్‌లో చాతకాలేదు అన్నప్పుడు, ఒక విశిష్టమైనటువంటి వ్యక్తిత్వాన్ని సముద్రాన్ని కూడా మూడు అంజల్లో తాగగలిగేటటువంటి సాధనా సంపత్తి ఉన్న వ్యక్తుల్నే అగస్త్యుడు అంటాం. అందర్నీ అగస్త్యుడు అనం మనం. మీరు అర్థం చేసుకోండి అగస్త్యుడు అనేటటువంటి ఋషిత్వము, ఆ స్థితి ఎవడికొస్తే వాడికి. అతణ్ణి ఈ శ్రీవిద్య యొక్క బీజాన్ని ఎక్కడ వేస్తే బావుంటుంది అని ప్రపంచం అంతా పంపించారు. ప్రపంచం అంతా పంపిస్తే, ప్రపంచంలో దేశ దేశాలు వెళ్ళాడు అగస్త్యుడు. మాయన్ సివిలైజేషను....సివిలైజేషను గురించి ఎప్పుడైనా మనం ఇంకాస్త హేపీయర్ ఎట్మాస్ఫియర్, ఎంచేతంటే మనకి ఇంకా రెండు సంవత్సరాలే టైముంది. ఇప్పుడు కథలు చెప్పుకోటానికి టైము లేదు కనక 2000 సంవ్సరం లోపల శ్రీ విద్యను మళ్ళా మనం తిరిగి ఓపెన్ చేయగలుగుతే ఓ.కె. లేకపోతే మళ్ళా 5000 సంవత్సరాల వరకు ఛాన్స్ రాదు. అందుకే ఈ తొందర. అందుకు ఈ కొంచెం నేను కఠోరంగా మాట్లాడినా.

ఒకవేళ మీకు నేను, మాటలు కోపం తెప్పించినా క్షమించేయండి నన్ను, కారణం ఏంటీ అంటే మిమ్మల్ని కోంపడాలని కాదు. నా తొందర, నా గాభరా, నా చాతకానితనం. ఎలాగ మీకు చెప్పాలో ఎలా చెప్తే మీకు ఆ వేడి వస్తుందో నాకు అర్థంగాక పోనీ ఇలా చెప్తే చూద్దాం అని. అంచేత ఆ మాయన్ సివిలైజేషన్, అక్కడ ఉలీపి, చిత్రాంగధ అని. అర్జునుడికి ధీటైనటువంటి కొడుకు ఒకతనున్నాడు, ఏంటతని పేరు? బభృవాహనుడు గురించి మీకు తెలీదు. శ్రీవిద్యోపాసనతో పుట్టినటువంటి వ్యక్తి. అక్కడ కూడా శ్రీ విద్య ... దాని గురించి ఇప్పుడు వద్దులెండి. మనం అసలు ఆ డిస్కషన్స్‌లోకి వెళ్తే నేను చెప్పదల్చుకున్న టాపిక్ మిస్సవుతాను.

అంచేత ఆ 'శ్రీవిద్య' ఎక్కడా దొరక్కపోతే ఒక చోట కొచ్చాడు. అక్కడ భలే కన్‌ఫ్యూజ్ అయ్యాడు అగస్త్యుడు. ఆ క్షేత్రాన్ని దాటి రావటానికి ముందు హిట్లర్ ఒక అద్భుతమైనటువంటి శాస్త్రాన్ని కనిపెట్టాడు. మీరు విన్నారో లేదో ఆ శాస్త్రాన్ని. పాలిటికల్ సైన్సు స్టూడెంట్స్ ఎవరైనా ఉంటే వినుంటారు జియోపాలిటిక్స్ అని. జియో పొలిటిక్స్ అంటే ఏంటీ అంటే ఆ దేశము యొక్క జాగ్రఫి. అంటే దేశము యొక్క భౌగోళిక పరిస్థితులను బట్టి అక్కడ రాజనీతి డిఫెండ్ అవుతుంది తప్ప రాజనీతిజ్ఞుల సొంత తెలివితేటలు కావు. అది జియోపాలిటిక్స్. దాన్ని చాలా అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. అది మళ్ళా హిమాలయాల నుంచి అగస్త్య సాంప్రదాయానికి సంబంధించినటువంటి ఋషులే ఇచ్చారు. దానిపేరు గ్రీన్ లాడ్జ్. అగస్త్య సాంప్రదాయం అది. అర్థం చేసుకోండి. ఇక్కడ ఉన్నది అగస్త్య సాంప్రదాయమే. అక్కడే కూర్చొని ఉన్నాం మనం. అంచేత ఈ జియోపాలిటిక్స్ అంటే ఏంటో అర్థమైందా? జియోపాలిటిక్స్ అంటే రాజనీతి అనేది కాలపరిస్థితులవల్ల రాదు. బౌగోళిక పరిస్థితుల వల్ల వస్తుంది.

ఆ భౌగోళిక పరిస్థితుల్లో వింద్యాచల పర్వతానికి ఒక అద్భుతమైనటు వంటి రోగం పట్టుకుంది. నేను అందరికంటే గొప్పవాణ్ణి అయిపోవాలి. దాన్నే అసూయ అంటాం. 'శ్రీవిద్య' అసూయ ఉన్నటువంటి వాళ్ళకు రాదు. ఎవరికి వస్తుంది 'అనసూయ'. అందుకే అత్రి, అనసూయ. మరి అంచేత వింద్యాచల పర్వతానికి అహంకారం ఉంది.



అహంకారం పోయిందీ అంటే పోదు. షెక్స్పియర్ కాబోలు, నాకు తెలీదు ఎవడన్నాడో; "పొగడ్తకు లొంగని వ్యక్తులు చాలామంది ఉంటారు ప్రపంచంలో. కాని వాళ్లని ఒక్కమాటతో లొంగ దియ్యవచ్చు" అన్నాడు. పొగడ్తకు లొంగని వ్యక్తులు చాలామంది ప్రపంచంలో ఉంటారట. కాని వాళ్లను ఒక మాటంటే లొంగిపోతారుట. ఏంటో తెలుసా అది "మీరు పొగడ్తకు లొంగరు సార్" అన్నాం అంటే వాళ్ళు లొంగిపోతార్ట. అలాగే ఈ అహంకారం ఉంది. కాని శ్రీవిద్య జియోపాలిటిక్స్ ప్రకారం ఆ క్షేత్రంలోనే వృద్ధిచెందుతుంది. కాని అహంకారం అడ్డువస్తోంది. మరి అహంకారాన్ని ఎలా కొట్టాలి, ఏం చేయాలి? అహంకారం అంటే అసూయే. మీరు అది గుర్తుంచుకోండి. ఇంకోమాట. అసూయకు అహంకారానికి ఏమీ తేడా లేదు. నేనే మా గురువు దగ్గర ఉండాలి, ఇంకోళ్ళు మా గురువు దగ్గరికి రాకూడదు. అద్భుతమైనటువంటి అహంకారం. నిజంగా మీకు గురువు మీద ప్రేముంటే ఏం చేయాలి, మిగతా వాళ్ళని మీరు గురువు దగ్గరికి రానివ్వాలి మీరు దూరంగా ఉండాలి అసూయ లేకపోతే మరి.

వింద్యాచల పర్వతం మైనాకుడు కంటే గొప్పవ్వాలి అని, మేరు పర్వతం కంటే గొప్పవ్వాలి అని. ఆ మైనాకుడు ఎక్కణ్నుంచి వచ్చాడు. ఆ ఎగిరే పర్వతాలు ఏమిటి, ఆ ఎగిరే పర్వతాల వల్లనే ఇక్కడ చెరువు ఏర్పడింది. ఈ చెరువుకి కారణం ఎగిరే పర్వతమే. ఎప్పుడైనా వీలు ఉంటే నేను గుడి గోపురం మీద చూపిస్తాను నేను మీకు రేపొద్దున్న. కాని ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే ఇక్కడ ఎన్నుకోవటానికి గల కారణం. కొన్ని వేల సంవత్సర చరిత్ర ఉంది ఈ గుడికి. మీరందరు ఇక్కడకి అనేక సార్లు వచ్చారు అనేక జన్మలలో, అనేక రాజులలో, అనేక యుగాలలో. గుర్తు చేసుకోటానికి ట్రై చేసుకోండి ఇవాళ రాత్రి. అంచేత ఆ వింద్యాచల పర్వతం, జియోపాలిటిక్స్, పెరిగిపోతోంది, పెరిగిపోతోంది, పెరిగిపోతోంది, ఇంకా పెరగాలి, ఇంకా పెరగాలి. అగస్త్యుడికి తెలిలేదు ఏం చేయాలో? How to control అసూయను ఎలా కంట్రోల్ చేయాలి? కంట్రోల్ చేయలేం. కానీ ఆనకట్ట వెయ్యొచ్చు, గురువు ఆజ్ఞమీద నిలబడగలిగితే. అంచేత ఏం చెప్పాడు నేను వెళ్తున్నాను దక్షిణానికి నేను వచ్చేంత వరకూ.

గురువుకి సమర్పణ చేసుకోగలుగుతేనే అనసూయ స్థితికి రాగలరు. మీలో ఆ శ్రీవిద్య యొక్క బీజాలు పడతాయి, లేకపోతే పడవ్. అసంభవం అది. అదే దెబ్బకొడుతుంది ఎప్పుడు గూడా. గరుత్మంతుణ్ణి దెబ్బకొట్టింది, అర్జునుణ్ణి దెబ్బకొట్టింది, ప్రతి భక్తుడ్ని దెబ్బకొట్టింది. అహంకారంతో దెబ్బతినని భక్తుడ్ని ఒక్కడ్ని చూపించండి చూస్తాన్నేను చరిత్రలో? కాని దెబ్బతిని మళ్ళా ఆ భక్తులు ఎందుకు లేవగలిగాడు అంటే గురువుకి సమర్పణ చేసుకోగలిగారు. అందువల్ల శ్రీవిద్య మీకు నేర్పటానికి ముందు దత్త ప్రదక్షిణ రూపంలో మీకీ సమర్పణా విధానమే అందించాను నేను మీకు. పొద్దున్న 18 చేశాం కదా! 18 ఎందుకూ అంటే ఇక్కడున్నటు వంటి ఆ 18000 మంది కంటిన్యూస్‌గా హెల్ప్ చేస్తారు. ఇక్కడే హెల్ప్ చేస్తారనుకోకండి. శ్రీవిద్యోపాసకులకి ఆ గ్యారంటీ ఆ 18000 మంది హెల్ప్ చేస్తారు అనేది. ప్రతీచోటా హెల్ప్ చేస్తారు వాళ్ళు. ఎంచేత, సూక్ష్మ జగత్తులోనే Distance కి వేల్యూ లేదు. మహః తలంలో డిస్టెన్స్‌కి వేల్యూ ఏం ఉంది? కానీ వాటి గురించి తర్వాత చర్చించుకుందాం. శ్రీవిద్య గురించి అర్థంచేసుకోండి మీరు. అంచేత అ దత్త ప్రదక్షిణ ఉండనివ్వండి. అహంకారం మీలో తప్పులు చేయనివ్వండి. నాతో చాలామంది చెప్తారు, మేము సవ్యంగా చేయలేకపోతున్నామేమో మాష్టారు. మేము సవ్యంగా సమర్పణ చేసుకోలేకపోతున్నామేమో మష్టారు, చేసుకోలేం. చేసుకోలేక పోయినా పర్వాలేదు. అహంకారానికి తాళ్ళు ఎలా బిగించాలో గురువుకు తెలిసినట్టుగ మీకు తెలీదు. గురువు బిగించకపోతే మీ అంతట మీరు అహంకారాన్ని నిర్మూలించుకోగలుగుతే, అసంభవం. అసలు జరగదది. అంచేత అలాంటి జరుగుతే అనేమాటే మనం వాడద్దు. మీ అంతట మీరు అహంకారాన్ని పోగొట్టుకోలేరు.

అంచేత చాలా మంది నాతో అడుగుతూ ఉంటారు. మాష్టారు మేము రోజూ సమర్పణ చేసుకుంటున్నాం. రోజూ కాదు ప్రతిక్షణం సమర్పణ చేసుకోండి. తప్పు చేస్తున్నామేమో, నా అహంకారం పోలేదేమో, చాలా సంతోషం గుర్తించగలిగారు మీరు. అహంకారం పోలేదని కరెక్ట్ ట్రాక్‌లో ఉన్నారు మీరు. అహంకారం పోదు. కాని ఏమవుతుంది అహంకారము, ఆనకట్టు వేయబడుతుంది. ఎప్పుడు ఎలా తీయాలి, ప్రతిక్షణమూ అహంకారము అడ్డు తగులుతూనే ఉంటుంది. కరిష్యే వచనం తవ అని మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు చెప్పినటువంటి అద్భుతమైనటు వంటి గీతోపదేశాన్ని విన్న అర్జునుడు శిష్యస్తేహం శాలిమాం త్వాం ప్రపన్నం నేను నీ శిష్యుణ్ణి నువ్వు నన్ను ఎలాగ రక్షిస్తావో రక్షించు అని దీనంగా వేడుకున్నటువంటి అర్జునుడు 'అజానత మహిమానంతవేదం హే కృష్ణ హే యాదవ హే సఖేతి నీ గొప్పతనం నాకు తెలీలేదు. నా స్నేహితుడవనుకున్నాను, నా బంధువు అనుకున్నాను రకరకాలుగా పిలిచాను నిన్ను, నన్ను క్షమించు అన్న అర్జునుడే కేవలం 18 రోజులలో మర్చిపోయాడధి. 18 రోజులు యుద్ధం పూర్తయింది. రథం

దిగాలి. మన ఇండియాలో ఇంకా ఆ స్టైల్ రాలేదు. ఈసారి గుర్తుంచుకోండి మీరు టాక్సీ అదీ ఎక్కినప్పుడు మీరు తలుపులు తీసుకు దిగుతే గొప్పకాదు. కారు డ్రైవరు దిగి తలుపు తెరుస్తే మీరు కిందకి దిగాలి. మరి అప్పుడు అర్జునుడు, రథసారథి కదా అంచేత 17 రోజుల వరకు శ్రీ కృష్ణుడు ఏంచేసేవాడు అంటే ముందు తను దిగేవాడు. తరువాత రథం యొక్క చిన్న తలుపు తెరుస్తే అర్జునుడు దిగేవాడు. మరి 18వ రోజు యుద్ధం అయిపోయింది. శ్రీ కృష్ణుడు, అర్జునా దిగు అన్నాడు.....(రికార్డింగ్ అంతరాయం)

.... (ఈ సమర్పణ) రావాలి అనే కోరికతో నేను ఒక సంవత్సరం బట్టి చేయిస్తున్నాను మీ చేత, వస్తుందది. వస్తాంటాయి అహంకారాలు మళ్ళా మనం తప్పు చేస్తూ ఉంటాం. అర్జునుడే తప్పు చేశాడు. ఏమీ గాభరా పడకండి. రైట్ అది. అంచేత అహంకారం వచ్చింది. నేను కరెక్ట్‌గా చేస్తున్నానో లేదేమో. మీరు చేయలేరు. అహంకారం అలా వస్తానే ఉంటుంది. ప్రతీ మహా మహా భక్తుడికి వచ్చింది. గరుత్మంతుడి క్కూడా వచ్చింది. హనుమంతుడి క్కూడా వచ్చింది. శ్రీ కృష్ణుణ్ణి చూశాడు. హనుమంతుడూ నమ్మలే. నువ్వే రాముడివవుతే నువ్వు రాముడిగా కనిపించు. హనుమంతుడులాంటి బుద్ధిమతాం వరిష్టం. గాభరా వద్దు. సమర్పణ, సమర్పణ ప్రతిరోజు సమర్పణ చేసుకోండి.

సమర్పణ చేసుకున్నటువంటి మీరు, సమర్పణ చేసుకునేటటువంటి విధానాన్ని అలవరచుకున్నటువంటి మీరు ఈనాడు శ్రీ విద్యకు అర్హులయ్యారు. మరి శ్రీ విద్య ఎవరు చెప్తారు మీకు, ఏ గురువు చెప్తాడు, ఎక్కడ్నుంచి వస్తుంది? మీలోంచి ఆవిర్భవిస్తుంది. ఎలా ఆవిర్భవిస్తుంది, ఏ విధంగా ఆవిర్భవిస్తుందీ అనేదే ఇవాళ రేపట్లో మీరునేర్చుకోండి. How it sprouds ? బీజంలోంచి చెట్టు ఎలా వస్తుంది? బీజంలోంచే వస్తుంది. ఎలావస్తుంది? బీజంలోంచే వస్తుంది. ఎన్నిసార్లు అడుగుతే ఏంచెప్తాన్నేను. మీలోంచే వస్తుందది. మీదే, మీదే కాని మీలోంచి వచ్చేటటువంటి శ్రీచక్రాన్ని మీరు పట్టుకోవాలి. అంటే ఆ జియోపాలిటికల్, జియోస్పిరిట్యు లాజికల్ అందాం, బేసిస్ అగస్త్యుల వారు శ్రీ శైలంలో వేశారు. ఆ శ్రీచక్రంలో ఉండేటటువంటి నాలుగు ద్వారాలలో ఇది తూర్పు ద్వారం. తూర్పు ద్వారంలో ఉన్నారు మీరు. ఈ తూర్పు ద్వారం నుంచి పశ్చిమద్వారానికి మనం ప్రయాణం చేస్తాం. పశ్చిమద్వారం నుంచి ఉత్తర, దక్షిణ ద్వారాలకు మనం ప్రయాణం చేస్తాం. ఈ సంవత్సరం అయ్యేలోపల. ఎలా ప్రయాణం చేస్తాం, ఏం చేస్తాం అనేది మీ ఇన్‌స్పిరేషను, పరిస్థితులు నిర్ణయిస్తాయి. కాని నిర్ణయించే ముందు నాది ఒక చిన్న సలహా ఏంటి అంటే మీలో కొంచెం సాహసం ఉన్నవాళ్లు ఎవరైన ఉంటే రిస్కే, At your own risk శ్రీశైలం వెళ్ళండి. ఎప్పుడో వీలుచూసుకుని ఇక్కడకు వచ్చిన వాళ్లు. ఇష్ట కామేశ్వరీ దేవి ఆలయం ఉందక్కడ. వెళ్ళండి. దర్శనం చేసుకోండి, ఎలా ఏమిటి? నాకు తెలీదు. నాకూ తెలిసి వెళ్ళలేదు. మీరూ నేను ఎలా వెళ్ళానో మీరు వెళ్తారు.

కానీ ఇవాళ చెప్పిన మూడే పాయింట్స్ చెప్పాన్నేను. ఆ మూడు పాయింట్సు మనస్సులో ఉంచుకోండి. తరవాత ఇప్పుడు నేను చెప్పబోయేటటువంటి సాధన ఇవాళ రాతంత్రా చేసుకోండి మీరు. ఏంటి మొదటిది చెప్పాను, మీరందరు కూడా కారణ జన్ములే. కానీ ప్రతీ కారణ జన్ముడికి వాడు చచ్చిపోయాక వాడి గురించి పుస్తకాల్లో వ్రాస్తారు తప్ప వాడు బ్రతికున్నప్పుడు వాడికి తెలీదు. అంచేత మేం కారణ జన్ములం. మా కెలా తెలుస్తుంది, మీకు తెలీదు. కాని Background చెప్పాను కదా మీకు, ఎంత డీప్ విశేషమైనటువంటి రహస్యాలు మీరు వినగలిగారో! విని అర్థం చేసుకోగలిగారు, మీకు నచ్చాయి అంటేనే అర్థం ఏంటి అంటే మీరు ఈ ఫీల్డ్‌లో ఉన్నవారు.

రెండవది ఏం చెప్పాను, గాయత్రీ మంత్రం ద్వారా సూక్ష్మ జగత్, కారణ జగత్తుల్లోకి వెళ్ళటానికి ప్రయత్నం చేయండి ఇవాళ నుండి. మంత్రజపం చేస్తూ కూర్చోకండి. ఎన్నాళ్ళని మంత్రజపం చేస్తూ కూర్చుంటారు? ఎన్నాళ్ళని, ఎన్ని జన్మలు చేస్తారు మీరు? కొంచెం రండి బయటకి, కాస్త పైకి వచ్చి ఆ గాయత్రీ మంత్రాన్ని ఉపయోగించుకోటం నేర్చుకోండి. రెండవపాయింట్ చెప్పిందది నేను.

3వ పాయింట్ ఏం చెప్పాను, శ్రీవిద్యయొక్క ప్రభావం మీరు చూసుకోవాలి అంటే, కారణజగత్తు యొక్క అంధకారం భలే వచ్చిందిగదా! ఆ శ్రీవిద్య గురించి చెప్తోంటే! అంచేత ఆ శ్రీవిద్య గురించి మీరు అర్థం చేసుకోవాలి అంటే బాహ్యజగత్తులో అగస్త్యమహర్షి ఏర్పాటు చేసినటువంటి శ్రీ చక్రాన్ని, ఆంధ్రదేశంలో శ్రీ శైలంలో మాత్రమే మీకు శ్రీ చక్ర దర్శనం అవుతుంది భౌతిక జగత్తులో. దాన్ని రివైడ్ చేద్దాం మళ్ళా మనం. శ్రీ శంకరాచార్యుల వారు కొన్ని కారణాంతరాళవల్ల అప్పుడున్నటువంటి రాజనీతిక రెలిజియస్ అందామా, మతం, రెలిజియస్ అనొద్దు. మతం ప్రభావంకి సంబంధించినటు వంటి కారణాల వల్ల కీలితం చేశారు.

ఓపెన్ చేశాం మనమిక్కడ.



ఎలా ఓపెన్ అయింది, ఎందుకు ఓపెన్ అయింది అది మనకి సంబంధించింది కాదు, అది అగస్త్యుడు వాళ్ళు చూసుకుంటారు. మనం వచ్చాం. కావలసినటువంటి ఎట్మాస్ఫియర్ క్రియేట్ చేశాం. అది ఓపెన్ అయింది. ఉపయోగించుకోండి ఈ తూర్పు ద్వారాన్ని. తూర్పు ద్వారాన్ని ఉపయోగించుకుంటూ ఇవాళ రాత్రి మీరు చేయబోయేటటువంటి సాధనను గురించి రెండు ముక్కలు చెప్పి అపుతాన్నేను. తరువాత మాత్రము మీరు మాట్లాడవద్దు. కారణం చెప్పాను కదా, మీరు మాట్లాడితే వేస్ట్, ఎంత గొప్ప సాధన నేను మీకు చెప్పినా మీరు మట్లాడిన మరుక్షణం పోతుంది. గ్రామాఫోను రికార్డు మీద ఒక గీత గీశారు. పెట్టుకోండి గ్రామఫోను రికార్డు, అంతే ఇక దాటదా గీత. నోరు విప్పకుండా ఉంటేనే మంచిదసలు. మీకు ఛాన్స్ ఇస్తే మాట్లాడుతున్నారు మీరు. అంచేత నో ఛాన్స్. ఎవరూ ఏమీ మాట్లాడం.

సాధన గురించి జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కళ్లు మూసుకోండి. కంప్లీట్‌గా మౌనంగా ఉండండి. తరీయ స్థితిని దాటి మహాఃతలము అంటే గురుర్బ్రహ్మా, గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ఈ మూడు స్థితుల్ని దాటేసి, ఆ మానసికస్థితిని వెతుక్కోండి. మీరు ఆ బీజ మంత్రాన్ని ఉచ్ఛారణ చేయకండి. వినండి. కాని వినేముందు ఆ బీజమంత్రాన్ని మీకు ఇస్తోన్నటు వంటి మహాపురుషుడి గురించి తెలియాలి మీకు. లోల్ల లక్ష్మీధరశాస్త్రి అని సుమారు 300 సంవత్సరాల క్రిందట ఈ ఏరియాలోనే పుట్టి పెరిగాడాయన. శ్రీవిద్యకి ప్రస్తుతము భారతదేశములో ఏకైక డిక్టెటోరియల్ రెజిమ్ ఆయనదే. ఆయన ఇస్తోన్నటువంటి బీజమంత్రమిది. అంచేత ఒకసారి ఆయన్ను తల్చుకోండి. లోల్ల లక్ష్మీధరశాస్త్రి, దేశికులు అని కూడా అంటూ ఉంటారు. పేరు తల్చుకోండి మీరు. ఆయన గురించి తరవాత రేపొద్దున్న వీలవుతే నేను చెప్తాను. మీరందరూ ఆయన అంతేవాసులే. శ్రీవిద్య ఆయన అంతేవాసులకి తప్ప మిగతా వాళ్ళకి లభించదు. 15th, 14th, సెంచరీ ఆయన ఆయన. ఇప్పటికీ జీవించే ఉన్నాడు. ఆయన ఇస్తోన్నది మీకు ఈ బీజమంత్రం. ఆయన వాయిస్ మీరు పట్టుకోలేరు గనక నా వాయిస్‌తో వినండి దాన్ని. మీకు తెలుసున్న బీజమంత్రమే. షోడశీవిద్యలో గురుముఖతః ఇంతవరకు ప్రపంచములో కేవలము గురుముఖతః శిష్యుడికి ఈ బీజాక్షరం అందివ్వబడింది. ఈనాడు ఓపెన్‌గా పబ్లిగ్గా మీకందరకూ అందివ్వబడుతోంది. వీలైనంత వరకు మీరు దీని గురించి బయట ఎక్కడ డిస్కస్ చేయకండి. అసలు మీరు నోటితో ఉచ్ఛారణగూడా చేయకండి, ఈ మంత్రాన్ని. మీకు తెలుసున్నదే ఇది. ఇప్పుడు చెప్పేది. కాని ఇంక ఈనాటి నుంచి మీరు నోటితో ఈ శబ్దాన్ని బయటకు రానివ్వకండి. వినండి అంతే. విన్న తరువాత మీరు ఏం చేయాలీ అంటే ఈక్షణం నుంచీ ఎప్పుడెప్పుడు మీ ఆలోచనలు ఎక్కడికో వెళ్ళిపోతూ ఉంటాయో మనస్సుతో ఈ బీజమంత్రాన్ని మనస్సులో ఉచ్ఛారణ చేసుకోండి. మనస్సులో, బైటికి అనకండి. మంత్రము 3 సార్లు ఉచ్ఛారణ చేస్తాను జాగ్రత్తగా వినండి.

శ్రీం . . . . . . . . . . . శ్రీం . . . . . . . . . . . . . శ్రీం. . . . . . . . . . . .

ఇంక ఈ శబ్దము మీ నోట్లోంచి బయటకు రాకూడదు. ఎప్పుడు మీ ఆలోచనలు తప్పు తోవన వెళ్ళున్నాయి అనిపిస్తుందో, ఎప్పుడు మీకు గురువు అనుగ్రహం రావాలి అనిపిస్తుందో, ఎప్పుడు పరిస్థితులు మీవశంలో లేవు అనిపిస్తుందో మనస్సులోనే ఈ మంత్రాన్ని ఒకసారి అనుకోండి చాలు. రెండోసారి అనకూడదు దీన్ని. తరవాత సైలెంట్ అయిపోండి. సాధ్యమైనంత వరకు మీ ఆలోచనలు ఆపేసుకోండి. ఎటో ఆలోచనలు వెళ్తూ ఉంటాయి.ఆలోచనలతో పాటు మీరు వెళ్ళకండి. అప్పటికి ఆలోచనలు మిమ్మల్ని వేధిస్తున్నాయి అంటే ఒక్కసారి తల్చుకోండి. ఈ మంత్రాన్ని. ఉచ్ఛారణ చెయ్యకండి ఈ మంత్రాన్ని . స్మృతిర్లబ్ధ్వా. రిమంబర్ చేసుకోండి. ఇవాళ ఇది ప్రాక్టీస్ చేసుకోండి మీరు. తరువాత మిగతా 15 అక్షరాల గురించి రేపు చర్చిద్దాం మనం. స్వస్తి.

మౌనంగా కూర్చోగలిగినంత సేపూ కూర్చోండి. టైమయిపోయిందీ అనుకుంటే, భోజనాలు పెట్టేయదల్చుకున్న వాళ్లు భోజనాలు పెట్టేసి పిలవండి. భోజనాలు వడ్డించటానికి దానికి హెల్ప్ కావలసినవాళ్ళని దగ్గరికి వెళ్ళి తట్టి లేపండి. కదలాలీ అనిపిస్తూ ఉంటే మీరు కదలండి. కాని మౌనంగా ఉండండి.

స్వస్తి.

# రానున్న శతాబ్దపు అధిష్ఠాత సూర్యుడు

"సూర్య ఆత్మా జగతస్థుషశ్చ" - ఈ సంపూర్ణ సౌర మండలము సూర్యుని వల్లనే గతి శీలమై ఉన్నది. పృథ్వి మీదే కాక ఇతర గ్రహములలో కూడ ఉన్న ఖనిజ, వృక్ష జీవములన్నింటిని నియమనము చేసే శక్తి సూర్యుడే. సంపూర్ణ సౌర మండలములో జరిగే మార్పులు, చేర్పులకు కారణము సూర్యుడే. ఇది అతని భౌతిక స్థూల పరిచయము మాత్రమే. అతని సూక్ష్మ, ఆధ్యాత్మిక స్వరూపము అంతఃకరణములో ప్రేరణ, ప్రకాశము, సాహసము, ఉత్సాహము, పరాక్రమము మొదలగునవి ఇవ్వగలదు. ఈ స్వరూపాన్ని ఆధ్యాత్మిక భాషలో సవిత అంటారు. సాధకునిలో ఓజస్సు, తేజస్సు, వర్చస్సు ఈ సవితా శక్తి ఇస్తుంది. సూర్య పుత్రుడైన కర్ణుడి కవచ కుండలములుగా ఈ శక్తి ఆవిర్భవించినది. రఘు వంశీయుల ఉపాస్య దేవత ఈ సవితయే. యుగమును మార్చడానికి కావలసిన ప్రఖర ప్రతిభను పెంపుదల చేసి మహా మానవుల ఉత్పాదన అభివర్ధనముల కొరకు సవిత యొక్క చేతనా శక్తిని ఉపయోగించుటకు ఉచ్ఛ స్థాయి ఆత్మలు తమ సూక్ష్మ శరీరముతో విశిష్ట ప్రయోగములు చేస్తున్నాయి. సవితా శక్తిని ప్రోది చేసే గాయత్రీ మంత్ర ఉపాసన సర్వజనీనమవుతుంది.

## జరగబోయే ముఖ్య మార్పులు :

1. పెద్ద పెద్ద నగరాలు ఏర్పడుట తగ్గి, కుటీర పరిశ్రమలు వృద్ధి చెంది, తక్కువ జన సంఖ్య గల నగరములు పెరుగుతాయి.
2. ప్రజలు తమ అవసరముల కొరకు కావలసిన వనరులను సమయదానము, అంశదానము వల్ల ఏర్పరచుకొంటారు.
3. రానున్న ఊర్జా సంకటము సూర్యశక్తిని వినియోగించుకొనుట వల్ల నివారింపబడుతుంది.
4. సముద్ర జలమును మంచి నీటిగా మారుస్తారు.
5. కార్యక్రమాలలో, విధులలో స్త్రీ, పురుష భేదము పాటించరు.
6. భావములలో ఉత్కృష్టత వచ్చి సేవా కార్యక్రమాలు ఆడంబరాలుగా కాక సహజముగా జరుగుతాయి.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య

*Printed Book Packet*

*To*

**Printed & Published by Editor, P. Sitaramudu,**
**Swarna Yugam, Gayatri Building Contructions,**
**Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. 534 202.**

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 నవంబర్ 1997 సంచిక - 10



పండిత శ్రీరామశర్మ ఆచార్య



మాతా భగవతీదేవి



డా॥ యం. శ్రీరామకృష్ణ

వెల : రూ. 10/-



## విషయసూచిక


1. శ్రీరామకృష్ణ సందేశం - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ 1
2. సూర్య- చంద్ర - అగ్నివిద్య (లలిత సహస్రనామము) - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ 4
3. పరమాహ్లాద శిబిర ప్రారంభోపన్యాసము - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ 14
4. 1997 (గురుస్పర్శ) మహాష్టమి సందేశం - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ 23
5. నా లక్ష్యము - నా సందేశము 25



స్వర్ణయుగము చందా
6 నెలలు - 60-00
సంవత్సరము - 120-00
(పోస్టు ఖర్చులతో కలిపి)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా
పి. సీతారాముడు, ఎడిటర్, స్వర్ణయుగము,
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202 ప॥గో॥జిల్లా.


## శ్రీరామకృష్ణ సందేశం



సుకృతావిల్లా,
50, వేణుగోపాల్ నగర్,
గుంటూరు -6.
17-11-97

ఆత్మీయ యుగసైనికులకు,

రాబోయే దశాబ్దంలో మన బాధ్యత ఎరిగి కార్యక్రమాలు నిర్వర్తించవలసి వస్తున్నది.

దానికి ముఖ్యముగా మీకు కుండలినీ జాగరణ ప్రాథమిక క్రియను అందించాను. ఈ క్రియను చేసుకుంటూ పూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య నామము మరియు గాయత్రీ మంత్రము, శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికాచార్యుల అనుగ్రహ నామము, షోడశీ విద్య సాధించండి.

దీని కొరకు గురుదేవులు రచించిన 'గాయత్రీ మహా విజ్ఞాన్' 3 భాగాలు మరియు సౌందర్యలహరి మీద ఎంతమంది రచయితల వివరణ మీరు సమకూర్చుకోగలుగుతారో సమకూర్చుకోండి. ఈ పుస్తకములను అక్షర అక్షరములు చదివి మీరు దాని మీద తయారు చేసుకున్న Notes నాకు ప్రతీవారం చూపించాలి. చూపించి తీరాలి. ఏ కారణములచే అయినా రెండు వారములు నోట్సు చూపించలేకపోతే యుగసైనికుడిగా అతని క్రియాకలాపాలు తీసివేయబడతాయి. ఈ నియమము ప్రతి ఒక్కరికి వారి స్థాయితో సంబంధము లేకుండా తూ.చా. తప్పకుండా అమల్లోకి వస్తుంది. ఆఖరికి ఆ వ్యక్తి నేనైనా సరే. నాకు ఆ నోట్సుని చూపించే ముందు మీరు కనీసం దానిని పది మంది మీకు అతి దగ్గరగా ఉన్న notes వ్రాసే సాధకులకి చూపించి వ్రాసుకున్న విషయాలు డిస్కస్ చేయండి. మీరు వ్రాసిన నోట్సు గురువుల మీద అనుగ్రహంలా వ్రాస్తే వాటిని చింపివేయటమే కాక, ఈ జన్మలో మళ్ళా మీకు యుగసైనికులుగా నా ద్వారా నమోదు కాబడదు. అందువల్ల నోట్సును అందముగా హెడ్డింగ్‌లు, సబ్ హెడ్డింగ్‌లు, ఉదాహరణలు, రంగు రంగుల ఇంకులతో వ్రాయండి.

ఈ ఉత్తరము మీకు అందిన రోజు నుండి దత్తదర్శన పారాయణ, స్వాధ్యాయము notes తో సహా వ్రాయడం జరగాలి. అంతేకాక త్రికరణశుద్ధికి ప్రతీకగా ప్రతి రోజూ 3 రూపాయలను వేరుగా ఒక డబ్బాలో కాని లేక విశేషమైన స్థలములో కాని తీసి పెట్టవలెను. నెల రోజుల తరువాత ఈ 100 రూపాయలను విశేష సైనిక లక్ష్యసాధన ఎకౌంట్‌లో వేయబడుతుంది. దీనిని ఆపరేట్ చేసేవాళ్ళు, notes బాగా వ్రాసి కాలాన్ని వృధా చేయని వారినుండి దత్తజయంతి నాడు ఎన్నుకోబడతారు. ఈ హెడ్డింగ్‌లో నెలకు సమకూరే 100 రూపాయలు ఏ అవసరానికి ఖర్చు పెట్టాలనేది అందరూ కలసి (యుగసాధకుల కార్యక్రమాలు నిర్వర్తించేవారు) నిర్ణయిస్తారు.

గాయత్రి, షోడశీ విద్యా నిష్ణాతులవటమే కాకుండా మీరు ఆ 'ఆదిగురువు'కి త్రికరణశుద్ధిగా సమర్పణ అలవాటు చేసుకోండి. మీ యొక్క తీవ్రతను బట్టి ఖచ్చితముగా ఆ ఆదిగురువు తనదైన విచిత్రరీతిలో మీకు దర్శనమిస్తాడు సశరీరముగా. ఆ గురువు యొక్క అనుగ్రహము మీకు లభించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ
17-11-97.

N.B. : 1. గాయత్రీ మహావిజ్ఞాన్, షోడశీవిద్య, స్వాధ్యాయం మరియు Notes.
2. రోజుకు 3 రు. త్రికరణశుద్ధికి ప్రతీకగా పెట్టుట.
3. వ్రాసిన నోట్సును ఇతర సాధకులతో Discuss చేయుట.
4. త్రికరణశుద్ధిగా గురువు యొక్క భౌతిక దర్శనానికి నిరీక్షించుట.

☎ Phone Instructions: ఆదివారం రాత్రి 8-00 to 10-00

సమావేశము : కలవాలంటే ఆదివారం సాయంత్రం 6-00 నుంచి 8-00 మాత్రమే. దీనిని ఉల్లంగించి ఎవరూ ప్రవర్తించకండి.

# శ్రీరామకృష్ణ సందేశం

సుకృతావిల్లా,
ప్లాట్ నెం. 50,
వేణుగోపాల్ నగర్,
**గుంటూరు 522 006.**
తేదీ : 14-10-97.

ప్రియమైన సాయుధధారులైన మిత్రులారా,

గత 3,4 సంవత్సరాల నుండి ఆధ్యాత్మికతలో తీవ్రమైన, సంచలనాత్మకమైన మార్పు తీసుకురావాలని ఋషుల కోరిక. ఆ మార్పుకి ఈ రోజు నుండి నూరుశాతము కలసివస్తామనే వాళ్ళకు స్వాగతం. అలాంటి వాళ్ళు మాత్రమే నా వద్దకు రండి. అలా అని భౌతికమైన కోరికలతో నిండి వున్న వాళ్లను వదలివేస్తున్నా అని కాదు. వారికి కూడా ఏర్పాట్లు చేసి వుంచాను. అదే సిద్ధక్షేత్రము. దానిని ఉపయోగించుకుంటూ మీ భౌతికావసరాలను తీర్చుకోండి.

భారతదేశం జగద్గురు పీఠాన్ని అధిష్ఠించి తీరుతుంది. ఎప్పుడూ? వశిష్టుడు, విశ్వామిత్రుడు, జమదగ్ని, భరద్వాజుడు లాంటి సత్ సాధక గురువు లభించినపుడు. ఇలాంటి వారి వలననే భారతదేశం తిరిగి జగద్గురు పీఠాన్ని అధిరోహించుతుంది. మరి ఆ స్థాయికి వెళ్ళాలంటే 'ఓం భూర్భువః స్వః' అని మంత్రం జపించినంతనే కాము. దాన్ని అధ్యయనం చేయాలి. బెనారస్ హిందూ యూనివర్సిటీని చూసినంతనే డిగ్రీ రాదు. దానిలో చేరాలి, చదవాలి, పరీక్ష వ్రాయాలి, పాస్ అవాలి. అప్పుడు వస్తుంది డిగ్రీ.

దాని కొరకే 1,2,3 ఇలా అనేక జన్మలుగా గురువులతో జన్మిస్తూ వారితో కలసి పనిచేస్తు వస్తున్నాము. ఈ జన్మలో శ్రీరామశర్మ ఆచార్య అంతకుముందు జన్మలలో C.V.V. బ్లావెట్‌స్కీ, లాహిరీ మహాశయ ఇలా అనేక మంది గురువులతో కలసి పనిచేశాం.

రాముని సంపర్కానికి ముందటి హనుమంతుడ్ని చూడండి. చిన్ననాడే అన్నీ నేర్చుకున్నాడు. సాక్షాత్తు సూర్య భగవానుని నుండే విద్యలు నేర్చాడు. కానీ భౌతిక జీవితం ఎలా వుంది? వుంటానికి ఇల్లు లేదు. వాలి భయంతో ఎక్కడో ఋష్యమూక పర్వతం మీద తలదాచుకోవలసి వచ్చింది. రాముడు వచ్చాడు. అంతే అంతా మారిపోయింది. ఉదాహరణకు మిలటరీలో చేరితే మిషన్ గన్ యిచ్చారు. అది యుద్ధంలో వుపయోగిస్తే వీరుడే అంటారు. అదే ఏ శంకర్ విలాస్ సెంటర్‌కో వెళ్ళి అక్కడ మనకు గిట్టని వాళ్ళను కాల్చి పారేస్తే పిచ్చివాడంటారు. అలాగే ఎన్ని అస్త్ర, శస్త్రాలున్నా 'గురువు' అనగా రాముడు వచ్చేంతవరకు హనుమంతుడు ఏమీ చేత గాని వాడిలా వుండవలసి వచ్చింది.

ప్రతి జన్మలో మనం చేసే తప్పు ఒకటుంది. అది మన జీవితంలో చాలా తక్కువ సమయయు ఆధ్యాత్మికతకు ఇస్తున్నాము. అందరి గురువుల కార్యక్రమాలు చేసాము. అయినా లక్ష్యం సరిగా లేదు. ఈ రోజు లక్ష్యం గురించి వివరించడానికి ప్రయత్నం చేస్తాను. షిర్డీ సాయి, రామకృష్ణ పరమహంస, బ్లావెట్‌స్కీ, అరవిందో, లాహిరి వేరనే వారికి లక్ష్యం అర్థం కాలె. 3 సంవత్సరముల B.Sc.,కే అనేక మంది గురువులు వుంటారు. అలాగే ఈ 12 మంధి గురువుల పని చేస్తేనే లక్ష్యం అర్థం అవుతుంది. ఇక నుండి నా నుండి గైడెన్సు వుండదు. ఆర్డర్స్ మాత్రమే వుంటాయి. ఇది ఓ మహాప్రస్థానం. మొన్న అహోబిలంలో కొండ ఎక్కారు గదా! అలాగే అత్యున్నత శిఖరాలకు ఆధ్యాత్మికతతో ఎక్కాలి. మీరు పడకుండా వుండటానికి ప్రయత్నం చేయాలి.

ఈ ప్రయత్నంలో భౌతికమైన అనేక సమస్యలు ఎదురుకోవచ్చు. ఏ సమస్య అయినా 'స్మర్తృగామి సిద్ధక్షేత్రానికి లెటర్ వ్రాయండి. అక్కడ మీ లెటర్స్ ధునిలో వేస్తారు. ముగ్గురు మహాత్ములు వున్నారు. వాళ్ళ శాయశక్తులా మీ అందరి కోరికలు తీర్చేందుకు సిద్ధంగా వున్నారు. వారి ఆశీస్సులు మీరడిగిన అన్ని కోరికలు తీర్చలేవు. మీ కోరిక సమంజసమైనదై వుండాలి.

ఒకసారి అక్బరు సభలో నేను ఎవరు ఏది కోరినా తీర్చగలనూ అన్నాడట. అప్పుడు బీర్బల్ "పాదుషాజీ మీరు గొప్పవారు. ఎవరి కోరికలైనా తీర్చగలరు. కానీ చిన్న పిల్లల కోరికలు తీర్చలేరు" అన్నాడట. అక్బర్ ఆ! ఇంత గొప్పవాడిని చిన్న పిల్లల కోరిక తీర్చలేనా అని ఆలోచించి సరే బీర్బల్ నువ్వే చిన్న పిల్లవాడివి అనుకొని కోరికలు కోరు నేను తీరుస్తాను అన్నాడు. బీర్బల్ సరే అని 'నాకు ఒక చిన్న సీసా కావలె' అన్నాడు. అక్బరు నవ్వుకొని ఓ చిన్న సీసా తెప్పించాడు. బీర్బల్ మరలా 'ఓ పెద్ద ఏనుగు కావలె' అన్నాడు. అక్బరు ఈసారి కొంచెం పెద్ద కోరికే అనుకొని వున్న వాటిలో పెద్ద ఏనుగుని తెప్పించాడు. అప్పుడు బీర్బల్ 'ఆ పెద్ద ఏనుగుని ఈ చిన్న సీసాలో పెట్టండి అన్నాడు. అదిగో అలా వుండకూడదు కోరికలు, పెద్దవారు చిన్నపిల్లల్లా కోరికలు కోరకూడదు. పెద్ద మనసుతో రంగంలోకి దూకండి. ఈ సంవత్సరము 'విజయదశమి' నుండి ఒకే కోరిక కోరదాము గురువుని,



"నీకేం కావాలని" అడుగుదాము. యుగ యుగాలుగా తరతరాలుగా మనం మనకేమి కావాలో అదే గురువుని అడుగుతున్నాము. కానీ ఈనాడు ఆయనకేమి కావాలో అడిగి ఆయనకు రెస్టు యిద్దాము. 5000 సంవత్సరముల నుండి గురువులందరూ కష్టపడుతున్నారు. వాళ్ళంత మనం చేయలేము. ఒకటి మాత్రం నిజం గురువుల పని చేస్తున్నాం కదా అని వ్యక్తిగత, కుటుంబ బాధ్యతలు మరచిపోకూడదు. కనీసం రోజుకు 5 గంటల వ్యక్తిగత సాధన చేయండి. ఈ 12 మంది గురువుల సాధన మన జీవితంలో కనిపించాలి. మనం కూడా ఆ గురువుల స్థితికి వెళ్ళి కొంత మంది బాధ్యతలను మోయగలగాలి. వ్యక్తిగత సాధనలైనప్పటికి అవి సమాజానికి వుపయోగపడతాయి. మిలటరీ వారికి గన్ ఆపరేషన్, టాంకర్స్, బాంబర్స్ వీటన్నిటిలో వ్యక్తిగతంగానే సాధనలు నేర్పుతారు. కానీ అవసరమైనప్పుడు అతడు సమాజానికి ఈ విద్యలను వుపయోగిస్తాడు. ఈ సాధనలో భాగంగా మన జీవితంలో అన్ని పరిస్థితులు అనుకూలంగా మారవచ్చు. కానీ వాటి కోసం మనం సాధనలు చేయం. గురువుల లక్ష్యసిద్ధి కోసం సాధనలు చేస్తాము. పెద్ద మనస్సు అంటామే ఆ స్థాయికి చెందిన సాధనలు చేస్తాము.

ఇక నుండి నెలనెలా సాధనలు మారుస్తాను. రోజుకు 6 గంటల సాధనలు చేయాల్సి వుంటుంది. ఇది ఏ గురువు కార్యక్రమం అయినా కావచ్చు. ఈ 3 సంవత్సరాలు ఒక తరంగం తరువాత మరొక తరంగంలా కార్యక్రమాలు ఇవ్వబడతాయి.

భారతదేశాన్ని తిరిగి జగద్గురు పీఠంపై కూర్చోపెట్టేందుకు ఈ సాధనలు అన్ని ఇస్తున్నాం. ఈ కార్యక్రమాలలో భాగంగా అనేక స్థలాలు దర్శిస్తాం. దర్శించటమంటే అక్కడ వున్న భౌతిక కట్టడాలు కాదు. అక్కడ ఎవరు తపస్సు చేసారు? అక్కడ వున్న దివ్యశక్తులేవిటి? ఈ స్థల ప్రభావమేమిటి? ఇవి తెలుసుకునేందుకు ఆ ప్రదేశాలను సందర్శించాలి. ఈ కార్యక్రమం ననుసరించి వచ్చే జనవరిలో దత్తక్షేత్రాల తపస్సుకై వెళుతున్నాము. అందరూ అందుకు సన్నద్ధం కండి. 'వీలు లేదు మాష్టారు. టైం లేదు మాష్టారూ' అంటారా 'అనండి' కానీ మేం మాత్రం ఆగం వెళ్ళి వస్తాము.

అందుకుగాను 'దత్తచరిత్ర' బాగా చదవండి. ఈ దత్త క్షేత్రాల బ్యాక్ గ్రౌండ్ పూర్తిగా తెలిపే పుస్తకాలు చదవండి. దత్త చరిత్రలలో గణపతి సచ్చిదానంద యొక్క 'దత్త దర్శనం' పుస్తకము పరవాలేదు. అంతకన్నా ఇంకా మంచిది దొరికితే వానిని చదవండి. ఇక భరద్వాజ్ గారు గురు చరిత్ర చదవండి. ఇది రోజూ రెండు గంటల సాధన కావాలి. ఈ రెండు పుస్తకాలే కాక రిఫరెన్సు కోసం అనేక అవసర పుస్తకాలు కూడా చదవండి. రేపు జనవరిలో సంక్రాంతికి దత్తక్షేత్రాలకి వెళుతున్నాము గదా!

అక్కడకు వెళ్ళి ఏం చూడాలో, ఏం చూడదలచుకున్నారో ముందే తెలియాలి. అలా సన్నద్ధం కండి.

గురువు అంటే దత్తాత్రేయుడు. మన మానసిక తలాన్ని ఏ విధంగా కరెక్టు చేసుకోవాలి? 'పంకజం' అంటే బురదలో పుట్టింది అని. కానీ పంకజం అంటే మనకు బురద గుర్తురాదు. చాలా అందమైన ఒక పుష్పము అని గుర్తు వస్తుంది. అలాగే దత్తాత్రేయుడు అంటే మూడు తలలున్న, ఆరు చేతులున్నాయనే మూర్తిగా కాక సంపూర్ణ గురుసత్తాకి ప్రతీక అనే యాంగిల్లో అర్థం చేసుకోవాలి. కనుక గురుతత్వాన్ని అర్థం చేసుకోవటానికి నవంబరు మొదటి వారంలో సాధనలిస్తున్నాము.

మీరు యుగ సైనికులు అవునో కాదో మీ సాధన తెలియజేస్తుంది. రోజుకు 2 గంటలు దత్త సాధనకి యిస్తున్నాం కనుక ఇంకా 4 గంటలు సాధనలు చేయండి. మేము సాధనలు చేస్తున్నాం కనుక గురువే అన్ని పనులు చేయాలి. వారేం సైనికులు? సాధనలు చేయని వాళ్ళు సైనికులు కారా? సైనికులై యధాశక్తి ఎంత సాధన చేయగలిగితే అంత చేయండి సాధన. సాధన, సాధన *no more* లెక్చర్స్. మీరు యింత తీవ్ర సాధనలు చేస్తున్నారని ఇంట్లో వాళ్ళకు కూడా తెలియకూడదు. తెలిస్తే మీరు సాధకులు కారు. సాధనలు చేస్తున్నాం కనుక ఇంట్లో వాళ్ళ అవసరాలు చూడం, ధ్యానం చేస్తున్నాను కనుక T.V. ఆపేయండి, అంటే అది సరిగాదు. 'RAW' ఇన్‌స్టిట్యూట్‌లోని సీక్రెట్ ఏజంట్స్‌లా మీరు కూడా గురువుకు రహస్య సాధక ఏజంట్స్‌లా పని చేయాలి. మీరు సాధనలు తీవ్రతరం చేస్తారని, జనవరిలో దత్తక్షేత్రాలకి వెళ్ళేందుకు అర్హత సాధిస్తారని ఆశిస్తూ ..... స్వస్తి.

ఇట్లు

మీ శ్రీరామకృష్ణ

గమనిక : నాకు వున్న సమయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా నా టైంటేబుల్ ప్రకారం నాకు ఎవరు ఫోన్ చేయదలచుకున్నా క్రింద తెలియజేసిన సమయాలలో మాత్రమే చేయండి.

ఉదయం గం॥ 7-15 ని॥ల నుండి 8-15 ని॥ల వరకు. సాయంత్రం గం॥ 6-45 ని॥ల నుండి 7-45 ని॥ల వరకు రాత్రి గం॥ 8-45 ని॥ల నుండి 10-15 ని॥ల వరకు.

ఈ సమయాలు తప్పించి ఎవరూ ఫోన్ చేయకండి.

# సూర్య-చంద్ర- అగ్నివిద్య

## (లలితా సహస్రనామము)

(ది. 7-8-97 నుండి 9-8-97 వరకు శ్రీశైలపు తూర్పు ద్వారం అయిన త్రిపురాంతకములో జరిగిన విశిష్ట సాధనా శిబిరములో 9-8-97 రాత్రి 8-57 నుండి 9-50 వరకుడా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారిచే యివ్వబడిన ఉపన్యాసము.)



ఓం . . . . . . ఓం . . . . . . . . . ఓం . . . . . . .

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీ ఛందసాం మాతా బ్రహ్మ యోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥3సార్లు॥

శ్రీం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం ॥ 3 సార్లు॥

### గాయత్రీ మంత్రశక్తితో కల్కిఅవతారము :

నిన్న భారతదేశము యొక్క ఔన్నత్యాన్ని గురించి చర్చించుకుంటూ ఈ రెండు మంత్రాలు గాయత్రీ మంత్రము, నిష్కళామంత్రము అంటాం దీన్ని. ఈ 24 అక్షరాలుతో కూడినటువంటి గాయత్రీ మంత్రశక్తితో ఆవిర్భవించబోయేటటువంటి అవతారం కొఱకే మనం వెయిట్‌చేస్తున్నాం. కల్కి అవతారము, నిష్కళంక అవతారము అని భవిష్య పురాణంలో చెప్తారు దాని గురించి. ఈ నిష్కళంక అవతారము, గాయత్రీ మంత్రశక్తితో ఆవిర్భవించ బోయేటటువంటి అవతారాలు ఒక ప్రక్రియ. ఈ పక్రియలో దశావతారాలు ప్రక్రియ కూడ వస్తుంది. ఇది కాకుండా భారతదేశము ప్రపంచానికి ఇంకొక గొప్పదైనటువంటి శక్తిని అందించింది. దాన్నే శాక్తేయము అంటాం. అది అనేక వెర్రితలలు వేసింది. అది వేరే విషయం. కాని ఈ శాక్తేయము ఎంత అద్భుతంగా మన భారతదేశానికి వన్నె తెచ్చిపెట్టింది అంటే ఈ 'శ్రీ' అనే పేరు లేకుండా ఎవర్ని మనం, కొంచెం మనకంటే స్థాయిలో గొప్పగా ఉంటే ముందు 'శ్రీ' జేరుస్తాం. శ్రీ జేర్చకుండా అసలు వ్రాయం ఉత్తరాలు దాన్లోగాని ఎక్కడా గాని, శ్రీ విద్యే అది. శ్రీ ఎందుకు వ్రాయలి? ఇంకో అక్షరం వ్రాయక్కర్లేదు అని చెప్పాను కదా మీకు. అంతగొప్పదైనటువంటి ఆ శ్రీవిద్య ఈనాడు అసలు ఆ విద్య అంటే ఏంటో గూడా తెలియని స్థితిలో ఉంది. పది మహావిద్యలలో గాయత్రీ గూడా ఒక మహావిద్య.

### ఏమీ తెలియకుండా ఆధ్యాత్మికత గురించి మాట్లాడటం

ఏమీ తెలియని వాళ్ళు చాలా గొప్పగా మాట్లాడే విషయం ఎదైనా ఒకటి ఉంది అంటే, రెండే తెలుస్తాయి నాకు. ఒకటి పాలిటిక్సు, ఒకటి ఆధ్యాత్మికత. పాలిటిక్సులో రష్యా, అమెరికా యుద్ధం చేస్కోవచ్చా, చేయకూడదా అని మనం దెబ్బలాడుకుంటాం ఇక్కడ. అసలు రష్యాలో ఉన్న పరిస్థితులు ఎంటో మనకు తెలియవు. అమెరికాలో ఉన్నటువంటి పరిస్థితులు ఏంటో తెలియవు. మనింట్లో ఉన్నటువంటి కోల్డ్‌వార్‌ని మనము నివారించుకోలేం. కాని ఎంత అద్భుతంగా డిస్కస్ చేసేస్తామో! మొన్న కాలేజీకి మా ఎక్స్-హెడ్ వచ్చారు. అప్పుడు మా ప్రజెంట్ హెడ్ ఇద్దరూ ఒకాయన బి.జె.పి., ఒకాయన కాంగ్రెస్. ఇద్దరూ బల్లగుద్ది చెప్పారు ప్రిడిక్షన్స్. కానీ నా బాధ ఏంటీ అంటే నా బల్ల ముందు కూర్చుని వాళ్ళు మాట్లాడుకుంటున్నారు, నన్ను చదువుకోనివ్వరు. పాలిటిక్సు,ఏం తెలుసు మనకు పాలిటిక్సు



గురించి? కాలేజీ లెక్చరర్‌కి ఏం తెలుసు? కాని ఎంత గొప్పగా మన కాలాన్ని నాశనం చేసుకుంటాం! అలాగే శ్రీవిద్య అంటే ఏమిటో తెలియకుండా. గాయత్రీ మంత్రం అంటే ఏమిటో తెలియకుండా, ఆధ్యాత్మికత అంటే ఏమిటో తెలియకుండా దాని గురించి సలహాలు ఇవ్వమంటే మనం భలే సలహాలు ఇస్తాం. మన భారతదేశం యొక్క అవనతకి కారణం అదే. అటు పొలిటికల్ గానూ అవనతకి కారణం అదే. ఆధ్యాత్మిక అవనతకి కూడా కారణం అదే. అందుకే ఈ కేంప్‌లో మీకు ఏం టైమ్‌టేబులూ ఇవ్వలేదు నేను. ఒకే టైమ్ టేబుల్ ఇచ్చాను. మీరు దేవతాశక్తిని అర్థం జేసుకోండి. భారతీయ ఆధ్యాత్మికతను అర్థం జేసుకోండి. అర్థం చేసుకుంటే ఇలా ఆషామాషీగా మన జీవితాలు ఉండవు.

### దణ్ణం పెట్టుకుంటేనే ఆధ్యాత్మికత వచ్చేస్తే ఇన్ని శాస్త్రాలు ఎందుకు?

ఎంట్రన్సుకి పిల్లవాడు వెళ్ళదల్చుకున్నప్పుడు. ఇంటర్ మీడియట్‌లో జాయిన్ చేశాక వాడు వాళ్ళ తండ్రితో, వాళ్ళ ఫ్రండ్సుతో వాళ్ళతో నేను ఎంట్రన్స్‌కి తయారవుతాను అని అంటే వాడి ప్రవర్తన ఎలా ఉండాలనుకుంటాం మనం. పొద్దున్నే లేస్తాడు. ట్యూషన్స్‌కి వెళ్తాడు, మళ్ళీ కాలేజీకి వెళ్తాడు, మళ్ళీ ఇంటికి రాగానే మళ్ళీ ట్యూషన్స్‌కి వెళ్ళాలి వాడు.మరి ఆధ్యాత్మిక విద్యకి మీరు ఎన్ని గంటలు టైము ఇస్తున్నారు మీరు?

నేను దణ్ణం పెట్టుకున్నాను మాష్టారు అంతా వచ్చేస్తుంది మాకు. నిజంగా అంత సింపులే అవుతే ఇన్ని శాస్త్రాలు ఎందుకు వ్రాశారు మన ఋషులు? ఎందుకు వ్రాయటం ఋషులు శాస్త్రాలు?ఋషులు అంత మూర్ఖులు లేరేమో అనిపిస్తుంది నాకు. మనమే చాలా తెలివైనవాళ్ళం ఋషుల కంటే. ఏం చదవక్కర్లే, ఏం చేయక్కర్లే. దణ్ణం పెడితే ఛాలు. దణ్ణం పెట్టి ఊరుకున్నారా ఋషులు? తపస్సు చేశారా? ఊ... తపస్సు చేశారు. తపస్సు చేయకుండా సిద్ధి పొందినటువంటి ఆధ్యాత్మికశక్తి సంపన్నుడైనటువంటి ఒక వ్యక్తి పేరు చెప్పండి నాకు . ఒక్కడి పేరు ఉండచ్చు ఏమో! ఎక్షప్షన్స్ ఉంటాయి అనిపిస్తుంది. ఈ దీనికి మాత్రం నాకు ఎక్కడా ఎక్షప్షన్స్ కనిపించలే. అదీ మనం చేస్తోన్నటువంటి తప్పు. దేని గురించి మనకు తెలీదో దాని గురించి తెలిసినట్టు మాట్లాట్టం ముందు మనం మానేసుకుందాం.

### వర్షం వస్తుందని ఏ సైంటిస్టు అయినా కరెక్ట్‌గా చెప్పగలడా?

తెలీదు మనకి. ఏం తెలుసు జ్యోతిశ్శాస్త్రము గురించి? నిన్న కార్లో వస్తున్నాం మేం. ద్రాక్షపళ్ళో ఏవో ఎవరో ఒకరు తీసుకొచ్చి ఇచ్చారు. సరే ద్రాక్షపళ్ళు వాళ్ళకిచ్చాను. కాగితం నా దగ్గర పెట్టుకున్నాను. ఎందుకు పెట్టుకున్నాను అంటే దానిమీద ఒకతను ఛాలెంజి వ్రాసుంది. ఛాలెంజెస్ అంటే నాకు భలే ఇష్టం. ఏంటి ఛాలెంజ్ చేశాడు, ఎవరో ఎప్పటి పేపరో గూడా నేను చూళ్ళే. ఆ ఛాలెంజ్ అని వ్రాసుంది గనక ఆ టైటిల్ మీద ఆ పేపరు చదివాన్నేను. చిన్న ముక్క, కాగితం ముక్క. ఎవరో విజయవాడతను. రాబోయే ఎలక్షన్సులో ఏ పార్టీ గెలుస్తుందో, ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయో, కరెక్టుగా ఎవడవుతే ప్రిడిక్ట్ చేస్తాడో వాడికి 5, 000/- రూపాయలు బహుమతి. లేకపోతే జ్యోతిశ్శాస్త్రము సైన్సు కాదు, మూఢవిశ్వాసము అని మీరు ప్రకటించాలి అన్నాడు. నేనూ, సైంటిస్టునే వర్షం కురుస్తుందని కరెక్టుగా ప్రిడిక్ట్ చేయమను చూస్తాను మినరాలజిస్టని. నేను ఛాలెంజ్ చేస్తా. చెప్పగలరా కరెక్టుగా? కార్టూన్స్ కూడా ఉన్నాయి. ఒక కార్టూన్ చూశాన్నేను. రేడియోలో వార్తలు వస్తున్నాయి, బ్రహ్మాండమైనటువంటి వర్షాలు కురుస్తాయి అని. బయట ఎండ ఉంది. రివర్స్ కూడా వేస్తూ ఉంటారు కార్టూన్స్‌లో. అందే అది సైన్సు కాదంటారా మినరాలజీ. మినరాలజీ కాదు ఐ మీన్ మెట్రియాలజి. సైన్సు అవునా కాదా ఇంతకీ? మూర్ఖం చూడండి. అసలు ఏవీ తెలీకుండా జ్యోతిశ్శాస్త్రంలో ఇది ఛాలెంజ్ అని చెప్పి వాడు పేపర్లో వేయటం. అది నా దగ్గరకు తీసుకొచ్చి దీనికి ఏవంటారు మాష్టారు? మూర్ఖత్వం. ఏదీ తెలియని విషయం గురించి దయచేసి తెలుసుకోటానికి ప్రయత్నం చేద్దాం మనం. తెలుసుకోకుండా మాట్లాడద్దు. అది తెలుసుకోవటానికి ఈ రెండూ తెలుసుకోవాలి మనం. సూర్యుడు- చంద్రుడు. సూర్యుడు-చంద్రుడు అని ఇదంతా ఎందుకు చెప్పుకు రావల్సి వచ్చింది అంటే అక్కడ శిలాశాసనాలు ఉన్నాయి. ఆ శిలాశాసనాలు మీద సూర్యుడు, చంద్రుడు బొమ్మ కనిపిస్తే ఇదంతా నా మనసుకి తిరిగింది. అది మీతో పంచుకుంటున్నాను అంతే.

### సూర్యవిద్య గాయత్రి - చంద్ర విద్య షోడశీ

సూర్యుడు గురించి చెప్పేటటువంటి మంత్రము గాయత్రీ మంత్రము. మరి శ్రీ విద్య దేని గురించి చెప్తుందో

మీకు తెలుసు గదా! చంద్ర విద్య అంటాం దాన్ని. చంద్రుడు గురించి చెప్తుంది. షోడశి కళలు సూర్యుడు క్కాదు ఉన్నది, చంద్రుడికి ఉన్నది. చంద్రవిద్య అది. ఈ రెండే ఉన్నాయి ఆధ్యాత్మికతలో. మూడవ విద్య లేదు. మూడవది ఎలా వస్తుంది. ఈ రెండింటి యొక్క సంయోగము వల్ల ఈ రెండు మూలకాలు కలుస్తే కొత్త పదార్థం వస్తుంది. హైడ్రోజన్ ఒక వాయువు. అది కాలటానికి సహాయ పడదు. హైడ్రోజన్ ఎక్కడైనా ఉంటే అది కాలిపోతుంది కాని, It is combustible by itself. అది జ్వలనశీలమైనటువంటి వాయువు. కానీ స్వయంగా అది కాలటానికి దోహదకారి కాదు. హెల్ప్ చేయదు. ఆక్సిజనొ మండటానికి హెల్ప్ చేస్తుంది. ఈ రెండూ కలిశాయి. కలుస్తే రెండు వాయువులు కాకుండా ద్రవస్థితిలో విచిత్రమైనటువంటి లక్షణాలున్నటువంటి ఇంకొక పదార్థం ఏర్పడింది.

## సూర్య, చంద్రవిద్యల కలయిక అగ్నివిద్య

అలాగే గాయత్రీ మంత్రము, ఇటు చంద్ర విద్య. ఈ రెండింటి కలయిక వల్ల అగ్ని పుట్టించగలడా అన్నది అరణి విద్య అవుతే,అరణి అంటే కలవటం. చివరికి అది మనం ఎంత తెలివితేటలు మనకు వచ్చేశాయి అంటే రెండు చెక్కముక్కలు పెట్టి పూర్వకాలంలో వాళ్ళు రాజేసేవారు నిప్పులు. మనం చూశాం ఋషులు నిప్పులు ఎలా రాజేశారో?షిర్డీసాయి బాబానే చూశారు. ఇలా టక్‌మని కొడితే నిప్పు వచ్చింది. కదా! ఈ కాలంలో చూసిన వాళ్ళు చాలా మంది ఉన్నారు వాళ్ళు. ఋషులు మాత్రం పాపం రెండు చెక్కముక్కలు పట్టుకొని చెయ్యి నెప్పేట్టేటట్టు కొట్టుకుంటే వస్తుందిట అగ్ని. అది శాస్త్రంట. ఎందుకు మనం అలా నమ్ముతాం? సంకల్పమాత్రం చేత అనేక రకమైనటువంటి సిద్ధులు మీకు ఇవ్వగలిగేటటువంటి ఋషులు అగ్నిని పుట్టించటానికి అంత కష్టపడాలా? షిర్డీ సాయిబాబా చేసి చూపించలే. ఏం కష్టపడ్డాడు అగ్నిని పుట్టించటానికి? మరి ఎలా పుట్టించాడు? ఆ అగ్ని ఎలా వస్తుంది? ఈ చంద్రుడు,ఈ సూర్యుడు యొక్క కలయిక వల్ల వస్తుంది అగ్ని. దాన్నే సుషుమ్నానాడి అంటాం. మన శరీరంలో ఇడ, పింగళ, సుషుమ్న. దీని వల్ల అనేక రకములైనటువంటి నిధులు లభ్యమవుతాయి. ఆ సంకేతాన్ని మనం మర్చిపోయి ఎప్పుడవుతే నిజంగా భూమిని తవ్వుతామో చెఱువులు మిగులుతాయి. నిధులు దొరకవ్. అది అక్కడ తప్పు జరిగింది. ఎంచేతంటే విద్య తెలీని వాళ్ళు విద్య గురించి మాట్లాట్టం.

## NO అంటే 'కాదు' అనా, నైట్రిక్ ఆక్సైడ్ అనా?

మా కాలేజీలోనే మూడు సంవత్సరాల కిందట నా క్లాసులోనే ఒక తమాషా జరిగింది. ఇది, ఇంగ్లీష్ క్లాస్ ఏదో క్లాస్ జరిగింది. అక్కడ NO అని రాసి ఉంది బ్లాక్ బోర్డ్ మీద. ఇంగ్లీషులో NO అని రాసుంటే ఏంటది, నో, 'కాదు' అని అర్థం. తరువాత క్లాస్ నాది. నేను వెళ్ళా క్లాసులోకి. ఫస్ట్ బి.యస్‌సి. క్లాస్, ఫిఫ్త్ గ్రూప్ నైట్రోజన్ గురించి చెప్తున్నాను నేను. నైట్రోజన్, ఆక్సిజన్ కలుస్తే గూడా బ్లాక్ బోర్డు మీద ఏం వ్రాస్తాను నేను ఎన్.ఓ. యే (N.O) వ్రాస్తా. NO వ్రాశా వ్రాయగానే పైన చూశా, NO వ్రాసుందని. నాకంటే ముందే ఎవరో వ్రాశాడే అన్నా. కాదు మాష్టారు, అది 'నో' (NO) అన్నాడు. మరి నేనేం వ్రాశా? ఇంగ్లీషు వచ్చినవాడికి. సైన్సు తెలీని వాడికి, శాస్త్ర విద్య తెలియనివాడికి అది 'నో'యే, 'కాదు'. తెలిసిన వాడికి అది నైట్రిక్ ఆక్సైడ్. తెలుసా నైట్రిక్ ఆక్సైడ్‌కి విచిత్రమైన లక్షణం ఉంది? అది ఎవర్తైనా వాసన చూస్తే లాఫింగ్ గాస్, నవ్వొస్తుంది. విపరీతంగా నవ్వొస్తుంది. పిచ్చిగా నవ్వొస్తుందసలది. దాని పేరే లాఫింగ్ గాస్. ఇంతకీ NO అంటే నో ఆఁ, లాఫింగ్ గ్యాసా? ఎవరు చెప్పాలి? కెమిస్ట్రీ తెలుస్తే లాఫింగ్ గ్యాస్, కెమిస్ట్రీ తెలియకపోతే?

## సూర్య, చంద్రులను కలపగలరా?

పరుశువేది, కల్పవృక్షము, కామధేనువు మూడు పేర్లు చాలా విరివిగా వాడతాం మనం ఆధ్యాత్మిక జగత్తులో. అది భౌతిక జగత్తులోకి లాక్కొచ్చి గంగలోకి దింపాం ఆధ్యాత్మికతను. ఎన్.ఓ. NO నైట్రిక్ ఆక్సైడ్‌ను తీసుకొచ్చి ఏమని చెప్పాం 'కాదు' అన్నాం. అలాగే ఆధ్యాత్మికతను కూడా మనము 'కాదు' అందులో ఏమీ లేదు అంటాం. తెలుస్తేగా ఆ సైన్స్?' పరశువేది అనే మాట వినుంటారు. ఈ మాట ఎందుకు ఎత్తుకొచ్చాను అంటే లలితా సహస్రనామము ఈ మూడింటి గురించి చెప్తుంది. సూర్య, చంద్రాగ్నిలోచనా. ఇది ఒక లలితకేనా? సూర్యుడికీ పేరు అదే చెప్తాం. సూర్య, చంద్ర అగ్నిలోచనా. దానికేనా? అందరి దేవతలకీ మనం ఇదే చెప్తాం. అంటే ఆధ్యాత్మికత మొత్తమూ గూడా ఇటు గాయత్రీ మంత్రము, ఇటు షోడశీ మంత్రము, ఈ రెండింటి కలయికవల్ల ఏర్పడేటటువంటి అగ్ని. ఈ రెండింటి కలయికవల్ల ఏర్పడేటటువంటి అగ్నితోనే వేదాలు మొదలవుతాయి. అందుకే 'అగ్నిమీళే పురోహితం' మొట్టమొదటి సెంటెన్స్ ఋగ్వేదంలో. వేదాది సూక్తము అని పేరు అగ్ని సూక్తానికి. అంటే వేదాలు దానితో



మొదలవుతాయి. అగ్నితో మొదలవుతాయి అంటే అగ్ని అంటే ఏమిటి, అర్థం చేసుకోండి. ఇటు సూర్యుడు, అటు చంద్రుడు ఈ రెండింటినీ మీరు కలపగలరా?

ఎలా కలుపుతాం? సూర్యుడు, చంద్రుడ్ని కలుపలేం. మన కోర్టులో కేసులు నడుస్తూ ఉంటాయి. సంవత్సరాల తరబడి. అలాగే సర్వశక్తిమంతుడైనటువంటి భగవంతుడి దర్బారులో కూడ ఒక కేసు నడుస్తోందిట. భగవంతుడికి తెలియాలి ఎన్ని యుగాల నుంచి నడుస్తోందో? ఏంటా కేస్ అంటే డైరెక్ట్‌గా సూర్యుడు మీద వేశారు కేస్. మామూలు వ్యక్తి మీద కాదు. డైరెక్ట్‌గా సూర్యభగవానుడి మీద కేస్ వేశారు. ఎవరు వేశారంటే చీకటి వేసింది. 'భలే వెంటాడి చంపుతున్నాడు నన్ను. నన్ను ఎక్కడా ఉండనివ్వటం లేదు. నేను ఎక్కడికెళితే అక్కడకొస్తాడు. వస్తే నేను పారిపోవాల్సి వస్తోంది" అని చీకటి చెపితే చీకటి ఉందక్కడ. కోర్టులో భగవంతుడుగారు ఆర్డర్ పాస్ చేశాడు. "వీళ్ళిద్దర్నీ తీసుకురండి. కోర్టులో హాజరు పరచండి. న్యాయవిచారణ జరిపిస్తాను"అని. ఇంతవరకు ఆ కేస్ సాల్వ్ అవలా. వాళ్ళిద్దరూ ఎదురెదురు అవటంలా. చీకటొస్తే సూర్యుడుండడు, సూర్యుడుంటే చీకటి రాదు. ఉ రెండింటినీ కలుపుతే అగ్ని వస్తుంది. ఎలా? భగవంతుడే సాల్వ్ చేయలేకుండా ఉన్నాడు.

## సూర్యుడ్ని, చంద్రుడ్ని కలపడమే ఆధ్యాత్మిక సందేశం

కానీ ఋషులు సాల్వ్ చేశారు దీన్ని. ఎలా సాల్వ్ చేశారు? సంధ్య. ఇటు సూర్యుడూ అస్తమించలేదు, అటు చీకటీ రాలేదు. ఆ మధ్యకాలాన్ని పట్టుకోండి మీరు. ఆ సంధ్యాకాలాన్ని పట్టుకోండి. అప్పుడు సూర్యుడూ లేడు, చంద్రుడూ లేడు. మరి ఏం ఉంది అక్కడ? అక్కడ అగ్ని ఉంది. ఆ అగ్నిని మీరు పట్టుకోండి. అంచేత మన అనేక సాధనలన్నీ కూడా ఎప్పుడు చేస్తాం అంటే సంధ్యాకాలంలో చేస్తాం. సంధ్యోపాసన చేస్తాం మనం. అంటే సంధ్యోపాసన అంటే ఏం ఉపాసన చేస్తాం మనం? అగ్ని ఉపాసన చేస్తాం. సూర్యుడ్ని,చంద్రుడ్ని మనము కలపాలి. అదీ ఆధ్యాత్మికత యొక్క అసలైన సందేశం. ఈ పూజలు, ఈ పునస్కారాలు మిమ్మల్ని ఎక్కడికీ తీసుకెళ్ళవు. ఎలా తీసుకెళతాయి, ఎక్కడికి తీసుకెళతాయి? కానీ మనం అవంతా ఎందుకు చేయటం మాష్టారు? మీరిదంతా చేసి ఉన్నారు కనక ఈనాడు ఇది చెప్తే మీకు అర్థం అవుతోంది. ABCD. . . . XYZ నేర్చుకోకుండా ఇంగ్లిష్ రాదు. కానీ ABCD. . .XYZ, ABCD . . . XYZ, ABCD. . .XYZ అని మీరు ఎన్ని సంవత్సరాలు చెప్తే ఇంగ్లీష్ వస్తుంది మీకు? దాని తరువాత క్లాస్‌కి వెళ్ళండి. ఏంటి దాని తరువాత క్లాస్? ఎలా కలపడం ఈ సూర్యుడు, చంద్రుడూ, అగ్నిని ఈ మూడు మన దగ్గరికి ఎలా వస్తాయి అని చెప్పేది ఒకే ఒక సహస్రనామం ఉంది. అది లలితా సహస్రనామం.

## వేదాలలోవున్న సంస్కృతానికి, సంస్కృతభాషకి సంబంధం లేదు

చాలా సహస్రనామాలు చదివాను నేను. ఏ సహస్రనామానికి రహస్యనామ స్తోత్రము అని.లేదు. నాకు తెలుసున్నంత వరకు. అది ఎప్పుడూ కండిషను. నేను తెలుసు అని బల్లగుద్ది చెప్పే ధైర్యం నాకు లేదు. నేను చూసినన్ని సహస్రనామాలు, నేను విన్నటువంటి సహస్రనామాలలో రకరకాల సహస్రనామాలు ఉన్నాయి. కానీ ఏ సహస్రనామానికి రహస్యనామ స్తోత్రము అని పేరు లేదు. ఎందుకు లేదు పేరు? మిగతావన్నీ డైరెక్ట్. మీకు భాష నేర్చుకోవలసినటువంటి అవసరం లేదు. ఇంగ్లీషులో నవల్ చదవాలి మీరు, ఏం చేయాలి? పుస్తకం కొంటారు, చదివేస్తారు. కాని ఇంగ్లీష్‌లో కెమిస్ట్రీ చదవాలి మీరు. ఇంగ్లీషు వచ్చినంత మాత్రాన కెమిస్ట్రీ వస్తుందా మీకు? రాదు. కెమిస్ట్రీలో ఉన్నటువంటి ఇంగ్లీషులో వాడేటటువంటి పదాలు ఏ ఉద్దేశ్యంతో మనం వాడుతున్నామో తెలియాలి. అలాగే సంస్కృతం వచ్చినంత మాత్రానే వేదాలు అర్థము కావు. కాశీలో ఉన్నాన్నేను. 24 సంవత్సరాలు ఉన్నాను కాశీలో నేను. కాశీ విద్యాపీఠాన్ని సంస్కృతం నేర్పటానికి వేరుగా శాన్‌స్క్రీట్ యూనివర్సిటీ ఉంది. విశ్వవిద్యాలయము, యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ ఉంది కాశీలో. శాన్‌స్క్రీట్ నేర్పుతారు ఆ యూనివర్సిటీలో. సరే మా బెనారస్ హిందూ యూనివర్సిటీలో శాన్‌స్క్రీట్ వింగ్ ఉంది. వాళ్ళ దగ్గరికి ఈ గాయత్రీ మంత్రహవనవిధి ఉందే, దాంట్లో ఉన్నటువంటి వేదమంత్రాలు అర్థం చెప్పటానికి అడిగేవాణ్ణి. "మేం చెప్పలేము, వేదాలలో ఉన్నటువంటి సంస్కృతానికి సంస్కృత భాషకి సంబంధము లేదు". కెమిస్ట్రీలో ఉన్నటువంటి ఇంగ్లీష్ అక్షరాలకి ఇంగ్లీష్‌కి ఎంత సంబంధం ఉందో వేదాలలో ఉన్నటువంటి సంస్కృతానికి, బాహ్యజగత్తులో ఉన్నటువంటి సంస్కృతానికి అంత సంబంధం ఉంది. ఏమీ లింక్ లేదు. అంచేత సంస్కృతం రానివాళ్ళు కూడా సంస్కృతంలో వ్రాసినటువంటి ఆధ్యాత్మికత దానికి అద్భుతమైనటువంటి కమెంట్రీ ఇవ్వగలరు.

బెస్ట్ ఉదాహరణ షిర్డీసాయి. మిగతావాళ్ళు ఇచ్చారు. అది బాగా సినిమాలు వాటిలో పాపులర్ అయింది కనక ఆ ఉదాహరణ ఇస్తున్నాను నేను. కాళ్ళు పడుతూ ఉంటాడు. సీస్ గుర్తుందా, డిప్యూటీ కలెక్టరు. ఏదో శ్లోకం చదువుకుంటూ ఉంటాడు భగవద్గీతలో. "నానా ఏం చదువుతున్నావ్?" అని అడుగుతాడు సాయి, నీకు అర్థం కాదులే స్వామీ అన్నాడు. గుర్తొస్తోందా సీస్. నీకర్థం కాదు. ఎంచేతట. సంస్కృతంట. అలాగా అన్నడాయన. "ఏదీ ఒకసారి చదువు?" అని ఈయన మళ్ళా తిరిగి అడుగుతాడు క్వశ్చన్. మనం ఆ డిటైల్స్‌లోకి అనవసరం. ఎందుకని చెప్పానూ అంటే అగ్నివిద్య తెలుసున్నటువంటి వ్యక్తికి సర్వజ్ఞత్వము, సర్వవ్యాపత్వము, సర్వసమర్థత అనే మూడు లక్షణాలు ఖచ్చితంగా ఉంటాయి. అది లేకపోతే వాడు సంధ్యోపాసకుడు కాదు.

## ధునీవాలా బాబా

మనకు సంధ్యోపాసకులందరూ ఋషులే. మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఋషులు చేసినటువంటి సంధ్యోపాసన, మీరు చేసేటటువంటి సంధ్యావందనానికి సంబంధం లేదసలు. మీరు అగ్ని పుట్టించగలగాలి. దేనితో? ఎప్పుడో ఋషులు గురించి మాట్లాడితే మాకేం లాభం మాష్టారు, ఈ కాలంలోనే బ్రిటిషర్స్ చెపితేనే మనం నమ్ముతాం. మనం, మనం చెపితే నమ్మం కదా! మధ్యప్రదేశ్‌లో ఒక కలెక్టరు, రిచర్డ్‌సన్ అని ఉండేవాడు. రిచర్డ్‌సన్ పేరు గుర్తులేదు. కలెక్టరు. ఏదో పేరు, కలెక్టరు. బ్రిటీష్ కాలంలో జరిగినటువంటి సంఘటన ఇది. ఒక వ్యక్తి ఉండే వాడక్కడ. చిరిగిపోయిన బట్టలు వేసుకునేవాడు. ఒక్కొక్కసారి బట్టలు కూడా వేసుకునేవాడు కాడు. అతనికి చాలా విచిత్రమైనటువంటి ఒక అలవాటు ఉండేది. మనం సిగెరెట్లు తాగడం, పేకాట ఆట్టంలాంటి అలవాటు ఉన్నట్టు ఆయనకి ఒక అలవాటు ఉండేది. ఏంటంటే ఆయనకు అలవాటు, మూడ్ వచ్చినప్పుడు చచ్చిపోతూ ఉండేవాడు. ఆయన అలవాటది. మళ్ళా నాలుగు రోజుల తర్వాతో అయిదు రోజుల తర్వాతో మళ్ళీ ఎక్కడో పుట్టేవాడు. ఆ శరీరంతోనే, ఆ వయస్సుతోనే. నిజంగా జరిగిన సంఘటన ఇది. ఎవరు గురించి చెప్తున్నానో కొంచెం ఈ సబ్జెక్ట్‌తో టచ్ ఉన్నవాళ్ళవుతే తెలిసి ఉంటుంది. ధునీవాలా బాబా అని ఆయన పేరు. ధునీవాలా బాబా అని ఎందుకు అంటారు అందే, ధుని అంటే తెలుసు కదా మీకు, అగ్ని. నార్త్ ఇండియాలో అగ్నిని. చితుకులు వేసి రాజేస్తే ధుని అని పిలుస్తూ ఉంటాం. ఆయనకి ఈ అలవాటు మూడ్ వస్తేనే చచ్చిపోయేవాడు. బాధపడుతూ ఆయనకి సమాధి కట్టేవారు. ఓ అయిదు రోజుల తర్వాత మళ్ళీ ఆ పక్క ఊళ్ళో ఎక్కడో ప్రత్యక్షమయ్యేవాడు. ఇక్కడ సమాధి కట్టేశారు. ప్రత్యక్షమై మళ్ళీ "మా కూతురికి పెళ్ళి సార్" నర్మదానది ఒడ్డున మధ్యప్రదేశ్‌లో ఇసుకలో కూర్చుని ఉన్నప్పుడు. 'డబ్బుల్లేవు' 'అంతేనా అనేవాట్ట. ఇలా ఇసుక తీసి, ఇలా పోసేవాట్ట. వాడి చేతిలో పడుతుందే అది బంగారపు కణికలుగా మారేవి. ఇది అక్కడున్నటువంటి బ్రిటిషర్స్, వాళ్ళు గెజిట్‌లో వ్రాశారు. "ఎందుకు జరుగుతోందో మాకు తెలీదు కాని ఇలా జరుగుతోంది" అని. ఆయన దగ్గరికి ఒక జమీందారు వెళ్ళాడు. జమీందారు వెళ్ళి చాలా ఖరీదైనటువంటి షాల్, జరీషాల్ తీసుకొచ్చి ప్రజెంట్ చేశాడు. ఏ మూడ్‌లో ఉన్నాడో ఏమో! అక్కడ ప్రక్కన ధుని, అగ్ని మండుతోంది కదా, అందులో పడేశాడు. జమీందారు గారికి పాపం విపరీతమైన దుఃఖం వచ్చింది. ఇంత ఖరీదైంది నేను తీసుకొచ్చి ఇస్తే గౌరవం కూడ గూర్చకుండా నన్ను గుర్తించలేదు. నన్ను చూసి లేవలేదు. అప్షాల్, మూల కూర్చుని ఉన్నాడు అంతే కదా! "నువ్వు బాధపడకయ్యా" అన్నాడు. ఆ నిప్పులోనే చెయ్యి పెట్టాడు. అప్పటికే కాలి బూడిద అయిపోయిందది. తీశాడు, ఆ షాల్ అలా ఇచ్చేశాడు. ఇది ఎందుకు చెప్తున్నాను అంటే, మీరు అగ్నివిద్యను అర్థం చేసుకోండి.

## నచికేతుడు

ఏ అగ్నివిద్య గురించి మాట్లాడారు ఉపనిషత్స్‌లో, కఠోపనిషత్తులో నచికేతోపాఖ్యానము అని వస్తుంది. యముడి దగ్గరికి వెళ్తాడు నచికేతుడు. నచికేతుడు తండ్రి ఒక యజ్ఞం తలపెడతాడు. ఆ యజ్ఞంలో రూలు ఏంటి అంటే ఆవుల్ని దానం చెయ్యాలి. సాధారణంగా మనం తినేసిన తర్వాత మనకి ఇష్టం లేక పారేసినటువంటి వస్తువులే కదా మనం దానం జేస్తాం. అలాగే ఈ నచికేతుడు తండ్రి ఆవుల్ని దానం జేస్తున్నాడు. ఎలాంటి ఆవుల్ని దానంజేస్తున్నాడు, వట్టిపోయినటువంటి ఆవుల్ని దానం చేస్తున్నాడు. కొడుక్కి నచ్చలే. "తప్పు నాన్నా! నువ్వు ఇచ్చే దానం వాడికి ఉపయోగమైనాపడాలి కదా! వట్టిపోయిన ఆవుల్ని వాడేం చేసుకుంటాడు?" ఒకసారి చెప్పాడు (... రికార్డింగ్ అంతరాయం. . . ) చేస్తున్నావు". "పో! నిన్ను యముడికి దానం చేశాను అన్నాడు. యముడికి దానం చేస్తే మరింకేం చెయ్యాలి? దానం చేసిన వస్తువు ఇంట్లో ఉంచుకోంగా; భలే చేస్తూ ఉంటాం మన గోదానాలు, రూపాయి



పావలా పెట్టి గోదానం. భగవంతుణ్ణి ఎంత మోసం జేస్తామో మనం. పాపం అంత అమాయకుడు భగవంతుడు నిజంగా. సరే ఋషి కొడుక్కదా! ఋషి వాక్కు అబద్ధం కావటానికి వీల్లేదు, అది జాగ్రత్తగా అర్థం చేసుకోండి మీరు. అంచేత తండ్రి నచికేతుణ్ణి ఎప్పడవుతే నేను నిన్ను యుముడికిస్తున్నాను అనగానే ఈయన డైరెక్ట్‌గా యమలోకానికి వెళ్ళిపోయాడు. యముడు టూర్‌లో ఉన్నాడు. ఇన్‌స్పెక్షన్ టూర్ ఎక్కడో వేసుకుని ఉంటాడు. టూర్‌లో ఉన్నాడు. లేడక్కడ మూడు రోజులపాటు ఇతను బైటే కూర్చుని ఉన్నాడు. సరే తిరిగొచ్చాడు యముడు. కంగారు పడిపోయాట్ట. ఒక బ్రహ్మచారి నా ద్వారం వద్ద మూడు రాత్రులు కూర్చుంటే మూడు రోజులు కూర్చుంటే వాట్‌నాన్సెన్స్ అని అందరి మీదా ఎగిరాడు. సరే నువ్వు మూడు రోజులు ఇక్కడ కూర్చున్నావు గనక నీకు మూడు వరాలు ఇస్తాను అన్నాడు. సరే ఆ వరాలు సంగతి మనం తరవాత ఆలోచిద్దాం. అందులో ఒక వరం అడుగుతాడు, పంచాగ్ని విద్య నాకు నేర్పండి అని.

## ఎవరి దగ్గర ఆధ్యాత్మికత నేర్చుకోవాలో అది మర్చిపోయాం

అగ్ని విద్య, ఏదో నాలుగు సమిధలు మనం తీసుకొచ్చేసి, నాలుగు ఇటుకలు పేర్చేసి మాగ్గాడా యజ్ఞం చెయ్యటం వచ్చును. ఎంత చిన్నపిల్లలమో మనం. మనకి మిగతాచోట్ల పనిచేసే తెలివితేటలు ఇక్కడ పని చెయ్యవు. అంత సులభమే అవుతే వాళ్ళు అడవిలో తపస్సులు ఎందుకు చేశారు? ఎందుకంత గందరగోళం పడ్డారు వాళ్ళు. ఎందుకు ఇదంతా చెప్తున్నాను అంటే సులభము అనుకోకండి. కష్టమని నేనటంలే, ఆధ్యాత్మికత అస్సలు కష్టం కాదు. కాని ఎక్కడ అది తప్పదారి పట్టింది అంటే ఎవరి దగ్గర నేర్చుకోవాలో ఆధ్యాత్మికత అది మర్చిపోయాం మనం. నా దగ్గరికి ఒకసారి రాత్రి తలుపు కొట్టారు. నా ఇంటి బోర్డుమీద డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ అని ఉంటుంది. తలుపు తెరిచాను నేను. రాత్రి, చాలా సీరియస్‌గా ఉంది పేషెంట్ కండిషన్, మీరు రండి అన్నాడు. బాబూ నేను ఆ డాక్టర్ని కాదు. అంచేత గురువులు చాలామంది ఉండచ్చు. అగ్నివిద్య తెలిసినటువంటి గురువులు. వాళ్ళని పట్టుకోండి మీరు. లేకపోతే ఆధ్యాత్మికతకి విలువలేదు. ఈ ఆధ్యాత్మికత నాశనం అయిపోవటానికి కారణం అదే.

## ఆధ్యాత్మిక శాస్త్రపు ప్రయోగశాల మానవ శరీరము

అసలు అగ్నివిద్య అంటే ఏమిటోనే మనకి స్పష్టమైన అవగాహన లేదు. చాలామందికి స్పష్టమైన అవగాహన లేదు. మంత్రం చదివేస్తూ ఉంటాం. ఇందాక లలితా సహస్రనామం చదువుతూ ఉన్నప్పుడు మనం మాట్లాడుతున్నాం? ఏ చంద్రుడు గురించి మనం మాట్లాడుతున్నాం? ఏ అగ్ని గురించి మనం మాట్లాడుతున్నాం? శాస్త్రములో, సైన్సులో ప్రాక్టికల్స్ చాలా ఇంపార్టెంట్. సైన్స్‌లో ఉన్నటువంటి ప్లస్ పాయింట్ అదే. ఆర్ట్సుకి, సైన్సుకి మధ్య తేడా. చెప్పావు నువ్వు ఆర్ట్స్‌లో ఓహోహో! ఆకాశం ఎలా ఉంది. మర్డర్ జరిగినట్టు లేదా? ఏ సినిమాలోనో డైలాగ్ ఇది. వాడి కళోపాసన అంత కదా! వాడి కళోపాసన అంత. ఇంకోడికి ఇంకోటేదో కనిపిస్తుంది. మనమేం అనం. వాడి బ్రెయిన్‌కి అంతే. మీరేం ఛాలెంజ్ చేస్తారా వాణ్ణి, నీకు బుద్ధుందయ్యా అలా అంటావ్ అని. మనం డైలాగ్ గుర్తు కూడా ఉంచుకున్నాం కదా! కాని సైన్సులో నువ్వు అలాంటి డైలాగ్ కొట్టటానికి వీల్లే. నువ్వేదన్నా చెప్తే దాన్ని నిరూపించాలి నువ్వు. చేసి చూపించాలి. అదీ శాస్త్రము అంటే. యోగశాస్త్రము, ఆధ్యాత్మికత కూడా ఒక శాస్త్రము. అంచేత ఏది కావాలి మీకు ఒక శాస్త్రాన్ని చదువుకోవాలీ అంటే మనం? ఇంట్లో సైన్సుని ఎందుకు చదువుకోలేము? లాబరేటరీ కొనుక్కోలేం. లేబరేటరీ పెట్టలేం. లక్షలు లక్షలు ఖర్చుపెడితే తప్ప ఒక ప్రయోగశాల రాదు మనకి. మరి ఆధ్యాత్మిక ప్రయోగశాల, సూర్య-చంద్ర-అగ్ని ఈ మూడు కలవాలీ అనేటటువంటి ప్రయోగశాల కావాలీ అంటే ఎన్నికోట్లు ఖర్చుపెట్టాలి మనం? కోట్లు కోట్లు విలువ చేసేటటువంటి మానవశరీరం మీకు లభించిఉంది. ఇదే ప్రయోగశాల. మీ శరీరాన్నే మీరు ఉపయోగించుకోవాలి. ఎప్పుడైనా ఉపయోగించుకున్నారా?

## పంచాంగము - పంచాగ్ని విద్య

గాయత్రీ మంత్రజపం గంటలు గంటలు చేసేశాం మాష్టారు. ఈ శరీరాన్ని ఎప్పుడైనా ప్రయోగశాలగా గాయత్రీమంత్రంలో చెప్పిన విషయాలు వస్తున్నాయని ప్రయోగించుకున్నామా మనం? షోడశీ విద్య గురించి మనం చదువుకున్నాం. చంద్రుడు యొక్క 16 కళల గురించి మనం మాట్లాడుకుంటాం. మరి ఆ 16 కళలు మీ శరీరంలో ఎలా ఉన్నాయి? దాని ప్రభావం ఎలా ఉంది, మనం గుర్తిస్తున్నామా? భలే మందు కనిపెట్టాం మనం. శుభ తిథౌ, శుభనక్షత్రే. నక్షత్రం పేరు తెలీదు మనకి. తిథి మనకు తెలీదు. శుభయోగే, అంతే ....సైన్సు ఏదో ఏదో కలిపితే ఏదో అవుతుంది. ఇది కెమిస్ట్రీ అన్నాననుకోండి. ఎలా అంటారు మీరు? కెమిస్ట్రీ లెక్చరర్‌ని నేను. మీ పిల్లవాణ్ణి నా దగ్గరకు

పంపించారు కెమిస్ట్రీ చెప్పండి మాష్టారు అని. ఏవుందబ్బా కెమిస్ట్రీ, శుభతిథౌ అదీ, శుభ నక్షత్రే ఇది. ఈ రెండూ కలిపెయ్. అవీ మన మంత్రాలు. చూడండి అసలు మీకు ఆ అవగాహన లేక ఎంతగా దిగజారిపోయిందో మనస్థితి. అందులో మూడు అసలు మనం పట్టించుకొనే పట్టించుకోం. యోగము, కరణము, తిథి. మనం మూడు పట్టించుకుంటాం మనం. తిథి. వారము, నక్షత్రము తెలుసుకుంటాం. కానీ పంచాంగము అంటే ఇంకో రెండు ఉన్నాయి. పంచాగ్ని విద్య అని చెప్పాను కదా! ఈ మూడు కాకుండా ఇంకో రెండు ఉన్నాయి. దాన్ని యోగము, కరణము అంటాం మనం. శుభయోగే, శుభకరణే ఎక్కడ్నుంచి వచ్చిందో అని. అయం ముహూర్తో సుముహూర్తోస్తు. గొడవ వదలిపోయిందసలు. ఇంక ఎందుకు శాస్త్రాలు?

## పంచాగ్ని విద్య - లలితా సహస్రనామము

ఎందుకిదంతా నేను చెప్తున్నానూ అంటే, ఇదంతా లలితా సహస్ర నామంలో ఉంది. ఇందులో ఇప్పుడు నేను చెప్పిన ప్రతిది కూడా. పంచప్రేతాసనా, పంచమీ పంచ భూతేషు పంచ సంఖ్యోపచారిణీ. అందుకు రహస్యనామం అన్నాం. అందులో ఉన్నటువంటి ప్రతీ మాటనీ కూడా మీరు చాలా విశ్లేషణ చేసి పట్టుకుంటే చిత్- అగ్నికుండ సంభూతా. మీ చిత్తములోనే అగ్ని వెలువడితే ఏ శక్తి ప్రాదుర్భవిస్తుందో ఆ శక్తే ఇక్కడ ఉంది కనక ఇక్కడ సాధనా కేంప్ క్రింద పెట్టుకున్నాం మనం. వ్రాసుంది అక్కడ, మీరు చదివుంటారు. చిదగ్నికుండ సంభూతా అంటే ఇది అని. ఏది? అంచేత ఈ లలితా సహస్రనామ స్తోత్రం చదువుతున్నప్పుడు, ఈ విజ్ఞానాన్ని మీరు చదువుకుంటున్నప్పుడు ప్రాక్టికల్ యుటిలిటీ పాయింట్‌లో ఆలోచించుకోవటం నేర్చుకోండి దయచేసి. పుస్తకాల్లో వ్రాసుంది, వ్రాస్తే నాకేం లాభం? జరగాలి కదా! అది ఎలా జరిపించాలి? దాని కోసమే ఈ అవస్థ అంతా మనం పడుతున్నాం.

## ఈ రెండున్నర సంవత్సరాల లోపల ప్రపంచానికి అందివ్వాలి

ఈ రెండున్నర సంవత్సరాల లోపల ఆ భారతీయ ఆధ్యాత్మికతకి ఇటో అటో తేల్చేయాల మనం. ఇప్పటికే సర్వనాశనం అయిపోయింది. చెప్పాంగదా మనకి అనేక ఉదాహరణలలో మనం మొత్తం అసలు ఏవీ మనకి తెలీదు. నా ఉద్దేశ్యంలో నా దగ్గరున్నటువంటి మీరే చాలామంది ఈ విషయాలు మీరు మొదటిసారి వింటున్నారేమో అని నా డౌటు. దానికి కారణం ఏంటి? టైం రావాలి దేనికైనా. మేం ప్రాక్టికల్స్ చేయిస్తూ ఉంటాం. ఆ ప్రాక్టికల్ వాడికి పూర్తిగా వస్తే తప్ప రెండో ప్రాక్టికల్స్ చేయించం మేం. చేయించలేం. ఎంచేతంటే మొదటి ప్రాక్టికల్ వాడికి పూర్తిగా అనుభవంలో ఉంటే తప్ప దీన్ని ఉపయోగించుకొని వాడు రెండో ప్రయోగంలోకి వెళ్ళలేడు. కాని ఈ రెండు సంవత్సరాల లోపల ఈ రెండు విద్యలను, ఏ రెండు విద్యలను ఇటు గాయత్రీ మహావిద్య, అటు శ్రీవిద్య, షోడశీ విద్య. ఈ రెండింటినీ మీరు పునరుద్ధరించాలి. దాంట్లో ఉన్నటువంటి విషయాలను ప్రపంచానికి ముందు తీసుకురావాలి.

## ఋషుల గొప్పదనానికి ఒక నమూనా శ్రీవిద్య

తీసుకువస్తూ ఇంకొక విషయం మీరు చేయాలి. ఏమిటది చేయాలి, పేరిస్‌లో ఇఫిల్ టవర్ అని ఉంది. పేరు వినుంటారు మీరు. ఇనుముతో చాలా పెద్ద కట్టడం కట్టారు. అది ఆ పేరిస్ ఇంజనీర్స్ యొక్క కళాఖండం. వాళ్ళకి ఆ సైన్స్, ఆ జ్ఞానము వాళ్ళకి ఇనుముని ఎన్ని రకాలుగా మీరు బెండ్ చేసి కట్టడం కట్టవచ్చో చూపించుకోటానికి వాళ్ళు ఒక నమూనాగా అక్కడ తయారు చేసిపెట్టారు. ఇంజనీరింగ్ స్కిల్. మన ఋషులు శ్రీవిద్యను భారతదేశ భూమి మీదకు దింపారు. తూర్పు ద్వారంలో కూర్చుని ఉన్నాం మనం. శ్రీవిద్య యొక్క తూర్పు ద్వారంలో. అంటే శ్రీచక్ర గురించి ముందు మీకు అవగాహన కావాలి. వెనకాతల ఉంటుంది, శ్రీ చక్రః శ్రీయోరూపః ఇక్కడ డ్రాయింగ్ ఉంది కాని ఈ డ్రాయింగ్ శ్రీచక్రం కాదు. శ్రీచక్రం యొక్క బొమ్మ ఇది. నా ఫొటో తీసి నేను అనుకుంటే ఎట్లా? భౌతి జగత్తులో నేనున్నా, నా ఫొటో (Two dimension) దాంట్లో ఉంది.

## శ్రీవిద్య నేర్చుకునే హక్కు - దేవకార్య సముద్యతా

ఈ శ్రీవిద్య చిదగ్నికుండ సంభూతా దేవకార్య సముద్యతా. ఇది ఎందుకు చెప్తున్నానో మీకు తెలుసు కదా ఇవాళ నేను ప్రామిస్ చేశాను, మొదటి 16 శ్లోకాలు మీకు వివరిస్తాను అని, వివరిస్తున్నాను నేను దేవకార్య సముద్యతా శ్రీవిద్య నేర్చుకునే హక్కు అందరికీ లేదు. దేవతలు కూడా ఏపని అవుతే చేయలేరో ఆ పని మనిషి చేయగల్గు దశరధుడు, మిగతా చాలామంది దేవ, దానవయుద్ధం జరుగుతోన్నప్పుడు దేవతలకి సహాయంగా వెళ్ళారు అని మీ



చదివి ఉంటారు చాలాసార్లు. నవగ్రహ స్తోత్రాలలో శని, తొమ్మిదిన్నర అవుతోందే చూస్కుందాం. ఇంకొక్క పది నిముషాలు చెప్పి ఆపేస్తానేం. నవగ్రహ స్తోత్రాలలో శని గురించి చెప్తూ ఏదో ఒకో నక్షత్రం, ఆ నక్షత్రంపేరు గుర్తు రావటం లేదు. ఆ నక్షత్రంలో గనక శని ప్రవేశిస్తే 12 సంవత్సరాలు క్షామం ఏర్పడుతుంది. దశరధుడు అప్పుడు మహారాజు. మరి ఏం చేశాడో, ఏఏమీ మాట్లాడలే ఎవర్నీ. ఆస్ట్రాలజ్ట్ దగ్గరికి వెళ్ళి ఏం చెయ్యాలి అని అడగలే. రథం ఎక్కాడు, వెళ్ళిపోయాడు ఆకాశంలోకి. వెళ్ళిపోయి ఆ నక్షత్రంలోకి ఆ గ్రహం ప్రవేశించకుండా ఆపాడు. ఆపింతర్వాత ఇంకో పని చేశాడు. దాని రూట్ మార్చాడు. ఇంక ఆ నక్షత్రం లోనికి శని వెళ్ళకుండా చేశాడు. అప్పట్నుంచి ఇప్పటి వరకూ గూడా శని ఆ నక్షత్రంలోకి ప్రవేశించలేకపోయాడు. అలాంటి వ్యక్తులు మన రాజులు.

## అగ్ని ఉత్పాదన చేయగలిగే బిందువు - శ్రీశైలం

కానీ దశరధుడు ఏ శక్తిని ఉపాసన చేసేవాడు? ఇక్ష్వాకు వంశపు రాజు, సూర్యోపాసకుడు. కానీ ఆ సూర్యోపాసనతోపాటు చంద్రుడు యొక్క ఉపాసన చేసినటువంటి అద్భుతమైనటువంటి వ్యక్తిత్వము కృష్ణుడిది. షోడశ కళ 16 కళలతో ఆవిర్భవించినటువంటి వ్యక్తిత్వము. ఇది మనం అర్థంచేసుకోవటానికి శ్రీవిద్య ఉపయోగపడుతుంది. ఈ అవతారాలన్నీ భూమి మీద దిగటానికి కారణం ఏమిటీ అంటే శ్రీశైలము. మన ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం, అదృష్టం అంతే అది. కారణం నేను మీకు నిన్న సాయంత్రం చెప్పాను నేను. ఎందుకు ఇక్కడే పెట్టాల్సి వచ్చిందో? హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ (జల విద్యుత్తు ప్రాజెక్ట్) ఎక్కడ పెట్టాలి, ఎడారిలో తీసుకెళ్ళి పెడతామా! రాజస్థాన్ ఏడారిలో ఎవ్వడూ ఉండడు. సైలెంట్‌గా హాయిగా ఉంటుంది. పోయి అక్కడ పెడదాం సార్. హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ అంటే నీళ్ళు ఏవి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ ఎలక్ట్రిక్‌కి? అంచేత ఆ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ ఎక్కడ పెట్టాలి? నీరు ఎక్కడుంటుందో, నీరు బాగా పుష్కలంగా ఎక్కడ దొరుకుతుందో అక్కడ పెట్టాలి.

అగ్ని ఉత్పాదన చేయగలిగేటుటవంటి అద్భుతమైనటువంటి బిందువు ఎక్కడవుతే ఉన్నదో ఆ బిందువు మొత్తం ప్రపంచలో శ్రీ శైలంలోనే ఉంది. ఇంకెక్కడా లేదు అటువంటి. ఇంపాజిబుల్. You won't get it. ఎందుకు దొరకదు. ఎలా దొరకదు అనే దాని గురించి ఇప్పుడు మనం చర్చించలేం. అది విశుద్ధమైనటువంటి ఆధ్యాత్మిక తత్త్వ శాస్త్రవేత్తలు అగస్త్యుడో, దూర్వాసుడో ఎవరైనా మన మధ్యకు వచ్చి దాని గురించి చెప్పగలుగుతే వింటాం. లేకపోతే ఎక్స్‌పర్ట్స్ చెప్పారు గనక ఒప్పుకుంటాం అంతే.

## రెండు అష్టముల యుద్ధము - మహాభారతము

కానీ ఆ శ్రీచక్రం గురించి కనక మీరు అవస్థ పడదల్చుకుంటే, చేయదల్చుకుంటే లలితా సహస్రనామంలోని మొట్టమొదటి 16 శ్లోకాలు చంద్రుడు యొక్క 16 కళలకి సంబంధించినటువంటి శ్లోకాలు. మీకు దత్తప్రదక్షిణాలలో నేను ఆ 16 కళల గురించి చాలా వివరంగా చెప్పాను నేను. అంచేత ఆ 16 కళల పేర్లు, ఆ 16 శ్లోకాలకి మధ్య ఉన్నటువంటి సంబంధం పూర్తిగా పెట్టటం ఈ ఒక్క ఈ టైమ్‌లో చెప్పటానికి వీలులేదు. కానీ ఒక ఎగ్జాంపుల్ మీరు తీసుకోండి. మహాభారత యుద్ధము, అష్టముల యుద్ధము. రెండు అష్టములు, ఏమిటి అటు భీష్ముడు 8వవాడు, ఇటు కృష్ణుడు 8వవాడు. ఇద్దరూ ఎదురెదురుగా నుంచొని కొట్టుకున్నారు. సరే జరిగిందేదో జరిగింది. దాని గురించి మన కవసరం లేదు కానీ, దానికి పేరేంపెట్టాం మనం? 'మహాభారతము' కదా! ఆ యుద్ధానికి పేరు అంతేగా 'మహాభారత యుద్ధము'. ఎందుకు దానికి మహాభారత యుద్ధం అని పేరు పెట్టారు? జరిగింది యుద్ధం కదా, దాన్ని మహాభారతం అనిఎందుకన్నాం మనం? మహాభారతం అంటే మీకు అర్థం అవుతోంది గదా! 'రతము' అంటే ఇంట్రస్ట్. 'భా' అంటే వెలుగు. మహా వెలుగు మీద ప్రీతి కలిగించటానికి జరిగేటటువంటి యుద్ధము అని అర్థం దానికి, మహాభారతము అని.

## అటు తిరుపతి - ఇటు శ్రీశైలం

ఈ మహాభారతము తరువాత జరగబోయేటటువంటి యుద్ధాన్ని మనము ఈ రెండున్నర సంవత్సరాల లోపల చూడబోతున్నాం. ఈ యుద్ధానికి ప్రేరణ, ఆ యుద్ధము ఎలా జరుగుతుంది, ఏవిధంగా జరుగుతుంది ఇదంతా గూడా మీకు లలితా సహస్రనామ స్తోత్రంలో కనిపించినా, పుస్తకం చదివితే లాభం లేదు. మీరు తూర్పున ఎలాగవుతే ఈ మూడు రోజులూ మనం గడిపామో మిగతా మూడు ద్వారాల దగ్గరా గూడా మనం గడుపుకుని అక్కడ

జరిగినటువంటి వాటిని మనం అనుభవంలోకి తెచ్చుకుంటూ మెల్లిమెల్లిగా, మెల్లిమెల్లిగా ఈ శ్రీశైలము చాలా తమాషాగా ఉంటుంది. శ్రీ శైలం గురించి మీ పుస్తకంలోనే మొదటిసారి నేను చదివాను. లేకపోతే నాకు ఐడియా లేదసలు తెలుగు అనే పేరు ఎక్కడ్నుంచి వచ్చిందో. ఇవాళే నేను మొదటిసారి నేను చదివాను అయనిచ్చిన పుస్తకంలో. మూడు పర్వతాలు, అటు తిరుపతి నుంచి ఇటు శ్రీశైలం వరకూ మధ్యన అహోబిలం కదా! ఒక పాము కనగ మీరు ఊహించుకుంటే, కుండలినీ శక్తి పాము పడగ అంటే ఊహించుకుంటే సహస్రారము తిరుపతి అనుకుంటే మూలాధారము శ్రీశైలము అవుతుంది. అనాహత చక్రము అహోబిలం అవుతుంది. నర్సింహస్వామిది, ఈ విధ్యను, ఈ శ్రీవిద్యను దాని పేరే శ్రీశైలం గదా, పేరులోనే ఉంది అర్థం. దానికే ఇంకో పేరు గూడా చెప్పారు, అంత వరకూ అలా అనొచ్చు అని గూడా నాకు అర్థంగాలేదు శ్రీగిరి అని. గిరి అంటే పర్వతము అని అర్థం ఉంది, మాట 'వర్డ్' అని గూడా అర్థం ఉంది 'శ్రీ' అనేటటువంటి word అని గూడా అర్థం ఉంది. అది మన ఆంధ్రప్రదేశ్‌లో, మనం భూమిలో ఉండటం మన అదృష్టం. అమెరికాలో పుడితే ఎంత బావుణ్ను అని ఇప్పుడు మనం అనుకోవటంలే చాలా మంది ఈ గందరగోళం అంతా ఎందుకు? అలాగే పుట్టాం మనం ఇక్కడ. కానీ ఆ శ్రీశైలాన్ని ఎలా ఉపయోగించుకోవాలి, ఏవిధంగా ఉపయోగించుకోవాలి అనేదానికినాంది ఇక్కణ్నుంచే జరుగుతుంది. త్రిపుర సుందరి నుంచే జరుగుతుంది.

## గాయత్రీ, షోడశీ మంత్ర జపము

ఆ త్రిపుర సుందరి నుంచి ఎందుకు జరుగుతుంది, ఎలా జరుగుతుంది, గాయత్రీ మంత్రానికి దానికి ఉన్నటువంటి సంబంధం నిన్న చెప్పాన్నేను. ఇంక నెక్స్ట్ ఈ కేంప్ అయిపోయిం తర్వాత మీరేం చెయ్యాలీ అంటే కనీసం ఒక గంట గాయత్రీ మంత్రం చేసుకోమని మిమ్మల్ని కొన్ని నెలలుబట్టి అలవాటు చేయించాను గదా! ఇప్పుడు Split చేద్దాం. గాయత్రీ మంత్రం half an hour, షోడశీ మంత్రం half an hour చేసుకోండి. ముందు గాయత్రీ చేసుకోండి. తరువాత షోడశీమంత్రం జేసుకోండి. ఇది మీరు కంటిన్యూస్‌గా చేస్తూ ఉంటే ఎప్పుడో అగ్ని ఉద్భవిస్తుంది. ఎప్పుడో, రేపే ఉద్భవించవచ్చు. తెలీదు మనకి ఎప్పుడు ఉద్భవిస్తుందో, ప్రాక్టీస్ చేసుకోండి. తరువాత ప్రాక్టీస్, ఇంకోటి నిన్న చెప్పింది మర్చిపోకండి. ఎప్పుడూ మీ ఆలోచన్లు శ్రీం చుట్టూ తిరుగుతూ ఉండాలి. శ్రీం అనేటటువంటి బీజాన్ని ఈ హద్దు దాటిం తర్వాత నోటితో ఉచ్చరించకండి. దాన్ని గుర్తు చేసుకోండి అంతే మీరు. ఎప్పుడు ఏవిధమైనటువంటి అవసరం ఉన్నా మీకు, ఎప్పుడు ఏవిధమైనటువంటి సమస్యలు వచ్చినా ఉచ్చారణ వద్దు, గుర్తు చేసుకోండి. అర్థమైందా? ఏదీ ఒకసారి ట్రై చేయండి చూద్దాం.

## ఆలోచనలకు సాక్షిగా ఉండండి

కళ్ళు మూసుకు కూర్చోండి. మీ మనస్సులో వచ్చేటటువంటి ఆలోచనలు చూస్తూ ఉండండి. కళ్ళు మూసేసుకోండి. ఎవరూ కళ్ళు తెరచి ఉంచుకోకండి. ఏదో ఆలోచనలు వస్తూ ఉంటాయి. రకరకాల ఆలోచనలు వస్తూ ఉంటాయి. రానివ్వండి. వాటిని పట్టించుకోకండి మీరు. ఆ ఆలోచనలు వెంట మీరు పరిగెట్టకండి. ఆలోచనలకు సాక్షిగా ఉండండి మీరు. ఇప్పుడు మంత్రాన్ని ఉచ్ఛారణ చేయకుండా 'శ్రీం' అనేటటువంటి బీజాన్ని తల్చుకోండి మీరు. అంతే, ఒకసారి తల్చుకుని వదిలెయ్యండి. మళ్ళీ ఆలోచన్లు చూడండి. ఏం జరుగుతుందో చూడండి మనస్సులో. మనస్సు చెదిరితే మళ్ళీ ఒకసారి 'శ్రీం' అనే శబ్దాన్ని గుర్తు జేసుకోండి. ఉచ్ఛారణ చేసుకోకండి మెల్లిగా కళ్ళు తిలెరవండి.

## షోడశీవిద్య కోసం గురువు ఎవరు?

అర్థమైంది గదా ఏం చెప్పానో. మంత్రాన్ని ఉచ్ఛారణ చెయ్యం ఈ బీజాన్ని స్మరిస్తాం అంతే. ఇంకొకటి, ఏ మంత్రము మీరు చేసినా ఎప్పుడు గూడా గురువుని స్మరించుకోకుండా మంత్రం చెయ్యం మనం. మరి గాయత్రీ మంత్రం కోసం ఎవర్ని మనం తల్చుకుంటున్నాం. శ్రీరామశర్మ ఆచార్యని తలుచుకుంటున్నాం. మరి షోడశీ విద్య కోసం ఎవరు గురువు? ఇవాళ పొద్దున్న మీకు చెప్పాను నేను. లోళ్ళ లక్ష్మీధర దేశికులు. ఛాలెంజ్ చేశాడు కదా! మీకు ఎవరూ ఈ విద్య నేర్పటానికి దొరకరు. ఈ విద్య పోయింది. శ్రీవిద్య యొక్క అపభ్రంశం మాత్రమే ఉంది. ఏది, ఒక శ్రీవిద్యోపాసకుణ్ణి గాయత్రీ మంత్రము, షోడశీ మంత్రాన్ని ఉచ్ఛారణ చేసి అగ్నిని పుట్టించమనండి చూస్తాన్నేను. పుట్టించగలిగాలి. అసలు వాళ్ళకే తెలీదు. ఆ సంగతి అది. వాళ్ళ మీద కామెంట్ చెయ్యటానికి కాదు నేను చెప్పేది.



మరి మనకి అలా ఆ స్థాయి గురువు ఎక్కడ దొరకుతాడు? నేను చేయలేను. చేసుంటే ఈ పాటికి అగ్ని వచ్చేది కదా! మరి మనకు గురువు ఎవరు?

## శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికులు

ఆ సత్తా ఉన్నటువంటి వ్యక్తి 600 సంవత్సరాల కిందట పుట్టినా ఎవరైనా సరే ఈ విద్యను నేర్చుకోవటానికి ఆకాంక్ష ఉంటే "శంకరాచార్యుల వారు వెళ్ళిపోయారు. తరువాత ఎవరూ రాలేదు. నేను వచ్చాను, ఈ షోడశీ విద్యను నేర్చుకున్నాను. కానీ నా పరిశ్రమను ఎవరూ గుర్తించలే" అని వాపోయాడు ఆయన. పొద్దున్న చదివి వినిపించాను గదా! ఆయన పేరు మళ్ళీ గుర్తుంచుకోండి కళ్ళు మూసుకుని. లోళ్ళ లక్ష్మీధర దేశికులు, ఆయన మనకి ఈ శ్రీవిద్యోపాసక గురువులు. అంచేత ఈ షోడశీ విద్యను మీరు జపం చేసుకునే ముందు half an hour ఒక్క మూడుసార్లు ఆయన నామాన్ని ఉచ్ఛారించుకోండి. ఎప్పుడూ గూడా గురువు నామమే మహామంత్రం అసలు. లోళ్ళ లక్ష్మీధర దేశికులు. అంచేత రేపటినుంచి lf an hour (అరగంట) గాయత్రి, half an hour షోడశీ విద్య.

## అందరికీ ఈ విద్యను అందించ వచ్చు

ఇమీడియట్‌గా మీరు నాకో ప్రశ్న వేయబోతున్నారు, మిగతా వాళ్ళకి చెప్పవచ్చా? చెప్పవచ్చు. శ్రీరామశర్మ ఆచార్య ఇక్కడ లేడు. లోళ్ళ లక్ష్మీధరదేశికులు ఈ త్రిపురాంతకంలో వచ్చి మీతో ఏం చెప్పటంలే. వాళ్ళు ఎవరని చెప్పాను నేను? వాళ్ళు సర్వజ్ఞులు, సర్వవ్యాపకులు, సర్వసమర్థులు. వాళ్ళ చేతికి అప్పచెబుతున్నాం మనం కదా! అంచేత స్వార్థం వద్దు. అడిగిన వాళ్ళకి మనవాళ్ళలో కానీ, బయటవాళ్ళల్లో కానీ ఎవరైనా ఈ విషయాలు గురించి అడుగుతే నిర్మొహమాటంగా హాయిగా చెప్పవచ్చు మీరు. ఏమీ అభ్యంతరం లేదు. ఒక్కొక్కసారి ఒరిజినల్ కంటే డూప్లికేట్ బావుంటుంది. మనకంటే మనం చెప్పినవాళ్ళు చాలా బాగా చేస్తారేమో! లండన్‌లో ఒకసారి నిజంగా జరిగిన సంఘటన. చార్లీఛాప్లిన్ పేరు వినే ఉంటారు చాలామంది. అద్భుతమైనటువంటి విదూషకుడు. చాలా మంచి ఆర్టిస్ట్ అతనొకసారి లండన్ శివార్లలోకి వెళ్తూ అలా నడుచుకుంటూ ఒక బోర్డు చూశాడు. "ఇమిటేషన్ ఆఫ్ చార్లీఛాప్లిన్" అని ఒక పోటీ పెట్టారు. చార్లీఛాప్లిన్‌ని ఇమిటేట్ చేయటానికి. వేషం వేసుకుని ఇమిటేట్ చేస్తున్నారు. వెళ్తున్నాడు గదా తనూ పాల్గొన్నాడు అందులో, చార్లీఛాప్లిన్నే. చార్లీఛాప్లిన్‌కి సెకండ్ ప్రైజ్ వచ్చింది. చార్లీఛాప్లిన్‌ని ఇమిటేట్ చేసిన వాడికి ఫస్ట్‌ప్రైజ్ వచ్చింది. ఎవరి అదృష్టం ఎలా ఉందో?

## విద్యను దాచకండి

విద్యని దాచకండి ఎప్పుడూ గూడా. We don't have right. గురువులు ఎప్పుడూ గూడా, అసలు విద్యను దాచుకోవటం అనేది స్వార్థపూరితమైన ఆలోచనే తప్ప, దానివల్లే నాశనమైంది. ఆయుర్వేదం అలాగే పోయింది. ఆధ్యాత్మిక విద్య కూడా అలాగే పోయింది. మనం మాత్రము దాచం. ఏమో వాళ్ళిష్టం. వాళ్ళు చేసుకుంటే చేసుకుంటారు. ఇదీ మాష్టారు చెప్పారు. గాయత్రీ చేసుకుంటే శ్రీరామశర్మ ఆచార్య. దాంతో పాటు షోడశీవిద్య చేసుకుంటే లోళ్ళ లక్ష్మీధర దేశికులు. మీరు మాత్రము ఖచ్చితంగా కంటిన్యూ చేయండి. కొంచెం సాహసం చేయగలిగి కొంచెం మీరు శ్రమపడగలనూ అనుకుంటే రెండు గంటలు. ఒక గంట గాయత్రి చేసుకోండి. ఒక గంట షోడశీ చేసుకోండి. కష్టపడండి కొంచెం. కానీ పరిగెట్టకండి. గంట చెయ్యమన్నాను అందుకే. ఓం. . . . అనుకోటంలోనే గంట అయిపోయింది అనుకోండి. ఫరవాలే ఆపెయ్యండి. సంఖ్య కాదు ఇంపార్టెంటు మీరు ఎన్ని కోట్లు చేశారు అని. గంటసేపు మీ మనస్సు ఆ మంత్రం మీద ఉండాలి. అంచేత పరిగెట్టించకండి ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహీ ధియో యోనః ప్రచోదయాత్ (చాలా స్పీడుగా ఈ మంత్రాన్ని ఇక్కడ మాష్టారు ఉచ్ఛారణ చేశారు) శాంతంగా, హాయిగా, మనస్ఫూర్తిగా ప్రతీ అక్షరాన్నీ హాయిగా ఉచ్ఛారణ చేస్తూ గంటసేపు చేయండి. ఎంతవుతేనే, ఎన్నిసార్లు చేస్తేనే? ట్రైఫ్ చూస్కోండి. ఆ గురువుల యొక్క అనుగ్రహంతో మళ్ళీ ఈ శ్రీవిద్యను, చంద్రవిద్యను, ఈ అగ్నివిద్యను మనము తీసుకు రాగలము అని ఆశిస్తూ . . .

స్వస్తి

# పరమాహ్లాద శిబిర ప్రారంభోపన్యాసము

(ది 7-10-97 నుండి 11-10-97 వరకు అహోబిలంలో జరిగిన పరమాహ్లాద శిబిరము సందర్భముగా మాష్టారు ఇచ్చిన శిబిర ప్రారంభ సందేశం)



ఓం. . . . ఓం. . . ఓం. . .

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ॥

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః ॥

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని।
గాయత్రీ ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం।
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥ 3 సార్లు॥

## గురువులు కాలాతీతులు

కాలగర్భంలో అనేక యుగాలు కలిసిపోయాయి. అనేక మంది గురువులు కలిసిపోయారు, అనేకమంది సాధకులు కలిసి పోయారు. కాని ఇక్కడ శిష్యులైతే కాలగర్భంలో కలిసిపోతారు కాని, గురువులు కాలగర్భంలో కలవరు.కాలగర్భంలో మన కంటికి దృగ్గోచరం కాని స్థితికి వెళ్ళిపోతారు. వాళ్ళని ఉపయోగించుకోగలుగుతే ఎళ్ళవేళలా కూడా వాళ్ళని ఉపయోగించుకోవచ్చు మనం. వాళ్ళు ఏ యుగంలో పుట్టారు అన్నది గూడా ఇంపార్టెంట్ కాదు. మీకు వాళ్ళ అవసరం ఉన్నదా, లేదా?

## దణ్ణం పెడితే చాలు అనుకోవడం మూర్ఖత్వం

కానీ ఇప్పుడు ఆధ్యాత్మికత, Spiritualism అంటే ఎందుకూ అంటే, ఇప్పుడు SSY ఓ పెద్ద గ్లామర్. ఎందుకు పెద్ద గ్లామర్ అంటే వెయిట్ తగ్గిస్తుంది. రోగాల్ని తగ్గిస్తుంది. అందుకు SSY. మన ఊహలు మన Intellectual పరిధిని దాటి వెళ్ళలేకపోతున్నాయి. ఆధ్యాత్మికత యొక్క డెఫినిషన్ ఏంటి, మీరు SSY ఎందుకు చేస్తున్నారు అంటే, మీకు తెలీదు మాష్టారు రోగాలు తగ్గిపోతున్నాయి. మీరు SSY చేశార్ట కదా మాష్టారు, ఇంకా మాత్రలు ఎందుకు వేసుకుంటున్నారు? షిర్డిసాయి భక్తుణ్ణి మాష్టారు మేం తెలుసునా. నేను పిలవగానే మా షిర్డీసాయి వచ్చి నా కాళ్ళు పడతాడు. నా కూతురికి పెళ్ళి చేస్తాడు. నా కొడుక్కి ప్రమోషన్ ఇస్తాడు. నేను ఎక్కడికీ వెళ్ళక్కర్లా. పెద్ద నౌఖరు నాకు. నేనేం చెయ్యక్కర్లేదు తెలుసా? ఎంతో మూర్ఖుడు ఆయన. దణ్ణం పెడితే చాలు. మీరు ఆయన గురించి చదివే కథలు, గురువుల యొక్క జీవిత చరిత్రలు చదవమంటూన్నది ఎందుకూ అంటే మనం ఎంత మూర్ఖంగా ఆయన జీవితచరిత్రలు వ్రాశామో అర్థం అవుతుంది.

నమ్మకం లేనటువంటి ఒక డిప్యూటీ కలెక్టర్ కూతురికి కడుపునొప్పి వస్తే, కాన్పు అవుతొన్నప్పుడు ఇక్కడ్నుంచి ఆయన ఎవరికో విభూతి ఇచ్చి పంపిస్తే అక్కడ చక్రాలు. రథాలు ఏమీ లేవు అప్పుడు రావటానికి. అక్కడ ఆటోమేటిక్‌గా ఒక కోచ్‌వాన్ ఏర్పడిపోయి, ఒక గుర్రబ్బండి ఏర్పడిపోయి తీసుకెళ్ళి ఇచ్చారు. సంఘటన కరెక్టే. సంఘటనలో పెద్ద ఆశ్చర్యం ఏమీ లేదు. కానీ. సరే నీకు పురుడొచ్చింది. షిరిడీసాయిబాబా విభూతి ఇవ్వని వాళ్ళకు పురుడులు రావటం లేదా? కాన్పులు అవటం లేదా? మంత్రసాని పనిచేయించాం షిరిడీసాయి చేత. చేయించి నేను షిరిడీ సాయి భక్తుణ్ణి. అంటే మీ భక్తికి మీరు వేసుకునేటటువంటి కొలబద్ధ ఏమిటీ అంటే మీ కోర్కెలు తీరుతున్నాయా, లేదా? నీ కోరికలు తీరలేదూ, మార్చెయ్ దేవుణ్ణి. ఇంకో దేవుడి దగ్గరకు వెళ్తారు.



## ఆధ్యాత్మిక జీవితం - గెలీలియో

కానీ అసలు ఆధ్యాత్మికత అంటే ఏమిటి? ఆధ్యాత్మికత కోసం మనం ఎలా జీవించాలి అనే దానికి ఒక చిన్న ఉదాహరణ ఈ కాలపు సైంటిస్ట్‌లు ఇస్తారు మనకి. ఓ న్యూటన్, ఓ ఐన్‌స్టీన్, ఓ ఫాస్కల్, ఓ గెలీలియో. తొంభై ఏళ్ళు వయసున్నటువంటి గెలీలియో తన టెలిస్కోప్‌తో సూర్యుణ్ణి గమనించి, సూర్యుడు యొక్క గ్రహగతులను గమనించుకుంటూ ఏం నిర్ణయానికి వస్తాడు అంటే పృథ్వీ కేంద్రము కాదు. సూర్యుడు కేంద్రము. పృథ్వీ, పూర్వకాలము బైబిల్ ప్రకారము పృథ్వీ కదలటం లేదు. పృథ్వీ చుట్టూ సూర్యుడు వాళ్ళు అందరూ కదులుతున్నారు. కానీ గెలీలియో ఏమని కనిపెడతాడు. సూర్యుడు స్థిరంగా ఉన్నాడు. సూర్యుడు చుట్టూ ఈ గ్రహాలన్నీ తిరుగుతున్నాయి.

ఆ కాలంలో రాజు కంటే గూడా ధర్మసంస్థలు ఎక్కువ బలమైనవి. క్రిష్టియన్ మిషనరీస్ కానీ, ఫాదరీస్‌కి అనుగుణ్యంగా రాజు నడిచేవాడు. ఒకవేళ రాజుకి ఏదైనా మార్పు కావలసి వస్తే వాళ్ళ ద్వారా చెప్పించేవాడు. ఇక వాళ్ళు చెప్తే కరెక్ట్ అని. రెలిజియస్ ప్యూపుల్ చెప్తే కరెక్ట్ అని. క్రిష్టియన్ Hirarchy ఉంటుంది కదా! వాళ్ళు ఇది తప్పు అన్నారు. రాజుఏం చేస్తాడు? తీసుకెళ్ళి జైల్లో పెట్టాడు. గుడ్డివాడై పోయాడు. తొంభై ఏళ్ళవాడు. కానీ ఇతను పుస్తకంలో పబ్లిష్ చేశాడు. సూర్యుడే జగత్ యొక్క కేంద్రము. జైల్లో పెట్టారు తీసుకెళ్ళి. తొంభై ఏళ్ళ ముసలాయన్ని చూపులేనటువంటి ముసలాయన్ని. జైలు జైలే కదా! ఉంటే ఇతని బయట ఉన్నటువంటి మిత్రులూ వాళ్ళు గూడా అతని మీద ప్రెషర్ తీసుకొచ్చి ఒప్పేసుకో బాబూ, ఎందుకు నీకు గొడవ వాళ్ళతో. నీకేం అయింది సూర్యుడే సెంటర్ అవుతేనే. చంద్రుడే. పృథ్వీ కేంద్రకం అవుతే ఏమయింది? ఒప్పేసుకో ఎందుకు వాళ్ళతో గొడవ అంటే,"నేను ఎలా ఒప్పుకుంటాను. ఫేక్ట్ అది కదా! మధ్య నేనేంటి ఒప్పుకునేది" అహ ఓ పదేళ్ళు మగ్గుతాడు జైల్లో. చివరికి స్నేహితుల ఒత్తిడికి తట్టుకోలేక ఇంకవాళ్ళు ఎక్కడెక్కడి నుంచో ప్రెషర్స్ తీసుకువచ్చి చివరికి వీడి చేత ఒప్పిస్తారు. అనిపిస్తారు "సూర్యుడు కాదు జగత్‌కి సెంటరు. పృథ్వే సెంటరు" అని. ఒక తొంభై ఏళ్ళ ముసలాడు విట్‌నెస్ బాక్స్‌లో నుంచొని వణుకుతూ గెడ్డం అదీ ఉండి. గెలీలియో ఫోటో చూశారు కదా మీరు. చెప్తాడు "సూర్యుడు కేంద్రం కాదు. సూర్యుడు కదల్డు. అహా పృథ్వీ కదల్దు" అని చెప్తూ చివారి మాటలు అంటాడు "But still it moves నేను కదల్దూ అంటే ఏం లాభం? అది కదులుతూనే ఉందది".

## ఏ లక్ష్యసాధన కొరకు ప్రాణాలు ఇవ్వదల్చుకున్నారు

తను నమ్మిన సిద్ధాంతానికి ప్రాణం ఇవ్వగలగాలి. అది సైంటిస్ట్‌లు. ఎవరు ఈ సైంటిస్ట్ ఎంత ప్రాణం ఇచ్చారో మనం అది గమనించం. వాళ్ళు సైంటిస్ట్‌లయి పోయారు అని గమనిస్తున్నాం తప్ప. అలాగ ఆధ్యాత్మిక జగత్తులో మీరు ఏ లక్ష్యసాధన కోసం మీరు ప్రాణాలు ఇవ్వదల్చుకున్నారు? తనువు. మనస్సు. ధనము. ఏమిటి ఆధ్యాత్మిక విద్య. దేని గురించి మనం ఇంతలాగ గొప్పలు చెప్పుకుంటున్నాం? భారతదేశము తిరిగి జగద్గురు పీఠాన్ని వహిస్తుంది అని చెప్పుకుంటున్నామే, ఏవిటీ ఈ గుడులలో ఉన్నటువంటి గొప్పదనము? అడుగడుగునా గుళ్ళు ఉన్నాయి కదా రకరకాల గుళ్ళు ఉన్నాయి. కాని హిందీ మాట్లాడుతున్నటువంటి ఆ ఉజ్జయినీకి వెళ్ళినా ఇక్కడ కూర్చున్నా మళ్ళీ ఆ శ్రీచక్రమే కనిపిస్తోంది మనకి. ఆ శివశక్తులే కనిపిస్తున్నారు. కాని అవి కనిపించి మీకు ఎంతలాగ బుర్రకెక్కిపోయిందంటే అదంతా మీకు చాకిరీ చేయటానికి ఉన్నారు వాళ్ళు అని. అసలు ముందు ఆ భ్రమ ఎలా పోగొట్టాలి అన్నది నాకు అర్థం గావటంలే.

## కోరికలు తీర్చటానికి గురువులు లేరు

Why God is there is to clean your densels ఎందుకు గాడ్ అక్కడ ఉన్నాడు అంటే నీ పరీక్ష పేపర్ వ్రాయటానికి. మాష్టారు మీరున్నారుగా వ్రాసుకోండి పేపరు. వ్రాసుకుంటానో, వ్రాసుకోనో అది వేరే విషయం. కాని మన బ్రెయిన్ అలా ఉంది. దీన్ని కనక సవరించుకోలేక పోతే కనీసం ఈ సంస్థ యొక్క ప్రెస్టింగ్ ప్యూరిటీ పోతోంది. పోయిందేమో అని నా డౌట్ అసలు. పోకుండా దాన్ని కాపాడాలీ అంటే బాబూ నీ కోరికలు తీర్చటానికి గురువులు లేరు. లేరు వాళ్ళు. నీ కోసం లేరు వాళ్ళు. There are for their own sake. పదిహేను వందల సంవత్సరముల నుంచీ శ్రీచక్రం గురించి ఎవడికి ఏవిధమైనటువంటి అనుమానం వచ్చినా నేను గురువుగా ఉంటాను అని

చెప్పినటువంటి లోళ్ళ లక్ష్మీధర దేశికులుకి మీ తలనొప్పి తీర్చటానికా అంత పెద్ద సాధన చేసింది అయన? మనమ్మాయి పెళ్ళిళ్ళు చేయటానికా ఆయనంత పెద్ద సాధన చేసింది? ఇది కర్మబంధం. నువ్వు అలా చేసుకున్నావ్, అలా అనుభవిస్తావ్ గురువులు ఏం జేస్తారు?

## ఆ క్షణము యొక్క అనివార్యత

మహాభారతంలో గురువుల దగ్గర్నుంచి ఏమి ఆశించకూడదో చాలా స్పష్టంగా చెప్తాడు. ద్రౌపదిని తీసుకురమ్మంటారు సభకి. తీసుకువస్తారు. ఎలాంటి భర్తలు, ఒకళ్ళా ఇద్దరా ఐదుగురు. మామూలు వాళ్ళా ఏంటి? ఒకడు ఇంద్రుడు కొడుకవుతే, ఒకడు వాయువు కొడుకవుతే, ఒకడు యముడు కొడుకవుతే, ఒకడు అశ్వనీ దేవతల కొడుకులవుతే ఏం చేశారు వాళ్ళు? వాళ్ళు మాత్రం కృష్ణుణ్ణి హెల్ప్ గూడా అడగలే. అది గుర్తుంచుకోండి అక్కడ. They didn't ask help for krishna. ద్రౌపది అడిగింది. వాళ్ళడగలే. వాళ్ళు ఆపలేరా? ద్రౌపదికి మానభంగం జరుగుతోంది, ఆవిడ ఇరుక్కుపోతోంది అంటే ఆపారా, ఆపలేదా? They didn't try. కోపం వచ్చింది. వాళ్ళ కోపాన్ని చల్లార్చుకోటానికి వాళ్ళ లెవెల్‌లో వాళ్ళు ప్రతిజ్ఞలు చేసిపారేశారు .. కానీ ఆ క్షణంలో, ఆ క్షణం యొక్క అనివార్యత. అది మీరు అబ్జర్వ్ చేసుకుంటే గానీ ఈ కేంప్‌కు వచ్చిన వాళ్ళు మీకు లాభం లేదు. ఆధ్యాత్మికత అనేది ఇంక అర్థం గాదు. ఇంక అర్థంగాని వాళ్ళకి జై గురుదేవ్. అంతేగా, ఇంక ఎప్పటికీ అర్థంగాక పోతే ఏం జేస్తాం? జై గురుదేవ్ అంటమే. అంచేత ఏం చేశారు వాళ్ళక్కడ, భీష్ముడున్నాడు, ద్రోణుడున్నాడు మామూలు వ్యక్తులు లేరు. అందరూ క్వశ్చన్ చేసేవాళ్ళే. భీష్ముడు ఎందుకు చెయలేదు. ఆ క్షణము యొక్క అనివార్యత మీకు తెలియనంత వరకు మీరు spiritualists కారు. ఆ క్షణంలో అది జరగాలి, దట్సాల్!

## భౌతిక జీవితంలో నాకేమీ అక్కరలేదు

ఎందుకు జరగాలి, ఎలా జరగాలీ అది తెలుసుకోవటమే ఆధ్యాత్మికత. ఎప్పుడు మీ యొక్క శక్తిని చూపించాలి, ఎప్పుడు మీ యొక్క శక్తిని చూపించకూడదు? ప్రహ్లాదుణ్ణి నూనెలో వేసి ఫ్రై, కాలకూట విషాలు వేసి తాగించి విషం, మదపుటేనుగల చేత తొక్కించాడు రాలేదు విష్ణువు. కాని వాడికేం అవలే. బాధపడ్డాడు వాడు, చావలేదు. అయిదేళ్ళ కుర్రవాడు. ఏంటా అయిదేళ్ళ కుర్రాడు నేర్చుకున్నటువంటి అద్భుతమైనటువంటి రహస్యం ఏమిటీ అంటే ఈ భౌతిక జీవితంలో నాకేమీ అక్కర్లేదు. చాలు! ఎన్ని జన్మలెత్తాం మనం ఈ భౌతిక జీవితంలో. ఎన్నిసార్లు కొడుకులుగా పుట్టామో, తండ్రులుగా పుట్టామో, అమ్మలుగా పుట్టామో, చెల్లెళ్ళుగా పుట్టామో? ఏం వుంటుంది, ఇంతే గదా! అన్నం తింటూ ఉంటాం. కడుపు నింపుకుంటూ ఉంటాం. దాహం వేస్తే నీళ్ళు తాగుతూ ఉంటాం. లేకపోతే ఐస్‌నీళ్ళు తాగుతూ ఉంటాం. కానీ ఐస్‌నీళ్ళే మొన్న నేను గ్యాంకాక్‌కి వెళ్ళాను. వాడు అక్కడ ఐస్‌నీళ్ళు ఇవ్వడు. మరుగుతోన్న నీళ్ళు తీసుకొచ్చి టేబుల్ మీద పెడతాడు. అంటే ఐస్‌నీళ్ళు తాగలేవు నువ్వు. ఇక ఇంతే ఎన్ని జన్మలు ఎత్తినా.

## ఇంకోదాంట్లో ఇంట్రస్ట్

ఇంతకంటే ఇంకొక అడుగు ముందుకు వేయలేరా? ఏమిటా ఒక్కడుగు ముందుకు వెయ్యాలి? ఆహారము, ఆహార నిద్రా భయమైథునంచ సామాన్యమేతత్ పశుభిర్నరానామ్. ఆహారము నువ్వూ తీసుకుంటున్నావ్, జంతువూ తీసుకుంటోంది. నిద్ర నువ్వూ పోతున్నావ్, జంతువూ పోతోంది. భయము, దానికి భయముంది. కర్ర ఎత్తి పెడితే అదీ పరిగెడుతుంది. నువ్వేనేంటి లొంగేది. గూండా చాకుపెట్టి చూపిస్తే నువ్వూ పరిగెడతావ్, జంతువూ పరిగెడుతుంది. మైథునం, The ability to .... ఈ నాలుగూ తప్ప ఇంకో దాంట్లో మీకు ఎందులో అయినా ఇంట్రస్ట్ ఉన్నట్టు మనం చూపించుకోగలమా? ఇంకో దాంట్లో ఉండే ఇంట్రస్ట్ గూడా ఎందుకంటే ఈ నాలుగ్గింటి కోసమే. ఇంకో దాంట్లో. . . . . . . . ఎమ్.ఎల్.ఎ. తెలీదు. మన వెనకాతల గూండా లేడు కనక, చంద్రబాబు నాయుడు మనం చెప్తే వినడు కనక ఏం చేస్తాం? ఉన్నాడుగా ఓ అమాయకుడు ఎవడు, ఏం చెప్పినా వినేవాడు, గురువు. అంచేత ఆ మహావాణ్ణి నౌఖరుగా మార్చేసుకుంటాం. చంద్రబాబు నాయుడుదగ్గరికి నువ్వెళ్ళు చూస్తాను ఇప్పుడు? చంద్రబాబు నాయుడు దగ్గరికి, నువ్వు S.I. దగ్గరికి వెళ్ళి నువ్వు మాట్లాడుచూస్తాను. వినడు వాడు నీ మాట. మన స్థాయి అది.



## గురువుల దగ్గర మనం బిక్షగాళ్ళం

కాని మనం ఎటువంటివాణ్ణి లొంగదియ్యాలనుకుంటున్నాం? మన ఆశకి అసలది పోజిబులా, నువ్వు లొంగదియ్యాలీ అనుకుంటే ఏ స్థాయిలో లొంగదియ్యగలగాలి? నువ్వు వాడి స్థాయికి ఎదుగు. గవాస్కర్‌తో నువ్వు మాట్లాడాలీ అంటే క్రికెట్‌లో నీకు బాగా ఎక్స్‌పీరియన్స్ అయ్యుండాలి. వాడిగ్గూడా రానటువంటి ఏదైనా అద్భుతమైనటువంటి మెళకువ నీ దగ్గర ఏదైనా ఉంటే క్రికెట్ బ్యాటింగ్‌లో వాడే నిన్ను వెతుక్కుంటూ వస్తాడు. రాడా? ఖచ్చితంగా వస్తాడు నిన్ను వెతుక్కుంటూ. కాని నాకు బేట్ అంటే ఎలా ఉంటుందో తెలీదు గవాస్కరు, నేషనల్ సెలక్షన్‌లో నన్ను సెలెక్ట్ చేసేయ్ అంటే చేస్తాడా? బేట్ గూడా అంటే ఏంటో మనకు రాదు, పట్టుకోవటం. నేషనల్ టీమ్‌లో మన పేరుండాలి, చేస్తాడా? మరి గురువు మీ వైపు ఎందుకు చూడాలా? చాలా స్పష్టంగా' "దయానిధివి, ఆర్తత్రాణ పరాయుడివి, కనక చూడు."

నాన్సెన్స్! అడుక్కోవటానికి ఒక లిమిట్ ఉండాలి. అడుక్కునే వాడొచ్చి మీ ఇంట్లో బియ్యం అంతా వేసెయ్యండి అంటే వేసేస్తామా ఏంటి? వేస్తావా? ఏం వాడు మాత్రం ఎందుకు వేస్తాడు. మిగిలిపోయింది, మీకు అక్కర్లేంది, తినగా మానేసింది ఏదైనా మిగిలి ఉంటే వేస్తారు.

We are beggers and let us understand that we are beggers. We can't demand. డిమాండ్ చెయ్యాలి అంటే గురువును మెడపట్టుకు వంచి నువ్వు చెయ్ నా పని అంటే గురువు పని నువ్వు చెయ్యాలి.

## ఉద్దాలకుడు

ఉద్దాలకుడు గురువు పంపించాడు. ఒకసారి అలా వెళ్ళి చెరువు గట్టు చూసిరారా అని.విపరీతమైన వర్షం పడుతోంది. మీరు ఫోన్ చేస్తారు, మాష్టారు వర్షం కురుస్తోంది వచ్చేదా, వద్దా అని. రావద్దు, ఎవడిక్కావాలి? విపరీతమైన వర్షం పడుతోంది. వెళ్ళాడు. వర్షం పడుతోంది మాష్టారు ఎలా వెళ్తాను అన్లే. మిగతా వాళ్ళెవర్ని పంపించలే. తమాషా అది. ఉద్దాలకుడి పేరు మనం చెప్పుకుంటున్నాం తప్ప మిగతావాళ్ళు ఆ గురువుకి ఏ శిష్యులున్నారో గూడా మనకి తెలీదు. ('కొంచెం మంచి నీళ్ళందుకో' ) ఎంచేత తెలీదు అంటే వాళ్ళా మాట వినరు అని తెలుసు గురువుకి. ఉద్దాలకుడ్ని పంపించారు.

## గురువుకి దూరంగా ఉండి అనుగ్రహం పొందటం తేలిక

ఎవరు వింటారో, ఎవరు చేయటానికి ఆసక్తి చూపిస్తారో సహజంగానే గురువు వాళ్ళ వైపుకి లాగబడతాడు. లాగబడుతున్నప్పుడు గురువు నెత్తిమీదకి ఎక్కావ్ అనుకో ఎంతసేపు భరిస్తాడు, గురువు మీద. ప్రేమ ఎక్కువే గురువుకి. భరించినంత సేపు భరిస్తాడు. విసుగెత్తితే పోవాయ్ అంటాడు. అదీ జాగ్రత్తపడాలి. గురువు దగ్గరికి రావటం కంటే దూరం నుంచి గురువు అనుగ్రహం పొందటం చాలా తేలిక. ఎంచేత, గురువు దగ్గరికి వచ్చిన మరుక్షణం నుంచి మీ యొక్క ఐడియాజ్ గురువు మీద సూపర్ ఇంపోజ్ చేయటానికి ప్రయత్నం చేస్తాం మనం. గురువుకి చెప్తాం మనం. ఏదైనా చెప్తే, మీరు హయ్యర్‌ప్లేన్ మనుష్యులు కదండి, లోవర్‌ప్లేన్ మీకేం అర్థం అవుతుంది? కాని మళ్ళా మీ కూతురికి పెళ్ళి కావాలీ అంటే గురువు ఆశీర్వాదం కావాలి. లోవర్ ప్లేన్ ఆశీర్వాదాలే అవి. నాకు తెలుసున్నంత వరకూ. కదా! ఇది అర్థం జేసుకోండి చాలా స్పష్టంగా.

## అలాంటి శిష్యులయ్యే దమ్ము ఉందా?

అంచేత ఉద్దాలకుణ్ణి వాళ్ళ గురువు, విపరీతమైనటువంటి వర్షం కురుస్తోంది "నాయనా! పొలంలోకి వెళ్ళి చూడు, ఏమవుతోందో". వెళ్ళాడు. గట్టు తెగింది. ఏం చెయ్యాలి అప్పుడు, అక్కడ ఏం లేదక్కడ. తన చెయ్యి అందులో దూర్చేశాడు. తను అక్కడ ఇరుక్కుపోయాడు. బ్లాక్ చేశాడు. గురువు దగ్గరికి ఎలా వస్తాడు. అంచేత గురువు చెప్పిన లెక్చర్ వింటం ముఖ్యమా? అక్కడ గురువు గట్టు తెగిపోతే గట్టు దగ్గర పడి ఉండటం ముఖ్యమా? అది మీరు నిర్ణయించుకోవాలి. మీకు అర్థం అవుతే నాయనా ఉద్ధాలకా వర్షం కురుస్తోంది ఏమైందో చూడు అంటే గురువు ఉద్దేశ్యమేంటి చూసి రమ్మనా? మీరు చూసి రమ్మన్నారు కదా సార్. చూసి వచ్చాను, గట్టు తెగింది అని చెప్పాడనుకో

కరెక్టేగా! గురువు ఏం చెప్పాడు, చూసి రమ్మన్నాడు. అంచేత నేనేం చేశాను, చూసి వచ్చాను. ఎంత గురువుకి సమర్ప చేసుకున్నటువంటి అద్భుతమైన వ్యక్తిత్వాన్నో నేను! అంత దానికి చూసి రమ్మంటానికి నువ్వెళ్లటం ఎందుకు? గురువు తెలీదా ఏంటి, గట్టు తెగుతుందని అక్కడ. కాని గట్టు తెగితే నువ్వేం జేస్తావ్ అని. What will be your reaction ఇరుక్కుపోయాడు అక్కడ. రాలేదు రాత్రల్లా. అందరూ పడుకున్నారు గాని గురువు పడుకోలేదు. పడుకోడు. మీక అపోహ అంతే. ఒక చిన్న ఫోన్‌కాల్ వస్తేనే నా షేపులు మారుతూ ఉంటాయి. ఉద్దాలకుడు గురువు అంత పెద్ద గురువు కాకపోయినా అందర్నీ పీక్కుతినేస్తా. రామకృష్ణారావుగారు ఫోన్ రాలేదు. నా షేపులు మారాయి, ఆయన ఫోన్ వచ్చేం వరకూ. పడుకునే వాడు గురుప్పు ఎలా అవుతాడు? హాయిగా పడుకున్నాడు అన్పిస్తుంది పట్టించుకోకుండా. కా వాడు పట్టించుకుంటాడు. వాడి లెవెల్‌లో పట్టించుకుంటాడు. వెళ్ళాడు. పడుకుని ఉన్నాడు అక్కడ. లేఁ అన్నాడు ఏం లేస్తాడు? రాత్రల్లా చలిలో ఏం పాములు కుట్టాయో! హాయిగా ఏం ఉండదు కదా వర్షంలో. అలాంటి శిష్యు అయ్యే దమ్ము ఉన్నదా? ఆలోచించుకోండి మీరు. అలాంటి శిష్యులు అవుతే రండి. నవరాత్రి, విజయదశమి నాటి మీ నిర్ణయాలు తీసుకోండి మీరు.

## నువ్వు మారిపోతే సంఘటన మారిపోతుంది

ఇది మాష్టారు, అది మాష్టారు ఎన్ని జన్మలుబట్టి మీరు అడుగుతున్నారు. ఎన్ని జన్మల బట్టి నేను చేస్తున్నాను మీ మీ కర్మానుసారం జరుగుతూ ఉంటుంది అక్కడ. అక్కడ గూడా గురువు అన్నీ ఏం చేయలేడు. ఎటొచ్చి ఏంటం దాని స్టింజ్ తీసేయగల్డు. ఆ బాధని తగ్గించగల్డు కానీ సంఘటన్ని మార్చలేడు. సంఘటన మారుతుంది. ఎప్పుడు నువు మారిపోతే. నువు మారిపోతే సంఘటన కూడా మారిపోతుంది. మనం ఏంటి, నేను మారను. నేను చదువుకోను కాని ఫస్ట్‌క్లాస్ రావాలి. అదేగా అందరి స్టూడెంట్స్ గొడవ. అసంభవం.

## శంకరాచార్యులు

ఇది మనసులో ఉంచుకుని ఆ ప్రహ్లాదుడు ఏం చేశాడో అర్థం చేసుకోండి. రకరకాల చదువుల చెప్పించమంటే స్కూలుకి వెళ్ళాడు. వెళ్ళి, ఏంటి చదువు మానేశాడా? చదివాను తండ్రీ అన్నాడు. నువ్వేవేమి చదువు మన్నావో స్కూలుకి వెళ్ళి అవంతా కూడా చదివినా ఇంకా ఏదో ఒక చదువు, చదువుల ఏంటా శ్లోకం మర్మము . I have read all those things. But also దాని లోపలున్నది కూడా చదివాను. సారం గూడా నేన తెలుసుకోటానికి ట్రై చేశాను. ఐదేళ్ళవాడు చెప్పాడు. ఐదేళ్ళ ధ్రువుడు చెప్పాడు. ఏంటిట మీరు చిన్నపిల్లల్లాగా ఇం చాలా పనుంది మాకు అంటారు. చిన్న చిన్న పిల్లలు మార్కండేయుడు, శంకరాచార్యులవారు ఎంత ఐదో ఏటో, ఆ ఏటో ఇదంతా చేసింది.

గౌడపాదాచార్యుల గుడిలో నర్మదానది ఒడ్డున. పొంగింది నర్మదా నది. నర్మదానదే అనుకుంటా ఏది నర్మదానదే. పొంగుతే ఆ ఊళ్ళో ఉన్నవాళ్ళందరూ కూడా పారిపోయారు. గౌడపాదాచార్యులు గుహలో తపస్ చేసుకుంటున్నారు. శంకరాచార్యుల వారి గురువు. శంకరాచార్యుల వారి వయస్సెంత అప్పుడు, ఆరేళ్ళు. Six years సన్యాసదీక్ష తీసుకున్నాడు, తల్లి పర్మిషన్‌తో గురువు కోసం వెతుక్కుంటున్నాడు. గురువుకోసం వెతుక్కుంటున్నటువం ఆ శంకరాచార్యుల వారిని గౌడపాదాచార్యులు ఉండమన్నారు. తను సమాధిలోకి వెళ్ళిపోయాడు. మిగ శిష్యులందరూ పరిగెట్టుకుంటూ వచ్చి శంకరా పారిపోదాం, పారిపోదాం అంటే ఎక్కడికి పారిపోవటం. గురు సమాధిలో ఉన్నాడు. నేను పారిపోతే గురువు మునిగిపోతాడు. ఏం చెయ్యాలి? ఆ కమండలం తీసుకొచ్చి గు ముందు పెట్టాడు. నర్మదానదితో అన్నాడు "నీకు దమ్ముంటే ఈ కమండలాన్ని దాటిరా" అన్నాడు. పొంగింది నర్మ నది, కాని ఆ గుహ దగ్గరికి రావటం కమండలంలో దూరిపోటం. నిజంగా జరిగిన సంఘటన ఇది.

మరి మన జీవితాల్లో అలా జరగాలని లేదా? ఉన్న వాళ్ళే రండి నాతోపాటు. మిగతా చిన్నచిన్న అడుగుతోన్న కొద్దీ నాకు తలనొప్పి, మీకూ తలనొప్పి. అన్నీ చేయలేం గదా. ఎం.ఎస్‌సి. టీచర్‌ని తీసుకొచ్చి ఎలిమెంట స్కూల్‌కి చెప్పమంటే ఖచ్చితంగా చెప్పగల్డు. ఎందుకు చెప్పలేడు? ఆ ఎం.ఎస్‌సి. చదివిన వాడేగా ఎలిమెంట స్కూల్లో వాళ్ళకి చెప్తోంది ఈ కాలంలో, ఎం.ఎ. వాళ్ళేగా! కాదా? వాడ్ని అటు ఎం.ఎస్‌సి. చెప్పూ ఇటు ఎలిమెంట



స్కూలుకి చెప్పమంటే ఏడుస్తాడు. కుదర్దు అది. అంచేత శంకరాచార్యుల వారు ఏం చేశారు, ఆ కమండలంలోకి ఆ నర్మదానదిని మొత్తం భరిస్తే, గౌడపాదాచార్యులు లేచి అప్పుడు విష్ణు సహస్రనామం మీద కమెంట్రీ వ్రాయమన్నాడు. కమెంట్రీ ఎప్పుడు వ్రాయాలి నువ్వు? ఆ సంఘటన నీ ఆత్మసాత్ అవుతే, నువ్వు ఆ విష్ణువు అయితే విష్ణువు మీద కమెంట్రీ వ్రాయగలవు. ఎక్స్‌పర్ట్ కామెంట్రీ క్రికెట్ ప్లేయర్ చెప్పాలిగాని నేను చెప్తానంటే ఎట్లా? ఎక్స్‌పర్ట్ కమెంట్రేటర్‌గా ఎవర్ని పెడతారు? ఇది వరకు టెస్ట్ మేచ్ ఆడినవాళ్ళను పెడతారు. ఎంచేత, They know the game. అంచేత విష్ణుసహస్రనామం మీద కమెంట్రీ వ్రాయాలీ అని అప్పుడు ఆర్డర్ ఇస్తారు. అంత వరకూ ఇవలే. వ్రాయమన్లే గురువు.

## విశ్వప్రణాళికను అర్థం చేసుకో

అలాగే మనని ఏం చేయిమంటారు గురువులు? గురువుల యొక్క ప్రణాళిక ఏంటి, గురువుల యొక్క ప్రణాళికలో నేను నా భాగం ఏంటి? కమండలంలో నింపుకో ముందు, నదిని. స్వాధ్యాయం చెయ్. విశ్వప్రణాళికను చెప్పేటట్టువంటి పుస్తకాల మీద కాన్‌సన్‌ట్రేట్ చెయ్. ఎక్కడ దొరుకుతాయి ఆ పుస్తకాలు మీకు Theosophy లో దొరుకుతాయి. ఏలీస్ ఏ బెయిలీ పుస్తకాల్లో దొరుకుతాయి. E.K. గారి పుస్తకాల్లో మాత్రమే దొరుకుతాయి. ఇంకెక్కడా దొరకవ్. కానీ ఇవి చదివింతరువాత అవి చదువుతే అక్కడ గూడా మీకు అర్థం అవటం మొదలెడుతుంది, విశ్వప్రణాళిక. గణపతి సచ్చిదానందస్వామి ఏంజేస్తున్నాడు? సత్యసాయిబాబా ఏంజేస్తున్నాడు, లాహిరీ మహాశయ ఏంజేశాడు బ్రతికున్నప్పుడు, శరీరాన్ని వదిలేశాక ఇప్పుడేం జేస్తున్నాడు? అరవిందో ఏంచేశాడు విశ్వప్రణాళికలో భాగంగా. ఫొటో అయితే మనం పెట్టేసుకున్నాం. దాని జన్మ తిథులు గుర్తువుంచుకుని దయచేసి ఆ జన్మతిథులు మీరు చాలా ఉత్సాహంగా పాటించాలి అని నేను ఏదో చెప్పినట్టు లీలగా గుర్తు నాకు. ఆగష్ట్ 15న అరవిందోని ఎంత మంది గుర్తు చేసుకున్నారు? నువ్వు దీక్ష తీసుకున్నావా? మరి ఆగష్ట్ 15న అరవిందో బర్త్‌డే అని తెలిసిందా? నువ్వు తీసుకున్నావా, గుర్తుందా ఆగష్ట్ 15న? మరి ఆగష్ట్ 15న అరవిందో ప్రణాళిక ఏమిటి భారతదేశానికి? అది కదా చదవమని అది ఇచ్చింది.

## విశ్వప్రణాళికలో నా పాత్ర ఏమిటి

అంచేత మీరు దాని మీద మీ టైము కాన్సన్‌ట్రేట్ చేయండి. లేకపోతే నేనేం చేయగల్ను. నేనేం చేయలేను. మాష్టారు మీరు చదివి చెప్పేయండి. కుదరదయ్యా అది. ఎన్నని చదువుతాను నేను. చదివి ఎంతని మీకు చెప్పగలుగుతాను నేను చదివింది. చెప్పలేనుగా! అదీ ఇంపార్టెంట్. అంచేత విశ్వప్రణాళిక ఏమిటి, ఈ సంపూర్ణ సృష్టి ఎటునుంచి ఎటువెళుతోంది, ఈ సంపూర్ణ సృష్టి వెల్లంలో నా యొక్క పాత్ర ఏమైనా ఉన్నదా? ఒక్కొక్క జన్మలో మీకు ఏ పాత్రా ఉండకపోవచ్చు. ఉండకపోతే రిలాక్స్. అంత కంటే ఆనందకరమైనటువంటి పరిస్థితి ఏం ఉండదు. గురువుగారు గూడా "కబీర్‌దాస్‌గా, సమర్థగురు రామదాస్‌గా, రామకృష్ణ పరమహంసగా మూడు జన్మలు ఎత్తాను. ఇంతకు మధ్యలో కూడా చాలా జన్మలు ఎత్తాను. అవి ముఖ్యమైనవి కాదు". అంటే దేనికి ముఖ్యమైనవి కాదు? ప్రపంచ చరిత్రలో తను తీసుకునే పాత్ర ఏమీ లేదు. ఉన్నది ప్రతీవాడు విశ్వప్రణాళికలో భాగంగానే జీవిస్తాడు, పురుగు కూడా. కదా!

మరి మనము ఒక అద్భుతమైనటువంటి సమూహంగా, విశ్వప్రణాళికలో భాగంగా, ఆ విశ్వప్రణాళికను భూమి మీద ఒక చిన్న గదిలో అయినా దింపటానికి మనం ప్రయత్నం చెయ్యటానికి ఈ ప్రయత్నం చేస్తున్నాం మనం. మన ఇళ్ళు, ఇళ్ళల్లో కుదర్దు. కుదిరే ఇళ్ళల్లో దింపుకోండి. మీ ఇళ్ళల్లో దింపటానికి తగిన వాతావరణం. . . ఇద్దరు మనుష్యులు వచ్చేసరికి మొహం చిట్లించుకుంటే, ఓ ఇద్దరు మనుష్యులకి తిండి పెట్టటానికి ఏడిస్తే మీరు విశ్వప్రణాళికను ఏం దింపుతారు?

## విశ్వప్రణాళికకు లింక్ అయితే వనరులు అవే వస్తాయి

మరి మాష్టారు వనరులో? విశ్వప్రణాళికే మీ ఇంట్లో దిగటానికి తగిన ప్రణాళిక అవుతే వనరులు అవే వస్తాయి. వస్తాయ్ అవే. మనమేం చెయ్యక్కర్లే. నేను చాలాసార్లు చూశాను. బంగారపు ఉంగరాల దగ్గర్నుంచి, టెలిఫోన్‌ల దగ్గర్నుంచి కంప్యూటర్స్ దగ్గర్నుంచి నువ్వేం అడిగితే అది వస్తుంది. కండిషన్ ఏంటంటే అది విశ్వప్రణాళికకు

లింక్ అయివుండాలి. అంతే. మీ దగ్గర జేబులో ఏం ఉండక్కర్లే. గురువుగారూ చెప్పారు. నా అనుభవం అదే చెప్తోంది. కాని డబ్బుకోసం నువ్వు విశ్వప్రణాళికలో భాగంగా ఉంటానంటే మాత్రం ప్రకృతి ఏం అనదు కాని నువ్వు ఎక్కడో పప్పులో కాలు వేస్తావ్. ప్రకృతి ఏం అనదు. డబ్బుకోసం గూడా జాయిన్ అవ్వచ్చు ఇందులో. చాలామంది డబ్బుకోసమేగా జాయిన్ అయ్యేది. చాలామంది ఇప్పుడున్నటువంటి సొకాల్డ్ మహాత్ముల్లో విపరీతంగా డబ్బు కురుస్తోంది వాళ్ళకి. కాని ఆ డబ్బు వాళ్ళు ఏం ఉపయోగించుకోవటంలా. ఉదాహరణకి రామకృష్ణ మిషన్. విశ్వప్రణాళికలో భాగంగా ఏం జేస్తున్నారు? అరవిందో మిషన్, విశ్వప్రణాళికలో భాగంగా ఏంజేస్తున్నారు?

## నేను మీ వెంటపడను

విశ్వప్రణాళిక, విశ్వప్రణాళిక ఏమిటా విశ్వప్రణాళిక? మనం మాట్లాడుకుంటోన్నటువంటి విశ్వప్రణాళిక మనకు అర్థమైందా? మరి అర్థం గాపోతే అది అర్థం జేసుకోవటానికి ఇక్కడ ఇన్ని పుస్తకాలు ఉన్నాయి గదా, మేమేం చదవాలి మాష్టారూ అని ఎవరూ అడగరే? పద్నాలుగు ఏళ్ళ బట్టీ చెప్తున్నాన్నేను. ఇది చెయ్యండి అని మొదటిసారి చెప్తున్నానా ఏంటి, ఎన్ని ఏళ్ళు బట్టీ చెప్తున్నానో? ఎవ్వడికీ ఏమీ పట్టట్లేదు. కాని ఈ నవరాత్రి నుంచి ఇంక నాకూ పట్టదు. . . . ఎందరో గురువులు. కాని నాకు సంబంధించిన వాళ్ళు కొంతమంది ఉన్నారు. వాళ్ళని నేను వదలను. కాని మిగతా గురువులికి, నాకూ ఒక ఫండమెంటల్ డిఫరెన్స్ ఉంది. దానికీ కారణాలు ఉన్నాయి. ఎక్కడో తిన్నదెబ్బలు, ఏ జన్మలోనో తిన్నదెబ్బలు. ఏంటి దానికి గల నా నిర్ణయము, మీరు నన్ను వదిలేస్తే, నేను మాత్రం నేను మీవెంట పడను. మిగతా గురువులు ఏం చెప్తారు, భూతాల్లా పడతానంటారు. నేను పడను. ఎంచేత? పడాల్సిన అవసరం లేదు. మిగతావాళ్ళు ఉన్నారు నాకు పని చెయ్యటానికి.

## మరి మీరు ఎక్కడున్నారు?

మరవుతే మా గురించి కూర్చుని ఎందుకు మాట్లాడుతున్నారు మాష్టారు? వాళ్ళొస్తే మీరు నిలబడలేరు వాళ్ళ ముందు. అందుకు. Before I invite them ఆ ఒకళ్ళు, ఇద్దరు, ముగ్గురు మీరు అప్పుడే రుచి చూసి ఉంటారు. వస్తే ఏం అవుతుందో కాకివాయిలో. పోతారు మీరు. ఉష్! నేను బాధపడతానా? ఏమీ బాధపడను. ఎందుకంటే నాకు ప్రణాళిక ముఖ్యం. ప్రణాళిక కోసం నా ప్రాణాలు ఇచ్చేయిమన్నా ఇచ్చేస్తాను తప్ప మీ కోసం ఏం చేయమన్నా ఏమీ చేయను నేను. మీకోసం నేనెందుకు చెయ్యాలి? మీ కోసం మీరు చేసుకోండి. కాని నిజంగా ఆ విశ్వప్రణాళికను అర్థం జేసుకుని దాన్ని దింపటానికి ఒక వ్యక్తి శాయశక్తులా నాకు తెలుసున్నంత వరకూ ప్రయత్నం జేస్తున్నాడు. Single handed he is able to building. కాదా? ఒక్కడు, ఎవరి సహాయము లేకుండా పది, పదిహేను లక్షల కార్యక్రమాన్ని లాక్కొస్తున్నాడు: ఒక్కడు. ఏంటిట, ఆగిందా పని కాకివాయిలో. మరి మీరు ఎక్కడున్నారు? నవరాత్రిలో కాకివాయిలో లేకుండా ఉన్నారు. ఎక్కడో అహోబిలంలో ఉన్నారు మీరు. తప్పని కాదు నేను చెప్పటం. అదీ ఒక ప్రణాళికలో భాగమే.

## ఎవరు గురువుగారికి ఇష్టమో మీరు నిర్ణయించుకోలేరు

తమాషా ఏంటంటే గురువుల యొక్క విశిష్టత ఎక్కడ ఉంటుందంటే ఎవరు ఎక్కడ పనికొస్తారో అక్కడ పెడతారు. అంచేత దానివల్ల మీరు నష్టపోతున్నారూ అని నేను చెప్పటం లేదు కాని, ఏం నష్టపోయారో మీకు తెలియాలి కదా. ఏం మిస్ అవుతున్నారో మీ అహంకారాల వల్ల. నేను వీళ్ళతో కలసి పనిచేయలేనూ అనే ఆలోచన అసలు ఎందుకు రావాలి? ప్రపంచం అంతా ఒకే కుటుంబం అని నేను ఒక ప్రక్క చెప్తూ ఉంటే 20. 30 యేళ్ళ బట్టీ కల్సి జీవిస్తోన్నటువంటి వ్యక్తులే కలసి జీవించలేకపోతే, కలిసి జీవించలేను అనేటటువంటి బాధ తెలుపుతూ ఉంటే ఏం చెయ్యమంటారు నన్ను? . . . . . ప్రశ్నే లేదు. శకుని చాలా ఇష్టం శ్రీకృష్ణుడికి. కదా! అర్జునుడి కంటే గూడా ఇష్టం. అంచేత ఎవరు గురువుగారికి ఇష్టమో మీరు నిర్ణయించుకోలేరు. దగ్గరగా ఉన్నంత మాత్రాన వాళ్ళకిష్టమై పోతారు, దూరంగా ఉంటే అయిష్టం వస్తుంది. ఏమీ ఉండదు. పని పని విశ్వప్రణాళికలో మీరు ఎక్కడ ఉన్నారు? విశ్వప్రణాళిక పేరుతో మిమ్మల్ని మీరు మోసం చేసుకుంటూ గురువుని మోసం చేయగలరా? చెయ్యలేరు.



## గురువుల గురించి మాట్లాడటానికి అర్హత ఉందా?

అంచేత ఆ విశ్వప్రణాళికలో భాగంగా, నేను "గురువుల్ని గుర్తించటమే కాకుండా రెండు విద్యల మీద అధికారం సంపాదించండి" అని చెప్పాను. గాయత్రీ విద్య మీద, షోడశీ విద్య మీద. గాయత్రీ విద్య మీద ఏం అధికారం ఉంది? గాయత్రీ మహావిజ్ఞాన్ మూడు భాగాలు తెలుగులో ఉన్నాయి. మూడు భాగాలు కూలంకషంగా చదివేశాం మాష్టారు అని ఎవరైనా చెప్పగలరా ఇక్కడున్నవాళ్ళల్లో? మేం చదివాం మాష్టారు ఏంటి మాట్లాడితే తిడుతూ ఉంటారు మీరు ఈ మధ్య. మేం చదివాం ఈ గాయత్రీ మహావిజ్ఞాన్. మీరు అడగండి కాలాలంటే, మేం చెప్తాం అని అనగలరా ఎవరైనా? తెలుగులో ఉన్నాయి. ఎన్నాళ్ళయింది అవి ప్రింటయి. మీరు అంచనా వేసుకోండి. Are we fit to talk about the masters? కాని ఇది తిట్టటానికి కాదు నేను చెప్పేది, అన్‌ఫిట్ అని తిట్టటానికి కాదు. ఎవరూ అన్‌ఫిట్ కాదు. చివరికి ఈ దోమగూడా చివరికి బ్రహ్మదేవుడిలో కలుస్తుంది. ఆ బ్రహ్మ కీటజనని. కానీ నాతో ఉంటూ ఇన్నేళ్ళబట్టీ గాయత్రీ విద్య కూలంకషంగా మేం నేర్చుకున్నాం మాష్టారు. మాకు అర్థం అయిపోయింది గాయత్రీ విద్య. ఇంక ఏంటి విసుగు, ఇంకో విద్య.

## మీ జీవితాల్లో అదే జరుగుతోందేమో చూసుకోండి

గాయత్రీ విద్యని పూర్తిగా అంటే నేను షోడశీ విద్యలోకొచ్చాను. పూర్తిచేసి అది. మరి నేను ఏం పూర్తి చేశాను గాయత్రీ విద్యను? గాయత్రీ విద్యలో ఏంటిట నేను చేసినటువంటి మార్పులు, శ్రీరామశర్మ ఆచార్యతో ధీటుగా ఢీకొనుటానికి? "ఏవయ్యా నువ్వు ఆగు. నువ్వు కష్టపడ్డావులే" ఆయన్ని వెక్కిరిస్తూ ఉంటానందుకే. నువ్వేం చదవలేదయ్యా, నాకు పి.హెచ్‌డి. ఉందని. గురువు మీద ప్రేమతో అనుకో అది. మరి మీరేం చేశారని? ఎందుకు అంత టైమ్ వేస్ట్ చేస్తారు? ఉన్నాను, ఉంటాను. మీరేదైనా చదివి అర్థం కాలేదు అంటే నేను చెప్పగలను కానీ, మీరు స్టడీ చేయకుండా, ఇప్పుడు నేను ఏమీ చేయకుండా సుబ్రహ్మణ్యం వస్తాడు. ఏం చేశారు మాష్టారు అంటే ఇవాళ తలనొప్పిగా ఉందయ్యా పడుకున్నాను అంటాను. అంటే ఏవంటాడు సరే లేవయ్యా ఇవాల్టికి కంప్యూటర్ ఆపు అంటాడు. పది రోజులవుతుంది. పదకొండో రోజు తను ఊరెళ్తాడు. కంప్యూటర్ అక్కడే ఉంటుంది, నేను ఇక్కడే ఉంటాను. అవునా? మరి అదే జరుగుతోందేమో మీ జీవితాల్లో చూసుకోండి.

## గాయత్రీ, షోడశీ, అగ్నివిద్యల నిష్ణాతులు కావాలి

గాయత్రీవిద్యలో నిష్ణాతులు ఎప్పుడవుతారు? ఈ లోపల షోడశీవిద్య నిష్ణాతత్వం కావలసిన వ్యక్తులు నాకు కావాలి. తరువాత ఈ రెండూ కలిపి అగ్నివిద్యను బయటకు తీసుకు వెళ్ళేటటువంటి వ్యక్తులు కావాలి. అంచేత నాకు ఎలాంటి వ్యక్తులు కావాలి, ఒకటి గాయత్రీ మంత్ర విద్యను స్టడీపరంగా థీరిటికల్‌గా సెంట్‌పర్సెంట్ తెలుసున్నటువంటి వాళ్ళు కావాలి నాకు. గురువుగారు గాయత్రీ పుస్తకాలలో ఏ ప్రశ్న అడిగినా చెప్పగలగాలి థీరిటికల్‌గా. ప్రాక్టికల్‌గా నేమ చేయిస్తోనటువంటి ఎక్సర్‌సైజెస్ ఉండనే ఉన్నాయి. ఈ లోపల ఇది చేస్తూ షోడశీని పట్టుకోవాలి.మీరు. ఈ షోడశీని దీన్ని పట్టుకుంటూ అగ్నివిద్యను బయటికి తీసుకురావాలి. సూర్య-చంద్ర-అగ్ని లోచన. దీన్ని తీసుకువస్తే మీరు అదృష్టవంతులే.

## ప్రేమగా జీవించటం నేర్చుకోండి

కాని దీన్ని తీసుకురావటానికి మెయిన్‌గా మీలో పోవాల్సింద ఏంటే అంటే అసూయలు పోవాలి. పూర్తిగా పోవాలి. గ్రూప్స్ అసలు ఉండకూడదు. ఉంటే పోతారు మీరు. నాకేం అవదు. నేను ముందే చెప్తున్నాను గదా. కావల్సినంత మంది వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. అసలీ భూమ్మీద దొరక్కపోతే నేను ఇంకో లోకాల నుంచి తెచ్చుకుని పనిచేసుకుంటా. అందుకే నేను పబ్లిక్ ఫంక్షన్స్ ఆపేస్తున్నా. I can't waste time. మీరు నాతో కలసి ఉండాలి, ఈ పన్లు చేయగలగాలీ అంటే ముందు ప్రేమగా జీవించటం నేర్చుకోండి. క్రిటిసిజమ్స్ మానేయండి. ఓ ఇరవై మంది, ముప్పై మంది, నలభై మంది, వంద మంది ఈ గదిలోకి వచ్చినా గూడా ఇంకో రెండు వందల మంది వస్తే బావుణ్ణే అనిపించాలి తప్ప, హమ్మా అనిపిస్తే వేస్ట్. అలాంటి ఇళ్ళు తయారుచేయండి. ఆశ్రమాలే అవి. పేర్లు, బోర్డులు ఏం పెట్టక్కర్లే మనం. మీలో ఎవరి ఇళ్ళు అలా ఉంటుంది, మా యింట్లో వాళ్ళు ఒప్పుకోరు మాష్టారు? ఒప్పుకోరు, ఏం చేస్తాం ఒప్పుకోకపోతే? ఒప్పుకోరు మానేయ్ అవుతే. ఎలాగ ఏం చేయాలి? చూడండి, మీరు ఆలోచించండి. ఏం

చేయాలో ఎలా చేస్తారో కాని ప్రేమతత్వము, కలసి మెలసి జీవించటం చేత కాకపోతే గురువుల జోలికి మీరు రావటం అనవసరం అన్నది మాత్రం గుర్తుంచుకోండి.

## ఒకే భాష, ఒకే మాట విశ్వమంతా

అదే లోపము, అదే లోపము. కాకివాయిలో గూడా అదే తప్పు జరుగుతోంది. జరగనీ ఏంటిట? నేను ఒకటి చెప్పాను గదా, ఆశ్రమాల వెంట నాకు పడాలని లేదు. ఆశ్రమాలు మీరు కట్టించి ఇచ్చినా నేను అక్కడ ఉండను. నేనుండను ఆశ్రమాల్లో. మీకు కావాలీ అంటే గురువుల్ని దింపి అక్కడికి తీసుకురాగలుగుతాను, Introduce చేయగలుగుతాను. కాని నేనే ఉండలేకపోతే గురువులు అక్కడ ఉంటారని నేను అనుకోను. గురువుల క్కావల్సినటువంటి వాతావరణం మీరు తయారు చేయగలరా? ఏంటి కావాలి గురువులకి? ఒకే భాష. ఒకే మాట విశ్వమంతా. మరి అలాంటి వాతావరణం మీ ఇళ్ళల్లో తయారుచేయండి. మీ ఆశ్రమాల్లో తయారు చేయండి. ఒకళ్ళ మొహం చూసుకుంటే ఒకళ్ళకి ఇంక అలాగ గాండ్రించుకుంటూ ఉంటే, కొట్టేసుకుంటూ ఉంటే. మరి కొట్టుకుంటూ ఉంటే వాళ్ళు లేకపోతే మేం ఉంటామంతే. ప్రపంచంలో వాళ్ళు లేకుండా ఎలా ఉంటారు? ఎక్కడ తీసేస్తాం వాళ్ళని? మార్చు ప్రేమతో. అంగుళీమాలుడ్ని మార్చగలిగాడు కదా బుద్ధుడు. రత్నాకర్‌ని నారదుడు మార్చగలిగాడు గదా. మరి మీ ప్రేమతత్వం ఏంటిట?

## కల్సి జీవించడం నేర్చుకోండి

చూసుకోండి ఆ ప్రేమతత్వాన్ని. దానికి ఈ అహోబిలం కేంప్ ఎలా ఉపయోగపడుతుందో, ఆ మణిపూరక చక్రం ఎలా ఉపయోగపడుతుందో దాన్ని చూసుకుంటూ. కానీ ఈ చక్రాలు ఇవీ ఏం పెద్ద ఉపయోగపడవ్. భావం మారకుండా. భావం మరితే చక్రాలు ఉపయోగపడతాయి. భావం అంటూ ఉంటే బొగ్గుతో అయినా వ్రాయొచ్చు పాట. భావమే లేదు, పైలట్ పెన్ తీసుకొచ్చి, ఓ ప్లాస్టిక్ పేపర్ తీసుకొచ్చి వ్రాసినా ఏం వ్రాస్తావ్ అక్కడ? నీ మనస్సులో ఉన్న చెత్త వ్రాస్తావ్ అంతే. అంచేత భావం ముఖ్యం. మీరు మారండి ముందు. ప్రేమతత్వం develop చేసుకోండి. కలిసి జీవించటం నేర్చుకోండి. ఇంకోళ్ళు ఎలా జీవించాలో అని వేలెత్తిగూడా చూపించకండి ఎవరికీ. అసలు మీకు దృష్టిలో పడకూడదు. వాళ్ళు ఇలా జీవిస్తున్నారు అని. కలసి మెలిసి ఉన్నా.You are not. . . . కదా! నువ్ చూసుకో నీ జీవితాన్ని. వాళ్ళేం చేసుకుంటున్నారో నీకెందుకు? వాడు చదువుకోటం లేదు మాష్టారు అని ఇక్కడ కూర్చుంటూ ఆడుకుంటోన్న వాళ్ళను చూస్తాడు. వాడు నయం కనీసం హాయిగా ఆడుకోనయినా ఆడుకుంటున్నాడు. వీడిక్కడ ఏంటి, నేను చెప్పేది వింటం లేదు. కదా!

## సుకృత ఏం చేసినా నాకు బానే ఉంటుంది

అహోబిలం కేంప్‌లో ఎవడు రాలేదో వాళ్ళ గురించి ఆలోచించకండి. మీరు కేంప్‌కి వచ్చేశారు కనక మీరు చాలా గొప్పవాళ్ళు అనుకోకండి. ప్రాపబ్లీ మా అమ్మ చెప్పిందే, "నాయనా వంటింట్లోకి రాకు. నా పనికి అడ్డు తగులుతావ్". అని మీరు నాపనికి అడ్డు తగులుతారని అహోబిలం పంపించానేమో! ఆ ప్రమాదం ఉంది. అంచేత రెండువైపులా కత్తికి పదునుంటుంది. ఉపయోగించుకోగలుగుతే గురు ప్రణాళికకి ఉపయోగపడతారు. ఉపయోగించకపోతే ఇక్కడ జరుగుతోన్న ప్రణాళిక్కి మీరు అడ్డు తగలరు. ఏలా అయినా Ahobilam is a success. కదా! చూస్కోండి దాన్ని ఏం చెస్తారు, ఎలా చేస్తారు అని. కాని మొత్తము ప్రేమ, ప్రేమ ప్రేమించే వాడికో ద్వేషాలు కనిపించవ్. ద్వేషం కనిపించిందీ అంటే ప్రేమ లేదు. సుకృత ఏం చేసినా నాకు బానే ఉంటుంది. మీరు ఏవనుకుంటే నాకేం? ఎందుకు నాకు బావుంటుంది, ఇష్టం గనక. అంచేత మీకు ద్వేషం కనిపించకూడదు ఎవరిలోను. కనిపించిందీ అంటే గురువుల స్థాయికి ఎదగలేదు. అది గుర్తుంచుకుంటూ

ఓం స్వస్తి ప్రజాభ్య: పరిపాలయన్తాం న్యాయేన మార్గేణ మహీం మహీశా:

గోబ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం లోకాస్సమస్తా సుఖినో భవంతు

కాలే వర్షతు పర్జన్య: పృథ్వీ సస్యశాలినీ దేశోయం క్షోభ రహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయా:

సర్వే భవన్తు సుఖిన: సర్వేసన్తు నిరామయా: సర్వేభద్రాణి పశ్యన్తు మాకశ్చిత్ దు:ఖమాప్నుయాత్


అపుత్రా: పుత్రిణ: సంతు పుత్రిణ: సంతు పౌత్రిణ: నిర్ధనా: సధనా సంతు జీవంతు శరదాం శతమ్

ఓం శాంతి: శాంతి: శాంతి:



# 1997 మహాష్టమి రాత్రి సందేశము

(9-10-97 రాత్రి 12 గం॥లకు మహాష్టమి సందర్భంగా లభించబోయే గురుస్పర్శ సందర్భంగా మాష్టారు ఇచ్చిన సందేశము)



## శక్తిబీజాలను జాగృతం చేసే గురుస్పర్శ

ఈనాడు అష్టమి రాత్రి. అహోబిలంలో మీరందరు సమావేశమయ్యారు. ఇక్కడే సూక్ష్మలోకంలో అహోబిలం వద్దే వెంకయ్య స్వామికి కణ్వఋషి నూటఒక్క మంది ఋషులతో పరిచయం గావించాడు. అ 101 మంది ఋషుల కార్యక్రమాలకు ఆయనైన అలౌకిక ధోరణిలో వెంకయ్యస్వామి వారు పునాదు లేశారు. ఆ పునాదులకు నాకు చేతనైనంతగా నీరు పోసి, కొంచెం పెంచి ఎరువులు పొందటానికి మీ దగ్గరకు వచ్చాను. ఎంత గొప్ప వ్యక్తులమయినా నీరూ, ఎరువూ లభించకపోతే ఎంత సుక్షేత్రంలో వేసినా లాభం లేదు. అందువల్ల ఇంకొక పదిహేను నిమిషాల్లో మీరు పొందబోతోన్నటువంటి గురుస్పర్శను స్వీకరిస్తూ, ఆ గురుస్పర్శ మీలో నిద్రాణమైఉన్నటువంటి శక్తి బీజాలకు కావలసినటువంటి సమయము, ఇంద్రియశక్తి, వాక్‌శక్తి, అర్థశక్తి, ఇంగితజ్ఞానముతో త్రికరణ శుద్ధిగా బాధ్యతతో కూడిన, ధైర్యముతో కూడిన పనులు చేపట్టుకుంటూ మీరు ముందు ముందుకు సాగుతారని ఆశిస్తున్నాను.

## సౌర వ్యవస్థను స్పష్టంగా తెలియజేసే గాయత్రీవిద్య, శ్రీవిద్య

విశ్వప్రణాళిక లేక గురుప్రణాళిక ఒకటే. ఎంత మంది గురువులు, ఎన్ని మతాలు, ఎంత మహాత్ములు వచ్చినా మన విశ్వకుటుంబము యొక్క ప్రణాళిక మారదు. ఆ ప్రణాళికనే దేశ కాల పరిస్థితులకు అనుగుణ్యంగా మీకు సాధ్యమైనంత రీతిలో మీ మీ గురువులు మీకు అందించారు. ఈ అష్టమినాడు పూర్తి ప్రణాళిక గురువులతో సంబంధం లేకుండా మీకు అందివ్వ బడుతుంది. ప్రణాళిక అందుకున్నాక ఏ గురువు యొక్క సమూహముతో జేరి ఎన్నాళ్ళు మీరు పనిచెయ్యాలో ఆ పని విశ్వప్రణాళికలో ఏవంతు భాగాన్ని పూర్తి చేస్తుందో గమనించే బాధ్యత గూడా ఈ అష్టమి నుంచి మీదే. గురువులది ఎంత మాత్రము కాదు. అంచేత ముందు విశ్వప్రణాళికను అర్థం చేసుకోటానికి ప్రయత్నించండి. Solar system ఈ సౌరమండలము బాహ్యజగత్తులో ఎలా ఉంటుందో, మన అంతర్ జగత్తులో కూడా అలాగే ఉంటుంది. అంచేత మన అంతర్ జగత్తులో ఉన్నటువంటి ఆ సౌరవ్యవస్థను స్పష్టంగా తెలుసుకొనుట కొరకు గాయత్రీ విద్యతో పాటు క్రమక్రమంగా మీకు శ్రీవిద్య అందివ్వబోతున్నాను.

## పూజ్యగురుదేవుల స్పర్శ

ఈ గాయత్రీ విద్య, శ్రీవిద్యను దీనికి ఆధిపత్యం వహిస్తోన్నటువంటి ఇద్దరు గురువుల్ని జాగ్రత్తగా మనసులో స్మరించుకోండి. శ్రీరామశర్మ ఆచార్య. శ్రీ సర్వేశ్వరానందజీ యొక్క ప్రియశిష్యులు. ఆయన యొక్క స్పర్శ మీకు

లభించాలి. గురువుల స్పర్శ, గురువుల వరద స్పర్శ. గురువుల అనుగ్రహము కేవలము భక్తితో వాళ్ళ కాళ్ళమీద పడి వాళ్ళ కాళ్ళు లాగేస్తే లభించదు. దానికి మీరు వారి కార్యక్రమాలను పూర్తిగా అవగాహన చేసుకుని మీ తనువు, మనస్సు, ధనము వీని ద్వారా ఎప్పుడవుతే దాని కొరకు సంపూర్ణ ప్రయాసచేస్తారో వారు ఉన్నారు అని మీకు తెలియకపోయినా వారి అనుగ్రహం మీకు లభిస్తుంది. గురుదేవుల యొక్క అనుగ్రహం లభించాలీ అంటే అయాచక, అపరిగ్రహ వ్రతధారులైన 108 మంది కార్యకర్తలను వారి వ్యక్తిగత కుటుంబ బాధ్యతలను వారు ఎలా పూర్తి చేస్తున్నారో గురువుకు చెప్పకుండా కేవలము గురువు యొక్క కార్యప్రణాళికను మాత్రమే 100% బాధ్యతతో నెరవేర్చగలిగేటటువంటి వ్యక్తుల సమూహము ఏర్పాటు చేసే నియమము మీరు తీసుకోవాలి. అయాచక, అపరిగ్రహవ్రతము. అంతేగాక గాయత్రీ మహావిజ్ఞాన్ మూడు భాగాలు మీరు కంఠతా పట్టాలి. ఈ నెలాఖరు లోపల. ఎప్పుడో మీరు తెలుసుకుంటాం అంటే లాభం లేదు. గాయత్రీ మహావిజ్ఞాన్ మొదటి భాగము, గాయత్రీ మహావిజ్ఞాన్ రెండవ భాగము, గాయత్రీ మహావిజ్ఞాన్ మూడవ భాగము మీకు కొట్టిన పిండి అవ్వాలి. మీ అరచెయ్యి మీకు ఎలా తెలుసో ఆ అలాగ మీకు తెలియాల్సిన అవసరము ఎంతైనా ఉన్నది. ఆ తీవ్రమైన నిర్ణయం మీరు తీసుకున్న ఈ మహాష్టమి నాడు, ఈ పరిస్థితులలో మీకు పండిత శ్రీరామశర్మ ఆచార్య గురువరేణ్యుల స్పర్శ లభిస్తుంది.

## శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికాచార్యుల స్పర్శ

ఇది సరిపోదు. ఇంకొక గురువు యొక్క స్పర్శ కూడా మనం ఆశిస్తున్నాం. ఆయనే శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికులు. పూజ్య గురుదేవులు ఏవిధంగా గాయత్రీ మంత్రం మీద ఉన్నటువంటి ఆంక్షలు తీసివేశారో, షోడశీ మంత్రం మీద ఉన్నటువంటి ఆంక్షలన్నీ తీసివేసినటువంటి సమర్థమైనటువంటి గురువు ఆయన. ఆయన గురుత్వాన్ని మీరు స్వీకరించాలీ అంటే ఆయన నామజపం ఒక్కటే చేస్తే సరిపోదు, ఆయన గొప్పవాడు అనుకుంటే సరిపోదు, ఆయన ఏవిధంగా అవుతే శంకరాచార్యుల వారు మాత్రమే నేను చేసినటువంటి షట్చక్ర జాగరణ ప్రయత్నాలను అర్థము చేసుకోగలరు అని వ్రాసుకోగలిగాడో, మనము కూడా షట్చక్ర జాగరణకు ఆ తీవ్రమైనటువంటి స్థాయిలో ప్రయత్నం చెయ్యాలి. ఈ కేంప్‌లో దానికి కావలసినటువంటి ఫండమెంటల్స్ మీకు తెలుపబడ్డాయి. ఈ Fundamentals ను శ్రీచక్రంతో మీరు సంబంధం పెట్టుకోవాలి. శ్రీచక్రంలో ఉన్నటువంటి నవావరణలు, మన శరీరంలో ఉన్నటువంటి నవద్వారాలకి మధ్య సంబంధము తెలియుటయే కాక, శ్రీచక్రానికి, షట్చక్రాలకి, మధ్య ఉన్న సంబంధము, శ్రీచక్రము శ్రీశైలముగా ఎలా రూపొందిందో తెలుసుకోటానికి కావలసినటువంటి స్వాధ్యాయము మీరు చేసుకుంటూ నవంబరు నెలాఖరు నాటికి శ్రీచక్ర విద్యలో గూడా పరిపూర్ణ నిష్ణాతులు అవ్వాలీ అనేటటువంటి సంకల్పము తీసుకోండి.

## తృతీయ గురువు అయిన జగద్గురువు స్పర్శ

ఈ రెండు సంకల్పములూ తీసుకున్నాక ఇంకొక గురువుని మీకు త్వరలోనే పరిచయం చేయబోతున్నాను. ఆ గురువు ఎవరూ అనేటటువంటిది మీకు అనవసరం. ఆ మూడవ గురువు అయినటువంటి జగద్గురువుకి కూడా మీరు పూర్తి సమర్పణ చేసుకుంటూ; పండిత శ్రీరామశర్మ ఆచార్య, లోళ్ళ లక్ష్మీధర దేశికులు ద్వారా లభించినటువంటి సూర్య-చంద్ర విద్యను కలుపుకుంటూ, తృతీయ గురువు అయినటువంటి ఆ మహాశక్తి ద్వారా, ఆ మహాకాలుని ద్వారా మీరు అగ్నివిద్యను భూమి మీదకు దింపేటటువంటి వ్యక్తులలో ప్రప్రథములు అవుతారు, మొదటివాళ్ళు అవుతారు అని ఆశిస్తూ. . .

ఆ గురు స్పర్శ కోసము నిరీక్షించండి.

స్వస్తి.





# నా లక్ష్యము - నా సందేశము



(ది 14-5-97న కాకివాయిలోని శ్రీ హంస రామ ఆశ్రమంలో మాష్టారుగారు ఈ ఉపన్యాసము ద్వారా తొలిసారిగా తనను తాను బహిరంగంగా ప్రకటీకరించుకోవటమే కాకుండా (కొంచెముగా అయిన) తమతోపాటు ముందుకు తీసుకు వెళ్ళటానికి గురువులు ప్రయత్నిస్తున్నా, సాధకులు అందుకు తగినట్టుగా ప్రవర్తించకపోతే వారు పడే ఆవేదనను తెలియజేశారు. భవిష్యత్‌లో జరగబోయే ముఖ్యమైన మార్పులను ముందుగానే వారు తెలియజేయడం వలన ఇప్పటికైనా మనం అందుకు తగినట్టుగా మన ప్రయత్నాలను సరియైన దిశలో సాగిద్దాం.)

(ఓం కారము 3 సార్లు; గురుప్రార్థన, గాయత్రీ ఆవాహన, గాయత్రీ మంత్రము - 3 సార్లు)

## నేను దర్శకుడ్ని మాత్రమే

ప్రపంచం ఈనాడు ఉన్న పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని విషయాలు మీకు చాలా స్పష్టంగా కుండబద్దలు కొట్టినట్టు చెప్తే మంచిదేమో అన్పిస్తోంది నాకు. మొహమాటాలకి పోకుండా ఏం జరగబోతోన్నదో, ఏం జరుగుతోందో చెప్తాన్నేను మీకు. అందులో మీ పాత్ర మీరు నిర్ణయించుకోవాల్సి వస్తుంది. మీ పాత్రతో నాకు ఎటువంటి సంబంధము లేదు. నేను ఒక దర్శకుడ్ని మాత్రమే. మొదట్నుంచీ అది చెప్తూనే వచ్చాన్నేను. ఇప్పటికీ మీకు ఒక అపోహ ఉన్నట్టుందేమో నేను ఎందులో అయినా ఇన్వాల్వ్ అయి ఉన్నానని. ఎందులోనూ నేను ఇన్వాల్వ్ అయిలేను. దేవమాత గౌతమి ట్రస్ట్‌లో కూడా నా ఇన్వాల్వ్‌మెంట్ లేదు. మీరు పిలిస్తే నేను వస్తా. పిలవక పోతే నేను రాను. ఈ ట్రస్ట్‌కీ నాకు ఎటువంటి సంబంధము లేదు. మొదట్నుంచీ చెప్తూనే వచ్చాన్నేను. ఇది నా ట్రస్టు అనుకునేటటువంటి అపోహ మీకు ఉంటే ఈ అపోహ మాత్రం మీరు మనసులోంచి తొలగించేసుకోండి. మొట్టమొదట అది మీకు అర్థం అవకపోతే మీరు నాతో కలసి పనిచేయలేరు. కొన్ని విషయాలు చాలా స్పష్టంగా ఉంటేనే మంచిది. డైరెక్ట్‌గా చెప్పినా మీకు అర్థం గాకపోతే ఈ. టేప్‌ని మీరు 5,6 సార్లు అయినా మళ్ళీ వినండి ఇవాళ చెప్పబోయేవి. చాలా జాగ్రత్తగా వినండది.

## ముగ్గురు ఋషుల కార్యక్రమం

కొన్ని కారణాంతరాల వల్ల 1975 జన్మాష్టమి నాడు మగ్గురు ఋషులు యొక్క కార్యక్రమాన్ని ప్రపంచానికి అందజేసేటటువంటి బాధ్యత నామీద పడింది. అది నా గొప్పతనం అవునో కాదో, నా అర్హత అవునో కాదో నాకు తెలీదది. బాధ్యత ఇచ్చారు కనక చేయటమే. ముందు అది అర్థం చేసుకోండి. నేనేం చేస్తున్నానో, అదే మీరూ చెయ్యాలి. అర్థం చేసుకోండది. నేనెంత గొప్పవాడ్ని అని మీరు ఎగరాల్సిన పన్లే. నేనెంత గొప్పవాడ్నవుతే మీకేం లాభం? "వెంకయ్యస్వామి అంటూ ఉండేవాడు" రోడ్డమ్మట మైసూర్ మహరాజా వెళ్తున్నాడు. నేను చూచాను". ఏమయింది మీకు? వెళ్ళాడు మైసూర్ మహరాజా. చూశావు నువ్వు. నీకేవయినా లాభం అయిందా? ఆ రోజు ఉన్నటువంటి పన్లు మానుకున్నావేమో! ఇంకాస్త నీ పన్లు అడ్డు తగిలాయేమో, చూట్టం వల్ల.

## నాకు ఎట్టి సంబంధమూ లేదు

చాలా జాగ్రత్తగా ఈనాడు చెప్తోన్నటువంటి మాటల్ని విని, మీ నిర్ణయాలతో నాకు ఎట్టి సంబంధమూ లేద ముందే చెప్తున్నాన్నేను. ఇది అహంకారం వల్ల కాని, బాధవల్ల కాని, మీరు చేసేటటువంటి పనిమీద నాకు ఉన్నటువం చిన్నచూపు వల్ల కాని, లేకపోతే మీరింకా బాగా పని చేయగలుగుతారేమో అని కాని, నాకేం సంబంధం లే అది. మీ ఇష్ట అది. కాని స్పష్టంగా ఏంటో తెలీకుండా గుడ్డివాళ్ళల్లాగా మీరు ముందుకి వెళ్తున్నారేమో. మీకు ఏవీ అర్థం కావటం లేదుప చేస్తున్నామో అని నాకొక అనుమానం బయల్దేరింది నాకు. అంచేత ఒక్కొక్కళ్ళు నా దగ్గరకొచ్చి "నేను బాగా చేయలే పోతున్నాను కనక నా బదులు ఇంకోళ్ళి పెట్టండి సార్!" నేను పెట్టినట్టు వాళ్ళని అక్కడ. అంటే నాకు ఆశ్చర్యం వేసిం అసలు నేను ఎవర్ని ఎప్పుడు ఎక్కడ పెట్టాను అని. నాకేం అర్థంగాలే అసలు. నేను ఎవర్ని ఎందుకు ఎక్కడ పెడతాన నేను, నాకు అనవసరం మీరేం చేస్తారో. మళ్ళీ చెప్తున్నాను చాలా స్పష్టంగా, మీరు ఏ విధమైనటువంటి ఖర్చులు కాన ఏవిధమైనటువంటి బాధ్యతలు కాని మీరు చేపట్టి ఉంటే నా బాధ్యత కాదు. నన్ను చూసి చేపట్టకండి. ఇవాళ ఇక్క ఉన్నాను, రేపు ఉండకపోవచ్చు.

## లక్ష్యాలు ఇంపార్టెంట్

కాని నాకు అంటూ కొన్ని లక్ష్యాలున్నాయ్. నాకు అంటూ కొన్ని ఆదర్శాలున్నాయ్. వాటి గురించి మాత్ర ఖచ్చితంగా కొన్ని జన్మల నుంచీ నేను పనిచేస్తున్నాన్నేను. ఆ లక్ష్యాలు నేను మరువలేదు. మరువను. మీరేం చేస్తారు మీ ఇష్టం అది. రామకృష్ణ మీద ఉన్న ప్రేమతో చేస్తే రేపు రామకృష్ణ మీద ప్రేమ ఉండకపోతే మానేస్తారు. లక్ష్యాలమీద ప్రేమ ఉంటే రామకృష్ణతో సంబంధంలే మీకు. లక్ష్యాలు ఇంపార్టెంట్ .కదా! మీరు అది గుర్తుంచుకోండి. దయచేసి రామకృష్ణను మర్చిపోండి.

## నన్ను మీరు గుర్తించలేరు

మీరు రామకృష్ణ సద్గురుదేవ్ అంటారో, ఏం నినాదాలు ఇచ్చుకుంటారో నాకేం అభ్యంతరం లే. అది మీకు హెల్ప్ చేస్తోన్నంత వరకు. మీ ఉన్నతికి అది దోహదం చేస్తే మీకు అది ఆనందం కలగజేస్తూ ఉంటే నాకేం అభ్యంతరంలే. మీరేవైనా చేసుకోవచ్చు. నన్ను అవతారమూర్తి అంటారా? ఖచ్చితంగా అనండి. ఎంచేతంటే, ఎందుకంటే నేను అవతారమూర్తి కంటే చాలా చాలా గొప్పవాడ్ని. అంచేత మీరు నన్ను అవతారమూర్తి అంటంలో నన్ను కించపర్చటమే తప్ప నన్నేం మీరు వృద్ధిలోకి పర్చటంలే. ఎంచేతంటే నన్ను మీరు గుర్తించలేరు కనక. మీరు గుర్తించగలం అని అపోహలో మాత్రం ఉండకండి. ఇప్పుడిప్పుడే ఎవరూ గుర్తించలేరు. గుర్తించగలుగుతే మీరు నాదగ్గరికి రాలేరు. ఈ మాత్రం దగ్గరికి గూడా రాలేరు. గుర్తించగలుగుతే ఓ శ్రీకృష్ణుడో, ఓ రాముడో రెండు కిలోమీటర్ల దూరంలో ఉండి మాట్లాడతాడు నాతో. గుర్తించగలుగుతే. గుర్తించలేకపోతే దాందేముంది, ఓ చీమైనా నెత్తికెక్కిస్తుంది.

## మీరు చేయగలరా ఏదైనా?

ప్రశ్న మీరు నన్ను గుర్తించారా, గుర్తించలేదా అన్నది ఇంపార్టెంట్ కాదక్కడ. ఇంపార్టెంట్ ఏంటీ అంటే మీరు నా లక్ష్యాలను గుర్తించారా లేదా? దేనికోసం ఈ గందరగోళం మనం పడుతున్నాం? దేనికోసం ఒక యూనివర్సిటీని మనం తయారు చేయవలసి వచ్చింది? దేనికోసము ఒక ట్రస్ట్ ఫార్మ్ చెయ్యాల్సి వచ్చింది అన్నది తెలుస్తే ఆ ట్రస్టులో ఉన్నటువంటి వ్యక్తులు మేము సకాలంలో ఒక పని చేయలేకపోయాం అనేటటువంటి ఫీలింగ్ వాళ్ళకి వచ్చిందీ అంటే ఇంక వాళ్ళు అనవసరం అసలు. వాళ్ళకీ నాకూ సంబంధం లేదేదీను. ఎందుకంటే సకాలంలో మీరు ఏం చెయిలేరు. ఎంచేతంటే మీరు చేయగలరా ఏదైనా? ఇంకా ఆ భావన ఎందుకుంది మీలో? సకాలంలో మీరు చేయలేకపోయారు, బాధ్యత ఎవరిది గురువుది. సకాలంలో మీరు చేశారు, బాధ్యత ఎవరిది గురువుదే. సకాలంలో చేస్తే గొప్పమీదా? సకాలంలో మీరు చేయలేకపోతే మాత్రం ఆ తలనొప్పి అంతా గురువుదా? క్రెడిట్ మాత్రం మీకు. చేయలేకపోయాం అంటే మాత్రం క్రెడిట్ ఎవరికిస్తున్నారు మీరు? ఇది అన్యాయం గదా! కొంచెం ఆలోచించండి మీరు. ఏదైనా ఒక కార్యక్రమాన్ని మీరు సకాలంలో చేస్తే మేం ఎంత గొప్పగా చేశామో, ఇన్‌టైమ్ మేం చేసి చూపించాం అని మీరు చంకలు కొట్టుకుంటారా? సకాలంలో మాత్రం మీరు చేయలేకపోతే అది తప్పు ఎవరిది, గురువుది. లేకపోతే ఎంచుకున్న గురువుది. మీరే కదా మమ్మల్ని పెట్టారు. మూర్ఖత్వం అది. మీరు చేయగలిగిందేదో అంతే చేయగలరు అంతకంటే ఎవరూ చేయలేరు.



## కలిసి మెలిసి పనిచేస్తే సకాలంలో అయిపోతాయి

మరి మిమ్మల్ని తిట్టటం ఎందుకు? అవగాహనా లోపం ఉంది కనక, ప్రేమరాహిత్యం ఉంది కనక, కలిసి మెలిసి పనిచేయలేకపోతున్నారు కనక. కలిసిమెలిసి పనిచేసి ఉంటే నేను చెప్పిన అనేక కార్యక్రమాలు సకాలంలో అయిపోతాయి. కాని కొంతమంది వ్యక్తుల అహంకారము మేమే చెయ్యాలి కాబోలు, ఆ పని మిగతావాళ్ళకి చెప్తే ఆ పని సక్రమంలో అవదు అనేటటువంటి మూర్ఖత్వంలో ఆ పని జరక్కుండా చూసుకున్నారు వాళ్ళు. కానీ అది గూడా తప్పు నాదే. నా ముందే వాళ్ళా నిర్ణయం తీసుకుంటే నేను నోరు మూసుకు ఊరుకున్నా. రెండుసార్లు, మూడుసార్లు వాళ్ళతో చెప్పాన్నేను, అది టైముకు అవదూ అని. కానీ తమాషా ఏంటి అంటే వాళ్ళు చేసిన తప్పుకి ఇంకొకరు బాధ్యత వేసుకుని మరి నేను చేయలేనేమో మాష్టారు అని వచ్చారు నా దగ్గరికి. నాకు ఇంకా ఆనందం వేసింది, జాలి వేసింది. ఆనందం ఎందుకూ అంటే తప్పు అతనిది లేకపోయినా తప్పు నాదే అని ఒప్పుకున్నాడు. జాలి ఎందుకు వేసింది, అసలు అతనుఏ తప్పు చేయలేదు. అసలు తెలీదు గూడా ఆ టైమ్‌లో అది అవ్వాలని. అవటానికి ఏవిధమైనటువంటి ప్రయత్నాలు చేయాలో, అతనికి సకాలంలో టైము అందజేయబడలేదు. అతనేం జేస్తాడు పాపం!

## విరివిగా ప్రచారం జరగాలి

కాని తిట్టేదెందుకు? ఎన్నిసార్లు, ఎన్ని రకాలు, ఎన్ని జన్మలు నాతో పనిచేస్తోన్నప్పటికీ కూడా హాస్యంగా అయినా నా నోటిలోంచి ఏదైనా ఒక మాట వస్తే కాస్త సీరియస్‌గా తీసుకోండది. దానికి చాలా విలువ ఉంటుంది. అంటే నాతోనే అనిపిస్తారు వాళ్ళు పర్వాలేదులే అని. నా సొమ్మేం పోయింది మీరందరు మానెయ్యండి, పర్వాలేదు లే అంటున్నాగా ఇప్పుడు. మీరు చేయదల్చుకుంటే అవగాహనతో చేసుకోండి. కలిసిమెలసి పనిచేయటం నేర్చుకోండి. ఏవి చెయ్యాలో. ఏది ఎప్పుడు జరగాలో ఇద్దరు, ముగ్గురుకి తెలియటం కాదు. అందరికి తెలియాలి. అందరికీ తెలియాలి. విస్తృతంగా తెలియాలి. తెలియటమే కాకుండా వాళ్ళకు విసుగెత్తి ఎన్నిసార్లు చెప్తావయ్యా, మాకు అర్థమైంది, అనిపించుకునేంత విచారంగా, విరివిగా ప్రచారం జరగాలి, జరగబోయేటటువంటి కార్యక్రమాలు. ముందు అది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ట్రస్టులో ఉన్నవాళ్ళయినా, ట్రస్టులో లేనివాళ్ళయినా. మీరు ట్రస్టులో ఉండట మనేది కేవలం ఒక ఏక్సిడెంట్. మీ బదులు ఆ రోజు, ఆ స్థానంలో ఎవరున్నా ట్రస్టులోనే ఉంటారు. మీరు ట్రస్టులో ఉండటం లేకపోవటం వల్ల ప్రపంచంలో ఉండేటటు వంట పరిస్థితులు ఏవీ మారవు. మార్చుకోవలసినట్టు ఎప్పుడు ఎక్కడ ఎలా మార్చుకోవాలో నేనే మార్చుకుంటా. మీరు దానికి ఉపయోగపడితే చాలా ఆనందం. ఉపయోగపడకపోతే ఏం అవదు.

## తామరాకు మీద నీటిబొట్టు

1980 నుంచి నేను చేస్తున్నాను. 1980 నుంచి చాలా మంది నాతో కలసిమెలసి ఉన్నారు. తామరాకు మీద నీటిబొట్టు అంటే ఏమిటో ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతోంది. ఇప్పుడిప్పుడే నాకు చాలా బాగా అర్థం అవుతోంది ఏంటీ అంటే 80 నుంచి నాతో కలసిమెలసి ఉన్నా, వాళ్ళు తామరాకు మీద నీటిబొట్టుల్లాగే ఉన్నారు. నాతో ఏ మాత్రము కలసిలేరు వాళ్ళు. కొత్తగా వచ్చినటువంటి వాళ్ళ ప్రేమ, ఆప్యాయత నన్ను ముంచెత్తివేస్తోన్నా, ఈ పాతకాలం వాళ్ళ వల్ల వాళ్ళు దగ్గరికి రాలేకపోతున్నారు. వీళ్ళు దూరం వెళ్ళరు. వీళ్ళను దూరమూ వెళ్ళమన్ను నేను, దగ్గరికి రమ్మను. అవగాహన చేసుకోండె అంటున్నాన్నేను. ఇది తిట్టడం కాదిది.

## గంగలో దిగండి

ఒక సంస్థలో, ఆధ్యాత్మిక సంస్థలో కూడా ఎందుకు ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నది మీరు కాస్త మననం చేసుకుని, ఎక్కడ మీరు తప్పు చేసుకుంటున్నారు? లీడర్స్ చూస్కోండి. లీడర్షిప్ మేం వదులుకుంటా వంది అవుతే. గంగలో దిగండి. వదులుకుంటే ఏమవుతారూ ఇంకాస్త గంగలో దిగుతారు. వచ్చినటువంటి అవకాశాన్ని పోగొట్టుకొని మీరు పక్కకి వెళ్ళి ఎవర్నిట ఉద్ధరించేది? నన్ను ఉద్ధరిస్తున్నారని మాత్రం అనుకోకండి. నేను మిమ్మల్ని ఉద్ధరించేది. మీరు కాదు నన్ను ఉద్ధరించేది.

## భగవంతుడే నన్ను శాసించలేడు

అంచేత మీరు ఉద్ధరింపబడాలని అనుకుంటే దగ్గరికి రావటానికి ట్రై చేయండి. దగ్గరికి రావటానికి ట్రై చేయటం

అంటే నన్ను శాసించటం కాదు. మీరు పిచ్చిపిచ్చిగా ఆలోచించకండి, ప్రకృతే నన్ను శాసించలేదు. మీరేం శాసిస్తారు? ఆ భగవంతుడే నన్ను శాసించలేడు. మీరేం శాసిస్తారు నన్ను పిచ్చివాళ్ళు. అమాయకులు. ఏం చేయలేరు మీరు. నేను ఉత్తినే నటిస్తాను గనక మీరు నన్ను శాసించానూ అనుకుంటారంతే.

## మీరు తుమ్మమంటే నేను తుమ్మలేను

కాని కొల్పోతారు మీరు. చాలా చాలా కోల్పోతారు. నన్ను వదిలేసి నా దారికి నేను చెప్పినట్టు గనక మీరు చేసుకుంటూ వెళ్లిపోతే, నేను ఎప్పుడు స్నానం చెయ్యాలీ, ఎలా స్నానం చెయ్యాలీ, ఎలా తుమ్మాలి, ఎలా దగ్గాలి నాకు నేర్పేటటువంటి అద్భుతమైనటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నాకు చాలా ఆనందంగా ఉంది. కాని Unfortunate ఏంటంటే మీరు దగ్గమన్నప్పుడు నేను దగ్గలేను. వచ్చిన గొడవ అది. మీరు తుమ్మ మన్నప్పుడు నేను తుమ్మలేను. కాని ఆరేళ్ళ బాబు ఒకడున్నాడు హైదరాబాద్‌లో. మా అక్కయ్య కొడుకే, అంటే పిన్ని కొడుకే. వాడు అడుగుతాడు నన్ను అంకుల్ మీరు ఎన్ని గంటలకు వెళుతున్నారు పొద్దున్నే అని. నేను మొన్న హైదరాబాద్ వెళ్ళినప్పుడు. నువ్వున్నావా రామసుబ్బయ్య అప్పుడు? అంటే ఎన్ని గంటలకు వెళతానేంటయ్యా, నువ్వు లేవవులే అప్పటికి. నేను వెళ్ళిపోతాన్లే అన్నా. అంటే సుగుణ చెప్పింది, మా చెల్లెలు. నీకు తెలీదు రామకృష్ణా వాడెందుకంటున్నాడో? వెళ్ళేటప్పుడు వాడికి తుమ్మటం హాబీట. ఎవరైనా బయటకు వెళుతోన్నప్పుడు వాడికి తుమ్మటం హాబీ. అంచేత ఏం చేస్తాడు వాడు, నువ్వెళ్ళే టైమ్ చెప్తే అప్పుడు లేచి కూర్చుని తుమ్ముతాడు అంది. ఆఁ తుమ్మలేవులే అన్నా. కానీ వాడు తుమ్మాడు తమాషా. వాడికది హాబీ అది. మరి ఆ స్థితిలో కూడా నేను లేను. 5 ఏళ్ళు, 6 ఏళ్ళబాబు ఎవర్నైనా తుమ్ము రావాలీ అంటే తుమ్ము వచ్చేస్తుంది. నాకు దగ్గురాదు అదీ రాదు నాకు.

## ఆపరేషన్ చేయటం బెస్ట్ అనిపించింది

కాని ఇంతకీ ఎందుకంటాను అంటే అసలు ఇంత చిన్నపిల్లల మనస్తత్వం ఉన్నవాళ్ళు మీరు, మేం భగవద్భక్తులం అని ఎందుకు చెప్పుకుంటారయ్యా అని. మీ మనస్తత్వాలు అలా ఉన్నాయి. ఆఁ కానీ మీరు భగవద్భక్తులు ఎలా? నిజంగా నమ్మమంటారా నన్ను మీరు భగవద్భక్తులూ అని. ఎలా మరి? నేను స్పష్టంగా చెప్తే బాధేస్తుంది మీకు. స్పష్టంగా చెప్పకపోతే పిచ్చి ముదురుతోంది. మరేం చెయ్యాలి? ఆపరేషన్ చేయటం బెస్ట్ అనిపించింది నాకు. కోసిపారేస్తే కేన్సర్‌ని ఇటో అటో తేలిపోతుంది. ప్రమాదకరమైన పరిస్థితిలో కేన్సర్ ఉంటే కోసిపారేస్తే ప్రాణం పోతుంది. గొడవ పోతుంది. ఇంక ఏ గొడవా ఉండదు. ప్రమాదకరమైన పరిస్థితిలో లేని కేన్సర్‌ని కనక కోస్తే మిగతాదంతా ఆరోగ్యకరంగా ఉంటుంది గదా!

## మీ జీవితాలు మీరు చూసుకోండి

కొంచెం మీ జీవితాలు మీరు చూసుకోండి. మీ జీవితాలు మూడు ఋషుల స్థాయికి ఎదిగించటానికి ట్రై చేయండి. ఉండవు ఆ స్థాయిలో గాభరా పడకండి. నిజంగా ఆ స్థాయిలో ఉంటే మనం భారతదేశంలో ఎందుకు పుడతాం? ఋషులుగానే పుట్టి ఉండేవాళ్ళం. ఆ ఋషుల కార్యక్రమాలు చేయటానికి మనుష్యులుగా ఇంకోళ్ళు ఎవరోపుట్టి ఉండేవారు. అంచేత నేను చేయలేను మాష్టారు, నాకు అర్హత లేదు మాష్టారు. లేదయ్యా, నీకు అర్హత లేదు కనకే ఈ లెక్చర్ అంతాను. మీకు అర్హత ఉంటే మీరు మైక్ ముందు కూర్చునే వారు. నేను అక్కడ కూర్చుని ఉండేవాడ్ని. నేను వినేవాడ్ని. కదా! అంచేత మీకు అర్హత లేదు. మరి అర్హత కావాలంటే ఏం చెయ్యాలో అది ఎందుకు చేయలేకపోతున్నారు మీరు?

## ముగ్గురు ఋషులు - అగస్త్యుడు, దూర్వాసుడు, కణ్వుడు

మూడు కార్యక్రమాలు నెత్తిమీద వేసుకుని వచ్చానూ అని చెప్పాను కదా! ఆ ఋషుల పేర్లు గూడా చెప్పేసున్నాను నేను. అగస్త్యుడు, దూర్వాసుడు, కణ్వుడు. ఈ ముగ్గురు ఋషుల యొక్క కార్యక్రమాన్ని నేను ఏవిధంగా చేసుకుంటాను, ఎలా చేసుకుంటాను మీకు తెలియవు. ఎందుకంటే ఆ ఋషుల కార్యక్రమాలు ఏంటో మీకు తెలియవు. తెలీనప్పుడు మీరేం మాట్లాడకండి. పీకమన్నది పీకటమే. నాటమన్నది నాటటమే. ఎప్పుడు ఏది చేయమంటే అది చెయ్యండి. చేస్తోన్నప్పుడు మీ చేతులు నొప్పెడతాయి. చేతులు నొప్పెడతాయి అని అడగండి. ఆ బాధ తీస్తాను. ఆ పన్లు చేయటానికి మీ కుటుంబ పరిస్థితులు అనువుగా లేకపోతే నాకు చెప్పండి. వాటిని అనువుగా చేసేటటువంటి బాధ్యత నాది.



## ఎప్పుడు మీకు ప్రకృతి సహకరించలేదు?

ఈ పన్లన్నీ చేస్తోన్నప్పుడు ప్రకృతి మీకు సహకరించటం లేదా, ఎప్పుడు సహకరించలేదో నాకు చెప్పండి? ఎవరైనా ఒక్కళ్ళు? మా ఈ కార్యక్రమము ప్రకృతి సహకరించక పోవటం వల్ల మేం పోస్ట్‌పోన్ చేసుకున్నాం అని ఒక్కళ్ళు చెప్పగల్రా? 16 ఏళ్ళబట్టీ చేస్తున్నాం మనం కార్యక్రమాలు, ఒక్కళ్ళు? ఉంటే చెప్పండి. ఇక్కడ మీరు మొహమాట పడక్కర్లేదు. సిగ్గు పడక్కర్లేదు. నేను ఇంత నిర్మొహమాటంగా మిమ్మల్నందర్నీ కలిపి ఏకేస్తోన్నప్పుడు మీరూ నన్ను ఏకెయ్యొచ్చు. ఏంటయ్యా నువ్వు మాకు చెప్పేది, మేం ఫలానా పని చెయిబోయాం, వర్షం కురిసింది. ఫలానా పని చేయిబోయాం, అనుకూలమైనటువంటి వాతావరణం లేదు. ప్రజలు సహకరించలేదు. ఫలానా పని మేం చెయ్య బోయాం. ఒక్కడు ముందుకు రాలేదు సహాయపడటానికి మాకు. చెప్పండి ఎక్కడైనా అలాంటిదేదైనా జరిగుంటే సవరిస్తా దాన్ని. నాకు తెలీకుండా అలాంటిదేదైనా జరిగుంటే ఎప్పుడైనా, మీరు మొహమాట పడితే మీ ఇష్టం. నేనేం చెయిగలిగేదేం లే చెప్పండి.

. . . . కరెక్ట్ . . . రైట్ . . . . కరెక్ట్. . . . (ఒక కార్యకర్తతో) . . . . కరెక్ట్ . . . . రైట్ . . . . . . రైట్. . . రైట్. . .

## ఎంత డబ్బు ఉందో అంత డబ్బుతోనే కార్యక్రమాలు చెయ్యండి

తమాషా ఏంటి అంటే, ఒక్క నిమిషం. తమాషా ఏంటంటే, నేను అడిగింది ప్రకృతి మీకు ఎక్కడ సహకరించలేదు అని. డబ్బు గురించి నాకు తెలీదు. డబ్బు సంబంధం నాకు అనవసరం. ప్రకృతి గురించి అడిగాను నేను. మనుష్యులు సహకరించకపోతే సహకరించేటట్టు చేసుకోవలసిన బాధ్యత మీదే. ఇప్పుడు నేను మీ నెత్తి మీద పడి విరుచుకు పట్టంలే. ఈ విరుచుకు పట్టానికి కారణం ఏంటి? మనుష్యులు సహకరించటంలే. మనుష్యులు సహకారం కోసమే ఈ విరుచుకు పట్టం. నేను అడిగిన ప్రశ్న ప్రకృతి ఎప్పుడు మీకు ఎదురుతిరిగింది అని. మనుష్యులు సహకరించలేదు. ఎందుకు సహకరించటం లేదు చూసుకోండి. నేను ఏం చెప్పాను నేను మీకు, మొట్టమొదటసారే వార్నింగు ఇచ్చాను. మీ దగ్గర ఎంత డబ్బు ఉందో అంత డబ్బుతోనే కార్యక్రమాలు చెయ్యండి. తట్ట ఎత్తబోతోన్నప్పుడు మీ చేతిలో ఉన్న డబ్బు అయిపోతే ఆ తట్ట అక్కడ వదిలేసి వెళ్ళిపోండి. ఎన్నిసార్లు ఈ మాట చెప్పలేదు నేను. ఎందుకు అది పాటించటం లేదు మీరు? వేటపాలెంలో జరిగేటటువంటి సహస్ర కుండీయ యజ్ఞాలలో కూడా ఈ విషయం చెప్పాను నేను. చెప్పలేదా? వద్దు, మీరు పదిమందే వస్తారు. పదిమంది తోనే చెయిమని కదా నేను చెప్పాను. మీరు ఎందుకు పెద్ద పెద్ద ప్రాజెక్ట్‌కి వెళతారు, మీ దగ్గర డబ్బులేనప్పుడు. సహకరించ నటువంటి వ్యక్తులు ఉంటే పని ఆపెయ్యండి. ఇప్పుడే ఆపేద్దాం ఇవాళ నుంచీ ఇక్కడ. నేను చెప్పాను గదా నాకేమీ అభ్యంతరం లేదు అని.

## చేతకాని వాళ్ళు చుట్టూరా ఉంటే చేతొచ్చినవాళ్ళు దగ్గరకి రారు

మీ మీద ఆశపడి మీరేదో చేస్తారు అని చెప్పి ఆ ఋషుల కార్యక్రమాల్ని నేను నెత్తి మీద వేసుకోలేదు. నాకు ఇష్టపడి నెత్తిమీద వేసుకున్నాన్నేను. అది నేను పూర్తి చేసేది చేసేదే. మీ ద్వారా అవుతుందేమో! అవ్వకపోతే ఏంటిట ఇంకోళ్ళ ద్వారా అవుతుంది. మీరేం కంగారెంపడిపోవక్కర్లే. మీ ద్వారా అవుతుందీ, అవదు నేనేమీ అనుకోను నేను. కాని నిరంతరం మీరు తప్పు ఎక్కడ చేస్తారు అంటే లేనిపోని బాధ్యతలు నెత్తిమీద వేసుకుంటారు డబ్బుతో కూడినవి. ఎందుకు డబ్బు? చెప్పాను, చెయిగలిగినంతా చెయ్యండి. చెయిలేంది ఆపెయ్యొచ్చు గదా మీరు? ఆ డబ్బు ఎలా వస్తుందో నేను చూసుకుంటా గదా! చేసే మనుష్యులు ఎలా వస్తారో నేను చూసుకుంటా గదా! లేనిపోని చెత్తను ఎందుకు మీరు మీ నెత్తిమీద వేసుకుంటారు? చేత కాని వాళ్ళందర్నీ చుట్టూరా పెట్టుకుంటారు. చేతకాని వాళ్ళు చుట్టూరా ఉంటే చేతొచ్చినవాళ్లు దగ్గరికి రారు. నా అనుభవమే నేను చెప్తున్నాను కదా మీరు ఇంకోళ్లని ఎలా దగ్గరకు రానివ్వటం లేదో ప్రకృతిలో గూడా అంతే. చేతొచ్చే వాళ్ళను దగ్గరకు రానిస్తే మీరు, చేతగాని వాళ్ళు పక్కకు వెళ్ళిపోతారు. చాతకాని వాళ్ళను చుట్టూరా పెట్టుకుంటే, చేతొచ్చేవాళ్ళు దగ్గరకి రారు. సింపుల్ నియమం అది.

## మనుష్యులు ఇంతే

దానికి మీరు ఏం చెయ్యాలి ఖర్చు పెట్టకండి. ఇంతవరకు ఖర్చు పెట్టింది ఆపెయ్యండి. రాలేదు మీ దగ్గరికి రశీదులు అవీ, డైరెక్ట్‌గా, స్పష్టంగా మైక్‌లో చెప్పండి "రాలేదు. ఈ పన్లు ఇంక ఇక్కడితో ఆపేస్తున్నాం. ఈ రోజు నుంచీ ట్రస్టులో ఆయనకి కావలసినటువంటి రశీదులు అవీ వచ్చేంత వరకు ఏ పని చెయిబడదు." అర్థమైందా, వింటున్నారా

అందరూ జాగ్రత్తగా? ముందు అది కరెక్ట్ చెయ్యండి మీరు. పిచ్చివాళ్ళలాగా ముందుకు పరిగెట్టకండి. ముందు అది నేర్చుకోండి. ఎందుకట ట్రస్టు? ఎవర్నో ఒకళ్ళకి బాధ్యత ఇచ్చేశాం. కానీ బాధ్యత ఇచ్చిన వాళ్ళ బాధ్యత ఏంటీ అంటే వాళ్ళు ఆపెయ్యగలగాలి. "ఇంక చాలు ఇక్కడ, ఇది శృతిమించి రాగాన పడుతోంది కనక. ఇంక మేం పని చెయ్యం." ఇంక ఆపేయ్యండి, ఇప్పుడు మాత్రం ఏం కొంపలు ఏం అంటుకున్నాయి? ఇప్పుడైనా ఆపేసుకోవచ్చు మీరు నేనేమీ బాధ పడను. ఎందుకంటే నాకు తెలుసు మనుష్యులు ఇంతే అని. మనుష్యుల్లో పరిపక్వతే గనక వచ్చుంటే. ఇంత అవస్థపడాల్సిన అవసరం ఏవుంది? ఇన్ని అవతారాలు రావల్సిన అవసరం ఏం వుంది? రాలే పరిపక్వత. రాకపోతే ఏం చెయ్యాలి, నేను చెప్తున్నాను కదా పరిపక్వత కావాలి.

## గురువు, భగవంతుడు తప్ప ఏమీ వద్దు అనే సమూహానికి ఆహ్వానం

మేం కేవలము భగవంతుడి యొక్క అడుగుజాడల్లో అతని అనుగ్రహానికి పాత్రులమై నడుస్తాం అన్నవాళ్ళని నాదగ్గరికి రమ్మన్నాను ఇవాళ. దీని తర్వాత మళ్ళీ ఛాన్స్ ఇస్తాను వాళ్ళకి మాత్రమే. ఇంక అక్కడికి వచ్చాక, మాకు తలనొప్పిగా ఉంది, ఒళ్లు నొప్పులుగా ఉన్నాయి అని నాతో చెప్పకండి అక్కడ. అది కేవలము భగవంతుడికి మాత్రమే అంకితమైనటువంటి వ్యక్తుల సమూహము. అలా అంకితమయ్యేటటువంటి ధైర్యం ఉంటే, నన్ను చూస్తున్నారు గదా నా జీవితం ఎలా ఉంటుందో, నా వ్యక్తిగత జీవితం మీలో చాలా మందికి తెల్సు. అది మీ అందరికంటే పెద్ద ఎక్కువ సుఖంగా ఏంలే. మీరు అనుకుంటున్నారేమో నేను చాలా సుఖంగా ఉంటున్నానని. మీ వ్యక్తిగత జీవితాలు, నా వ్యక్తిగత జీవితం కంటే చాలా సుఖంగాఉన్నాయి. కానీ దాని గురించి నేను మాట్లాట్టంలే. కనీసం ఇప్పుడైనా గురువు, భగవంతుడు తప్ప ఏమీ వద్దు అని మనస్ఫూర్తిగా నమ్మేవాళ్ళ గ్రూప్ నాకు కావాలి. వాళ్ళు ఎవరైనా ఉంటే ఇవాళ కలుసుకోండి నన్ను. ఇది అయిపోగానే.

## దేవమాత గౌతమి ట్రస్ట్

కాని ఇక్కడ మళ్ళీ నేను మూడుముక్కలు చెప్పి స్పష్టమైన అవగాహన ట్రస్టుకీ ఉండాలీ, మీకూ ఉండాలి, నాకూ ఉండాలి. దేవమాత గౌతమి ట్రస్ట్ అనేటటువంటిది నా ద్వారా ఋషులు అందించేటటువంటి కార్యక్రమాలు చెయిటానికి ఏర్పరచుకొనబడింది. కాని అంతకు మాత్రమే ఏర్పరచబడిందా? కాదు. వాళ్ళకిష్టమవుతే వాళ్ళకిష్టం వచ్చినటువంటి మిగతా కార్యక్రమాలు కూడా వాళ్ళు కొనసాగించుకోవచ్చు. మళ్ళీ అర్ధంచేసుకోండి చాలా జాగ్రత్తగా. ఈ ట్రస్టు నేను చెప్పిన పన్లకి మాత్రమే భాధ్యత వహించాల్సిన అవసరము లేదు. వాళ్ళకు నచ్చితే, వాళ్ళు ఇష్టపడితే వాళ్ళు ఆ ట్రస్టుకి సంబంధించినటువంటి ఏ కార్యక్రమాన్నయినా హాయిగా చేసుకొనవచ్చు. నా పన్లు చేస్తోన్నప్పుడు కాని వాళ్ళు మిగతా ఏ పన్లు చేస్తోన్నప్పుడు కాని నాకు తెలుసున్నంత వరకూ నేను ఎప్పుడూ వేలు పెట్టలేదనే నా నమ్మకం. వేలు పెట్టుంటే చెప్పొచ్చు వాళ్ళు. నిర్మొహమాటంగా నేను చెప్తున్నాను కదా! చెప్పకపోతే వాళ్ళే నష్టపోతారు.

## గాయత్రీ పరివార్

'గాయత్రీ పరివార్' అనేటటువంటి మాగ్జైన్ స్టార్ట్ చేశాం. ఒకరిని ఎడిటర్‌గా పెట్టాం. తర్వాత నేను దాన్లో జోకుపంచుకోలేదు. ఒక్కమాటు గూడా మీ మాగ్జైన్‌లో ఏమవుతోందయ్యా, ఏం చేస్తున్నారయ్యా అని నేను పాలుపంచుకోలేదు.

## యుగసంధి ప్రబోధం

'యుగసంధి ప్రబోధం' అనేటటువంటి మాగ్జైన్ స్టార్ట్ చేశాం. మాగ్జైన్ అంటూ స్టార్ట్ చేశాను తప్ప తరువాత ఆ మాగ్జైన్ ఎలా రన్ చేస్తున్నారు మీరు దాని గురించి మీరు ఏ అవస్థలుపడుతున్నారు నేనేం జోక్యం కలగజేసుకోలే.

## స్వర్ణయుగము

'స్వర్ణయుగం' అనేటటువంటి ఇంకో మాగ్జైన్ స్టార్ట్ చేయిమన్నాను. వాళ్ళు దాన్ని స్టార్ట్ చేస్తున్నారు. వాళ్ళు దానికి ఏం సాధక బాధకాలు పడుతున్నారో నేనడిగానా వాళ్ళని, అడగలేదు. వాళ్ళు నన్ను అడిగినప్పుడు వాళ్ళకు ఒకటే చెప్పాను "నేను తిడతానయ్యా గ్యారంటీగా నాకు నచ్చని ఆర్టికల్ ఏదైనా ఉంటే. నువ్వు కనక నీ స్వర్ణయుగం మాగ్జైన్‌లో ఇంకో



మాగ్జైన్‌ని కాపీ కొట్టి ఏదైనా ఆర్టికల్స్ వేస్తే ముందు నేనే కేస్ ఫైల్ చేస్తా నీ మీద. తర్వాత నీ ఇష్టం. నువ్వు ఏం చేస్తావో, ఎలా చేస్తావో నాకు తెలీదు. కానీ ఉద్దేశ్యం ఏంటి ఒక స్వర్ణయుగం రాబోతుంది అనేటటువంటి భావన మీరు కలగజేయగలరా?

## థియోసాఫికల్ సొసైటీ

అలాగే థియోసాఫికల్ సొసైటీకి వెళ్ళి లెక్చర్లు ఇస్తున్నాన్నేను. ప్రతీ Second Saturday, Sunday గుంటూరులో ఉన్న Theosophical Society లో చాలా యాక్టివ్‌గా పనిజేస్తో ఉంటాన్నేను. కానీ వాళ్ళను కూడా మీరు ఇలాగే ఎందుకు జేస్తున్నారు అని నేను అడగను. వాళ్ళు ఏ కార్యక్రమాలు చేసుకుంటున్నారో ఆ కార్యక్రమాలలో వాళ్ళు చెప్పినట్లే నేను పాలుపంచుకొంటున్నాను.

## అనుగ్రహ పీఠాలు - పాంప్లెట్లు

అలాగే మీ దేవమాత గౌతమి సమాఖ్యలో కూడా మీరు ఏ కార్యక్రమాలు ఎలా చేసుకుంటున్నారు, వ్రాశాను నేను మీకు వ్రాసి పంపించాను, అనుగ్రహ పీఠాలు ఎలా రన్ చేసుకోవాలో. మీరు ఒకసారి మళ్ళీ చదువుకోండి. మీరు రన్ చేస్తోన్న అనుగ్రహపీఠానికి, నేను పంపించిన అనుగ్రహ పీఠానికి అసలు ఏవిధమైనటువంటి పొంతన ఉన్నదా, లేదా గూడా చూస్కోండి. అయినా నేనేం అంటలే. మనుష్యులు మనుష్యులే. అంత కంటే ఎవడేం చేస్తాడు? పాంప్లెట్‌లో ఏం వ్రాసుందో చూట్టానికి మీకు లేని ఓపిక నేను చూశాను మొన్న. మూడు పాంప్లెట్లు, ఒకే పాంప్లెట్ మూడుసార్లు మీకు పంచాల్సి వచ్చింది. ఈ ఆశ్రమంలోనే. పాంప్లెట్‌లకి నేను వ్రాసినటువంటి పాంప్లెట్‌లకి మీరు ఇచ్చేటటువంటి విలువ ఎంతో నాకు అక్కడే అర్ధమైంది. కానీ నేనేం బాధపడను అది. ఎంచేతంటే మీరు అంతే అది.

## నేను నవ్వుతూ ఉండటమే చూశారు . . . .

కాని మీరు నేర్చుకోవల్సిందీ, అర్థం చేసుకోవల్సిందీ ఏమిటీ అంటే ఒక దైవీ ప్రేరణవల్ల, ఒక దైవానుగ్రహం వల్లఅర్హత ఉన్నా, లేకపోయినా మీరు ఒక చోటకి జేరగలిగారు. జేరగలిగి పనిచేస్తున్నారు మీరు. మీకు అపోహలు, అవగాహనలు, మానసికద్వేషాలు, క్లేషాలు ఎందుకొస్తున్నాయి అంటే మీకు లక్ష్యశుద్ధి లేదు. ముఖ్యంగా అనుగ్రహ పీఠాల్లో బ్రహ్మానందం పడిపోతూ ఉంటాను, నేను వింటోన్నటువంటి మాటలకి. సరే దేవాలయాలు ఎందుకు పెట్టాన్రా అని దేవుడు ఎలా మొత్తుకుంటున్నాడో, నేను గూడా అనుగ్రహ పీఠాలు ఎందుకు పెట్టాన్రా అని మొత్తుకునే స్థితికి ఎదగజేశారు నన్ను. ఏం పర్వాలేదది. కానీ దేవాలయాలు నిర్మించినటువంటి దేవతలకి నాకూ ఒక తేడా ఉంది. నేను అనుగ్రహపీఠం యొక్క స్విచ్ ఎప్పుడైన ఆపేయిగలను. ఆపేసేటటువంటి మొండితనం నాలో ఉంది. మీరు అది మర్చిపోతున్నారు. మీరు నేను మామూలుగా ఉండటం,నవ్వుతూ ఉండటమే చూశారు కానీ, స్విచ్ ఆపేసింతర్వాత నా పరిస్థితి ఎలా ఉంటుందో, మిమ్మల్ని నేను ఎంత దూరం నిలబెట్టగలనో మీకు తెలీదు ఇంకా అలాంటి పరిస్థితి మాత్రం మీరు తెచ్చుకోకండి. తెచ్చుకున్నా నాకు అభ్యంతరం లేదని చెప్తున్నాను కదా. నేను చాలా మొండి మనిషినని.

## మీరు అలా పిచ్చిగంతులు వేస్తోనే ఉంటారు

మీరు చెయ్యకపోతే యక్షుల ద్వారానో, గంధర్వుల ద్వారానో, కింపురుషుల ద్వారానో ఈ పన్లన్నీ నేను చేయించుకోగలను. కానీ మీ ద్వారా చేయిస్తే వచ్చేటటువంటి క్రెడిట్ వాళ్ళ ద్వారా చేయిస్తే రాదు. అదీ గొడవ. క్రెడిట్ మీకు రావాలని. లేదు మేం పృథ్వినే నాశనం జేసేస్తాం, మానవజాతిని పృథ్వి మీద ఉండనివ్వం అని మీ సంకల్పం. మా సంకల్పం ఏంటంటే మీరు బచ్చాలు, మీరేం చేయిలేరు. మీరు అలా పిచ్చిగంతులు వేస్తోనే ఉంటారు. మీ ద్వారా కాకపోతే ఇంకోళ్ళు ద్వారా మా పన్లు మేం చేయించేసుకుంటాం. చేయించేసుకున్నాక, మేం కూడా చేసుందుమే? అలాంటి పరిస్థితి తెచ్చుకోకండి.

## మేమే చాలా గొప్ప పన్లు చేస్తున్నాం

ఉన్నది 2 1/2 సంవత్సరాలు. రెండున్న సంవత్సరాలు గూడా ఇప్పుడు లేదేమో! ఈ రెండున్నర సంవత్సరాలలో ముందు ప్రేమతత్వం డెవలప్ చేసుకోండి. అసలు ఒకళ్ళు మొహం చూస్తే ఒకళ్ళకి పడనటువంటి పరిస్థితి ఎందుకుందో

నాకు అర్థం గాదసలు. ఎందుకు ఒకళ్ళ మీద ఒకళ్ళకి అంత ద్వేషాలు పెరిగిపోతున్నాయి? ఆలోచించుకోండది. ఈ ద్వేషాలు పెరిగిపోవటానికి మెయిన్ కారణం ఏమిటీ అంటే మేం చాలా గొప్పవాళ్ళం. మేమే చాలా గొప్ప పన్లు చేస్తున్నాం. మీకుతెలీదు ప్రెసిడెంట్‌తో పాటు ప్రెసిడెంట్ హౌస్‌లో పెర్మనెంట్, ప్రెసిడెంట్ కంటే పెర్మనెంట్ పోస్టులు ఉన్నవాళ్ళు కొంతమంది ఉంటారు.వాళ్ళు ప్రెసిడెంట్ కంటే ఎక్కువకాలం ఆ ప్రెసిడెంట్ భవన్‌లో ఉంటారు. మరి ఎవరు గొప్పవాళ్ళో మీరు ఆలోచించుకోండి. అంచేత ఎక్కడో మనం ఏదో చేసుకుంటూ మీరు ఏదో చాలా గొప్పవాళ్ళం అయిపోయాం అనుకోకండి. అనుకోకుండా ఇక చేయబోయేటటువంటి కార్యక్రమాలు కాస్త జాగ్రత్తగా ఆలోచించి నిర్ధారణ చేసుకోండి.

## 5 రకాల కార్యక్రమాలు - గురు సాంప్రదాయం


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ సొరకాయల స్వామి


శ్రీ షిర్డి సాయిబాబా

ఇక్కడ, కాకివాయిలో 5 రకాలైనటువంటి కార్యక్రమాన్ని డెవలప్ చేయవలసి ఉన్నది. ఒకటేంటి అంటే నవనాథ పీఠము అని ఒక పీఠం ఉంది. దత్త సాంప్రదాయం ఈనాడు పూర్తిగా మరుగున పడిపోయింది. దత్త సాంప్రదాయం అనుకోండి. లేకపోతే దానికి ఇంకొక పేరు గురు సాంప్రదాయం. గురువు కంటే భగవంతుడికి ఎక్కువ విలువ ఇవ్వటం మొదలెట్టాం మనం. అలాకాకుండా గురువుకి ఎక్కువ విలువ ఇవ్వటం నేర్పేటటువంటి సాంప్రదాయం మళ్ళీ మనం స్టార్ట్ చెయ్యవలసినటువంటి బాధ్యత ఉంది. అది అర్థం జేసుకోండి. దానికి నాందిగా ముగ్గురు నాథ్ సాంప్రదాయానికి, గురు సాంప్రదాయానికి సంబంధించినటువంటి వ్యక్తులు సొరకాయలస్వామి, షిరిడీసాయి, వెంకయ్యస్వామికి సంబంధించినటువంటి గుడి ఇక్కడ కడదాము అనుకున్నాం. దీని కోసం చేయవలసినటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరు ఎంత సహకరిస్తారో సహకరించండి. ప్రపంచంలో గురుసాంప్రదాయానికి విలువ ఇచ్చేటటువంటి ఏకైకసంస్థ మొట్టమొదటసారి ఆవిర్భవిస్తోన్నది ఇదే. మీరు చూస్కోండి కావాలంటే ఎక్కడున్నా. గురుబ్రహ్మ అంటూ ఉంటాం. కాని దేవత కంటే గురువు ముఖ్యము. గురువు యొక్క అనుగ్రహం లేకపోతే దేవతలు గూడా పలకరు అనేటటువంటి భారతీయ వేద సనాతన ధర్మానికి ఇక్కడ మనం నాంది వేస్తున్నాం. పునాదిరాళ్ళు వేస్తున్నాం. స్టార్ట్ అవుతోందది.

## మిమ్మల్ని అడుక్కోటం లేదు

ఎలా పూర్తిజేస్తారుదాన్ని, ఏవిధంగా పూర్తి జేస్తారు, దానికి సంబంధించినటువంటి డబ్బులు వసూళ్ళు వస్తున్నాయా, లేదా నాకు తెలీదు. చెయిలేకపోతే మానేయండి. స్పష్టంగా చెప్తున్నాన్నేను మిమ్మల్ని అడుక్కోటం లేదు. అడుక్కోటం నాకు చేతకాదు. నేను చెయవలసిందేదో నేను చేసుకుంటాను. మీరుఇక్కడ చెయటం చేతకాకపోతే ఆఫ్రికన్ అడవుల్లో జరుగుతుందది. నాకేంటి ఎక్కడైనా జేస్తా. నేను ఇక్కడే ఉంటాను అనుకోకండి మీరు. మీ ద్వారా అవుతుంది అనుకుంటే చెయ్యండి. అవదూ అనుకుంటే మానెయ్యండి ఏంటిట? అది మీరు నేర్చుకోండి. ఇది చెప్పటం అయిపోగానే నేను పక్కకెళ్ళిపోతాను. మీరు నిర్ణయించుకోండి.

## సప్తఋషులు సశరీరముగా భూమి మీద తిరుగుతారు

కాని చెయివలసినటువంటి కార్యక్రమాలు, నేను చేసే వేంటో మీకు ముందే చెప్పేస్తున్నాను. నవనాథ పీఠము భూమి మీద ఖచ్చితంగా ఆవిర్భవించి తీరుతుంది. సప్తఋషులు సశరీరముగా భూమి మీద తిరుగుతారు. భూమి మీద



తిరుగుతోన్నప్పుడు ఆ ఋషుల దగ్గరికి మీరు వెళ్ళటానికి కావలసినటువంటి దానికి కావల్సిన సర్టిఫికెట్స్ కావాలి మీకు. ఋషుల దగ్గరికి ఎవరు పడితే వాళ్ళు వెళ్ళటానికి వీల్లేదు. గురువు దగ్గరికి, టి.జె.పి.ఎస్. కాలేజ్ స్టూడెంటంటే మా కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌కి అడక్కుండా వచ్చేస్తాడు. అదే హిందూ కాలేజీలో స్టూడెంట్ అవుతే వాడు ముందు మా ప్రిన్స్‌పాల్ పర్మిషన్ తీసుకోవాలి. ప్రిన్స్‌పాల్ పర్మిషన్ తీసుకున్నాక ప్రిన్సిపాల్ నన్నుడుగుతాడు. ఏమయ్యా ఫలానా వాడు నీ క్లాసు క్లాస్తానంటున్నాడు వాడ్ని రానిస్తావా అని. నేను ఇష్టపడకపోతే ప్రిన్స్‌పాల్ ఒప్పుకున్నా కూడా వాడు నా క్లాస్‌కి రాలేడు. అలాగే ఆ ఏడుగురు ఋషులు రేపో మాపో. మానవజాతి యొక్క అదృష్టం అది. వాళ్ళని ఎంత తొందరగా భూమ్మీదికి దింపగలనో నేను చేసేటటువంటి ప్రయత్నం అది. ఏడుగురు ఋషులు మళ్ళీ భూమ్మీద తిరుగుతారు. తిరిగినప్పుడు వాళ్ళకి మీరు దగ్గరవ్వాలి అనుకుంటే ఏం చెయ్యాలి? మీరు ఆలోచించుకోండి దానికి. నాకు తెలీదు మీరు ఎవరి, ఏ మార్గాన వెళతారో, ఎవరి రికమండేషన్ తెచ్చుకుంటారో? కానీ వాళ్ళను మళ్ళీ తిరిగి భూమి మీద వాళ్ళ వాళ్ళ ఆశ్రమాలు స్థాపించటానికి కావల్సినటువంటి ప్రయత్నము నేను గత 5 సంవత్సరాలుగా చేస్తున్నాను. చేయటమే కాకుండా ఈ ముగ్గురు ఋషులు బ్రహ్మానందపడి, "మేము కూడా నీతో చేతులు కలుపుతాం. నువ్వొక్కడివే ఎందుకు కష్టపడతావ్. అని చేతులు కలుపుతారు కలిపారు.

## I just don't care - ప్రేమ ఉంటే రండి!

కలిపినటువంటి ఆ ఋషుల్ని మీరు ఇక్కడ ఆహ్వానించుకుంటారో, నాతోపాటు వాళ్ళను ఇంకో చోటుకి మీరు పంపేసుకుంటారో మీ ఇష్టం అది.నేను మాత్రం మిమ్మల్ని బ్రతిమాలాడను. ముందే చెప్పాను నేను. ఈ సైట్ రిజిస్ట్రేషన్ అయిం తరువాత ఆ రిజిస్ట్రేషన్ కాయితాలు, ఉందా ప్రసూనాంబ గారు ఇక్కడ? నా చేతికి ఇచ్చారావిడ. ఏం చేశానో ఆవిడ్నడగండి నాకెందుకమ్మా ఇవని ఆవిడ చేతికే ఇచ్చాను నేను. నేనేం జేసుకుంటాను. మీ ఇష్టం అది. నాకేం అక్కర్లే అని చెప్తున్నాగదా రిపీటెడ్‌గా. మీరు అలాంటి అపోహలో ఏం ఉండకండి. నేనేదో జాగాల్ని చూసో, స్థలం చూసో, మనుష్యుల్ని చూసో, డబ్బు చూసో డాన్స్ జేస్తా అని.

I just don't Care. ప్రేమ ఉందా మీ దగ్గర రండి నా దగ్గరికి, అభిమానం ఉందా మీ దగ్గర రండి నా దగ్గరికి మీ వయసుతో నాకు నిమిత్తం లేదు. మీ ఎలిజిబిలిటీతో నాకు నిమిత్తం లేదు. ముందు ప్రేమ అనేటటువంటి బంగారం కనక మీ దగ్గర ఉంటే ఆ బంగారాన్ని నేను ఖచ్చితంగా మలుచుకోగలుగుతాను. అహంకారం ఉంటే నేను కాదు కదా ఆ భగవంతుడే ఏం చేయలేడు. అంచేత అర్థమైంది కదా ఏం చెయిబోతున్నానో, మొట్టమొదటిది చాలా త్వరలో మీరు చూడబోతున్నారు. ఈ ముగ్గురు ఋషులే కాకుండా మిగతా ఏడుగురు ఋషులు కూడా భూమి మీద తిరుగుతారు. తిరిగినప్పుడు మీరు వాళ్ళ దగ్గరికి వెళ్ళాలనుకుంటే మీరు ఏం చేస్తే వెళతారో అనుకున్నది మీరు నిర్ణయించుకోండి. మాష్టారు చెప్పలేదు మళ్ళీ మాకు ఇది అని అనకండి.

## దత్తాత్రేయస్వామి - భారతజాతి అంతరించి పోలేదు

రెండోది నేను చేపట్టే కార్యక్రమం ఏమిటీ అంటే సహ్యాద్రి పర్వతాలలో పిలిచేవాడులేక ఒక అనామకుడిగా ఎవరూ గుర్తించనటువంటి ఒక భిక్షగాడుగా దత్తాత్రేయస్వామి తిరుగుతున్నాడు. ఒక్కడు ఆయన్ని పట్టించుకునే నాథుడు లేడు. మీకే తెలుసుగదా ఓ మూడు సంవత్సరాల కిందట మీకెవరికైనా తెలుసా దత్తాత్రేయస్వామి ఎవరో అనామకుడుగా తిరుగుతోన్నటువంటి ఆ దత్తాత్రేయస్వామిని నేను కలుసుకున్నప్పుడు ఒక మాటే జెప్పాన్నేను. "భారత జాతి అంతరించి పోలేదు. భారతీయ ఆత్మమీద ఎన్ని విదేశీ ముసుగులున్నా, ఆ ముసుగులు ఎక్కువసేపు భారతజాతి యొక్క సొంత ఔన్నత్యాన్ని మర్చిపోనివ్వదు అనే నమ్మకం నాకుంది. నువ్వు ఎన్ని వేషాలు వేసుకున్నా, పిశాచంలాంటి వేషం వేసుకున్నా, ఉన్మత్తుడిలాంటి వేషం వేసుకున్నా బాలుడిలాంటి వేషం వేసుకున్నా నీ యొక్క జ్ఞానసాగరాన్ని భారతదేశపు యొక్క ఆత్మ గుర్తించగలదు".

## 18 ముఖ్యమైన సూత్రాలు - దత్తప్రదక్షిణలు

దాన్ని గుర్తించటానికి కావల్సిన కొన్ని సాధనలు ఉన్నాయి. కొన్ని మంత్రాలు ఉన్నాయి. కొన్ని తంత్రాలు ఉన్నాయి. మీకు ఆ 18 ముఖ్యమైనటువంటి సూత్రాలను ఆల్‌రెడీ నేను అందించేశాను నేను. అవి చాలు ఆ సహ్యాద్రి

పర్వతంలో తిరుగుతోన్నటువంటి ఆ దత్త ప్రభువుని మీ ఇంటి ముందు లాక్కొచ్చి కట్టి పడేసుకోటానికి. కర్మకాండ చేస్తే కాదు. భావనతో చేస్తే. మీ మనస్సుని, మీ వాక్కుని, మీ ఆచరణను కనక మీరు ఇచ్చేస్తే మీ ఇల్లు విడిచి ఎక్కడికి పోలేడాయన. నాది గ్యారంటి అది. ఆయన ఆ పని చేస్తే నాకు చెప్పండి నేను కేస్ పెడతాను ఆయన మీద. ఎప్పుడు, మీ మనస్సు, వాక్కును, ఆచరణను మీరు సమర్పిస్తే. నేను సమర్పించాను సార్, ఆయన మాకు ప్రమోషన్ ఇవ్వలేదు. మీరు సమర్పణ చేశాక ఆయన ప్రమోషన్ ఇచ్చాడో లేదో ఎవరు చెప్పాలి? ఆయన చెప్పాలి. మీకెందుకు? మీరు సమర్పణ చేసి చూడండి ఏమవుతుందో. దమ్ము ఉందా?

## ఎకౌంట్స్ ఎందుకివ్వలేకపోతున్నారు?

అలాంటి దమ్ము ఉన్నటువంటి వాళ్ళకి ఇదే ఏరియాలో వీలవుతే, మీరందరూ సహకరించ గలుగుతే, ఎంచేతంటే ట్రస్టు వాళ్ల డైరెక్ట్‌గా చెప్తున్నారు, "మీరు సహకరించటం లేదు". ఎలా? సహకరించట లేదు. నేను డబ్బులు అడగటం లేదు. చెప్పాన్నేను, కాయితం ముక్కలతోనే కడతానని ఇక్కడ. మీరు పిచ్చివాళ్ళు. డబ్బుతో మీరు దత్తాత్రేయుణ్ణి కొనాలని చూస్తే. ఎకౌంట్స్ మీరు కరెక్ట్‌గా ఇవ్వలేకపోతే ఆయనేం జేస్తాడు? ఎందుకు ఆయన్నంత అవస్థపెడతారు ఆయన్ని? ఒక ఎకౌంట్స్ ఇవ్వటం కరెక్టైమ్‌కి ఇవ్వలేకపోతున్నారు మీరు నాకర్థం గావటం లే. ఎక్కౌంట్స్ కరెక్ట్ టైమ్‌కి ఎందుకు ఇవ్వలేకపోతున్నారు అంటే నేను చాలా అనుమానించాల్సి వస్తాందది. ఖర్చు పెట్టారు మీరు, ఎకౌంట్స్ ఇవ్వటం లేదు. ఎందుకివ్వలేక పోతున్నారు? ఇవ్వకపోతే ఆయన ఆవేదన చెందుతూ ఉంటే నేను ఆయన్ను తిడుతున్నానని ఆయన అనుకుంటున్నాడు గదా. ఆయన్ను ఎందుకు తిడతాను, మీరు ఎకౌంట్స్ ఇవ్వకపోతే మీది తప్పు అది. డబ్బులు మీరు ఎంత ఖర్చు పెడుతున్నారో నాకనవసరం ఒక నయాపైసా డబ్బు ఖర్చుపెట్టకండి ఈ క్షణం నుంచి. నా కనవసరం అది. కాని దానికి కావల్సినటువంటి వాతావరణం ఇక్కడ నిర్మితం చెయ్యండి.

## మీకు లాభం కాని, నాకు లాభం కాదు

వాతావరణం నిర్మితం చెయ్యటానికి డబ్బు అఖ్ఖర్లె. ఏమీ డబ్బు అక్కర్లేదు. నేను చెప్పాను అసలు ఇక్కడ మీరు ఈ వంటకాలు అవీ ఏమీ పెట్టుకో అక్కర్లేదు. ఒక గ్లాసుడు మంచినీళ్ళు తాగుదాం మనం. మూడు రోజులపాటు ఇక్కడ కూర్చుందాం మనం. మంచినీళ్ళే తాగుదాం మనం. ఆ దత్త నామాన్ని, ఆ భగవంతుడు యొక్క నామాన్ని మూడు రోజులపాటు మంచినీళ్ళు తాగి చేయలేని దుస్థితిలో ఉన్నాము అని నేననుకోటం లేదు. చాలు. వాళ్ళొచ్చినా చాలు ఇక్కడ. ఆ దత్తాత్రేయుడు యొక్క శక్తిని ఇక్కడ మనం దింపేసుకుంటాం. మీరు ఎవరు వచ్చినా రాకపోయినా నేను ఒక్కణ్ణే ఎత్తుకుంటాను. దింపుకుంటాన్నేను. మీరు ఎవ్వరూ ఇక్కడ ఉండాల్సిన పన్లే. వస్తే అది మీకు లాభం కాని, నాకు లాభం కాదు. నాకు నష్టమే. అంచేత రెండో పని అది నేను చేయబోతున్నాన్నేను.

## 5 సంవత్సరాలలో మహత్తరమైన ధారగా గురు దత్తాత్రేయ పరంపర

రాబోయే 5 సంవత్సరాల లోపల అనేక దేవతా గుడులు ప్రపంచంలో ఉండవు. అనేక మతాలు ప్రపంచంలో ఉండవు. అనేక మతాలకి సంబంధించినటువంటి వాళ్ళు ఆ మతాన్ని వాళ్ళు మ్యూజియం మతంగానే చూస్తారు. ఆ మతానికి అనుయాయులుగా వాళ్ళు ఉండరు. వీళ్ళు అందరూ గూడా దత్తాత్రేయుని యొక్క శిష్యులు అని అనలేమేమో, భక్తులుగా మారుతారు రాబోయే 5 ఏళ్ళలో అలాంటి కేంద్రాన్ని నేను స్థాపించబోతున్నాను ఎక్కడ? నాకు తెలీదు. ఇక్కడ స్థాపిస్తే మీ అదృష్టం. ఇక్కడ స్థాపించకపోయినా స్థాపించేది నేనే అది. ఎక్కడ స్థాపిస్తాను, ఎక్కడ అనుకూలత ఉంటే అక్కడ స్థాపిస్తాను. ఇక్కడెక్కడా అనుకూలత లేకపోతే డైరెక్ట్‌గా వెళతాన్నేను నంది, నందనవనానికి. అక్కడ వాళ్ళ చెవులు మెలిపెట్టి మరీ అడిగేటటువంటి హక్కు నాకు ఉంది. అవకాశమూ నాకుంది. అది మీకు తెలీదు. కాని అక్కడ వాళ్ళగ్గూడా కొన్ని చిలిపి కోరికలు ఉంటూ ఉంటాయి. "నువ్వు అది చెయిగలవేమో చూస్తాను." చెయిగలననే అనుకుంటాను నేను ఇప్పటిగ్గూడా. నందనవనానికి వెళ్ళి వాళ్ళ సహాయము అడగాల్సినటువంటి దుస్థితి నాకు రాదనే అనుకుంటాను. కానీ నాకేం అహంకారం లేదు, ఒక వేళ నాకు ఎవరి సహాయం లభించకపోతే మీకంటే చాలా గొప్పవాళ్ళు వాళ్ళు.. వాళ్ళ సహాయం నాకు ఎప్పుడు అడుగుతే అప్పుడు లభిస్తుంది. ఆ సహాయం తీసుకుంటాను నేను. కాని ఆ దత్త పీఠాన్ని, గురుదత్తాత్రేయ పరంపరను తిరిగి భూమి మీదకి ఒక మహత్తరమైనటువంటి ధారగా 5 ఏళ్ళల్లో మీరు చూడబోతున్నారు.



## ఎవరి లోకంలో వాళ్ళుంటున్నారు

ఇక్కడవుతుందా మీ ఇష్టం. వసంత ఋషి పంచమి నాడు, శంకర జయంతి నాడు అది స్టార్ట్ చేద్దామని నా కోరికది. కుదర్లె. కానీ మీరు కంగారు పడకండది. తిట్టటానికి నేను చెప్పటంలే. మాయ. ప్రకృతిలో ఉన్నటువంటి ఆ అడ్డంకులు ఎంత ఘోరంగా ఉన్నాయో, మీలాంటి వాళ్ళు ఇంత మంది జేరినా గూడా దాన్ని లాగలేకపోతున్నారు. దానికి కారణం ఏంటి? ఎవరు వచ్చినా గూడా మీ గ్రూప్‌లో మీరు జీవిస్తున్నారు మీరు చూస్తున్నారో లేదో. అమలాపురం దగ్గర్నుంచి వచ్చిన వాళ్ళు వాళ్ళిద్దరే మాట్లాడుకుంటున్నారు. కొత్తవాళ్ళతో మాట్లాడుకోవాలి, కొత్తవాళ్ళతో స్నేహం చేసుకోవాలి, కొత్తవాళ్ళతో తరచూ మనం వెళ్ళాలి అనే భావన రావటంలే. ఎవరి లోకంలో వాళ్ళుంటున్నారు వాళ్ళు. నేనేం జేసేది? నేను వచ్చి కూర్చుని మిమ్మల్ని పరిచయం చెయ్యాలి, ఇది మీరు నేర్చుకోవాలి అని చెప్తే, చెప్పకపోయినా ఒకటే అది. అందుకని చెప్పన్నేను. వేళ్ళే రోజు చెప్తున్నాను మళ్ళీ అది చేస్తారేమో మీరు అని.

## త్రిముఖీ గాయత్రీ

మూడో పని నేను చెయ్యబోయేద, త్రిముఖీ గాయత్రీ నుంచొన్నటువంటి ప్రతిమ. నాకు తెలుసున్నంతవరకు అది ప్రపంచంలో ఎక్కడా లేదు. త్రిముఖీ గాయత్రీ అనేటటువంటి కాన్సెప్ట్ అవుతే ఉంది కానీ, గాయత్రీ మాతకి మూడు ముఖాలు అవుతే ఉంటాయి అని కాని దత్తాత్రేయస్వామి యొక్క శక్తికి గాయత్రీ శక్త, శక్తిని జోడింపబడటం అనేది, మరి దత్త మంత్రంలోనే ఉంది.

ఓం దత్తాత్రేయాయ విద్మహే
గాయత్రీశాయ ధీమహి
తన్నో గురు ప్రచోదయాత్

మంత్రం అవుతే ఉంది కాని ఆ మంత్రానికి ఒక అభినవ రూపకల్పన చెయిటానికి ప్రయత్నం చేశాన్నేను. ఆ త్రిముఖీ గాయత్రి యొక్క సాధన, ఆ త్రిముఖీ గాయత్రి యొక్క సాధనా విధానాన్ని కూడా ప్రపంచానికి అందించ వలసినటువంటి బాధ్యత నా మీదే ఉంది. నేనే మొదలెట్టాను కనుక. అదీ చేస్తాను ఈ 5 ఏళ్ళల్లో.

## త్వరలో విపరీతమైన మానవ సహాయం - మొదటి ఛాన్స్ మీకే

కానీ 5 ఏళ్ళలో నేను చేసేటువంటి ఈ పనికి ఖచ్చితంగా ఇంకో రెండు మూడేళ్ళు పోతే విపరీతమైనటువంటి మానవ సహాయం లభిస్తుంది. మీకు డౌట్ ఉందేమో కాని నాకు డౌట్ లేదు. కాని కొన్ని వందల జన్మల నుంచీ మీరు నాతో సహకరిస్తూ వచ్చారు. మీరే, మీ కుటుంబాలు. ఆ సహకరించినటువంటి వ్యక్తులకి మొదటి ఛాన్స్ ఇవ్వటం అనేది గురువు యొక్క బాధ్యత. మీకు తెలిసినా తెలియకపోయినా మొదటి ఛాన్స్ మీకే ఇవ్వబడింది. ఆ ఛాన్స్ మీరు ఉపయోగించుకుంటారా, ఉపయోగించుకోండి. అహంకారంతో నేను చెయిలేను అని వదిలేసుకుంటారా, మీ ఇష్టం. కాని మీరు వదిలేసుకున్నా. వదిలేసుకోకపోయినా నా పని నేను ఏకధాటిగా చేసుకుంటూ వెళ్ళటం అన్నది గత 20 యేళ్ళలో మీరు చూస్తూనే ఉన్నారు. మీరు ఎంత సహకరించారో, ఎన్ని కార్యక్రమాలు ఎన్ని రకాలుగా మనం చేద్దామనుకున్నామో, చెయిలేక పోయామో! కాని నా పని ఈ స్థితి వరకూ నేను ఆపలేదు గదా! చేసుకుంటూ వచ్చాను గదా! నా సన్నిహిత వర్గాలకు తెలుసు నేను ఎంత కష్టమైన పరిస్థితుల్లో, ఏదీ ఆపలేదు. ఏ కార్యక్రమాన్ని. మీరేమీ నాకు సహకరించ లేదు ఇంత వరకు. మీరు అడ్డుతగుల్తూనే ఉన్నారు. ఏదో పేరుతో, మీ అహంకారం పేరుతోనో, మీ ప్రేమ పేరుతోనో.

## ప్రపంచానికే దిశా నిర్దేశులవుతారా, లేదా. . . .

ఇప్పటికైనా నాకు అడ్డు తగలకుండా ప్రేమగా ఎలాగూ మీరు ఒక ట్రస్టుగా ఫార్మ్ అయి ఉన్నారు. ఆ ట్రస్టు పేరు మీద ఈ కార్యక్రమాలు చెయిపలసినటువంటి కర్మసంబంధమైనటువంటి బాధ్యత నా మీద ఉంది. ఓపెన్‌గానే చెప్తున్నాన్నేను. కార్మికమైనటువంటి బంధమే. కాని కర్మసంబంధంతో ఉన్నటువంటి బంధం చాలా తేలిగ్గా విరగ్గొట్టేసుకోవచ్చు. చాలా సింపుల్. మీకు తెలీదు అది ఎంత ఈజీయో. అది అంత ఈజీయే కనక నా వేపు నుంచి నేను ఏమీ అడుగు వేయటంలే. మీ మీదకి వచ్చింది పాపం . . . . అప్పుడు, అందుకే టేప్ చెయ్యమన్నాను నేను చాలా జాగ్రత్తగా. నా ఎవిడెన్సు నేను రక్షించుకోవాలి గదా! నువు చెప్పి ఉంటే అప్పుడు మేం ఏం చేసి ఉండే వాళ్ళమో, ఇవంతా మాకు చెప్పలేదు నువ్వు. చెప్పేసి ఉంటేనా? పదుల్తున్నాన్నేను. మీరు నాతో సహకరించి ముందుకి వచ్చి ప్రపంచానికే దిశానిర్దేశులవుతారా, లేదా. . . . వీళ్ళకు అవకాశం

## దివ్యక్షేత్రము

చెప్పాను నేను చాలా స్పష్టంగా. చాలా చాలా స్పష్టంగా చెప్పున్నాను నేను. గురుసాంప్రదాయం యొక్క పునర్ ఆవిర్భీకరణ. గురుశక్తికి, త్రిముఖీ గాయత్రికి మధ్య ఉన్నటువంటి సాధనా రహస్యాలు. హిమాలయాలలో ఉన్నటువంటి నం చనవనానికి, ప్రపంచంలో ఉన్నటువంటి కొన్ని క్షేత్రాలకి, కొన్ని దివ్యక్షేత్రాలకీ ఏవిధమైనటువంటి మాలిన్యమూ లేనటువంటి స్థితిలో ఉన్నటువంటి ఇది కూడా ఒక దివ్య క్షేత్రముగా మీరందరూ సహకరిస్తే మారుతుంది. కాని దివ్యక్షేత్రంగా మారినవన్నీ గూడా మొదట అరణ్యాలే. ఒక ఋషి ఎవడో ఉండేవాడు. వాడు కాలక్రమేణా, పుట్టపర్తినే తీసుకోండి మీరు. ఏం ఉండేది ముందు పుట్టపర్తిలో? నాలుగు ఇళ్ళు ఉండేవి. సత్యసాయి ఉండేవాడు. ఇప్పుడు? మాలపల్లి షిరిడీ. ఇప్పుడు? దక్షిణేశ్వరం ఒకప్పుడు? ఇప్పుడు? అంచేత ఇది మారనిస్తారా ఆ స్థితికి? మీ చేతులు మీద ఉంది. నేను ముందే చెప్పున్నాను.

## ప్రేమతో లభించే నిజమైన అనామకుడు

మీరు ఇలాంటి గురువుని ఎప్పుడూ మీ అనుభవంలోకి వచ్చుందరు. వీడు గురువూ కాదు, శిష్యుడూ కాదు, స్నేహితుడూ కాదు, సన్నిహితుడూ కాదు. వీడు ఎవడో? నిజం చెప్పాలంటే నిజమైన అనామకుడు. మీరు నాకేం పేరు పెట్టలేరు. కానీ మీ ఆప్యాయత పేరు పెట్టుకోనిస్తుంది. ఆ ఆప్యాయత పోగొట్టుకోకండి. మీరు ఏ దృష్టితో నన్ను ప్రేమించినా అదే రివర్స్‌గేర్‌లో ఆపోజిట్‌గా అంత ప్రేమా నా నుంచి మీరు పొందగలరు. దానికి ఎప్పుడు మీరు ఈ కార్యక్రమాలు చేస్తేనే మీకీ ప్రేమ వస్తుంది అని మాత్రం భ్రమలో ఉండకండి. మీరు మీ ఇళ్ళల్లో, మీరు ఏమీ పని చేసుకో అక్కర్లేదు. కేవలమూ పూర్తి విశ్వాసముతో మానసికంగా నన్ను ప్రేమించగలుగుతే మీ ఇళ్ళల్లో క్కూడా నేను లభిస్తాను. దానికోసం మీరు కాకివాయికీ రావక్కర్లేదు. ఈ కార్యక్రమాలు అవీ చేపట్టక్కర్లే.

## మూడు కార్యక్రమాలు

కానీ ఏ మూడు కార్యక్రమాలు నేను చేపట్టదల్చుకున్నానో నేను చాలా స్పష్టంగా చెప్పాను. వాటిని చేసి తీరుతాను. చెప్పానుగదా మొట్టమొదటిది.

: నవనాథ పీఠము, ముగ్గురు గురువులు, వీటి ద్వారా సప్త ఋషుల యొక్క ఆవిర్భావము.

: దత్తసాంప్రదాయం యొక్క సాధనాత్మకమైనటువంటి ఆవిర్భావము. ఇంత వరకు దత్త సాంప్రదాయం వస్తోనే ఉంది ప్రపంచంలో. షిర్డీసాయిబాబా, అక్కల్‌కోట్ మహరాజ్, సత్యసాయిబాబా, గణపతి సచ్చిదానంద స్వామి వాళ్ళందరూ గూడా దత్త సాంప్రదాయం వ్యక్తులే. కాని దత్త సాంప్రదాయాన్ని ఒక సాధనా విధానంగా, ఏ వ్యక్తి అయినా కూడా ఆ దత్తుడ్ని తన వాడిగా చేసుకునేటటువంటి విధానం డెవలప్ చేయటం.

**: ఆ దత్తుడికి ఆధారమైనటువంటి త్రిముఖీ గాయత్రి యొక్క శక్తిని మళ్ళీ తిరిగి కలపటం. ఇది మెయిన్.**

## డబ్బు ఉంటేనే పని చెయ్యండి

ఇవి మెయిన్ కాకుండా అనేకమైనవి చాలా ఉన్నాయి. ఉదాహరణకి వేదాలు ఒకటి ఉన్నాయి. సూర్యకిరణ విజ్ఞానం ఒకటి ఉంది. ఎన్నని చెప్పేది నేను? చాలా ఉన్నాయి. కాని ఇందులో మీరు ఎంత వరకూ సహకరిస్తారు, ఏ విధంగా సహకరిస్తారూ, పడుకోకండి నేను అలా వెళ్ళిం తరువాత కొంచెం ఆలోచించుకోండి. మధించుకోండి దాన్ని. చర్చించుకోండి. ఓ అయిదు నిమిషాల తర్వాత ఇంకా ఎవరైనా సాధనాత్మకంగా గురువుకి సమర్పణ చేసుకోవాలి అనేభావన ఉన్నవాళ్ళు ఎవరైనా ఉంటే నా దగ్గరికి వచ్చేయండి. 20 నిమిషాల తర్వాత, 5 నిమిషాల తర్వాత కాదు. ట్రస్టు వాళ్ళకి నేను చెప్పేది ఏంటీ అంటే ధనమూలముగా మీరు ఇబ్బంది పడకండి. అప్పులపాలు కాకండి. డబ్బు లేకపోతే డబ్బు ఎక్కడి వరకూ వచ్చినదో అక్కడి వరకే పని చెయ్యండి. రేపు డబ్బు రాబోతోంది అని పని చెయ్యకండి. డబ్బు లేదు ఆపేస్తాం. ఏంటిట పూర్తి కానటువంటి బిల్డింగ్స్ చాలా ఉన్నాయి గవర్నమెంటు వాళ్ళవి. దాంట్లో ఇదొకటి. శంకుస్థాపన చేసేసాం కనక కొంపలేం అంటుకుపోదు. డబ్బు ఉంటేనే పనిచెయ్యండి. రశీదులు వస్తేనే పని చెయినివ్వండి. రశీదులు రాకపోతే పని చెయ్యకండి. ఎంత డబ్బు ఉన్నదో డబ్బు బట్టే పని చెయ్యండి అని తిరిగి తిరిగి చెప్పున్నాను, ఓపెన్‌గా చెప్పున్నాను, మైక్ ద్వారా చెప్పున్నాను. అంత కంటే ఏం జేస్తాను?



## 1000 మందిని పట్టుకోండి

మీకు డబ్బు ఎక్కడ్నుంచి వస్తుంది? ఓ విధానం చెప్పాను నేను. కొంచెం మీరు కష్టపడగలుగుతే మన పరివార్ వాళ్ళల్లోనే 1000 మందిని పట్టుకోండి. 1000 మంది మన పరివారంలో లేరు అనుకునేటటువంటి మాట నాకు చెప్పకండి ...న్నారు. ఏం చేసినా చెప్పటం, ఏం జరిగిందో చెప్పాలిగదా. దాన్ని చేసుకుంటే ఇంక మీకు ఇబ్బంది ఎక్కడొస్తుంది. ఇబ్బంది రాదు కదా!

## ప్రేమ హృదయం ఉంటే ఏడుగురు ఋషులూ ఇక్కడే కాపురం ఉంటారు

ఇంక అది ఇబ్బంది రానప్పుడు ఎందుకు మీకు గొడవ? హాయిగా చెయ్యండి. ఈ 5 యేళ్ళల్లో ఆ గురువుల్ని మనం ...ందకి దింపుకుని ఈ క్షేత్రంలోనే వాళ్ళకి వసతి కల్పించగలమేమో! మీ మనస్సుల్లో పరిపూర్ణమైనటువంటి ప్రేమ ఉంటే, ...మనస్సుల్లో పరిపూర్ణమైనటువంటి అనురాగం ఉంటే ఆ గురువులందరూ ఈ ఏరియాలోనే కాపురం ఉండేటట్టు చేసే ...ధ్యతనాది. కానీ మీలో ప్రేమను నేను నింపలేను. మీరు మార్చుకోవాలి మీ అలవాట్లను. మీ అలవాట్లు మీరు మార్చుకుని ...రందరూ కూడా ప్రేమ హృదయులు అనే పాటపాడకుండా, మిమ్మల్ని చూసి ఆ పాట ఇతరుల నోట్లోంచి వస్తే, ప్రేమ ...హృదయం అంటే ఇలా ఉంటుందా అని ఉంటే, ఆ ఏడుగురు ఋషులూ ఇక్కడే కాపురం ఉంటారు అన్నది గ్యారంటీ ...ది. వాళ్ళు ఏడుగురు ఒకేచోట ఉండటం అలవాటు వాళ్ళకి. సప్తఋషుల్ని మీరు చూస్తూ ఉంటారుగదా! వాళ్ళ అలవాటు అది. దానికి తగినటువంటి వాతావరణం ఎవరైనా క్రియేట్ చెయిగలుగుతే దిగుతారు వాళ్ళు..

## ...జూన్ 4, 1998

కాని మనకి ఎలా ఆశ ఉంటుందో మన కంటే శక్తివంతులకి కూడా ఆ సప్తఋషులు వాళ్ళ దగ్గరే ఉండాలని ...శ ఉంటుంది. మనం ఎవరితో పోటీ పడుతున్నామో చూడండి. ఈ విషయంలో నేను వాళ్ళతో పోటీ పడ్డా. నందనవనంలో ...న్నటువంటి మహాత్ములతో పోటీ పడ్డాన్నేను వాళ్ళతో. వాళ్ళు ఒక ఛాన్స్ ఇచ్చారు వాళ్ళు. జూన్ 4న 1998 లోపల నువ్వు ...సుకోగలుగుతే స్థలాన్ని. మేం అడ్డురాము. 98 లోపల నువ్వు స్థలాన్ని చూపించుకోలేకపోతే నువ్వో నేనో తేల్చుకుందాం ...న్నారు వాళ్ళు. చాలాసార్లు చెప్పుంటాను నేను మనకు దగ్గరగా ఉన్నటువంటి వాళ్ళతో ఈ డేట్, జూన్ 4న 1998. ఒక ...సంవత్సరం ఉంది (ఇంకా 7 నెలలు మాత్రమే)

## ...కివాయి ఇంటర్‌నేషనల్ సెంటర్

కావల్సినంత స్థలం ఉంది. వ్యక్తులం ఉన్నాం. ప్రేమని మీరు అభివృద్ధి చేసుకో. ఋషులకి డబ్బు అక్కర్లే. మీరేం ...భరాపడకండి. పాలరాతి భవనాలు నిర్మిస్తే వాళ్ళు తెల్లబోయి చూస్తారు వాళ్ళు. అలాంటి పర్ణకుటీరం ఉంటే అది గూడా ...ళ్ళకి చాలా Costly పర్ణకుటీరమే. ఉండలేరు వాళ్ళందులో. ఇంకా సింపుల్‌గా ఉండాలి వాళ్ళకి. అంచేత వాళ్ళకి మీ ...మలే కావాలి. ఆ ఏడుగుర్ని ఇక్కడ దింపుతామూ అనే ఉద్దేశ్యంతోనే నేను ఆ రోజు చెప్పాను నేను. కాకువాయి ...టర్‌నేషనల్ సెంటర్ అవుతుందీ అని.

## ...స్టు మీద ఎక్కువ బాధ్యత

కానీ ఆ ఇంటర్నేషనల్ సెంటర్ చేసేటటువంటి బాధ్యత ట్రస్టు వాళ్ళ మీద చాలా ఎక్కువ ఉంటుంది. వాళ్ళల్లో ...ళ్ళకే అవగాహన లేకపోతే వాళ్ళల్లో వాళ్ళకే ప్రేమలేకపోతే వాళ్ళల్లో వాళ్ళే కలిసి ఉండలేకపోతే వాళ్ళ ద్వారా ...స్తోన్నటువంటి సంస్థలు కలిసి ఉంటాయి అని నేను అనుకోను. కానీ ఎప్పుడైనా, ఎక్కడైనా బిగినింగ్ అంటూ ఉండాలి ...క మనం ఎంత పెద్ద కార్యక్రమం మొదలెట్టామో మీకు అవగాహన లేదేమో, నేను గూడా నాకు తెలుసున్నంత వరకూ ...త స్పష్టంగా కార్యక్రమ వివరణ నేను ఎవరికి ఇవ్వలేదు. కానీ ఇవాళ ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందీ అంటే కనీసం ...ర్యక్రమం యొక్క విశాలత్వం తెలిసి అయినా మీరు కొన్ని పనులు చెయ్యకుండా ఉంటారేమో అని. ఇది వరకు చెయని ...పనులు చేస్తారేమో అని ఆశిస్తూ, ఆ గురువులు మీకు సద్బుద్ధి ఇచ్చుగాక అని ప్రార్థన చేస్తా.. .

స్వస్తి

జై మహాకాల్ జైజై మహాకాల్



దత్తాత్రేయస్వామి



త్రిముఖీ గాయత్రీమాత

**Printed Book Packet**

To

Printed & Published by Editor, P. Sita Ramudu
Swarna Yugam, Gayatri Building Constructions,
Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. 534 202.

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుట- 1997



వెల
రూ. 10/-



## విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీరామకృష్ణ సందేశం | | 1 |
| 2. | శాస్త్రాలను అధ్యయనం చేసే విధానము (గురుచరిత్ర) | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 2 |
| 3. | సూర్య, చంద్ర, అగ్నివిద్య - సంక్షిప్త పరిచయము | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 10 |
| 4. | ఋషుల కార్యప్రణాళికకు మీడియమ్స్‌గా మారండి | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 11 |
| 5. | విజయదశమి సందేశము | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 17 |
| 6 | యజ్ఞవిద్య - మేధాయజ్ఞములు | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 24 |



**స్వర్ణయుగము చందా**

6 నెలలు - 60-00

సంవత్సరము - 120-00

(పోస్టు ఖర్చులతో కలిపి)

ఎమ్.ఒ. లేదా డి.డి. ద్వారా

**పి. సీతారాముడు**, ఎడిటర్, స్వర్ణయుగము,

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ నటరాజ్ థియేటర్ వద్ద,

**భీమవరం** - 534 202 ప॥గో॥జిల్లా.






*గురుసత్తా ప్రణాళికకు ప్రాణాలను సైతం ధారపోయగలిగే సాహసవంతులకు,*

*నమస్కారములు*

శ్రీరామకృష్ణ సందేశము శీర్షికలో ప్రతీ నెలా యిస్తున్న మాష్టారి గైడెన్స్ ఈసారి అందుబాటులో లేకపోవటంతో మనంతట మనమే గురుసత్తా ప్రణాళికకు అనుగుణ్యంగా ఉండే కార్యక్రమాలను చేపట్టగలమేమో ఆలోచిద్దాం.

సృష్టి పరిణామక్రమంలో ఖనిజస్థితి నుండి వృక్షములు, జంతువుల స్థితులను దాటుకుంటూ మానవజాతి ఈనాటి ఈ అత్యంత కీలకమైన స్థితికి చేరుకోవటానికి కొన్ని కోట్ల సంవత్సరాలు గడిచాయి. మానవజాతి తన జంతు సంస్కారాలను వదిలించుకొని దేవమానవులుగా రూపొందబోయే అతికీలకమైన కాలంలోని ఆఖరి క్షణాలలో మనము ఉండటమే కాకుండా మన అదృష్టవశాన గురుసత్తా యొక్క మార్గదర్శనం కూడ మనకు లభించింది. మన భాగ్యవశాన తూర్పున ఉదయిస్తున్న నూతన యుగము యొక్క ప్రకాశాన్ని మనము దర్శింపగలుగుతున్నాము. గురుసత్తా అనుగ్రహంతో ఈ పరిణామక్రమంలో కీలకపాత్రను పోషిస్తున్న కర్మభూమిలో మనము పుట్టాము. పుట్టటమే కాకుండా గురుసత్తా చేతిలో వజ్రాయుధంగా మారాలనే తీవ్రమైన సంకల్పమూ మనకు ఉంది. తీవ్రమైన సంకల్పమే కాకుండా గురుసత్తా కార్యప్రణాళికకు ప్రాణమైనా యిచ్చివేస్తాను అనే సమర్పణా భావము మనకు ఉంది.

ఇన్ని దేవ దుర్లభమైన లక్షణాలను కలిగిఉన్న మనము ఆచరణలో వాటిని మనము పూర్తిగా ఉపయోగించుకోగలుగుతున్నామా అనేది మన ముందు ఉన్న ప్రశ్న. ఎప్పుడైతే మనకు గల ఆర్తి, సంకల్పము, ఆలోచనలను కార్యరూపంలోకి తేవటానికి తీవ్రమైన కృషిచేస్తామో తక్షణమే పుడమిపై స్వర్గావతరణ జరిపించటానికి గురుసత్తా సిద్ధముగా ఉన్నది. మన ద్వారా కాకపోతే వేరేవారి ద్వారా ఆ పని గురుసత్తా చేయించుకుంటుంది అనేది వేరే విషయం. ఈ మహా కార్యములో పాలుపంచుకోవటం ద్వారా మన జీవితాలను ధన్యము చేసుకోగలమా అనేదే మనకు సంబంధించినది.

ఇప్పటికే మనము ఈ మహాయజ్ఞములో చాలా చురుకుగా పాల్గొంటున్నప్పటికి గురుసత్తా మనకు అందజేస్తున్న అనుగ్రహానికి మన భాగస్వామ్యము అనుగుణంగా లేదన్నది నిర్వివాదము.ఇప్పటి నుండైనా మన సర్వశక్తులను కేంద్రీకరించి ఈ మహాభారత యుద్ధంలో పాల్గొందాం. మన ఇంద్రియాల శక్తిని, మానసిక శక్తిని, స్నేహితుల, బంధువుల, పరిచయస్థుల, అభిమానుల అందరి సహాయ సహకారాలను సమీకరించుకుంటూ గురుసత్తా ఆశయాలకై పాటుపడదాం.

గురుసత్తా ప్రణాళికలో పాలుపంచుకోవటానకి మనకు అడ్డువచ్చే కామ క్రోదాదులు, అలసత్వము, అహంకారము, ప్రేమరాహిత్యము మొదలైనవాటిని పోగొట్టుకోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తూ, మనకు గల ఆవేదన, ఆర్తి, సంకల్పాలను కార్యరూపంలో పెట్టటానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను యిమ్మని గురుచరణాలను కోరుకుంటూ ముందుకు కదులుదాం.

జై మహాకాల్ | జై జై మహాకాల్

# గురుచరిత్ర

## శాస్త్రాలను అధ్యయనం చేసే విధానము

(మన గురువులు, ఋషులు, మహాత్ములు అందిస్తున్న అనేక శాస్త్రాలను, గ్రంథాలను, చరిత్రలను మనం సరియైన విధంగా ఉపయోగించుకోలేకపోతున్నామేమో! భారతీయ ఆధ్యాత్మికత మొత్తము వైజ్ఞానికము అని మనము భావిస్తున్నప్పుడు ఈ ఆధ్యాత్మిక సాహిత్యాన్ని కూడ మనం వైజ్ఞానిక దృష్టికోణంలోనే అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఒక శాస్త్రవేత్త తనకు కావలసిన ఇన్ఫర్మేషన్ కోసం రిఫరెన్సు బుక్స్‌లో వెదుకుతూ అనేక దృష్టికోణాలలో ఏవిధంగా అధ్యయనం చేస్తాడో మనము కూడ మన పారాయణలను అదేవిధంగా చేస్తూ వాటి అంతరార్థాలను తెలుసుకోవటానికి ప్రయత్నం చేయాలి. మనము చదువుతున్న విషయాన్ని అప్పటికే మనకు తెలిసిఉన్న వివిధ ప్రామాణిక గ్రంథాలలోని విషయాలతో సమన్వయపరచుకుంటూ, మన ఆలోచనా విధానాన్ని, జీవన విధానాన్ని అవి ఏవిధంగా మార్చుకోమని నిర్దేశిస్తున్నాయో గుర్తిస్తూ సమాజము యొక్క ప్రగతికి ఈ శాస్త్రాలు అందజేసే జ్ఞానాన్ని మనం అర్థం చేసుకోగలిగితే భారతీయ వైజ్ఞానికులైన మన ఋషులు మరియు నవీన శాస్త్రవేత్తలవలె మనము కూడా లోకకళ్యాణ కార్యాలలో ప్రముఖపాత్రను వహించగలుగుతాము. 1997 జనవరి నెలలో సుకృతావిల్లాలో (మాష్టారు నివాసం) మాష్టారు తెలియజేసిన గురుచరిత్ర అధ్యయన విధానము శాస్త్రాలను మనము ఏవిధంగా అధ్యయనం చేయాలో తెలుసుకోవటానికి సహకరిస్తుంది. వరిష్ఠ కార్యకర్త శ్రీమతి ఎమ్. సీతామహలక్ష్మి గారు (ఒంగోలు) ఈ ఆర్టికల్‌ను సేకరించి మనకు అందజేశారు.)

### 1. అధ్యాయం

నామధారకుడు అనే శిష్యుడు గురువును వెతుకుతూ బయలుదేరాడు. ఇక్కడ మనందరం గురువు సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు, సర్వవ్యాపకుడు అని నోటితో అంటున్నాము. నమ్మకం లేదు. అలాగే నామధారకుడు కూడా. అతనికి తెలీదు. అతని స్థాయిలో అనుభవాలు ఉన్నాయి తప్ప, గురువు స్థాయిలో అతనికి అనుభవం లేదు. తన కష్టాలకి బాధపడుతూ, గురు దర్శనం అవ్వలేదని, అందరూ అదీ . . . ఇదీ జరిగాయని అంటారు. మరి ఏ లాభం నేను పొందలేదే అని అనుకుంటూ, గురువు ఫలానా చోట ఉన్నాడని చెపితే వెతుకుతూ బయలుదేరాడు. దారిలో అలసి ఓ చెట్టు క్రింద పడుకుంటాడు. గురువు వచ్చి ఆశీర్వదించి, స్పర్శ ఇచ్చినట్టు కలవస్తుంది. నిద్ర లేచిన తర్వాత కూడా ఆ స్పర్శానుభూతి అలానే ఉంటుంది. నిద్ర లేచిన తర్వాత మళ్ళీ మామూలే. కలలో వస్తే ఏం లాభం ఉంది? అప్పుడు గురువులాంటివాతె ఎదురవుతాడు. అతను - సిద్ధపురుషుడు.

### 2. అధ్యాయం

దీనిలో గురువు స్వయంగా రాడు. అసలు గురువు స్వయంగా రావాలని అనుకోవటం అన్యాయం. అందుకని ఓ పోస్ట్‌మేన్‌ని పంపిస్తాడు. అతను - అవి చేసుకోండి, ఇవి చేసుకోండి అని చెపుతాడు. వెంటనే అవి చేయటం వలన నాకు ఏం లాభం అనే డౌట్ వస్తుంది. అలానే నామధారకుడు ప్రశ్నిస్తాడు -నాకు ఏం జరిగిందని (అంటే కష్టం తీరలేదని). నా కష్టం ఎందుకు తీరలేదు అని అడుగుతాడు సిద్ధపురుషుడుని. దానికి జవాబుగా సిద్ధపురుషుడు నీకు నమ్మకం లేదు అంటాడు.

అప్పుడు నామధారకుడు అన్యాయం ఇది అంటాడు.అప్పుడు సిద్ధపురుషుడు గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వసమర్థుడు అన్న నమ్మకాన్ని ఉంచుకో అది ముఖ్యం . అంతేకాని నీకు ఏం జరిగిందని మేం అడగటం లేదు. నువ్వు అనుకున్నట్టు పరిస్థితులు మారాయా లేదా అన్నది కాదు, నువ్వు నిజంగా గురువు సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు, సర్వవ్యాపకుడు అని నమ్ముతున్నావా? లేదా? అది ముఖ్యం. నువ్వు గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, పర్వసమర్థుడు అని అన్నప్పుడు పరిస్థితులు మారలేదంటే అర్థం ఏంటి? అవి నీకు మంచివని. కాని ఎందుకు మంచివి? ఎలా మంచివి?

ఉదా : కృష్ణుడు - దుర్యోధనుడుని సింహాసనం మీద కూర్చోబెట్టాడు. ఇంకోపక్క పాండవులని అడుక్కుతినమన్నాడు. ఏకచక్రపురంలో బకాసురిడుతో, తిండిలేకపోయినా యుద్ధం చెయ్యమన్నాడు. పాండవుల మీదికి దుర్వాసుడుని పంపుతాడు దుర్యోధనుడు. వాళ్ళ అవస్థలు మీకు తెలుసుకదా! ఇట్లా ఎన్ని రోజులు జరిగింది? 13 సం॥లు. మరి తర్వాత



ఏమయ్యింది? అస్త్రశస్త్రాలు లభించాయి. మరి దుర్యోధనుడు వాళ్ళు తాగితందనా లాడారు. మనం అది (సుఖం) అడుగుతున్నాం. ఆ స్థితి ఇవ్వడు.

హంసతూలికా తల్పం మీద నాకు ఇంకోళ్ళు కాళ్ళు పిసకాలి అని అడుగుతాం. ఇవ్వడు. సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు అయిన తండ్రి ఏం కోరుకుంటాడు? తన కొడుకు కూడా సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు అవ్వాలని. అదే గురువు - శిష్యుని నుంచి కోరేది. సర్వజ్ఞుడు అవ్వాలని కోరుకుంటున్నప్పుడు ఈ అన్ని కష్టాలలోను ఆ సర్వజ్ఞత్వం గుర్తుంచుకోగలిగితే కదా! అది నువ్వు అర్థం చేసుకో నామధారకా అంటాడు సిద్ధపురుషుడు.

నీకు నమ్మకం లేదని నేను అనటం లేదు. ఉంటే ఈ విషయాన్ని గుర్తుంచుకో. ఆయన పరిస్థితులు మార్చలేదంటే మార్చలేక కాదు, చేతకాక కాదు. అది మీకు మంచిదని. నాకంటే ఎక్కువ తెలుసా గురువుకి? ఇంతవరకు ఏ గురువు దీనికి సమాధానం ఇవ్వలేదు. గురువుకి ఖచ్చితంగా మనందరి కంటే, మనల్ని ఏ పరిస్థితులలో ఉంచాలో తెలుసు కనుక, ఇలానే జీవిస్తూ ఉందాం, ఆ నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా.

### 3.అధ్యాయము

కష్టాలు ఎందుకు వచ్చాయని నిరంతరం మనందరికి ఒక ప్రశ్న. ఉదా : సైంటిస్ట్ కష్టపడి, Problems face చేసి ఒకటి కనిపెట్టాడు. ఏమయ్యింది అప్పుడు? మళ్ళా ఆ Problem ఇంకోడికి రాకుండా, ఫలితం మాత్రం ఇచ్చాడు. వచ్చినా ఆ బాధకు తగిన పరిష్కారం లభిస్తుంది.



అంబరీషుడు - హ్రీం రవయే నమః - ఆకాశతత్వం - అంబరం మిత్రత్వం. ఈ అంబరీషుడు దగ్గరికి, ద్వాదశపారణ ముగిసింది. ఇంక ఆహారం తీసుకుందాం అనుకుంటూండగా దుర్వాసుడు వచ్చాడు. ఏకాదశి వ్రతం పూర్తయి ద్వాదశి ఘడియలు ప్రవేశించబోతున్నాయి, అప్పుడు వచ్చాడు మహానుభావుడు. అతిథిని ఆహ్వానించాడు అంబరీషుడు. నేను స్నానం చేసి వస్తాను (ఆహారం తీసుకోకు అని చెప్పి వెళ్ళాడు). ద్వాదశి ఘడియలు దాటిపోతున్నాయి. ఆహారం తీసుకోవచ్చా? కూడదా? సరే ఏదయితే అది అవుతుందిలే అని గుక్కెడు నీళ్ళు త్రాగుతాడు, వ్రతభంగం కాకుండా. ఆ నీళ్ళు గొంతు దాటక ముందే దుర్వాసుడు వస్తాడు. శపిస్తాడు. అంబరీషుడు లాంటి మహాభక్తుడికి కష్టాలు ఏంటి? శాపం ఇవ్వటం ఏంటి? ఏమయ్యిందో ఆ శాపం వల్ల? సుఖంగా ఉండటం మంచిదా? కష్టం మంచిదా? అన్నది నిర్ణయించుకోగలుతాం మనం.

దుర్వాసుడు లాంటి వ్యక్తి శపిస్తే తిరుగులేదు. నువ్వు 10 జన్మలు ఎత్తు అని శపిస్తాడు అంబరీషుడుని. క్షమించమంటాడు అంబరీషుడు. క్షమించనంటాడు గురువు. అంబరీషుడు చేసిన తప్పు ఏంటంటే గురువు ఒక మాట అన్నాక గురువు మీద విశ్వాసం ఉంచి నోరు మూసుకుని మాట్లాడకూడదు. కాలం ఆగిపోయి ఉండేది, దుర్వాసుడు

వచ్చే వరకు. వ్రతభంగం చెయ్యను ఆహారం తీసుకోను అని అనుకొని ఉంటే వ్రతం జరిగేది. కాని అంబరీషుడు నేనేదో వ్రతం చేస్తున్నాను, ఆహారం తీసుకోకపోతే వ్రతభంగం అవుతుందని అహంకరించాడు. వచ్చింది దుర్వాసుడు లాంటి గురువు. అయినా తప్పు చేశాడు. దుర్వాసుడు లాంటి వ్యక్తి వచ్చి నేను వచ్చే వరకు ఆహారం తీసుకోకు అని చెపితే, తీసుకోకుండా ఉంటే ఏమయ్యేదో? ఆగితే ఏం పోయింది? అంబరీషుడుకి నమ్మకం లేదు.

ఆ నమ్మకం నిరంతరం ఉండాలి. అది అర్థం చేసుకోవాలి. అహంకారం కుట్టింది అతనిని. కాస్త తలనొప్పి వస్తే అప్పుడు గుర్తుకు వస్తాడు గురువు. అహంకారం ఎక్కడ ఉంటే అక్కడ బాధుతారు గురువులు.

అంబరీషుడుకి కాదు శాపం. భక్తుడుకి, గురువుకి పడింది. నేను శాపం ఇచ్చాను పో అంటాడు గురువు. అంబరీషుడు విష్ణువుని స్మరించాడు. బాబోయ్ నా భక్తుడికి శాపం ఇస్తే ఎట్లా ని విష్ణువు వచ్చాడు. నేను అనుభవిస్తాను వాటిని అంటాడు. గురువు నేను శాపం వెనక్కి తీసుకోను అంటాడు. గురువు వాక్కు అలాంటిది. అలాంటి గురువు అనుగ్రహం పొంది మీరు ఇక్కడికి వచ్చారు. ఆ గురుసత్తా అట్లాంటిది. దాన్ని మీరు పొందారు. కాని దానిని మర్చిపోయాం. దానిని గుర్తుంచుకోవటానికి ఇది. ఆ శాపం వల్ల ఏమయ్యింది? అంబరీషుడు మీదియంగా, మానవజాతికి నిరంతరం ప్రతి యుగంలోనూ 10 అవతారాలు లభించాయి. మనం ఎప్పుడెప్పుడు దారి తప్పినా, గురువు మనలని దారిలో పెడతాడు.

గురువు యొక్క సమగ్రత్వాన్ని చెప్పుకోవటానికి కూడా ఇది చెప్పుకోవచ్చు. విష్ణువుని కూడా 10 జన్మలు ఎత్తు అని శపించే సత్తా ఉంది గురువుకి. విష్ణువు 10 అవతారాలు ఎత్తాడు. అలాంటి వ్యక్తి దుర్వాసుడు. మరి ఎందుకు శపించాడు? అలాంటి గురువు కష్టాలు తీర్చలేడా అది గుర్తుంచుకోండి మీరు. ఎక్కడ నుంచి ఎక్కడికి లింక్ పెట్టాడో తెలీదు మనకి. గురువు మీద నమ్మకాన్ని పోగొట్టుకోకండి.

## 4. అధ్యాయం

**గురువు అనుగ్రహాన్ని పొందటం ఎలా?**

దీనికి 24 శక్తులను ఉపయోగించటం నేర్చుకోవాలి. అవి 5 జ్ఞానేంద్రియములు, 5 కర్మేంద్రియములు. వీటిని సమన్వయం చేసే 5 ప్రాణాలు. వీటిని కొలిచేవి తన్మాత్రలు.

5 జ్ఞానేంద్రియాలు + 5 కర్మేంద్రియాలు + 5 ప్రాణాలు + 5 తన్మాత్రలు =20 ఈ 20ని ఉపయోగించుకునే + మనస్సు+ బుద్ధి + చిత్తం + అహంకారం = 24.

ఈ 24ని ఎలా ప్రోదిచేసుకోవాలో తెలియాలి. దీనికే 4 రకాల శ్వాసలు చెప్పాను. అవి 1. ఇడ 2. పింగళ 3. ఇడ - పింగళ 4. సుషుమ్న.

నామధారకుడు గురువుని వెతుక్కుంటూ వచ్చాడు. స్వప్న దర్శనం అయ్యింది. భౌతిక జగత్తులో గురువు మీకు లభ్యము కాదు.

ఉదా : ఇంగ్లీష్ చెప్పేది శరీరధారి కాదు. అతని మనస్సులోని జ్ఞానం మన మనస్సులోకి ప్రవేశపెడతాడు అంతే. గురువు సూక్ష్మశరీరధారి, అతను కనిపించేంత వరకు స్థూల శరీరధారి చెప్పిన మార్గంలో నడుస్తూ ఉంటాం. ఎందుచేత గురువు వచ్చి చెప్పలేడు. చెప్పటం మొదలుపెడితే వాడే నడిపిస్తాడు. మనం చేసేది ఏం లేదు. స్థూల జగత్తులో గురువుని వెతుక్కోకండి. స్థూల జగత్తులోని వ్యక్తిని గైడ్‌గా భావించండి. మీ గురువు మీకు సూక్ష్మ శరీరంతో దర్శనం ఇస్తాడు. గురువు అనుగ్రహం మీకు లభించింది. ప్రూవ్ ఏంటంటే మీరు ఈ మాటలు వింటున్నారు. ఇది వరకు ఈ సంగతి మీకు తెలీదు. గురువుని వెతుకుతూ కదలాలి మీరు. గురువే వెతుక్కుంటూ వస్తాడులే . . . . అనుకోకూడదు. నామధారకుడు గురువుని వెతుకుతూ బయలుదేరాడు. అప్పుడు గురువు స్వప్న దర్శనం ఇచ్చాడు. ఇన్ని కష్టాలు నాకెందుకు? గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు కదా అంటాడు.

నువ్వు మారు. నమ్మకం ఉంచుకో గురువు మీద. గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడుయే. ఏ క్షణంలో అయినా పరిస్థితులను మార్చి వెయ్యగలడు. ఆ నమ్మకాన్ని అలాగే ఉంచుకో. నీ అన్వేషణని నువ్వు కొనసాగిస్తూ ఉండు.



గురువు ఎంత సమర్థుడు అంటే దేముడికి కూడా శాపం ఇవ్వగలడు. శాపం ఇస్తే ఆయన ఇప్పటికీ అవతారాలు ఎత్తుతూనే ఉన్నాడు. దూర్వాసుడి ముని మనవడు వచ్చి మా తాత ఇచ్చిన శాపం నేను ఉపసంహరిస్తున్నానన్నాడు అంటే అప్పుడు దేవుడు అవతారాలు చాలిస్తాడు. కాని ఇది ఎవరికోసం? మన కోసం.

గురువుల కోపాలన్నీ విశ్వకళ్యాణానికే. గురువుల శాపాలను శాపాలుగా తీసుకోకండి. ఉదా : అహల్య, అంబరీషుడు . . . . . శాపం అంటే నువ్వు ఇంతవరకు ఉండు అని హద్దు. అలాగే మనకొచ్చే కష్టాలు కూడా. ఏ కష్టం ఏ అనుగ్రహాన్ని ఇస్తుందో ? ఆ అవగాహన రావాలి. ఆ అవగాహన వచ్చినప్పుడు ఏం చెయ్యాలి? ఎట్టి పరిస్థితులలో ఉన్నా 5 జ్ఞా + 5 క + 5 ప్రా + 5 త + మ + బు + చి + అ = 24ను ఉపయోగించటం నేర్చుకోండి. మీరు ఇంకా ఉపయోగించుకోవటం లేదు. అవి మనల్ని ఉపయోగించుకుంటున్నాయి. 1 గంట జపం చెయ్యమంటే ఎన్నిసార్లు కదులుతామో? అది మొండా? మనం మొండా? తేల్చుకోవాలి. అదీ 4వ అధ్యాయము చెప్పింది. ఉదా : ఇడా - ప్రాణాయామం 15 నిముషములు చెయ్యాల్సిందే. ఆ పరమమూర్ఖత్వం రావాలి, సాధకుడికి. అది వచ్చిన వాడు ఏం చెయ్యబోతున్నాడో చెప్పేది 5 వ అధ్యాయం.

## 5వ అధ్యాయం

పుణ్యదంపతులు కష్టంలో ఉంటారు. కాని గురువు అనుగ్రహం వల్ల ఆ గురువే (శ్రీపాద శ్రీవల్లభుడుగా) పుడతాడు. గురువే మనలో పుడతాడు.అంటే మనమే గురువులుగా, ప్రజ్ఞాపుత్రులుగా మారుతామని గురువుగారు అంటున్నారు. అంటే గురువు వాళ్ళకి పుడతాడు. ఆయన జ్ఞానం వాళ్ళలోకి వస్తుంది. మన ద్వారా ఆయన జ్ఞానం లోకానికి అందివ్వబడుతుంది. అందివ్వబడినప్పుడు ఏం అవుతుంది? కుంటి, గ్రుడ్డి పోతాయి. కళ్ళు ఉండి చూడలేకపోతున్నాం మనం. ఈ సర్వత్రా వ్యాపించి ఉన్న అన్నింటిలోను ఆ భగవంతుడి వెలుగే ఉందని అందరూ అంటున్నారు. ఎక్కడ? మనకేం కనిపించటం లేదు. మనకి ఛైర్, ఫేన్, టీవీ . . . కనిపిస్తున్నాయ్యే కావి ఆ భగవంతుడు కనిపించటంలేదు. మన నడక కూడా కుంటి నడకే. సాధనలు చేస్తున్నాం తప్ప తీవ్రత లేదు. ఆ తీవ్రత తెచ్చుకునేందుకే ఇవి.అందుకని కుంటి, గ్రుడ్డి పిల్లలని సేవ్ చేస్తాడు గురువు. మనం చెయ్యవలసిన సాధనలు పూర్తిగా చెయ్యటం లేదు. అలాగే గ్రుడ్డి ఏ సాధనలు చెయ్యాలో తెలియటం లేదు. తెలుసుఅన్న అపోహ వద్దు మీకు. అది ఆయన (గురువు) చెపుతాడు. మన మార్గం మనం ఎన్నుకోవటానికి -5 వ అధ్యాయము సూచనలిస్తుంది.

మరి కుంటి, గ్రుడ్డి అయిన మనం ఈ గురువు అనుగ్రహాన్ని ఎలా పొందుతాం? భౌతిక జగత్తులో గురువుని గుర్తించటం కష్టం. అసలు గురువు ఎవరో ఎలా తెలుస్తుంది? దానికి తీర్థయాత్రలు చెయ్యండి. గోకర్ణక్షేత్రం గురించి చెపుతాడు. దాని అర్థం తెలుసుకోండి. అది పుణ్యతీర్థంగా ఎలా మారిందో తెలుసుకోండి. తర్వాత అసలు తీర్థక్షేత్రాలు ఎందుకు అంటే?

శిశువు అణువుగా తల్లి గర్భంలో ప్రవేశిస్తాడు. మెల్లిమెల్లిగా తల్లి యొక్క 6 చక్రాల నుంచి (లేక) 6 తీర్థాల నుంచి తన 6 చక్రాలు ఏర్పరచుకుంటాడు. అలాగే విరాట్ పురుషుని యొక్క తీర్థాలు చూస్తే తప్ప మనం ఆ విరాట్‌తో సంబంధం పెట్టుకోలేం. అది జరగదు. పాండవుల దగ్గిర నుంచి ప్రతి మహాత్ముడు తీర్థయాత్రలు చేసినవాళ్ళే .చెయ్యని వాళ్ళని చూపించండి నాకు. అసలు తిరగటం ఇష్టంలేని రామకృష్ణ పరమహంస కూడా బృందావనం, కాశీ . . . . . మొదలగునవి దర్శించాడు. అది చెయ్యటం వల్ల లాభం అర్థం చేసుకోండి. వాటిని విహారయాత్రలుగా మార్చకండి. ఆ స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుని, వాటి మహిమని గుర్తించండి. అక్కడ ఎలాంటి వ్యక్తులు నివశించారో తెలియాలి. అవి గుర్తుంచుకొని, అక్కడికి వెళ్ళినప్పుడు, తరంగాలను పట్టుకోండి. ఆ తరంగాలు ఇప్పటికీ అలానే నిలిచి ఉన్నాయి.

ఉదా : ఎప్పుడో రాక్షసులు సంచరించిన స్థలంలోకి కుంతి ప్రవేశించగానే "నేను మళ్ళీ ఎందుకు పెళ్ళి చేసుకోకూడదు" అని ఆలోచించింది'. అది క్షేత్ర మహిమ. క్షేత్ర మహిమ ఎందుకు మర్చిపోయామంటే అసలు అక్కడికి ఆ భావనతో మీరు వెళితే కదా? అందుకని తీర్థయాత్రలకి వెళ్ళే ముందు వాటి గురించి తెలుసుకొని వెళ్ళండి.


ఉదా : కపోతేశ్వరాలం (చేజర్ల లోనిది) అక్కడ శిబిచక్రవర్తి తన తొడ నుంచి మాంసం కోసి ఇచ్చాడు. కాని

ఇప్పటికీ ఇన్ని వేల సంవత్సరాలుగా కడుగుతున్నప్పటికి అది కుళ్ళిన వాసన వేస్తూంటుంది. అదీ ఆ క్షేత్ర మహిమ. అక్కడికి ఆ భావనతో వెళ్ళాలి.

ఉదా : కోటప్పకొండ - అక్కడ కొండ క్రింది 14, 15 అడుగుల పొడవున్న వ్యక్తులు తపస్సు చేసుకుంటున్నారు. దేవుడికి తెలియాలి ఏ యుగం నుంచి.తపస్సు చేస్తున్నారో అక్కడికి వెళ్ళి కూర్చుని పట్టుపడితే వాళ్ళు కనిపిస్తారు.కాని ముందు సాధన చెయ్యాలి. స్టైల్‌గా వెళితే కనిపించరు. సాధనలు చేసిన తర్వాత దానికి తగిన శారీరక, మానసిక స్థితులు వస్తే అప్పుడు వెళితే కనిపిస్తారు. అందుకని మిమ్మల్ని మీరు రిలాక్స్ చేసుకోకండి. పరిస్థితుల వల్ల చెయ్యలేకపోయాం అనకండి. పుణ్యక్షేత్రాలలోనికి వెళ్ళాలంటే దాని చరిత్ర, మహిమ తెలియాలి.

ఉదా : శ్రీశైలం. రోజూ 3.35 ని॥లకు అగస్త్యుడు అక్కడికి వస్తాడు, సశరీరంగా. మరి నాకు కనిపించదేం? మన డౌట్. కనిపిస్తాడు. కాని గుర్తించలేం. సర్వాంతర్యామి ఎక్కడ దాక్కుంటాడు. అన్ని చోట్లా తనే ఉన్న వ్యక్తి ఎక్కడ దాక్కుంటాడు? దాక్కోవాలన్నా ప్లేస్ ఉండదు. మనం కళ్ళు మూసుకుంటే ఆయనేం చేస్తాడు?

ఉదా : కాశీకి వ్యాసుడు రోజూ వస్తాడు.



అందుచేత మహర్షులు ఏరండి? అంటే వాళ్ళని పట్టుకునేందుకు సాధనలు చెయ్యండి. సాధనలు చెయ్యకుండా, మనస్సులు మారకుండా, మీలో మిత్రత్వం లేకుండా వాళ్ళు కనిపించరు. ఆ Vibrations మీరు తట్టుకోలేరు. మన మీద అనుగ్రహంతో కనిపించినా మనం తట్టుకోలేం. విశ్వరూపం చూపిస్తే అర్జునుడే వద్దు బాబోయ్ అన్నాడు. మరి మనం ఏం అవుతాం? అందుచేత వాళ్ళు కనిపించరు. వాళ్ళు కనిపించటం లేదన్నది తప్పు. వాళ్ళు దాక్కోలేరు. సువాసన వేసే పుష్పాన్ని మీరు దాచినా వాసన వస్తూనే ఉంటుంది. అందుకని సర్వాంతర్యామిని మీరు ఎక్కడ దాచగలరు దాచలేరు.

## 6. అధ్యాయం

ఒక్కొక్క క్షేత్రంలో ఒక్కొక్కరకమైన అనుభూతులు, సాధనలు మీకు ప్రసాదింపబడి ఉన్నాయి. తల్లి యొక్క శరీరం బిడ్డ శరీరాన్ని ఎలా ప్రోది చేస్తుందో, అలాగే తీర్థక్షేత్రాలు మన శరీరాన్ని ప్రోదిచేస్తాయి. అందుకని తీర్థయాత్రలు ముఖ్యం. ఆ వైబ్రేషన్స్ ముఖ్యం. అర్జునుడు తీర్థయాత్రలు చేశాడు. తప్పు చేస్తే తీర్థయాత్రలు చేసేవాళ్ళు. కాని ఈ దృష్టికోణంతో వెళ్ళాలి.

## 7. అధ్యాయము

ఒక అద్భుతమైన రహస్యం ఉంది. గురువు చెప్పినట్టు పూజ చేసేవాళ్ళకి, వాళ్ళ అంతట వాళ్ళు చేసే పూజలకీ ఫలితంలో అనంతమైన తేడా ఉంటుంది. అసలు ఫలితాన్ని Compare చెయ్యలేరు మీరు. పూజ ఒక్కటే ఫలితం వేరు.



ఉదా : వెంకయ్యస్వామి పల్లెటూరిలో ఊట బావిలో రాడికి తల్లక్రిందులుగా వ్రేలాడి తపస్సు చేసేవాడు. (అంటే భౌతిక జగత్తులో ఇవ్వవలసిన వాటికి ప్రాముఖ్యత ఇవ్వాలి). మనం అలా తపస్సు చెయ్యక్ఖరలేదు, కాని మన దృష్టికోణం మారాలి. భౌతిక జగత్తుకి ప్రాముఖ్యత ఇవ్వకుండా, ఆధ్యాత్మిక జగత్తుకి ప్రాముఖ్యత ఇస్తే మీరూ తల్లక్రిందులైనట్లే. అది ఎలా చెపుతారు? అందుకని అది చెప్పటం చేతకాక, తల్లక్రిందులవ్వడం అన్నారు. ఆయన తపస్సు చేస్తుంటే, బావిలోని నీరు పడితే చప్పుడవుతుందని, నీరు పట్టేవారు కారు. తర్వాత ఆయన మ్యూత్ర్ మారి అక్కడ నుంచి ఇంకో చోటుకి వెళ్ళి అక్కడ తపస్సు మొదలుపెట్టేవాడు. ఏం జరిగేది? ఆయన తపస్సు చేసిన పొలంలో దిగుబడి 20,000 నుంచి 40,000 వచ్చేది. తపస్సు చెయ్యనిచోట మందులు వేసినా అంత లాభం వచ్చేదికాదు. గురువు అనుగ్రహం, ఆయన చెప్పిన పూజా ఫలితం.. పూజ ఒకటే ఫలితాలు వేరువేరు అలాచేసే సుమతి.అనే ఆవిడ - శ్రీపాదశ్రీవల్లభుని ఎలా పొందినదన్నదే- 7వ అధ్యాయము. ఆయన జ్ఞానానికి వారసులుగా, ప్రజ్ఞాపుత్రులుగా మారాలని కదా గురుదేవుల కోరిక. ఆ వేడి ఊపు- పింగళ - ప్రాణాయామం వల్ల వస్తుంది.

పైన చెప్పిన విషయములే గురువుగారి ఆత్మకథలో మనకి కనిపిస్తాయి భౌతికగురువైన మాలవ్యాగారి దగ్గర గాయత్రీ దీక్ష తీసుకుంటారు. కొన్నాళ్ళకు దాదా గురుదేవుల దర్శనం సూక్ష్మశరీరంతో అవుతుంది. గురుదేవులు తీర్థయాత్రలు చేస్తారు. హిమాలయాలలో. ఆయన గురువు ఆయనని హిమాలయాలలోని తీర్థక్షేత్రాలలో త్రిప్పారు.

## 9. అధ్యాయం

ఆశ్రమ ధర్మాలని వర్ణిస్తాడు. ఉదా : ఒక స్త్రీ - తల్లిగా, భార్యగా, అత్తగా, అక్కగా . . . . . . ఎలా ఉండాలనేది ఉంది. ఆయా పాత్రలను సక్రమంగా నిర్వర్తిస్తేనే గురువు అనుగ్రహం లభిస్తుంది. బాధ్యతలు వీడిన వారికి గతిలేదు. అందుకని ఆశ్రమ ధర్మాలను ఆత్మసాక్షిగా నిర్వర్తించండి. ఆ తర్వాత సాధన చెయ్యండి.

బాధ్యతలు + సాధనలు = ఫలితాలు. ఈ 2 కలసినప్పుడే సాధనలు +ve అవుతాయి.

ఉదా : శ్రీకృష్ణ సీరియల్‌లో యశోద కృష్ణుని మధురకి పంపించాలా? లేక తన వద్దనే అట్టిపెట్టుకోవాలా అన్నది సందేహం. అప్పుడు అక్రూరుడు అనేక ధర్మాలను, బాధ్యతల గురించి ఆవిడకి చెపుతాడు.

యశోద బాధ్యత కృష్ణుని బలి ఇవ్వటమే. వ్యక్తి, కుటుంబం, మతం, గ్రామం, లోక కళ్యాణానికి బలి అవ్వాలి. ఇదే భారతీయుల యుగయుగాల ధర్మం, సంస్కృతి.

ఉదా : కౌశికుడు అనే ఋషి 12 ఏళ్ళు తపస్సు చేసి కొన్ని సిద్ధులు పొందాడు. అతను కన్ను నులమగానే ఒక పిచ్చుక చనిపోతుంది. అతను చాలా గొప్పగా ఫీల్ అవుతాడు. బిక్షాటనకి ఒక ఇంటికి వెడతాడు. ఆవిడ ఇంటి పనులలో మునిగి, ఆలస్యంగా బిక్ష ఇస్తుంది. ఋషి విసుక్కుంటాడు.

పిచ్చుకని చంపిన నువ్వు కొంచంసేపు వెయిట్ చెయ్యలేవా? అని ఆవిడ ఇతనిని అడుగుతుంది. ఋషి ఆశ్చర్యపోతాడు. ఎట్లా తెలిసిందని అడుగతాడు.

ఏంవుంది నా ఇంటి బాధ్యతలను నేను సక్రమంగా నిర్వర్తిస్తున్నాను. అదీ నా శక్తి కావాలంటే ఈ విషయాన్ని ప్రక్కవీధిలోని వైశ్యుడుని అడుగు అంటుంది. అతను శెట్టి దగ్గరికి వెడతాడు. అక్కడా ఇలాగే ఆలస్యం అవుతుంది . . . . . . అతను ఆశ్చర్యపోతాడు. అప్పుడు కౌశికుడు సిగ్గుపడతాడు. గృహ ధర్మాలని నిర్వర్తించటం వల్లే ఇంత శక్తి వస్తే, నేను 12 ఏళ్ళు చేసిన తపస్సు నిరుపయోగమే కదా అని అనుకుంటాడు.

అందుకని ఆశ్రమ ధర్మాలు ముఖ్యం. తర్వాతే సాధనలు. కాని సాధన చేస్తున్నప్పుడు తీవ్రత ముఖ్యం.

9వ అధ్యాయము మరియు 10వ అధ్యాయములలో చాల తమాషా సంఘటనలు ఉంటాయి. ఆ రెండు సంఘటనలు ప్రతి శిష్యుడి జీవితంలోనూ జరుగుతాయి స్థూల, సూక్ష్మ జగత్తులలో కథలో స్థూల జగత్తులో జరిగిన సంఘటన.

ఒక వ్యక్తికి శూలవ్యాధి. ఏది తిన్నా కడుపునొప్పి. 4, 5 రోజులకి ఒకసారి తిన్నా బాధే. చివరికి పిచ్చెత్తి, ఇంక

బాధ నేను భరించలేను అని పడిపోయే స్థితికి వచ్చాడు. చనిపోదామని నది ఒడ్డుకు వెడుతుంటే గురువు ఎదురొస్తాడు ఏం చెయ్యబోతున్నావని అడుగుతాడు అతను అంతా చెపుతాడు గురువు నాతోరా విందు భోజనం పెడతాను అని అంటాడు అతను నవ్వి 2 మెతుకులు తింటేనే నాకు బాధ వేస్తోంది, అలాంటిది విందు భోజనమా అని అంటాడు సరే చివరికి వెళ్ళి గురువు ప్రక్కన కూర్చుని భోజనం చేస్తాడు, రోగం తగ్గిపోతుంది. ఇది మనకి సాధనలో ఉంటుంది. సాధనలో కూర్చుంటాం, 5 ని॥లు అవ్వగానే లేస్తాం. కదులుతాం, మాట్లాడతాం. ఇదే శూల వ్యాధంటే. ఇది మణిపురానికి సంబంధించినది. As above so below లాగ బాహ్యజగత్తులో దాని పరిణితులు కనిపిస్తూ ఉంటాయి మనకి. ఆ వ్యాధిని గురువు తగ్గిస్తాడు.

గురువు తల్చుకుంటే ఏం చెయ్యగలడు? ఈ అధ్యాయంలో మనం చూస్తాం. ఒక చాకలి రోజూ శ్రీపాద శ్రీవల్లభునికి అందరూ పెడుతున్నారు దణ్ణం, అని తనూ పెడతాడు. ఇలా కొన్ని నెలలు జరిగింది. ఒక యవనరాజు నదికి విలాసయాత్రకి వస్తాడు. అది ఈ రజకుడు చూస్తాడు. తనూ అలా అవ్వాలని కోరుకుంటాడు. గురువు ఇది చూసి, అతనిని పిలుస్తాడు. అతను కోరింది గురువు ఇస్తాడు.

అసలు గురువు ఏం ఇస్తాడు మనకి అని ఆలోచించం. మన స్థాయిలోనే ఆలోచిస్తాం. అసలు **ఊహించలేం ఆయన ఇచ్చేది.** మీ ఊహలు వద్దు. అవి చేసి ఇవన్నీ సంభవమేనా? ఎలా చేస్తారు అని ఆలోచిస్తారు. **మీరు అడగకండి ఆయనని.** అన్ని తెలుసు కాబట్టే అతను గురవయ్యాడు. ఒక వేళ కోరినా రజకుడిలాగ **గురుభక్తిని నిరంతరం జన్మజన్మలు మరువకుండా ఉండేట్టు అడగండి.** అది ముఖ్యం.

## 13. అధ్యాయం

**గురువు సర్వసమర్థతకి అనేక నిదర్శనాలు ఉన్నాయి.** ఒక ఊరిలోని బ్రాహ్మణుని ఇంటిలో ఒట్టిపోయిన గేదె ఉంటుంది. **ఈయన వెళ్ళి భిక్ష అడుగుతాడు (గురువు) ఆవిడ భర్త ఊరిలోకి యాయవారానికి వెళ్ళాడు, వచ్చే వరకు ఆగమంటుంది. ఈయనకి ఆవు సంగతి తెలియక, అవుపాలు ఇమ్మంటాడు. ఆవిడ ఎందుకయినా మంచిదని పాలు పిండితే అవు పాలు ఇస్తుంది. అవి గురువుకి భిక్షగా సమర్పిస్తుంది.**

**గురువు యొక్క వాక్కే శిలాశాసనం.** దానికి మనలో - హ్రీం రవయే నమః - అనేది ఉండాలి.

ఉదా : మహావీరుడు నడుస్తుంటే ముళ్ళు తలలు వంచేవి, బాధ వేస్తుంది అతనికని. అహింసకి పరాకాష్ఠ. ఎవరినీ బాధపెట్టని వారికి బాధ ఎలా కలుగుతుంది. అంతా మిత్రత్వమే. అలా ఉండే వాళ్ళకి ఆవు (ఒట్టిపోయినది) కూడా పాలు ఇస్తుంది. ఆ మిత్రత్వం లేని వారికి అన్నీ శత్రువులే. అదే ఇందులోని భావం.

## 14. అధ్యాయం

ధర్మం భ్రష్టుపడితే, రాజుదారి తప్పితే, గురువు దారిని పోయే వాడితో వేదోద్ధరణ చేయిస్తాడు. మన జీవితాలలో జరుగుతోంది అదే. దారినపోయే వాళ్ళం. మనకి ఏం తెలీదు. కాని మనచేత క్రొత్త యుగాన్ని స్థాపించబోతున్నారు గురుదేవులు. అంటే మన కార్యక్రమాల వివరణ ఈ అధ్యాయంలో ఇన్‌డైరెక్ట్‌గా ఇవ్వబడింది. అంటే తెలీని మనచేత కూడా పనులు చేయిస్తారని భావం.

## 15. అధ్యాయము

### భస్మ ప్రాముఖ్యత

ఉదా : సత్యసాయి భస్మమహిమ మీకు తెలుసు. భస్మం ఎక్కడున్నా భస్మమే. అగరబత్తి దగ్గిర రాలిన భస్మం, బాబా ఇచ్చేది రెండూ ఒకటే. కాని ఉపయోగించుకోవటంలో తేడా ఉంది. తేడా విభూతిలో లేదు. ఆ ఇచ్చే చేతి తపస్సు, శక్తిలో ఉంది. వివేకానికి సంబంధించినది ఇది. అది బాబా వల్ల గొప్పదయ్యింది. జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోండి.



## 16. అధ్యాయము

మనం భస్మంగా ఎప్పుడు మారతాం? - చనిపోయాక. పుట్టినప్పుడు సంచిత, ప్రారబ్ధ కర్మలు ఉంటాయి. వాటిని బట్టి మనం జీవిస్తాం. దీని ప్రకారం - ఆగామి -కర్మ వస్తుంది. కాని గురువు ఈ 2 మార్చగలడు. కాని ఆయన మనకి సాధకులుగా లాభం ఏంటి? మనం అలా చెయ్యగలిగే గురువులుగా మారాలి. మీరు మీ కర్మని ఎలా మార్చుకోవచ్చో 16వ అధ్యాయం చెపుతుంది.

కాని ఇది కర్మపరివర్తన. అంటే ఇంకో జన్మలోనిది ఈ జన్మలోనికి మార్చగలడు. ఉదా : సుందరి మరియు దత్తుడు. ఇతనికి 30 సంవత్సరముల రాబోయే జన్మలోని ఆయుస్సుని ఈ జన్మలోకి మారుస్తాడు. అంటే కర్మని జన్మజన్మలలో ఇంటర్‌ఛేంజ్ చెయ్యగలడు.

## 17. అధ్యాయము

రుద్రాక్ష, సోమవార మహిమలు చెప్పబడ్డాయి. చదివి, అర్థం చేసుకోండి.

## 18. అధ్యాయం

మీ మానసిక స్థితి ఎలా మార్చుకోవాలో చెపుతుంది. ఎలాంటి ఆహారం తీసుకోవాలో చెపుతుంది. S.S.Y. అనే సంస్థలో ఈ వివరాలు లభిస్తాయి మీకు. ఒక బ్రాహ్మణుడికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో, ఎలాంటిది కూడదో గురువు వివరిస్తాడు.

## 19. అధ్యాయము

వృక్షాలను ఎలా పోషించాలి? వాటి ద్వారా మన కర్మపరిపాకం ఎలా తీర్చుకోవాలి? అనేది ఇన్‌డైరెక్ట్‌గా చెప్పాడు. అది ఎలా ఉపయోగించుకోవాలో మీరు ఆలోచించుకోండి. అది చెప్పకూడదు. రావి, ఉసిరి, మేడి ..... చెట్ల ద్వారా మీ బాధలు ఎలా పోగొట్టుకోవాలో ఉంది దీనిలో. చదవండి.

## 20. అధ్యాయం

### గురుచరిత్ర పారాయణ = గురుసన్నిధి

అది గుర్తుంచుకోండి, పారాయణ చేస్తున్నప్పుడు. గురువు ఉన్నప్పుడు ఎలా ఉంటారో, అలా లేనప్పుడు కూడా ఉండటం నేర్చుకోండి. అందుకు కావలసిన సూక్తులు ఇందులో ఉన్నాయి.

## 23. అధ్యాయం

శ్రీగురు తత్వమే గురుచరిత్ర. గురువు అనుగ్రహం మీమీద ఉంది అంటే మీరు గురుచరిత్ర పారాయణ చెయ్యగలరు. గురుచరిత్ర గురు అనుగ్రహం కోసం చెయ్యండి. దాని కోసం మిగతావి వదులుకోండి. అప్పుడు ఆ అనుగ్రహం మీకు లభిస్తుంది. అసలు అది పూర్తి చెయ్యటమే గురు అనుగ్రహం, అని ఉదా : ఇస్తాడు ఇందులో. కష్టాలు వస్తే రానివ్వండి. అవి వస్తాయి. కాని సంకల్పం తీవ్రంగా ఉంటే అవి మిమ్మల్ని ఏమీ చెయ్యలేవు. సర్వసమర్థుడు అయిన గురువు మీకు ఆ మాత్రం సాయం చేయలేడా? కాని మళ్ళీ తనే Test చేస్తాడు. Becareful.

ఇన్ని లాభాలు ఉన్నాయి గురుచరిత్ర వలన. అందుకు పారాయణ చెయ్యండి. ఉత్తినే చెస్తే ఏం లాభం? గురుచరిత్ర చదివిన తర్వాతే, గురుతత్వం అర్థం అవుతుంది. అప్పుడు మిగతావి చదివితే ఫలితం బాగా ఉంటుంది. మీకు ఏ సమస్య వచ్చిన ఇందులో సొల్యూషన్ దొరుకుతుంది.

వీలయితే ఇతరుల చేత కూడా చేయించండి. ఇలాగే మిగతావి సాధనా పరంగా గమనించుకుంటూ చదవండి.

స్వస్తి

# సూర్య, చంద్ర, అగ్నివిద్య - సంక్షిప్త పరిచయము

(ది. 12-10-97 మధ్యాహ్నం 12 గంటలకు సుకృతావిల్లా నుండి మాష్టారు, డా॥ యమ్ శ్రీరామకృష్ణ గారు)

సూర్యవిద్య, చంద్రవిద్య, అగ్నివిద్య. ఈ మూడూ మనం నేర్చుకోవాలి. ఈ మూడే సూర్య చంద్రాగ్నిలోచన అ చెప్పుకుంటూ ఉంటాం . లలితా సహస్రనామంలో కాని, శివుడి గురించి చెప్పుకుంటున్నా గూడా సూర్యుడు, చంద్రుడు, అ శివుడికి ఈ మూడు లోచనాలు. ఈ మూడు లోచనాలు అంటే అర్థమేంటి? ఈ మూడింటిని ఉపయోగించుకుని మనమేవ తెలుసుకోగలుగుతాం. సూర్యుడు లేకుండా ఇల్యూమినేషన్ లేదు. సూర్యుడు లేనప్పుడు ఇల్యూమినేషన్ ఏంటి చంద్రుడు, చంద్రుడు లేనప్పుడు ఇల్యూమినేషన్ ఏంటి అంటే అగ్ని.

## సూర్యవిజ్ఞానము

అంచేత ఈ మూడింటిలో సూర్యుని నుంచి ఇల్యూమినేషన్ ఎలా పొందాలి అన్నది సూర్యనమస్కారాల్లో నేర్చుకొంటున్నాం మనం. ప్రొద్దున్న చేసేటటువంటి సూర్యనమస్కారాలలో సహస్రారము, సహస్రారముల నుంచి హ్రాం మిత్రాయ నమః (ఆజ్ఞాచక్రము): ప్రపంచమంతా నా మిత్రులే. వసుధైక కుటుంబకం అనేటటువంటి భావన.

హ్రీం రవయే నమః (విశుద్ధి): నా వాక్కు ఎప్పుడూ గూడా ఇతరులకి స్ఫూర్తి, ప్రేరణ ఇచ్చేటట్టుగానే ఉంటుంది.

హ్రూం సూర్యాయ నమః (అనాహతము) : సూర్యుని నుంచి సత్‌ప్రేరణ సూర్యుడు ఎలాగవుతే నిరంతరం ప్రతీ వాళ్ళను ఉత్సాహ పరుస్తూ ఉంటాడో, ఆఖరికి ఓ విత్తనాన్ని గూడా ఉత్సాహపరుస్తాడు. ఓ విత్తనం గూడా జెర్మినేట్ అవ్వాలంటే సూర్యుడుండాలి. అలాగే నేను కూడా నా ప్రెజెన్స్ వల్ల ఇతరులలో ఉన్నటువంటి ఆ సంస్కారాలను నేను జెర్మినేట్ చేయగలుగుతున్నాను.

హ్రైం భానవే నమః (మణిపూరకము) : దాని తర్వాత వనరులు, ఏదైనా జెర్మినెట్ చేయాలి అది చేయాలి అంటే కావలసినటువంటి వనరులు కావాలి. ఆ వనరులు ఎక్కణ్ణుంచి వస్తాయంటే సూర్యుని నుంచి వచ్చేటటువంటి విశ్వకర్మ కిరణాల నుంచి బుధగ్రహం నుంచి వస్తాయి అని. అందుకే బుధగ్రహం మీద కేంప్ పెట్టుకుందాం అనేది. దాని తర్వాత

స్వాధిష్టాన చక్రము (హ్రౌం ఖగాయ నమః) – స్వాధిష్టాన చక్రంలో ఏం చేస్తాం మనం, సుషుమ్న, సురాధన ద్వంద్వము. అంచేత ప్రకృతిలో కష్టము - సుఖము, మానము - అవమానము, శీతము - ఉష్ణము. ఈ మూడు రకాలైనటువంటి ద్వంద్వాలే ఉన్నాయి. ఈ మూడు రకాలైనటువంటి ద్వంద్వాలను ఉపయోగించుకుంటూ.

హ్రః పూష్ణే నమః (మూలాధారము) : పోషణ ఇస్తూ ఉంటానికి ప్రయత్నము చేస్తాము అనేది సూర్యవిజ్ఞానము.

## చంద్ర విజ్ఞానము

ఇంక చంద్ర విజ్ఞానానికి ఏం జేస్తున్నాం మనం షోడశీమంత్రం చేస్తున్నాం. ఆ షోడశీ మంత్రానికి 16 కళల గురించి మనం మాట్లాడుకుంటూ ఉంటాం. నిత్యకళ, సదాత్మాకళ నిరంతరము 16 కళలు పూర్తిగా ఉండేటటువంటి కళ అంటే ఏమిటో సౌందర్యలహరిలో శ్రీచక్రం గురించి శంకరాచార్యుల వారు వివరించి చెప్పారు. దాన్ని అర్థం జేసుకోవటానికే మనము లోళ్ళ లక్ష్మీధరదేశికుల్ని గురువుగా స్వీకరించి, చంద్రుడు లోకి వచ్చేటటువంటి 15 కళలు, చంద్రుడు లోంచి సూర్యుడులోకి వెళ్ళేటటువంటి 16 కళల్ని దత్త నమస్కారాలతో పాటు కలుపుకుని చేసుకుంటూ ఉంటాం.

## అగ్నివిద్య

కానీ ఇదంతా చేసుకున్నాక కూడ మళ్ళా ఏం కావాలి? చంద్ర విద్య, సూర్యవిద్యతో పాటు మనకి అగ్నివిద్య కావాలి. ఈ అగ్నివిద్యను మనకు నేర్పేటటువంటి గురువు దత్తాత్రేయుడు. ఈ దత్తాత్రేయ సాంప్రదాయంలో ధుని ఉంది. నిరంతరము ధుని వెలుగుతూ ఉంటుంది. అగ్నిహోత్రుడు. నిత్యాగ్నిహోత్రుడు. అంచేత ఈ నిత్యాగ్ని హోత్రతత్వానికి ప్రాతిపదికగా మనం సంక్రాంతినాడు ఆ దత్తక్షేత్రాలన్నీ చూడాలి అని ఒక కోరిక. మీరు రెడీ చేసుకోండి దానికి. అంచేత ఇవాళ నుంచే స్టార్ట్ చేస్తాం ప్రోగ్రామ్ మనము. దత్తదర్శనము,దత్తచరిత్ర. గణపతి సచ్చిదానంద స్వామి వ్రాసింది. దాని తర్వాత ఎక్కిరాల భరద్వాజ వ్రాసినటువంటి గురుచరిత్ర. ఇది నిరంతరము ఒక వారం ఇది, ఒక వారం అది. ఒక వారం అది, ఒక వారం ఇది. చరిత్ర అలాగ మనం సంక్రాంతి వరకూ చదువుతాం అది. అప్పుడు ఒక బస్సు మాట్లాడుకొని బయల్దేరదాం. అదీ మన నెక్స్ట్ ప్రోగ్రాం. ఈ లోపల అగ్ని అంటే ఏమిటో మన గురువుగారు చెప్పారుగదా, స్ఫూర్తినిచ్చేది. ప్రేరణనిచ్చేది, ఉత్సాహపర్చేది. అగ్ని సూక్తం ఉంది కదా. వీలైతే ఇ.కె. గారి అగ్నిసూక్తాన్ని కొన్ని మధ్యమధ్యలో చూస్కుంటూ ఉండండి. అగ్ని గురించి లిటరేచర్ ఏదైనా దొరకుతే అది చదువుతూ ఉండండే. చాలా మంది అగ్ని గురించి వ్రాశారు.



# ఋషుల కార్యప్రణాళికకు మీడియమ్స్‌గా మారండి

(ది. 14-10-97న చిలకలూరిపేటలో జరిగిన 1008 కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞము అనంతరము మాష్టారు యిచ్చిన సందేశము)



ఓం . . . . . . . ఓం . . . . . . . ఓం . . . . . .

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పథం దర్శితంయేన తస్మై శ్రీ గురువే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మావాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥ 3 సార్లు॥

షోడశీమంత్రం

శ్రీం క ఏ ఈ ల హ్రీం

హ స క హ ల హ్రీం

స క ల హ్రీం ॥ 3 సార్లు॥

మనము చాలసార్లు చెప్పుకున్నటువంటి విషయాలే. కానీ ఈనాడు ఆ విషయాల యొక్క ప్రాముఖ్యత చాలా ఎక్కువుంది. మన దగ్గర టైమూ చాలా తక్కువుంది. రెండున్నర సంవత్సరాలు మాత్రమే మన దగ్గర ఉన్నది టైము అని ఋషులు చెప్తున్నారు. ఈ రెండున్నర సంవత్సరాలలో మనం మూడు పన్లు చేయాల్సి ఉంది. చాలా జాగ్రత్తగా మీరు వ్రాసేసుకోండి మనస్సుల్లో. మనం ఏ పనిచేసినా ఈ మూడు పన్లే చేస్తాం మనం.

## ఋషులు ఇచ్చిన వారసత్వం

మొట్టమొదట పని ఏమిటీ అంటే భారతదేశము యొక్క ఋషులు ఏ ఆధ్యాత్మిక వారసత్వాన్ని మనకి అందించారో ఆ వారసత్వాన్ని మనం తిరిగి పొందవలసి ఉంటుంది. వారసత్వం హక్కు అలాగే ఉంది. కానీ మనం వాళ్ళ దగ్గరకి వెళ్ళటం లేదు మనం. ఏ అమెరికాయో, రష్యాయో, ఎక్కడికో వెళ్ళాలనుకుంటున్నాం తప్ప. మన ఋషులు హిమాలయాలలో ఈనాటికీ జీవిస్తూ మన భారతదేశానికి యిచ్చినటువంటి ఆ అద్భుతమైనటువంటి వారసత్వాన్ని మనము తిరిగి. మనము ముందు పొందాలి. ముందు మన దగ్గరుండాలి వెలుతురు. ఇంకోళ్ళకు వెలుతురు ఇవ్వాలీ అంటే. ఇది మొదటి మాట. మరి ఆ ఋషులిచ్చినటువంటి వారసత్వము ఏమిటీ అంటే జ్యోతిష విజ్ఞానం ఇచ్చారు. కళ్ళు ఇచ్చారు. కళ్ళుంటే తప్ప ఏమీ చూళ్ళేం మనం. ఆ కళ్ళని మూడు పదాలుగా అందించారు మనకి. సూర్యవిజ్ఞానము, చంద్రవిజ్ఞానము, అగ్ని విజ్ఞానము. ఈ మూడు విజ్ఞానాలలో మనలో వీలవుతే మూడు శాస్త్రాల్లోను నిష్ణాతత్వం పొందవలసినటువంటి వాళ్ళు ఉన్నారు. లేపోతే ఏదో ఒకదాని మీద మీరు ఏకాగ్రత చేసి దాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చెయ్యండి.

## వ్యక్తిగత, కుటుంబ జీవితాల్లో పరిపూర్ణమైన ఆదర్శం

కానీ ఒక వార్నింగు. చాలా జాగ్రత్తగా వినండి ఈ మాటలు. ఇది కనక మీరు తప్పారో అధోగతి పాలవుతాం మనం. మనం చేసేటటువంటి ఈ అద్భుతమైనటువంటి ప్రయత్నాలన్నీ కూడా బూడిదలో పోసిన పన్నీరవుతాయి. ఏమిటి అంటే ముందు మన కుటుంబాలలో మన జీవితాలు ఆదర్శంగా లేకుండా, ఇతరులకు ఆదర్శం చెప్పేటటువంటి బాధ్యత లేదు. మనము రాజకీయ నాయకులము కాదు. చెప్పింది చేస్తాం. చేయిటానికి ప్రయత్నం చేస్తాం. వ్యక్తిగత జీవితములో కుటుంబ జీవితములో పరిపూర్ణమైనటువంటి ఆదర్శం మనక్కనిపించాలి. కుటుంబ సభ్యులలో మన కుటుంబ సభ్యులే అనాదరణకి గురి అవుతే, మన కుటుంబ సభ్యులతోనే మన ప్రవర్తన సమానంగా లేకపోతే, ఏం జేస్తాం మాష్టారు వాళ్ళు ఈ దారిలో లేరు కదా! ఈ దారిలో లేనంతమాత్రాన మనస్నేహితుల్ని ఏం చేస్తున్నాం మనం. దెబ్బలాట్టం లేదు కదా వాళ్ళతో. కుటుంబంలో ఈ కార్యక్రమాలు ఘర్షణకి కారణం అవుతే ఈ కార్యక్రమాలు దయచేసి వదిలేయ్యండి.

## ఎందుకు ఇంత కఠినంగా మాట్లాడాల్సి వస్తోంది?

కానీ ఈ వంకపెట్టి మానేయిటానికి ట్రై చేయకండి. ఇదొక అలుసు తీసుకుని, మీరే చెప్పారు కదా అంచేత మానేస్తున్నాం లేపోతేనా ప్రపంచాన్ని ఊపి పారేసే వాళ్ళం. కబుర్లు చెప్పొద్దు. ఇంట్లో చెప్పినవన్నీ మనం చెయిటంలే. ఇంట్లోవాళ్ళు సినిమాకి వెళ్ళొద్దంటే వాళ్ళకి చెప్పకుండా దొంగతనంగా సినిమాకెళ్ళి పోతున్నాం. పాపం వాళ్ళు అమాయకులు, వాళ్ళకి తెలీదు మనం సినిమాకు వెళ్ళామని. ఆ విధంగా కూడా ఈ కార్యక్రమాల్లో మీరు పాలుపంచుకోవచ్చు. ఇంట్లోవాళ్ళకి చెప్పి ఇంట్లోవాళ్ళ కోరికానుసారమే మనం చేస్తున్నాము అనేది నేను మాట్లాట్టం లేదు కాని, మీ ప్రవర్తన కుటుంబ సభ్యులపట్ల ఆదర్శంగా ఉండాలి. చాలా జాగ్రత్తగా చేయండి. రెండు మూడు నెలల లోపల మీ ప్రయత్నాలు కుటుంబానికి ఆదర్శంగా లేకపోతే, మీరు పరిపూర్ణంగా లేకపోతే, ఋషులే మిమ్మల్ని బయట తీసిపడేస్తారు. ఎందుకు ఇంత కఠినంగా మాట్లాడాల్సి వస్తోంది అంటే, వాళ్ళు నాపట్ల కఠినంగా తయారువుతున్నారు. ఇది వరకు నేను ఇలా ఉండేవాణ్ణి కాదు. మీకు తెలుసు. కానీ నేను చేసేదేం వుంది, నా గురువు నన్ను తిడితే, ఆఫీసులో బాస్ తిట్టాడనుకోండి. ఇంట్లో వచ్చి భార్య మీద అరుస్తాం. భార్య పిల్లలమీద అరుస్తుంది. పిల్లవాడు వాడి కంటే తక్కువ శక్తి ఉన్నటువంటి స్నేహితుణ్ణి వాయించేస్తాడు. అలాగే గురువులు నన్ను తిడుతూ ఉంటే నేను మిమ్మల్ని తిట్టేస్తున్నా.

## నోరు విప్పి క్షమాపణ చెప్పుకోండి

కానీ అక్కడ రహస్యాన్ని అర్థం చేసుకోండి. అందమైనటువంటి కుటుంబము, అందమైనటువంటి వ్యక్తిగత జీవితము లేకపోతే ఏ మొహం పెట్టుకుని మనం ఇతరులకి అందంగా ఉండమని జీవించమని చెప్తాం మనం. ఆ భావన అర్థం చేసుకోండి. చాలా చాలా జాగ్రత్తగా మనం జీవించాలి. మన జీవితము ఇతరులకి ఆదర్శంగా మారాలి.



స్టూడెంట్సు అయినాసరే, భర్త అయినా సరే, భార్య అయినాసరే, అన్నదమ్ములయినా సరే, వాళ్ళు ఎవరైనా సరే, ఇది జ్ఞప్తికి ఉంచుకోండి. డిశంబరు లోపల ఈ ప్రక్షాళనా కార్యక్రమం మాత్రం మీరు పూర్తిగా చేసేసుకోండి. ఏవరి, మన కుటుంబ సభ్యులలో మన వల్ల ఎవరికైనా ఆవేదన కలుగుతోందీ అని తెలుస్తే నోరు విప్పి క్షమాపణ చెప్పుకోండి. సిగ్గుపడకండి. ఆ క్షమాపణ చెప్పుకోటంలోనే ఆనందం ఉంది. ఇన్నాళ్ళూ మనం చేసి వాళ్ళని బాధపెట్టినవేమైనా ఉంటే ఇంక బాధ పెట్టను. నావల్ల నీకు ఇంక బాధ కలగదు అనే ప్రతిజ్ఞ మీరు మనసులో చేసుకోటం కాదు, వాళ్ళను పిలిచి బుజ్జగించి వాళ్ళకు మీరు చెప్పేటటువంటి బాధ్యత చాలా ఎక్కువగా ఉంది. ఇది మొదటి వార్నింగ్.

## మనము మీడియమ్స్‌గా పనిచేస్తున్నాం

రెండవ వార్నింగ్ అతి ఉత్సాహవంతులకి. మీరు చాలా తొందరగా ముందుకి వెళ్ళిపోతే మీతోపాటు వెనకాల వచ్చేవాళ్ళు వెనక పడిపోతారు. ఇష్టకామేశ్వరి (శ్రీశైలం) ప్రయాణంలో కొంత మందికి ఇది అనుభవమే. కధా! అంచేత మీరు తొందరగా వెళ్ళిపోకండి. మీతోపాటు ఎవరు వస్తున్నారో వాళ్ళని గమనించుకోండి. వాళ్ళకి మీరు చెప్పినటువంటి విషయాలు అవగాహన అవుతున్నాయా లేదా చూస్కోండి. మనం ముందు పరిగెట్టి వెళ్ళిపోతే లాభం లేదు. మనతో పాటు ఈ ప్రపంచంలో ఉన్నటువంటి 800 కోట్ల మానవజాతిని మొత్తం Entire human population ని ఈ రెండున్నర సంవత్సరాలలో ఈ మార్గంలోకి తీసుకురావలసిన బాధ్యత ఋషులది. దానికి మనము మీడియమ్స్‌గా పనిచేస్తున్నాం. అదృష్టం మనది అది. మనకీ విషయం అర్థమైంది.కానీ ఈ అదృష్టాన్ని చేజేతులా పోగొట్టుకోకండి. ఈ బాధ ఉందనో, ఆ బాధ ఉందనో, వీళ్ళు సరిగా లేరనో, వాళ్ళు సరిగా లేరనో మీకు వచ్చిన ఈ అవకాశాన్ని పోగొట్టుకోకండి.

## మీ జీవితాన్ని అందంగా, ఆనందంగా తీర్చి దిద్దుకోండి

కుటుంబ సభ్యులతో మీ ప్రవర్తన చాలా ఆనందమయంగా ఉంది అనే కబురు నాకు తెలిస్తే నేను ఎంతో ఆనందిస్తాను. దానికి మీకు డైరెక్ట్‌గా నేను వేడుకుంటున్నాను. డైరెక్ట్‌గా, నేను ఏదైనా తప్పు చేసి ఉంటే మీరు నన్ను క్షమించెయిమని సభాముఖంగానే అడుగుతున్నాను. అలాగే మీరు మీ కుటుంబ సభ్యులతో అడగటానికి తప్పేముంది. నేను అడుగుతున్నా గదా మిమ్మల్ని, నేను ఏదైనా తప్పు చేస్తే క్షమించేయండి అని. అలాగే చిన్నవాళ్ళయినా, పెద్దవాళ్ళయినా భార్య అయినా, భర్త అయినా, అన్నయినా, తమ్ముడయినా, చెల్లెలు అయినా అక్కయినా ఇదివరకు మీ ప్రవర్తన ఎలా ఉన్నా దాన్ని విస్మరించండి. దాన్ని కెలుక్కోకండి. మర్చిపోండి దాన్ని. దాన్ని మర్చిపోయి ఈనాటి నుంచి మీ జీవితాన్ని అందంగా, ఆనందంగా తీర్చిదిద్దుకోండి. తీర్చిదిద్దుకుంటూ మీరు చెయివలసినటువంటి మూడు కార్యక్రమాలు ఉన్నాయి.

## పండిత శ్రీరామశర్మ ఆచార్య గురుదేవుల గురుత్వము

సూర్య విజ్ఞానాన్ని అర్థం జేసుకోండి. చంద్రవిజ్ఞానాన్ని అర్థం చేసుకోండి. అగ్నివిద్యను అర్థం జేసుకోండి. కాని గురువు లేకుండా ఏ విద్యా ఫలించదు. కానీ గురువు ఎలాంటి వాడయి ఉండాలి, ముందు గురువుకి తెలియాలి. గురువుకే తెలీకపోతే వాడేం చెప్తాడు. అంచేత నా సలహాని మీరు పాటిస్తే చాలా మంచిది. నా జీవితంలో ముగ్గురు గురువుల యొక్క ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. వాళ్ళు ముగ్గురూ కూడా ప్రపంచ మానవాళిలో ఏ ఒక్కరు గూడా వెనకబడి ఉన్నా వాళ్ళకోసం మేము తిరిగి తిరిగి జీవిస్తాము అనేటటువంటి ప్రతిజ్ఞాబద్ధులైనటువంటి గురువులు. వారిలో ఒకరు సూర్యవిజ్ఞానాన్ని పూర్తిగా మనకు అందించినటువంటి పండిత శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు. వారు గూడా ఈ రోజు నుంచీ మీకు గురుత్వం వహిస్తారు అని ఆయన తరపున నేను హామీ ఇస్తున్నా. కండిషను ఏంటీ అంటే గాయత్రీ మంత్రాన్ని మీరు పూర్తిగా ఉపయోగించుకోవటానికి ప్రయత్నం చేయండి. మీరందరూ కూడ ఆ శ్రీరామశర్మ ఆచార్య గురువు యొక్క శిష్యులే. నేను చాలాసార్లు మీతో చెప్పాను నేను. మీరు గురువు యొక్క శిష్యులూ అనుకోటం కాదు. ఆ గురువు చెప్పి "ఈయన మా శిష్యుడు" అనాలి. ఈనాటి నుంచీ శ్రీరామశర్మ ఆచార్య ఖచ్చితంగా మిమ్మల్ని శిష్యులుగా స్వీకరిస్తారు. కానీ ఆయన స్వీకరించారు కదా అని మీరు మరికాస్త జాగ్రత్తగా ఉండకపోతే అంత ఉదాత్తమైనటువంటి మహానుభావుని యొక్క శక్తి నిర్వీర్యమైపోతుంది జాగ్రత్త.

## శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికుల గురుత్వము

రెండోది 15వ శతాబ్దంలో పుట్టినటువంటి. ఇంతవరకూ  చాలామందికి పరిచయం లేనటువంటి ఇంకొక గురువు ఉన్నారు నాకు. శ్రీ లోళ్ళ లక్ష్మీధర దేశికులు. చంద్రవిద్య, షోడశీవిద్యకు ఆయన అధిష్ఠాన కర్త. ఆయన కూడా ఈ రెండున్నర సంవత్సరాలపాటు ఎవరు షోడశీ విద్య చెయిదల్చుకున్నా వారికి నేను గురుత్వం వహించి వాళ్ళను కాపాడుతాను అనేటటువంటి హామీ ఇచ్చి ఉన్నారు. ఖచ్చితంగా వాళ్ళ హామీని వాళ్ళు పూర్తి చేసుకుంటారు. కానీ నేను చెప్పిన కండిషను మీరు పూర్తి చెయ్యాలి. మీ వల్ల మీ కుటుంబ సభ్యులుగానీ, ఎవరూ బాధపడకూడదు. అహింస, మొట్టమొదట యమ నియమాలలో పాటించవలసింది అహింస. ఒక చీమ క్కూడా మన వల్ల బాధపడకుండా మనం జీవించటానికి ప్రయత్నం చేద్దాం. ఒక్క రోజులో మారలేం. ఒక్క రోజులో మారమని గురువులు కూడా మిమ్మల్ని ఆశించరు. కానీ మీరు చేస్తున్నటువంటి అనేక పన్లను మీరు సమీక్షించుకోండి. అప్ టు ద మార్క్ లేదు. కానీ ఈ రోజు ఈ క్షణం నుంచి (వరకు) మీరు ఎలా ప్రవర్తించినా మర్చిపోండి. దాని గురించి నేనూ పట్టించుకోను, మా గురుదేవులు పట్టించుకోరు కానీ, ఈ క్షణం నుంచీ చాలా జాగ్రత్తగా మీ జీవితాన్ని నిభాయించుకోండి. రెండు, మూడుసార్లు కాలు జారొచ్చు, తప్పులు జరగొచ్చు, ఏం పర్వాలే. గురువుగారికి చెప్పటం మళ్ళీ ఆ తప్పు చెయికుండా  ఉండటానికి ప్రయత్నం చెయ్యండి. కుటుంబ సభ్యులతో సామరస్యత, మన సభ్యులతో సామరస్యత లేకపోతే అసలు ఈ సాధనలన్నీ వేస్టే. మా లోళ్ళ లక్ష్మీధర దేశికాచార్యుల యొక్క అనుగ్రహాలు, పండిత శ్రీరామశర్మ ఆచార్య యొక్క అనుగ్రహాలు కూడా వేస్టే. ఇది చంద్రవిద్యకు సంబంధించినటువంటి గురువు.

## దత్తాత్రేయ ప్రభువు

మరి అగ్నివిద్యకు? దత్తాత్రేయ ప్రభువు. సహ్యాద్రి పర్వతాలలో ఈనాడూ ఆయన సంచరిస్తున్నాడు. ఇటువంటి యజ్ఞాలు జరిగినచోట ఆయన సశరీరంగా చాలాసార్లు వచ్చి వెళ్తూ ఉంటాడు. మనం గుర్తించగలుగుతే మన అదృష్టం. గుర్తించగలగాలీ అంటే ఆ దత్త చరిత్ర, సాయిచరిత్ర, ఆ షిర్డీసాయి చరిత్ర, ఆ సత్యసాయి చరిత్ర మీరు ఆదర్శంగా మలచుకోండి అగ్నివిద్యకు.

## అయాచక, అపరిగ్రహ వ్రతాలు - జాతక చక్రాన్ని మార్చే అగ్నివిద్య

ఈ మూడు గురువులు, పండిత శ్రీరామశర్మ ఆచార్య, ఆయన మీ నుంచి కోరుకునేది రెండు లక్షణాలు. అయాచక వ్రతము, అపరిగ్రహ వ్రతము. ఎవర్నీ ఏమీ అడక్కండి. ఎవరి దగ్గర నుంచి ఏమీ తీసుకోకండి. లోళ్ళ లక్ష్మీధర దేశికులు, ఏదైనా అడగదల్చుకుంటే అమ్మని అడగండి. ఆ జగన్మాతని అడగండి. ఆవిడ ఇవ్వలేనిది మిగతావాళ్ళు ఏం ఇస్తారు. మనుష్యుల్ని మాత్రం అడగొద్దు. మనం ఆ జగన్మాతనే అడుగుదాం. దానికి మీకు ఇంకొన్ని గైడ్‌లైన్స్ కావాలీ అంటే సౌందర్య లహరి మీద ఆధిపత్యం కావటానికి ప్రయత్నించండి. అగ్నివిద్య, ఇవాళ మనం చేసినటువంటి అగ్నివిద్య ప్రపంచంలో ఇంతవరకు నాకు తెలుసున్నంత వరకు ఏ ఋషి అందివ్వలేదు. మీ జాతక చక్రాలను మార్చి వేసేటటువంటి విద్య. ఖచ్చితంగా మారుతుంది. కానీ జాతక చక్రాన్ని మీరు రెండు నిమిషాల పాటు ఓం భూర్భువః స్వః, ద్వాదశరాశి అంటే మారదు. జాతకం మారాలీ అంటే తపస్సు చెయ్యాలి. ఆ తపస్సు చేసే విధానము ఈ యజ్ఞవిధానం ద్వారా మీకు అందించటం జరిగింది. గురు పాదుకాస్తవాన్ని అర్థం జేసుకోండి. ఆ 12 రాశులలో మీ సమర్పణాభావం ఎలా ఉండాలో తెలుసుకోండి. నవగ్రహాలు, రాహువు, -కేతువు ద్వారా కుండలినీ జాగరణ ఎలా జరుగుతుందో తెలుసుకోండి.

## కుండలినీ జాగరణకు ఆంక్షలు తీసివేయబడ్డాయి.

ఈ రోజునుంచీ గూడ మానవజాతికి కుండలినీ జాగరణకు కావలసినటువంటి తలుపులు  పూర్తిగా తీసివేయబడ్డాయి. పూర్తిగా. ఇది వరకు కుండలినీ జాగరణలో కావలసినటువంటి రహస్యము కానీ, కుండలినీ జాగరణ పద్ధతుల్లో ఉండేటటువంటి రహస్యాలు గురువులు తీసేశారు. ఆంక్షలు తీసివేయబడ్డాయి. మీరు మానసికంగా భయపడుతూ నేను చేయలేను అంటే తప్ప కుండలినీ సాధన క్కూడా ఏ విధమైనటువంటి ఆంక్షలు



లేవు. కానీ ఈ ముగ్గురు గురువుల శిష్యులుగా, కుండలినీ సాధకులుగా మీరు మారాలీ అంటే రోజుకి కనీసము 5 గంటల సాధన మీ నుంచి నేను ఆశిస్తున్నాను. అది మీరు ఎలా చేస్తారో, ఏమి చేస్తారో మెల్లిగా మీరు అలవాటు పడండి. నవంబరు మొదటి వారం నుంచి మాత్రము పూర్తిగా మీ సాధనా విధానాలన్నీ కూడా నేను నా చేతుల్లోకే తీసుకుంటాను. ప్రతీ నెలా మీకు ఏవిధమైనటువంటి సాధనలు అందివ్వబడతాయో వాటిని ఖచ్చితంగా చేస్తూ ఉండండి. ప్రతీ నెలా సాధనలు మారుతూ ఉంటాయి. ఒక్కొక్క నెలలో మీరు ఎంత ముందుకు రావాలో అంత ముందుకు రావటానికి కృషి చెయ్యండి. వెనకబడితే ఏం చెయిగలం?  వెనకబడకండంతే. టైమ్ లేదు. వెనకబట్టానికి అసలు టైమ్  లేదు. కానీ నేనిచ్చే సాధనలో ఒక కండిషన్ ఉంటుంది. అందరి కంటే తక్కువ అభివృద్ధి సాధించిన సాధకుడి స్థాయిని తీసుకుని అక్కణ్ణుంచి కార్యక్రమాలు ఇస్తాను. అంచేత ఈ కార్యక్రమాలు నేను చేయిలేకపోయాను అని అంటానికి మాత్రము మీకు ఏవిధమైనటువంటి అవకాశము ఉండదు. ఒకటే అవకాశము ఉంటుంది. నేను చెయ్యను. నాకిష్టం లేదు అని మానేస్తే మీరు మానెయ్యొచ్చు. అంతేతప్ప సాధన చెయ్యలేక పోయాను అనేటటువంటి సాధన మాత్రము మీకు అందివ్వబడదు.

## తీర్థక్షేత్రాలు

ఇదంతా చేస్తే కూడా ఇంకొక్కపని మీరు మనస్ఫూర్తిగా చెయ్యాలి. ఎలా చేస్తారు, ఏమి చేస్తారు, దాని కోసమే అసలు ఈ సమావేశంకు నేను పిలిచింది. భారతదేశము యొక్క ఆత్మ భారతదేశపు  యొక్క  తీర్థక్షేత్రాలలో ఉంది. పుణ్యక్షేత్రాలలో ఉంది. కాని ఈనాడు మనం పుణ్యక్షేత్రాలకు ఎలా వెళ్తున్నాం? మా స్నేహితుడొకతను బదరీనాథ్ వెళ్ళాడు. ఏమయ్యా బదరీనాథ్‌లో నువ్వేం చూశావ్ అనడిగాను నేను. రామకృష్ణా నీకు తెలీదు, అబ్బా! అన్నాడు. నేనెంత ఆనందించానో ! ఊరించాడు. తర్వాత ఏం చెప్పాడు అంటే బదరీనాథ్‌లో కూడా ఇడ్లీ, సాంబార్ దొరుకుతుంది అన్నాడు. ఇదీ మన తీర్థయాత్రలు. ఇడ్లీ, సాంబార్ తింటానికా మీరు వెళ్ళేది? బదరీనాథ్‌లో ఏ ఋషి తపస్సు చేశాడు, ఆ ఋషి యొక్క తపశ్చర్యను మీరు పీల్చుకోండి. ఆ సిద్ధక్షేత్రాలకు వెళ్ళండి. ఉత్తినే వెళ్లం కాదు. ఆ సిద్ధ క్షేత్రాలలో ఆ గురువులు చేసిన తపస్సును స్వీకరించండి అని.

## నిరంతరము మీకు ఈ ముగ్గురు మహానుభావుల గైడెన్స్

చాలాసార్లు నేను మీకు ఉదాహరణ ఇస్తుంటాను, కాశికి వెళ్ళిన వాళ్ళందరూ కూడా కాశీ యూనివర్సిటీ చూస్తారు. వచ్చి చాలా బావుంది మాస్టారు అంటారు. కానీ వాళ్ళకు డిగ్రీ రాదు. బావుందంటారంతే. కానీ కాశీ హిందూ విశ్వవిద్యాలయం నుంచి మీకు డిగ్రీ రావాలంటే ఏం చెయ్యాలి? ముందు అక్కడ సీట్  సంపాదించుకోవాలి. మీకు నేను గ్యారంటీ ఇచ్చేదేంటంటే శ్రీరామశర్మ ఆచార్య, లోళ్ళ లక్ష్మీధరదేశికులు, దత్తాత్రేయ ప్రభువు సీటు గ్యారంటీ. కానీ ఇచ్చిన సీట్‌ను సద్వినియోగం మీరు చేస్తారా, లేదా? నేను చెప్పలేనది. మీరు చెప్పాలది. “అది గూడా మీరే చూస్కోండి మాష్టారు, మా సాధనలు  గూడా మీరే చేయండి. బాబూ, చెయిగలిగితే చేసేసి ఉండేవాళ్ళం. మీ సాధనలు మేం చెయిలేం. మీ భోజనాలు  మేం చెయిలేం. కదా! అదొక్కటీ మీరు చేయండి. అంచేత కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో సీట్ ఎలా వస్తుందో, దానికి ఏ ప్రయత్నం చెయ్యాలో మీకు తెలియకపోవచ్చు. కానీ మీ అందరి తరఫున ఈ ముగ్గురు ఋషులు , ఈ ముగ్గురు మహానుభావుల యొక్క అశీర్వచనాలు, గైడెన్స్ మీకు నిరంతరం ఉంటుంది. ఖచ్చితంగా చేస్కోండి దీన్ని.

## ఇంట్లోవాళ్ళు మిమ్మల్ని క్షమించకుండా గురువు క్షమించడు

ఇవాళ నుంచీ మీ జీవితాలలో మార్పు తెచ్చుకోండి. మార్పు మీ ఆచరణలో కనిపించాలి. మీరు చేసిన తప్పులన్నీ మీ వాళ్ళ దగ్గర ఒప్పుకోండి. అందరి ముందూ చెప్పాల్సిన పని లేదు. రహస్యంగా మీ వాళ్ళ దగ్గర మీరు ఒప్పేసుకుని, వాళ్ళు మిమ్మల్ని క్షమించాను అన్పించండి. చాలా అవసరం అది. ఇంట్లో వాళ్ళు మిమ్మల్ని క్షమించకుండా గురువు క్షమించడు. క్షమించటానికి రెడీయే. కాని గురువు ఇంట్లోవాళ్ళు కూడా క్షమించటానికి రెడీయే. కండిషను ఏంటంటే మళ్ళీ తిరిగి మీరు ఆ తప్పులు చెయికూడదు. నా కార్యకర్తల నుంచి ఈనాటి నుంచీ మిమ్మల్ని నా కార్యకర్తలుగానే నేను స్వీకరిస్తున్నాను. నేను ఆశించేది అది. మీరు చేసేటటువంటి ప్రతీ తప్పుకి నేను బాధ్యత వహించాల్సి ఉంటుంది.

ప్రతీ తప్పుకి నేను శ్రీరామశర్మ ఆచార్యకి, లోళ్ళ లక్ష్మీధరదేశికాచార్యులకి, దత్తాత్రేయ ప్రభువుకి జవాబు చెప్పుకోవాల్సి వస్తుంది. నేను మాత్రం కొంచెం మొండివాణ్ణే. ఒక నెల చూస్తాను. రెండు నెల్లు చూస్తాను. అస్తమానూ నేను జవాబు చెప్పుకోను. ఈ రెండు మూడు నెల్ల లోపల మీరు అనుకున్న దారిలోకి రాకపోతే, స్నేహ సంబంధాలు పోవు. గురుశిష్య సంబంధాలు పోతాయి. అది మీ ఇష్టం, గురుశిష్య సంబంధాలు ఉంచుకుంటారో, స్నేహ సంబంధాలు ఉంచుకుంటారో. స్నేహ సంబంధాలు గ్యారంటీ. గురు శిష్య సంబంధాలకి మాత్రము మీరు చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఇదీ నేను చెప్పదల్చుకున్నది.

## శ్రీశైల క్షేత్ర ద్వారాలను సిద్ధక్షేత్రాలుగా మార్చండి

మూడోది ఇంకో విశేషమైనటువంటి మాట ఏంటీ అంటే తీర్థస్థలాల గురించి చెప్తా శ్రీశైలం నుంచి తిరుపతి వరకూ ఉన్నటువంటి షట్చక్రాలమీద కాన్సన్ట్రేట్ చేస్తున్నాం మనం. శ్రీశైలంలో ఇష్టకామేశ్వరికి వెళ్ళాం మనం. శ్రీశైలానికి ద్వారమయినటువంటి నాలుగు క్షేత్రాలు త్రిపుర సుందరి, సిద్ధవటము, ఉమామహేశ్వరము, అలంపూర్ ఇవి వెళ్ళాం మనం. వెళ్ళి వచ్చేసి ఇంక పడుకోటం కాదు. ఆ సిద్ధక్షేత్రాలుగా మార్చాలి మనం వాటిని. అక్కడ కావల్సినటువంటి వనరులు మనం సమకూర్చాలి. అక్కడ పాలరాతితో విగ్రహాలు కాదు మనం నిర్మించాల్సింది. మనవాళ్ళు ఓ పదిమంది అక్కడికి వెళ్తే, అక్కడ తగిన సాధనలు వాళ్ళు చేస్కోటానికి కావల్సినటువంటి పరిస్థితి మనం కల్పించాలి. దానికి మీరు ఏం చేయిగలరు? ఎలా చెయిగలరు అన్నది మీలో మీరు మాట్లాడుకోండి. ఇవాళ సాయంత్రం వరకు సాధ్యమైనంత వరకు వెళ్ళిపోకండి మీరు. భోజనానంతరము డిస్కస్ చేయండి మీలో మీరు. మీరు ఏం చెయిబోతున్నారు? ఆలంపూర్, ఉమామహేశ్వరము, సిద్ధవటము, త్రిపురాంతకము.

## ఉజ్జయిని - మహాకాలుడు

ఇది కాకుండా భారతదేశానికే మకుటాయమాన మైనటువంటి ఒక అతి పుణ్యక్షేత్రం ఉంది. ఉజ్జయిని. దాని విలువ ఎవరికీ తెలీదు. కానీ భోజరాజు, విక్రమార్కుడు, కాళిదాసు ఇలాంటి మహా మహా ప్రభృతులందరూ కూడా ఆ ఉజ్జయినీ నుంచే వచ్చారు. "జై మహాకాల్" అనేటటువంటి ఆ పిలుపు ఆ మహాకాళేశ్వరం నుంచే మనం తెచ్చుకున్నాం. భారతదేశాన్ని మళ్ళా తిరిగి జగద్గురు పీఠంలోకి మనం పెట్టుకోవాలీ అంటే ఉజ్జయినీ తీర్థయాత్ర మన జీవితాలలో ఒక అంగం అవ్వాలి. సంవత్సరానికి ఒకసారైనా మనము ఉజ్జయినీకి వెళ్ళితీరాల్సిందే. ఇది ఆజ్ఞ. సజెషన్ కాదు. మీరు వెళ్ళి తీరాల్సిందే. అందరూ కల్సి వెళ్తారా, అప్పుడప్పుడూ వెళ్తారా మీ యిష్టం అది. ఉజ్జయినీ చిప్రా నది ఒడ్డున ఉన్నటువంటి అద్భుతమైనటువంటి ఆ శక్తిని మళ్ళా మనం భారతదేశానికి అందించాలి.

## మీరు స్నేహితులా, శిష్యులా నిర్ణయించుకోండి

ఇదంతా కాకుండా ప్రతీ నెలా రకరకాలుగా మనం మాట్లాడుకోటానికి వనరులు, వీలు కలుగుతూ ఉంటుంది. దాన్ని గుర్తించుకుంటూ నేను చెప్పినటువంటి ఈ విషయాలలో నేను మీకు బాధ కలిగించేదేది ఏదైనా ఉంటే, మరి నేనే ప్రాక్టీస్ చెయ్యాలి గదా! నన్ను క్షమించెయ్యండి. కానీ బాధ కలిగినా, కలక్కపోయినా సాధనలో తీవ్రత తగ్గినా, కుటుంబ సభ్యులపట్ల గానీ, స్నేహితులపట్ల కానీ మీ ప్రవర్తన గురువుల స్థాయికి అనుగుణ్యంగా లేకపోతే మన మధ్య ఉన్నటువంటి గురుశిష్య సంబంధము ఖచ్చితంగా నాశనమైపోతుంది. అది నా వేపు నుంచి అవదది. గురువులే చూసు కుంటారు. స్నేహ సంబంధము ఆల్వేస్ వెల్కమ్. మీరు స్నేహితులా, శిష్యులా నిర్ణయించుకోవాల్సిన బాధ్యత మీదే.

స్వస్తి

జై మహాకాల్ — జై జై మహాకాల్



# విజయదశమి సందేశం

(ది 12-10-97 ఉదయం గం॥ 10.10 నుండి 10.40 వరకు 50, సుకృతావిల్లా, గుంటూరు (మాస్టారి నివాసం)లో యిచ్చిన విజయదశమి సందేశం)

## భగవంతుడు మన నౌకరు కాదు - మనం భగవంతుని నౌకర్లము

మన Role ఈ సంవత్సరం, ఈ రోజు నుంచీ, విజయదశమి నుంచీ ఏంటీ అంటే భగవంతుడికి మనం నౌఖరము కానీ, భగవంతుడు మన నౌఖరు కాదు. ఇన్నాళ్ళు మన పూజలు అవీ ఏంటంటే మవు నాకేం ఇస్తావ్? అదే కదా భగవంతుణ్ణి మనం అడిగేది. సాయిని అడిగేది. మనం అది అడగం ఈ రోజు నుంచీ, We have stopped that role.

## భగవంతుణ్ణి మేమేం అడగం

నీకు నేను ఏమి ఇవ్వగలను? గురువుగారు కూడా శ్రీరామశర్మ ఆచార్య ఏమన్నాడంటే "నీకే కాదయ్యా", ఆయన గురువుకి చెప్పింది. "నీకేగాదు, మంచిపని ఎవరు చెప్పినా నేను ఆయనకు శిష్యుణ్ణే వాళ్ళకు". అంచేత హిమాలయాల్లో ఉన్న ఋషులందరికీ కూడా శ్రీరామశర్మ ఆచార్య శిష్యుడే. మనం మర్చిపోతాం ఆయన ఆత్మకథ చదివినా కూడా, ఈ విషయం గుర్తుండదు మనకి. . . . అప్పుడాయన గురువేం చెప్పాడు "చూట్టానికి కోతే కానీ ఇతను హనుమంతుడు. చూట్టానికి గ్రద్దే కాని ఇతను జటాయువు. చూట్టానికి మనిషే కాని ఇతను అర్జునుడు" అని చెప్తాడు గురువు. అంచేత మీకు ఆ దమ్ము ఉంటే రండి. ఈ రోజు నుంచి ఏంటా స్లోగను గుర్తుంచుకోండి, మీ వయస్సుతో సంబంధం లేదు, మీ ఆరోగ్యంతో సంబంధం లేదు, మీరు ఏ స్థితిలో ఉన్నారో సంబంధం లేదు. మీరు ఎక్కడున్నారో అక్కడే ఇది చెయ్యండి. ఏంటి మీరు చేసేదీ అంటే భగవంతుణ్ణి మేమేం అడగం. "ఏమయ్యా, నీకేదన్నా కావాలంటే నేను చేసిపెడతా. నన్ను ఏదన్నా చేయమంటావా చేయించుకుంటే చేస్తా. చేయి నివ్వకపోతే, పరిస్థితులు మాత్రం నేను కల్పించుకోటానికి నాకు చేతకాదు, అంత సమర్థత లేదు. కానీ నువ్వు పరిస్థితులు కల్పిస్తే నీ కోసం శేషు చేస్తా, పాటుపడతా". పరిస్థితులు కల్పించలేదూ, ఇప్పుడు విదురుడు ఏం చేశాడు ఇప్పుడు, ఇందాక "శ్రీకృష్ణ"లో పంపించేశాడు తన్వేవాళ్ళని. తను చెయివలసిందంతా చేశాడు. చేశాక ఊరుకోలేదు. నాయనా చూసుకో అన్నాడు. కదా! అదీ మన పరిస్థితి.

## గురువుని ఏమీ అడగం

మనం మన శాయశక్తులా మనం ఎక్కడున్నామో అక్కడ ప్రయత్నాలు చేస్తాం గాని, ఇంక నువ్వు నాకు అదివ్వలేదు, నాకు ఇది చెయిలేదు, ఎంచేతంటే వాటికి అంతుండదు. కోరికలకి అంతుండదు. ఎంచేత అంతుడదు? పెళ్ళి కాలేదు, పెళ్ళయింది. అమ్మాయి పుట్టింది. కొడుకు పుట్టాలి. కొడుకు పుట్టాడు, కొడుక్కి ఆరోగ్యం బాలేదు. ఆరోగ్యం బావున్నాక స్కూల్లో సీట్ రాలేదు, ఎలిమెంటరీ స్కూల్లో. సీట్ రాలేదు, బాగా చదవటం లేదు. ఇదంతా గురువే చేసుకోవాల్ట, వీళ్ళేం చేయరు. ఇదంతా చేసుకున్నాక మనమేం చేస్తాంట? అర్థరహితం కదా! ఇంక చిన్నపిల్లల మనస్తత్వాలు వదిలేద్దాం మనం. బచ్చా మనస్తత్వాలు వద్దు. మనం గురువుకి ఇద్దాం ఇంక. చాలా గురువు నుంచి అనేక జన్మల బట్టి మనం పొందాం. చాలు ఇంక. ఇంక ఆ పొందటానికి అంతుండదు కదా! అంతేం ఉంటుంది నువ్వు, సైకిల్ ఉంటుంది. సైకిల్ కొన్నాక లూనా అంటావ్. లూనా అన్నాక స్కూటర్ అంటావ్. స్కూటర్ అన్నాక మారుతీ సుజికీ అంటావ్, రోజ్‌రాయస్ అంటావ్, ఏరో ప్లేన్స్ అంటావ్.

## ఎక్కడ ఏ పరిస్థితుల్లో ఉంచితే ఆ పరిస్థితుల్లో ఉంటాం

వద్దు. నీకు ఏరో ప్లేన్స్ మీద వెళ్ళాల్సిన అవసరం ఉంటే గురువే పంపిస్తాడు. పంపించలేదు, చెయ్యవ్. మనకున్న వనరులతో మనకి చేతనైనటువంటి పని మనం జేస్తాం తప్ప, ఇంక ఎప్పుడూ ఇంక ఈషణ్మాత్రము గురువుని ఏమీ అడగం. ఎక్కడ ఏ పరిస్థితుల్లో మనల్ని ఉంచితే ఆ పరిస్థితుల్లో ఉంటాం. అలా ఉన్నవాళ్ళే పైకొచ్చారు. మన భక్తులందర్నీ చూడండి.

వివేకానంద ఉన్నాడు, 8 సంవత్సరాలు కన్యాకుమారి నుంచి హిమాలయాలు, హిమాలయాల నుంచి

కన్యాకుమారి వరకూ తిరుగుతాడు. రామకృష్ణ పరమహంస చనిపోయాడు. చనిపోతూ చనిపోతూ ఏం చెప్పాడు "సన్యాసుల్ని అప్పచెపుతున్నాను నీకు. పిల్లలు వీళ్ళు. శరీరాలవుతే బానే ఉన్నాయి. వయసులో గూడా నీ కంటె పెద్దవాళ్ళే వాళ్ళందరు. కాని వాళ్ళకు తెలీదు సన్యాసులంటే ఏంటోను. నేర్పు వాళ్ళకి". వాళ్ళ బాధ్యత తీసుకోవాల్సి తీసుకున్నాడు. ఆసేతు హిమాలయం ప్రయాణించాడు. ఎందుకు ప్రయాణించాడు, రామకృష్ణ పరమహంస ఒక విషయం చెప్పమన్నాడు ప్రపంచానికి. అది వినడానికి ఎవడూ రడీగా లేడు. రామకృష్ణ పరమహంస దగ్గరికి వెళ్ళి మాకు ఇలా బాధగా ఉంది. ఈ రోగాలున్నాయ్, అవున్నాయి, ఇవున్నాయి అని ఆయనకెంత పిచ్చెక్కించేశారంటే, చివరకు ఆయన సాయిబాబా దగ్గరకు వచ్చి మొత్తుకున్నాడు. "బాబూ నీలాగా కఠోరంగా ఉంటేగానీ చాతకాదు నాకు, నేనేదో మెత్తగా ఉండి", వచ్చిన వాళ్ళందరికి రైట్ అంటమే పని అయంది "వచ్చినవాళ్ళందరికీ రైట్ అంటున్నాను. ఎవరవుతే రావాలో నాదగ్గరికి వాళ్ళని వీళ్ళు రానివ్వటం లేదు".

## కోరికల లిస్టు ఎప్పటికీ పూర్తికాదు

చాలా జాగ్రత్తగా అర్థం జేసుకోండది. చాలాసార్లు అందరు గురువుల దగ్గరా జరిగిన తప్పేంటి అంటే ఈ కోరికల లిస్టున్నవాళ్ళున్నారే, ఈ కోరికల లిస్టు అసలు ఎప్పటికీ పూర్తిగాదు. దానికేవుంది ఇవాళ నాకు తుమ్ములొస్తున్నాయి. తుమ్ము లాగిపోయాయి. తుమ్ములాగిపోయాక టీ కావాలి. టీ అగిపోయింది. టీ ఇచ్చారు. టీ ఇచ్చాక ఇడ్లీ కావాలి. భోజనం కావాలి. భోజనంలో ఫలానా విషయం ఇస్తేనే నువ్వు. నమ్ముతాను నేను. సాయిని ఎప్పుడు నమ్ముతాను అంటే ఇవాళ నా భోజనంలో నాకు స్పెషల్ ఐటమ్ ఏదన్న ఎవరైనా తీసుకొచ్చి పెడితే ఓహోహో, సాయి అంత గొప్పవాడు లేడు! వద్దు. మనం అలా చేసుకో వద్దు. దీనివల్ల ఏమవుతోంది. సాయిని ఎందుకు పూజించాలో అందుకు పూజించే వాళ్ళు సాయి దగ్గరికి రారు. సాయి చరిత్ర చదువుతే మీకు ఆ తేడా తెలుస్తుంది. భరద్వాజ వ్రాసిన సాయి చరిత్ర, మిగతావాళ్ళు వ్రాసిన సాయిచరిత్ర చదివితే. భరద్వాజ వ్రాశాకే సత్యసాయి బాబా గురించి, షిరిడీసాయిబాబా గురించి ఏమన్నా అవగాహన వస్తోంది. లేకపోతే సాయిబాబా అంటే ఎవడూ, Valueless. ఎంచేతంటే కొబ్బరికాయలు ఇచ్చేవాళ్ళు, తీపిలు ఇచ్చేవాళ్ళు, అంటే ఇప్పుడు సుకృతకు చాక్లెట్ ఇస్తే ఎంత విలువో మీకు ప్రమోషన్ ఇస్తే అంతే విలువ. అంతకంటే పెద్ద Value ఏం లేదు. ఆవిడకు చాక్లెట్‌లు ఇష్టం. మీకు ప్రమోషన్‌లు ఇష్టం. కానీ ఈ ప్రమోషన్ వల్ల సాయిబాబాకు ఏం లాభం లే. చాక్లెట్‌ల వల్లా సుకృతకు పెద్దగా చదువు వచ్చేదేంలే కదా! కానీ ఈ చాక్లెట్ లివ్వటం వల్ల ఏదో తను నాలుగు మంత్రాలు చదివిందనుకో, ఆ నాలుగు మంత్రాలు చదివించటానికి ఈ చాక్లెట్ ఉపయోగపడితే మంచిదే కదా! అంచేత మీకు ప్రమోషన్ వస్తే ఏదో పదిసార్లు కాస్త మంచి మార్గంలో వెళ్తే బానే ఉంటుంది గానీ, ప్రమోషన్ వచ్చాక దానిపై ప్రమోషన్ కావాలి, నాకు హక్కున్నా లేకపోయినా, సీనియారిటీ ఉన్నా, లేకపోయినా రకరకాల కారణాలు పెట్టి మిగతావాళ్ళను తొక్కేసి నేను ముందుకు వెళ్ళాలి, అలా చేస్తే సాయి చాలా గొప్పవాడు. అలా చెయిలేదనుకో, ఓసీ ఈ సాయేనా సత్యసాయి ఉన్నాడు. సత్యసాయి యేనా ఇంకోడెవడో ఉన్నాడు. వెళ్తూ ఉంటాం అలాగ.

## సైనికుడు లాభం చూడడు

వద్దు మనము ప్రజల్ని ఈ భ్రమలోంచి బయటపడేద్దాం. భ్రమలోంచి బయటపడేయటానికి మొట్టమొదట మనం నేర్చుకోవల్సింది ఏంటీ అంటే గురువు నుంచి ఏమీ అడగను. ఇది మొదటి సంకల్పం. ఇలా తీసుకోగలిగేవాళ్ళు యుగసైనికులుగా రండి. మీ బాధ్యత ఆయన తీసుకుంటాడు అన్నది నిర్వివాదము. తీసుకోలేకపోయినా మనకు అనవసరం. ఆయన తీసుకోలేదే, నేను యుగసైనికుడుగా చేరాను కదా నాకేం లాభం? సైనికుడు లాభం చూడ్డు. ప్రాణం ఇచ్చేస్తాడు. ఆ దమ్మున్నవాళ్ళు దగ్గరికి రావాలీ అని నా కోరిక. అంచేత మిగతావాళ్ళు అందరూ ఆటోమేటిగ్గా కట్. ఏవిధమైన గూడా నా స్వార్థ ప్రయోజనాల కోసము గురువు ఏం చేశాడు అనే ఆలోచన వచ్చిందనుకోండి మీకు, నా దగ్గరకు రావలసిన అవసరంలే.

## బాధలకు ఏం లేదా సొల్యూషను?

కానీ మరి కష్టాలున్నాయి గదా, బాధలున్నాయి గదా!! మరి ఆ బాధలకు ఏంటి సొల్యూషను? మరి మీ దగ్గర ఏం లేదా సొల్యూషను? మిగతా అందరికంటే గూడా చాలా పెద్దదైనటువంటి సొల్యూషనుంది. స్మర్తుగామి సిద్ధక్షేత్రము. అక్కడకు వ్రాసుకోండి మీరు. ఏ గురువు చెయిలేనిది ఆ సిద్ధక్షేత్రము చేస్తుంది. గ్యారంటీగా మీకు. అది



చెయలేకపోతే ఇంక ఏ గురువు చెయిలేడు. అది మెల్లిమెల్లిగా ప్రపంచానికి ఇవాళ కాకపోతే కొన్ని సంవత్సరాల తర్వాత అర్థమవుతుంది. తిరుపతి ఇప్పుడున్నటువంటి రష్ మీరు చూసుకుని 20 సంవత్సరాల క్రితం. . . . . సిద్ధక్షేత్రములో ఉన్నటువంటి వెంకయ్యస్వామి సారకాయలస్వామి, షిర్డిసాయి వాళ్ళకు దమ్ముంటే చేస్కుంటారు. వాళ్ళు చాతకాని దద్దమ్మలనుకో వాళ్ళు, నాకేంటిట? వాళ్ళను పెట్టానక్కడ, ఏదో వాళ్ళు బాగా చాతొచ్చిన మహానుభావులు అని. వాళ్ళేమన్నారు. "మీరేమీ కంగారుపడకండి, ఆర్తితో పిలిచిన వాళ్ళెవరైనా ఉంటే మేం చేస్తాము అన్నారు".

## మిలట్రీ కేంప్

కానీ ఆ ఆర్తితో ఉన్నవాళ్ళతోపాటు అక్కడ ఏం చేస్తున్నాను అంటే ఒక మిలట్రీ కేంప్ తయారుజేస్తున్నాను. మిలట్రీ కేంప్, మిలట్రీ కేంపే. ఇంక అక్కడ మిలట్రిలో, మొన్న నేను ఒక సినిమా చూశాను. ప్రతీహారా. ఏదో సినిమా మిలట్రీది. ఎవరతను నానాపటేకరా, వాడు కమాండో. కమాండో ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్. కావాలని జాయిన్ అవుతారు వాళ్ళు. కమాండో అవుదామని. వాడు పెట్టే హింసకి తట్టుకోలేక పారిపోతాడు ఒకడు. వాడితో చెప్తాడు, నువ్వు మగాడివవుతే నించో. లేదూ అంటే పారిపో! నేను చేసేది ఏం వుంది అక్కడ? అంచేత యుగసైనికులుగా మీకు దమ్ముంటే రండి. దమ్ము లేకపోతే మాత్రము నా టైము నేను మిమ్మల్ని Waste చెయినివ్వను. ఎట్టిపరిస్థితుల్లోను అదీ కండిషను.

## స్మర్తుగామి సిద్ధక్షేత్రము

అంటే నా టైము వేస్టవుతోందీ అంటే మీరు నిత్యజీవితంలో ఉండే బాధలు, నిత్యజీవితంలో ప్రాబ్లమ్స్ మరేం చెయ్యాలి? దానికి పెద్ద సొల్యూషను ఇచ్చాన్నేను. ఇప్పుడున్న స్మర్తుగామీ సిద్ధక్షేత్రం, రాబోయే 10,15 సంవత్సరాలలో మిగతా అన్ని క్షేత్రాలు పోతాయి. గ్యారంటీగా పోతాయి. ఉండవ్. అదే మిగుల్తుంది. ముందు మీరు పట్టుకుంటే సీనియారిటి. ముందొచ్చిన శ్యామా ఆ ముందొచ్చిన మహల్సాపతి బాబాకు దగ్గరైపోయారు. ఎందుకు దగ్గరైపోయారు అంటే వాళ్ళేం భగవద్భక్తులు కాదు, ముందొచ్చారు దగ్గరికి ఎవరూ లేనప్పుడు. నేను ఎప్పుడూ చెప్తూ ఉంటాను కదా, నేను 61 లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు వ్రాస్తునప్పుడు 44-45 పర్సంట్ వస్తే బెనారస్ హిందూ యూనివర్సిటీలో మెడిసిన్ సీటు వచ్చేసేది. నువ్వు జాయిన్ అవ్వయ్యా అంటే నేను జాయిన్ అవలా. నాకొద్దులే నీ మెడిసిన్ సీట్ ఎందుకన్నా. ఇప్పుడూ, మీరు 20 వేలు పెట్టి ముందు రెసిడెన్సియల్ కాలేజిలో జేర్పించాలి. జేర్పించాక ఏమీ గ్యారంటీ లేదు మీకు మెడిసిన్ సీటు వస్తుందీ అని.

అంచేత ఆ స్మర్తుగామీ సిద్ధక్షేత్రాన్ని మీరు ఎలా ఉపయోగించుకుంటారు అన్నది మీ ఇష్టం. పూర్తిగా ఉపయోగించుకోండి. నాకేమీ అబ్జక్షన్ లేదు. కాని కండిషనుంది. ఏంటా కండిషను, మీరేవైనా కోరుకోండి. కోరుకున్నది మీకు సంబంధించినదే అయ్యుండాలి తప్ప ఇతరులకి హాని కలిగించేది అయ్యుండ కూడదు. వాడికి ప్రమోషన్ రాకూడదు నాకే ప్రమోషన్ రావాలీ అని మాత్రం అడక్కండి. నాకు ప్రమోషన్ రావాలి అని అడగండి ఏమీ అభ్యంతరంలే. ఏవైనా అడగండి. నేను ప్రైమ్‌మినిస్టర్ ఆఫ్ ఇండియా అయిపోవాలి అని అడగండి. నాకేం అభ్యంతరంలే. ఎంచేతంటే చేసేదివాళ్ళు. చేస్తారో, చెయిరో నాకేం. కాని మీరు ఏవైనా అడగొచ్చు అని బ్లాంక్ చెక్ వాళ్ళు ఇస్తున్నారు. స్మర్తుగామి సిద్ధక్షేత్రంలో. టూ, గురుసత్తా, స్మర్తుగామి సిద్ధక్షేత్రము, కాకిపాయి, (వయా) కలువాయి, నెల్లూరు డిస్ట్రిక్ట్. పిన్‌కోడ్ (534 343) వేసేయండి. ఆ ఉత్తరం తీసుకెళ్ళి ధునిలో వేస్తాం మేం. ఇంక మీకు తెలియాలి, వాళ్ళకు తెలియాలి. వాళ్ళకు చాతకాకపోతే నాకూ చాతకాదు. ఇప్పుడు ఓ షిర్డీసాయి, ఓ వెంకయ్యస్వామి, ఓ సారకాయలస్వామి చేయలేంది నేనూ చెయిలేను గదా! వాళ్ళు చెయిటానికి రడీ అని ప్రతిజ్ఞాబద్ధులై ఉన్నారు వాళ్ళు. ఈ రెండు వందల సంవత్సరాలో, మూడు వందల సంవత్సరాలో ఎంతవరకో. వాళ్ళు ఎప్పుడు వరకు అనుకున్నారో, వాళ్ళ కాలపరిమితి మనకంటే చాలా ఎక్కువ. కొన్ని వేల సంవత్సరాల వరకూ వాళ్ళు అనుకున్నారు చేస్తాం అని. మన అదృష్టం ఆ టైమ్‌లో పుట్టాం మనం. చూశారా, ఒకోసారి ఆ రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ అదీ వస్తే ఖైదీలను విడుదల చేసేస్తారు. ఆ టైమ్‌లో రెండు రోజుల ముందు జైలుకి వెళ్ళాడనుకో ఎవడైనా, వాడు అదృష్టవంతుడు. 14 యేళ్ళు వాడి మీద ఇదున్నా గూడా రెండు రోజుల ముందు వెళ్ళాడు జైలుకి. వదిలెయ్‌మన్నాడు. గవర్నమెంటు ఆర్డర్ వచ్చేసింది. వదిలేశారు. అలాంటిది, "స్మర్తుగామి సిద్ధక్షేత్రము".

## మూడు రోజుల ద్రవాహారము - గురుచరిత్ర పారాయణ

ఉత్తరాలు వ్రాసుకోండి. కానీ ఉత్తరాలు వ్రాసుకుంటే పనయిపోతుందా, అవదు. ఇంకో పనిజెయ్యాలి మీరు. మూడు రోజులు నిరాహారంగా ఉండాలి. **Liquid diet** మీద ఉండాలి. గురుచరిత్ర పారాయణ పూర్తి చెయ్యాలి. ఏ గురుచరిత్ర అయినా అభ్యంతరంలే. **Any guru.** రోజుకో పారాయణ చెయిగలుగుతే ఓ.కె. కష్టం. మూడు రోజుల్లో అయిపోతే చాలు. ఇదేంటి అక్కడకు వెళ్లలేని వాళ్ళు. వెళ్ళగలిగేవాళ్లు మీరు స్వయంగా వెళ్ళండి. అక్కడ Post మీరే స్వయంగా ధునిలో వేసుకోండి. ధుని చుట్టూ ప్రదక్షిణలు ఏవో చేసుకోండి. అక్కడుండండి మూడు రాత్రుళ్ళు. Same Rules. మేం ఉండలేమండి ద్రవాహారం మీద. అవుతే స్మర్తుగామి సిద్ధక్షేత్రానికి వెళ్ళకండి. కన్సషన్స్ లేవు. నా దగ్గర అసలు కన్సషన్స్ రావు ఇక్కడ.

## గురువుల చేతిలో వజ్రాయుధంగా మారండి

కానీ ఇక్కడేంటి, All are welcome. కానీ ఇప్పటిలాగా కాదు. వచ్చారూ అంటే పొద్దున్న 6 గంటలకు లేచారూ అంటే కమాండో ట్రైనింగే. నడుం విరిగిపోతుంది. కాళ్ళూ చేతులూ పడిపోతాయ్, తల తిరిగిపోతుంది ముక్కులోంచి నెత్తురు కారుతుంది. నేను చెయిగలిగేది ఏంటే. మీరు దానికి Prepare అవుతేనే ఇక్కడకు రండి. 50 కి. ఆ కార్యక్రమం నవంబర్ ఫస్ట్‌వీక్ లోపల నేను రడీ చేస్తా, ఇక్కడ కొచ్చేవాళ్ళు ఏం చెయ్యాలో. కాని దానికి రండి. కమాండోజ్‌గా మారండి. ఏంటి కమాండోజ్ అంటే, గురువుల చేతిలో వజ్రాయుధంగా మారండి. చాలా టైమ్ వేస్ట్ చేశాం ఇప్పటికే మనము. ఇంక టైమ్ వేస్ట్ చెయిటానికి లేదు.

## గురువుగారు ఎలాంటి పరిస్థితుల్లో చేశారు?

మీ సొంత ప్రాబ్లమ్స్ ఏమిటి, మీ జీవితాలు ఎలా ఉన్నాయి, దాంతో నాకు సంబంధం లేదు. గురువులకీ సంబంధంలే. వివేకానందకి ప్రాబ్లమ్స్ లేవా, షిర్డీసాయికి ప్రాబ్లమ్స్ లేవా, సత్యసాయికి ప్రాబ్లమ్స్ లేవా? Life History చూడండి. వాళ్ళకీ ఉన్నాయి ప్రాబ్లమ్స్. కానీ ఆ ప్రాబ్లమ్స్ అవుతే మేం చేస్తాము, అది ఎప్పుడూ జరిగే పనికాదు. ఏ జన్మలోనూ మీ ప్రాబ్లమ్స్ తీరవు. ఏదో ఒకటి ఉంటుంది. అంచేత మీ Problems, Let and go to hell. ప్రాబ్లమ్స్ గురించి మనం చర్చించుకోం. ఉంటాయి ప్రాబ్లమ్స్ దానికేం ఉంది.

గురువుగారు ఎలాంటి పరిస్థితుల్లో చేశారు? స్వాతంత్ర్య సంగ్రామంలో ఎలా పనిచేశారు ఆయన? స్వయంసేవకుడుగా పనిచేశాడు. లీడర్‌గా కాదు. స్వయంసేవకుడుగా పనిచెయిటం అంటే ఏంటో ఆయనే వ్రాసుకున్నాడు గదా! బట్టలు ఉతికేవాడు లీడర్స్‌వి. వాళ్ళకు వంట వండి పెట్టేవాడు. వాళ్ళు లెటర్స్ ఇస్తే ఆ లెటర్స్ ఒక ఊరు నుంచి ఇంకో ఊరుకి తీసుకెళ్ళాలి. ఎప్పుడు తీసుకెళ్ళాలి, ఇప్పుడులా కాదు హాయిగా చేతులు ఊపుకుంటూ కొరియర్ సర్వీసులో వెళ్ళిపోటానికి. తను తీసుకెళ్ళాలి. ఏ పోలీస్‌వాడి చేతిలో అయినా పడితే చావగొడతాడు. బ్రిటీష్ రూల్ అది. కాంగ్రెసు కార్యకర్త, తంతారు పట్టుకుని. అది చేస్తూ అనుష్టానాలు చేశాడాయన. రోజుకి 8 1/2 గంటలు ....... మీకేం కష్టాలున్నాయి ఇప్పుడు? ఏమీ కష్టాల్లేవు. అంతా మనం అనుకున్న కష్టాలే తప్ప. పిల్లలు చిన్నవాళ్ళండి, పిల్లలు పెద్దవాళ్ళండి. ఉంటారు పిల్లలు. అసలు ఇది కాకపోతే ఇంకోటి ఉంటుంది, ఇంకోటి కాకపోతే ఇంకోటి ఉంటుంది. అసలు ఏమీ మీరు ఆలోచించటానికి వీల్లేదు. మీరు ఎలా వీలుకలగజేసుకుంటారో, ఎలా ఏంజేస్తారో? వీలు దొరకదు, కలగజేసుకోలేము. ఓ.కె. ఈసారి మళ్ళీ ఇంకో జన్మ ఎత్తినప్పుడు, కలుసుకున్నప్పుడు, వీలుంటే అప్పుడు ఆలోచిద్దాం. ఇప్పుడు మాత్రం వీలున్నవాళ్ళే. వీలున్నవాళ్ళకి ఆ కమాండోజ్ లాగా ట్రెనింగ్, ఉన్నవాళ్ళకి.

## అంతకంటే హాయిగా పడుకోవటం నయం

ఉత్తినే ఈ సాధనలు చేసుకుంటూ, దత్త ప్రదక్షిణలు చేసుకుంటూ, సూర్యనమస్కారాలు చేసుకుంటే ఏం లాభం మనకి. ఈ విధంగా లొంగదీసుకున్నటువంటి శరీరము, ఈ రకంగా లొంగదీసుకున్నటువంటి ఇంద్రియాలు, ఈ రకంగా లొంగదీసుకున్నటువంటి మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు గురువుగారి పనికి ఉపయోగపడాలి. అంతేకదా! లేకపోతే ఉత్తినే సూర్యనమస్కారాలు ఎందుకు? అంత కంటే హాయిగా పడుకోటం నయం. ఉత్తినే



నమస్కారాలు వేస్ట్ అసలు. ఎందుకు చేస్తున్నాం ఈ నమస్కారాలన్నీ? వాళ్ళ పనికి ఉపయోగపట్టానికి. వాళ్ళ పని ఏమిటి? ఏం చేద్దాం అన్నది ఇంక Month by month ఇస్తానేను నీకు ప్రోగ్రామ్. ఈ నెల్లో ఇది పూర్తి చెయ్యాలి అని.

## మీకు రిఫరెన్సు ఇస్తాను

ఎంచేతంటే మీరు చదువుకుని, మీరు నిర్ణయించుకుని ఇది మీరు చేసుకునేంత టైమ్ లేదు ఇప్పుడు. టైం ఎక్కడుంది మీరు పుస్తకాలన్నీ చదివే అంత? నేను చదివున్నాను గనక నేను మీకు రిఫరెన్సు ఇస్తాను. మళ్ళా నా సొంత కవిత్వమేమో అని మీరెప్పుడూ గూడా Test చేస్తూ ఉండండి. ప్రతీ మనిషీ ఎప్పుడయినా, ఏ క్షణంలో అయినా భ్రష్టుడయిపోవచ్చు. నేను కూడా భ్రష్టత్వం చెందవచ్చు. కానీ నేను భ్రష్టత్వం చెందిపోతే గురువుగారు భ్రష్టుడవరు. వెంకయ్యస్వామి భ్రష్టుడవడు, షిర్డీసాయి భ్రష్టుడవడు, వాళ్ళ లక్ష్యాలను మీరు మరవకండి. అంచేత నేను ఏంజేస్తాను, నేను చేసేటటువంటి కార్యక్రమాలకి బ్లావెట్‌స్కీ చెప్పిందా లేదా, C.V.V. అలా చెప్పాడా లేదా, షిర్డీసాయి అలా చెప్పాడా లేదా, వెంకయ్యస్వామి అలా చెప్పాడా లేదా, రామకృష్ణ పరమహంస అలా చెప్పాడా లేదా, శారదామాత అలా చెప్పిందా లేదా, శ్రీరామశర్మ ఆచార్య అలా చెప్పారా లేదా, అరవిందో అలా చెప్పాడా లేదా చూస్కోండి మీరు. శ్రీకృష్ణుడు గూడా అర్జునుడికి గీతోపదేశం చేస్తోన్నప్పుడు, నేను చెప్తున్నాను అన్లే. శ్రీకృష్ణుడు చెప్పొచ్చు చాలా హాయిగా. కానీ ఏం చెప్పాడు, ఇమం రాజర్షియోవిదుః రాజర్షులు అలా చెప్పారు. దానిని నేను కంటిన్యూ చేస్తున్నాను.

## కొన్ని మహావృక్షాలు ఆంధ్రాలో పాతిపెట్టాను

మధ్యలో నేను దారి తప్పాననుకోండి, మీకు అథారిటీ ఎవరు? నేను దారి తప్పానో లేదో మీకు ఎవరు చెప్తారు? ఆ రాజర్షులే చెప్తారు. శ్రీరామశర్మ ఆచార్యా చెప్పాడా లేదా నేను రిఫరెన్సు ఇస్తాన్నేను, ఎక్కడ చెప్పాడో. C.V.V. ఈ మాట చెప్పాడా లేదా నేను రిఫరెన్స్ ఇస్తా మీకు. ఆ రిఫరెన్స్ మీరు చెక్ చేసుకోండి. చెప్పాడా, లేదా అని. బ్రావెట్‌స్కీ సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాసింది. సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాస్తే ప్రతీచోటా ఆవిడ రిఫరెన్స్ ఇచ్చింది. ఫలానా వాళ్ళు ఇలా చెప్పారు, ఫలానా వాళ్ళు ఇలా చెప్పారు అని. ఆ రిఫరెన్స్ ఓ మహాపుస్తకం అయింది. ఉద్గ్రంథం అయింది. ఆ పుస్తకం చూపించమ్మా. సీక్రెట్ డాక్ట్రిన్. అంచేత ఏంటి, ఆ రిఫరెన్స్‌లు ఇంపార్టెంట్ మీకు. ఇది నేను చెప్తే ఇంపార్టెంట్ కాదు. శ్రీరామశర్మ ఆచార్య చెప్తే ఇంపార్టెంట్ కాదు. ఎందుకు ఇంపార్టెంట్ అయిందీ, ఋషులు ఇలా చెప్పారు. ఆ కార్యక్రమాలకు నేను నర్సరీగా చేశాను. ఆయన నర్సరీ నుంచి కొన్ని మహావృక్షాలు తీసుకొచ్చి పాతిపెట్టాను నేను ఆంధ్రాలో.

## వాళ్ళు గుళ్ళు కట్టిస్తారని మనం చేయటం లేదిది

ఇది ఇదంతా ఏంటంటే కేవలం ఆవిడ సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాయటానికి ఉపయోగించుకున్నటువంటి బుక్స్, రిఫరెన్స్ బుక్స్ పేర్లవి. వాళ్ళు ఏం చేశారు, సీక్రెట్ డాక్ట్రిన్‌ని పబ్లిష్ చేసే ముందు ఆ లైబ్రరీస్‌కి వెళ్ళి ఇలా వ్రాసినట్టు ఆ పుస్తకాల్లో ఉందా లేదా? లేపోతే ఒప్పుకోలేదు. అంతా చేసి ఇంత పుస్తకంలో ఒకే ఒక తప్పుడు రిఫరెన్స్ ఇచ్చిందావిడ కావాలని. ఏంటిచ్చిందావిడ, ఇది 123 పేజీలో ఉంది అందావిడ. అది 123 పేజీలో లేదది, 321లో ఉంది. ఎందుకు 321లో ఉంది అంటే ఈ వెంకయ్యస్వామి కాని, షిర్డిసాయి కాని, మనము సూర్యనమస్కారాలు చేస్తోన్నప్పుడు ఏం చేస్తున్నాం మనం, వెనక్కితల వంచుతాం. మనం గూడా తలక్రిందులుగా వేళ్ళాట్టానికి ట్రై చేస్తున్నాం. అది నేర్చుకోండి మీరు. ప్రకృతికీ, ప్రపంచానికీ ఎగెనెస్ట్‌గా మనం జీవిస్తున్నాం. మనం చేసే పన్లు ఎవరూ హర్షించరు. మనం చేస్తోన్న దానికి ఎవరూ తాళాలు వెయ్యరు. మనం చచ్చిపోయాక మనకి గుళ్ళు కట్టిస్తారు. వాళ్ళు గుళ్ళు కట్టిస్తారని మనం చెయటం లేదిది. ఇది ఎందుకు చేస్తున్నామూ అంటే ఇది మంచిది కనక. దీని మీద మనకి నమ్మకం ఉంది కనక. ఎవరి మీద నమ్మకం ఉంది మనకి, షిర్డీసాయి మీద నమ్మకం ఉంది, వెంకయ్యస్వామి మీద నమ్మకం ఉంది, శ్రీరామశర్మ ఆచార్య మీద నమ్మకం ఉంది. C.V.V. మీద నమ్మకం ఉంది. అరవిందో మీద నమ్మకం ఉంది కనక చేస్తున్నాం ఇవి. అంతే. ప్రజలకి అర్థం అవుతుందా లేదా, వాళ్ళు మనతోపాటు వస్తారా లేదా? వాళ్ళు చాలా బాధ్యతగల వ్యక్తులు కనక వాళ్ళ బాధ్యతలన్నీ వాళ్ళు నిర్వర్తించుకుంటూ ఉంటారు, చస్తారు. చచ్చిపోయాకా వాళ్ళెవర్నీ గుర్తుంచుకోటం లేదు.

## ఖచ్చితంగా మనం ప్రపంచానికి ఎదురీదాలి

ఎవర్ని గుర్తుంచుకుంటున్నాం? వీళ్ళని గుర్తు చేసుకుంటున్నాం మనం. మనని వాళ్ళు రాబోయే తరాలు అలా గుర్తుచేసుకుంటారా, చేసుకోరా? తెలీదు హిమాలయాలలో ఎంత మంది ఋషులు ఉన్నారో, వాళ్ళు ఎన్ని రకాలుగా హెల్ప్ చేస్తున్నారో వాళ్ళ పేర్లు గూడా మనకి తెలియవ్. ముందున్న వాళ్ళ పేర్లు తెలుస్తాయ్. ఓ మెహర్‌బాబా పేరు తెలుసు మనకి. కానీ ఆ మెహర్‌బాబా వెనకాతల ఉన్న వ్యక్తులు మనకి ఏం తెలుసు. గురువుగారు పేరు తెలుసు. గురువుగారు గురువుగారు ఇలా ఉంటారంట! చూళ్ళేదుగా మనం, ఇలా ఉంటారుట! మరి ఆ గురువుగారు గురువుగారు అనేక మంది మహర్షుల దగ్గరికి గురువుగార్ని తీసుకెళ్ళి చేయించారు. వాళ్ళనీ మనం గుర్తుంచుకోటంలే. మనని గుర్తుంచుకుంటారా లేదా మనకి అనవసరం. కానీ ఖచ్చితంగా మనం ప్రపంచానికి ఎదురీదాలి.

## నందనవనానికి వెళదాం

ఖచ్చితంగా మనం చేస్తోన్నటువంటి పన్లకి పబ్లిక్ సహకారం ఇప్పుడు రాదు. ఇప్పుడు గదా గాంధేయ వాదులయిపోయి మినిష్టర్లు అయిపోతున్నారు అందరూ. అప్పుడు ఎవరున్నాడూ? జైళ్ళకెళ్ళటానికి. Who was prepared? మీరు ప్రిపేర్ అవుతే రండి, నాతోపాటు తీసుకెళ్ళిపోతా. ఏంటి కండిషను, మీకిచ్చే లంచం ఏంటంటే నేను, మీరు ఇలా జీవిస్తేనే అనుక్రణమూ మనం నందనవనానికి సమ్మర్‌లో వెళదాం. నందనవనానికి నేను వెళ్ళగలనో వెళ్ళలేనో నాకు తెలీదు కానీ, మీరు ఇలా చేస్తే మీరు వెళ్ళిపోతారు. ఎవరు దారి తప్పినా దారి తప్పుతాం. దానికి మనమేం జేస్తాం? చూస్కోండది, లంచం అది. డైరెక్ట్‌గా గురువుల దగ్గరికి వెళ్ళిపోదాం. బదరీనాథ్‌కి వెళదాం. బదరీనాథ్ దగ్గర షార్ట్‌కట్ ఉంది. ఒకటి హిమాలయాల్లోకి, కేదార్‌నాథ్ వేపుకి బద్రీనాథ్ నుంచి క్రింద లోయల్లో ఒక సరోవరం ఉంది. ఆ సరోవరం దగ్గర వరకు తీసుకెళ్తాన్నేను. నాకు చాతొచ్చింది అంతే. ఆ తర్వాత ఏం చేసుకుంటారు మీరు, ఎలా చేసుకుంటారు అన్నది నాకు తెలీదు. ఈసారి మాత్రము ఆ మాట తప్పకుండా నేను ఉండాలీ అంటే, అది మీ మీద అధారపడి ఉంది. నేను మాత్రం చాలా స్ట్రిక్ట్‌గా ఉంటాన్నేను కమాండోజ్ లాగా మీరు జీవించగలిగితేనే రండి.

## ఒక్కొక్క ఊరివాళ్ళకి ఒక్కొక్క బాధ్యత

మీకు ప్రాబ్లమ్స్ ఉన్నాయ్ అంటే I can't do any thing. కానీ దానికి నేను మీకు దారి చూపించా. వదిలేయ్‌లే మిమ్మల్ని నిరాధారంగా. విత్ ఏ కండిషన్. ఏంటా కండిషను నేను చెప్పిందీ, నేను చూపించిన దారి మీకు ఫలితాన్ని ఇవ్వకపోతే ప్రపంచంలో ఏ శక్తి మిమ్మల్ని ఆదుకోలేదు. స్మర్తుగామి సిద్ధక్షేత్రం, గ్యారంటీ అది. ఫిజికల్లీ ప్రపంచంలో ఇంత వరకూ పుట్టినటువంటి ఏ గురువు అయినా మీకు ఏవిధమైన సహాయం చేయగలిగితే మీకు ఆ సహాయం అక్కడ ఖచ్చితంగా లభిస్తుంది. అక్కడ ఆ సహాయం లభించ లేదూ అంటే మీకింక ఎక్కడా దొరకదు. ఇంక అంతకంటే మీకు ఓపెన్‌గా నేనేం చెప్పగల్ను. డైరెక్ట్‌గా చెప్తున్నాన్నేను. కానీ దాన్ని రక్షించే బాధ్యత గూడా మీదే. అక్కడ ఆ విగ్రహాలూ అవీ పెట్టటానికి నాకు వీలులేదు. నాకు దొరకదు. టైము లేదు. మరి దాని గురించి ఆలోచించాల్సిన బాధ్యత గూడా మీదే. ముఖ్యంగా దేవమాత గౌతమీ ట్రస్టుది. కానీ నేను కోరుకునేదేంటి గాయత్రి పరివార్ ట్రస్టు - గుంటూర్, గాయత్రి పరివార్ ట్రస్టు - హరిద్వార్, గాయత్రీ పరివార్ ట్రస్టు - ఏలూరు అన్నట్టే, దేవమాత గౌతమీ ట్రస్ట్ ప్రతీ ఊర్లోనూ ఉంటే, ఒక్కొక్క ఊరివాళ్ళకి ఒక్కొక్కటి నేను అప్పచెప్పగలుగుతాను బాధ్యత. ఒకే ట్రస్ట్ అన్నీ చేయలేదు. ట్రస్టు కాదు ఐమీన్ వ్యక్తులు. ఒకళ్లకి అన్ని పన్లూ అప్పజెప్తే వాళ్ళు మాత్రం ఏం చెయగలరు? మరి దానికి మీరేం చెయదల్చుకున్నారు? ఎలా చెయదల్చుకున్నారూ అన్నదానికి నేను నిరంతరమూ, ప్రతీ నెలా ఇంక మీకు స్వర్ణయుగంలో కానీ లేపోతే యుగసంధి ప్రబోధంలో కానీ, ఇది రెండూ కాపోతే డైరెక్ట్‌గా letter ద్వారా Some how or other మీకు ఆ మెసేజ్ అందుతుంది. ఈ నెల్లో ఇవి చెయ్యాలి అని. చేసితీరాలి ఇవి. చెయలేకపోతే చేసేదేం లేదు. చెయగలిగేవాళ్ళు ముందుకెళ్ళి పోతారు. చెయలేని వాళ్ళు వెనకబడతారు.

## ఎంతమంది వివేకానందులవుతారో?

వెనకబడతారు, ముందర పడతారు అది కాదక్కడ ప్రశ్న. ప్రశ్నేంటీ అంటే ఈ రెండున్నర సంవత్సరాలలో రాబోయేటటువంటి మార్పులు మన ద్వారానే భూమ్మీద జరుగుతాయి. ఎంచేతంటే మిగతావాళ్ళ కసలు ఆ



మార్పులు ఏంటో గూడా తెలీదు. అంచేత వాళ్లు దింపలేరు. అంచేత ఆ మార్పులు మీరు దింపటానికి సహకరించకపోతే, నేను ఖచ్చితంగా ఏ దేవతల్నో వెతుక్కుంటా. ఇంకో మూడు, నాలుగు నెల్లు మాత్రమే టైము. మహా సంక్రమణం నాటికి మీరు వచ్చేస్తే ఓ.కె. మీరు రారూ, మిమ్మల్ని ఏమీ బాధించన్నేను, మిమ్మల్ని తిట్టను, మీకు చాత కాదూ అననుగూడా. ఎంచేతంటే నాకే చాతౌతుందో చాతగాదో నాకు తెలీదు. ఆశలు ఏవుందీ, దానికేం వుంది నేను I.A.S. అయిపోవాలీ అనుకుంటాం. పరీక్ష జరుగుతోన్నప్పుడుగదా నాకు తెలిసేది నా సత్తా ఎంతో. దిగినప్పుడు గదా సత్తా తెలిసేది. అంచేత ఎవరిసత్తా ఏం వుందో ఎంతమంది వివేకానంద లవుతారో, ఎంతమంది మహానుభావులౌస్తారో, ఏమవుతారో మనమేం చెప్పలేం మనం. కానీ దానికిది ఆహ్వానం, ఫైనల్.

## బుధగ్రహం మీద సాధనా కేంప్

ఇంక టైము లేదు. ఇంక మీకు తీపి కబుర్లు చెప్పే పర్వాలేదు లెండి. మీరు చాలా మంచివాళ్ళు అని సుకృతను బుజ్జగించినట్లు నేను బుజ్జగించలేను. మిమ్మల్ని బుజ్జగించలేను అంటానికి కారణం అంటే, నా టైము అయిపోతోంది. అంచేత ఈ చిన్న, చిన్న మర్యాదలు, చిన్న చిన్న పెట్టీవి ఉంటాయ్ అవి నాదగ్గర్నుంచి ఆశించకండి మీరు. కొంచెం రఫ్‌గా మాట్లాడితే బాధపడకండి. రఫ్‌గా మాట్లాట్టం నా చాతకాని తనం అంతే. నాకు ఓర్పు తగ్గిపోయి, మీకు చెప్తున్నాను కదా. మూలాధార చక్రం జాగృతం అవ్వాలని. నాకు కుదరటం లేదు ఏం చేస్తాన్నేను. అంచేత క్షమించెయ్యండి తిడితే. కానీ పనిమాత్రం వదలకండి. రామకృష్ణ మీద కోపం గురువుల మీద చూపించుకోకండి. రామకృష్ణ చాతకానితనంవల్ల గురువుల ప్రణాళికలకి భంగం జరపక, వదిలెయండి రామకృష్ణని ఏంవుంది. ప్రణాళిక అర్థమైంది గదా! ఆ ప్రణాళిక మార్గం మీద మీరు వెళ్ళగలుగుతే మీ జీవితాలు ధన్యమైపోతాయ్. రాబోయే యుగాలలో మనం ఎక్కడుంటామో, ఏంవుంటామో చూద్దాం అది. ఇంకొక చిన్న లంచం ఏంటీ అంటే త్వరలో ఒక సాధనా కేంప్ 2001 ఆ ప్రాంతాలలో బుధగ్రహం మీద పెడదామూ అని ఒక చిన్న కోరిక. దానిగ్గూడా మీరు రెడీ కావొచ్చు. అంచేత ఇదంతా జరగాలీ అంటే మీరు చాలా ఎత్తుకి ఎదగాలి. ఈ చిన్న చిన్న విషయాలు మర్చిపోండి ఇంక. మీ సమస్యలు కుటుంబాలవి ఉండనే ఉంటాయ్. మర్చిపోండి వాటిని. మీరు ఇంత ఎత్తుకి ఎదగ్గలుగుతే, నాతోరండి తీసుకెళ్ళతా. ఒకవేళ నేను తీసుకెళ్ళలేకపోయినా గురువుగారు వీరభద్రుడు ఉన్నాడు, నేను ఎక్కడైనా పడిపోయాను అనుకోండి, మీకు లీడరుంటాడు. దారి చెప్పే వాడుంటాడు గ్యారంటీగా. అంచేత స్మర్తుగామి సిద్ధక్షేత్రాన్ని మరువకండి.

## మన గురువుగారు గర్వించాలి మనని చూసి

కాకువాయిని యుగసైనిక శిబిరంగా మార్చగలిగిన నాడే కాకువాయిలో నేను కేంప్ పెడతాను. కాకువాయికి వస్తా. కండిషను అది. యుగసైనిక సాధనా శిబిరము, మిలట్రీ కేంప్‌లాంటి ఆట్మాస్పియర్ మీరు తీసుకొచ్చి, అలాంటి అట్మాస్ఫియర్ అక్కడ మీరు తీసుకు రాగలిగితే మళ్ళా కాకువాయిలో కేంప్. వెళ్ళలేదుగా ఈసారి కాకువాయికి, అంటే అక్కడ నాకు మీ మీద ఏం నాకు కోపం ఏం లే. మీరు ఎదగండది. తక్కువ మంది, ముగ్గురే వస్తారయ్యా, ఓ.కె. ఎవరూ ఉండరు. మనమే కూర్చుందాం. గాలిలో ఇలా చేతులు ఊపుకుంటూ కూర్చుందాం. సత్యసాయి, షిరిడీసాయి ఏంచేసేవాళ్ళు చేతులు ఊపుతూ కూర్చునేవారు. తరువాత కదా రష్ వచ్చింది. కాని ఎందుకు ఆ రష్? పనికిమాలిన రష్! ఏం చేసుకుంటాం ఆ రష్‌ని, నాలిగ్గీసుకోవటానికి. ఆయన కెవరైనా ఉపయోగపడుతున్నాడా? మనకి మాత్రం మన గురువుగారు గర్వించాలి మనని చూసి. ఇదయ్యా దొరకాలీ అంటే అని, మిగతా గురువులందరూ పీక్కోవాలి మనని చూసి. . . . వీడు మా శిష్యుడంటే మా శిష్యుడూ అని. సరేనా. స్వస్తి. అది గుర్తుంచుకోండి. కాకువాయి, ఎంత తొందరగా మీరు యుగసైనికుల శిబిరం నిర్వహిస్తారో, మిలట్రీ కేంప్ లాగే ఎరేంజ్ చేయండి. గుడారాలు ఎరేంజ్ చేయండి. కేంప్ మీద Flags, మిలట్రీ కేంప్ మీరు చూస్తారు గదా, మహాభారతం వాటిలో. అచ్చు అదే మోడల్ దింపండి. అలాగే దింపండి. ఎంత మందో నాకనవసరం. కానీ కేంప్ లోపలికొచ్చాక కంప్లీట్ మౌనం. ఆ కండిషన్స్ అన్నీ నేను నవంబర్ ఫస్ట్ వీక్ లోపల మీకందిస్తాను. సరేనా. స్వస్తి. అదీ చెప్పదల్చుకున్నది.

శుభం

# యజ్ఞవిద్య - మేధాయజ్ఞములు

(గోమేధ, సర్వమేధ, నరమేధ, అశ్వమేధ యజ్ఞములు)

(ది. 30, 31 డిశంబరు 1995లో శంకరమఠం, హైదరాబాదులో జరిగిన కార్యక్రమములో మాష్టారు యజ్ఞవిధానముపై యిచ్చిన వివరణ. సేకరణ - కుమారి యు.వి. రమణకుమారి, కుమారి ఆర్. సీత)



**దాదా గురుదేవులు**

విశ్వపు ఆధ్యాత్మిక మహామహాలనే నడిపిస్తూ సమస్త మానవాళికి శాంతిని అందివ్వాలని పరితపించే ఓ ప్రేమ సాగరా! మీ కు ఏ విధంగా మా భక్తిని తెలియజేయగలం ప్రభూ!

## లోతుగా శ్వాస తీసుకుని - పూర్తిగా వదలండి

నిన్న మొన్న ఆధ్యాత్మిక జీవితములో మనము ఏ గురువు యొక్క శిష్యులమైనా ఏ దేవత యొక్క ఉపాసన చేస్తోన్నా మనము తీసుకోవలసినటువంటి రెండు ముఖ్యమైనటువంటి జాగ్రత్తల గురించి మాట్లాడుకున్నాం మనం. అది ఏంటి అంటే మొట్టమొదట మన శ్వాస మారాలి.మనము ఊపిరి పీల్చుకునేటటువంటి విధానం మారాలి. ఈ విధానాన్ని మార్చుకోకుండా మనము ఎంత గొప్ప ఆధ్యాత్మిక సాధనలు చేసినా ఫలితాలు అనుకున్నంత ఉండవు అన్నది మొట్టమొదట రోజు మనము మాట్లాడుకున్నది. దాని కొరకు ప్రాణాయామ పద్ధతుల గురించి నేను వివరించలేదు. నేను చెప్పినదేమిటి అంటే నేటి మానవ సమాజము ఎంత ఉపరితలములో జీవిస్తోంది అంటే ఏ విషయము గురించి కూడా ధీర్ఘమైనటునంటి ప్రయాస చేసి విషయాన్ని తెలుసుకోవాలీ అనేటటువంటి ప్రయత్నం లేదు. Every thing ఇన్స్టెంట్, ఇన్స్టెంట్ కాఫీ, ఇన్స్టెంట్ సాంబార్ అంతా ఇనిస్టెంటే. మాకు ఓపిక లేదు తయారుచేసుకోవటానికి. 30 రోజుల్లో . . . . . . . . . 30 రోజుల్లో Law graduate అవటం ఎలా? అంతా ఏ వెరీ ఫాస్ట్ లైఫ్, ఈ వెరీ ఫాస్ట్ లైఫ్ అయిపోవటం వల్ల మనం ఏమనుకుంటున్నాము అంటే మనము జీవితములోని అనేక అందమైన అనుభూతులకు దూరమైపోతున్నాం మనం. లోతుగా వెళ్ళలేక పోతున్నాం మనం. లోతుగా వెళ్ళటానికి కారణం మనం ఏం చెప్పుకుంటున్నాము అంటే నేడు సామాజిక పరిస్థితులు అనుగుణ్యంగా లేవు. చాలా ఫాస్ట్ , ఫాస్ట్, ఫాస్ట్ లైఫ్ కెళ్ళిపోయాము. అందువల్ల మేము ఇలా జీవించలేక పోతున్నాము అనుకుంటే మన ఋషులు చెప్పేది ఏంటీ అంటే అది శుద్ధ తప్పు.



ప్రపంచాన్ని, పరిస్థితుల్నీ నిర్దేశించ వలసిన వాడివి నీవు. నీవల్ల ప్రపంచం మారాలి తప్ప, నీవు ఉన్నచోట ప్రపంచం మారాలి. ఒక ఋషి ఆశ్రమం అంటే కారణం ఏం చెప్పాడు వాల్మీకి ఉదాహరణ ఇస్తూ ఆవు, సింహము ప్రక్కప్రక్కనే నీళ్ళు తాగాలి. వాటి వైరభావం పోవాలి. అప్పుడది ఆశ్రమం అనిపించుకుంటుంది. కాని ఆశ్రమం లోనే వైరభావాలు పెరుగుతూ ఉంటే, తప్పు ఎక్కడ జరుగుతోంది అన్నది ఆలోచిస్తే ఋషులు చాలా సింపుల్‌గా చెప్పేది, మీరు ఊపిరి సమానంగా పీల్చుకోవటం లేదు. మీరు కాస్త ఊపిరిని సవ్యంగా పీల్చుకుంటే, లోతుగా పీల్చుకుంటే జీవితపు లోతుల్లోకి ప్రవేశించగలరు. ఎంత పెద్ద భవంతి మీరు కట్టుకోవాలీ అనుకుంటే ఎన్ని అంతస్థులు మేడ మీరు కట్టుకోవాలీ అనుకుంటే అంతలోతుగా పునాది తవ్వాలి. అసలు నేను పునాదినే తీసుకోను చాలా పెద్ద మేడ కట్టేస్తాను' అనుకుంటే సంభవము కానట్టే, ఆధ్యాత్మిక జీవితములో ప్రవేశించ దలచుకున్న ఎవరైనా వారు ఏ మతానికి సంబంధించిన వారు, ఏ గురువుకి సంబంధించిన వారు, ఏ దేవతను ఉపాసన చేస్తున్నారు అన్నది ముఖ్యం కానే కాదు. ముఖ్యం ఏంటి అంటే మీరు ఎంత లోతుగా శ్వాస పీల్చుకొనగలుగుతున్నారు. అందువల్ల మొట్టమొదటి రోజు నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాన్నేను ఏంటంటే స్లో, డీప్, రిథమిక్ బ్రీతింగ్ అలవాటు చేసుకోండి. ఎప్పుడైనాసరే. మీ శ్వాస ఎలా ఉండాలీ అంటే నెమ్మదిగా ఉండాలి. లోతుగా వెళ్ళాలి. మీ హృదయాల లోతుల్లోకెళ్ళి ఊపిరి తిత్తుల్లోపలికి వెళ్ళాలి. వెళ్ళినటువంటి గాలిని మీరు మళ్ళీ పూర్తిగా బయటకి వదిలెయ్యండి. కేవలము ఈ చిన్న అలవాటు మీరు మార్చుకోగలుగుతే, విషయం పరిజ్ఞానంలో ఎంత లోతులకు మీరు వెళ్ళగలరో మీకే అర్థమవుతుందది. అది చెప్తే వచ్చేది కాదది. చాలా మంది నన్ను ఈ మధ్య కాలంలో ఇక్కడే అడిగిందేంటంటే మీ అనుభూతులు ఏంటి? నా అనుభూతి ఇదే. ఎంత లోతుగా మీరు శ్వాస పీల్చుకోగలుగుతే ఒక విషయం మీద అంత లోతుగా మీరు చర్చించగలుగుతారు. అనుభూతి తెచ్చుకోగలుగుతారు. చేసి చూడండి. Put it into ప్రాక్టీస్. ఎంత గొప్ప విషయమైనా ఆచరణలో లేకపోతే ఉపయోగం ఉండదు. ఇది మొదటి రోజు శ్వాస గురించి చెప్పుకున్నది.

## గాయత్రీ మంత్రము

రెండవ రోజు నిన్న నేను గాయత్రీ మంత్రం గురించి చెప్పాన్నేను మీకు. గాయత్రీ మంత్రం గురించి చెప్తూ, ఆధ్యాత్మిక జీవితము యొక్క పునాది మీరు ప్రకృతికి ఎంత దగ్గరగా జీవిస్తారో దాని మీద ఆధారపడి ఉంటుంది. దయచేసి ఇది గుర్తుంచుకోండి. మీరు ఎన్ని స్తోత్రాలు చదివారో ఎన్ని అనుష్టానాలు చేశారు అన్నది అంత ముఖ్యం కాదు. ప్రకృతికి ఎంత అనుగుణ్యంగా మీరు జీవించగలిగారు అని చెప్తూ ఈ ధనుర్మాసము యొక్క ప్రాముఖ్యతను కూడా తెలుపుతూ గాయత్రీ మంత్రంలోని మూడు విషయాలు నిన్న మీకు చెప్పాను నేను.

**వేదమాత** : వేదమాత అంటే అన్ని జ్ఞానాలకి సకల విజ్ఞానాకి ఏది అవుతే తల్లో అది గాయత్రి. మనం అన్ని విజ్ఞానాలు సంపాదించుకోవాలి అంటే అన్ని విషయాలు మన అనుభూతిలోకి రావాలి అంటే శ్వాస ముఖ్యం. మనం బతికి ఉంటే ముందు ఊపిరి పీల్చి వదులుతూ ఉంటే అనుభూతులు వస్తూ ఉంటాయ్. ఊపిరే లేకపోతే అనుభూతే ఉండదు కనక మొత్తము శాస్త్రవిజ్ఞానము, వేదశాస్త్ర విజ్ఞానమని, లాహిరీ మహాశయుల వారి భాషలో చెప్పాలి అంటే శ్వాసని అస్త్రముగా ఉపయోగించుట శాస్త్రము. అని ఆయన నిర్వచించారు. శ్వాసని మీరు ఉపయోగించుకోండి నాయనా చాలు అని ఇది వేదమాత జ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి మీరు ఉపయోగించుకోవల్సినటువంటి మన అందరికి ప్రకృతి అందచేసినటువంటి అస్త్రము శ్వాస. లోతుగా పీల్చుకోండి. నా మాటలు వింటున్నప్పుడు కూడా మీరు ట్రై చేయండి ప్రాక్టీస్ చేయండి. అలవాటుపడి పోవాలి దానికి ఇది వేదమాత.

**దేవమాత** : వేదమాత తర్వాత దేవమాత గురించి చెప్పాన్నేను. కలలు కంటం నేర్చుకోండి. ఇది నాకు సంభవం అవుతుందా అని ఆలోచించి ఉంటే ఏదీ సంభవం అయ్యుండేది కాదు. 1878 లో ఎప్పుడో మొట్టమొదట సారి రైల్వే ట్రాక్ వేశారు. ఇయర్ కరక్ట్‌గా గుర్తులేదు నాకు. దాని Centenary celebration ఓ 10, 15 యేళ్ళ క్రిందట జరుపుకున్నారు. అమెరికాలోనూ జరుపుకున్నారు ఇండియాలోనూ జరుపుకున్నారు. ఆ centenary . . . . సెలబ్రేషన్స్ గురించి అనేక వార్తలు ఇస్తూ అలనాడు జఫర్‌సన్ అనేటటువంటి ఒక సైంటిస్ట్ 1878లో చాలా ఫేయస్ సైంటిస్ట్, ప్రెసిడెంట్ ఆఫ్ అమెరికాకు ఉత్తరాలు రాశాడు. రైల్వే గురించి ఉత్తరం వ్రాశాడు. ఏమని వ్రాశాడు అంటే 15 మైళ్ళ వేగం కంటే రైలు నడుస్తే రైల్లో ఎక్కిన ప్రయాణీకులు అందరూ ఊపిరి ఆడక చచ్చిపోతారు కనక మీరు దయచేసి

ప్రజల యొక్క జీవితాలను దృష్టిలో ఉంచుకుని వారు చచ్చిపోకుండా ఉండాలీ అంటే మీరొక రిజల్యూషన్ పాస్ చేయండి. No Train Should move at a rate faster than 15 miles per hour......సైంటిస్ట్ వ్రాశాడు, జఫర్‌సన్ ..... అనేటటువంటి సైంటిస్ట్ అమెరికన్ ప్రెసిడెంట్‌కి ఆ కాలంలో వ్రాశాడు. ఇప్పుడూ 500 కి.మీ. వేగంతో వెళ్ళే బులెట్ ట్రైన్‌లు వస్తే మనకు సరిపోవటం లేదు. ఇంకా ఏమైనా ఫాస్ట్‌గా ఉంటే బావుణ్ణే అనుకుంటున్నాం. కలలు కనగలిగితే గాయత్రీ మంత్రం యొక్క దేవమాతా స్వరూపమును మనము అర్థం చేసుకోగలం. కలలుగంటం నేర్చుకోవాలి కలలు గంటం లేదు మనం. 1902 లో ఇద్దరు బ్రదర్స్, రైట్ బ్రదర్స్ అని చెప్తూ ఉంటాం మనం. వాళ్ళు మొట్ట మొదటసారి విమానాన్ని 2 ని॥లపాటు ఆకాశంలో ఎగరేయగలిగారు, First time. కానీ దీని వెనకాతల లియనార్డో విక్కీ, ఒక ఇటాలియన్ సైంటిస్ట్. అతను ఆర్టిస్ట్‌గా ఎక్కువ మందికి పరిచయమే తప్ప సైంటిస్ట్‌గా ఎక్కువ మందికి పరిచయము కాదు. అతని యొక్క కాగితాలు తిరగేస్తూ ఉంటే ఏరోప్లేన్ ఎలా నిర్మించాలీ అని అనేక స్ట్రక్చర్స్, డయాగ్రామ్స్ దొరికాయ్. అతను 15వ శతాబ్దము వాడు అంటే 16 వందలు Something. అంటే అతను 1902 కంటే 300 సం॥లు క్రిందటే మనిషి ఎగురుతే బావుంటుంది అనేటటువంటి ఒక వూహలో ఉన్నాడు. ఎవరూ తనని సమర్థించలేదు. తన ప్రయత్నాలు తను చేస్తూనే ఉన్నాడు. అనేక మంది అనేక రకాలుగా వాళ్ళ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. నవ్వేవాళ్ళు నవ్వుతూనే ఉన్నారు. అసంభవం అని చివరికి 1902లో అది సంభవమేమో అనిపించింది. ఈనాడు ఏరోప్లేన్ మన సామాజిక జీవితములో ఒక అభిన్న అంగం. ఆ శబ్దం వినకుండా కనీసం హైదరాబాద్ వాసులు జీవించ లేరేమో, వాళ్ళు అలవాటుపడిపోయారు ఆ సవుండికి. అంచేత కలలు గంటము అనేది ఎలాగా నిన్న చాలా డీప్‌గా చెప్పానేను. సైన్స్‌లో, వైజ్ఞానిక ప్రగతి మొత్తము.గూడా కలలుగంటమే. ఏది ఈనాడు వాస్తవికము కాదో, ఏది ఈనాడు జరగటము లేదో అది సంభవమే అనేది దేవతాశక్తుల వల్ల ఏర్పడుతుందని, ఆ దేవతాశక్తులు తీసుకువెళ్ళేటటువంటి ప్రతిభ గూడా గాయత్రీ మంత్రంలోని 2వ చరణములో భర్గో దేవస్య ధీమహి అనేదాంట్లో ఉందని చర్చించుకున్నాం.

విశ్వమాత : ఇది కాకుండా ఈ ప్రపంచం అంతా గూడా ఒకే కుటుంబం, ఎక్కడ ఎవరికి దెబ్బ తగిలినా గూడా మనకే దెబ్బతగులుతోంది అనేటటువంటి భావన మనము పటిష్టం చేసుకోవాలి. చాలా మందికి అనుభవం వచ్చుంటుంది. ఆహారం తింటూనో, టిఫిన్ తింటూనో పంటి కిందకి నాలిక వెళుతుంది, నాలిక కొరుక్కుంటారు. కానీ నాకు తెలుసున్నంత వరకూ ఇంత వరకూ ఎవరూ గూడా రాయి తీసుకొని నా నాలికను నువ్వు దెబ్బకొట్టావ్ గనక పళ్ళు ఊడగొట్టు కోవడమనేది జరగలేదు. ఎందుకు జరగలేదూ నాలిక నా భాగమే, పళ్ళూ నా భాగమే. బై ఛాన్స్ ఏదైనా కారణం వల్ల నా శరీరములోని భాగము నాకే హాని కలిగిస్తే ఆ భాగాన్ని నేను దూరం చేసుకోను, దాన్ని సవరించుకుంటాను. నష్టపోయిందాన్ని కరెక్ట్ చేసుకుంటాననేటటువంటి భావన మన శరీరానికి మాత్రమే కాకుండా, ప్రపంచమంతటకీ గూడా విస్తరింప చేసుకొనేటటువంటి అనుభూతి ఇచ్చేటట్టువంటి విశ్వమాతా స్వరూపము **ధియోయోనః** ప్రచోదయాత్ మన మందరము గూడా మంచి మార్గము వైపు వెళ్ళుగాక! అనేటటువంటి విషయము నిన్న మనం గాయత్రీ మంత్రంలో అర్థం చేసుకోటానికి ప్రయత్నం చేశాం. శ్వాస, గాయత్రీ మంత్రము.

## యజ్ఞము

ఈనాడు ఋషులు మనకు అందించినటువంటి ఇంకొక ఉపకరణము, ఇంకొక పనిముట్టు గురించి వైజ్ఞానికంగా చూద్దాం. యజ్ఞము, యజ్ఞములు వాటి అంతరార్థాలేమిటి? ఈ యజ్ఞాన్ని మనం ఈనాటి సమాజములో ఎలా ఉపయోగించుకోవచ్చు? ఒకవేళ ఉపయోగించుకుంటే ఋషులు చెప్పినటువంటి విభిన్న పురాణాలతో చెప్పినటువంటి లాభాలు మనకు కలుగుతాయా అంటే, ముందు యజ్ఞాల గురించి ఏవవుతే శాస్త్రాలలో చెప్పబడి వున్నాయో అవన్నీ నూటికి నూరుశాతము కరక్టే. అని వైజ్ఞానికంగా నిరూపింపబడినది. ఎలా ఎక్కడ నిరూపింపబడినదీ, వాటిని మనం ఎలా ఉపయోగించుకోవాలో ఇవాళ చెప్తాన్నేను మీకు. కానీ యజ్ఞము అనే పదానికీ, గాయత్రీ మంత్రము అంటే, ప్రకృతిలో ఉన్నటువంటి ఒక ఛందస్సు మాత్రమే, ఆ ఛందస్సును అక్షరరూపంలో మనం చెప్పుకుంటున్నాం. అని నిన్న చెప్పాన్నేను. న్యూటన్స్ గ్రావిటేషన్ థీరీ, న్యూటన్స్ గురుత్వాకర్షణ నియమము, ప్రతీ పదార్థము మిగతా పదార్థాన్ని ఆకర్షించుకుంటూ ఉంటుంది అని చెప్పాను. కానీ మిగతా పదార్థాలని ఆకర్షించుకునేటటువంటి గుణము పుస్తకాల్లో లేదు, ప్రకృతిలో ఉంది. ప్రకృతిలో ఉన్నటువంటి ఆ గుణానికి



ఇంగ్లీష్‌లో ఒకలాగ చెప్తాం, తెలుగులో ఒకలాగ చెప్తాం, సంస్కృతంలో ఒకలాగ చెప్తాం. అలాగే జాగృత, స్వప్న, సుషుప్తావస్థలలో త్రిడైమన్షనల్ వరల్డ్‌లో త్రిప్పుట భూత, భవిష్యత్ వర్తమాన కాలాలలో జీవించేటటువంటి పీరియాడిసిటి, సైకిలిక్ ప్రాసెస్, దాన్ని గాయత్రీ చంధస్సు అన్నాము. ఆ గాయత్రీ ఛందస్సును ఉపయోగించుకోటానికి ఏర్పడినటువంటి అక్షర సమూహాన్ని

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం**
**భర్గో దేవస్య ధీమహిః ధియో యోనః** ప్రచోదయాత్ అన్నాం. ఇంకోలాక్కూడా అనచ్చు మీరు. ఆక్షేపన ఎలా అన్నారూ అన్న దాని మీద కాదు, ఎలా ఉపయోగించుకుంటారూ అన్నదాని మీద చాలా ముఖ్యం. అది గుర్తుంచుకోండి. మనం ఎప్పుడూ గూడా ఈ వాక్ జంఝూటంలో పడిపోయి వాక్యనిర్మాణంలోనే ఉండిపోయి అసలు దాన్ని ఉపయోగించుకోవటం ఎలా అన్నదాన్ని మర్చిపోవటానికి. దాంట్లో ఉన్నటువంటి అంతరార్థాన్ని నిన్న చెప్పుకున్నట్టే యజ్ఞము అంటే మనము ఏమనుకుంటున్నామూ అంటే, నాలుగు సమిధలు తీసుకొచ్చి, అగ్నిని ప్రజ్వలింపజేసి మనము ఏ మంత్రాన్ని, దేవతను అనుష్టానము చేస్తున్నామో, గాయత్రీ మంత్రాన్ని ఉచ్చారణ చేసి దాని వెనకాతల స్వాహా అనే శబ్దాన్ని కలిపితే, ఆహుతులు వేస్తూ ఉంటే యజ్ఞమూ అనుకుంటున్నాం. నిన్న నేను చెప్పినట్టు ఇవాళ గూడా నేను చెప్పవలసి వచ్చిందేంటీ అంటే ఇది యజ్ఞమే కానీ ఇది మాత్రమే యజ్ఞము కాదు. యజ్ఞము కూడా ఇది.

## అసలైన సిసలైన యజ్ఞము

కానీ అసలైన సిసలైన యజ్ఞము ఎలా ఉంటుంది? మహాభారతములో చెప్పబడి ఉంది. అందుకే రామాయణ, మహాభారతాలు ఎప్పుడూ వదలకండి. మనకు శాస్త్రాలు అర్థం కాకపోయినా రామాయణ, మహాభారత కథలు ఉన్నంత వరకూ ఋషుల యొక్క అనుగ్రహం సర్వధా మన మీద ఉంటుంది. ఎందువల్ల? ముంగిస కథ చాలా తరచుగా చెప్పుకుంటూ ఉంటాం మనం. ధర్మరాజు రాజసూయ యజ్ఞం పూర్తి చేశాడు. అంటే ఆ యజ్ఞము జరుగుతోన్నటువంటి 18 రోజులు ఒక కంప్యూటర్‌లాంటి శంఖం పెట్టాడు. పూర్వకాలంలో కూడా లక్షమంది బ్రాహ్మణులు భోజనం చేస్తే ఆ శంఖం ఒక్కసారి ఊదేదిట. ఈ 18 రోజులపాటూ కూడా ఆ శంఖం ఎప్పుడూ ఆగలేదు. నాన్‌స్టాప్‌గా ఊదుతోనే ఉంది. అంటే సర్క్యూట్‌లో డిస్ట్రబెన్స్ వచ్చి కాదు. క్షణక్షణం లక్షమంది భోజనం చేస్తో ఉన్నారు అనేక పండాల్లో. అంతమంది భోజనాలు చేస్తో సద్బ్రాహ్మణు లందరూ భోజనాలు చేసి లేస్తో ఉంటే జరిగేటటువంటి అద్భుతమైనటువంటి ఆ రాజసూయ యజ్ఞము పరిసమాప్తి అయినది. 18 రోజులు అయిపోయాయ్. భోజనశాలలన్నీ కడిగేశారు. ఊపిరిపీల్చుకున్నాడు ధర్మరాజు. హమ్మయ్య యజ్ఞం చేసినంత పనయ్యింది అంటాం కదా! హమ్మయ్యా అనుకున్నాడు. మర్చిపోయాడు అక్కడ కృష్ణుడున్నాడని. కృష్ణుడున్న చోట హమ్మయ్య అనుకుంటే ఒప్పుకోడు. కృష్ణుడుతత్వం తెలుసుకదా, ధర్మరాజుకి. మునిగిందయ్యా ఏదోకొంప మళ్ళా ఏదో తీసుకొస్తాడు నెత్తిమీదకి, సరేపదండి అనుకొని బయల్దేరాట్ట బయల్దేరి వంటశాలవైపు వెళుతున్నాట్ట కృష్ణుడు. (ధర్మరాజుకి) ధైర్యం వచ్చింది. మహా అడుగుతే మళ్ళా భోజనమే కదా పెట్టమంటాడు. మన ద్రౌపది ఉందిలే చూసుకుంటుంది అనుకొనుంటే ,ఇక లోపలికి తీసుకెళ్ళకుండా కడిగినటువంటి ఆ వంటశాల వైపు చూపిస్తూ "చూడు ఏం జరుగుతుందో" అంటాడు. అక్కడేం కనిపించలే అతనికి. ఏం జరుగుతోందంటావ్ అన్నాడు. ఒక్క నిముషం ఆగు చూడు ఏం జరుగుతుందో అన్నాడు.

కొంతసేపయింతర్వాత ఒక ముంగిస వచ్చిందిట ఆ వంటశాలలోకి. ముంగిస వచ్చి అక్కడ పొర్లాడటం మొదలెట్టింది. ఆ మొత్తం ఆ భోజనశాలలో లక్షలాది మంది భోజనం చేసినటువంటి భోజనశాలలో ఎంత విశాలంగా ఉంటుందో మీరు ఊహించగలరు కదా! మొత్తం ఆ భోజనశాల అంతా అది దొర్లటం మొదలెట్టింది. దొర్లుతూ ఉంటే ఏమయ్యిందిట, అది దొర్లుతూ ఉంటే ఓసారి మెరుపులు కనిపిస్తూ ఉండేవిట. ఎంచేతంటే ఆ ముంగిస యొక్క సగం భాగము బంగారంగా ఉంది. బంగారంతో నిర్మించబడి ఉంది. మిగతా సగ భాగము బంగారంగా లేదు. దొర్లుతోందది. ఇది ఏం చేస్తోందీ అని శ్రీకృష్ణుణ్ణి అడిగాట్ట, ధర్మరాజు. నన్నెందు కడగడం తన్నె అడుగుదాం ముంగిసని అన్నాట్ట. సరే ముంగిస దగ్గరకి వెళ్ళారు. ఎందుకు ఇలా చేస్తున్నావ్ నువ్వు, ఎందుకు ఇలా పొర్లాడుతున్నావ్ అంటే, ఇక్కడ ధర్మరాజుగారని ఎవరో మహాచక్రవర్తి రాజసూయ యజ్ఞం చేశాట్ట, చాలా గొప్ప యజ్ఞం. అది కూడా స్వయంగా శ్రీకృష్ణుడు సమక్షంలో, అవతారమూర్తి సమక్షంలో, వేదాలనన్నింటినీ క్రోడీకరించి నటువంటి వేదవ్యాసుడి

సమక్షంలో, వేదవ్యాసుడు యొక్క శిష్యుడి సమక్షంలో. అంటే ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చారూ అంత గొప్పయజ్ఞం ఎక్కడా లోటుండటానికి వీలులేదు. స్వయంగా భగవంతుడే నుంచొని వేదాలనన్నింటినీ ఎలా ఉపయోగించుకోవాలో అలా ఉపయోగించుకొనేటటువంటి వ్యక్తులు కలిపి చేసినటువంటి యజ్ఞము జరిగిందిట. ఇంత యజ్ఞము జరిగినప్పుడు నాదొక చిన్న కోరిక ఉంది అని ఒక భగవద్గీత శ్లోకం చదివిందట ముంగిస. చదివిందో లేదో భగవద్గీత శ్లోకం ఏంటీ అంటే సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః అనేన ప్రసవిష్యధ్వ ఏషరోస్త్విష్టకామధుక్. కోరికలు తీర్చుకోవాలీ అంటే యజ్ఞశాలలోకి వెళ్ళండి:. యజ్ఞాలు చెయ్యండి అన్నారు. మరి స్వయంగా శ్రీకృష్ణుడును వాళ్ళందరూ కలిపి చేసినటువంటి యజ్ఞములో నా దొక చిన్న కోరిక ఉంది. ఆ కోరిక పూర్తవుతుందేమో అని వచ్చాను. అన్నాడు. ధర్మరాజుకికి ముంగిస అడిగే కోరిక నేను తీర్చలేనా అడుగు అన్నాట్ట. ఏమీ లేదు నా సగభాగం బంగారంగా ఉంది. చూస్తున్నావ్ కదా. మిగతా సగభాగం గూడా బంగారంగా అవ్వాలి. అదీ నా కోరిక అంది. ధర్మరాజు వాళ్ళు ఎప్పుడు ఏంచేసినా ఏం చేస్తారు? కృష్ణుడు వైపు చూడాల్సిందే కదా! ఏం చేయాలో చెప్పు బావా అన్నాట్ట. నాకూ తెలీదు కాని ఒకటి చేద్దాం మనం అసలా సగభాగం బంగారం ఎలా అయ్యిందో ముంగిసనడుగుదాం మనం. అలాంటి పని మనం చెయ్యగలిగితే చేద్దాం మిగతా సగభాగం గూడా బంగారంగా అయిపోతుంది అన్నాట్ట. సరే అడిగాట్ట ముంగిసని.

ఏం జరిగిందిట, పాండవులు 12 ఏళ్ళు వనవాసం చేసింతర్వాత 1 సంవత్సరము అజ్ఞాతవాసం చెయ్యాలీ అని ఒప్పందం ఉంది. దీనికంటే చాలా రోజుల ముందు. అంచేత పాండవులు వనవాసం చేస్తోన్న కాలంలో ప్రకృతిలో అకాలం వచ్చింది. తిండి సామగ్రి అదీ ఏదీ లేదు. పాండవులు ఓ వనంలో ఉన్నారు. దుర్యోధనుడు రాజ్యం చేస్తోన్నటువంటి రాజ్యంలో అకాలము అదీ ఏర్పడితే ఎక్కడా భోజనము అదీ దొరక్కపోతే ఒక పేద కుటుంబములోని యజమాని నాలుగైదు రోజులబట్టీ ఆ కుటుంబంలో ఆహారము లేకపోతే బయటకు వెళ్ళి ఆ కుటుంబములో ఉన్నటువంటి నలుగురు వ్యక్తులు తను, భార్య. కొడుకు, కోడలు నలుగురున్నారు. ఆ నలుగురికీ సరిపోయే పాటి రొట్టె ఎక్కణ్ణుంచో సంపాదించుకుని పిండి తెచ్చుకున్నాడు. భార్య ఆనందించి నాలుగు రోజుల తర్వాత మనం నాలుగు రొట్టెలు తయారుచేసుకోవటానికి వీలుదొరికొంది కదా! అని చెప్పి నాలుగు రొట్టెలు తయారు చేసి తినటానికి కూర్చున్నారుట. అకాలం 5, 6రోజులబట్టీ తిండీ అదీ లేదు. నాలుగే నాలుగు రొట్టెలున్నాయ్. నలుగురే నలుగురు మనుషులున్నారు. భోజనం దగ్గర కూర్చుని ఉన్నారు. తలుపు మీద చప్పుడు, సౌండ్, భవతి భిక్షాం దేహి. లేచాడు, తలుపు తెరిచాడు. తెరుస్తే ఎదురుగుండా ఒక సన్యాసి ఉన్నాడు. అకాలంగా ఉంది. ప్రాణాలు కళ్ళల్లో పెట్టుకొని ఉన్నాను. తింటానికి ఏదైనా ఉంటే ఇవ్వండి అంటే మాకే నాలుగు రోజులబట్టీ తిండి లేదు. నీకెక్కణ్ణుంచి ఇస్తాం అన్నారు. ఏమీ పర్వాలేదు నేను మీ కంటే సీనియర్‌ని నేను. నాకు ఏడు రోజులబట్టీ తిండి లేదు అన్నాట్ట. ఎక్కడయినా Seneority Works in Mahabharat also. అంచేత నాలుగు రోజుల బట్టే కదా వీళ్ళ ఆకలి. వాడికి వారం రోజుల బట్టీ ఆకలిగా ఉంది కనక సరే అని చెప్పి యజమాని తన రొట్టె ఇచ్చేశాట్ట. సరే తర్వాత భార్య రొట్టె యిచ్చింది. తర్వాత కొడుకు రొట్టె ఇచ్చాడు, తర్వాత కోడలు రొట్టె యిచ్చింది, తిన్నాడాయన. తిని వెళ్ళిపోయాడు. ఈ ముంగిస చెప్తోందీ కథ. నేను పైన అటక నుంచి చూస్తున్నాను. మనుష్యులకి తిండి లేనప్పుడు నాగ్గూడా లేదు కదా! ఆ సన్యాసి ఆ రొట్టె తింటూ ఉంటే, లాక్కుందామని నేను ట్రై చేస్తోవుంటే ఈ లోపల సన్యాసి గబ గబ కుక్కేసుకుని వెళ్ళి పోయాడు. కిందన నాలుగైదు రొట్టె ముక్కలు కింద పడి ఉంటే, అబగా దాన్ని తిందామని నేను గెంతుతే అటకమీద నుంచి, కాలు జారి నా శరీరం దాని కంటుకుంది దానికి. అప్పట్నుంచి నా శరీరము బంగారంగా మారిపోయింది . యజ్ఞం అంటే అదయ్యా! మరి అలాంటి యజ్ఞం నువు చెయ్‌గలవా, అంతపెద్ద రాజసూయ యజ్ఞం చేశావ్ అన్నాట.

## యజ్ఞము అంటే త్యాగమయ ప్రవృత్తి

అంచేత నేను ఇప్పుడు యజ్ఞ విధానం గురించి మీకు చెప్పేటప్పుడు మళ్ళా యజ్ఞం అంటే ఏమిటో అనేది మీరు కాస్త జాగ్రత్తగా, మన వేదాలు కాని మన రామాయణ, మహా భారతాల్లో కాని యజ్ఞము అంటే త్యాగమయ ప్రవృత్తి కలుగుట. మనకి లేకపోయినా ఇవ్వటం అనేది త్యాగం.ఉన్నదాన్ని మనం ఉపయోగించుకొని మిగిలింది ఇతరులకు పెట్టటం అనేది దానం అది. దానమూ మంచిదే కాని యజ్ఞము అనేటటువంటి పదంలో దానము కంటే ఒకటి stage పైకి వెళ్ళాలి. మీరు త్యాగమయ ప్రవృత్తి నేర్చుకోవాలి. మనకి ఆకలి వేసినా మనకి ఏవీ లేకపోయినా మన గురించి ఆలోచించకుండా మనకంటే ఎక్కువ ఆకలిగొన్నవారికి మనం ఇవ్వగలగటము అనేటటువంటి



ప్రవృత్తినే యజ్ఞము అన్నారు తప్ప వేద మంత్రాలు చదువుతూ స్వాహా, స్వాహా అని నేతి డబ్బాలు ఖాళీ చేయటమనేది యజ్ఞము కాదు అని మహాభారతంలోని ఈ కథే చెప్తొంది మనకి.ఇది యజ్ఞము గురించి ముందు మనం గుర్తుంచుకొవాల్సిన విషయం ఇది. అంచేత యజ్ఞాలు మనం మొదలెడతాము అనేకంటే ముందు మీరేం నేర్చుకోవాలీ అంటే త్యాగం ఎలా చెయ్యగలం మనం. ఈ త్యాగమయ ప్రవృత్తి మన మనసులో నాటుకొకపోతే భారతీయ సంస్కృతికే ఆధారం లేదు. భారతీయ సంస్కృతి మొత్తం ఈ త్యాగమయ ప్రవృత్తి మీదే ఉంది. రామాయణంలో ఎవరూ నాకు రాజ్యం వద్దంటారు. నాకి రాజ్యం వద్దంటే నాకో రాజ్యం వద్దంటారు అన్నదమ్ములు. అలగ్జాండర్, పురుషోత్తముడు కథ చెప్పాన్నేను మీకు. భూమిని అమ్మేస్తూ భూమిలో దొరికిన ధనం ఉంటే నాది కాదీ ధనం అంటాడు వాడు. నువ్ తీసుకో అంటాడు. రాజు ఆ ధనం నాకిచ్చెయ్ అనడు. వీరిద్దరికీ గూడా పెళ్ళి వయసులో ఉన్నటువంటి పిల్లలు ఉంటే వారిద్దరికి పెళ్ళిచేసి ఈ ధనం వాళ్ళకిచ్చెయ్యండి అంటాడు. త్యాగము. త్యాగము, త్యాగము. ఇంగ్లీషులో త్యాగాన్ని Sacrifice అంటాం.

## యజ్ఞము - సద్గుణముల అభివృద్ధి, సంగతీకరణము, సామాజిక ఉపయోగము

ఈ యజ్ఞము ఎన్ని రకాలుగా చెయ్యవచ్చు ఈ యజ్ఞాల్లో ఉన్నటువంటి విశిష్టత ఏమిటి అనేదాన్ని అర్థం చేసుకొవటానికి ముందు ఈ యజ్ఞము చెయ్యదలచుకున్న వాళ్ళు 3 కండిషన్స్ ఉన్నాయో, లేవో చూచుకొని ఆ కండిషన్స్ ఎక్కడ, ఎక్కడ ఫుల్‌ఫిల్ అవుతాయో అక్కడ యజ్ఞం జరుగుతోన్నట్టే లెక్క. ఎక్కద ఆ 3 కండిషన్స్ జరగవో యజ్ఞం జరగదు అని యజ్ఞ శబ్ధము యొక్క ఉత్పత్తి చెప్తుంది మనకి. యజ్ అనే ధాతువు నుంచి యజ్ఞము అనేటటువంటిది ఏర్పడింది. ఆ ధాతువు యొక్క అర్థము మొట్ట మొదట ఏంటీ అంటే సద్గుణముల అభివృద్ధి. సద్గుణాలు మనం పెంపొందించు కోవాలి ముందు. సద్గుణముల అభివృద్ధి చేసిన తర్వాత రెండవ అర్థము అక్కడ ఏం చెప్పబడి ఉందీ అంటే సంగతీకరణము. కలసి పని చేయగలగటం. ఒక్కరూ పనిచేయటం కాదు అందరూ కలసి పనిచేయగలగటం. మూదవది ఏంటీ, అందరూ కలిసి చేసేటటువంటి పని అందరికీ ఉపయోగపడాలి సమాజానికి ఉపయోగపడాలి. ఈ 3 కండిషన్స్ ఎక్కడెక్కడ జరుగుతాయో అవన్నీ గూడా యజ్ఞాలే అన్నాడు. ద్రవ్యయజ్ఞా, తపోయజ్ఞా, దానయజ్ఞా . . . . . భగవద్గీత 4వ అధ్యాయంలో రకారకాలైనటువంటి యజ్ఞాల గురించి చెప్తూ ఈ 3 కండిషన్స్, సద్గుణాలు మనలో పెంచుకుంటూ, పెరిగిన సద్గుణాలన్నింటినీ గూడా ఆ పెంచుకున్న వ్యక్తులందరూ ఒకచోట సమూహంగా ఏర్పడి, ఏర్పడిన తర్వాత వారి, వారి శక్తి సామర్థ్యాలను సమాజానికి ఉపయోగపడే రీతిలో ఉపయోగించుకొనేటటువంటి కార్యక్రమాలను యజ్ఞము అంటాం. అంచేత ఒకవేళ మనం మాట్లాడుకుంటున్నటువంటి దీనికి యజ్ఞము అనే పేరు ఇవ్వాలీ అనుకొంటే జ్ఞానయజ్ఞము అనేపేరు ఇవ్వాలీ అనుకొంటే ఈ 3 కండిషన్స్ ఉన్నాయో లేవో చూసుకోవాలి ముందు. మనం ఏం ట్రై చేస్తున్నాం ఇక్కడ . శ్వాసను సమానంగా పీల్చుకోవాలి. సూర్యకిరణాలను ఉపయోగించుకోవాలి. దేని కొరకు ఉపయోగించుకోవాలీ మనము బాగుపడుతూ ఇతరుల్ని బాగుచేయాటానికి ఉపయోగించుకోవాలీ అనే యాంగిల్‌లో ఇక్కడ సమావేశమైతే ఇది యజ్ఞమే.

## యజ్ఞము యొక్క వైజ్ఞానికత

అంచేత ఈ యజ్ఞమయ విధానంలో ఉన్న భావనాత్మక పక్షము మీరు అర్ధము చేసుకున్న తర్వాత అందులో ఉన్నటువంటి వైజ్ఞాకిక పక్షాన్ని మనం అర్ధం చేసుకుందాం. The secince Behind యజ్ఞ. యజ్ఞము ఎందుకు చేస్తున్నామూ అని చెప్పామూ అంటే మనము, మన కోరికలు పూర్తిచేసుకోటానికి చేస్తున్నాము యజ్ఞము అంటే అర్ధమేంటీ యజ్ఞము చేసేటటువంటి విధానములో మనము ఏ కోరికతీర్చుకోవాలీ అనుకున్నా ఆ కోరిక (అంతరాయం) గాయత్రీ మంత్రంలో కూడా ఆ 5 రకాలైనటుపంటి ప్రాణశక్తుల్ని ఉపయోగించుకొని యజ్ఞం చెయ్యమని చెప్తు ఉంటాం మనం. ఆ 5 రకాలైనటువంటి శక్తులపేర్లు చెప్తాను,పేర్లు చెప్తే మీకర్థమవుతుంది నేను దేని గురించి చెప్తున్నానో. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన ఈ 5 రకాలైనటువంటి ప్రాణశక్తులు మన శరీరంలో పని చేస్తూ ఉంటాయి. ఈ 5 రకాలైనటువంటి ప్రాణశక్తుల్ని ఉపయోగించుకుని మన శరీరములో జరిగేటటువంటి అనేక బయోకెమికల్ రియాక్షన్స్‌ని మార్పు చేసుకుంటూ బాహ్యజగత్తులో మార్పు చేసేటటువంటి ప్రక్రియలనే యజ్ఞము అంటాం- ఒక ఉదాహరణ చెప్తాను. ఇంకాస్త క్లియరవుతుందేమో. వృత్తాసురుడ్ని చంపాల్సి వచ్చింది. పురాణాలలో

వృత్రాసుర వధ కథ వస్తుంది. వృత్రాసురుడ్ని చంపటానికి దధీచి మహర్షి దగ్గరకు వెళ్ళి ఇంద్రుడు అడుగుతాడు. నాకో చిన్న కోరికుంది మీరు తీరుస్తారా? సరే అడగండి దానికేముంది అన్నాడు. ఏంటిట ఆ చిన్న కోరిక తెలుసుకదా! మాకు మీ వెన్నుపూస ఇచ్చేయ్యండన్నాడు డైరెక్ట్‌గా. సరే తీసుకోండి అన్నాడు, దధీచి. అంచేత వృత్రాసుర వధ చేయటానికి ఉపయోగపడిందేంటి, దధీచి అనే ఋషి యొక్క వెన్నుపూస. ఇలాగ మన పురాణాల చరిత్రలో వెళ్తూ ఉంటే యజ్ఞము యొక్క కర్మ కాండలలో దేవతలు, అసురులు యొక్క సంహారణా యుద్ధములో మన శరీరములో జరిగేటటువంటి అనేక బయోకెమికల్ మెకానిజమ్స్‌ని ఉపయోగించుకున్నాము అనేటటువంటి విషయం బోధ పడుతుంది.

## అగ్ని యొక్క ఉపయోగము

ఇంకొంచెం ముందుకు వెళ్ళి ఆలోచిద్దాం మనం. సుపర్ణ సూక్తములో, ఋగ్వేదములో అగ్నిని గురించి వ్యవహరిస్తూ, అగ్నిని గురించి చెప్తూ అవ్యక్తముగా ఉన్నదానిని వ్యక్తము చేయటానికి, వ్యక్తముగా ఉన్నదానిని అవ్యక్తముగా చేయటానికి అగ్ని ఉపయోగపడుతుంది అని వ్రాశారు. కరెక్ట్ స్టేట్‌మెంటే కదా! మన కంటికి కనిపించేటటు వంటి వాటిని నిప్పులో వేసేస్తే కాలిపోతాయి. సూక్ష్మలోకంలోకి vapourise stage కి వెళ్ళిపోతాయి. లేకపోతే బూడిదగా మారిపోతాయి. దానికి రివర్స్ కూడా చెప్పాడక్కడ, సుపర్ణ సూక్తములో. ఏమని చెప్తాడూ, అవ్యక్తముగా ఉన్నదానిని వ్యక్తీకరించటానికి కూడా అగ్ని ఉపయోగపడుతుంది అని. మొన్న గుంటూరులో కొంతమంది వ్యక్తులు ' మీ దగ్గర పనికిరాని లోహసామగ్రి ఏదైనా ఉంటే కంచు, రాగి ఇలాంటివేవైనా ఉంటే మా కిచ్చేయ్యండి. మీకు కావలసిన దేవతా విగ్రహాలు తయారు చేసి ఇస్తాం ఇక్కడే' అని చెప్పారు వాళ్ళు. సరే, మా చుట్టుపక్కల ఇళ్ళల్నే ఉన్నవాళ్ళు వాళ్ళ తాలూకు ఉన్న పాతబడిపోయినటువంటి పనికిరానటువంటి ఆ లోహసామగ్రి అంతా వాళ్ళకిస్తే నిప్పులో వేశారు దాన్ని. కరిగించారు. కరిగించింతర్వాత వాళ్ళు ఏ దేవతా ఆకృతి కావాలనుకున్నారో, ఆ దేవతా ఆకృతి మూసలో ఈ పనికిరాని లోహన్నంతటిని పోశారు. ఆకృతి వచ్చింది. అంటే ఏం జరిగిందక్కడ, అగ్ని మళ్ళా పనికిరానటువంటి వస్తువుల్ని కరిగించివేసి కావలసినటువంటి స్వరూపాన్ని తీసుకువచ్చింది. అగ్నిని ఈ విధంగా ఉపయోగించుకోవచ్చు మనం.

## అగ్నియొక్క ఇంకొక ఉపయోగము

ఇంకో విధంగా కూడా అగ్నిని మనం ఉపయోగించుకోవచ్చు. ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు? ఒక తండ్రి ఇంక తనకు అంతిమ క్షణాలు వచ్చేశాయి అనిపించిందట అతనికి. ముగ్గురు పిల్లలున్నారతనికి. ముగ్గురూ తెలివైనవాళ్ళే. ముగ్గురూ ఇంటిలిజెన్సే. ఆస్తంతా ఎవరి చేతిలోపెడితే బావుంటుంది అనేటటువంటి అనుమానం వచ్చిందతనికి. అనుమానం వస్తే తన యింటి ఫ్యామిలీ గురువైనటువంటి గురువుని పిల్చి, 'గురుదేవా! ఇదీ నా సమస్య. నాకు ముగ్గురు పిల్లలున్న సంగతి మీకు తెలుసుకదా! నేనేమో చనిపోయే రోజులు నాకు దగ్గరకొచ్చాయి. ఆరోగ్యం అంతంత మాత్రంగానే అది ఉంటోంది. అంచేత ఎవరికి మీరు ఆస్తి వ్రాయమంటారు. 'అంటే అది నేను చెప్పలేనయ్యా; ఒక పని చేయి. నువు తీర్థయాత్రలకు వెళ్ళిపో అన్నాట్ట. తీర్థయాత్రలకు వెళ్ళిపోతే ఎట్టాయ్యా? నాకెలా తెలుస్తుంది. ఎవరికి వ్రాయాలో అన్నాడు. అంటే ఏం లేదు నువ్వు తీర్థయాత్రలకు వెళ్ళిపోతూ వారికొక గుప్పెడు విత్తనాలియ్యి. ఆ విత్తనాలు వాళ్ళు ఎలా ఉపయోగించుకుంటారో, దానిబట్టి మనం నిర్ణయించుకుందాం అన్నాడు. సరే తండ్రి తీర్థయాత్రలకు బయల్దేరాడు. తీర్థయాత్రలకు బయల్దేరింతర్వాత ప్రతీ కుర్రాడిని పిలిచి అందరితో తలో గుప్పెడు విత్తనాలు ఇచ్చి 'నేను మళ్ళా తీర్థయాత్రలు చేసుకుని ఒక సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో తిరిగి వస్తాను. అప్పుడు మళ్ళా నేను ఈ విత్తనాల గురించి అడుగుతాను. మీరు నాకు మళ్ళా దీని గురించి మీరు ఎక్స్‌ప్లెనేషన్ రికార్డ్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది, మీరు దీన్ని ఎలా ఉపయోగించారో' అని అన్నాట్ట. సరే తీర్థయాత్రలకు వెళ్ళిపోయాడు. మొదటి కొడుకు అనుకొన్నాట్ట, ఇదంతా నేను ఎక్కడ చూసేది, ప్యాకెట్టులా కట్టేసి ఇనప్పెట్టెలో పెట్టేస్తాను. మళ్ళీ నా తండ్రి ఎప్పుడు వచ్చి అడిగితే అప్పుడు ఇద్దాంలే అన్నాట్ట. ఆ పేకెట్ ఇనప్పెట్టెలో చీకటి ప్రదేశంలో పెట్టేశాడు. క్లోజ్ చేసేశాడు. రెండవ వ్యక్తి దీన్ని నేను నాటేస్తాన్నేను. నాటిన తర్వాత ఆ వచ్చినటువంటి ఆహారాన్ని నేను తింటాను. మిగిలిన గింజలు నా తండ్రి నాకు ఎన్ని గింజలు ఇచ్చాడో, అన్ని గింజలు మాత్రం నేను ప్రక్కన పెట్టుకుంటూ ఉంటాన్నేను. తండ్రి వచ్చినప్పుడు ఆయన ఎన్ని గింజలు అడిగాడో, అన్ని గింజలు అప్పచెప్తాను



అనుకుని తన agricultural Part చేసుకుంటూ ఉన్నాట్ట. మూడవ కొడుకు ఈ బీజాలనన్నింటిని తీసుకెళ్ళి యజ్ఞం చేశాట్ట. ఈ యజ్ఞము చేయటం వల్ల ఏం జరిగింది, విత్తనాలన్ని మాయమైపోయాయి. తన దగ్గర విత్తనాలేవీ లేవు. ఇది జరిగిన సంఘటన. ఓ సంవత్సరం తర్వాత తండ్రి తిరిగివచ్చాడు. తండ్రి తిరిగి వచ్చింతర్వాత, ఏం చేశారు మీరు అంటే నేను చాలా జాగ్రత్తగా ఇనప్పెట్టెలో దాచి ఉంచాను నాన్నగారు విత్తనాలు అన్నాట్ట. సరే తీసుకురా అన్నాట్ట. ఇనప్పెట్లో విత్తనాలు పెడితే ఏమవుతాయి అవి తెలుసుకదా! కొన్ని పాడైపోతాయి. కొన్ని కుళ్ళు పోతాయి. దుర్వాసన వస్తాయి. పాడేస్తారు దాన్ని. రెండవ వాడు మీరిచ్చినటువంటి విత్తనాలన్నిటిని నేను తీసుకువచ్చాను. ఇవిగో విత్తనాలు. మిగతా విత్తనాలు నేను ఉపయోగించుకున్నాను అన్నాట్ట. మూడవ వాడు ఏం చేశాడూ అంటే నేను అగ్నిలో వేశాన్నేను. ఈ అగ్నిలో వెయ్యటం వల్ల సంపూర్ణ ప్రపంచానికే ఇది లాభిస్తుంది అని నేనీ పని చేశాను అన్నాట్ట. సరే ఆస్తి అతనికిచ్చాట్ట.

## భోపాల్ ట్రాజెడీలో నిరూపించబడిన అగ్నిహోత్రము యొక్క ప్రభావము

ఇక్కడ ప్రశ్న ఏంటి అంటే అగ్నిలో వేసినటువంటి విత్తనాలు సంపూర్ణ ప్రపంచానికే లాభిస్తాయి అనేది మనము ఎలా నిరూపణ చేయగలము? ఎలా అర్థం చేసుకోగలము అనే దానికి, భారతదేశములో 1983-84లో అనుకుంట భోపాల్ ట్రాజెడి, మీరు విని ఉంటారు. భోపాల్ మిథైల్ ఐసోసైనేడ్ రిలీజయింది. కొన్నివేల మంది చనిపోయారు. ఆ కొన్నివేల చనిపోయిన కుటుంబాలలో ఫ్యాక్టరీకి చాలా దగ్గరగా ఒక టీచర్ ఫ్యామిలీ ఉంది. 'త్రివేణి' ఆ టీచరు పేరు. ఆమె భర్త, రాత్రి ఒంటి గంటకి అందరూ పరుగెడుతున్నారు భోపాల్‌లో. కక్కుకుంటున్నారు రోడ్లమ్మట. వీళ్ళ ఫ్యామిలీలోగూడా ఈ త్రివేణిగారు, వాళ్ళ Husband ఉన్న ఫ్యామిలీలోగూడా తల తిరుగుతోంది అనేటటువంటి భావన వచ్చి మొగుడు లేచాడు, మొగుడు లేచేలోపలే త్రివేణి అనేటటువంటి ఆవిడ లేచి వాంతి చేసుకుంది. పిల్లవాడు తూలుతూ క్రిందపడిపోతూ ఉంటే, పడిపోతున్నటువంటి ఆవిడ మనం యజ్ఞం చేద్దాం అని భర్తను అడిగిందిట. చనిపోతున్నప్పుడు ఇంతకంటే మంచి పని ఏం ఉంటుంది, యజ్ఞం చేస్తూనే చనిపోదాము అనుకుని వాళ్ళు యజ్ఞానికి కావలసిన సామగ్రి ఆమె దగ్గరే ఉంది కనక, వాళ్ళకు నిత్యమూ అగ్నిహోత్రము చేయటం అలవాటుంది కనుక 'హిందూ''లో పడింది ఈ విషయము. చెయ్యటం అలావాటుంది కనక అగ్నిహోత్రం చేసుకున్నార్ట. 5 నిమిషాలు అయింతర్వాత వాళ్ళ లక్షణాలన్ని తగ్గిపోయాయి. చివరికి ఆ ఏరియాలో మిగిలింది వాళ్ళు ముగ్గురే. 'హిందూ'లో ఫొటోలతో సహా వేశాడు. అగ్నిహోత్రము యొక్క ప్రభావం.

## పేరిస్ నిరూపణ

పేరిస్ నగరంలో, ఇండియాలో జరిగింది అంటే మీకేమీ అంతగా రుచించలేదు. పేరిస్ వెళతాం ఫారిన్ అంటే బావుంటుందెప్పుడూ కూడ. పేరిస్ నగరంలో పాశ్చర్స్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ అని ఒక రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ఉంది. అక్కడ ఒక డాక్టరు అగ్నిహోత్రంలో పంచదార వేస్తే. మీకు ఉపయోగపడతాయేమో చూడండి. నిత్యజీవితములో మీరివన్నీ కూడా ఉపయోగించుకోవచ్చు. పంచదారను అగ్నిహోత్రంలో వేస్తే మలేరియా, టైఫాయిడ్ బ్యాక్టీరియా ఆ వాతావరణంలో ఉండవు అని నిరూపించాడు. మెడికల్ జర్నల్స్‌లో పడినటువంటి విషయమిది. మామూలుగా పంచదార తీసుకుని అగ్నిలో వేస్తే మనకు మలేరియా, టైఫాయిడ్ క్రిమికీటకాలు ఉండవు.

## యజ్ఞవిద్యను అర్థం చేసుకోవటంలో రాబర్ట్ ఏండర్‌సన్ ఉదంతం

అదే అమెరికాలో, జర్మనీలో, ఫ్రాన్సులో వదిలేద్దాం. జర్మనీలో ఒక పెయింటరున్నాడు. జర్మనీలో అక్కడా కూడా ఎంటీ అంటే చాలా ఎత్తుగా ఇళ్ళుకడ్తారు. కిటికీలు ఎక్కువగా ఉంటాయి. అంచేత కిటికీలు వాళ్ళు తుడుచుకోలేక కిటికీలు తుడవటానికి ఒక వ్యక్తిని స్పెషల్‌గా పెట్టుకుంటారు వాళ్ళు. కిటికీలు తుడిచేటటువంటి పని ఉన్నటువంటి ఒక 18 ఏళ్ళ యువకుడు కిటికీలు తుడుస్తున్నాడు. 3వ అంతస్థు, నాలుగవ అంతస్థుపై నుంచి ఎక్కి కాలుజారి క్రిందపడ్డాడు. హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. హాస్పిటల్‌కి తీసుకెళ్ళిం తర్వాత అతను ఒక కంప్లయింట్ చేశాడు. రేడియో స్టేషన్ ఎప్పుడు ఆన్ అయినా ఇతని దగ్గర రేడియో లేదు, bed మీద పడుకొని ఉన్నాడు. రేడియో స్టేషన్ ఎప్పుడు ఆన్‌అయినా గూడా ఇతని తల్లో రేడియో స్టేషన్ నుంచి వస్తోన్నటువంటి బ్రాడ్‌కాస్టింగ్ రిసీవింగ్ వస్తోంది. అది ఆగటం

లేదు. నేను ఎలా పడుకొనేది? రేడియో స్టేషన్ ఆగుతేనే ఇతని తల్లో వైబ్రేషన్స్ ఆగుతున్నాయిట. డాక్టర్స్ చాలా ఆశ్చర్యపోయి మెల్లిమెల్లిగా అతని గురించి అంతా తెలుసుకున్న తర్వాత రేడియో స్టేషన్‌లోనే కాదు, ప్రకృతిలో ఉన్నటువంటి అనేక తరంగాలు కూడా అతను పట్టుకోగలడు అని ఎక్స్‌పర్‌మేషన్స్ ద్వారా తెలుసుకుని మెల్లిమెల్లిగా అతనికి ఆ విషయంలో ఏ విధంగా ట్యూన్ చేసుకోవాలో తన బ్రెయినికి నేర్పారు అతనికి. రాబర్ట్ ఏండర్సన్ అని అతని పేరు. కిటకీలోంచి జారిపడ్డాడు. అంతే ఈ దివ్యశక్తి వచ్చింది. అంచేత అందరూ కిటికీలోంచి జారిపడదాము. వద్దు. అతని పూర్వజన్మ సుకృతం నుంచి వచ్చింది ఆ శక్తి. కానీ ఆ విషయం ఇక్కడ ఎందుకు చెప్తున్నాను అంటే అతను ఇప్పటికీ జీవించి ఉన్నాడేమో! నాకు తెలుసున్నంత వరకు నైన్‌టీస్‌లో బ్రతికే ఉన్నాడు అతను, ఆ వ్యక్తి. అతనికున్నటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి వల్ల ఏం జరిగింది అంటే చాలా పోలీస్ కేసెస్‌లో ఎక్కడవుతే హంతకుణ్ణి పట్టుకోలేకపోయారో, ఇతని సహాయం తీసుకొనేవారు. ఒక ఇన్సిడెంట్ చెప్పి దానికి, యజ్ఞానికి మధ్య ఉన్న సంబంధం చెప్తాన్నేను. ఇన్సిడెంట్ ఏంటి అంటే ఒక యువతి హత్యగావింపబడింది. శరీరాన్ని నదిలో వేసేశారు. నదిలో ఎక్కడో 5, 6 కిలోమీటర్ల దూరం ఆ శవం కొట్టుకుపోయింది. హంతకుడు ఆచూకి దొరకలేదు. రెండు సంవత్సరాలయ్యింది. మూడు సంవత్సరాలయ్యింది. హంతకుణ్ణి పట్టుకోలేకపోయారు. అప్పుడు ఈ ఏండర్సన్ దగ్గరకు వచ్చారు పోలీసులు. మీకు దివ్యశక్తులు ఉన్నాయట కదా! మీరు మాకు ఏదైనా సహాయము చేయగలరా? చేస్తాను చెప్పండి ఏం చెయ్యాలో అన్నాట్ట. 'హంతకుడు ఆచూకి కావాలి' అన్నాట్ట. సరే, ఎక్కడ హత్య జరిగింది తెలీదు. శవం ఎక్కడుంది ఎప్పుడో కొట్టుకొచ్చింది. 6 నెల్లయింది. శవాన్ని మేం పాతిపెట్టేశాం. సరే శవాన్ని మీరు ఎక్కడ పాతిపెట్టారో ఆ శవం వద్దకు తీసుకెళ్ళండి అన్నాట్ట. శవం పాతిపెట్టాక మీరు పర్మిషను తీసుకోండి, లీగల్ పర్మిషన్. ఆ శవాన్ని బయటకుతీయండి అన్నాట్ట. తీసింతర్వాత ఆ శవం యొక్క శరీరము మీద ఉన్నటువంటి ఒక గుడ్డ ముక్కను చేతితో పట్టుకున్నాట్ట. కళ్ళు మూసుకున్నాడు. కళ్ళు మూసుకున్న తర్వాత ఇంక నోట్ చేసుకోండి అన్నాడు. చెప్పుకుంటూ వచ్చాడు. ఫలానా చోట, ఫలనా చోట, ఫలానా చోట ఇలా జరిగింది. ఇలా జరిగింది. ఇతన్ని చంపిన వ్యక్తి ఫలానా హోటల్లో, ఫలానా రూమ్ నెంబర్లో ఉన్నాడు. మీరు వెళ్ళి అతన్ని పట్టుకోండి అన్నాడు. సరే తర్వాత ఓ చిన్న హిస్టరీ. ఇదంతా గూడా న్యూస్‌పేపర్‌లో వచ్చింది. కాని యిక్కడ మన యజ్ఞానికి సంబంధించినంత వరకు మనం ఉపయోగించుకోవల్సిన విషయం ఏమిటీ అంటే ప్రకృతిలో ఎవరు, ఏ వస్తువుని ముట్టుకున్నా ఏ భావనతో ఆ వస్తువుని వాడు ముట్టుకుంటాడో ఆ భావన అక్కడ అంకితమైపోతుంది. అది నాశనమవదు ఎప్పుడూ గూడ. మనం దాన్ని పట్టుకోలేక పోవచ్చు. మన సెన్సిటివిటీ అక్కడున్నటువంటి వైబ్రేషన్స్‌ని పట్టుకోలేకపోవచ్చుగాని, ఏండర్‌సన్ లాంటి వ్యక్తులు అది పట్టుకోవచ్చునని నిరూపిస్తున్నారు.

## అగ్నిలో వేసిన వస్తువు సంస్కారాలు సర్వత్రా వ్యాపిస్తాయి

యజ్ఞ విధానములలో మనం చేసేదేంటి అంటే ఇక్కడ, మొదటి రోజునే నేను ఒక చిన్న ఎగ్జాంపుల్ ఇచ్చాన్నేను. ఇంత మందిని ఇక్కడ్నుంచి దయచేసి మీరు వెళ్ళిపోండి అని చెప్పకుండా నిప్పులో ఒక ఎండు మిరపకాయను వదిలితే చాలు. ఎవ్వరూ ఇక్కడ నించోరు. అందరూ పారిపోతారు. కళ్ళమ్మట నీళ్ళు వచ్చి, దగ్గు వచ్చి. ఏం జరిగిందక్కడ? ఆ ఎండుమిరపకాయ యొక్క సంస్కారాలున్నాయే కళ్ళమ్మట నీళ్ళు తెప్పించటం, కొరికితే దగ్గు తెప్పించటం అనేది అగ్నితో జోడింపబడి సర్వత్రా వ్యాపించాయి. ఇదే ప్రిన్సిపుల్‌ని యజ్ఞ విధానంతో మంచికి ఉపయోగించుకుంటాం మనం.ఎలా ఉపయోగించుకుంటాం?

## గాయత్రీ మంత్రము యొక్క భావన

నిన్న గాయత్రి మంత్రము గురించి మనం చెప్పుకున్నాం మనం. ఓం - నా యొక్క, మాష్టారు! మీకు మతిమరపు వచ్చినట్టుంది. ఓంకారమంటే నిన్న మీరు చెప్పిన అర్థం వేరు. ఇప్పుడు మీరు ఓంకారమంటే 'నా యొక్క' అంటున్నారు? పోనీ కరెక్ట్ చేసుకుందాం. ఓం కారమంటే నిన్న ఏమని చెప్పుకున్నాం మనం? జాగ్రత్త, స్వప్న సుషుప్తావస్థల గురించి ఓం కారం చెప్తుంది అని. మరి మీలో ఆ మూడు స్థితులున్నాయి కదా! మీరూ కలలు కనగలరు. మీరు కూడా పడుకోగలరు కనక మీరే ఓంకారస్వరూపులంటే తప్పేం లేదు. అంచేత ఓం - నా యొక్క; భూర్ భువః స్వః- మనోవాక్కాయ కర్మలలో, త్రికరణశుద్ధి అని చెప్పుకున్నాం కదా! నా యొక్క మనో వాక్కాయ కర్మలలో, ఎందుకు



మనోవాక్కాయ కర్మలలో అనేది నేను నిన్నా మొన్నా గూడా చెప్పుకుంటూ వచ్చాన్నేను. శ్వాసే మనస్సుగా మారుతుంది. మనస్సే వాక్కుగా మారుతుంది గనక

ఓం - నా యొక్క,

భూర్ భువః స్వః - మనో వాక్కాయ కర్మలలో

తత్సవితుర్వరేణ్యం - ఆ శ్రేష్ఠమైన సూర్యుడు యొక్క శక్తి

భర్గో దేవస్య ధీమహి - అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి దివ్యమైన తేజస్సును ధారణ చేయించుగాక. ఎక్కడ? నా మస్తిష్కంలో. ఎందుకు ధారణ చేయించుగాక?

ధియో యోనః ప్రచోదయాత్ - మేమందరము గూడ కలసి సన్మార్గములో వెళ్ళాలి కనక. అనే భావన ఉచ్ఛారణ చేస్తున్నాం మనం.

## హవన సామాగ్రి- ముక్కోటి దేవతా శక్తులు

హవన సామాగ్రి చేతిలోకి తీసుకున్నాం. ముట్టుకున్నాం దాన్ని. ముట్టుకుని ఊరుకోలేదు మనం. కాజువల్‌గా ముట్టుకుంటేనే పదార్థం మీద మనం ఏం ఆలోచిస్తున్నామో ఆ ఆలోచన యొక్క ఇంప్రింట్ పడుతుంది అని ఏండర్‌సన్ జీవితం చెప్తోంది మనకి. కాజువల్‌గా, వాడేం ఊహించలేదు, ఆ వస్త్రం మీద వీడి యొక్క ఇమేజ్ పడుతుంది అని. అయినా గూడా వాడి యొక్క ఇమేజ్ పడితే, మీరు కావాలని చేతిలో పదార్థాన్ని తీసుకొని ఈ మంత్రాన్ని ఉచ్ఛారణ చేసి ఈ పదార్థములో ఆ భావన రావాలీ అనుకుంటే సహజంగానే ఆ సంస్కారాలు అందులోకి వస్తాయి. కాని అది ఎటువంటి పదార్థం? మళ్ళీ ఎండుమిరపకాయ కాదది. 33 రకాలైనటువంటి వనమూలికలు అందులో కలసి ఉన్నాయి. ఎందుకు 33 రకాలైనటువంటి వనమూలికలు అంటాము అంటే, మన వెన్నుపూసలో 33 రకాలైనటువంటి శక్తులు జాగృతమై ఉంటాయి. రేపు ముక్కోటి ఏకాదశి. రేపు ప్రొద్దున్న నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు మీలో ఎవరికైనా నిజమైన ఇంట్రస్ట్ ఉంటే ఈ ప్రయోగం చేసి చూడండి. రేపు వచ్చే ఆ ముక్కోటి ఏకాదశి మళ్ళా ఒక సంవత్సరం తర్వాత వస్తుంది. మనం అదృష్టవంతులం. ఇవాళే దాని గురించి చర్చించుకోవటానికి స్కోప్ దొరికింది. ఏం చేయాలి మనం? 8 వసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, ఇవి మూడు కోట్ల దేవతలు ఉంటాయి అని. ఇక్కడ ఒక చిన్న కన్‌ఫ్యూజన్ నేను సవరించవలసి ఉన్నది. ఏంటంటే అది ముక్కోటి దేవతలు అంటే కోట్లాను కోట్లని మనం ఒకటి ప్రక్కన 7 సున్నాలు అనుకుంటాం. కోటి అనే పదానికి రెండర్థాలు ఉన్నాయి. ఒకటి, కోటి అనే పదానికి న్యూమెరికల్‌గా ఉండేటటువంటి అర్థం ఒకటి, ఇంకో అర్థం ఏంటి అంటే శ్రేణి, గ్రేడేషన్. శిష్యకోటితో శంకరాచార్యుల వారు వచ్చారు అంటే ఒక కోటి మంది శంకరాచార్యుల వారితో వస్తే చాలా ఇబ్బందే. అసలు అంతమంది శిష్యులు గూడా డైరెక్ట్‌గా ఆయనకు లేరేమో ఇక్కడ. అంచేత శిష్యకోటి అంటే అర్థం ఏంటి? ఆ వర్గానికి చెందిన వాళ్ళు అని.

## ముక్కోటి ఏకాదశి

ముక్కోటి ఏకాదశి, 3 వర్గాలికి చెందినటువంటి దేవతాశక్తులు రేపు పొద్దున్న 4 గం॥ నుంచి 6 గం॥ వరకు ప్రకృతిలో చాలా ఏక్టివ్‌గా ఉంటాయి. మన కిష్టం వచ్చినప్పుడు అవి ఏక్టివ్‌గా ఉండవు. అవి ఏక్టివ్‌గా ఉన్నప్పుడు మనం పట్టుకోవాలి. మొన్న సూర్యగ్రహణం జరుగుతున్నప్పుడు 24న అనుకుంటా, I can remember right date. అప్పుడు జరుగుతోన్నప్పుడు మా ఫ్రెండ్స్ అన్నారు, మనం ఇవాళ చేద్దాం కొన్ని సాధనలు అంటే రామకృష్ణా నాకు తీరికలేదు రేపు చేద్దాం అని. రేపు సూర్యగ్రహణం ఉండదయ్యా బాబూ అంటాన్నేను. సూర్యగ్రహణం ఉన్నప్పుడు మీరు ఆ అపరేటసులు అవీ తీసుకొచ్చి రీసెర్చి చెయ్యాలి తప్ప, 3 చోట్ల రీసెర్చి చేశారు కదా సైంటిస్ట్‌లు అందరూ కూర్చొని . మాకు వీలు దొరకదు, మేం తర్వాత ఎప్పుడో రీసెర్చి చేస్తాం అంటే కుదర్దు ప్రకృతిలో. ప్రకృతిలో ఎప్పుడు సూర్య గ్రహణం వచ్చిందో దాన్ని మీరు ఉపయోగించుకోగలగాలి సైంటిస్ట్‌లుగా. అలాగే ఈ ముక్కోటి ఏకాదశి 8 వసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆధిత్యులు కలిపితే 31 మంది అవుతారు. ఈ 3 రకాలైనటువంటి శ్రేణి గల శక్తులు రేపు పొద్దున్న 4 గం॥ ల నుంచి 6గం॥ల వరకు, ఎర్లీమార్నింగ్ చాలా ఏక్టివ్‌గా ఉంటారు. ఈ 3 రకాలైనటువంటి శక్తులు గురించే గాయత్రీమంత్రంలో చేప్తున్నాం మనం.

తత్సవితుర్వరేణ్యం - అష్ట వసువులు
భర్గో దేవస్య ధీమహి - ఏకాదశ రుద్రులు,
ధియో యోనః ప్రచోదయాత్ - ద్వాదశ ఆదిత్యులు.

## అగ్ని ద్వారా గాయత్రీమంత్ర భావనని విస్తృతం చేయటం

అంచేత ఇవాళ నేను చెప్పబోయేటటువంటి ఈ యజ్ఞమయ ప్రయోగము, రేప్రొద్దున్న మీరు చేసుకుని చూడండి. ఏవైనా మార్పులు అవీ ఏవైనా ఉంటాయేమో చూద్దాం మనం. అంచేత చేతిలో హవనసామాగ్రి తీసుకున్నాం మనం. అందులో 33 రకాల వనమూలికలున్నాయి. హరిద్వార్ నుంచి హిమాలయాలలో ఈ వనమూలికల్ని పీక్కొచ్చి తయారు చేస్తారు. ఒకవేళ ఈ వనమూలికలు దొరకలేదు మీకు. ఏమీ పర్వాలేదు. బియ్యంపిండిగాని, గోధుమపిండిగాని దాని బదులు వాడుకోవచ్చు. దాంట్లో కొంచెం నెయ్యి, కొంచెం బెల్లం కలుపుకోండి. చాలు. మనకి కావాల్సిన పదార్థం తయారైపోతుంది. కొంచెం బియ్యంపిండిగాని, గోధుమపిండిగాని, ఒక చుక్క నెయ్యి, కొంచెం బెల్లం. ఎక్కువ పరిమాణములో అక్కర్లేదు. చాలా కొంచెం, 5 చిటికెలు వేస్తే చాలు. చేతిలో తీసుకొన్నాం. దీన్ని హవన సామాగ్రి అంటాం. చేతిలో తీసుకున్నాం మనం. తీసుకుని ఏం చెప్తున్నాం.

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

ఉచ్చారణ చేశాం బయటికి. లోపల భావన ఏం ఉంటుంది? భావనతో కూడిన సాధనే కలుస్తుంది. యద్భావం తద్భవతి అని కదా! నిన్న కొంతమంది పెద్దలు అడిగారు నన్ను, మీరు చెప్పుకుంటూ అవుతే వెళ్ళిపోయారు తప్ప ఇది ఆచరణలో ఎలా పెట్టాలో చెప్పలేదు అని. దాని కోసం కొంచెం సైడ్‌ట్రాక్ అయి ఆచరణ చెయ్యటం చెప్పి యజ్ఞ విధానంలోకి వెళదాం. అంచేత

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ అని ఉచ్చారణ చేశాం. చేసినంత మాత్రాన లాభంలేదు. దాంతో పాటు భావన ఏం ఉండాలి, ఓం - నా యొక్క, భావన ఏం చేసుకుంటున్నాను, నా యొక్క భూర్భువః స్వంః మనో, వాక్కాయ కర్మలలో భూర్, భువః, స్వః మనో వాక్కాయ కర్మలలో తత్సవితుర్వరేణ్యం- ఆ శ్రేష్ఠమైన సూర్యుని తేజస్సు, భర్గో దేవస్య ధీమహి - అజ్ఞానాంధకారాన్ని పొగొట్టి దివ్యమైన శక్తిని ధారణ చేయుగాక. ధియో యోనః ప్రచోదయాత్ ఈ శక్తి నేను ధారణ చేసినటువంటి ఈ శక్తి నన్ను మంచి మార్గం వైపు ప్రేరేపించునుగాక! అని అంటున్నాం మనం. అంచేత మంత్రోచ్చారణ చేసినప్పుడు నా యొక్క మనో వాక్కాయ కర్మలలో ఆ శ్రేష్టమైన సవితా తేజస్సును, అజ్ఞానాంధకారాన్ని పోగొట్టే దివ్యమైన శక్తిని ధారణ చేస్తున్నాను. ఇది మమ్ములను సన్మార్గం వైపు ప్రేరేపించుగాక! అని ఉచ్చారణ చేస్తున్నాం మనం. ఏమవుతుందిప్పుడు ఈ ఉచ్చారణ వల్ల? ఈ భావన ఈ పదార్థంలోకి వస్తుంది. దీన్ని స్వాహా అని వేస్తున్నాం మనం. స్వాహా అంటే వెల్‌సెడ్, బాగా చెప్పావు. బాగా చెప్పాం మనం. చాలా ఆనందంగా అందరూ ఉండాలని బాగానే చెప్పాం గదా! అంచేత స్వాహా. ఇప్పుడేమవుతుంది? ఏ భావన అవుతే నేను ఈ పదార్థం మీద ఆలోచించానో అది విస్తృతం అవుతుంది. ఇలాగ నేను ఒక్కణ్ణే కాకుండా మనం అందరం చేశామనుకోండి, మనమందరం కాకుండా హైదరాబాద్‌లో ఉన్నవాళ్ళు అందరూ చేశారనుకోండి, If. If అనే అంటున్నా, చేశారని నేనటంలే. చేస్తే ఏం అవుతుందప్పుడు? అందరూ సుఖంగా ఉండాలి అనేటటువంటి భావన సూక్ష్మలోకాలలోకి వెళుతుంది. ఇక్కడికి ఒక కామాపెట్టి ఐన్‌స్టీన్ దగ్గరికి వద్దాం మళ్ళా మనం.

## శాస్త్రవేత్తలకి అహంకారం లేకకాదు, వాళ్ళ కంటికి కనిపిస్తోంది

ఐన్‌స్టీన్ దగ్గరికి నోబుల్ ప్రైజ్ వచ్చినప్పుడు ప్రెస్ రిపోర్టర్స్ అందరూ వెళ్ళారు. వెళ్ళి ఐన్‌స్టీన్‌ని అడిగారుట, థర్డ్ వరల్డ్ వార్ వస్తే ఏమవుతుంది అని. అంటే ఐన్‌స్టీన్ అన్నాట్ట. థర్డ్ వరల్డ్ వార్ గురించి నన్నేం అడక్కండి, నేనేమీ చెప్పలేను. ఫోర్త్ వరల్డ్ వార్ గురించి నేను చెప్తాను అన్నాట్ట. ప్రెస్ వాళ్ళకి చాలా ఆనందం వేసింది. మేం అడిగింది థర్డ్ వరల్డు వార్ గురించి అవుతే ఫోర్త్ వరల్డ్‌వార్ అని ఐన్‌స్టీన్ అంటున్నాడు అంటే అర్థం ఏంటి, ఐన్‌స్టీన్ ఉద్దేశ్యంలో థర్డ్ వరల్డ్‌వార్ జరుగుతుందని. థర్డ్ వరల్డ్‌వార్ మాత్రమే జరగటం కాదు. ఫోర్త్ వరల్డ్‌వార్ కూడా జరుగుతుంది అని ఐన్‌స్టీన్ అనుకోకపోతే వాడా మాట అనడు కదా! అంచేత చాలా ఆనందించారు. సరే నాయనా ముందు ఫోర్త్ వరల్డ్



వార్ గురించి చెప్పండి. తరువాత థర్డ్ వరల్డ్ వార్ గురించి ఆలోచిద్దాం అన్నాట్ట. ఏమీ లేదు ఫోర్త్ వరల్డ్ వార్ వాళ్ళు కర్రలతో కొట్టుకుంటారు. ఎంచేతంటే థర్డ్‌వరల్డ్ వార్ అయిపోయాక సివిలైజేషన్ ఉండదు అని అంత పెద్ద శాస్త్రజ్ఞుడు, ఆటమిక్ ఎనర్జీని ప్రపంచం వద్దకు తీసుకువచ్చినటువంటి శాస్త్రజ్ఞుడు, Theory of relativity మీరు ఎలా కనిపెట్టారు అని అడుగుతే నేను కనిపెట్టలేదు అన్నాడు. చాలా జాగ్రత్తగా వినండి. ఆ సైంటిస్టులు, ఎప్పుడూ గూడ మనం ఏమనుకుంటాము అంటే వాళ్ళకు చాలా అణకువ, వాళ్ళకు అహంకారాలు లేవు. అందుకని ఇలా మాట్లాడుతున్నారని. అహంకారాలు లేకకాదు. నిజం తెల్సుగనక.

న్యూటన్‌ని మీరు వెళ్ళి అడుగుతే ఏం చెప్పాడు అంటే నాలో గొప్ప ఏం లేదు. నేను, I am standing on the shoulders of the gaints. మహామునుల యొక్క భుజస్తంభాల మీద నేను నిల్చొని చూస్తున్నాను కనుక నాకు ఈ మాత్రం జ్ఞానం అయినా ఉంది కాని ఈ జ్ఞానం నాది కాదు అంటాడు. ఇంకా మాట్లాడితే జ్ఞానం అనే సముద్రపు ఒడ్డున నేను రాళ్ళు మాత్రమే ఏరుకుంటున్నాను, అసలు జ్ఞానమింకా నాకు రాలేదు అంటాడు. అంటే అబ్బా న్యూటన్‌కి ఎంత అణకువ, ఎంత హెబిలిటీ పాపం, ఎంత నిగర్వి ఆయన! నిగర్వి కాదది, కంటికి కనిపిస్తోంది. అద్భుతమైనటువంటి జ్ఞానసాగరము. నాకింతే వచ్చునని తెలుస్తే అందులో నిగర్వము ఏం వుంది?

## మీరయ్యా, అసలైన త్యాగమూర్తులు

రామకృష్ణ పరమహంస దగ్గరకి చాలామంది కోటీశ్వరులు, వాళ్ళూ వస్తూ ఉండేవారు. అలాగ చాలా డబ్బున్నటువంటి ఒక వ్యక్తులు, వజ్రాల వ్యాపారులు రామకృష్ణ పరమహంస దగ్గరకి వచ్చి, ఓహో భగవాన్, మీరు ఎంత త్యాగమూర్తులు, మీరు ఎంత త్యాగధనులు. మీ అంత త్యాగమూర్తుల్ని మేం ఎక్కడా చూడలేదు అని చెప్తున్నారుట. వింటూన్నట్ట రామకృష్ణ పరమహంస. చివరికి చెప్పాట్ట 'ఏమయ్యా, ఒకపని చేయి, నీకున్నటువంటి పాత్రలో ఉన్న, పాత్రలో నేను రాళ్ళు నింపుతాను నేను. అక్కడేమో రత్నాలుంటాయి. నువ్వు రాళ్ళని తీసుకుంటావా పాత్రలో ఉన్న రాళ్ళు నేనెందుకు తీసుకుంటాను. మేం లేకపోతే ఆ రత్నాలను ఏరి తీసుకుంటావా అని అడిగాట్ట. పాత్రలో ఉన్న రాళ్ళు నేనెందుకు తీసుకుంటాను. మేం రాళ్ళనంతా బయటపాడేస్తాం, ఆ రత్నాలే తీసుకుంటాం అన్నాట్ట. మరి నన్ను త్యాగి అంటావేంటయ్యా, భగవంతుడు అనేటటువంటి రత్నం జోలికిపోతే. మీరు నిజమైన త్యాగులు. భగవంతుడు ఉన్నాడు అని నేను చెప్పినప్పటికీ అద్భుతమైన శక్తులు ఉన్నాయి అని చెప్పినప్పటికీ గూడా వాటిని పట్టించుకోకుండా త్యాగం చేసేసి మొత్తం దాన్ని. మీరయ్యా నిజమైనటువంటి త్యాగులు అన్నాట్ట.

## ఐన్‌స్టీన్ కాకపోతే ఇంకెవరైనా కనిపెట్టి ఉండేవాళ్ళు

అదే విధంగా ఐన్‌స్టీన్ అలాంటి వాళ్ళ దగ్గరకు వెళితే వాళ్ళు నిగర్వులు కాదు. వాళ్ళకి తెల్సు వాళ్ళేం చేయిలేదని, వాళ్ళ ద్వారా ఆ జ్ఞానం బయటకు వస్తోంది తప్ప. ఆ జ్ఞానం మేం సంపాదించింది కాదు అని చెప్పటానికి ఐన్‌స్టీన్ ఏం అంటాడో తెలుసునా Theory of reletivity మీరు ఎలా కనిపెట్టారు అని అడుగుతే నేను కనిపెట్టలేదు It is in the air. అది వాతావరణంలో ఉంది. నేను కాకపోతే, 12 గురు సైంటిస్టుల పేర్లు చెప్తాడతను. వాళ్ళల్లో ఎవరైనా కనిపెట్టేసి ఉండేవాళ్ళు. If you want give me cridet నాకు మీరు క్రెడిట్ ఇవ్వదల్చుకుంటే నేను సైంటిస్టునని క్రెడిట్ ఇవ్వకండి. టైమ్‌ని సకాలంలో గుర్తుపట్టాను అనేటటువంటి క్రెడిట్ ఇవ్వండి అంతే అంటాడు. అర్జునుడికి శ్రీకృష్ణుడు కూడా అదే చెప్తాడు. కాలోస్మి లోకక్షయకృద్ ప్రవృద్ధోదీ, నేను టైమ్‌ని. ఈ కాలము ఆసన్నమైనది. ఈ ఆసన్నమైనటువంటి కాలములో నువ్వు ఈ పని చేస్తావా, చెయ్యవా, It is immeterial నువ్వు కాకపోతే ఇంకోడు చేస్తాడు. ఇంకోడు కాకపోతే ఇంకోడు చేస్తాడు. కాని నువ్వు చేస్తే నీకు పేరు వస్తుంది. ఎవడు Theory of relativity కనిపెడితే వాడి పేరు చెప్పుకుంటాం మనం.

## 80 లక్షల ఆస్థిని అక్కడికి తీసికెళ్ళకండి

అలాగ ఈ యజ్ఞవిద్యలో పదార్థాన్ని చేతిలోకి తీసుకొని సంస్కారవంతం చేసిన తర్వాత జరగబోయే సంఘటనకి ఈ ఉదాహరణలన్నీ ఇస్తున్నాన్నేను. ఏం చెయ్యాలి మనం? రిజల్ట్సు ఎందుకొస్తాయి? మా గురువుగారు నాలుగుసార్లు హిమాలయాలకి వెళ్ళారు. తన ఆధ్యాత్మిక సాధనలో గాయత్రీ మంత్ర సాధన చేస్తో, గాయత్రీ మంత్ర సాధనలోని రహస్యాలు మానవాళికి అందించాలనేటటువంటి ప్రయత్నంలో ఆయన నాలుగుసార్లు హిమాలయయాత్రలు చేశారు. ప్రతీసారి ఒక సంవత్సరంపాటు అనేకమంది ఋషులతో ఆయన జీవితం గడిపారు. మొదటి హిమాలయ

యాత్రలో జరిగినటువంటి ఒక సంఘటన చెప్తున్నాను నేను మీకు. శీతాకాలంలో పిలిచారు ఆయన గురువుగారు. డిశంబరే అనుకుందాం మనం. చలి వణికించేస్తోంది. మా గురువుగారు గూడా అదే మొదటిసారి హిమాలయాలకి వెళ్ళటం. సాధారణంగా హిమాలయాలకి వెళ్తోన్నప్పుడు భావన ఎలా ఉంటుందీ అంటే అనేకమంది మహాత్ములు కనిపిస్తారు. ఆ మహాత్ముల్ని మనం దర్శనం చేసుకుందాం అని ఉంటుంది కనక గురుదేవులు గూడా మనసులో ఎక్కడో ఒక కోరిక ఉందిట. హిమాలయయాత్రకి వెళుతున్నాను, అందులో వెళ్ళేది గురువుగారి దగ్గరికి. దారిలో అనేక ఆశ్రమాలు ఉంటాయి కదా, ఆశ్రమాలలో మనకి కనిపించేటటువంటి అనేక మంది మహాత్ముల్ని దర్శించుకుంటూ వెళదాము అని ఈయన వెళుతున్నారట. శీతాకాలము, చీకటి పడుతోంది. ఇంక రాత్రికి ఎక్కడో ఆగుదాము అని ఆలోసించుకుంటూ ఉంటే దారికి కాస్త ప్రక్కనే ఒక ఆశ్రమం కనిపించింది. ఒక మంట చుట్టూ కూర్చున్న శిష్యులు వారి గురువుగారి కోసం ఎదురు చూస్తు ఉంటారు. గురువుగారు అక్కడికి వెళ్ళారు. గురువుగారికి చాలా ఆనందం వేసింది. హమ్మయ్య, హిమాలయయాత్రలో నేనొక మహాత్ముణ్ణి కలుసుకుందాం అనుకొంటున్నాను కదా, మహాత్ముణ్ణి కలుసుకోవచ్చు అని చెప్పి కాస్త ప్రక్కన కూర్చున్నార్ట. ప్రక్కన కూర్చున్న తరువాత ఆయనొచ్చాడు, గురువుగారు అందరూ లేచి నుంచున్నారు. గురువుగార్ని అగ్ని దగ్గర కూర్చోపెట్టారు. ఆయనేదో మామూలు మాటలు మాట్లాడుతున్నాట్ట. గురువుగారు కాసేపు వాళ్ళ మాటలు విన్నారు. ఏదో మామూలు మాటలే జరుగుతున్నాయి, ఏమీ పెద్ద ఆధ్యాత్మిక చర్చ అదీ ఏమీ జరగటంలేదు. ఓసారి ఆ ప్రక్కన కూర్చున్న ఆయన్ని పిలిచి ఈయన ఎవరు అన్నార్ట. తెలీదా ఈయనెవరో అన్నార్ట. తెలీదు అన్నార్ట. 80 లక్షల రూపాయలు ఆస్థివదులుకుని సన్యాసి అయిన వ్యక్తి అన్నాట్ట. అంటే ఆ సన్యాసి యొక్క గొప్పతనం ఎక్కడ ఉందీ అంటే, సన్యాసిలో గొప్పతనం లేదు. ఆయన వదిలేసినటువంటి 80 లక్షల రూపాయల ఆస్తి ఇంకా ఆయన్ని వెంటాడుతూనే ఉంది. యజ్ఞవిధానములో ఈ తప్పు చేస్తాం జాగ్రత్త. రేపు మీరు ఆహుతులు వేసేటప్పుడు ఈ 80 లక్షల రూపాయల ఆస్థి మనం తీసుకొనివెళ్ళకూడదు అక్కడికి.

## శిష్యులు గొప్పవాళ్ళవుతే గురువు గొప్పా?

ఇంకో సంఘటన ఉంది. యజ్ఞంలో జరిగేటటువంటి చిన్నచిన్న తప్పులు, మనం మన భావన అక్కడ వేస్తాం. యద్భావం తద్భవతి. ఏ భావంతో వేస్తే అదే వస్తుంది. అసలైనటువంటి ఫలితాలు రావు కనక చెప్తున్నాను నేను ఇది. మా కాలేజీలోనే ఎకనామిక్స్ లెక్చరర్ రేషనలిస్ట్. అతనికి భగవంతుడు మీద నమ్మకం లేదు. సహజంగా నేను అతను ఎదురుపడితే ఏమవుతుందో మీకు తెలుసుగదా! వాగ్వివాదాలు ఏం జరగదు. అతను చెప్తూ ఉంటాడు, నేను వింటూ ఉంటాను. సరే నీ ఇష్టం అంటూ ఉంటాను. ఒకరోజు పది గంటలకి నేను అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకం పెట్టటానికి వెళితే అతను వచ్చి రామకృష్ణా! ఇన్నాళ్ళు నేను నిన్ను సమానంగా అర్థం చేసుకోలేకపోయాను. నువ్వు సత్యసాయి బాబా గురించి చెప్తూ ఉంటావే అయన నిజంగా చాలా గొప్పవాడే అన్నాడు. నేను చాలా ఆనందించాను. హమ్మయ్య, వన్‌మోర్ క్యాండిడేట్, హమ్మయ్య ఆధ్యాత్మిక జగత్తులోకి ప్రవేశిస్తున్నాడు, అందులోను నా స్నేహితుడు. చాలా ఆనందించాను. సరే రా రా డిపార్ట్‌మెంట్‌కి రా, ఎందుకయ్యా అన్నావ్, ఏంటయ్యింది, ఎందుకొచ్చావ్ అన్నాను. ఏమీ లేదు ఇవాళ పేపర్ చూడలేదా అన్నాడు. చూశాను అన్నాను. ఏవుంది పేపర్లో అన్నాడు. హైకోర్టు జస్టిస్ says సత్యసాయిబాబా ఈజ్ గ్రేట్ అని ఉంది. నాకేం అర్థం కాలేదయ్యా, అవునక్కడ బానే ఉంది కదా! హైకోర్టు జస్టిస్ అందుకేనయ్యా సత్యసాయిబాబా గ్రేట్ అన్నాడు. అంటే హైకోర్ట్ జస్టిస్ చెప్తే సాయిబాబా గ్రేట్. హైకోర్టు జస్టిస్ చెప్పకపోతే సాయిబాబా గ్రేట్ కాదు. అంటే by himself Saibaba is nothing శిష్యులు గొప్పవాళ్ళవుతే గురువు గొప్ప. శిష్యులు గొప్పవాళ్ళు కాకపోతే?

## ప్రకృతిలోని ఈ చక్రీయ క్రమాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి

అందువల్ల ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ అనేటటువంటి భావనతో వేసిన తర్వాత ఆహుతులు వేస్తే అది సూక్ష్మజగత్తులోకి వెళ్ళి అనేక రకాలైనటువంటి ఆలోచనలుగా మారిపోతుంది. ఏ ఆలోచనలుగా మారిపోతుంది. వాతావరణంలో అంతా గూడా మంచి వ్యక్తులు ఉండాలి, మంచి వాళ్ళు ఉండాలి, అందరూ ఉండాలి అనేటటువంటి భావనతో. ప్రకృతిలో వర్షం కురవాలి, అంటే ఏం జరగాలి ముందు? మేఘాలు ఏర్పడాలి. మేఘాలు ఏర్పడాలి అంటే ఎక్కణ్ణుంచి ఏర్పడతాయి, భౌతిక జగత్తు నుంచి ఏర్పడతాయి. మురిక్కాలవలో ఉన్నటువంటి నీళ్ళు, గంగానదిలో ఉన్నటువంటి నీళ్ళు, సముద్రములో ఉన్నటువంటి



ళ్ళు, ఎక్కడ ఆ నీళ్ళు ఉన్నవి అన్నది ముఖ్యం కాదు. ముఖ్యం ఏంటి అంటే సూర్యకిరణాలు సంపర్కంలోకి ...నటువంటి నీళ్ళు ఆవిరియై ముందు అంతరిక్షంలోకి వెళ్ళాలి. అది ఆవిరియై అంతరిక్షంలోకి వెళ్ళకపోతే వర్షం ...వదు. ఈ ప్రిన్సిపుల్ గుర్తుంచుకోండి. యజ్ఞవిధానములో ఈ చక్రీయక్రమం చాలా ఇంపార్టెంట్. మనం యజ్ఞం ...రా ఏ ఫలితాన్ని అవుతే రాబట్టుకోవాలి అనుకుంటున్నామో, ఆ కోరిక తీరాలి అంటే ఈ చక్రీయక్రమాన్ని జాగ్రత్తగా ...ం చేసుకోండి ప్రకృతిలో. ఈ పాయింట్ మీకు అర్థమయిపోతే మీ ఇష్టం ఇక యజ్ఞాన్ని ఎలా అయినా మీరు ...పయోగించుకోవచ్చు. మళ్ళీ చెప్తున్నాను వినండి. అందుకే పర్జన్య వర్షము, అన్నాద్భవతి పర్జన్యః పర్జన్యాదన్న ...భవః ఒక సీక్వెన్సీ ఇస్తారు. ఆ సీక్వెన్సీ మనకు పెద్ద ఇంపార్టెంట్ కాదు కాని, అక్కడున్నటువంటి సైన్సు అర్థం ...సుకోండి. వర్షం కురవాలి మేఘము ద్వారా అది మన కోరిక. మేఘాలు ద్వారా వర్షం కురవాలి అనేటటువంటి ఈ ...రిక నెరవేరాలి అంటే మొట్టమొదట ఏం జరగాలి? ఆకాశంలో, అంతరిక్షంలో నీరు ఏర్పడ్డానికి కావలసినటువంటి ...ఘాలు ఏర్పడాలి. వేపర్ ఉండాలి. నీటి వేపర్ అంతరిక్షంలో ఉంటే, మేఘాలు అంతరిక్షంలో ఉంటే తర్వాత మీరు ...ల్వర్ ఫ్లోరైడ్ గన్నో, హెలికాప్టరు ద్వారా యజ్ఞాలు చేసో లేకపోతే ఇంకా మాయమంత్రాలు మీరు చెయిగలిగినవేవో ...సి మీరు రిజల్టు తేగలరు. అసలు మేఘాలే లేకపోతే. అసలు భాష్పమే లేకపోతే వర్షాలు కురవవు. అంచేత ఇక్కడ ...ం చేశాం మనం. యజ్ఞంలో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

అనేటటువంటి ఆలోచనా ప్రవంతిని అంతరిక్షంలోకి తీసుకెళ్ళాం. అది అంతరిక్షంలో లేకపోతే కిందకి దిగేదేం ఉండదు. మళ్ళీ అర్థం చేసుకోండి. ఈ రెండు పాయింట్స్ అర్థమైపోతే తంత్రం మీకు అర్థం అయిపోయినట్టే. ఇంక మీరు Experiments చేసుకోవడమే. మొట్టమొదట మేఘాలు ఎగ్జాంపుల్ ఇస్తున్నా. మళ్ళీ రిపీట్ చేస్తున్నాన్నేను. మీరు బట్టలు ఉతికి మురిక్కాలవలో ఉన్నటువంటి నీరు అయినా, గంగానదిలో ఉన్నటువంటి నీరు అయినా, ఆరవేసింతర్వాత ఆరేసుకున్నాక గాలి వల్ల మేఘంగా ఏర్పడినటువంటి నీరు అయినా ఇదంతా గూడా క్రింద నుంచి ముందు పైకి వెళ్తాయి. From below up wards.

## అంతరిక్షంలో జరిగే మార్పు- **Like attracts like**

పైకి వెళ్ళిన తర్వాత ఒక నియమం వర్తిస్తుంది. ఆధ్యాత్మిక జగత్తులోనే కాదు ప్రతీచోటా గూడా ఏంటి అంటే like attracts like. సజాతీయులు ఆకర్షింపబడతారు. ఇక్కడంతా మనమందరం కూర్చుని మాట్లాడుకుంటున్నాం అంటే కారణం ఏంటి అంటే దీనిమీద మనకి ఇంట్రస్ట్ ఉంది కనక. ఈ సజాతీయత లేకపోతే మనమిక్కడ కలవం కనక. ఎప్పుడైతే మనము వేసినటువంటి అగ్నిలోని ఆహుతి సూక్ష్మలోకాలలోకి అంటే భాష్పీకృతమై పైకి వెళ్తుందో అక్కడ ఇంకొక రియాక్షన్ జరుగుతుంది ప్రకృతిలో like attracts like. ఇదే విధమైనటువంటి ఆలోచనలు ఉన్నవన్నీ గూడా ఒకే చోట జేరుతాయి. ఇది సైన్సు గూడా ఒప్పుకుంటుంది. ఖనిజాలు, ఓర్స్, సిల్వర్ ఓర్, ఐరన్ ఓర్, గోల్డ్ ఇదంతా సెపరేట్‌గా ఉండవు. ఇదంతా ఒకేచోట ఉంటాయి. వెండి దొరకేటటువంటి గనులలో వెండి చాలా ఎక్కువ పరిమాణములో ఉంటుంది. like attracts like. గోల్డ్ ఓర్ ఉందనుకోండి, గోల్డే ఉంటుందక్కడ. ఐరన్ ఓర్ ఉందనుకోండి ఐరనే ఉటుందక్కడ. ఈ like attracts like అనేటటువంటి భావనతో మీరు ఆహుతులు వేశారు. నా యొక్క మనోవాక్కాయ కర్మలలో సూర్యుడి యొక్క కిరణాలు దిగాలి. మేమందరం మంచి మార్గంలో వెళ్ళాలి అన్నారు మీరు. ఇంకోడు ఎవడో ఎక్కడో వేశాడు. ఇంకోడు ఎవడో ఎక్కడో వేశాడు. భౌతికంగా మనకు లింక్ లేకపోయినా అంతరిక్షంలో, ఆకాశమార్గంలో చాలా సులభం లింక్ పెట్టుకోవటం. ఈ ఆలోచనలన్నీ ఏమవుతాయి, ఒకచోట కూల్‌అప్ అవుతాయి.

## ఫలితాన్ని క్రిందకి దింపే విధానము - స్విష్టికృత హోమము

ఈ కూల్ అప్ అయినటువంటి ఆలోచనలు మళ్ళా క్రిందకి దింపాలి. మనం యజ్ఞం చేసేప్పుడు ఇది మిస్సవుతాం. యజ్ఞం యొక్క ఫలితాలు రావటం లేదు? అర్థం చేసుకోండవి. ఇది మనం చేసే తప్పు. యజ్ఞం చేస్తాం. 108 ఆహుతులు వేశాం అంటాం. 24 ఆహుతులు ఆహుతులు వేసేస్తాం. గాయత్రి మంత్రంలోనే ఆహుతులు వేస్తాం.

వేశాం అంటాం, వెయ్యి ఆహుతులు వేశాం అంటాం, అశ్వమేధయజ్ఞాలు చేశాం అంటాం. రకరకాలైనటువంటి యజ్ఞాలు చేస్తాం మనం. కానీ ఫస్ట్ ఆవర్తన చేస్తున్నాం. ఏంటి మనం చేస్తోన్న ఫస్ట్ ఆవర్తనం? పదారోపణ చేస్తున్నాం. దాని మీద మనం ఏవిధమైనటువంటి ఆలోచనలు, ఏ కోరికనవుతే నేను ఇంప్రగ్నేట్ చేయదల్చుకున్నానో ఆ ఆలోచనను దానిమీద ఆరోపణ చేశాను మంత్రము ద్వారా. ఆరోపణ చేసిన తర్వాత దాన్ని అగ్నిలో వేసేశాను నేను, సూక్ష్మజగత్తుకి వెళ్ళిపోయిందది. వెళ్ళిపోయాక అసలు పనుంది. అది క్రిందకి దింపాలి మళ్ళా మీరు. కరిగించేసారంతా అక్కర్లేని మెటలు అదంతా గూడా. తీసుకొచ్చి Blast furnace లో పడేసి కరిగించేశారు. కరిగించేశాక ఏం చేయాలి మళ్ళా, ఆ కరిగిన ద్రవాన్ని మీరు ఏ మూసలోకి తీసుకువెళ్ళాలో, ఆ మూసలోకి తీసుకువచ్చి చల్లారిస్తే తప్ప ఆ పదార్థం ఎలా వస్తుంది మనకి? ఆ పాయింట్ మిస్సవుతాం మనం. కాని ఋషులు ఆ పాయింట్ మిస్సవలే. ఋషులు చాలా జాగ్రత్తగా ఆ పాయింట్‌ని గుర్తుంచుకున్నారు. ఎక్కడ గుర్తుంచుకున్నారో, మనమందరం ఎక్కడ మిస్సవుతున్నామో చూడండి. యజ్ఞం చేస్తున్నాం. 108 ఆహుతులు వేశాం అనుకుందాం మనం గాయత్రీ మంత్రంతో: అంటే ఏం జరిగింది? ఇక్కడున్నటువంటి వాతావరణంలో నా యొక్క మనోవాక్కాయ కర్మలలో ఆ సూర్యుడు యొక్క శక్తి రావాలి, నా అజ్ఞానం పోవాలి, నేను దివ్యంగా మారి పోవాలి, నేను కాదు దివ్యంగా మారిపోవటము, ఇక్కడున్న వాళ్ళందరూ గూడ సన్మార్గం వేపు ప్రేరేపించబడాలి, అనేటటువంటి భావన మీరు సూక్ష్మజగత్తులోకి ప్రవేశపెట్టారు. ఇప్పుడు దీన్ని క్రిందకి దింపాలి దీన్ని.

ఈ ఆలోచన మీకు ప్రొడక్టివ్‌గా మారాలి. ఫలితం లాభించాలి అన్నదానికి ఋషులు చెప్పినటువంటి ఫార్ములా ఏంటి అంటే పృథ్వీతత్వానికి, భౌతికజగత్తుకు ఏదైనా వస్తువును తీసుకురావాలీ అంటే తీపి పదార్థాన్ని ఆహుతిగా వెయ్యాలి. స్విష్టీకృత హోమము అని యజ్ఞమంత్రాలలో చెప్పబడి ఉంటుంది. తీపితనము అనేది పృథ్వీతత్వానికి సంబంధించినటువంటి లక్షణము అది. పృథ్వీతత్వానికి అంటే బరువు. పృథ్వీతత్వం అంటే Heavy. అంచేత మనం ఏం చేస్తాం? యజ్ఞం అంతా పరిసమాప్తి అయిన తరువాత పూర్ణాహుతి చేసే ముందు తీపిపదార్థాన్ని యజ్ఞంలో వేస్తాం. ఈ తీపి పదార్థాన్ని యజ్ఞంలో వేస్తోన్నప్పుడు మీరు గమనించండి యజ్ఞంలో. అందరూ లేచి నించొని రకరకాల ఆలోచనలు మాట్లాడుకుంటూ ఉంటారే తప్ప ఈ భావన ఉండదు. చివరి క్షణంలో ఎక్కడవుతే అసలైన సిసలైన భావన పనిచేసి ఆ రిజల్టు రావాలో ఆ క్షణంలోనే అందరూ యజ్ఞకుండం చుట్టూ జేరతారు. గాయత్రీ పరివార్ వాళ్ళకు చాలా అనుభవం ఉండుంటుంది. కంట్రోల్ చేయిలేక చాలా అవస్థపడిపోతారు వాళ్ళు రష్‌ని. యజ్ఞంలో ఆ తీపి పదార్థం వేసెయ్యాలి. అనే తొందరే ఉంది తప్ప ఆ క్షణంలో కాసేపు కళ్ళు మూసుకొని ఏ భావనవుతే మనం సూక్ష్మజగత్తులో ప్రవేశపెట్టామో ఆ సూక్ష్మజగత్తులో ప్రవేశపెట్టినటువంటి భావాలను మళ్ళా క్రిందకి దింపటానికి దీన్ని ఇంప్రగ్నేట్ చెయ్యాలి మళ్ళా మీరు ఆ ఆలోచనలతో. ఇంప్రగ్నేట్ చేసింతర్వాత ఆహుతి గనక మీరు వేస్తే సత్వరమైనటువంటి ఫలితాలు వస్తాయి.

## ఆహార సమస్యా నివారణకు ఒక ప్రయోగం

ఇలాంటి ఫలితాలు వచ్చినటువంటివి, ఇలా జరిగినటువంటివి ఒక ఎగ్జాంపుల్ మీకు భోపాల్ ట్రాజెడీ గురించి చెప్పాన్నేను. రెండవ ఎగ్జాంపుల్ ఎక్స్‌పెరిమెంటల్ స్టేజ్‌లో ఉందది. మీలో ఇంట్రస్టు ఉండి ఎవరైనా గూడా ఈ Experiment చేస్తే దాని ఫలితాలు నాకు అందజేస్తే నేను చాలా ఆనందిస్తాను యజ్ఞవిధానంలో. చాలా మంది parents నా దగ్గరికి వచ్చి రిపోర్ట్ ఏం జేస్తారు అంటే పిల్లలు ఆహారము సమానంగా తీసుకోవటంలేదు. ముఖ్యంగా చిన్నపిల్లలు. They are not eating food. సన్నబడిపోతున్నారు. ఇది ఒక పాయింట్. రెండవ పాయింట్ నా దగ్గరకొచ్చేవాళ్ళు చెప్పేదేంటి అంటే చాలామంది Malnutrition చాలా ఎక్కువగా ఉంది. డాక్టర్స్ చెప్పేది. ఆహారపదార్థాలు సవ్యంగా పిల్లలకు అందటం లేదు కనక ప్రపంచం అంతటా కూడా Malnutrition అనేది చాలా పెద్ద సమస్యగా ఉంది అని. దీనికి Vedic seers ఇచ్చేటటువంటి సొల్యూషన్ ఏంటీ అంటే ప్రపంచం అంతటికీ మీరు 'బి'కాంప్లెక్స్ టాబ్లెట్స్ అందింపజేయలేరు. ప్రపంచం అంతటికి గూడా మీరు బరువైనటువంటి ఆహారపదార్థాలు అందజేయలేరుకాని, యజ్ఞము ద్వారా ఆహారపదార్థాల యొక్క సూక్ష్మతత్వము మీరు ప్రజలకు అందజేయవచ్చు. మీరు మీ చుట్టుపక్కల ఏరియాలో ఎక్కడైనా విలేజెస్‌లో కాని, హామ్లెట్స్‌లో కాని, ఎక్కడవుతే మాల్‌న్యూట్రిషన్ ఉంది అనిపిస్తుందో అక్కడొక చిన్న Experiment చెయ్యండి. ఎండుకిస్‌మిస్, బాదాం పొడరు చేసి పెట్టుకోండి. ప్రొద్దున్నా, సాయంత్రం మీలో



ఎవరైనా సరే ఒక్కళ్ళు ఆ ఏరియాకి వెళ్ళి అగ్ని ప్రజ్వలన చేసి రెండు చిటికెలు వేసి వచ్చేయండి. అంతకంటే మీరు ఇంకేం చెయ్యొద్దు మీరు. మంత్రాలు చెయ్యొద్దు, సాధనలు చెయ్యొద్దు, ఏమీ చెయ్యొద్దు మీరు. ఏం చేశాం అక్కడ, కిస్‌మిస్, బాదంపప్పులో ఉన్నటువంటి ఆ ఎనర్జీని సూక్ష్మీకృతం చేస్తున్నాం మనం. సూక్ష్మీకృతం చేసి ఆ ఏరియాలో spread చేస్తున్నాం. ఋషులు చెప్పిన వేదవిద్య కరెక్టే అవుతే, ఋషులు చెప్పినటువంటి యజ్ఞవిద్య కరెక్టే అవుతే ఓ 60 రోజులు మీరిలా చేసింతర్వాత మీ డాక్టర్సు ఫ్రెండ్స్ కాని, ఎవరు కాని కలసి ఆ Malnutrition ఉన్నటువంటి ఆ విలేజ్‌లో కాని, హామ్లెట్‌లోకాని, స్లమ్ ఏరియాలో కాని కొస్త వాళ్ళ వెయిట్ కాని, దాంట్లో కాని ఏదైనా మార్పు వచ్చిందేమో గమనించండి. వేదాలు, యజ్ఞవిద్య మనకిచ్చేటటువంటి అనేకమయినటువంటి Practical tricks లో అహారములోని లోటుని ఈవిధంగా మీరు భర్తీ చేసుకోవచ్చు. Next, ఈ యజ్ఞవిద్యలో పదార్థాన్ని సూక్ష్మీకరణం చేశాం. సూక్ష్మీకరణం చేసినటువంటి పదార్థాన్ని మళ్ళా తీపి పదార్థం వేసి కిందకి తీసుకొచ్చేటటువంటి ప్రయత్నం చేస్తున్నాం. ఇలాంటి ప్రయత్నాలలో మన వేదాలలో నాలుగు యజ్ఞాలకి చాలా ప్రాముఖ్యత ఇచ్చారు.

## మేధాయజ్ఞాలు

నరమేధము, గోమేధము, సర్వమేధము, అశ్వమేధము ఈ నాలుగు యజ్ఞాలు గూడా రేపట్నుంచి మనం ఏదైనా ప్రాక్టికల్‌గా చెయిగలమేమో చూసుకుందాం. సంవత్సరంలో మళ్ళా ఇంత మంచి రోజు రాదు కనక మేధాయజ్ఞాలు అంటే ఏమిటో మనం ముందు ఆలోచిద్దాం. నాలుగే యజ్ఞాలు చాలా ఇంపార్టెంట్‌వి. అందులో అశ్వమేధయజ్ఞాల ప్రాశస్త్యం చాలా మందికి తెలుసు. ఈ మిగతా యజ్ఞాలు ఎక్కువ మంది వినుండరు. గోమేధము, నరమేధము, సర్వమేధము ఆ తర్వాత అశ్వమేధం. వేదాలలో చెప్పబడినటువంటి యజ్ఞాలలో సర్వోత్కృష్టమైనటువంటి యజ్ఞాల శ్రేణిలో ఈ నాలుగూ వస్తాయి. ఈ నాలుగింటిలో గూడా చాలా ముఖ్యమైనదేంటి అంటే అశ్వమేధయజ్ఞం. ఈ మేధాయజ్ఞాల గురించి రెండు ముక్కలు చెప్తాను నేను.

## వేదాలలో ఎక్కడా హింస చేయమని లేదు

గోమేధము అంటే చాలా మంది అనుకునేదేంటి అంటే గోమేధంలో ఆవుని బలిస్తారు అని. అజమేధము అంటే చాలా మంది అనుకునేదేంటి అంటే మేకను బలిస్తారు అని. సర్వమేధము, అందర్నీ బలి ఇచ్చేస్తారు అని. మేధా అనే యజ్ఞ ప్రక్రియలో బలి అనే పదము లేదసలు. వేదాలలో ఎక్కడా గూడా హింస చేయమని లేదు. అందుకే ఈ యజ్ఞానికి అధ్వరము అని పేరుంది. అధ్వరము అంటే హింస జరగని చోటు అని అర్థం. కాని చాలా మంది నా దగ్గర ఒక వేదిక్ కొటేషన్ చూపిస్తూ ఉంటారు. "వైదికీ హింస హింసా నభవతి" కొటేషన్ ఇది. వేదాలలో చెప్పబడినటువంటి కొటేషన్ ఏంటి అంటే వైదికీ హింస - వేదాలలో చెప్పబడినటువంటి హింస మీరు చేస్తే హింసా నభవతి - హింస కాదు అని. అక్కడ కామా, ఫుల్‌స్టాప్‌లలో వచ్చినటువంటి ప్రమాదమిది. అంత కంటే ఇంకేం లేదు. అక్కడ ఋషులు చెప్పినటువంటి మాట కరెక్టే. వేదాలలో హింస అనే పదము వస్తే హింసా నభవతి - హింస చేయటం కాదు అని కాదు అక్కడ వాళ్ళు చెప్పింది. ఏమని దాన్ని కామా మార్చాలి అంటే వేదాల్లో హింస అనే పదము ఎక్కడ వచ్చినా అది హింస గురించి చెప్పబడినది కాదు. దానికి వేరే అర్థం వెతుక్కోవాలి మీరు అనే అర్థం అక్కడ. వైదికీ హింస హింసా నభవతి అంటే డైరెక్ట్‌గా కొటేషన్ మనం ఎలా ఇచ్చేసుకుంటాం అంటే వేదం ప్రకారం యజ్ఞం చేస్తోన్నప్పుడు వైదికీ హింస హింసా నభవతి అనే పదం వాడినప్పుడు దీన్ని Standard గా తీసుకొని వేదాలలో యజ్ఞాలు చేస్తోన్నప్పుడు మనం హింస చెయ్యొచ్చు, బలి చెయ్యొచ్చు అనే అర్థం చెప్పుకుంటాం.

## ఋషుల స్థాయిని క్రిందకి దింపకండి

దయచేసి ఏ వ్యక్తులు ఈ యజ్ఞ ప్రక్రియ గురించి మాట్లాడారో గుర్తుంచుకోండి. ఎవరి ఆశ్రమంలో అవుతే సింహము, ఆవు గూడా తన సంస్కారాన్ని మర్చిపోయి, కలిసి ఒకేచోట నీరు త్రాగుతాయో, ఎక్కడ అహింస తన పరాకాష్టను పొందిందో, వేదాలలో ఋషి గురించి చెప్తూ ఎలా గుర్తిస్తావయ్యా, వస్తూన్నవాడు ఋషి అవునా కాదా అని చెప్తావు? ఒక సూక్తంలో వ్రాస్తాడు, అతను నడిచే మార్గంలో ముళ్ళను నిలబెట్టు అన్నాడు. ముళ్ళు పాతేయ్. నిల్చొన్న ముళ్ళు అతను అడుగువేస్తే ముళ్ళు నిల్చొని ఉండవు. సాష్టాంగ ప్రణామం చేస్తాయి. గుచ్చుకోవు అతనికి. హింస, అహింస యొక్క పరాకాష్ట. అది ఋషులకు మాత్రమే వర్తిస్తుందా? ఈ కాలంలో గూడా అది చేసి చూపించినవాళ్ళు

ఉన్నారు. పరమహంస యోగానంద యొక్క జీవితచరిత్ర మీరు గనక చూస్తే ఆయన గురువుగారు, ఆయన మెడిటేషన్‌కి కూర్చుంటారు ఒకసారి. యోగానంద మెడిటేషన్‌కి కూర్చున్నాడు. అప్పటికింకా ఆయన పరమహంస స్థితికి రాలేదు. ధ్యానం మొదలెట్టాడు. ఆయన గురువు యుక్తేశ్వరగిరి ధ్యానం చేయటానికి కూర్చున్నాడు. దోమలు కుట్టడం మొదలెట్టాయి యోగానందకి. లేచిపోయాడు. కళ్ళు తెరచి ఎదురుగుండా చూస్తే యుక్తేశ్వరగిరి చుట్టూ దోమలు వ్యాపించి ఉన్నాయి కాని ఒక్క దోమ గూడా అయన్ని కుట్టలేదు. అహింసను సిద్ధిచేసుకుని ఎక్కడా గూడా మాట మాత్రంగా గూడా ఎవరికి హింస జరగకూడదు అనేటటువంటి స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి హింసను సమర్థిస్తూ ఎలా వ్రాస్తాడు అన్నది మనం ఆలోసించాలి. ఎప్పుడూ గూడా రిపీటెడ్‌గా మనం చెప్పేటటువంటి మాటల్లో ఋషుల స్థాయిని మీరు క్రిందకి దింపకండి. ఎక్కగలిగితే ఋషుల స్థాయికి ఎదుగుదాం. ఎదగలేకపోతే చాతకాదు అని దణ్ణం పెట్టేద్దాం తప్ప, ఋషులే హింస చేయమని ప్రేరేపిస్తున్నారు అని అనవసరంగా ఋషుల యొక్క స్థాయిని దిగజార్చకండి. వైదికీ హింస హింసా నభవతి అంటే వేదాలలో ఒకవేళ బై చాన్స్ హింస అనే అర్థము వచ్చే పదము వాడితే దయచేసి హింస అనే అర్థం తీసుకోకండి. అక్కడ వేరొక హింస అనే అర్థం కాకుండా, కన్‌స్ట్రక్టివ్ అర్థం ఏదైనా వస్తుందేమో చూడండి.

## రాజుగారు - రాజమహిషి

నిన్న గూడా ఒక ఉదాహరణ ఇచ్చాన్నేను దాని గురించే. ఇవాళగూడ ఒక ఉదాహరణ ఇస్తా. నిన్న చెప్పిన ఎగ్జాంపులే. రాజుగారు రాజమహిషిని కలుసుకుని రాజ్యసభకు వేంచేశారు అంటే అర్థం ఏంటి? రాజుగారు గేదె దగ్గరకు వెళ్ళారు. గేదెని దర్శనం చేసుకున్నారు. దర్శనం చేసుకున్న తర్వాత రాజ్యసభకు వచ్చారు అని కూడ అర్థం ఉందక్కడ. తప్పులేదు శాంస్క్రీట్‌లో. కాని అక్కడ కామన్‌సెన్స్ ఏమిటీ అంటే రాజుగారు తన భార్యని కలుసుకొని వచ్చారు, రాజ్యసభకి అనే అర్థము more practical.

## కాకబలి - కాకిని చంపుతున్నామా?

బలి అనే శబ్ధము, కాక బలి, రకరకాల బలులు వేస్తూ ఉంటాం మనం. బలివేస్తే ఏం చేస్తున్నాం, కాకిని చంపుతున్నామా మనం? కాకికి ఆహారం పెడుతున్నారు మీరు. కాకబలి అంటాం గదా : 5 బలులు వేస్తూ ఉంటాం భోజనానికి ముందు. ఆ బలి ఇచ్చేటప్పుడు మీరు బలి, వాటిని చంపటంలే. కానీ బలి అంటే చంపటం అని కూడా అర్థం ఉంది. అది వేరే విషయం. కానీ కాక బలి అని బలి వేస్తోన్నప్పుడు ఏంచేస్తున్నారు మీరు అక్కడ, వాటికి ఆహారం పెడుతున్నారు.

## గోమేధము

అదేవిధంగా యజ్ఞములో మేధా అనే పదం వచ్చింది. నరమేధము, గోమేధము. ఈ మేధా అనే పదానికి చంపటం అనే అర్థం గూడా ఇచ్చారు. కానీ మే- అంటే నేను ధా- ధారణ చేస్తున్నాను. దేన్ని ధారణ చేస్తున్నాను గోమేధము నా ఇంద్రియాలను ధారణ చేస్తున్నాను. నా ఇంద్రియాలను నా వశంలో చేసుకోటానికి ప్రయత్నం చేస్తున్నాను. ఈ ప్రయత్నం చేయటానికి నేను చేసేటటువంటి యజ్ఞం. యజ్ఞం అంటే మళ్ళా మీరు సమిధలు తీసుకొచ్చి స్వాహా అంటేనే యజ్ఞం కాదు. మీరు ఎక్కడ కష్టపడి త్యాగమయ ప్రవృత్తి, మీ ఇంద్రియాలు ఎన్ని త్యాగం చేస్తే మీ ఇంద్రియాలు మీ వశంలో ఉంటాయ్. అంచేత మనం ఇంద్రియాలు అన్నిటినీ గూడా పూర్తి వశంలో చేసుకోటానికి చేసేటటువంటి యజ్ఞక్రియ, యజ్ఞ ప్రక్రియ గోమేధము.

## సర్వమేధము

సర్వమేధము నా దగ్గర ఉన్నదంతా గూడా ప్రపంచానికే ఇస్తాను. నా కోసం నేనేమీ ఉంచుకోను. సర్వమూ ప్రపంచానికే అంకితము అనేటటువంటి సాధన. విష్ణుజిత్ యాగము అని కూడా అంటూ ఉంటారు దాన్ని. చాలా మంది, హర్షవర్ధనుడు వాళ్ళూ గూడా చేసారు. ఇది తన్ని తాను బలియిచ్చుకోవటం గాదు. తన దగ్గర ఉన్నదంతటిని గూడా ప్రపంచానికి ఇచ్చేయటం సర్వమేధము.



## నరమేధము

ఇది కాకుండా నరమేధము, నరమేధము అంటే మనష్యుల్ని చంపటంగాదు. ఏ వ్యక్తిని నువ్వు గురువుగా స్వీకరించావో ఆ గురువు యొక్క శిరస్సు నీకు అంటుకోవాలి, నీ శిరస్సు పోవాలి. జరిగేది అదే అసలు ఎప్పుడైనా నిజమైన బలి ఎప్పుడు జరిగినా గూడా బలి జరిగితే. నేను చెప్పేటటువంటి మాటలే నా గురువు దగ్గరికి వెళ్ళాక గూడా చెప్తే ఇంక గురువెందుకు నాకు. ఆ గురువు చెప్పినటువంటి భావన, ఆ గురువు చెప్పినటువంటి విషయాలు నా బుర్రలోకి వచ్చి, నా తల పక్కకి వెళ్ళిపోయి నా బ్రెయిన్‌లో ఆయన యొక్క ఆలోచనలు మాత్రమే నేను స్వీకరించి మేధ నా మేధస్సులో ధారణ చెయ్యగలుగుతే నరమేధము.


## అశ్వమేధము

ఈ మూడు మేధాయజ్ఞాలు చేసిన తర్వాత అశ్వమేధము అనేటటువంటి చివరి యజ్ఞము చేస్తాడు. భారతీయ సంస్కృతి యొక్క చరమాంకము అశ్వమేధ యజ్ఞంలో జరుగుతుంది. రాముడు అయినా సరే శ్రీకృష్ణుడు ద్వారా పాండవులు చేసినాసరే, రేపు మన మందరం కూడా ఎప్పుడయినా ఆ స్థాయికి ఎదిగితే చేయవలసినటువంటి యజ్ఞ ప్రక్రియ యొక్క పరాకాష్ట అశ్వమేధయజ్ఞంలో జరుగుతుంది. ఈ అశ్వమేధయజ్ఞం జరుగుతోంది, కొన్ని చోట్ల విదేశాల్లో జరుగుతోంది అంటే మా Friends చాలా మంది నా దగ్గరకొచ్చి అడిగింది ఏంటి అంటే గుఱ్ఱాన్ని ఎక్కణ్ణుంచి తెస్తున్నారు? అరేబియన్ గుఱ్ఱాన్ని తెస్తున్నారా లేకపోతే భారతదేశంలో ఉన్నటువంట మామూలు గుఱ్ఱాన్నే మీరు యూజ్ చేస్తున్నారా అన్నారు. అసలు గుఱ్ఱాన్ని మేము వాట్టమే లేదయ్యా బాబూ అన్నాను. మరి అశ్వమేధం అని ఎందుకు అన్నావయ్యా మరి? అలాంటప్పుడు అది తప్పుమాట అన్నారుగదా. తప్పుగదా అన్నారు వాళ్ళు. లేదయ్యా అశ్వం అంటే పవర్. మనిషి యొక్క శక్తులు అన్నిటినీ గూడా ఏకీకృతం చేసి, ధారణ చేసి సమాజానికి ఉపయోగపడేటట్టు చెయ్యటం మా కోరిక. అవుతే అశ్వం అని ఎందుకు అనాలి, అలా అనకుండా ఇంకోమాట అంటే బావుంటుంది కదా అన్నాడు. ఏవయ్య నీ ఇంజన్ పవర్ ఎంత అన్నాను. 0.5 H.P. అన్నాడు. ఏమయ్య కారు హార్స్ పవర్ ఎంత అన్నాను. 30 యో 20యో 60 యో H.P. ఉంటుంది అన్నాడు. ఏవయ్యా అసలు గుఱ్ఱం ఎక్కడుంది అన్నాను. మిషీన్‌లో గుఱ్ఱం ఏం లేదు కదా, మరి నువ్వు H.P. అని ఎందుకంటున్నావ్ Horse power అని? హార్స్ అనేటటువంటిది వేద వాఙ్మయంలోనే కాదు మన అందరికీ కూడా శక్తికి ప్రతీక. కనక ఇంద్రియాలను మనస్సును మన వశం యజ్ఞాల ద్వారా చేసుకున్న తర్వాత ఆ శక్తిని కేవలము నా కొరకే నేను ఉపయోగించుకొనలేదు, ప్రపంచం అంతటా గూడా సమాజం అంతటా గూడా ఈ శక్తి ద్వారా అందరూ సుఖంగా ఉండాలి అనేటటువంటి దివ్య ఆలోచనా అవతరణ అశ్వమేధ యజ్ఞము.

## ఋషుల వారసత్వాన్ని అందరమూ పొందుదాం

అంచేత గాయత్రీ మంత్రంతో వచ్చేటటువంటి సద్బుద్ధిని, ఈ యజ్ఞాల ద్వారా భూమ్మీద మనం అవతరణ చేసుకుంటూ శ్వాసలోని లోతులను తెలుసుకుంటూ ఋషుల యొక్క స్థాయిని, వారసత్వాన్ని మళ్ళీ మనం అందరమూ పొందగలం అని ఆశిస్తూ, అందరము సుఖంగా ఉందామని ప్రార్థన చేద్దాం.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయేణ మార్గేణ మహీం మహీశాః
గో బ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం
లోకా సమస్తా సుఖినో భవంతు
కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాః
సర్వేభవంతు సుఖినః సర్వేస్సంతు నిరామయాః
సర్వే భద్రాని పశ్యంతు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్
అపుత్రాః పుత్రిణస్సంతు పుత్రిణస్సంతు పౌత్రిణః
నిర్ధనా సధనాస్సంతు జీవంతు శరదాం శతం
ఓం శాంతిః శాంతిః శాంతిః





**Printed Book Packet**

*To*

Printed & Published by Editor, P. Sita Ramudu
Swarna Yugam, Gayatri Building Constructions
Near Nataraj Theatre, Bhimavaram, W.G. dist. 534 202

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 జనవరి 1998 సంచిక - 12







## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. శ్రీరామకృష్ణ సందేశం | | 1 |
| 2. భక్తి, కర్మ, జ్ఞాన, రాజమార్గాల ద్వారా కుండలినీ జాగరణ | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 3 |
| 3. క్రియాయోగ రహస్యము | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 5 |
| 4. సంపూర్ణ మౌనంతో సప్తఋషులను ఆహ్వానిద్దాం | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 7 |
| 5. శ్రీకృష్ణ నిర్యాణానంతరం జరిగిన రహస్యమయ సంఘటనలు | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 12 |
| 6. 24 కోట్ల సంవత్సరాల తర్వాత వచ్చిన ఈ కాలాన్ని గుర్తించండి | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 23 |
| 7. స్మర్తుగామి సిద్ధక్షేత్రము - శ్రీ హంస రామ ఆశ్రమము | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 29 |
| 8. కుండలినీ జాగరణ విధానము - ప్రాథమిక విషయాలు | - డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ | 39 |



**స్వర్ణయుగము చందా**
6 నెలలు - 60-00
సంవత్సరము - 120-00
(పోస్టు ఖర్చులతో కలిపి)
విడి ప్రతి - 10-00

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా
**పి. సీతారాముడు, ఎడిటర్, స్వర్ణయుగము,**
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ నటరాజ్ థియేటర్ వద్ద,
**భీమవరం** - 534 202 ప॥గో॥జిల్లా.


## శ్రీరామకృష్ణ సందేశము

**శ్రీ హంస రామ ఆశ్రమము**
కాకివాయి, నెల్లూరు జిల్లా
17-1-98.



ఆత్మీయ యుగసైనికులకు,

సూర్యుడు నుంచి ఉద్భవించిన సప్తకిరణాలు సప్తఋషుల కుటీరాలవలె శ్రీ హంసరామ ఆశ్రమములో 14వ తారీఖు రాత్రి పంచ సహస్ర కుండీయ యజ్ఞము ద్వారా దిగినవి.

ఈ సప్తఋషుల కార్యక్రమాలనే మనము గురుసత్తా పేరుతో పి.వి.వి.- బ్లావెట్స్కీ నుంచి శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీదేవి వరకు కార్యక్రమాలను విపరీతమైన వేగముతో చేపట్టవలసియున్నది. దానికి నాందిగా మనవాళ్ళందరు ప్రొద్దున్న 6 నుంచి సాయంత్రం 6 వరకు **'గాయత్రీ'** సాయంత్రం 6 నుంచి పగలు 6 వరకు **'షోడశీ'** ఇంటిలో ప్రార్థనా స్థలములో ఎవరో ఒకరు నిత్య **అఖండ గాయత్రీ, షోడశీ మంత్రజపము** జరిగేటట్లు చూస్కోండి. వ్యక్తులు కూర్చోలేని టైమ్‌లో టేప్ పెట్టుకుని అతి మంద్రస్వరములో మంత్రము విన్పించేటట్లు పెట్టుకోండి. ఆ టేప్ సౌండ్ ఎంత నెమ్మదిగా ఉండాలంటే మనం మాట్లాడుకోవటానికి అది అడ్డు రాకూడదు. మనం మౌనంగా ఉన్నప్పుడు అతి మంద్రస్వరంలో విన్పించాలి.

ప్రస్తుతానికి ఈ కార్యక్రమము చేపట్టిన తరువాత మన ఇళ్ళల్లో అఖండ గాయత్రీ, షోడశీజపము జరుగుతున్నది అని 15 రోజుల లోపల ఆ స్థాయికి జేరుకుని మిగతా 15 రోజులు ఆ స్థాయిలో జీవించిన వాళ్ళు మాత్రమే నాకు మీరు ఆ స్థాయికి జేరుకున్నట్లు ఉత్తరాలు వ్రాయండి.

**ఈ ఉత్తరాన్ని మీరు చదువుకుని మీ ఇంటిలో మీకు అర్థమైన రీతిలో ఆచరణలో పెట్టండి. ఎలా చెయ్యాలి అని మీ స్నేహితులని కాని, ప్రక్కవాళ్ళని కాని అడగకండి. ఈ ఉత్తరాన్ని కుటుంబ సభ్యులందరు కూర్చుని నెమ్మదిగా 5 సార్లు చదువుకుని మీకు అర్థమైనరీతిలో ఆచరణలో పెట్టండి. ఇంటిలో నివసిస్తున్న కుటుంబ సభ్యులను తప్ప ఎవరినీ సలహా అడగకండి. వారు ఎంత దగ్గరవారైనా సరే.**

గాయత్రీ, షోడశీ మంత్రముల ద్వారా అతి త్వరలో మనము గురుసత్తా అనుగ్రహము, శ్రీ హంసరామ ఆశ్రమములో ఆచరణయోగ్యమైన, నిత్యజీవితానికి సరిపడే వేదవిజ్ఞానాన్ని దింపుకోగలమని ఆశిస్తూ, నిరంతర మౌనాన్ని సాధించగలరు అని అభిలషిస్తూ,

మీ ప్రయత్నాలలో గురుసత్తా ఆశీర్వాదాలు లభించాలని ప్రార్థిస్తూ,

మీ
శ్రీరామకృష్ణ.

## శ్రీరామకృష్ణ సందేశము

సుకృతావిల్లా,
తేదీ 21-12-97, 12.05P.M.

యుగ సైనికులకు,

దత్త జయంతినాడు ఇవ్వబడిన కుండలినీ సాధనలు మరియు సావిత్రీ సాధనలు ఈ పాటికి మీకు చేరే ఉంటాయి. మంత్ర జపములో సాధారణముగా 108 గాని 1008 సంఖ్యగాని మనకు తరచూ వినిపిస్తూ ఉంటాయి. నిజానికి ఈ సంఖ్యలు మంత్రజపానికి సంబంధించినవి కావు.

మూలాధారము నుంచి ఆజ్ఞ వరకు 50 నామాలు, ఆజ్ఞ నుంచి తిరిగి మూలాధారము వరకు వస్తే 100 నామాలు పూర్తి అవుతాయి. ఈ విధానాన్ని కుండలినీ జాగరణ సాధన అంటారు. దీని తరువాత 8 నామాలతో సావిత్రి సాధన చేయవలసి ఉంటుంది. ఆజ్ఞా నుంచి సహస్రారము వరకు 4 నామాలు, మళ్ళీ సహస్రారము నుంచి ఆజ్ఞా వరకు రావటానికి 4 నామాలు, మొత్తము మీద 8 నామాలు. అష్టోత్తర శతము జపము చేసేటప్పుడు మూలాధారము నుంచి ఆజ్ఞ, ఆజ్ఞ నుంచి మూలాధారము వరకు వచ్చి (50+50) = 100 నామాలు. ఆ తరువాత సావిత్రీ సాధనగా 8 నామాలు చేస్తాము. అదే 1008 (సహస్ర నామాలు) చెయ్యవలసి వచ్చినపుడు మూలాధారము నుంచి ఆజ్ఞ, ఆ ఆజ్ఞ నుంచి మూలాధారము వరకు 10 సార్లు repeat చేస్తాము. అప్పుడు 1000 నామాలు పూర్తి అవుతాయి. ఆ తరువాత 8 నామాలతో సావిత్రీ సాధన పూర్తి చేస్తాము. అంటే ఎప్పుడు జపానికి కూర్చున్నా కేవలము చివరి 8 నామాలే సావిత్రీ సాధనకు ఉపయోగిస్తాము. జప సంఖ్య ఎప్పుడు 100 యొక్క multiples గా ఉంటుంది. అది ఎన్ని multiples అయినా సావిత్రీ సాధన మాత్రము ఒక్కసారి 8 నామాలతో చేస్తాము. ఈ విధంగా ఎంత ఎక్కువ గురుదేవుల అష్టోత్తర శతనామావళి చేస్తారో చెయ్యండి. వీలయితే వారానికి ఒక రోజు సాయంత్రము 6 నుంచి ఉదయం 6 వరకు 12 గంటల ప్రోగ్రాం పెట్టుకోండి. వివరాలు తెలియజేస్తూ ఉండండి.

మీ శ్రీరామకృష్ణ,
21-12-97, 12.20 P.M.

# స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారములు,

గురుసత్తా సందేశాన్ని ఇంటింటికి అందించటానికి ఒక పత్రికను నడిపితే ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుంది అనే అకాంక్షను గత జనవరిలో మాష్టారికి తెలియజేయగా, మంచిపని చేయటానికి అనుమతి దేనికయ్యా అంటూ గత ఫిబ్రవరి 18న (శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి) నంబూరులో జరిగిన గురు సమర్పణ ప్రతిజ్ఞా శిబిరములో పత్రికను స్టార్ట్ చెయ్యమని చెప్పి, స్వర్ణయుగము అనే పేరు సూచించారు.

ఆ విధంగా 12 మంది చందాదారులతో ప్రారంభమయిన పత్రిక ఇప్పటికి 350 మంది చందాదారులను కలిగి ఉంది. ఒక సంవత్సర కాలంగా పత్రికద్వారా జరుగుతున్న పనిని గమనిస్తే, మీ ఆదర, ప్రోత్సాహాలతో పోల్చుకుంటే పత్రికను సరియైన రీతిలో అందించటంలోగాని, సకాలంలో అందించటంలోగాని, బాధ్యతను సక్రమంగా నెరవేర్చలేకపోయాము. మాష్టారు ఉపన్యాసాలను యథాతథంగా అందించటమే తప్ప, అందులో రీసెర్చి ఓరియంటేషన్ లేదు అనే వాస్తవాన్ని ఇప్పుడిప్పుడే గుర్తించగలుగుతున్నాము. బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఉంటే పూజ్యగురుదేవులు ప్రారంభించిన 'అఖండజ్యోతి' పత్రికవలెనె 'స్వర్ణయుగము' కూడ సంవత్సరము పూర్తయ్యేసరికి 2000 మంది చందాదారులను కలిగి ఉండేదేమో!

మాష్టారు ద్వారా లభిస్తున్న అమూల్యమైన జ్ఞాన సంపదను ఉపయోగించుకుంటూ ఇకనుండి అయినా బాధ్యతతో పత్రికను అందించటానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాము. గతంలో వలెనె మీ యొక్క సలహా, ఆదర ప్రోత్సాహాలను అందించమని కోరుకుంటూ,

మీ ఎడిటర్



## భక్తి, కర్మ, జ్ఞాన, రాజమార్గాల ద్వారా కుండలినీ జాగరణ



ఓం . . . . . . . . . ఓం. . . . . . ఓం. . . . . .

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పథం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీ ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥3 సార్లు॥

### భక్తియోగము

ఇవాళ పొద్దున కుండలినీ శక్తి గురించి కొంచెం మాట్లాడుకున్నాం మనం. ఆ కుండలినీ శక్తిని ఎలాగ మనకి ఉపయోగపడే రీతిలో అంచెలంచెలుగ పెంచుకుంటూ రావాలి అనేదే ఆధ్యాత్మికత. అనేకమంది భక్తుల చరిత్రలు, కుండలినీ అనేటటువంటి పేరు రాదు. భక్తి అనేటటువంటి పేరు వస్తుంది. కాని వాళ్ళకి వచ్చిన అనుభూతులన్నీ కూడ కుండలినీ జాగరణ అనుభూతులే. భక్తితో లేపారు వాళ్ళు.

### కర్మయోగము

కొంతమందికి భక్తి ఏం ఉండదు, కర్మ, పనులు చేస్తూ ఉంటారు. ఉదాహరణకి సైంటిస్టులు. వాళ్ళకి, కుండలినీ అనే శక్తి ఉంది, దాని ద్వారా మనం ప్రకృతిలోని అనేక రహస్యాలను తెలుసుకొనవచ్చు అని తెలీదు వాళ్ళకి. కాని ఏం చేస్తూ ఉంటారు గుడ్డిగా, మొండిగా, ఒక Experiment, తర్వాత ఒక Exeperiment, ఒక Experiment తర్వాత ఒక Experiment, ఒక ప్రయోగం తర్వాత ఇంకొక ప్రయోగం నిద్రాహారాలు మానేసి చేస్తారు వాళ్ళు. కర్మయోగము. కర్మద్వారా కూడ సాధించొచ్చు. కాని అక్కడ ఒక భక్తుడు కాని, ఒక కర్మయోగి కాని సాధించినటువంటి ఫలితాలు, ముందు ఆ భక్తి వల్ల కుండలినీ ప్రేరేపింపబడుతుంది. రెండవ చోట కర్మ వల్ల కుండలినీ ప్రేరేపింపబడుతుంది.

## జ్ఞానయోగము

కొంతమంది అవేమీ చేయరు. కూర్చుంటారు ఒక చోట. పుస్తకాలు మీద పుస్తకాలు చదివేస్తూ ఉంటారు. ఐన్‌స్టీన్, తన థియరీ ఆఫ్, అతని ఈక్వేషను Mass energy Equivalence, $E=MC^2$. ఏ లేబరేటరీలోను చేయలే. He was a clerk. పేటెంట్స్ ఆఫీసులో ఒక క్లర్క్ అతను. పేటెంట్స్ ఆఫీసు అంటె మీకు తెలుసుకదా! ఎవరైనా ఏదైనా ఒక క్రొత్త విషయాన్ని కనిపెట్టినా, దేన్ని కనిపెట్టినా వాళ్ళు ఉత్తరం వ్రాస్తారు, నేను ఫలానా ఫలానా దాన్ని కనిపెట్టాన్నేను. నాకు దయచేసి దీని మీద పేటెంట్,రైట్, రిజిస్ట్రేషన్ అంటామే మనం, నాకే సంపూర్ణమైనటువంటి హక్కులు ఇవ్వాలి అని. ఐన్‌స్టీన్ పని ఏంటి అంటె ఆ ఉత్తరాలు అన్నీ తీసి. అన్నిటిని లేబుల్‌పెట్టి సార్టవుట్ చేయటం. ఇవి ఎవరి దగ్గరికి పంపెంచాలి, ఈ ఉత్తరాలు ఎవరికి వెళ్ళాలి అని. అది అతని యొక్క ఉద్యోగం అలా వస్తూన్నటువంట దాంట్లో కొన్ని పేటెంట్స్ ఈ Energy మీద, దాని మీద వస్తే, అక్కడున్న News paper కాగితాల మీద, News paper మార్జిన్స్ ఉంటాయే తెల్లగా, దాని మీద పిచ్చిగీతలు ఏవో గీసుకునేవాడు, ఇది ఇలా అవుతుంది ఏమో. అది ఇలా అవుతుంది ఏమో అని. $E=MC^2$ ఫార్ములా అలా develop అయింది. అంటే అక్కడ ఏం జరిగింది, జ్ఞానము. మొత్తం ఆ Mass, Energy దానికి సంబంధించిన ఉత్తరాలన్నీ అతనికి రావటం, ఆ ఉత్తరాలన్నీ అతని ద్వారా ప్రాసెస్ అవటం, కాని ప్రాసెస్ అవటానికి కారణం ఏమిటి అంటే అతను ఆ Subject నేర్చుకోవాలని కాదు, divide చెయ్యాలిది . ఏ Department కి వెళ్ళాలి అని. అంచేత చదివేవాడది. చదువుతున్నప్పుడు కొంచెం అతనికి బాక్‌గ్రౌండ్ ఉంది కనక, కొంచెం తనకి ఇంట్రస్ట్ ఉంది కనక ఆ జ్ఞానాన్నంతటిని గూడ ఒక అద్భుతమైనటువంటి శక్తికి, కొత్తరకమైనటువంటి శక్తికి న్యూక్లియర్ ఎనర్జీకి కారకుడయ్యాడు. జ్ఞానం వల్ల.

## ఏ లక్ష్యాన్ని సాధించాలన్నా అంకితభావము

కాని ఈ మూడు చోట్లా జరిగేటటువంటిది, ఒకటే ఒక attitude. మనం ఏ లక్ష్యాన్ని సాధిద్దాం అనుకుంటున్నామో దానికి అంకిత భావం, కాన్‌సన్‌ట్రేషన్. అది మెయిన్. మీరేదైనా పెట్టండి దానికి, ఒక గవాస్కర్ ఒక గవాస్కర్ అయినా, ఒక టెండ్యూల్కర్,ఒక టెండ్యూల్కర్ అయినా అంకితభావమే. క్రికెట్‌లో, టి.వి.లో క్రికెట్ మ్యాచ్ వచ్చినప్పుడు బ్యాట్ తీసుకుని బయలుదేరతారు. టి.వి.లో క్రికెట్ మ్యాచ్ రావటం మానేస్తే వీళ్ళు బ్యాట్ మూలపడిపోతుంది. ఇంకేం అంకితభావం ఉంటుంది. ఏం అవదు. అర్థమైందా చెప్పిందేమిటో పాయింట్ అక్కడ. ఈ మొత్తం సాధనా విధానం నేను మీకు అందిస్తోన్నటువంటి సాధనావిధానము కేవలము ఒకే ఒక మాట మీద ఆధారపడి ఉంది. **అంకితభావము.** మీరు ఏ లక్ష్యాన్ని సాధించదలుచుకున్నారో, ఏదైనా మార్గాన్నెన్నుకోండి మీరు. ఏ మార్గాన్నెన్నుకున్నా పర్వాలేదు, భక్తి మార్గం గావచ్చుది. కర్మమార్గంగావచ్చు. లేకపోతే జ్ఞానమార్గం గావచ్చు.

## రాజయోగము

ఈ మూడు మార్గాలు గాకుండా రాజమార్గం, The Royal Way. రాజవిద్యా రాజగుహ్యం అని శ్రీకృష్ణుడు అందజేశాడు జగద్గురువు. దాని పేరే చెప్తోందది The Royal path అని. ఒక రాజాలాగ. అడ్డదారులు, వాటిలో వెళ్తూ ఉంటే కాస్త జాగ్రత్తగా, దొంగతనంగా, కాళ్ళకు ముళ్ళు గుచ్చుకుంటాయేమో, కాళ్ళకు మట్టి అంటుకుంటుదేమో అనుకుంటాం. Royal way లో అదేం ఉండదు. You will go like a king. But you should first become a king. ఆ రాజమార్గంలో నడవటానికి ముందు మనం రాజులం అవ్వాలి.

ఆ రాజులు అవటం ఎలాగ అనేది నేను చెప్పేటటువంటి ఉదాహరణలు కాని, నేను చెప్పేటటువంటి విధానాలు కాని ఏం చెప్తాయంటే, 5 ఇంద్రియాలు ఉన్నాయి మనకి. ఎవడికైనా ఉన్నవి 5 ఇంద్రియాలే. వాటిని divide చెయ్యదలుచుకుంటే 5 కర్మేంద్రియాలు. 5 జ్ఞానేంద్రియాలుగా devide చేస్తాం మనం. వీటన్నిటి మీద ఆధిపత్యం వహించేటటువంటి ఇంకొక principle ఉంది, Mind. మనస్సు ఈ 5 ఇంద్రియాల మీద రాజులాంటిది. అంచేత మనం చేసేటటువంటి సాధన మనస్సుమీద effect ఇవ్వగలుగుతే రాజమార్గం అవుతుందది. ఇప్పుడు మనం చేసేటటువంటి సాధనలు, ఆ రాజమార్గానికి సంబంధించినటువంటి సాధనలు. ఆ రాజమార్గానికి సంబంధించిన సాధననే షట్చక్రసాధన అంటాం.



## క్రియాయోగ రహస్యము

## ఒక Cycle సాధనతో సంవత్సరకాలపు పరిణామము

మొత్తము శాస్త్రవేత్తలు ఈ భూమ్మీద ఉన్నటువంటి జీవపరిణామ క్రమమము ఒక evolutionary cycle, మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా అది ఒక పరిణామ క్రమాన్ని అనుసరించి వెళుతోంది. కొన్ని కోట్ల కోట్ల పరిణామక్రమంలో మానవుడు ఉద్భవించాడు. ఇంకా కొన్ని కోట్ల సంవత్సరాలు గడిస్తే మానవుడు మహామానవుడుగా, భగవంతుడుగా మారుతాడు అని చెప్తున్నాయి అవి. యోగశాస్త్రము ఏం చెప్తోంది అంటే కిరణముల పేరు క్రింద 360అనే సంఖ్య ఉంది (గురుసత్తా అనుగ్రహము - కుండలినీ జాగరణ పుస్తకములో) చూడండి. ఈ evolutionary cycleలో మీకు ప్రేరణ కలిగించటానికి మీకు ఉత్సాహం కలిగించటానికి ఒక రహస్యం చెప్తున్నాను నేను. మూలాధారం నుంచి ఆజ్ఞా వరకు మీరు వెళ్ళి, ఆజ్ఞా నుంచి మరలా మూలాధారం వరకు వెళ్తే ఒక సంవత్సరం కాలం పాటు ఏ పరిణామక్రమం మీలో రావల్సి వస్తుందో అది జరిగి పోతుంది. ఎంత టైము పడుతుందో మీరు ఊహించుకోండి.

| | |
|---|---|
| ఆజ్ఞ | ఆజ్ఞ |
| విశుద్ధి | విశుద్ధి |
| ↑ అనాహతం | అనాహతం ↓ |
| మణిపూరకం | మణిపూరకం |
| స్వాధిష్ఠానం | స్వాధిష్ఠానం |
| మూలాధారం | మూలాధారం |

మీ మనస్సును అక్కడ త్రిప్పుకోగలిగితే ఒక్కసారి ఇలాగ, ఒక్క సంవత్సరంలో మీరు ఎంత పరిణామక్రమంలో అనుభూతులు సంపాదించగలరో అది అయిపోతుందది.

## లాహిరీ మహాశయ అందించిన క్రియాయోగ రహస్యము ఇదే

మొత్తము లాహిరీ మహాశయ కనిపెట్టినటువంటి, మానవజాతికి అందించినటువంటి క్రియాయోగ రహస్యం ఇదే. మీ ఓపిక ఇంక. కాని కోట్ల కోట్ల సంవత్సరాలు Evolution అయితేగాని మనం మహామానవుల స్థాయికి వెళ్ళం. కోట్ల కోట్ల సంఖ్యలో అది (మూలాధారం -ఆజ్ఞ- మూలాధారం) జరగాలి అంటే లాహిరీ మహాశయ వాళ్ళు మీకు అందజేసినటువంటి ఫార్ములా ఏంటి అంటే ఇప్పుడు మూలాధారం స్వాధిష్టానం . . ఆజ్ఞ . . మూలాధారం. ఒక సంవత్సరం evolution గ్యారంటీగా అయిపోతుందన్నాడు. ఇలాగ మీరు 4 సంవత్సరాల 8 నెలల 9 రోజులు పొద్దున్నో 4 గంటలు, సాయంత్రమో 4 గంటలు చేసుకోగలుగుతే మహామానవుల స్థితికి వెళ్ళిపోతారు. మీరు ఏం అర్థం చేసుకున్నారో, మీకు అర్థం అయిందో, లేదో ఏమీ అవసరం లేదక్కడ. ఈ సాధనా విధానంలో ఉన్నటువంటి గొప్పతనం అది. కాని పొద్దున్న 4 గంటలు, సాయంత్రం 4 గంటలు చేసే టైం ఇప్పుడు మనకెక్కడుంది? వద్దుకూడ. మనం అంత తీవ్రంగా ఏం చేయక్కర్లేదు. అంత కష్టపడక్కర్లేదు.

## మిగతా అన్ని సాధనలను ఇది ఔట్ బీట్ చేస్తుంది

కాని మీలో ఎవరికైనా ఇంట్రస్టు ఉంటే ఇవాళ కాని, రేపు మీ యింటికి వెళ్ళాక Autobiograph of a yogi పరమహంస యోగానంద వ్రాసినటువంటి పుస్తకం, తెలుగు వెర్షన్ కూడా ఉంది దానిది. దాంట్లో క్రియాయోగము అని ఒక ఛాప్టర్ యిచ్చాడాయన. ఇప్పుడు చదవండి అర్థమవుతుంది మీకు. ఇప్పుడు చదువతే అర్థమవుతుంది. ఇప్పుడు చదువుతే అర్థమవుంతుంది మీకు. నేను చెప్పేశాగా అందులో చెప్పిందేదో. ఇప్పుడు చదువులే అర్థమవుతుంది మీకు అది. అంత అద్భుతమైనటువంటి సాధన మీకు ఇవ్వబడుతోంది. మీరు మానేస్తే నేనేం చేయలేను కాని, మీకు చాతనైనంత వరకు రోజుకో 100 సార్లో, 300 సార్లో, 500 సార్లో, ఎంత టైము పడుతుంది, పై నుంచి క్రిందకి, క్రింద నుంచి పైకి ఇలా అనుకోవటానికి, చేసుకుంటే తురుపు ముక్కలాంటిదన్నమాట ఇది. మిగతా సాధనలన్నింటిని ఇది ఔట్‌బీట్ చేసేస్తుంది.

# సావిత్రీ సాధన

కాని ఈ సాధనలో సావిత్రీ సాధన కలపటం లేదు మనం. గుర్తుంచుకోండి. లాహిరీ మహాశయ సాధనలో, క్రియాయోగంలో షట్చక్ర జాగరణే ఉంది. మూలాధారము నుంచి అజ్ఞా, అజ్ఞా నుంచి మూలాధారము. ఇది కాకుండా శ్రీరామశర్మ అచార్య యొక్క ప్లస్‌పాయింట్ addition ఏంటి అంటే సావిత్రీ విద్య. కాని ఇది మీరు ఎన్నిసార్లు కూర్చున్నా కూర్చోండి. ఎప్పుడు కూర్చున్నా పైకి క్రిందకి, పైకి - క్రిందకి ఎన్నిసార్లు అయినా చేసుకోండి మీరు. కాని సావిత్రి సాధన ఒక్కసారే చేస్తాం. లేచిపోయే ముందు లాస్ట్ ఎనిమిది అది. అంటే అర్థమైందా? మళ్ళా చెప్తానేంటో మూలాధారం నుంచి మొదలెట్టాం, అజ్ఞా వరకు వచ్చాం. అజ్ఞా నుంచి మొదలెట్టాం మూలాధారం, ఒక్కసారి అయింది. అంటే ఎన్ని దళాలు అయ్యాయి. వంద దళాలు అయ్యాయి.

| చక్రస్థానము | దళాలు |
|---|---|
| ఆజ్ఞా | 2 |
| విశుద్ధి | 16 |
| అనాహతము | 12 |
| మణిపూరకము | 10 |
| స్వాధిష్ఠానము | 6 |
| మూలాధారము | 4 |
| ఒక Cycle లో | 50×2 = 100 |

లేచిపోవాలి అనుకుంటే, లేచిపోకండి. మనస్సు ఆజ్ఞాచక్రం దగ్గరికి తెచ్చుకుని నాలుగుసార్లు ఆ గురువుగారి నామాన్ని (శ్రీరామశర్మ ఆచార్య) స్మరించండి. అజ్ఞా, మధ్యన ఇంకో రెండు ప్లేసులు, సహస్రారము. మళ్ళీ సహస్రారము, మధ్యన రెండు ప్లేసులు అజ్ఞా. అయిపోతాయి లేచిపొండి. 1008 చేయదల్చుకున్నారు, మూలాధారము నుంచి అజ్ఞా, అజ్ఞా నుంచి మూలాధారము ఒకటి, ఇలాంటివి 10 చేయండి. లేచిపోవాలనుకుంటే . . . . (సావిత్రీ సాధన) ఇది ఎంత multiply చేస్తుందో మీ సాధనా విధానాన్ని మీరు ఊహించలేరు.

## మీకు హక్కు ఉంది - ఉపయోగించుకుంటారా లేదా?

కాని ఈ సాధనా విదానాలు యొక్క సత్ఫలితాలు మనం పొందాలి అంటే నిష్కల్మషమైనటువంటి మనస్సు చాలా అవసరం. స్వచ్ఛమైనటువంటి నీటిలోనే ఆ సూర్యుడు కాని, ఆ చంద్రుడు కాని ప్రతిబింబిస్తాడు. మనస్సులో నానా రకాల భీభత్సాలు మనం పెట్టుకుని చేస్తే . . ., అవుతే మనస్సు purify అయ్యాక చేయమంటారా? purify అయ్యాక చేయటం ఎందుకు, అదే ప్రతిబింబిస్తుంది. ఎలా ఉన్నా మీరు ఈ సాధనలు చేసుకుంటూ ఉంటే క్రమక్రమంగా మీ మనస్సు శాంతిస్తుంది. అంచేత మానసిక ఆవేదనలు ఉన్నా, ఏవిధమైనటువంటి బాధలు ఉన్నా కూడ ఇది చాలా అద్భుతంగా మీకు పనిచేస్తుంది. దీన్ని మనసులో ఉంచుకుని ఇప్పుడు చెప్పివన్నీ కూడ మీరు స్టూడెంట్స్‌లాగా కాస్త కష్టపడండి ఇవాళ రాత్రి, రేప్రొద్దున్న, రేప్రొద్దున్న మళ్ళా 9.30 -10.00 గంటలకి క్లాస్ తీసుకుంటాను నేను. తీసుకున్నప్పటికి ఇవి బాగా మీకు వచ్చేటట్టు చూసుకోండి. ఎంచేతంటే ఇవి నలుగుతే నేను మిగతావి చెప్పగలను. ఇవి నలక్కపోతే నేను చెప్పగలిగేదేముంది. అషామాషీగా కళ్ళు మూసుకుని "మాష్టర్, C.V.V. నమస్కారమ్స్ "అంటే అయిపోదా మాష్టారు? L.K.G. వరకు అవుతుంది బాబు. L.K.G. దాటాలంటే కష్టం. ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ అంటే సరిపోదా? 1వ క్లాస్ వరకు సరిపోతుంది. 1వ క్లాస్‌లోనేవుంటాం అంటే ఓ.కె. కాని మనమందరము ఇక్కడ కూర్చుని ఇంత అద్భుతమైనటువంటి విషయాలు మాట్లాడుకున్నాము అంటే రీసెర్చ్ లెవెల్ వరకు మీరు రాగలరు. సావిత్రీ విద్యను, కుండలినీ విద్యను మీకు చేసే హక్కు ఉన్నది అని అర్థం. ఆ హక్కును మీరు ఉపయోగించుకుంటారా లేదా, యదేచ్ఛసి తథాకురు. మీ ఇష్టం అది.

స్వస్తి



# సంపూర్ణ మౌనంతో సప్తఋషులను ఆహ్వానిద్దాం

ఓం . . . . . . ఓం . . . . . . . . ఓం. . . . . . . .

*(గురుధ్యానము, గాయత్రీ ఆవాహన, గాయత్రీ మంత్రము - 3 సార్లు)*

## ఆశ్రమ పరిధిలో సంపూర్ణ మౌనమే

చూస్తూ ఉండగానే సంవత్సరాలు గడిచిపోతాయి. ఏవేవో కార్యక్రమాలు చేయాలి, ఏవేవో లక్ష్యాలు సాధించాలి అని అనుకుంటూ ఉంటాం. ఆ లక్ష్యాలు గురించి ఆలోచిస్తూనే కాలాన్ని గడిపేస్తాం మనం. అనేక ఆశ్రమాలలో సాధనలు చేయిస్తూ ఉంటారు, రకరకాలైనటువంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. కాని మనము మన ఆశ్రమంలో 24 గంటలు సాధన జరిగేటటువంటి స్థాయిని చేసి చూపించాలి ఇవాల్టి నుంచి. అది మన లక్ష్యం. అంచేత, కొన్ని నియమాలు అనేకసార్లు నేను చెప్తూనే ఉన్నా కాని, ఈసారి ఆ నియమాలు పాటిద్దాం మనం. స్మర్తుగామి సిద్ధక్షేత్రంలో తప్ప ఆశ్రమ పరిధిలోకి ఎవరు వచ్చినా వాళ్ళు ఇంక మాట్లాడకుండా ఉండాలి. వాళ్ళు మాట్లాడకుండా ఉండేటట్టు చూసే బాధ్యత ప్రక్కవాళ్ళది. అంచేత ప్రతీవాడు మాట్లాడకు, మాట్లాడకు, మాట్లాడకు అని అదో గొడవ చేయకుండా సంజ్ఞలతోనే పనులు జరిగేటట్టు సాధ్యమైనంత వరకు చూద్దాం. కాని ఒక్కొక్కసారి పనివాళ్ళుంటారు, కార్యక్రమాలు చేపట్టటానికి, రేపు ఒక బృహత్తరమైనటువంటి కార్యక్రమం చెయ్యాలి. 5000 యజ్ఞకుండీలు వెయ్యాలి, ఇలాగ మనం ఒక సత్సంగం కాని, స్వాధ్యాయం టైమ్ కాని క్లియర్ కట్‌గా ప్లాన్లు వేసుకుని ఇంక మాట్లాడకుండా ఆ ప్లానులు అమలు జరపటానికి ప్రయత్నించండి. మాట్లాడొద్దు ఎవరూ. వీలైనంత వరకు బయట నుంచి వచ్చినటువంటి పనివాళ్ళు తప్ప, మనవాళ్ళల్లో ఎవరైనా పనిచేస్తూ ఉంటే మాట్లాడకుండా ఉండటానికి ట్రై చేయండి.

## అఖండ జపము

రేపటి నుంచి ఇంకొక చిన్న సలహా ఏంటంటే అది, ఎంత సంభవమో నాకు తెలీదు. ప్రయత్నిస్తే తెలుస్తుంది . అది ఇవాళ ఏంటంటే, మనం రికార్డ్ చేద్దాం గాయత్రీ మంత్రాన్ని ఒక క్యాసెట్టులో, షోడశీ మంత్రాన్ని కూడా ఇంకో క్యాసెట్టులో రికార్డ్ చేద్దాం. మెల్లిగా, ఎక్కువ శ్రమ లేకుండా, స్పష్టమైన ఉచ్ఛారణతో, లయబద్ధంగా ఇంక ఆ కేసెట్టు వేసేద్దాం మనం. పొద్దున 6 గంటలకు ఆ కెసెట్టు వేస్తే, స్వాధ్యాయ కాలంలో తప్ప మిగతా టైమ్‌లో కేసెట్టు వినిపిస్తూనే ఉంటుంది మీకు. పనిచేస్తున్న వాళ్ళు ఆశ్రమంలో ఉంటూన్నవాళ్ళు, వంట చేస్తున్నవాళ్ళు ఎవరైనా సరే ఆ మంత్రంతో మీరు మనసులో క్లబ్ చేసుకోండి. అంచేత ఏంటంటే ఆశ్రమ పరిధిలోకి వస్తే పగలు వస్తే గాయత్రీ మంత్రం, రాత్రి వస్తే షోడశి. ఇంక అది అలాగ కంటిన్యూగా వెళ్తూ ఉంటుంది. సహజంగానే అనుమానాలు వస్తాయి, మరి కరెంటుపోతే? అది ముందు చేసి చూద్దాం ఏమవుతుందో. కరెంటుపోతే, కరెంటు పోకుండా ఉండటానికి బ్యాటరీ రెడీగా ఉంచుకోండి. మరి దాన్నెవరు చూస్తారు మాష్టారూ? అడిగినవాళ్ళే చూస్తారు. కదా! కాని కండిషనేంటి అంటే ఆశ్రమ వాతావరణంలో అసలు ఇంక మనం మాటలు మానేద్దాం. కాలం అయిపోతోంది అని చెప్తున్నాం. ఆ తీవ్రమైనటువంటి వేడి, ఆవేదన ఉన్నవాళ్ళే వస్తారు ఇక్కడికి. ఆ ఆవేదన లేని వాళ్ళు రారు. కాని మరి మాట్లాడకుండా చాలా పనులు జరగవు. ట్రై చేయండి దానికి మనమేమైనా చేయగలమా? ఒక స్లేటు, పెన్సిలు పెట్టుకుంటే ఏమవుతుంది? ఇంక ఇవి రకరకాల Experiments మీరు ఈ మూడు నాలుగు రోజుల్లో చేసి అసలు పూర్తిగా మాట్లాడ్డం మానెయ్యగలమేమో చూద్దాం.

## 40 సంవత్సరాలు మౌనము పాటించిన మెహర్‌బాబా

మెహర్‌బాబా 40 సంవత్సరాలు మాట్లాడలేదు. ప్రపంచం అంతా తిరిగాడు. రెండు సార్లు ప్రాణాపాయస్థితిలో, యాక్సిడెంటులో ఇరుక్కున్నాడు. అప్పుడూ మాట్లాడలేదు. కాని భక్తులకి సహజీవన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉండేవాడు. అనేక పుస్తకాలు వ్రాశాడు. లెక్చర్స్ ఇచ్చాడూ. మౌనంగానే అంటే ఏం చేసేవాడు, A, B, C, D, . . . X,



Y, Z వ్రాసిన బల్ల ఉండేది అతని దగ్గర, ఒక ప్లేట్. ఆ ప్లేట్ మీద వేలు పెట్టి చూపిస్తూ ఉండేవాడు. అది ఫాస్ట్‌గా చదవగలిగేటటువంటి ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు ప్రాక్టీసు చేసుకున్నారు. చెప్పేసేవాళ్ళు. చివర చివరకి దాన్ని కూడ ప్రక్కన పెట్టేసుకుని చేతులతో ఆయన సంజ్ఞ చేస్తూ ఉంటే ఆయన శిష్యుడు ఒకతను చెప్పేస్తూ ఉండేవాడు. మరి ఒక వ్యక్తి ఒక అద్భుతమైనటువంటి సంస్థనే మాట్లాడకుండా నిర్వహించగలిగి, దేశ విదేశాలకి వెళ్ళి స్పీచ్‌లిచ్చి మౌనంగానే, మరి మనం ఎందుకు ప్రయత్నించకూడదు ? ఈవాళ నుంచి ప్రయత్నిద్దాం. అంచేత ఇవాళ ఈ 11.30 నుంచి 12.00 వరకు గాయత్రీ మంత్రోచ్చారణ చేద్దాం. 12.30 నుంచి ఆ కేసెట్టు పెట్టేద్దాం మనం. ఇంక మీరేం చేస్తారు అంటే, ఇంక ఆ మంత్రానికి అనుగుణ్యంగా మంత్రోచ్చారణ చేస్తూ ఉండండి, గాయత్రీ మంత్రం. సాయంత్రం మళ్ళా స్వాధ్యాయం టైమ్ ఉంది కదా, అప్పుడు ఒక Half an hour మనము షోడశిని రికార్డ్ చేద్దాం. అది పెట్టేద్దాం.

## YES, NO, ALRIGHT

కాని మరి నిర్మాణ కార్యక్రమంలో ఉన్నప్పుడు పనులు అవీ జరుగుతున్నప్పుడు కొన్ని మాటలు అవి తప్పనిసరి అన్పించినప్పుడు ఆ ఒకటో రెండో, మూడు మాటలు కంటే ఎక్కువ లేకుండా ఒక్కసారిలో Yes, No, alright అని మాటలు నేర్చుకుని ఇంగ్లీషు మాట్లాడేశాడు ఒకడు, మీకు కథ గుర్తుంది కదా! మూడే మాటలు నేర్చుకున్నాడు వాడు. Yes, No, alright అని. ఏదో వాడి ఇంటి ప్రక్కన ఏదో ఒక చిన్న దుర్ఘటన జరిగింది. పోలీసులు వచ్చారు. ఏమయ్యా, ఇది నువ్వు చేశావా? అతను చెయ్యలే పాపం అది. కాని ఇంగ్లీషులో మూడు ముక్కలే వచ్చు అతనికి. Yes అన్నాడు. తెలుసా? ఇలాంటివి చేస్తే ఇది ప్రమాదం. అంచేత మేము మళ్ళీ అడుగుతున్నాం, నీకు ఛాన్స్ ఇస్తున్నాం, నువ్వు మాట్లాడకుండా ఉంటావా? No. సరే అయితే జైలుకి తీసుకుపోతాం. Alright. మూడు మాటలు. మరి మనం అలాంటి మూడు మాటలు మాట్లాడకుండా సార్థకమైనటువంటి, పనికొచ్చేటటువంటి అలాంటి మాటే మాటలతో గడపటానికి ట్రై చేద్దాం. ఇది చేస్తూ నేను మీకు క్రిందటి సంవత్సరం ఒక సంఘటన గురించి తెలిపాన్నేను.

## జూలై 4, 1998న సప్తఋషులు ఆగమనం

ఎందుకు అసలు మనం ఇంత కష్టపడాలి? జూలై 4 , 1998 అంటే రేపట్నుంచి, నందనవనంలో ఉన్నటువంటి మహాగురువుల కూటమి ఒక నిర్ణయానికొచ్చింది. సప్తఋషులు అని మేం చెప్తూ ఉంటాం. ఆ సప్తఋషులు అంటే ఏమిటో చాలామందికి తెలీదు, భారతదేశంలో కూడ. అసలు ఒకసారి వాళ్ళనొకసారి ఒక టూర్ ప్రోగ్రామ్ వేయిస్తే ఎలా ఉంటుంది అని. టూర్ ప్రోగ్రామ్‌లో మనము కూడ మన ఆశ్రమము పేరు ఇచ్చాం. ఐటెనరీ వేస్తాం కదా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వస్తూ ఉంటే. ఇక్కడ లంచ్ చేస్తాడు, అక్కడ అది చేస్తాడు. నాకు బాగా గుర్తు కాశీలో నేను ఉన్నప్పుడు 1967-68లో ఎలిజెబెత్‌రాణి వచ్చింది కాశీకి. ఆ ఎలిజెబెత్ రాణి వచ్చినప్పుడు ఆవిడని ఆహ్వానించటానికి, ఆవిడకి కావలసిన వసరులు అవీ కూర్చటానికి, నాలుగు గంటలే ఉంది ఆవిడ కాశీలో. నాలుగే నాలుగు గంటలు ఉంది ఆవిడ. దానికి ప్రిపరేషన్స్ 8 నెలలు పట్టింది. నేను ఉన్నానప్పుడు కాశీలో. విజి, విజయనగరం మహరాజా అక్కడ ఉండేవాడు. గంగానది అటువైపు ఒడ్డున కాశీ నరేస్, కాశీరాజు భవంతులు అవీ ఇప్పటికీ ఉన్నాయి, ఆ సంతతి



ఇప్పటికీ ఉంది. వాళ్ళు అందరూ కలసి ఎలిజెబెత్ రాణి 4 గంటలు అక్కడకొచ్చి ఉంటే ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి ? దానికి 8 నెలలు వాళ్ళు చేశారు. అంటే మాకు తెలిసి, పబ్లిక్‌కి. అది కాకుండా మొదట్నుంచి వాళ్ళు ఎన్ని ప్రోగ్రామ్స్ చేసుకున్నారో నాకు తెలీదు. అలాగ ఆ ఋషులు వస్తారు. జూలై 4వ తారీఖు 1998. మరి అది భారతదేశానికి ఇచ్చిన ఒకే ఒక్క రోజా? లేకపోతే భారతదేశంలోనే వాళ్ళు ఉండిపోతారా? తెలీదు మనకి. అది మీ మీదే ఆధారపడి ఉంటుంది. అసలు వాళ్ళు వస్తారా, రారా ఇక్కడికి? వస్తే ఉండి పోతారా? ఋషులతో ఒక లాభం ఉంది. రేపు వాళ్ళు ఏం చేయబోతున్నారో పాపం వాళ్ళ ఋషిపత్నులకే తెలియదు. ప్రోగ్రామ్, అంత వరకు గ్యారంటీ. వస్తారు. వచ్చారు ఇక్కడ నచ్చింది ఉండిపోవచ్చు. నచ్చలేదు రాకపోవచ్చు. కాని మన ప్రయత్నం మనం చేద్దాం. కాని ఋషుల్ని మనం మునీశ్వరులు అంటాం మనం. అంటే మౌనంగా ఉన్నదాంట్లల్లో చాలా దిట్ట అని. అంచేత మౌనంగా లేనటువంటి వాతావరణం ఏదైనా ఉంటే వాళ్ళు రారు. అది గ్యారంటీ. అంచేత మీకు ఆ Way లో ఏదైనా కోరికలు ఏవైనా ఉన్నాయి అని మీరు మాటలతో చెప్పకుండా చేతలతో చెప్పండి. ప్రయత్నించండి. ఇవాల్టి నుంచి ఆ వాతావరణంలో అద్భుతమైనటువంటి మౌనం రావాలి.

## ముఖ్యమైన మాటలు స్మర్తుగామి సిద్ధక్షేత్రములో

కాని సాధారణంగా దీపం క్రిందే చీకటి ఉంటుంది. అలాగే స్మర్తుగామి సిద్ధక్షేత్రం ఒకటి పెట్టాలి మనం. అక్కడ మౌనంగా ఉండక్కర్లే. అక్కడ ఎంత గలాటా మీరు కావాలంటే అంత గలాటా చేసుకోండి. గలాటా అంటే ఇష్టం వచ్చినట్లు అరవమని కాదు. మౌనంగా మీరు ఉండక్కర్లేదు అక్కడ. ఏదైనా కార్యక్రమాలు చేసుకుంటూ ఉన్నా ఇక్కడ మాత్రం అసలు కార్యక్రమాల్లో కూడా కేవలము రోజుకి మనం నిర్ణయించుకున్నటువంటి కాల పరిమితులలో తప్ప అసలు మాటలు ఉండవ్. దీనికి ఎక్స్‌పెరిమెంట్ చెయాల్సిందే. నేనిచ్చిన సలహాలే, ఇవాళ ఇప్పుడు మనం చెప్పిన సలహా రేపు నేనే ఇవేం బాలేదులే మార్చేద్దాం అనుకుందాం. మీరు చూడండి. ఆచరించి చూచి ఇంత కంటే మంచి విధానంగా మనం మౌనంగా ఉండగలము అన్పిస్తే మౌనంగా ఉందాం. పనివాళ్ళు కూడా మాట్లాడకుండా చూడండి. మాటలక్కర్లే అసలు యాక్చువల్‌గా. మనం అనుకుంటాం ఏంటో వాళ్ళను పిలవాలి ఇది చెయ్యాలి అని. ఏంటవుతుంది అంటే అక్కడున్న వాళ్ళని పిలవాలి అంటే మనకో అద్భుతమైన సాధన ఇక్కడ పెట్టారు గంట. టక టక టక మని గంట మ్రోగితే వచ్చేస్తుంది కదా! ఎవర్నీ పిలవక్కర్లే. భోజనం టైమ్‌కి కాని, ఆహారం టైమప్పుడు కాని, టిఫిన్ టైమప్పుడు కాని కాఫీ టైమప్పుడు కాని, లేకపోతే ఒక ఎమర్జెన్సీ మీటింగ్ మీరేదైనా పెట్టదల్చుకున్నారనుకోండి, గబుక్కుని మాట్లాడాల్సి వచ్చి, చెప్పాల్సి వచ్చి, గంట కొట్టేయండి. ఇక్కడ కొచ్చేశాక ఆ ఎమర్జెన్సీ మీటింగ్‌లో మరి మాట్లాడక తప్పదు కదా! మాట్లాడుకుందాం. అర్థమైంది కదా, భావం ఏంటో జూలై 4, 1998 గుర్తుంచుకోండి.

## ఋషులకు కావలసిన వసతులు నిర్మాణం చేద్దాం

ఇది చేయటానికి ఏడుగురు ఋషులకి సంబంధించినటువంటి కొన్ని ఆకర్షకసూత్రాలు, వాళ్ళని పిలుచుకు రావటానికి, వాళ్ళని మన పరిధిలో తీసుకురావటానికి ఋషులకి నచ్చేదేమిటి అంటే ఉపవనములు, పువ్వులు ఎక్కువగా ఉంటే ఆకర్షణీయమైనటువంటి ముగ్గులు, ఎంత మీరు అలంకరణ చేయగలుగుతే, Decoration, నేచురల్ డెకరేషన్. మీరు ఆర్టిఫిషియల్‌గా ఏదో డెకరేట్ చేసేస్తాం దానికే ముంది మాష్టారు అంటే వాళ్ళేం ఒప్పుకోరు వాళ్ళు. దానిక్కూడ మనం ఆలోచిద్దాం. ఒక క్లియర్ కట్ ప్లానేం లేదు కాని, ప్రస్తుతం ఉన్న ప్లానేంటి అంటే మనం ఈ యజ్ఞం అయిపోయింతర్వాత 5,000 కుండీల యజ్ఞం అయిపోయిం తర్వాత ఆ ఋషులకి కావల్సినటువంటి వసతులు నిర్మాణం చేద్దాం. నాకు బాగా నమ్మకం వాళ్ళు వస్తారని. మనం భౌతికంగా చూడగలుగుతాం అని. కండిషనేంటి అంటే ఈ కండిషను, మౌనం.

## స్మర్తుగామి సిద్ధక్షేత్రము ఒక రిలేస్టేషను



ఆశ్రమ వాతావరణంలోకి ఎవర్నీ రానివ్వకండి సాధకుల్ని తప్ప. మాష్టారితో మాట్లాడతాం. మాష్టారికి, ఏదో మాకు కొంచెం బాధగా ఉంది, చెప్పుకుంటాం. మాష్టారికి చెప్పినా మాష్టారేం చేయలేరు. మాష్టారి కంటే చాలా శక్తివంతులైనటువంటి ముగ్గురు మహావ్యక్తుల్ని రిక్వెస్టు చేశాన్నేను. సొరకాయలస్వామి, ఓ అద్భుతమైనటువంటి వ్యక్తిత్వం. షిర్డీసాయి, ఇంకా అద్భుతమైనటువంటి వ్యక్తిత్వం. వెంకయ్యస్వామి, ఇంకా అద్భుతమైనటువంటి వ్యక్తిత్వం. వీళ్ళు ముగ్గురు వచనా బద్ధులై ఉన్నారు. ఎవరు నా వైపు చూస్తే, వాళ్ళవైపు మేము చూస్తాము. కొంతమంది భక్తులు గురువుల దగ్గరకొచ్చి మీరు అడుగుతారేంటి భౌతికమైనటువంటి వాటిని అడక్కూడదు అని చెప్తే షిర్డీసాయి వాళ్ళని మొట్టికాయ మొట్టాడు. వాళ్ళిష్టం వాళ్ళు అడుగుతారు, నేనిస్తాను. మధ్య నువ్వెవెడివయ్యా. మనం గూడ అడ్డురావద్దు. ఎవరికి ఏది కావాలన్నా, మీరు అడిగి చూడండి. వాళ్ళకంటే ఎక్కువ శక్తివంతమైనటువంటి వ్యక్తులు మీకు ఈ భౌతిక జగత్తులో దొరకరు. మీకు తెలీదు షిర్డీసాయి ఎక్కడ్నుంచి వచ్చాడో, సొరకాయల స్వామి ఎక్కడ్నుంచి వచ్చాడో, వెంకయ్యస్వామి అసలు ఏ లోకాల నుంచి వచ్చాడో, Probably ఈ ఋషులు మనం అనుకుంటున్నామే సప్తఋషులు, వాళ్ళు కూడ వాళ్ళ ముందు ఆనరు. అటువంటి వ్యక్తులు ఇక్కడకి ఉండి, వాళ్ళు సర్వవ్యాపకులు. అంచేత అదేదో పెద్ద నా యొక్క శక్తి, నేనేదో గొప్ప పని చేశాను ఏం లేదు. సర్వవ్యాపకులు, ఏం చేశాం,రిలే స్టేషను అక్కడ పెట్టుకున్నాం. అక్కడ్నుంచి వాళ్ళు రిలే చేస్తున్నారు అంతే. దాన్ని ఇంకాస్త ట్రాన్స్‌మిట్ చేస్తున్నాం. ఎవరైనా పెట్టుకోవచ్చు. మీ ఇంట్లో ఉన్న ఫొటోలోంచి కూడ వాళ్ళు అలాగే పలుకుతారు ఇక్కడలాగే. కాని ఇక్కడ ఒక వాతావరణం మనం తయారుజేశాం కనక, ఇవాళ రాత్రి నుంచి అఖండ జపాన్ని కూడ మనం మొదలెట్టబోతున్నాం కనక ఖచ్చితంగా వాళ్ళ యొక్క అనుగ్రహము, భౌతికమైనటువంటి అనుగ్రహము మనందరి మీద ఉంటుంది . ప్రజలకి అది అలవాటు చెయ్యండి.

## ఆశ్రమాన్ని ఒక ప్రయోగశాలగా ఉపయోగించుకుందాం

నేను, మన కుటుంబ సభ్యులం ఋషులను భూమి మీద దింపటానికి, వేదాలను భూమి మీద దింపటానికి, దేవతలను భూమి మీద దింపటానికి ఇది ఒక ప్రయోగశాలగా ఉపయోగించుకుందాం. ఖచ్చితంగా ప్రయోగశాలే. సైన్సులో ఏవిధంగా అవుతే మందులు అవీ కనిపెట్టటానికి ఒక Experimental part మనం ప్రక్కన తీసుకుని, ఆ మందుల్ని వాటి మీద ప్రయోగం చేసి, ఆ ఫలితాలను చూసి, ఫలితాలు సక్రమంగా వస్తే, చెప్తాం ఇతరులకి. సక్రమంగా రాకపోతే మళ్ళా మారుస్తాం మనం. అంతే ఇక్కడ. ఎవర్నీ ఆశ్రమం లోపలికి కలవటానికి మాత్రం రానివ్వకండి. నాతో ఎవరూ మాట్లాడొద్దు. నేను చేయవలసినటువంటి పనులు, ముఖ్యంగా ఏంటంటే నేను బాగా నిద్రపోవాలి. నేను నిద్రపోతూ ఉంటా, నన్ను డిస్టర్బ్ చేయకండి. నేను కూర్చుని గుర్రుపెడుతూ ఉంటా. నన్ను డిస్టర్బ్ చేయకండి. నేను



చదువుకుంటూ ఉంటా నన్ను డిస్టర్బ్ చేయకండి. స్వాధ్యాయ కాలంలో నేను చేసేటటువంటి ప్రయోగాలు అంటే నిద్రలో చేసినటువంటి ప్రయోగాలు, గుర్రుపెట్టటంలో నేను చేసినటువంటి ప్రయోగాలు ఏవైనా సాధించగలుగుతే ఖచ్చితంగా ఆ రోజు కారోజు మీకు నేను చెప్తూ ఉంటా ఇక్కడున్నప్పుడు. కాని అసలు ఇతరులు వాళ్ళ బాధలు చెప్పుకోవటానికి కాని, దానికి కాని ఆశ్రమం లోపలికి రారు. సాధకులు మాత్రమే వస్తారు. ఎవరు ఆ సాధకులు, నిరంతరము పొద్దున్న గాయత్రి జపము చేసేవాళ్ళు, రాత్రి షోడశీ జపం చేసేవాళ్ళు, ప్రస్తుతానికి ఇవాళ్టికి,అది ప్రాక్టీస్ చేద్దాం. రేపు సాయంత్రం లోపల నేను ఖచ్చితంగా మీకు తీవ్రమైనటువంటి సాధనలకి కూడ Methods చెప్పి వెళ్తాన్నేను. అవి జరుగుతూ ఉంటాయి ఇక్కడ. సరే కట్టుబడి ఉంటుంది. పన్లు ఉంటాయి, చేయాల్సినవి ఉంటాయి. దానికి కావలసినటువంటి వ్యక్తుల్ని కాని, దాన్ని కాని మీరు సమీకరించుకోండి. వీలైనప్పుడు కూడ ఆ పనులు చేస్తూ మంత్రజపమే చేస్తూ ఉండండి. కాని అతి సర్వత్రా వర్జియేత్ అని మీకు వీలుగా ఉండకపోతే, చేయలేకపోతే ముందు ఏదైతే Immediate లక్ష్యం ఒకటుంది కదా. 5000 కుండీల కార్యక్రమము. ఆ కార్యక్రమానికి మాత్రము మాట్లాడుకోకుండా పని జరగదు అనుకుంటే మాట్లాడండి. కండిషనది. ఎక్సప్సనే అది సరేనా! ఇది Back ground.

అంచేత నాతో కూడ ఎవరూ మాట్లాడరు .సందేహాలు అడక్కండి. మీకున్న సందేహాలు ఖచ్చితంగా వాటంతటవే ఈ వాతావరణంలో నిర్మూలించ బడతాయి. జపం చేసుకుంటూ ఉండండి మీరు ఇవాళ. మీరు మిగతా సాధనలు ఏమైనా చేస్తూ ఉండి ఉంటే Continue చేయండి వాటిని. మేము జపం చేసుకోమన్నాం అని చెప్పి మీరు జపం చేసుకుంటూ ఆ సాదనలు మానకండి. మళ్ళీ సాయంత్రం సత్సంగంలో అప్పుడు మీకేవైనా డౌట్స్ వీటిమీద ఉంటే మాట్లాడుకుందాం మనం. ఒకవేళ నిజంగా చాలా మాట్లాడుకోవాలి అన్పిస్తే నేను చెప్పాను కదా, స్మర్తుగామి సిద్ధక్షేత్రంలో మాట్లాడుకోవచ్చు కొంచెం. అంచేత అంతవరకు మీరు ఆ మూల ఉన్నా సరే స్మర్తుగామి సిద్ధక్షేత్రానికి రండి. అక్కడ మీరు మాట్లాడుకోవాల్సిన చాలా ఇంపార్టెంట్ మాటలు ఏవైనా ఉంటే, రెండు మాట్లాడేసుకుని మళ్ళీ ఆశ్రమం లోపలికి రండి. ఆశ్రమంలో మౌనమే. మౌనమే. సరేనా! ఆశ్రమాన్ని ఆశ్రమం లెవెల్లో మారుద్దాం మనం. మిగతా ఆశ్రమాలకి ఈ ఆశ్రమానికి తేడా ఉండాలి.

## ఎట్టిపరిస్థితుల్లోను నా జోలికి రావద్దు

రెండు, నేను కూడ ఆశ్రమంలోకి వస్తే సాధకుడ్నే. ఒక సాధకుడు ఇంకో సాధకుడికి దణ్ణం పెట్టడు, కాళ్ళమీద పడడు, కాళ్ళు పట్టడు. ఏమీ చేయడు. ఎవడి పని వాడు చేసుకుంటాడు. నా పని నేను చేసుకుంటాను. చేసుకోగలనని అనుకుంటాను. కాస్త ట్రై చేయనివ్వండి నన్ను కూడ. నా వస్తువులు కాని, నా సామాన్లు కాని మీరెవరు ముట్టుకోరు. నా జోలికి ఎవరూ రారు. మీ సాధనలు మీరు చేసుకుంటూ ఉండండి. నా సాధనలు నేను చేసుకుంటూ ఉంటా. అస్సలు ఎట్టి పరిస్థితుల్లోను నా జోలికి రావద్దు. ఇక్కడ, శ్రీ హంస ధామ ఆశ్రమములో మాత్రము నాతో మాట్లాడొద్దు. దణ్ణాలు వద్దు. పూజలు వద్దు. పాద నమస్కారాలు వద్దు. సేవలు వద్దు. ఎవరికీ కూడ. వాళ్ళు ఎవరైనా సరే. అందరమూ సాధకులే.

## 108 సూర్యనమస్కారాలు, 112 దత్తనమస్కారాలు

ఒక చిన్న హింట్ ఏంటి అంటే రోజుకి 108 సూర్యనమస్కారాలు, 112 దత్త నమస్కారాలు చేసుకోగలిగే స్థితికి మీరు ఎంత తొందరగా వస్తే అంత మంచిది. రోజుకి అన్నాన్నేను. ఇవాళ మొదలెట్టి, ఇప్పట్నుంచి 108 సూర్యనమస్కారాలు వరసగ్గా చేసేయ్యాలని ఏం లేదు. మీరు పొద్దున్న నిద్ర లేచిందగ్గర్నుంచి రాత్రి మళ్ళా పడుకునే లోపల 108 సూర్యనమస్కారాలు, 112 దత్త ప్రదక్షిణలు ఇవన్నీ కూడ స్మర్తుగామి సిద్ధక్షేత్రంలోనే చేయటానికి ట్రై చేయండి. కారణం ఏంటి అంటే అక్కడ ముగ్గురు గురువుల యొక్క అనుగ్రహం ఉంది. మీరు చాలా సులభంగా ఆ సాధనని మీరు పొందగలుగుతారు. ఇది మొదటి టార్గెట్. రైట్.

స్వస్తి

## శ్రీకృష్ణ నిర్యాణానంతరం జరిగిన రహస్యమయ సంఘటనలు

## గుప్త విద్య (సీక్రెట్ డాక్ట్రిన్) - ఒక పరిచయము







వసుదేవసుతం దేవం కంస చాణూర మర్దనం
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుం

### కృష్ణం వందే జగద్గురుం

కృష్ణుడికి స్తోత్రాలు అవీ ఎలా ఉంటాయి అంటే కృష్ణం వందే జగద్గురుం. కృష్ణుడు గురించి మనం చెప్పుకుంటూ ఉన్నప్పుడు ఋషులు కాని, మహా మహా పండితులు కాని కృష్ణుడికి రెండు designations యిచ్చారు. ఒకటి, అవతారము. శ్రీ కృష్ణుడు అవతారము. అవతారమూర్తి. రెండవ designation మనకిప్పుడు Importart. ఈనాడు మనం సమావేశమవ్వటానికి కారణం, జగద్గురువు. జగద్గురుతత్వము. ఏంటా జగద్గురుతత్వము? ఎందుకలాంట జగద్గురుతత్వము వస్తుంది అనేదాన్ని మనం కొంచెం అర్థం చేసుకుంటే అసలు బ్లావెట్స్కీ సీక్రెట్ డాక్ట్రిన్ ఎందుకు వ్రాసింది? సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క అవసరము అంత ఇప్పుడు ఏం వచ్చి పడిందని గబుక్కున మనమందరం కూర్చుని మాట్లాడుకుందామని నేను మిమ్మల్నందర్ని ప్రాధేయపడుతున్నానో అర్థమవుతుంది. కావాలనే ఆ మాట వాడాన్నేను. ప్రాధేయపడుతున్నాను అన్నది లిటరల్‌గా నేను కోరుకుంటున్నది అది మిమ్మల్ని. దయచేసి మీరు దాన్ని సీక్రెట్ డాక్ట్రిన్‌ని బాగా మథించుకోండి. అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయండి. ఇదీ నా కోరిక. అది చెప్పటానికే ఈ సమావేశము.

### శ్రీకృష్ణుడు అస్త్రవిద్య అనేది లేకుండా చేశాడు

భౌతికమైనటువంటి చరిత్ర, వైజ్ఞానిక పరమైనటువంటి డెవలప్‌మెంట్ పెద్ద మనం చర్చించుకోనక్కర్లేదు. సైన్సులో బాగా చదువుకున్నాం మనం. చూస్తానే ఉన్నాం మనం. కాని Consciousess యొక్క evolutionలో శ్రీకృష్ణుడు చేసినటువంటి చాలా గొప్ప విషయాలు మనం ఇంకా గుర్తించలేదేమో అన్పిస్తుంది నాకు. చాలా చోట్ల. ఏంటి శ్రీకృష్ణుడు చేసినటువంటి చాలా గొప్ప విషయం? అస్త్రవిద్య అన్నది లేకుండా జేశాడు. మనం కాస్త మహాభారతాన్ని కనక జాగ్రత్తగా తెరచి చదివితే, కొంచెం, శ్రీకృష్ణుడు తరువాత అస్త్రవిద్య లేదు. శస్త్రవిద్య మాత్రమే మిగిలిపోయింది. ఈనాడు సైన్సు, శస్త్రవిద్యలో ఆటమిక్ ఎనర్జిని కనిపెట్టి పీక్‌కి వెళ్ళిపోయింది. ఇంక శస్త్రవిద్యలో, అంటే జడపదార్థాన్ని ఉపయోగించి మారణహోమం చేయగలగటంలో ఆటమిక్ ఎనర్జిని మించిన శక్తి లేదు. కాని అస్త్రవిద్యే కనక ఉంటే, ఈ ఆటమిక్ ఎనర్జీ ఎందుకూ పనికిరాదు అని చెప్పారు శాస్త్రజ్ఞులు. సీక్రెట్ డాక్ట్రిన్ దాన్ని నిరూపిస్తుంది గూడ. మనం తరవాత క్లాసెస్‌లో అది ఎందుకంత పవర్‌ఫుల్లో ఆలోచిద్దాం. కాని ఇక్కడ శ్రీకృష్ణుడు జగద్గురువు అని ఎందుకంటున్నామంటే మనం, మహాభారత కాలంలో అస్త్రవిద్య చాలా బాగా ప్రాదుర్భావము



చెందినప్పుడు, అస్త్రవిద్య తెలిసున్న వ్యక్తులందర్ని ఒకచోటకి తీసుకొచ్చి 18 రోజులలో ఫినిష్ చేసి పారేశాడు. ప్రపంచాన్నేం చేయలేదతను. చేతనత్వములో అస్త్రవిద్య అనేది లేకుండా చేశాడు. అర్జునుడు అటు గురువు ఆశీర్వాదములోను, స్వయంగా తన ప్రతిభతోను కూడ అస్త్రవిద్యలో చాలా నిష్ణాతుడు. అటువంటి వ్యక్తే శ్రీ కృష్ణ నిర్యాణం తర్వాత ఆ రాణుల్ని ద్వారక నుంచి హస్తినాపురానికి తీసుకెళుతున్నప్పుడు మామూలు దొంగలొచ్చినప్పుడు కూడ ఏం చేయలేకపోయాడు. అస్త్రవిద్య ఎందుకూ పనికిరాలేదది.

### అర్హత ఉన్నవారికి భగవద్గీతలో అస్త్రవిద్య

అంటే అస్త్రవిద్యని శ్రీకృష్ణుడు ఏ కారణం వల్ల కీలితము చేశాడు అని టెక్నికల్ వర్డ్ మనం ఉపయోగిస్తే, కీలితము చేశారు అంటే అర్థం ఏమిటంటే Knowing every thing, you cann't using. అది నాకు చాలాసార్లు ఈ RTC bus లో ప్రయాణం చేస్తున్నప్పుడు డ్రైవర్ ముందున వ్రాసుంటుంది "వేగము పరిమితము చేయబడినది' అని. పాపము వాడు ఎంత యాక్సిలేటర్ నొక్కినా ఏం జరగదు అంతే అక్కడికే ఉంటుంది.

అలాగే శ్రీకృష్ణుడు ఏంచేశాడు, ఒకానొక విశిష్టమైనటువంటి కారణం వల్ల అస్త్రవిద్య అనేది భూమిమీద లేకుండా చేశాడు. కాని అస్త్రవిద్య అన్నది ఒక అద్భుతమైనటువంటి సైన్సు. ఒక అద్భుతమైనటువంటి శాస్త్రము. శాస్త్రాల్ని నాశనం చేయటం ఎంతసేపు? మనం మన హిస్టరీలో ఎన్నోసార్లు చదువుతాం, అలెగ్జాండ్రియాలో ఎన్నో విలువైనటువంటి పుస్తకాలు ఉండేవట. అలెగ్జాండరు వాళ్ళు వచ్చినప్పుడు ఆ పుస్తకాలన్నీ కాల్చిపారేశాట్ట. ఇది క్రిస్టియన్ అండ్ ముస్లిం జహాద్‌లో జరుగుతోన్నప్పుడు ఇరువురు కూడ ఒకరి రాజ్యాల మీద ఒకరి రాజ్యాలమీద పడినప్పుడు ఆ లైబ్రరీస్ ఎక్కడెక్కడ ఉన్నాయో ఆ లైబ్రరీస్‌లో ఉన్నవన్నీ తగలెట్టేశారు.

తగలెట్టటం చాలా సింపులు. తగలెట్టిన వాడ్ని గురువు అని ఎందుకంటాం మనం ? అనం. మరి శ్రీకృష్ణుడ్ని జగద్గురువు అని ఎందుకంటున్నాం? ఒక ప్రక్క అస్త్రవిద్యను నాశనం చేసేస్తూనే రెండవవేపు అర్హత ఉన్న వ్యక్తి ఎవరైనా ఉంటే వాడికి అస్త్రవిద్య ఎలా పలికించుకోవాలో తెలపటానికి 'భగవద్గీత' అందించాడు. మహాభారత యుద్ధం ముందు, గురువు ఎప్పుడూ గూడ స్పీడ్ లిమిట్ వేసేముందు మాగ్జిమమ్ స్పీడ్ ఎంతో చెప్తాడు కదా! స్పీడోమీటర్‌లో. తరవాత మనం లిమిట్ చేసేస్తాం, ఫార్టీకో, ఫిఫ్టీకో సేల్ చేసేస్తాం. అలాగే మహాభారతంలో మొత్తము మన భగవద్గీతలో అస్త్రవిద్యా రహస్యాలు అన్నీ పెట్టేశాడు. అందులో పెట్టేసింతర్వాత, ఇంక చాలులే అది .నీ ఇష్టం వచ్చింది చెయి . నువు అస్త్రవిద్యను వదిలేస్తావా, వదలవా? యథేచ్ఛసి తథాకురు అన్నాడు. అంటే అప్పుడు అర్జునుడు అంతా అర్థం చేసుకున్నవాడై, భగవద్గీతని ఈ యాంగిల్‌లో మనం ఎప్పుడూ చదివుండం. ఈ యాంగిల్‌లో చదవటానికి సీక్రెట్ డాక్ట్రిన్ ఉపయోగపడుతుంది. సీక్రెట్ డాక్ట్రిన్ చదివినప్పుడే భగవద్గీతను నేను ఈ దృష్టి కోణంతో చదవగలిగాను. మిగతా దాంట్లో ఉన్నాయేమో నాకు తెలీదు.

### నిర్యాణ సమయంలో శ్రీకృష్ణుని వద్ద మైత్రేయ మహర్షి ఉద్ధవుడు

అంచేత శ్రీకృష్ణ నిర్యాణంలో అస్త్రవిద్యను కీలితం చేసేసింతర్వాత పెద్ద ప్రాబ్లమ్ వచ్చి పడింది శ్రీకృష్ణుడికి. నేనూ వెళ్ళిపోతున్నాను? అస్త్రవిద్య తెలిసున్న మహామహుల్నందర్ని చంపేశాను. లేకపోతే ఏదో ఒక కారణంలో ప్రక్కకు పంపించేశాను. మరి రాబోయే తరాలలో మళ్ళా అస్త్రవిద్యని చెప్పాలి అంటే, భగవద్గీత ద్వారా నేను అస్త్రవిద్యను అందించినప్పటికి దాన్ని చదివి అర్థమయ్యేటట్టు చెప్పగలిగేవాళ్ళు ఎవరైనా, ఎక్కడైనా దొరుకుతారా? ఏం చెయ్యాలి? అన్న ప్రశ్నకి అతను నిర్యాణం చెందుతున్నప్పుడు కేవలం ఇద్దరు వ్యక్తులే అతని దగ్గర ఉన్నారు. ఒకడు మైత్రేయుడు అనేటటువంటి మహర్షి ఒకడు, దాని తర్వాత పరిస్థితుల ప్రొద్బలంతో, మీరు పురాణాలు చదివినప్పుడు చాలా తమాషాగా వ్రాస్తారు. ఉద్ధవుడు అక్కడికి చేరుకుంటాడు. కాని కావాలని చేరుకోడు. చాలా తమాషాగా, శ్రీకృష్ణుడు యొక్క పదచిహ్నములను చూసుకుంటూ తలక్రిందకు వంచి, వెళ్ళూ శ్రీకృష్ణుడు ఎక్కడైతే శరీరాన్ని వదిలేయదల్చుకున్నాడో అక్కడికి చేరుకుంటాడు. ఈ వర్ణన రేపు మనకు సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఉపయోగపడుతుంది. శరీరాన్ని వదిలేయదల్చుకున్నాడో... గుర్తుంచుకోండి. ఉద్ధవుడు ప్రవేశము, శ్రీకృష్ణుడు దగ్గరికి ఏవిధంగా జరిగిందో చెప్తున్నాను ఈ సంఘటన, ఈ సంఘటనని మనం మళ్ళా ఇంకో యాంగిల్‌లో Explain చేసుకోవాల్సి వస్తుంది, సీక్రెట్ డాక్ట్రిన్‌లో. ఉద్ధవుడు

మహాభారత యుద్ధంలో Participate చేయలేదు. ఉద్ధవుడు కూడ చాలా మహారథి. అస్త్రవిద్యలో నిష్ణాతుడే. కాని శ్రీకృష్ణుడికి బాగా నమ్మకం, ఉద్ధవుడు మీద. నేను చెప్పాను, నువ్వు వాడకు. అందువల్ల అతను వాడడు. అంతే. తెలిసినా గూడ.

## అందరికంటే కృష్ణుడికి ఎక్కువ సహాయపడింది ద్రోణాచార్యుడు

అలాంటి ఒక అద్భుతమైనటువంటి వ్యక్తే మహాభారతంలో మళ్ళా కన్పిస్తాడు. ఏకలవ్యుడు. చాలా Mis understood, People ఏకలవ్యుడు, ద్రోణాచార్యుడ్ని ఎంత భ్రష్టుపట్టించగలిగామో మనం, అంత భ్రష్టుపట్టించాం. అసలు జరిగిన కథ వేరు. కొంచెం జాగ్రత్తగా మనం అర్థం చేసుకుంటే శ్రీకృష్ణుడు యొక్క ఈ జగద్గురుతత్వము, అంటే శ్రీకృష్ణుడు యొక్క జగద్గురుతత్వము అంటే అస్త్రవిద్యను ప్రక్కకు పెట్టించి, మళ్ళా అవసరమైనప్పుడు అస్త్రవిద్యను ప్రపంచానికి అందజేయ గలిగేటటువంటి స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వము, మీరు మహాభారతాన్ని గనక జాగ్రత్తగా చూస్తే, చాలా సహాయపడింది ద్రోణాచార్యుడు, శ్రీకృష్ణుడికి. మిగతా వాళ్ళెవరూ కాదు. ఆలోచించండి, కొంచెం మనం జాగ్రత్తగా ఆలోచిస్తే, ఇది కూడ సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఉన్నది చెప్తున్నా. ఇది నేను సొంతంగా కనిపెట్టింది కాదు.

## కృష్ణావతారంలో జరిగే సంఘటనలు ముందే తెలుసు

భీష్ముడు 8వ వాడు. ఏడుగురు పిల్లలు ముందు చచ్చిపోతారు. భీష్ముడు 8వ వాడు. భీష్ముడికి కూడ ఇచ్ఛామరణం ఉంది. తను ఎప్పుడు చనిపోవాలనుకుంటే అప్పుడే చచ్చిపోతాడు తప్ప, ఎవ్వరూ చంపలేరు వాణ్ణి. ఇటువేపు శ్రీకృష్ణుడు. ఇతనూ 8వ వాడే. సరే ఇతను, ఇతను చేతిలోనే మృత్యువు ఉన్నది అన్నది మనకి డౌట్ లేదు. వీళ్ళిద్దరు మధ్య జరుగుతుంది పోటీ. ఈ పోటీ జరగనున్నది అని శ్రీకృష్ణుడు పుట్టక ముందే మన నారదుడు గారు ఉన్నారు కదా! నానా గందరగోళం చేయటానికి. సుఖంగా ఎవర్నీ ఉండనివ్వడు కనక, పాపం చెల్లెలికి పెళ్ళి చేశాడు కంసుడు. చెల్లెలికి పెళ్ళి చేస్తే, వాళ్ళను సుఖంగా ఉండనివ్వకుండా ఈవిడ గర్భంలో పుట్టేవాడే నిన్ను చంపుతాడు అని చెప్పి మామూలుగా పెట్టేశాడు. షేపులు మారిపోయాయి కంసుడికి. అంటే ఇదెందుకు చెపుతున్నాను నేను, శ్రీకృష్ణుడు అవతారమూర్తి. అవతారము వచ్చేక మహాభారత యుద్ధము జరుగుతుంది. మహాభారత యుద్ధంలో ఇలా ఇలా సంఘటనలు జరగాలి అనేది ప్రీడిస్టింక్ట్. ముందే తెలుసు అందరికి. అది మళ్ళా మధ్యలో చేసుకున్నదేం కాదది. అలాంటప్పుడు, భీష్ముడికి ఇచ్ఛామరణము ఉంది అని తెలిసినప్పుడు, భీష్ముడు చచ్చిపోవాలి అంటే ఒకే ఒక కండిషనుంది, శిఖండి రావాలి.

## సీక్రెట్ డాక్ట్రిన్ చదువుతే అది అసంభవం అన్పించదు

శిఖండి ఎవరో తెలుసు కదా మీకు. స్త్రీ, పురుషుడిగా మారాడు. ఎవరి వల్ల మారాడు? ద్రోణుడు వల్లే మారాడు. ఈ ద్రోణుడు, అసలా శిఖండి ఎవరూ, ద్రుపదుడు యొక్క కూతురు. మనమేమని చదువుతాం సాధారణంగా ద్రోణాచార్యుడికి, ద్రుపదుడికి పడదు. అసలు ఎంత కసి ఉంది అంటే ద్రోణాచార్యుడికి, అర్జునుడికి ట్రైనింగ్ ఇప్పించుకుని,అర్జునుడ్ని పంపించి ద్రుపదుడ్ని పట్టి తీసుకొచ్చి అప్పుడు వదిలాడు అని చదువుతాం కథలో తప్పేంలేదు. మన యాంగిల్ ఆఫ్ ఇంటర్ ప్రటేషన్‌లో చిన్న మార్పు చేసుకుంటే ఎన్ని విధాలైన మార్పులు వస్తాయో చూడండి. అర్జునుడు ద్రోణాచార్యుడ్ని తీసుకొచ్చాడు. ద్రోణాచార్యుడు దగ్గరికి ద్రుపదుడ్ని తీసుకొచ్చాడు. ద్రుపదుడు అవమానం ఫీలయ్యాడు. అవమానం ఫీలయ్యి ఏంజేశాడు? ద్రోణాచార్యుడ్ని చంపగలిగేటటువంటి పిల్లలు కావాలి నాకు అని ఒక యజ్ఞం చేశాడు. యజ్ఞం పూర్ణాహుతి అయిన తర్వాత పూర్ణాహుతి క్షణంలోనే ఆ యజ్ఞకుండంలోంచి ఒక రథంతో కవచకుండలాలతో సంపూర్ణ యువకుడు దృష్టద్యుమ్నుడు బయటకు వస్తాడు. దానివెనకాతల 16 యేళ్ళ వయసుగల ద్రౌపది బయటకొస్తుంది. ఇది కూడ ఈ సంఘటన నేను ఎందుకు చెప్తున్నాను అంటే ఇప్పుడు చెప్తూన్నప్పుడు చాలా మందికి యజ్ఞం చేయటమేంటి, ఓ.కె. యజ్ఞం చేశాము, యజ్ఞ ఫలితం వల్ల ఆ క్షణంలోనే రథాలు రావటమేంటి, ఆ క్షణంలోనే ఒక స్త్రీమూర్తి బయటకి రావటమేంటి ? ఇది అసంభవం అన్పిస్తుంది మీకు. సీక్రెట్ డాక్ట్రిన్ కనక మనం మళ్ళీ చదువుతే అది అంత అసంభవం అన్పించదు మీకు. సంభవమే అన్పిస్తుంది.



## వాక్కు అగ్నికి సమానమని మర్చిపోయి అస్త్రవిద్య మర్చిపోయాం

సరే. ద్రౌపది, దృష్టద్యుమ్నుడు పుట్టాడు. అంతకు ముందే ద్రుపదుడికి ఒక కూతురు ఉంది. ఏం పరిస్థితులలో నాకు కరెక్ట్‌గా తెలియదు కాని, గుర్తులేదు కాని, కూతురుని కొడుకు అని చెప్పి కాశీరాజు కూతురికి ఇచ్చి పెళ్ళి చేస్తాడు ద్రుపదుడు. ద్రోణాచార్యుడితో వైరం రాకముందు. ఇంక కాశీరాజుగారు కబురు పంపిస్తూ ఉంటారు, నేను కూతుర్ని పంపిస్తున్నానని. ఈయనకి భయం, అమ్మాయిని అబ్బాయని చెప్పి కదా పెళ్ళి జేశాడు. మరి కోడలొస్తే కొంపలంటుకుంటాయి. చివరికి ఒక రోజు రాత్రి ద్రుపదుడు, దృష్టద్యుమ్నుడు, ద్రౌపది కూర్చుని చర్చించుకుంటూ ఉంటారు. రెండవ రోజు రాబోతోంది కోడలు, ఎలా ఏం చేయాలి అని. శిఖండి బయట నుంచి వింటాడు ఈ మాటలు. విని, నా వల్ల కదా నా తండ్రికి ఇంత అవమానం వస్తోంది అని చెప్పి, ఆత్మహత్య చేసుకోవటానికి వెళ్ళిపోతాడు. ద్రోణాచార్యుడు చూస్తాడు. ఆపుతాడు ఎవరు నువ్వు అంటాడు. ద్రుపదుడు యొక్క కూతుర్ని అంటాడు. మనం మామూలుగా ఏంటి చదువుకున్నది, ద్రోణాచార్యుడికి ద్రుపదుడికి పడదు. ఇంతకంటే మంచి ఛాన్సు ఉంటుందా అవమానం తీర్చుకోవటానికి, ద్రోణాచార్యుడికి. అక్కడ Expose చేసేసి ఉంటే ఫినిష్ కదా! ద్రుపదుడు అక్కడే ఎగిరిపోయేవాడు. అలా చేయలేదతను. ఏం చేశాడు? నువ్వేమి గాభరాపడకు అని చెప్పి ఈ అమ్మాయినేమో ఒక యక్షుడి దగ్గరకి తీసుకెళ్ళి, స్థూలపర్ణుడు అని పేరు. ఆ పేరులో ఉన్న సీక్రెట్ డాక్ట్రిన్ ఏంటో మళ్ళా మనం తరవాత రోజుల్లో చదువుకుందాం. ఇదంతా మహాభారతము, భగవద్గీత కలిపి వచ్చేదే సీక్రెట్ డాక్ట్రిన్. అని ఆ స్థూలపర్ణుడు దగ్గర 21 మాటలే మాట్లాడతాట్ట స్థూలపర్ణుడు, రోజుకి. మనము పురుష సూక్తము గనక చదువుకుంటే దేవతలు ఉపయోగించేటటువంటి సమిధలు, త్రిసప్త సమిధ కృతః మూడు ఏడులు ఇరవై ఒక్క సమిధలు మాత్రమే ఉపయోగించి దేవతలు యజ్ఞం చేస్తారు అని చెప్తాడు. అక్కడ స్థూలపర్ణుడు 21 మాటలే మాట్లాడుతాడు. వాక్కు కూడ అగ్నికి సమానము అని చెప్పుకుంటూ ఉంటాం మనం. ఈ లింక్ మర్చిపోయి మనం అస్త్రవిద్యను మర్చిపోయాం. అది ఈ సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క Introduction లో నేను చెప్పదలుచుకున్నది ఏంటి అంటే ద్రోణాచార్యుడు ఒక విశిష్టమైనటువంటి అస్త్రవిద్యా సాంప్రదాయాన్ని ఉపయోగించి స్త్రీని పురుషుడుగా మారుస్తాడు. సరే ఆనందిస్తాడు ద్రుపదుడు. బానే ఉంది.

## ఏకలవ్యుడు- ద్రోణాచార్యుడు

ఇంకో సంఘటన జరిగింది ద్రోణాచార్యుడు జీవితంలో, ఏమని మనం చదువుతాం, అర్జునుడ్ని నేను చాలా గొప్ప విలుకాడుగా తయారు జేస్తాను అని మాటిచ్చాడు. ఏకలవ్యుడు వల్ల ఆ మాట పోబోయింది, ఆ మాట పోవటం ఇష్టం లేక గురుదక్షిణగా ఏకలవ్యుడి యొక్క బొటకనవేలు అడిగాడు అని. ఎంత ఘోరం! ద్రోణాచార్యుడి యొక్క ఔనత్యాన్ని మీరు గుర్తుచేసుకోండి ఒకసారి. తనకి పరమశత్రువు అయినటువంటి ద్రుపదుడు యొక్క కూతురుని కొడుకుగా మార్చి ఎంత పెద్ద గిఫ్ట్ యిచ్చాడో? బహుమతి. శత్రువు కిచ్చాడు బహుమతి అక్కడ. యిచ్చి తన శిష్యుణ్ణి అంత నీచాతినీచమైనటువంటి కోరిక కోరుతాడా అని మనం ఆలోసించం. ఎక్కడ తప్పు చేశామంటుందంటే బ్లావెట్స్కీ,, మహాభారతంలో చెప్పిన సంఘటన 100% కరెక్ట్. కాని శ్రీకృష్ణుడు యొక్క జగద్గురుతత్వం మీరు అర్థం చేసుకోలేదు కనక ఈ కన్‌ఫ్యూజన్ వచ్చింది. అసలక్కడ జరిగిందేంటి అంటే ఏకలవ్యుడు వచ్చాడు ద్రోణాచార్యుడు దగ్గరికి. ఏకలవ్యుడి యొక్క ప్రతిభను ద్రోణాచార్యుడు గుర్తించటం కూడా జరిగింది. ఒక ఫొటోను మాత్రమే పెట్టుకుని ఏకలవ్యుడు అంత పెద్ద అస్త్రవిద్యా దురంధరుడు అయ్యాడు అని మనందరం ఒప్పుకుంటున్నాం కదా! అసలు గురువు అనుగ్రహం లేకుండ ఏ వ్యక్తి అయినా మామూలు విషయాలే నేర్చుకోకపోతే ద్రోణాచార్యుడి యొక్క ఫొటో ద్వారా ద్రోణాచార్యుడి అనుగ్రహమే లేకుండా అసలు ఏకలవ్యుడు అంత గొప్ప ధనుర్ధారి అయ్యుండేవాడా? you just think అంటుందావిడ. మీరు ఆలోసించదది, మనం ఈ కాలంలోనే సత్యసాయి బాబా జీవిత చరిత్రలో ఆయనెక్కడో పుట్టపర్తిలో ఉంటే, ఇక్కడ హైదరాబాద్‌లో ఉన్న హార్ట్‌పేషెంట్‌కి ఆపరేషన్ అయి, ఆ ఆపరేషన్ చేసిన చిహ్నాలుండి, అతను జీవించటం అనేది మనం ఎరుగుదుం కదా! అంటే అక్కడ ఆపరేషన్ చేసింది, సాయిబాబా ఫొటోనా, సత్యసాయియా. ఫొటో ఉంది వాళ్ళింట్లో. కరెక్టే ఈయన సాయిబాబా భక్తుడే. కరెక్టే. కాని అయనకి హార్ట్ ఆపరేషన్ చేశాడు, బ్రతికాడు సుఖంగా ఉన్నాడు. కాని ఫొటో ఆపరేషన్ చేసిందా ఫొటో వెనకాతల ఉన్నటువంటి ఆ

చేతనత్వము ఆపరేషను చేసిందా? మరి ఏకలవ్యుడికి అంత అద్భుతమైనటువంటి అస్త్రవిద్యా పారంగత్యం ఎవరిచ్చారు? ద్రోణాచార్యుడే ఇచ్చాడు. తెలీకుండా ఇస్తాడా? మామూలు వ్యక్తి కాదు అని మనకు తెలుస్తూనే ఉంది కదా అతని జీవితంలో. ఇచ్చాడు.

## అది నేర్పితే వచ్చేది కాదయ్యా, అహింస యొక్క పరాకాష్ట

ఇచ్చాడు. ఇచ్చిన తరువాత ఏమయింది? కొన్ని కారణాల వల్ల, చాలా విచిత్రమైన సంఘటనలు జరుగుతూ ఉంటాయి ఈ ( ... ఇటువంటి పీరియడ్స్‌లో అంటే ఏంటి? ఇప్పుడు మనం చూడబోతున్న ఈ 5 సంవత్సరాలలాంటి పీరియడ్స్ అప్పుడూ వచ్చాయి. పనికట్టుకుని ద్రోణాచార్యుడు కౌరవుల్ని, పాండవుల్ని వేటకు వెళ్దాం రమ్మన్నాడు. మీరా ఇన్సిడెంట్ చదవండి మహాభారతంలో, చాలా తమాషాగా ఉంటుంది. వెళ్లారు వాళ్ళు. వెళ్లే ముందు వేటకుక్కల్ని వదుల్తారు. వేటకుక్కలు చప్పుడు అవీ చేసి, అర్చి, భౌభౌమని అర్చి, ఆ జంతువుల్ని పరిగెట్టిస్తే వీళ్ళు బాణాలు వేసి చంపుతారు అది వేరే విషయం. ఏకలవ్యుడు అక్కడ ప్రాక్టీస్ చేసుకుంటున్నాడు, బాణాలు వెయ్యటం. డిస్ట్రబ్ చేస్తోంది ఈ కుక్క. చంపలేదు కుక్కని. ఒక్క బాణంతో చంపెయ్యొచ్చు అతను. ఏం చేశాడు., ఒక్క నెత్తురుబొట్టు చిందించకుండా ధాని నోట్లో 5 బాణాలు వేసేట్ట ఒకేసారి. ఒక్క నెత్తురు బొట్టు కూడ చిందించలేదు. కుక్క యొక్క నోట్లో 5 బాణాలేశాడు. ఇక్కడ కూడ సీక్రెట్ డాక్ట్రిన్ మనకి చాలా విషయాలు చెప్తుంది ఈ కథలో. 5 బాణాలు, పంచతత్వాలు. కుక్క అనేది కాలభైరవుడు అని ఎప్పుడూ టైమ్‌కి సంకేతం, కాలానికి సంకేతం. కాని ముందు ద్రోణాచార్యుడు గురించి చెప్పుకున్నాక అటు వెళ్దాం మనం. ద్రోణాచార్యుడు చూశాడు. కుక్క పాపం వెనక్కి తిరిగి వచ్చేసింది తోక ఆడించుకుంటూ నోట్లో బాణాలున్నాయి. ఒక్క నెత్తురు బొట్టు కూడ చిందించలేదు. గురూ మోసం అన్నాడు. మీరు నన్ను గొప్ప విలుకాడ్ని చెస్తానన్నావ్. ఇంపాజిబుల్, బాణం తగిలి నెత్తురు చిందకుండా ఎలా వుంటుంది, అసంభవం అది. అది నాకు నేర్పలేదు మీరు అన్నాడు. అది నేర్పితే వచ్చేది కాదయ్యా, అహింస యొక్క పరాకాష్ట అంటాడు ద్రోణాచార్యుడు. అహింస, పాతంజలి యోగసూత్రాలలో ఏమని చెప్తాడు అహింస గురించి, ఏ ఆశ్రమంలో అవుతే సింహము, ఆవు ఒకేచోట నీళ్ళు త్రాగుతాయో అక్కడ అహింస పరిణతి చెందింది అని చెప్తాడు పాతంజలి యోగసూత్రాల్లో. అటువంటి విలుకాడు బాణం వేస్తే నెత్తురు చిందదు. కావలసిన పని జరిగిపోతుంది, అక్కడ ఆగిపోతుంది బాణం. అది నేను చేప్తే నచ్చేది కాదది, ఏ గురువు చేయలేడు, అది శిష్యుడు యొక్క గొప్పతనము అని ఏకలవ్యుడ్ని పొగుడుతాడు. ఆ మాట ఎవడూ వ్రాయడు ఎక్కడాను. ఎవడూ చెప్పకోడు కూడా అది. జరిగింది. వచ్చాం.

## అదీ నిజమైన బ్రాహ్మణత్వం అంటే

గురువుని చూస్తాడు. ఏకలవ్యుడి స్థాయి మీరు అర్థం జేసుకోండి. అహింసని అంత స్థాయికి తీసుకెళ్ళినటువంటి వ్యక్తి, గురువు యొక్క చిత్రంలో స్వయంగా గురువునే చూసుకుని గురువు అనుగ్రహాన్ని లాక్కున్నటు వంటి వ్యక్తి, ఎదురుగుండా గురువువచ్చి నిల్చున్నాడు. ఏం చేస్తాడు? పులకించిపోతాడు. ఆనందించాడు. ఆనందించి నేను మీకేమి యివ్వగలనన్నాడు. ఏమిస్తాడు, ఆ స్థితికి వెళ్ళినటువంటి శిష్యుడు అన్నీ ఇచ్చేసి ఉంటాడు. సంపూర్ణ సమర్పణ చేసిన వ్యక్తికే అలాంటి అనుగ్రహం లభిస్తుంది. ఇంకా మళ్ళా వేరే బొటకనవేలు యివ్వటం ఏంటి అసలు. మనకి శాస్త్రాలు తెలియక, మన గురుతత్వము తెలియక కన్‌ఫ్యూజ్ అవుతాం కాని, ఏకలవ్యుడు లాంటి శిష్యుడే ఉంటే వాడు ఎప్పుడో సంపూర్ణ సమర్పణ చేసేసుకునుంటాడు గురువుకి. ఇంక గురువు ఏం అడగక్కర్లేవాడ్ని. He has already given every thing, కలిశారు. ఏం ఇమ్మంటారు అన్నాడు, గురుదక్షిణగా. నీ బొటకన వేలు యిచ్చేయ్ అన్నాట్ట. బొటకనవేలు నిజంగా యివ్వక్కర్లే, బొటకన వేలుతో బాణాలు వేస్తాం. అంటే ఏం చెప్పాడు గురువు, నేను అనుగ్రహంతో నీకిచ్చినటువంటి విలువిద్యని నువ్వు ఉపయోగించకు అన్నాడు. ఎందుకుపయోగించవద్దన్నాడు ద్రోణాచార్యుడు? ఎందుకు ఉపయోగించవద్దన్నాడు అంటే, ఇప్పుడే దేశభక్తి, దేశప్రేమ గురించి మనం చాలా ఎక్కువ చెప్తాం. ఆ కాలంలో చాలా ఎక్కువ దేశభక్తి, దేశప్రేమ, రాజుమీద భక్తి, భీష్ముడు, ద్రోణుడు గూడ శ్రీకృష్ణుడు అవతారమూర్తి అని తెలిసినా ఎందుకు దుర్యోధనుడు వేపు దెబ్బలాడారు? నెత్తురులో ఉంది కృతజ్ఞత. రాజభక్తి. ఏకలవ్యుడు ఎవరి రాజ్యంలో ఉన్నాడు? దుర్యోధనుడి రాజ్యంలో ఉన్నాడు.



రేపు మహాభారత యుద్ధం జరుగుతే ఎవరివేపు దెబ్బలాడతాడు ఏకలవ్యుడు ? దుర్యోధనుడివేపే దెబ్బలాడతాడు. He has already crossed Arjuna. అర్జునుడి యొక్క లెవెల్‌ని దాటిపోయాడెప్పుడో ఏకలవ్యుడు. వాడు, భీష్ముడు, ద్రోణుడు అందరూ అక్కడ నుంచొంటే అర్జునుడిగారి గతి ఏమవుతుంది? అంచేత ఏకలవ్యుడ్ని ఎప్పుడొతే నాయనా! నువ్వు నీ బొటకనవేలుని ఉపయోగించకు, బాణం వెయ్యొద్దంటే ఏం చేశాడక్కడ భగవంతుడికి సహాయపడ్డాడు, శ్రీకృష్ణుడికి సహాయపడ్డాడు ద్రోణాచార్యుడు. తను తిట్లు తింటూ ఈనాటికీ తిట్లు తింటున్నాడది. అదీ నిజమైన బ్రాహ్మణత్వం అంటే అసలు. మంచి చేసి తిట్లు తింటం కదా! ఇది అర్థం చేసుకోవటానికి సీక్రెట్ డాక్ట్రిన్ మన మహాభారతాన్ని, మన పురాణాలను సవ్యంగా అర్థం చేసుకునేటటువంటి తాళంచెవి యిస్తుంది సీక్రెట్ డాక్ట్రిన్. అద్భుతమైనటువంటి తాళంచెవి. ఇంకొక తాళంచెవి ఉంది. ఒకటి చేతనత్వము గురించి. గురుసత్తా గురించి చెప్పాను కదా!

## తాను మళ్ళీ శరీరం దాల్చినప్పుడు అవసరమైన ఏర్పాట్లు చేసివుంచమన్న శ్రీకృష్ణుడు

వాళ్ళిద్దరితో శన గోడు చెప్పుకున్నాడు.
శ్రీకృష్ణ నిర్యాణం జరిగింది. మైత్రేయుడు ఉన్నారు ఉద్ధవుడు ఉన్నాడు. ఒక్కొక్కసారి భగవంతుడికి అవతారమూర్తి. సాధారణంగా వ్యక్తి.మనుష్యులు భగవంతుడి దగ్గరికి దేహి అని వెళ్తారు. అలాంటప్పుడు అడుక్కునే కర్మ పడుతుంది. ఈ ఇలాంటి యుగసంధి కాలాలుంటాయే ఇపాక్క మేకింగ్ పీరియాస్. భగవంతుడు ఇప్పుడె అడుగుతున్నాడు, ఆ భగవంతుడే మనుష్యుల్ని అడగాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. వామనావతారంలో గూడ అడుకున్నాడు. ఇప్పుడే అడుగుతున్నాడు అని కాదు. మీకు తెలుసు. వామన కథ. వామనావతార కథలో ఏవిధంగా జరిగిందో అదేవిధంగా మళ్ళా శ్రీకృష్ణుడు ఇటు మైత్రేయుడ్ని, ఇటు ఉద్ధవుడ్ని ఇద్దర్నీ అడుగుతాడు. నా టైమ్ అయిపోయింది. నేను వెళ్ళిపోతున్నాన్నేను. అస్త్రవిద్య అన్నది లేకుండా చేశాన్నేను భూమ్మీద. అస్త్రవిద్య అంటే మళ్ళా కాస్త జాగ్రత్తగా గుర్తుంచుకోండి. వాక్కు ద్వారా పనిని సాధించుట. ఇప్పుడు మనం చేస్తోందదే, అస్త్రవిద్యే ఉపయోగించుకుంటున్నాం మనం, ఏదో అనుకుంటున్నాం గాని. వాక్కు ద్వారా నా మనస్సులో ఉన్నటువంటి అనుభూతుల్ని మీ మనస్సుల్లోకి ప్రవేశపెడుతున్నాను. వాక్కు ద్వారా చాలా బోధించవచ్చు. మనం మన ప్రతీ యిళ్ళల్లో గూడ ఈ వాక్కు ద్వారా బాధితులైనవాళ్ళు చాలామంది ఉన్నారు. అదృష్టవశాస్తూ ఏంటంటే అది అస్త్రవిద్య లెవెల్‌లో లేదు. చిన్న మాటలు, చిన్న చిన్న తూట్లుగానే ఉంటుంది. వాక్‌శక్తి. ఈ వాక్‌శక్తిని నేను తీసేశాన్నేను. దీన్ని మళ్ళా ప్రపంచానికి నేను అందజేయాలంటే నాకు ఒక బ్యాంక్ కావాలి నాకు, ఒక మిస్టీరియస్ ప్లేస్ కావాలి. దాన్నే 9వ అధ్యాయంలో రాజవిద్యా. రాజగుహ్యం అని చెప్పాడు. ఓపెన్‌గానే చెప్పాడక్కడ నేను చాలా గుహ్యమైన విషయాలు చెప్తున్నాను అని. అంతా తెలిసినట్టు మనం చెప్పేస్తాం. శ్రీకృష్ణుడంతటి అవతారమూర్తి గుప్తంగా ఉంచదల్చుకున్న మాటల్ని మనలాంటి వాళ్ళు రకీమని పట్టేసుకుంటే అది శ్రీకృష్ణుడికే సిగ్గుచేటు. లేదు. చాలా గుప్తంగా దాచాడందులో. రాజవిద్యా రాజగుహ్యంలో. ఏమని దాచాడు, నేను ఈ శరీరాన్ని వదిలేశాక, మళ్ళా ఇంకో శరీరం దాలుస్తాను నేను. ఈ మళ్ళా ఇంకో శరీరం నేను దాల్చినప్పుడు, నాకు ఈ తంత్రము, తంత్రము అంటే ఏమని చెప్తాం మనం, ఆపరేటస్. అంటే మనం ఇక్కడ కూర్చున్నాం. మనమందరం ఇక్కడ కూర్చోవటానికి ఈ తంత్రము ఉంది. ఇక్కడ కుర్చీలున్నాయి, ఫాన్‌లున్నాయి, బిల్డింగ్స్‌ఉన్నాయి. కొంతమంది వ్యక్తులు మనకి పర్మిషనిచ్చారు. దీన్నేమంటాం మనం అప్లయన్సెస్, కన్వీనియన్సెస్, కావాలి నాకు. దీన్ని మీరు నిరంతరము ఏర్పాటు చేసేసి ఉంచండి. నేను అవసరమైనప్పుడు వాడుకుంటాను, అన్నాడు. సరే రైట్ అన్నాడు.

## శ్రీకృష్ణ నిర్యాణం నుండి ఇప్పటి వరకు హిమాలయాలలో జరుగుతున్న సత్రయాగము

ఈ రోజు వరకూ గూడ సత్రయాగము
శ్రీకృష్ణుడు శరీరము వదిలిన క్షణము నుంచి ఇప్పటి వరకు, జరుగుతోంది హిమాలయాస్‌లో. కల్కి పురాణంలో దీని గురించి చాల deep గా వర్ణన యిస్తాడు. సీక్రెట్ డాక్ట్రిన్‌లో చాలా స్పష్టంగా చెప్తుందావిడ దాని యొక్క వర్ణన. దాన్ని సాధారణంగా మనం థియోసఫిస్ట్ భాషలో శంభాలా

అంటాం మనం. సత్రయాగం జరిగే ఈ ప్లేస్. సత్రయాగం జరుగుతూన్న చోట వాళ్ళేం చేస్తున్నారు అంటే ఎక్కడెక్కడ మానవజాతి అస్త్రవిద్యను మర్చిపోయేటటువంటి పరిస్థితి ఏర్పడుతోందో అక్కడక్కడ ఒక మహాపురుషుడ్ని పుట్టించి ఈ విద్య నాశనం అయిపోకుండా చూస్తూ వచ్చారు.

## 5 రహస్యమైన సంఘటనలు

నేను అయిదు ఇన్సిడెంట్స్ చెప్తాన్నేను. మీరు కాస్త జాగ్రత్తగా దాన్ని వినండి. విన్న తరవాత ఏదో ఒక ఇన్సిడెంట్ మీకు ఒక విచిత్రమైన స్పందన కలగజేస్తుంది, కొంచెం జాగ్రత్తగా వినండిది. ఇక్కడ I am going misticle. ఈసోటెరిక్ అవుతున్నా. 5 సంఘటనలు చెప్తాన్నేను. చాలా సీరియస్‌గా వినండిది. వీలవుతే కళ్ళు మూసుకుని వినండి ఈ 5 సంఘటనలని. తరవాత దాని గురించి చర్చించుకుందాం మనం.

## మొదటి సంఘటన గంగానది ఒడ్డున

శ్రీకృష్ణ నిర్యాణం అయిపోయింది. 20 రోజులు గడిచిపోయాయి. గంగానది ఒడ్డున ఇద్దరు మహర్షులు ఒక మహర్షి ఆశ్రమానికి వెళతారు. వెళ్ళి వాళ్ళు ముగ్గురు 221 మంది శిష్యులకి రాబోయే ఈ 5,000 సంవత్సరాలలో ముఖ్యంగా 1995-2000 మధ్యన జరిగే విశిష్టమైన సంఘటనలలో పాలుపంచుకోవటానికి తగిన సీరీజ్ ఆఫ్ ఇన్‌కార్నేషన్స్ జరుగుతాయి. ఇది ఒక సంఘటన. Theosophist కి ఇంట్రెస్ట్ ఉంటే ఈ లైబ్రరీలో వెన్స్ ఎస్ ది వెయిల్ ఆఫ్ టైమ్ అని పుస్తకాలున్నాయి. అంటే "కాలము అనే తెరలో చిరుగులు" అని ముఖ్యంగా ద48 లైవుస్ ఆఫ్ అల్సియో" అనుంటుంది ఒక బుక్కు. అది కనక దొరికితే చూడండందులో. ఇది ఒక సంఘటన.

## రెండవ సంఘటన 3000 సంవత్సరాల క్రిందట

రెండో సంఘటన 3000 సంవత్సరాల తర్వాత. అంటే శ్రీకృష్ణుడు చనిపోయిన 2000 సంవత్సరాల తర్వాత, ఇవాల్టి నుంచి లెక్కజూసుకుంటే 3000 సంవత్సరాల తర్వాత ఒక సంఘటన జరిగింది. ఆ సంఘటనలో ఒక Pond, ఒక జలాశయం దగ్గర ఒక మార్బుల్‌తో తయారుజేసినటువంటి ఈజీ చైర్ టైప్ ఆసనం మీద ఒక వ్యక్తి కూర్చుని ఉంటాడు. వాడి చుట్టూ ఒక 10, 15 మంది టీనేజ్ బాయిస్ గుమిగూడి ఉంటారు. గుమిగూడి ఉంటే అతను వాళ్ళతో ఒక మాట అంటాడు. The time has come. టైమొచ్చింది . . . . . . సీతాకోక చిలుక ఎగురు. . . . . . . ఆ ఎగురుతూన్న సీతాకోక చిలుకను చూస్తూ వాళ్ళు . . . . . . . . . . . . . . (రికార్డింగ్ అంతరాయం)

## మూడో సంఘటన 1650 - 1670 మధ్యలో

ఇంకొన్నాళ్ళు గడిచింది. ఇంక Modern Scientific age లోకి వస్తాం మనం. భూమి మీద పరిస్థితులు చేయిదాటి పోతున్నాయి. చేయి దాటిపోతూ ఉంటే

హిమాలయాలలో శ్రీకృష్ణుడు ఏర్పరచినటువంటి ఋషి కూటమి నుంచి సూర్యమండలంలోకి,

సూర్యమండలంలోంచి సప్తఋషి మండలంలోకి

సప్తఋషి మండలంలోంచి ధ్రువనక్షత్రంలోకి

ధ్రువనక్షత్రము నుంచి డాగ్‌స్టార్ అని ఒక స్టార్ ఉంది సీరీస్ అనేటటువంటి ఒక నక్షత్రము.

ఇది కావాలని ఈ పేర్లు చెప్తున్నాన్నేను. ఎంచేతంటే ఇవంతా సీక్రెట్ డాక్ట్రిన్‌లో మనం చదువుకోవాల్సి వస్తుంది రేపు.

Messege పంపించారు. ఎంత లాంగ్ రూట్ మెసేజో చూడండిది. హిమాలయాల నుంచి సూర్యుడు. ఇమం వివస్వతే యోగం ప్రోక్తవాన్ అహమవ్యయం అంటాడు భగవద్గీతలో. ఈ సూర్యుడికి మొట్టమొదట చెప్పానంటాడు శ్రీకృష్ణుడు ఈ యోగాన్ని. మనం పట్టించుకోం, సూర్యుడేంటి, అర్జునుడు పాపం అడుగుతాడు, అదేంటయ్యా నువ్వు నా ముందున్నావ్. సూర్యుడు ఎప్పుడో పుట్టాడు అని. సూర్యుడులోకి పంపించాక, సూర్యుడులోంచి సప్తర్షి మండలంలోకి వెళుతుంది. సప్తఋషి మండలంలోంచి ధృవనక్షత్రంలోకి. ధృవనక్షత్రము అనే పదాన్ని ఇప్పుడు మనం



ఎందుకు తీసుకొస్తున్నాను అంటే నారదుడు గురించి చెప్పానే శ్రీకృష్ణావతారమప్పుడు మళ్ళా నారదుడికి ధృవుడికి చాలా దగ్గర సంబంధం ఉంది. ధ్రుపుడు, ధ్రువుడుగా మారటానికి కారణం నారదుడే. మర్చిపోకండది, మళ్ళా మనం సీక్రెట్ డాక్ట్రిన్ చదువుతున్నప్పుడు దాని ఇంపార్టెన్స్ మనం తెలుసుకుందాం. ఇది ఇంట్రడక్టరీ లెక్చరే కనక అసలు సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క Expansion చెప్పకొస్తున్నాను నేను అసలు. ఎంత విశాలమైనటువంటి ఆ విషయం ఉంది అందులో. ధ్రువనక్షత్రం లోకి, డాగ్‌స్టార్‌లోకి వెళ్ళిందట ఒక కిరణం. ఏంటి, ఈజిప్టులో 10, 15 మందిని మేం ట్రైచేశాం. సీతాకొక చిలుకను చూస్తూ వాళ్ళు మాకొద్దన్నారు ఈ జ్ఞానము అని. అక్కడ నుంచి Response వచ్చింది ఏమీ గాభరా పడకండి. మే పంపిస్తున్నాం ఒక కిరాణాన్నిఅని. వచ్చింది కిరణం అదే రూట్‌లో.

## ఎకార్డింగ్ టూ ద ఎవిడెన్సెస్

ఇక్కడ జాన్‌డేనికన్ అనే ఒక జర్మన్ థియసిస్టు turned writter, turned the jurnolist, ఉన్నాడొకతను. ముందు థియసెస్ట్ అతను. తరవాత ఈ మహాభారతం అదీ అంతా చదివింతర్వాత అతను భారతదేశానికి గూడ వచ్చి, తర్వాత జపాన్‌కి అక్కడికీ వెళ్ళి చాలా రీసెర్చి చేశాడు ఈ స్పిరిట్యులిజమ్‌లో. అతను ఒక పుస్తకంలో, ఆ పుస్తకం పేరు, ఒకవేళ ఎప్పుడైనా మీకు హిగ్గిమ్ బాథమ్స్ దాంట్లో ఎక్కడైనా దొరికితే ఎంత ఖరీదైనా కొనేయండి ఆ పుస్తకాన్ని మీరు. పుస్తకం ఏంటంటే According to the evidences. "సాక్ష్యాధారాల మీద చెప్తున్నాను" అని ఆ పుస్తకం పేరు. వాడు అందులో ఛాలెంజ్ చేస్తాడన్న మాట. ఈ పుస్తకాన్ని నేను ఆషామాషీగా మీరు నమ్మండి అని నేను చెప్పటం లేదు. ఇవీ నా సాక్ష్యాలు. ఫొటోగ్రాఫ్స్ వేస్తాడక్కడ. మీరు నమ్ముతారా, నమ్మరా? నమ్మకపోతే ఎందుకు నమ్మరు? మీరు మీ లాజిక్ చెప్పండి అంటాడు. అదీ ఆ పుస్తకం According to the evidences.

## ఆ అటవికజాతికి ఎవరు చెప్పారు ఈ డాన్స్ గురించి?

అందులో ఒక చిన్న సంఘటన చెప్తాన్నేను మీకు. ఏంటా సంఘటన, ఆఫ్రికాలో ఇతను తిరుగుతూన్నప్పుడు జాన్‌డానికన్, ఆ పుస్తక రచయిత తిరుగుతున్నప్పుడు బట్టలు కూడ తొడుక్కోవటం చేతకాని స్థితిలో ఉన్నటువంటి ఒక ఎబారిజంట్ ట్రైబు, అంటే అసలు దానికి ఇంకా ఈ మోడర్న్ సోషల్ బిహేవియర్ అదీ ఏమీ లేదు. భాష లేదు, ఏమీ లేదు వాళ్ళకి. ఆ Tribe దగ్గరికి వెళ్ళాడు. ఎందుకో వెళ్ళాడు పరిస్థితులను బట్టి. వెళ్తే వాళ్ళకో విచిత్రమైన అచారం ఉంది. కరెక్ట్‌గా 50 సంవత్సరాలకి వాళ్ళు ఓ డాన్స్ చేస్తారు వాళ్ళు. ఆ డాన్స్ చేసినప్పుడు ఇద్దరు వ్యక్తులు మన ఆస్ట్రోనాట్స్ డ్రెస్ వేసుకుంటారే, ఈ టోపీ ఇలా, ఆ ఆస్ట్రోనాట్ పోలిన డ్రెస్, తాటాకులతో పేర్చబడినది వేసుకుని డాన్స్ చేస్తారు వాళ్ళు. ఆ డాన్స్ చాలా తమాషాగా ఉంటుందిట. ఒక వ్యక్తి ఇలా తిరుగుతూ ఉంటే ఇంకొక వ్యక్తి హాఫ్‌యాన్ అజార్డ్‌గా అష్టదళ పద్మంలాగ తిరుగుతాట్ట. 50 సంవత్సరాల కొకసారే జరుగుతుంది అది. అంటే సాధారణంగా ఆ Tribe లో average 70, 80 యే కదా ఎవరిదైనా. 70 యేళ్ళు, 80 యేళ్ళు బ్రతుకుతారు. అంటే సాధారణంగా ఆ Tribe లో జీవించియున్న వ్యక్తుల్లో ఎవడూగూడ రెండుసార్లు కంటే ఎక్కువ చూడలేడు. చిన్నప్పుడెప్పుడో 5వ యేటో ఎప్పుడో చూస్తే 2వసారి 55వ యేటో ఎప్పుడో చూస్తాడు. తర్వాత చచ్చిపోతాడు. అది అలాగ ఎన్ని తరాల బట్టో జరుగుతోందిట. కాని ఈ సంఘటన ఎందుకిప్పుడు చెప్తున్నాను అంటే, ఈ సంఘటన ఈ డాన్స్ ఉందే ఈ డాగ్‌స్టార్ అని చెప్పానే సీరిస్ నుంచి వస్తోందని దానికి కరెక్ట్‌గా టాలీ అవుతుంది. ఎప్పుడైతే డాగ్‌స్టార్ A, B మనకి స్పేస్‌లో కనిపిస్తాయో, ఆకాశంలో ధృవనక్షత్రంపైన అదే రోజక్కడ వాళ్ళు డాన్స్ చేస్తారు. ఎలా డాన్స్ చేస్తారు, ఆ నక్షత్రం చుట్టూ రెండవ నక్షత్రం ఏ యాంగిల్ తిరుగుతుందో కరెక్ట్‌గా అదే యాంగిల్‌లో తిరుగుతుంది, ఫొటోగ్రాఫ్స్ తీసివేశాడు. వాళ్ళకి ఎవరు చెప్పారు వాళ్ళకి ఈ డాన్స్ గురించి?

## భూమ్మీద వున్న ధర్మానికంతటకు సీరీస్ నక్షత్రమే కారణం

మీరు ఇంకాస్త జాగ్రత్తగా మహాభారతాన్ని చూస్తే, స్వర్గావరోహణం జరుగుతున్నప్పుడు హిమాలయాలలో ఒకరి తరువాత ఒకళ్ళు పడిపోతూ వస్తూ ఉంటారు. చెప్తాడు, కారణం, యుధిష్ఠరుడు. ఇదిగో ఈ కారణం వల్ల వీడు పడ్డాడు, ఈ కారణం వల్ల. ఒక్క కుక్క ఒక్కటి వెనకాతల వస్తుంది. ఆ కుక్క ధర్మరాజు అని చెప్తాం మనం. ఈసోటెరిక్ సైకాలజీ అండ్ అస్ట్రాలజీ ఏం చెప్తుంది అంటే భూమి మీద ఉన్నటువంటి ధర్మానికంతటకు కారణం ఏంటి అంటే

ఆ నక్షత్రమే అని. ఆ నక్షత్రంలో వచ్చేటటువంటి మార్పులు మనం కనక జాగ్రత్తగా Tabulate చేస్తే, భూమి మీద ఏయే ధర్మాలు వచ్చాయో ఆ ఆ ధర్మాలకి కరెక్ట్‌గా టాలీ అవుతుంది,ఆ టేబుల్ కూడ మీకు సీక్రెట్ డాక్ట్రిన్‌లో కనిపిస్తుంది. డైరెక్ట్‌గా ఇవ్వరు. ఇంత వరకూ చెప్పాక మీరే టేబుల్ వేసుకోవాలి. ఇదీ రెండవ సంఘటన. ఏంటి సీతాకోక చిలకను చూట్టం.

## కాంతి ఆవిధంగా డిస్కవరీ అయింది

మూడవ సంఘటనలో ఈ డాగ్‌స్టార్ దగ్గర నుంచి రియాక్షన్ వచ్చి మేం పంపిస్తున్నాము అని చెప్పినప్పుడు భారతదేశంలో కొంతమంది, ఈజిప్తులో కొంతమంది మాత్రమే దాన్ని పట్టుకోగలిగారు. మిగతావాళ్ళు, సైంటిస్టులు పట్టుకున్నారు దాన్ని, ఆ కిరణాన్ని. వెలుగులాగ. Electro magnetic radiation. "తమసోమా జ్యోతిర్గమయ". ఆధ్యాత్మిక జీవితంలో మనం చేసే ప్రేయరే అది. "మమ్మల్ని చీకట్లోంచి వెలుతురులోకి తీసుకెళ్ళు"అని. మనం ఆ చీకట్లోనే ఉండి పోయాం ఆధ్యాత్మికవేత్తలం కాని, మెటీరియలిస్టు ఏం చేయగలిగారు, ఆ Special కిరణం ఎప్పుడొతే పడిందో, పట్టారు దాన్ని వాళ్ళు. కాంతిగా మార్చారు. That was the discovery of light . కాంతి ఆ విధంగా డిస్కవరీ అయిందని చెప్తుంది సీక్రెట్ డాక్ట్రిన్‌లో బ్లావెట్స్కీ. ఎప్పుడు జరిగిందది? Around 1650- 1670. ఈ తమసోమా జ్యోతిర్గమయ అనే స్థాయిలో ఉన్నటువంటి ఒక సంస్థ, దాన్ని రొసిక్రూసియన్స్ అని పిలుస్తాం మనం. ఆ సంస్థలో చెందినటువంటి కొంత మంది వ్యక్తులు, హిట్లర్ Second world warలో చాలా గందరగోళం చేస్తున్నప్పుడు హిమాలయాలలో గ్రీన్‌లాడ్జిగా ఏర్పడి, అరవిందో యొక్క సహాయంతో ఆపుతారు దాన్ని. అరవిందో సొసైటీ వాళ్ళకి ఒక Three months back కాబోలు ఆ పుస్తకం All India Magazineలో పడింది ఈ details అంతా. కాని సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఉన్న ఈ లింక్‌లేదు అందులో. అది నేను కలిపాను ఆ లింక్. ఇది discovery of light. కాని ఏమయింది? బహిర్గతమైన కాంతి అవుతే మనం పట్టుకోగలిగాం తప్ప, ఆధ్యాత్మికమైనటువంటి వెలుగురాలే. పట్టుకోలేకపోయాం ఆ కిరణాన్ని.

## 4వ సంఘటన 18వ శతాబ్ధంలో

18th century లో అంటే భారతదేశంలో స్వాతంత్ర్య సంగ్రామం జరుగుతున్న రోజుల్లో, మళ్ళా ఓ S.O.S. వెళ్ళింది. మాకేమీ చాతకాలేదు. మీరు కిరణాలవుతే పంపించేశారు, ఎక్కడ్నుంచి వస్తోందో చూడండి ఆ కిరణం. సీరీస్ నుంచి వస్తోంది. అంటే సీరీస్ నుంచి ధృవనక్షత్రంలోకి రావాలి. ధృవనక్షత్రం లోంచి సప్తర్షి మండలంలోకి రావాలి. సప్తర్షి మండలంలోంచి సూర్యుడులోకి రావాలి. సూర్యుడులోంచి మన భూమి మీదకి రావాలి. వచ్చింది ఆ కిరణం అలా. పట్టుకోలేకపోయాం.

## 5వ సంఘటన 1895 - 1900ల మధ్యన

మళ్ళా S.O.S. వెళ్ళింది, మేము పట్టుకోలేకపోయాం అని. ఆ పీరియడ్ 1895-1900. ఆ పీరియడ్, అందుకు ఇదంతా చెప్పుకొచ్చింది. ఆ పీరియడ్‌లో ఏం జరిగిందో కాస్త జాగ్రత్తగా గుర్తు చేసుకోండి మీరు. వీళ్ళ హిమాలయాలలో ఉన్నటువంటి ఋషి కూటమి మాకు చాతకావటంలేదు, మనుష్యుల్ని మేము ఎన్నిరకాల చెప్పినా గూడ వాళ్ళు వినటంలేదు. ఏమి చెప్పినా గూడ మళ్ళా మొదటికే వస్తున్నారు వాళ్ళు, ఏది చెప్పినా అంతే అంటే, సరే మేం మళ్ళా పంపిస్తున్నాం, ఈసారి మేము మూడు కిరణాల్ని పంపిస్తాం మేము, ఎందుకు మూడు కిరణాల్ని పంపించాల్సి వచ్చిందో గూడ ఇవాళ నేను చెప్పలేను నేను. Next class లో చెప్పుకుందాం మనం. పంపిస్తున్నాం మేం, పట్టుకోండి మీరు అన్నారు. ఈసారి లక్కీగా Past experienc ఉంది కదా ఋషులకి, హిమాలయాలలో ఉన్న ఋషులకి. వాళ్ళు ఏడు, ఏడుగురుగా చీలి పోయారు వాళ్ళు ఏడు ఏడులు 49 గా చీలిపోయి దాన్ని పట్టుకున్నారు వాళ్ళు.

## మూడు డిస్కవరీస్ - మొదటిది రేడియోధార్మికత

కాని వర్షం కురుస్తూ ఉంటే, మనం దైవప్రార్థన చేశాం. వర్షం కావాలి అన్నాం. ప్రార్థన చేసిన వాడి పొలంమీద మాత్రమే కురవదు కదా వర్షం. అందరి మీద కురుస్తుంది. మళ్ళా సైంటిస్టులు పట్టుకున్నారు దాన్ని. మన కంటే



ముందు. అంటే Spiritualists కంటే ముందు సైంటిస్టులు పట్టుకున్నారు. A series of discoveries, మూడు డిస్కవరీస్ జరిగాయి 95, 1895 - 1900 మధ్యన. మొట్టమొదటివది Radio Activity. రేడియో ధార్మికత, రేడియో యాక్టివిటీ అన్నా స్పిరిట్యువల్ పవర్ అన్నా ఒకటే. అక్కడ వ్రాసున్నాయి చూడండి బుక్స్‌లో Three great truths లో మొట్టమొదటి Statement రేడియో యాక్టివిటీ. స్పిరిట్యువల్ భాషలో చెప్తే అలా చెప్తాం. సైంటిఫిక్‌గా చెప్తే అలా చెప్తాం. ఏంటి రేడియో యాక్టివిటీ యొక్క లక్షణం, Fundamental గా మేం సైన్సులో ఏం చేస్తాం అంటే బాహ్యమైనటువంటి ఏవిధమైనటువంటి కారణము లేకుండా నిరంతరము Without break a source of energy అదీ రేడియో యాక్టివిటీ అంటే. మీరు ఆపలేరు దాన్ని రేడియో యాక్టివిటీని. ఇంతవరకు ఎవడూ ఆపలేడు, ఏంటి జనరేట్ కాకుండా. మీరు లెడ్డర్ షీటో ఏదో పెట్టేసి మీ మీద రాకుండ ఆపుకోగలరు గాని, The generation of radio Activity can not be stopped, అలాగే Once the soul power is generated, It can not be stopped. కాని ఆ Soul power generation గూడ చాలా జరిగింది ఆ పీరియడ్‌లో. రామకృష్ణ పరమహంస, వివేకానంద, రమణమహర్షి, అరవిందో, వాళ్ళందరు ఆ పీరియడ్ వాళ్ళే..

## రెండవ డిస్కవరీ ఎలక్ట్రాన్, మూడవది ఆటమిక్ ఎనర్జీ

రెండవ డిస్కవరీలో ఏం జరిగింది? The discovery of electron జరిగింది. Electron యొక్క discovery. ఇదంతా కాకుండా Electron యొక్క discoveryతో పాటు మనకిప్పుడు చాలా బాధ కలిగించేటటువంటి discovery ఆటమిక్ ఎనర్జీ కూడ ఆ పీరియడ్‌లోనే కనిపెట్టారు. Around 1898లోనో ఎప్పుడో, జరిగింది ఆ discovery, ఆటమిక్ ఎనర్జీని. అది సరే తర్వాత మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా ఆటమిక్ బాంబ్‌గా ఎక్స్‌ప్లోజన్ జరిగింది.

## 1998లో అయినా సీక్రెట్ డాక్ట్రిన్‌ని సామూహికంగా ఉపయోగించుకోగలిగితే ఆనందిస్తానన్న మేడమ్ బ్లావెట్స్కీ

కాని ఈ మూడింటికి తుల్యమైనటువంటి స్పిరిట్యువల్ కిరణాలు, ఇది భౌతిక కిరణాలు చెప్పుకున్నాం కదా, దీనికి కావలసినటువంటి స్పిరిట్యువల్ కిరణాలు మనం పట్టుకోగలిగితే, దాన్ని మనం సాధించుకోగలిగితే సీక్రెట్ డాక్ట్రిన్ చదివిన వాళ్ళము అని అర్థం. ఇది సాధించుకోలేకపోతే పుస్తకంలో మాత్రమే సీక్రెట్ డాక్ట్రిన్ ఉంటుంది తప్ప మనలోకి రాదు. సీక్రెట్ డాక్ట్రిన్ చదవటానికి బ్లావెట్స్కీ, Introduction గనక మీరు సీక్రెట్ డాక్ట్రిన్ చూస్తే ఒక చిన్న Paragraph వ్రాసింది, Page no. 22, Introductionలో. అదేంటంటే, అడయార్ ఎడిషను. II Volume edition లో page no. 22 మరిక్కడున్న సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఉందా మాష్టారు, బుక్ ఇక్కడ? Introduction ఉండదు అందులో. పోనీలెండి, అందులో ఏం వ్రాసింది అంటే, మీరు గుర్తుంచుకోండి. సీక్రెట్ డాక్ట్రిన్ 1888లో వ్రాసిందావిడ. సీక్రెట్ డాక్ట్రిన్‌ని 1998లో అయినా ఎవరైనా చదివి దీన్ని సామూహికంగా ఎవరైనా ఉపయోగించుకోగలిగితే, ఈ పుస్తకం వ్రాసినందుకు నేను చాలా ఆనందిస్తాను అని వ్రాసిందావిడ అప్పుడే. ఎంచేత, అప్పటికే ఆవిడకి తెలుసు దాన్ని ఇంకా అర్థం చేసుకునేటటువంటి వ్యక్తులు రాలేదు అని.

## ఆత్మవిద్య గురించి సరైన అవగాహన లేకనే ఈనాటి ఆధ్యాత్మికతలో గందరగోళం

కాని సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఏ విధమైనటువంటి. dealings ఉన్నాయో, అరవిందో సావిత్రిలో Same dealings తీసుకొస్తాడు. మెహర్‌బాబా The God Speaks అనే పుస్తకంలో same dealings తీసుకొస్తాడు. మన పురాణాలలో, భగవద్గీతలో అసలు డౌటే లేదు అదే dealings వస్తున్నాయి. కాని క్వశ్చన్ ఏంటంటే భగవద్గీతలో చెప్పారా? సీక్రెట్ డాక్ట్రిన్‌లో చెప్పబడి ఉందా? మెహర్‌బాబా చెప్పాడా? ఎవరు చెప్పారా అన్నది కాదు ముఖ్యం. మనం ఏం చదువుకోవాలి అన్నది ముఖ్యం. కెమిస్ట్రీ చదువుతాం, Every body knows what is chemistry and what is History. కెమిస్ట్రీ క్లాస్ చెప్తున్నాను అని చెప్పి, నేను పాలిటిక్స్ చెప్పటం మొదలెట్టా ననుకోండి. ఎలా ఉంటుంది? బావుండదు. కాని తమాషా ఏంటి. నేను సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తానని చెప్పి హిస్టరీ చెప్పటం మొదలెట్టాను. ఇంత వరకు నేను హిస్టరీ మాత్రమే చెప్పాన్నేను మీకు. మిగతావి చెప్పలే. కాని అదేంటి మీరు సీక్రెట్ డాక్ట్రిన్ చెప్పటం లేదు. ఆత్మవిద్య గురించి చెప్పటం లేదు అని ఒక్కళ్ళం అడగం మనం. కారణం ఏంటి అంటే, ఆత్మవిద్య గురించి సరియైన

అవగాహన లేకపోవటం. ఆ అవగాహన మనం guide line గా ఏర్పరచుకొని సీక్రెట్ డాక్ట్రిన్ చదివినా, భగవద్గీత చదివినా, మెహర్‌బాబా వ్రాసిన పుస్తకాలు చదివినా, అరవిందో వ్రాసిన పుస్తకాలు చదివినా, వివేకానంద వ్రాసిన పుస్తకాలు చదివినా, క్రైస్ట్ యొక్క లైఫ్ చదివినా, ఎవరి యొక్క లైఫ్ చదివినా గూడ మనకర్థమైపోతుంది ఒక్కటే చెప్తున్నారు అని. దీనికి రామకృష్ణ పరమహంస ఒక తమాషా అయిన కథ చెప్పాడు. పానీ, వాటర్, నీళ్ళు ఒకటే. కాని భాషాభేదం. కాని భాష తెలియకపోతే చచ్చినా అర్థం కావు. తెలుగు మాత్రమే వచ్చివాడికి వాటర్ కావాలంటే వాడు ఏం ఇస్తాడు, ఇవ్వలేడు. కొంచెం అలాంటి గందరగోళంలో పడింది ఈనాడు మన ఆధ్యాత్మికత.

## ఈ పద్నాలుగు భువనాల గురించే ఏ ఆధ్యాత్మిక పుస్తకమైనా చెబుతుంది .

ఆ గందరగోళం నుంచి బయటకు రావటానికి 14 భువనాలు గురించి spiritualism చెప్తుంది అన్నది గుర్తుంచుకోండి. 14 లోకాల గురించి పురాణాల్లో చెప్పుకుంటూ ఉంటాం, అక్కడ చెప్పుకుంటూ ఉంటాం, ప్రతిచోటా చెప్పుకుంటూ ఉంటాం మనం. ఆ పద్నాలుగు లోకాలు బయటెక్కడో లేవు. మనలోనే ఉన్నాయి. మనలో ఉన్నటువంటి పద్నాలుగు లోకాలే, బాహ్యజగత్తులో గూడ ఉన్నాయి అనేది మనం గుర్తుంచుకుని మనలో ఉన్నటువంటి పద్నాలుగు లోకాలకి పేర్లు ఏంటి అంటే. మనకి తెలిసిన భాషలో, వేదాంతిక భాషలో 5 కోశాలు, షట్‌చక్రాలు, 3 గ్రంథులు 5+6 = 11+3 =14. ఈ మూడింటికి కావలసినటువంటి విజ్ఞానము మీకు దొరుకుతూ ఉంటే అది spiritual book, అన్నది గుర్తుంచుకోండి. అంటే ఏం చేయాలది పంచకోశాలు అంటే అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలు. వీటికి సంబంధించిన జ్ఞానమైనా మీకు రావాలి. లేదు, షట్‌చక్రాలు గురించి అయినా మీకు తెలియాలి. షట్‌చక్రాలు అంటే మళ్ళా వెన్నుపూస మీద ఉన్నటువంటి ఏవో చక్రాలు ఉన్నాయి అనుకోకండి. 5 ఇంద్రియాలు + మనస్సు. వాటినే ఆ షట్‌చక్రాలు కంట్రోల్ చేస్తాయి. మనకు 5 ఇంద్రియాలు ఉన్నాయి కదా, ఈ 5 ఇంద్రియాలను కంట్రోల్ చేసేటటువంటి ఆరవది మనస్సు. దీన్ని ఎలా ఉపయోగించుకోవాలో చెప్పాలి. ఈ మూడు కాగా, మూడు గ్రంథులు ఉన్నాయి మనకి. అంటే ఏంటి మూడు Bonds.

బ్రహ్మ గ్రంథి - అంటే ఏంటి The bond of creativity.

విష్ణుగ్రంథి - The desire to rule.

రుద్ర గ్రంథి - The desire to destroy, నాశనం చేసే గుణం. ఈ మూడు గ్రంథుల్ని బ్రేక్ చేయటం, దీన్నే ఇంకో విధంగా చెప్పాలి అంటే సత్వ రజస్తమో గుణాలు అని చెప్తాం. మీరేమైనా అనుకోండి. మొత్తం ఆధ్యాత్మికత, సీక్రెట్‌డాక్ట్రిన్, spiritualism ఈ భారతదేశము ఉన్నంతవరకూ గూడ వీటి మీదే తిరుగుతూ ఉంటుంది. దానికి ఎన్ని పేర్లైనా పెట్టేయండి మీరు. వీటి గురించే మనం తెలుసుకుంటాము అని గుర్తు చేసుకుంటూ, Next class లో మనం సీక్రెట్ డాక్ట్రిన్‌ని ఎలా చదవాలో కూడ ఆలోచించుకోండి, అది మీరుచెప్తే, ఈ back ground బట్టి మీరు చెప్పండి మనం ముందుకు ఎలా వెళ్దాం అన్నది. ఇవాల్టికి ఇక్కడితో ఆపుతున్నాను నేను.

కాని ఆపే ముందు నాకొక చిన్న అలవాటు ఉంది. ఆ అలవాటు ఏంటి అంటే 10 మంది ఎప్పుడైనా కూర్చుంటే, డేల్‌కార్నీ అనేటటువంటి రచయిత, పేరు వినివుంటారు. చాలా ఫేమస్ రచయిత. స్నేహం ఎలా చేయాలి, పబ్లిక్‌తో ఎలా మాట్లాడాలి అని చాలా పుస్తకాలు వ్రాశాడు. అతను చిన్న చిట్కా చెప్పాడు. మీ గురించి ఎవరూ చెడు మాట్లాడుకోకుండా ఉండాలి అంటే మీరో చిన్న పని చేయండి అన్నాడు. You be the last man to leave the place అన్నాడు. ఏదైనా మీటింగ్ జరుగుతోందనుకోండి, మీటింగ్ జరుగుతున్నప్పుడు మీరు చివారు, ఎంచేత ఎక్కడైనా ఓ 10 మంది కూర్చుంటే, ఒక వ్యక్తి అలా వెళ్ళిపోగానే వాడి గురించే చర్చిస్తారట. అది అన్నాడు. దానికి యాంటిడోట్ మన భారతదేశంలో ఉంది. ఏంటి భారతదేశంలో ఉంది యాంటిడోట్. 10 మంది మనం ఎప్పుడైనా కలుసుకున్నా, ఏమి చేసినా హాయిగా, మనస్పూర్తిగా అందరూ సుఖంగా ఉందాం అని ప్రార్థన చేద్దాం. అందరూ సుఖంగా ఉంటే, మనమూ సుఖంగా ఉంటాం.

స్వస్తి ప్రజాభ్య పరిపాలయన్తాం న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గో బ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం లోకాస్సమస్తా సుఖినో భవంతు స్వస్తి



# 24 కోట్ల సంవత్సరాల తర్వాత వచ్చిన ఈ కాలాన్ని గుర్తించండి

### (4-1-98న విజయవాడలో జరిగిన ఒక సమావేశములో)

ఓం . . . . . . . . . ఓం . . . . . . . ఓం . . . . . . . . . . .

(గురుధ్యానం, గాయత్రీ అవాహన, గాయత్రీ మంత్రం - 3 సార్లు)

## ఈ రెండు సంవత్సరాలలో ఊహించలేని విచిత్రమైన మార్పులు

ఈ రాబోయే రెండు సంవత్సరాల్లో మానవజాతిలో ఊహించనటువంటి కొన్ని విచిత్రమైన మార్పులు రాబోతున్నాయి. ఆ మార్పులు గురించి మనకు ముందే తెలుస్తే దానికి తగినటువంటి పరిస్థితులు కాని, దానికి తగినటువంటి వనరులు కాని, దానికి తగినటువంటి పనిముట్లను కాని మనం తయారు చేసుకోవచ్చు. ఆ విషయం చెప్పటానికే ఇప్పుడు నేను చేసేటటువంటి ప్రయత్నం.

## గత 5000 సంవత్సరాల ప్రయత్నమే ఈ రెండు సంవత్సరాలు

శ్రీకృష్ణ నిర్యాణం తర్వాత, నేటినుంచి సుమారు 5000 సంవత్సరాల క్రిందట ఈ రెండు సంవత్సరాలలోను జరగబోయేటటువంటి కార్యక్రమాలకి అప్పుడు పునాది వేయబడింది. ఈ 4998 సంవత్సరాలు దానికి కావలసినటువంటి పనిముట్లు తయారు చేసుకోవటానికి ప్రకృతి తన అవస్థలు తాను పడింది. ప్రకృతిలో పడేటటువంటి అవస్థలకు కావలసినటువంటి వనరులను మనకి తెలియని గురువులు చేస్తూ వచ్చారు.

## మీ జీవితాలను మార్చుకొని ఆ ప్రయత్నాలు ఉపయోగించుకోండి

అది ఏంటో మీరు అర్థం జేసుకుని దానికి తగినట్టు మీ జీవితాలను మార్పు చేసుకోగలిగితే ఆ ప్రయత్నాలకు విలువ ఉంటుంది. చేసుకోకపోతే ఆ ప్రయత్నాలేం వేస్ట్ కావు. ఉపయోగించుకోగలిగే వాళ్ళకి ఉపయోగపడతాయి. సాధారణంగా సినిమాలలో మనం చూస్తూ ఉంటాం. చాలా డబ్బున్నటువంటి ఒక తండ్రి వీలునామా వ్రాశాడు. ఆ వీలునామా ఎలా వ్రాశాడు అంటే ఫలానా వయస్సు వచ్చేటప్పటికి మా పిల్లవాడికి, వాడు ఈ మంచిపనులు చేసి ఉంటే ఈ ఆస్తంతా వాడికి వెళుతుంది. ఒకవేళ వాడు చెయ్యకపోతే ఆ మంచిపనులు చేస్తున్నటువంటి సంస్థకి వెళ్ళిపోతుంది, ఈ డబ్బు. ఇప్పుడు మన పరిస్థితీ అంతే. వయస్సు వచ్చింది. మీరు అర్థం చేసుకున్నారా, ఆ ఆస్తి మీకు దక్కుతుంది. లేదూ, మేం దానికి తగినట్టు మారం అంటారా ఇంకోళ్ళకి వెళ్ళిపోతుందది. అంచేత ఫలానా తండ్రి కొడుకులం కనక అది మీకు లభిస్తుంది అనేటటువంటి అపోహలో మాత్రం ఉండవద్దు.

## భారతీయులమనే సాహసవంతులకే గురువుల మార్గదర్శనం

చాలా కష్టపడాలి మీరు. ఆ కష్టపట్టానికి మీరు ఏదైనా ఓ రెండు, మూడు అడుగులు ముందుకు వస్తే, ఏవిధమైనటువంటి కష్టాలు మీరు పడాలి, ఏవిధమైనటువంటి కార్యక్రమాలు మీరు చేపట్టాలి అనేది చెప్పటానికి నేను కూడ మీకు సహకరిస్తా. మీరు రాలేదూ సహకరించగలిగేవాళ్ళ దగ్గరికి మేము వెళ్ళాల్సి వస్తుంది. అంచేత స్పష్టంగానే మాట్లాడుకుందాం. ఈ సంవత్సరం, క్రొత్త సంవత్సరం. అది నా అసలు ఉద్దేశ్యం.

అది ఏమిటంటే, మనం భారతదేశంలో పుట్టాం. భారతీయ సంస్కృతి గురించి చాలా గొప్పగా చెప్పుకుంటాం. మేం భారతీయులం అని వ్రాసుకుంటూ ఉంటాం, నేషనాలిటి ఇండియన్. కాని you be Indian. భారతీయులమని మనం చెప్పుకోకుండా మనల్ని గుర్తించగలిగేటటట్లు మన behaviour ఉన్నాదా? మనం ఈనాడు ప్రశ్న వేసుకోవాలి. ఆ ప్రశ్నకి జవాబు హిమాలయాల్లో సిద్ధంగా ఉంది. ఆ జవాబుకి తగినటువంటి సాహసం, దానికి కావలసినటువంటి సాధన చేయగలిగేటటువంటి వ్యక్తులు, వాళ్ళ వయస్సుతో సంబంధం లేదు, వాళ్ళ ఆరోగ్యంతో సంబంధం లేదు, వాళ్ళ Sex తో సంబంధం లేదు, మేం కష్టపడగలం, మీరు మాకు చెప్పండి అంటే చెప్పటానికి కూడ కావలసినంత మంది వ్యక్తులు రెడీగా ఉన్నారు. క్రిందటి సంవత్సరం వరకు ఒకలా ఉండేది. మీ వీక్‌నెస్‌కి అడ్జస్ట్ అయిపోయేవారు

వాళ్ళు. పొద్దున్నే 7 గంటలకే లేవాలి అంటే పన్నెండున్నరకే లేస్తే Next day లేవటం లేదు కదా, ఆ రోజే లేస్తున్నాడు పోనీ అని సర్దుకుపోయేవాళ్ళు. కాని ఇప్పుడలా కాదు. మీరు 8 గంటలకే లేచినా, సర్దుకునేటట్లు లేరు. ప్రొద్దున 4 గంటలకి లేస్తేనే సర్దుకుంటారు వాళ్ళు. వాళ్ళు చెప్పిన టైమ్‌కి మీరు చేయాలి తప్ప, మీకు వీలునప్పుడు మేం చేసు కుంటాం అంటే, వింటం లేదు. ఈవాళ్ళేంటి, మనం చేయాల్సింది ఏంటి, కొంచెం అర్థం చేసుకుందాం ఇవాళ.

## భారతీయులం అంటే ఏ లక్షణాలు కలిగి వుండాలి

ఇందాకే చెప్పానుగదా! We are Indians. మనం భారతీయులం. అంటే మనలో ఏ లక్షణాలు ఉంటే మనం భారతీయులం అవుతాం? పిలక పెట్టుకుంటేనా? బొట్టు పెట్టుకుంటేనా? లేకపోతే శివుడు, పార్వతి, దుర్గ అనేక మంది దేవీ దేవతలున్నారు (అందులో ఏ దేవుడు గొప్పో అదో పెద్ద యుద్ధం) వారిని పూజిస్తేన్నా? ఏ లక్షణాలు ఉండాలి అనుకుంటున్నారు మీరు? చెప్పగలరా మీలో ఎవరైనా? మనమందరం We are supposed to be Indian. అలా జీవిస్తున్నవాళ్ళు ఎవరైనా ఉన్నారా? మీరు లేనట్టే. కళ్ళు తెరిచుంటే తెలుస్తుంది. మూసి ఉంటే చీకటిగా ఉంటుంది. అంత దారుణంగా ఉంది మన పరిస్థితి. అందుకే నేను బాధపడేది, కొంచెం చికాకు పడుతున్నది కూడ. ఇన్ని సంవత్సరాల బట్టీ మనం భారతీయులుగా ఉండి, అనేక సంస్థల గురించి మాట్లాడుకుంటూ, అనేక విషయాల గురించి మాట్లాడుకుంటూ గూడా 'భారతీయత' అంటే ఏంటి? ఏంది మనలో ఉంటే మనం భారతీయులమని చెప్పుకోగలం. అదే మిస్సయిపోతూ ఉంటామని మనకి తెలియదు.

## కర్మ సిద్ధాంతం

రెండు లక్షణాలు ఉండాలి. రెండు కాదసలు ఒకటే లక్షణం అది. కాని రెండు పార్ట్‌గా మార్చుకుంటాం. ఒకటి కర్మసిద్ధాంతం. మనం, భారతీయుడు కర్మసిద్ధాంతాన్ని పూర్తిగా విశ్వసిస్తాడు. కాని పూర్తిగా మనం విశ్వసించటం లేదు. విశ్వసిస్తే దానికి అనుగుణ్యంగా మనం జీవించి ఉండేవాళ్ళం. ఇప్పుడు ఎలక్ట్రిక్ వైర్ ఉంది. దాని మీద ప్లాస్టిక్ కవర్ లేదు, ముట్టుకోకురా అంటే ఒకసారి పట్టుకుని చూస్తానని నాకు తెలిసున్నంత వరకు ఎవడూ అనలేదు. ఎందుకు? వాడికి పూర్తిగా విశ్వాసముంది, ఓపెన్ వైర్ ముట్టుకుంటే పైకి వెళిపోతామని. కాని కర్మసిద్ధాంతం మీద విశ్వాసం ఉంది అంటాం తప్ప, మన బిహేవియర్ మాత్రం దానికి అనుగుణ్యంగా లేదు. అది మనం చేసే మొదటి తప్పు.

## జ్యోతిష శాస్త్రం

రెండవది ఏంటంటే జ్యోతిషశాస్త్రం మీద నమ్మకం కలిగి ఉంటాం. సరే! గ్రహాలు భూమిని మాత్రమే కాదు, మనిషిని కూడ ప్రభావితం చేస్తాయి. అందుకే గ్రహాల మీద ఆధారపడి పేర్లు పెట్టుకుంటాం మనం. భారతీయ సంస్కృతిలో ఈనాటి లాగ ఇష్టమొచ్చినట్లు పేర్లు పెట్టుకోవటానికి వీల్లేదు. ఆఖరికి కృష్ణుడుకి కూడ పేరు పెట్టాల్సి వస్తే, రాముడు, లక్ష్మణుడు, భరతుడు శత్రుఘ్నులకు పేర్లు పెట్టాల్సి వస్తే వాళ్ళ జ్యోతిషశాస్త్ర ప్రకారం పెడుతున్నాను అని శాస్త్రీయంగా వశిష్టుడు తనను తాను సమర్థించుకోవల్సి వచ్చింది పేరు పెట్టేముందు. నేను 'రామా' అని పేరు పెట్టేస్తున్నాను అంటే కుదర్దు. ఇదిగో జ్యోతిషశాస్త్ర ప్రకారం ఇతని గ్రహస్థితి ఇలా ఉంది, ఇతను పెద్దవాడయ్యాక ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయి, ఇలాంటి పరిస్థితులలో జీవిస్తాడితను. కనక ఇతనికి ఈ పేరు పెడుతున్నాను. ఆ పేరుని పొందటానికి ఆ వ్యక్తి తగిన వ్యక్తిగా ఉండేవాడు. ఇప్పటిలాగ మాష్టారు! ఏం పేరు పెడితే బాగుంటుందండి, చాలా అందమైన పేరు పెట్టించెయ్యండి. పేరు ఎంత అందమైంది పెట్టినా, వ్యక్తిలో అందం లేకపోతే ఏం లాభం?

## హిమాలయాల నుంచి మీకు ఆహ్వానం

అంచేత ఇవి భారతీయ సంస్కృతికి రెండే రెండు ముఖ్య సూత్రాలు. ఎదుట వానికి హాని కలగజేస్తే, నేను ఖచ్చితంగా ఆపదల పాలవుతాను, నాకు బాధలు వస్తాయి అన్న సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి భారతీయుడు. కనక, వాడు చచ్చినా ఇంకొకడికి హాని చేయలేడు. నమ్ముతే ఇంపాజిబుల్ అది. నమ్మకపోతే నోటితో చెప్తూ ఉంటాం, చేత్తో ఎగరగొట్టేస్తాం మనం. అదీ ఇండియన్స్‌కి. అహింస అన్నది ఒక ధర్మంలాగ మనమేం పాటించక్కర్లే. చంపలేరు. ఇంకొకళ్ళను బాధపెట్టలేరు అసలు. ఎందుకు పెట్టలేం అంటే మన నరనరాలలోనే అది జీర్ణించుకుపోయింది కనక.



కాని ఇప్పుడు నోరు విప్పితేనే బాధ పెడతామాయె. నోరు విప్పటం ఎందుకు అంటే బాధపెట్టటానికి. ఈ రెండు విషయాలు, ఈ సంవత్సరం నుంచి జాగ్రత్తగా మీలో మీరు డెవలప్ చేసుకోగలుగుతే హిమాలయాల నుంచి మీకు ఆహ్వానం అందజేస్తున్నారు. ఈ రెండు విషయాలు మీరు నేర్చుకోవాలి. జ్యోతిషశాస్త్రాన్ని పూర్తిగా తెలుసుకోవాలి. ఏ జ్యోతిషశాస్త్రాన్ని? మాకు ఎప్పుడు ప్రమోషను వస్తుంది, మా అమ్మాయికి పెళ్ళెప్పుడవుతుంది ఈ జ్యోతిషశాస్త్రం గురించి కాదు. ఋషులకి ఇలాంటి జ్యోతిషశాస్త్రంపై అవగాహన లేదు. అవసరమూ లేదు. వాళ్ళు చెప్పదలుచుకున్నది ఏంటి అంటే గ్రహాలు భూమి మీద ఇలాంటి పరిస్థితులు కలగజేస్తాయి. ఇలాంటి పరిస్థితులు కలగజేసినప్పుడు మీరు ఏవిధంగా జీవిస్తే ఆనందంగా ఉంటారు? అనే నియమాన్ని తెలపటానికి వాళ్ళు జ్యోతిషశాస్త్రాన్ని develop చేశారు. ఆ జ్యోతిషశాస్త్రానికి ఇంకొక పేరు కుండలినీ విద్య. జ్యోతిషశాస్త్రం, కుండలినీ విద్య రెండూ వేరు వేరు కాదు. కానీ వేరు చేస్తున్నాం మనం. ఎలా? ఈ కాలపు డాక్టర్సులాగ. అసలు డాక్టరు, ఎందుకు డాక్టరవుతాడు? బాధలలో ఉన్నవాళ్ళకి ఉపశమనం కలగచేయటానికి డాక్టరవ్వాలి. ఇది వరకు డాక్టర్సు ఎలా ఉండేవారు. ఏ పార్టీ వాడయినా వైద్యం చేసేవాళ్ళు. లక్ష్మణుడు మూర్ఛపోయాడు. రామ రావణ యుద్ధం జరుగుతోంది. అప్పుడు లక్ష్మణుడికి సేవలు చేయించటానికి రావణాసురుడి డాక్టరు వచ్చాడు. అతను చెప్పాడు సంజీవినీ పర్వతం అక్కడుంటుంది. సంజీవినీ మూలిక అక్కడుంటుంది మీరు తీసుకొస్తే అతన్ని నేను బ్రతికించగలను అని. మరి ఇప్పుడు డాక్టర్లు? వాళ్ళు ప్రాణం పోయటం కాని, ప్రాణం తీయటం కాని దాంతో సంబంధం లేదు. మాకు డబ్బు ఇస్తే చూస్తాం. డబ్బు ఇవ్వకపోతే చూడం. అలాగ కుండలినీ విద్యకి, జ్యోతిషశాస్త్రానికి ఉన్న సంబంధాన్ని పోగొట్టుకున్నాం మనం.

## ఈ రెండు సంవత్సరాలలో విశ్వవ్యాప్తంగా కుండలినీ విద్య

ఆ సంబంధాన్ని మళ్ళీ మీరు తెలుసుకోవాలి అనుకుంటే ఇదే కరెక్ట్ టైమ్. మీ దగ్గరికి వస్తోందది. క్రొత్త ప్రొడక్ట్ ఏదైనా మార్కెట్లు చేస్తున్నప్పుడు మీ దగ్గరికి వస్తారు వాళ్ళు. మేం ఇలా మార్కెట్ చేయబోతున్నాం. మీరు తీసుకుంటారా, తీసుకోరా? తీసుకుంటే మీకు ఈవిధమైనటువంటి లాభాలు కలగజేస్తాయి. మీకు ఈవిధమైనటువంటి కన్సెషన్స్ ఇస్తాం మేం అని. ఇక్కడలా కాదు. రేపు మీరు వాళ్ళ వెంటపడినా వాళ్ళు మీకు ఈ కుండలినీ విద్య నేర్పరు. నిర్ణయించుకోవల్సింది మీరు. మీకు కావాలా, అక్కర్లేదా? కాని మీకు కుండలినీ విద్య కావాలీ అంటే ఇలా కూర్చుంటే రాదు. దానికి చాలా కష్టపడాల్సి వస్తుంది. దాని గురించి విశేషాలు తెలుసుకోవాలనుకున్నా, దాని గురించి ఏమైనా తెలుసుకోవాలనుకున్నా ఇక్కడ మన పరివార్ వాళ్ళు చాలామంది ఉన్నారు. మీరు వాళ్ళను అడగొచ్చు. నేను చెప్పదల్చుకున్నదాంట్లో ఇది మొదటిది. ఈ రెండు సంవత్సరాలలో ఈ నూతన కుండలినీ విద్య విశ్వవ్యాప్తంగా అందజేయబడుతుంది. Nearly రెండు సంవత్సరాల తర్వాత అదే ఒక యూనివర్సిటీగా రూపొంది, ఆ యూనివర్సిటీ వాళ్ళే కుండలినీ విద్య బోధించటానికి అర్హులు అనేటటువంటి confirmation కూడ వచ్చి, మేం జేరతాం అంటే మేం జేరతాం అని ఆ యూనివర్సిటీ దగ్గరికి మీరు వస్తే అడ్మిషన్ వస్తుందో. రాదో నేను చెప్పలేను. నాకేం తెలీదు తర్వాత ఏమవుతుందో. అదంతా మీ రియాక్షన్ బట్టి ఉంటుంది. నేనేం చెప్తాను? ప్రొడక్ట్ సేల్ అవుతే వెంటపడతాం. బ్లాక్‌లో అమ్మాల్సి ఉంటుంది. సేల్ కాలేదనుకోండి ప్రక్కన పడుంటాయి.

## 4 గంటల కాలాన్ని ఈ కుండలినీ విద్యకు కేటాయించండి

అది మీరు చాలా జాగ్రత్తగా గమనించుకుని, మీ జీవితాలలో కుండలినీ విద్య ప్రవేశించాలి అంటే 4 గంటల కాలాన్ని మీరు వేరుగా పెట్టుకోవటానికి రెడీ అవ్వాలి. అంత కంటే తక్కువలో ఇది మీకు లభించదు. అది అర్థం చేసుకోండి. స్నేహితుల ఇంటికి వెళ్తే, వాళ్ళింట్లో పెద్దవాళ్ళుంటారనుకోండి, "ఏవో రెండు మంచి మాటలు చెప్పు రామకృష్ణా" అంటారు. ఏం చెప్పేది రెండు మంచి మాటలు? మీకు తెలియని మంచి మాటలు ఏవైనా ఉంటేగా. మీకు చాతకానిదేమిటీ అంటే ఆ మంచి ఆచరించలేకపోవటం. ఎందుకు ఆచరించలేక పోతున్నారు అంటే మీలో కుండలినీ శక్తి లేదు. ఆచరించగలిగేటటువంటి ఆత్మస్థైర్యం లేదు. ఆ ఆత్మస్థైర్యం మీకు కావాలి అంటే మన ఋషులు అందజేసినటువంటి, ఈ మర్చిపోయినటువంటి కుండలినీ విద్యను మళ్ళీ మనం నేర్చుకుని మన పిల్లలకు నేర్పగలుగుతే ఏదైన ఒక మంచి వాతావరణాన్ని మనం నిర్మించగలుగుతాం. లేకపోతే మనం చేయలేం. కాని, మిమ్మల్ని ఏమైనా చేయమంటే మాకు ఈ ఇబ్బందులున్నాయి చూస్తారు, మాకు ఆ ఇబ్బందులున్నాయి అవన్నీ

సమకూరేక మేం వస్తాం అంటారు. నాకేం అభ్యంతరం లేదు. అన్నీ సమకూరి మీరు వచ్చేసరికి నేనూ ఉండకపోవచ్చు. మీకు చెప్పేవాళ్ళు దొరక్కపోవచ్చు. అంచేత రోజుకి 4 గంటలు నేను పక్కన పెట్టగలను అని ఎవరైనా నిర్ణయించుకోగలుగుతే, Irrespective of your positions, మీరు చదువుకుంటున్నారా, చదువుకోవటం లేదా, మీరు ఉద్యోగస్తులా, కారా, మీ ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి, ఇవంతా అనవసరం. రోజుకి 4 గంటలు మీరు పక్కన పెట్టగలుగుతే రండి. చూద్దాం, మీరు ఎందుకు నేర్చుకోలేరో ఆ విద్యని.

## మీరు మృత్యుంజయులు అవుతే వాయిదా వేసుకోండి

మీరు నేర్చుకోవటానికి కావల్సినటువంటి, ముఖ్యమైనటువంటి దాన్ని కర్మసిద్ధాంతం అని చెప్పాన్నేను. ఒక మంచిపనిని మీరు చేయదలచుకున్నప్పుడు, ఒకటి మంచిది అని మీరు నిర్ణయించుకున్నప్పుడు ఆ మంచి పనిని మీరు అప్పటికప్పుడే చేయటం మంచిది. యుధిష్టరుడు ఇంద్రప్రస్థంలో ఉన్నప్పుడు పంచపాండవులు ఒక గంట కట్టించారు. గంట ఎందుకు కట్టించారు అంటే ఎవరైనా ఎప్పుడైనా రాజుని కలుసుకోవటానికి వీలు ఉంటుంది అని. సరే ఓ అర్ధరాత్రి 12 గంటలకి ఎవరో వచ్చి గంట కొట్టాడు. ధర్మరాజు బయటకొచ్చాడు. గంట కొట్టినవాడు కూడ లోపలి కెళ్ళాడు. లోపలికి వచ్చిన తర్వాత ఏమి కావాలి అన్నాడు. నా కూతురికి పెళ్ళి చేయాలనుకుంటున్నాను. డబ్బులేదు నా దగ్గర. Chief minister fund లోంచో, Prime minister fund లోంచో కాస్త దానికి తగిన amount యివ్వండి అని. అంటే రేప్రొద్దున్న దర్బారుకిరా చూస్తాను అన్నాడు. భీముడు అక్కడే ఉన్నాడు. గంట గట్టిగా కొట్టమన్నాడు. ఊరంతా లేపేశాడు. ఏంటి పిచ్చిపని అందర్నీ లేపేస్తున్నావ్, ఊరంతా లేచిపోయింది, ఏంటి గందరగోళం అని ధర్మరాజు అంటే మీరు మృత్యుంజయులని ఇవాళే నేను అర్థం చేసుకున్నాను. రేప్రొద్దున్న వరకు మీరు బ్రతికి ఉంటారు అని మీకు తెలుస్తేనే కదా రేప్రొద్దున్న రమ్మన్నారు వాడ్ని అని అంటాడు భీముడు. అలాగ మీరు కూడ మృత్యుంజయులు అవుతే నాకేం అభ్యంతరం లేదు. మీకు వీలున్నప్పుడు నిర్ణయాలు తీసుకోండి. మీరూ ధర్మరాజులాంటి వాళ్ళు అయితే.

## వంకలు చెప్పకండి - ఇంకా ఏం ఇమ్మంటారు దేవుడ్ని?

ఒక మంచి నిర్ణయం మీరు తీసుకోదలుచుకున్నప్పుడు. మా ఫ్రెండ్ కూడ వస్తే వస్తామండి. నాకు చేయాలనే ఉంది కాని మా ఫ్రెండ్ రాలేదండి. ఇంతవరకు నాకు తెలీలేదండి అంటారు. కాని నా భోజనం ఇంకోకడు చేస్తాడండి, వాడు రాలేదు కనక నేను ఇవాళ భోజనం మానేస్తానండి అని అనటం ఎక్కడా విన్లే నేను. మంచి పనులకి మాత్రం ఈ రోగం వుంది. మేం వెళ్దామనుకుంటున్నామండి షిర్డీకి. ప్రక్కవాళ్ళు రాలేదు అంటారు. అది మీ ఇష్టం. నేనేం చెప్పదల్చుకున్నది ఏం లేదు. నా భావం ఏంటో మీకు అర్థమైపోయి ఉంటుంది. అంచేత మీరు మంచిగా మారాలి అనుకుంటే, రోజుకి 4 గంటలు మేం సాధన చేయగలం అనుకుంటే ఇప్పటి నుంచి మొదలెట్టండి. ఇవాల్టి నుంచి మొదలెట్టండి. అంతే తప్ప మా నాన్నగారిని అడుగుతాం. మా అమ్మగారిని అడుగుతాం. లేకపోతే మా పిల్లవాడు అసలు మమ్మల్ని ఏమీ చేయనివ్వడండి అనొద్దు. టి.వి. చూట్టానికి మాత్రం టైం వుంటుంది. పిల్లలు అల్లరి చేసినా, వాళ్ళు అల్లరి చేసినా, వీళ్ళు అల్లరి చేసినా, టి.వి. చూడగలరు. పాట వినగలరు. పక్కింటి వాళ్ళ గురించి తిట్లు తిట్టుకోగలం. పక్క యింటివాళ్ళు ఎంత బాగా చేసుకుంటున్నారో, మనం ఎందుకు చేసుకోలేకపోతున్నామో అసూయ పడగలం. ఇవంతా చేయటానికి టైమ్ ఉంటుంది తప్ప, దీనికుండదు. ఏమైనా అంటే మాకేమిచ్చాడండి దేముడు చేయటానికి? నీకు ప్రాణం యిచ్చాడు. అంత కంటే ఏం కావాలి మీకు? కాళ్ళూ, చేతులూ ఇచ్చాడు. అంత కంటే ఏం కావాలి? కళ్ళు లేనివాళ్ళున్నారు. కాళ్ళు లేనివాళ్ళున్నారు. తిండికి లేని వాళ్ళున్నారు ప్రపంచంలో. అవన్నీ మీకున్నాయి కదా! ఇంకా ఏం ఇమ్మంటారు దేవుడ్ని మీరు? ఆశకి అంతుండాలి కదా! ఉంటే బాగానే వుంటుంది. కాని మిగతావాళ్ళకుంది కదా, నాకు లేదు కదా అంటారా? అదే కారణమైతే మానేయ్యండి, దానికేముంది.

## 4 గంటల టైమ్ లేదని మిమ్మల్ని మీరు మోసగించుకోకండి

నేను చెప్పేది అర్థమైంది కదా! ఈ రెండు విషయాలు, రోజుకి 4 గంటలు టైం మీరు ఇవ్వటం నేర్చుకోండి. భారతీయ సంస్కృతిని, కుండలినీ విద్యను అర్థం చేసుకోవటానికి టైం ఇవ్వండి. దీని కోసం మళ్ళా ఎప్పుడో చేస్తాం అనుకోకుండా, ఇవాళ నుంచి ప్రయత్నాలు సాగిస్తే, ఈ రెండేళ్ళల్లో మనమందరం కలసి చాలా ముందుకు వెళ్ళగలం.



కాని ఒక చిన్న వార్నింగ్. ఈ నాలుగు గంటలు టైం మేం కుండలినీ జాగరణ కిస్తున్నాం అని చెప్పి మీ కుటుంబ బాధ్యతల్ని కాని, మీ వ్యక్తిగత బాధ్యతల్ని కాని మీరు విస్మరిస్తే అసలు ఇక్కడికి రాకండి. మీరీ పనులు చేయటం వల్ల ఈ పనులు సక్రమంగా నిర్వర్తించలేకపోయారు, మీరు ఆ కుండలినీ సాధన చేసుకుంటారుగా ఇంక మా వైపు ఎందుకు చూస్తారు అని ఎవరూ అనకూడదు. మీకు కావలసినంత టైం ఉంది. 4 గంటలు టైం లేదు అని ఏ భారతీయుడు చెప్పలేడు. ఎంత బిజీగా ఉన్నా గ్యారంటీగా 4 గంటలు టైం ఉంటుంది మనిషికి, Including prime minister of India. అంచేత 4 గంటలు టైము లేదు అనకండి. ఇష్టం లేదు అనండి, నేను చాలా ఆనందిస్తాను. మీరు చాలా నిజాయితీపరులు, ఉన్నది ఉన్నట్టు మాట్లాడుతారని. ఓ.కె. ఇష్టం లేదు అన్నవాళ్ళని ఎవడేం చేస్తాడు. ఇష్టం ఉంది కానీ, మేం చేయలేకపోతున్నాం అని మాత్రం మిమ్మల్ని మీరు మోసగించుకోకండి. నన్ను మోసగించకండి.

నాకు చాలా ఇష్టం ఉంది మాష్టారు, కాని ఏం చేయమంటారు? నాకు వీలుకలగటం లేదని అనొద్దండి. అబద్ధాలు చెప్పకండి. మీకు వీలు ఉంది. మీకు ఇష్టం లేదు. ఇష్టం లేదు అంటే గొడవేం ఉంది. ఎవడేం చేయగలడు ఇష్టం లేనివాడిని? ఇది నేను చెప్పదల్చుకున్న రెండు మాటలు.

## దేవతలు, ఋషులు మీ ఇంటికి కూడ వస్తారు - నేను గ్యారంటీ

ఈ రెండు మాటలలో మీకు చాలా నొక్కి నొక్కి చెప్పదల్చుకున్నది ఏంటి అంటే ఈ రెండేళ్ళల్లో మీరు ఊహించలేనటువంటి మార్పులు భారతదేశంలో జరుగుతాయి. ఏ దేవతల గురించి అయితే, ఏ ఋషుల గురించి అయితే మనం ఇప్పుడు కబుర్లు మాత్రమే చెప్పుకుంటున్నామో వాళ్ళు తిరిగి మనలో తిరుగుతారు. కాని వాళ్ళు మనలో తిరుగుతారు తప్ప మీ దగ్గరికి మాత్రం రారు. తగిన వాతావరణం మీరు ఇవ్వకపోతే, ఒక మినిష్టర్ కాని ఎవడూ కాని ఎవడింటికి వస్తాడు? ఓట్లు పోగుజేయగలిగేవాడు ఎవడైనా ఉన్నాడు అంటే ఎలక్షన్ టైమ్‌లో గ్యారంటీగా వాడింటికి వెళ్తాడు, ఎంత పెద్ద మినిష్టర్ అయినా. ఎందుకెళ్తాడు వాడింటికి అంటే వాడి ఇంటికి వెళ్ళటం వలన వాడికో 10 ఓట్లు, ఓ 30 ఓట్లు వస్తాయి అని. అలాగే ఈ భూమిమీద తిరిగేటటువంటి ఋషులు, ఈ భూమిమీద తిరగబోయేటటువంటి దేవతలు మీతో మాట్లాడాలి అంటే మీరు ఈ స్థాయికి ఎదగాల్సిందే తప్ప, వాళ్ళని మీ స్థాయికి దింపలేరు. వాళ్ళు దిగరు. అంచేత ఇలాంటి అవకాశం ఉంది అని మాకు తెలియలేదు. తెలిసుంటేనా అని అంటారేమో మీరు. ముందే చెప్పేస్తున్నాను. రికార్డ్ చేసి ఉంటే బావుండేది, టేప్‌లో కూడ ఉండేదిది. చేస్తున్నారు కదా! నేను చెప్పాను 1998 జనవరి 4వ తారీఖున. కరెక్ట్‌గా 11 గంటల 26 నిముషాలకి ఈ విషయం చెప్పాన్నేను మీకు. చెప్పలేదు అంటే వినను నేను. ఆ రికార్డెడ్ ఎవిడెన్స్ ఉంచుకుంటున్నాను నేను. నాకు తెలియలేదు మాష్టారు. లేకపోతేనా, అసలు ఆ ఋషులందరికి కలిపి నేనే ఒక గది కట్టించేసి ఉండేవాడిని అని చెప్పొద్దు. గది కట్టించి ఏం చేస్తాం? సమాధి చేస్తాం వాళ్ళని. ఏం జేస్తారు గది కట్టించి వాళ్ళకి?

వాళ్ళ కార్యక్రమానికి తగినటువంటి వనరులు మీరు కలిగించగలరా?

వాళ్ళ కార్యక్రమానికి తగినటువంటి అహంకార రాహిత్యం మీరు సంపాదించుకొనగలరా?

వాళ్ళ కార్యక్రమానికి తగినటువంటి నిస్వార్థత మీరు డెవలప్ చేసుకొనగలరా?

ఈ ప్రశ్నలకి మీరు అవును అని సమాధానం చెప్పగలుగుతే మీ ఇంటికి కూడ వాళ్ళు గ్యారంటీగా వస్తారు అని నేను గ్యారంటీ ఇస్తాను. ఇది కూడా రికార్డెడే. కాని మీ ఇంటికి వాళ్ళు రావాలి అంటే ఇది చూసుకోండి, నిస్వార్థత ఉండాలి. బిజినెస్ పెట్టకండి వాళ్ళతో. నాకు మీరు ఇది చేస్తే, నేను మీకు అది చేస్తా. అది బిజినెస్.. వెంకటేశ్వరస్వామితో చేసుకోండి ఆ బిజినెస్‌లు. నాకేం అభ్యంతరం లేదు కాని ఋషులు వెంకటేశ్వరస్వామి మాత్రం కాదు.

## హనుమంతుడి జీవితం ఎప్పుడు మారిందో గుర్తించండి

భగవంతుడ్ని ఎలా చూట్టం అలవాటయిపోయింది అంటే ఆయన మీకు పెద్ద నౌకరు. తప్పు. మీరు భగవంతుడికి నౌకరవ్వండి. భగవంతుడి కార్యక్రమాలకి మీరు దోహదం చేయండి. మీ కోసం ఆయనేం చేయడు. ఆయన కోసం మీరు చేయాలి. ఆ మార్పు తెచ్చుకోండి. పాండవులు ఏం సుఖపడ్డారు? యుగం మారిపోయింది. ఇప్పటికీ చెప్పు

కుంటున్నాం. హనుమంతుడు ఏం సుఖపడ్డాడు. హనుమంతుడు గురించి మీకందరికి తెలుసు కదా! చాలా మనోజ్ఞుడు, మారుత తుల్యవేగం, జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం అని దణ్ణం పెట్టుకుని ప్రదక్షిణాలు నాలుగైదు చేసి పడేస్తుంటాం ఒక కోతికి. ఎటువంటివాడు? పుట్టిన దగ్గర్నుంచి అమిత శక్తివంతుడు. సూర్యుడ్ని మింగేశాడు. దేవతలు వచ్చి వరం ఇచ్చారు, నా తరపున ఈ వరం తీసుకో, నా తరపున ఈ వరం తీసుకో అని. అలాంటివాడు ఎక్కడ జీవించాడు? ఋష్యమూక పర్వతం మీద జీవించాడు. భయం, ఋష్యమూక పర్వతం దాటి రావటానికి. వాలి ఏం చేస్తాడో అని. అదీ హనుమంతుడి జీవితం. కాని ఆ జీవితం మారింది. ఎప్పుడు మారింది ఆ జీవితం, రాముడ్ని చూసాక. అంత శక్తివంతమైనటువంటి వ్యక్తి జీవితం కూడ రాముణ్ణి చూసాక రామ కార్యానికి నేను, నేను సర్వస్వం ఇస్తాను అని. అంతే తప్ప మా యింటిని కాస్త మీరు చూడండి అని అనలే. మీ కోసం అడవికి వెళ్ళమంటే వెళ్ళిపోతా. సముద్రాన్ని దాటేయమంటే దాటేస్తా. పర్వతాన్ని పెకిలించి తెచ్చేయమంటే తెచ్చేస్తా.

## ఒక ఉడుతలాగ సంపూర్తిగా మీ సామర్థ్యాన్ని వినియోగించండి

ఓ ఉడత కూడ ఉందక్కడే. వీళ్ళందరూ రాముడి పనిచేస్తూ ఉంటే నేను కూడ చేస్తానంది. అంత ఉడత ఏం చేయగలదు? సముద్రానికి వెళ్ళేది. ఒక మునుగు మునిగేది. ఆ ఇసుక మీద పొర్లేది. పొర్లి, వీళ్ళు రాళ్ళు పేరుస్తున్నారు కదా! ఆ రాళ్ళ మీద ఆ తోకతో జాడించేది. ఓ నాలుగో, అయిదో ఇసుక రేణువులు పడేవి.

హనుమంతుడ్ని మనం గుర్తు చేసుకుంటాం. ఉడతని మనం గుర్తు చేసుకుంటాం. ఎందుకు ఈ రెండు ఉదాహరణలు చెప్పానంటే మీరు ఎంత చేయగలరో అంతా మనస్ఫూర్తిగా చేస్తున్నారా లేదా అని. హనుమంతుడిలాగ మీరు చేసేయ్యాలని అనుకోవటం లేదు వాళ్ళు. మీ శక్తి సామర్థ్యాలు ఋషులకి తెలియనివి కాదు. అంచేత మిమ్మల్ని ఏదో ఊడబొడిచేయమని, ఒక్కసారిగా మీరంతా ప్రపంచాన్ని మార్చేస్తారని వాళ్ళేం అనుకోవటంలేదు. కాని మీకు ఉన్న శక్తిసామర్థ్యాలను సంపూర్తిగా వినియోగిస్తున్నారా, లేదా అనే దానికి ఆనెస్ట్‌గా జవాబు ఇచ్చుకోగలుగుతే మీకు ఉన్న శక్తిసామర్థ్యాలు చాలు. ఎక్స్‌ట్రా అక్కర్లే. ఒక ఉడతలాగ సంపూర్తిగా మీరు మీ Capability ని, మీ సామర్థ్యాన్ని, మీ వనరుల్ని, మీకున్న వాటిని ఈ కార్యక్రమాలకి వినియోగించగలుగుతే.

ఇదే ఆహ్వానం రండి! కలిసి ముందుకు వెళదాం.

## ఈ రెండు సంవత్సరాలు మత్తు నుంచి బయటపడండి

అంతకంటే నేను చెప్పదగినది ఏమీ లేదు. కాని ఇంకొక్కసారి తిరిగి చెప్పేది ఏంటంటే ఈ రెండు సంవత్సరాల కాలము మళ్ళా 24 కోట్ల సంవత్సరాల తర్వాత మాత్రమే వస్తుంది. అయితే ఏంటిట అంటే ఏంచేయలేం. పరీక్షలకు మార్చి - సెప్టెంబరు ఉండనే ఉంటాయి. ఇప్పుడు కాలాన్ని వినియోగించుకోలేకపోతే మళ్ళీ 24 కోట్ల సంవత్సరాల తర్వాత ఇలాంటి కాలమే వస్తుంది. అప్పుడు వినియోగించుకోండి. నాకేం అభ్యంతరం లేదు. కాని కొంతమంది తెలియక రాలేనివాళ్ళున్నారు. వాళ్ళకి ఇది తెలియ చెప్పటానికి, ఇన్నాళ్ళు నాతో కలిసి ఉండి మాష్టారు చేస్తున్న పని ఇది అని ఇంకా అర్థం కానివాళ్ళు నూటికి 200 మంది ఉన్నారు. వాళ్ళకేం అర్థం కావటంలే నేను ఎన్నిసార్లు చెప్పినా. ఇదయ్యా మనం చేయాల్సిన పని అంటే మళ్ళా ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం అంటమే తప్ప అసలు ఈ పని ఏంటో, ఆ పని యొక్క ఔన్నత్యం ఏంటో, ఆ లక్ష్యం ఏంటో ఏమీ అర్థం కావటంలే. వాళ్ళ కోసం నేను ఖచ్చితంగా మళ్ళీ మళ్ళీ చెప్పేదేంటంటే ఈ రెండు సంవత్సరాలు మత్తు నుంచి బయటపడండి. స్వార్థం నుంచి బయటపడండి.

## అంత చాతకానివాళ్ళు నాకు అక్కరలేదు

మీ కుటుంబ బాధ్యతలు కాని, వ్యక్తిగత బాధ్యతలు కాని విస్మరించి నా దగ్గరికి రావద్దు. మీవాళ్ళు మాష్టారూ, మీ పని చేయటానికి మా యింటి వాళ్ళు వచ్చారు కనక మాకు ఈ పని జరగలేదు, మాకు ఈ సుఖం అందలేదుఅంటే మీరు రావల్సిన పని లేదు. అంత చాతకాని వాళ్ళు నాకక్కర్లే. వ్యక్తిగతమైన బాధ్యతల్ని పూర్తిగా నిర్వర్తించుకుంటూ, కుటుంబ బాధ్యతల్ని పూర్తిగా నిర్వర్తించుకుంటూ కూడా మేము ఈ పనులు చేయగలము, మాకు చెప్పండి మాష్టారూ అన్నవాళ్ళు ముందుకు రండి.



# స్మర్తుగామి సిద్ధక్షేత్రము - శ్రీ హంస రామ ఆశ్రమము

## (సజల శ్రద్ధ - ప్రఖర ప్రజ్ఞల సమన్వయము)

(31-12-97న కాకివాయిలోని స్మర్తుగామి సిద్ధక్షేత్రము - శ్రీ హంస రామ ఆశ్రమములో అఖండ గాయత్రీ - షోడశీ మంత్రజపము ప్రారంభించిన సందర్భములో)

ఓం. . . . . . . . . . . . . . ఓం . . . . . . . . . ఓం . . . . . . . . . . .

*(గురుధ్యానము, గాయత్రీ మాత ఆవాహన, 3 సార్లు గాయత్రీ మంత్రము)*

## వేరు వేరు ఉద్దేశ్యాలతో స్మర్తుగామి సిద్ధక్షేత్రము శ్రీ హంస రామ ఆశ్రమము

ఆధ్యాత్మిక జగత్తులో ఒక నూతన అధ్యాయం. ఇక్కడ ప్రారంభిద్దామని కోరిక. దానికి రెండు రకాలైనటువంటి పరిస్థితులు ఇక్కడ ఏర్పాటు చేసుకుంటున్నాం మనం. ఒక పరిస్థితికి అంటే ఒక సిస్టమ్‌కి స్మర్తుగామి సిద్ధక్షేత్రము అని పేరు. ఇంకొక వ్యవస్థకి, ఇంకొక విధానాన్ని అవలంభించేటటువంటి దానికి శ్రీ హంస రామ ఆశ్రమము అని పేరు. ఈ రెండూ రెండు వేరు వేరు సంస్థలు. రెండు వేరు వేరు ఉద్దేశ్యాలతో నిర్మించడమైనది. ఆ రెండు వేరు వేరు ఉద్దేశ్యాలను మనం అర్థం జేసుకుని సిద్ధక్షేత్రంలో ఉన్నప్పుడు ఒకలాగ, శ్రీ హంస రామ ఆశ్రమంలో ఉన్నప్పుడు ఒకలాగ ప్రవర్తించాల్సి ఉంటుంది. కాలేజీ ఎడ్యుకేషన్‌లాగే. ఫిజిక్స్ క్లాస్‌లో ఒక లాగ ప్రవర్తిస్తాం. మళ్ళా ఫైల్స్ అవన్నీ తీసుకుని బోటనీ క్లాస్‌కి వెళ్తారు.అక్కడ ఇంకో సబ్జెక్ట్ నేర్చుకుంటారు. అక్కడ రూల్స్ వేరు, ఇక్కడ రూల్స్ వేరు. దీన్ని ముఖ్యంగా ఆశ్రమంలో ఉన్నవాళ్ళు చాలా స్పష్టంగా అర్థం జేసుకోవాలి. చాలా చాలా స్పష్టంగా అర్థం జేసుకుంటే తప్ప అసలు ఈ ఆశ్రమం పెట్టాల్సిన అవసరం ఎందుకో మనకి అర్థం కాదు.

## ఏపని అయినా అందరికంటే బాగా చేస్తే మీరు ఆధ్యాత్మికవేత్తలు

ఇది మిగతా ఆశ్రమాల్లాంటిది కాదు. దీని ఉద్దేశ్యం ఏమని చెప్పుకుంటున్నాం మనం? సకల సమర్థ సద్గురు వాణి. It is the voice, గురువుల యొక్క వాణి. గురువుల యొక్క వాణి అంటే మన ప్రయత్నం ఏమిటీ అంటే విభిన్న మతాలలో, విభిన్న జాతులలో, విభిన్న దేశకాల పరిస్థితులలో అనేక మంది మహనీయులు ఉద్భవించారు. భారతదేశంలోనే కాదు, భారతదేశంలో కాకుండా గూడా చాలా మంది ఉద్భవించారు. మనకు తెలియని మహానుభావులు ఎంత మంది ఉన్నారో మనకి తెలీదు. కానీ వీళ్ళు అందరూ కూడా జీవించటం ఎలా అన్నదే నేర్పారు. అది మనం మర్చిపోతాం. గురువులు ఒక మతాన్ని ఇవ్వలేదు మనకి. ఒక విధంగా మీరు జీవిస్తేనే మీరు కరెక్ట్ అని గూడా చెప్పలేదు. వాళ్ళు చెప్పింది ఏంటీ అంటే ప్రాణం ఉన్నటువంటి వ్యక్తులు మాగ్జిమమ్ ఎఫిషియన్సీ, యోగః కర్మ సుకౌశలం. Expertise in actions is Yoga. మీరు చేసేటటువంటి ఏ పని అయినా సరే ఎంత బాగా చెయ్‌గలరో అది చెయగలుగుతే మీరు ఆధ్యాత్మికవేత్తలు. మీరు ఎన్ని కోట్ల నామజపం చేసారూ, అది ఆధ్యాత్మికవేత్తకి స్పిరిట్యువలిస్ట్‌కి కొలబద్దకాదు. ఇది మనం వాళ్ళ దగ్గర్నుంచి నేర్చుకోవలసింది. సకల సమర్థ సద్గురువులందరూ చెప్పేదేంటీ అంటే మీరు ఏ పని చేస్తోన్నా సరే ఆ పని The Best అయ్యుండాలి, superlative degreeలో. ఇంక దానికంటే మించి ఇంకోకడు చేయ్‌లేడు. నతోసమభ్యః నీకు సమానమైనటువంటి వాడు లేడు. నీ కంటే అధికుడు ఎక్కడ్నుంచి వస్తాడు అని విశ్వరూప దర్శనంలో చెప్తాడు. అంటే మనము ఆధ్యాత్మికవేత్తగా, స్పిరిట్యువలిస్ట్‌గా మనం జీవించదల్చుకుంటే "ది బెస్ట్", మీరు ఏ పని చేస్తోంటే ఆ పనిలో అవుతే, అది ఆధ్యాత్మికత అంటే. స్టూడెంట్స్, బెస్ట్‌స్టూడెంట్, ఫాదరా బెస్ట్ ఫాదర్, టీచరా బెస్ట్ టీచర్, స్టూడెంటా బెస్ట్ స్టూడెంట్. ప్రతీది, వంట చేస్తాడా బెస్ట్. అందరి కంటే బాగా వంట చేయగలగాలి.

## స్మర్తుగామి సిద్ధక్షేత్రము

దీన్ని మనసులో ఉంచుకుని ఈ రెండు యూనిట్స్ స్మర్తుగామి సిద్ధక్షేత్రం ముందు అర్థం చేసుకుందాం మనం. ఎక్కడవుతే మనం కూర్చుని ఉన్నామో దాన్ని. ఆధ్యాత్మికత, స్పిరిట్యువలిజమ్ మాటల ద్వారా అందజేయలేము

అన్నది ముందు మనకి పూర్తిగా వంటబట్టాలి. మాటల ద్వారా అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం మనం అది వేరే విషయం. కానీ Fact ఏంటి అంటే తథ్యము ఏంటీ అంటే భగవంతుడు గురించి మీరు ఏమి చెప్పినా అది తప్పు అవుతుంది. ఎందుకు అంటే వెలుతురు అన్నప్పుడు చీకటి లేదు అన్నట్టే లెక్క. చీకటి అన్నారనుకోండి వెలుతురు లేనట్టు లెక్క. కానీ భగవంతుడులో రెండూ ఉన్నాయి. అంచేత కామః కామకృథ్ కోరికల్ని చంపేవాడూ వాడే, కోరికల్ని పుట్టించేవాడూ వాడే. క్రోధః క్రోధకృథ్. విష్ణుసహస్రనామంలో వస్తుంది. కోపం తెప్పించే వాడూ వాడే, కోపాన్ని నాశనం చేసేవాడూ వాడే. ఎందుకు ఈ ద్వంద్వాల గురించి మనం మాట్లాడుకుంటాం అంటే భగవంతుడు గురించి మాట్లాడు కుంటోన్నప్పుడు చాలా మందికి ఒక పాయింట్ గుర్తొస్తూ ఉంటుంది. మత్సమ పాతకీ నాస్తి పాపఘ్నో తు సమానహి. నా అంత పాతకుడు లేడు ఎవరూను. పాపాలు చేసినవాడు లేడు. నీ అంత పాపాలను పోగొట్టగలిగేవాడు లేడు. కాని మీరు మర్చిపోతున్నారు. క్రోధః క్రోధకృథ్ అన్నట్టు అదే ఈక్వేషన్ ఇక్కడ వేశారనుకోండి, ఏమవుతుంది? మీరు మళ్ళీ అర్థం చేసుకోండి ఆ చెప్పింది. కొంతమంది కొంచెం ఇందాక నేను చెప్పినప్పుడు మనసు ఇక్కడలేదు చాలా మందికి. క్రోదః క్రోధకృథ్ విష్ణు సహస్రనామంలో చెప్తాం. కోపం తెప్పించేదీ నీవె. కోపాన్ని నాశనం చేసేవాడివి నీవె. అలాంటప్పుడు నా అంత పాతకుడు ఎవరూ లేరు, నేను చేసినంత పాపాలు ఎవరూ చెయ్‌లేదు. నీ అంత పాపాలను తొలగించి వేసి ఉచ్ఛలోకాలకి, లేపోతే ఉచ్ఛస్థాయికి తీసుకువెళ్ళగలిగే వాడు లేడు అంటే అర్థం ఏంటి? ఎవరు గురించి చెప్పుకుంటున్నాం? మన ఇద్దరు ఒకటే అని చెప్తున్నాం ఆయనకి. నీకూ, నాకూ ఏం తేడా లేదయ్యా, క్రోధః క్రోధకృథ్ అన్నప్పుడు పాతకః పాప కాంతః రెండూ ఒకటే. అది ఈ క్షేత్రంలో మీరు అర్థం చేసుకోవలసింది. అంచేత సాధారణంగా మనం భక్తుల చరిత్ర కనక తిరగవేస్తే రెండు Extremeties కనిపిస్తాయ్ వాళ్ళ జీవితాల్లో. ఒకప్పుడు చాలా తప్పులు చేసి ఉంటారు వాళ్ళు. వాళ్ళే తరువాత చాలా మహానుభావులు అయిపోతారు వాళ్ళు. అంచేత ముందు తప్పులన్నీ చేసాక గొప్పవాళ్ళం అవుతాంలే మాష్టారూ అనకండి. అక్కర్లే. దటీజ్, ద రివర్స్ ఈజ్ నాట్ ట్రూ. తప్పులు చేసినా మీరు గొప్పవాళ్ళు అవ్వచ్చు అని చెప్తున్నాను గానీ, తప్పులు చేసి గొప్పవాళ్ళు అవ్వండి అని చెప్పటంలే, పాయింట్ అది కాదక్కడ.

## అన్నిచోట్లా ఉండే ఆ చేతనత్వాన్ని ఇక్కడ సులభంగా పట్టుకోగలం



అంచేత ఆ భగవంతుడిని పాజిటివ్, నెగిటివ్ కలసిన ఒకే ఒక అకాన్షస్‌నెస్ అనండి, చేతనత్వం అనండి దట్, తత్ అనాలి. అంతకంటే ఇంకేం పేరు చెప్పలేం గనక దానికి. దాన్ని పొందటానికి మనమేం చెయ్యాలి? మనం ఏవిధంగా మన జీవితాలను మలచుకోవాలి? మరి అంత గొప్ప వ్యక్తిత్వం మనకు ఎక్కడ లభిస్తుంది? ఎక్కడ ఉంది ఆ గొప్ప వ్యక్తిత్వం అంటే సర్వత్రా ఉన్నది. ప్రతీ చోటా ఉన్నదది. ఇక్కడ కూడా ఉంది, అమెరికాలోనూ ఉంది, రష్యాలోను ఉంది, పాతాళలోకంలోనూ ఉంది, బ్రహ్మలోకంలోనూ ఉంది. అన్ని చోట్లా అది వ్యాపించి ఉంది కనక స్మర్తుగామి అనే పేరసలు టెక్నికల్‌గా తప్పది. స్మర్తుగామి అంటే స్మరిస్తే వచ్చేసేది అని. అంటే మనం స్మరిస్తే వచ్చేసేది అతనికి ఆపాదిస్తాం. అతనేం రాడు. అతను అన్నిచోట్లా ఒకేలాగ ఉన్నాడు. విజయవాడలోనూ ఉన్నాడు, గుంటూరులోనూ ఉన్నాడు, మీ మీ ఇళ్ళల్లోనూ ఉన్నాడు. అన్నిచోట్లా ఉన్నాడు వాడు. కానీ ఒక పర్టిక్యులర్ ప్లేస్‌లో ఆ అనుభూతి పొందటం సులభం అవుతుంది మనకి. డైనింగ్ టేబుల్ మీద కూర్చుని చదువుకోవచ్చు. కిచన్‌రూమ్ లోనూ కూర్చుని చదువుకోవచ్చు, స్టడీరూమ్‌లోనూ కూర్చుని చదువుకోవచ్చు. చదువుకోటానికి ఏం అభ్యంతరంలే.



కానీ కిచన్‌లో కూర్చుని చదువుకుంటే కొంచెం ఇబ్బంది. మనసు చదువు మీద లగ్నం కాదు. అలాగ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ మహాశక్తిని ఏదవుతే మనలోనూ ఉందో, చుట్టూరా ఉందో, అన్నిచోట్లా ఉందో దానిని స్మరించగానే మనము గుర్తించగలిగే స్థాయికి మనం ఎదగాలి అనే భావనతో ఈ సిద్ధ పీఠాన్ని స్థాపించాల్సి వచ్చింది.

## మౌనం లేకుండా పట్టుకోలేము

ఇది సిద్ధపీఠము అని ఎందుకు అనగలుగుతున్నాము అంటే సిద్ధపీఠమే గనక, ఆయనెప్పుడూ సిద్ధిగా, రడీగా ఉన్నాడు. మనము పిలవటం లేదు కనక ఆయన రావటం లేదు కానీ, కరెంట్ ఉంది. అంతా ఉంది మీరు స్విచ్ ఆన్ చేయరు. కరెంట్ పాపం ఏం చేస్తుంది. మీరు స్తోత్రాల మీద స్తోత్రాలు చదువుతారా! వాళ్ళింట్లో వెలుగుతాన్నవట, వీళ్ళింట్లో వెలుగుతున్నావట. వాళ్ళింట్లో గాలి వేస్తున్నావట, వీళ్ళింట్లో చల్లటి నీళ్ళు ఇస్తున్నావట, వాళ్ళింట్లో ఏమో వేడినీళ్ళు చేస్తన్నావట అని మీరు సహస్రనామ స్తోత్రాలు ఎలక్ట్రిసిటీ మీద చదువుతున్నారు, ఏం లాభం? మీరు ఏ స్తోత్రాలూ చదవక్కర్లే. స్విచ్ నొక్కుకుంటే చాలు అన్నీ వెలుగుతాయ్. ఆ స్విచ్ ఎలా నొక్కుకోవాలి ఆ నొక్కు కోటానికి కావల్సినటువంటి బాక్‌గ్రౌండ్, పృష్టభూమి ఏంటి అంటే మౌనం మౌనము లేకుండా అది రాదది. క్లాసులో మీరు మాట్లాడుకుంటో కూర్చుంటో ఉంటే లెక్చరర్ పాఠం చప్పుకుంటోనే పోతాడు పాపం వాడు. కాని వాడేం చెప్పాడో మీకు తెలీదు.

## మీరు మౌనంగా ఉండి ఆ శక్తికి లోబడితే చాలు

అలాగ ఆ నిరంతరము వాతావరణంలో ఆ దివ్యశక్తి ప్రభావాలు వస్తూనే ఉన్నాయ్. అన్ని చోట్ల వస్తూనే ఉన్నాయ్. దాన్ని ఇక్కడ మనం చాలా స్పష్టంగా పట్టుకోగలుగుతాం. ఎందుకంటే ఇక్కడ బయటకి ముగ్గురు మహాత్ములు, మహానుభావుల యొక్క కలయికే కనిపిస్తోంది తప్ప ఆ ముగ్గురూ కూడా సర్వదేవతా స్వరూపులు అని వాళ్ళ జీవిత చరిత్రలు చెప్తున్నాయ్ మనకి. అందులోనూ షిర్డీసాయి గురించి నేను చెప్పాల్సిన పని లేదు. మీకందరికీ గూడా చాలా స్పష్టమైన అవగాహనే ఉండి ఉంటుంది. వెంకయ్యస్వామికి, షిర్డీసాయి బాబాయే దీక్ష ఇచ్చాడు. షిర్డీసాయిబాబాని తల్చుకున్న చాలా కండిషన్స్‌లో, స్మర్తుగామి తల్చుకుంటే ప్రత్యక్షమయ్యే పవర్స్ కనక ఎప్పుడెప్పుడు షిర్డీసాయిని తల్చుకున్నారో అప్పుడప్పుడు ఆ వెంకయ్యస్వామి అనేటటువంటి శక్తి వచ్చి రక్షించటం అనేది అనేకసార్లు అనేక మంది జీవితాలలో అనుభూతి వచ్చింది.

నేను షిరిడీకి వెళ్ళాలి అనుకుంటే గొలగమూడికి వెళ్ళాల్సి వస్తుంది. ఎప్పుడు షిర్డీ సాయిబాబాని నేను తల్చుకున్నా ఈ వెంకయ్యస్వామి గారు అడ్డుతగుల్తో ఉంటారు నాకు. ఆయనకు భయమేమో నేను అటు వెళ్ళిపోతానని. అంటే ఇది ఎందుకు చెప్తున్నాను. నేను వాళ్ళ అభేదం గురించి చెప్తున్నాను నేను. మళ్ళా వాళ్ళను వేరు చేసేసుకోకండి మీరు మనస్సుల్లో మళ్ళా. మనకి అలవాటయిపోయింది అలాగ వేరువేరుగా చూట్టం. అన్నిటికి మించి ఉకల్ట్. ఈ స్మర్తుగామి. భగవంతుడి గురించి మీరు విశేష సాధనలు ఏమీ చేయ్యక్కర్లేదు. మీరు కేవలము మౌనముగా ఉండి ఆ శక్తికి మీరు లోబడితే చాలు. you allow it to happen వేరే ఏం చెయ్యక్కర్లే. ఆ వాతావరణంలో ఉన్నటువంటి ఆ దివ్యత్వాన్ని మీమీద వర్క్ చెయ్యనివ్వండి. పని చేయ్‌నివ్వండి దాన్ని. లెట్ ఇట్ వర్క్ అనేది మొట్టమొదట చెప్పింది.

## అద్భుతమైన శక్తికి ఇది కేంద్రంగా మలచబడింది

బాక్‌గ్రౌండ్‌లోకి కనక వెళ్తే సారకాయస్వామి పేరు కనిపిస్తుంది మనకి. బ్లావెట్‌స్కీ వాళ్ళు కూడా ఈయన్ని దర్శనం జేసుకున్నారు. దర్శనం చేసుకున్నప్పుడు ఆయన అన్నాట్ట. అబ్బో తెల్లకాకులు కూడా వస్తున్నాయే అని. బ్లావెట్‌స్కీని, వాళ్ళని చూసి ఆధ్యాత్మిక జగత్తులో. అలాంటి అమాయకులైనటువంటి, అద్భుతమైనటువంటి ఇన్నోసెన్స్ చిన్నపిల్లల లాంటి స్వచ్ఛత వాళ్ళ జీవితంలో మనకి కనిపిస్తుంది. అలాంటి స్మర్తుగామి సిద్ధక్షేత్రము ఇది. ఇంత బాక్‌గ్రౌండ్ నేను ఎందుకు చెప్పానూ అంటే నన్ను, నాతోపాటు పనిచేసే వాళ్ళని మీరు వదిలేస్తారు అని. మీకు ఏదైనా బాధలు ఉన్నా, ఏవిధమైనటువంటి ఇబ్బందులున్నా ఇక్కడ అడగండి. ఇంతకంటే గొప్పగా ప్రపంచంలో ఏశక్తి మీ సమస్యలను నివారించలేదు. ఇక్కడ మీకు నివారణ లభించకపోతే ప్రపంచంలో ఎక్కడా నివారణ

లభించదు. వేస్ట్ అది. ఇక్కడేదో షిర్డీసాయి ఆలయం ఉంది, వెంకయ్యస్వామి ఆలయం ఉంది అనుకుంటే అంతవరకే ఉంటుంది అది. సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ సిద్ధ, అద్భుతమైన శక్తికి ఇది కేంద్రంగా మలచుకోబడుతున్నది. మలచబడినది. ఎలా మలచబడిందో అది మెల్లిగా మీరు సాధనలో నిష్ణాతులు అవుతోన్న కొద్దీ మీకు అర్థం అవుతూ ఉంటుంది అది. కానీ ఇంత అద్భుతమైనటువంటి క్షేత్రము మీకు దొరకదు. కానీ తిరుపతి గూడా ఓ 50 సంవత్సరాల కిందట మీరు వెళ్ళుంటే ఇప్పుడున్నంత గందరగోళం లేదక్కడ ఇప్పుడు గందరగోళంమైంది. ఇక్కడ 50 సంవత్సరాలు పట్టదు. రెండు సంవత్సరాలే పడుతుంది. కాని First come, First లాగ మొదట ఎవరయితే ఎటాచ్ అయిపోతారో ఇలాంటి సిద్ధక్షేత్రాలలో వాళ్ళ అదృష్టమే వేరు.

## ఏ కోరికైనా మీరు కోరుకోవచ్చు

అంచేత మీకున్న బాధలు కానీ, చుట్టుపక్కల ఉన్న వాళ్ళల్లో ఉన్నటువంటి బాధలు కానీ ఏదైనా ఉంటే మీరు ఇక్కడికి రాగలుగుతే రండి. రాలేక పోతారూ ఉత్తరం వ్రాయండి. ఇక్కడ ఉత్తరాలు ఎవరూ చదవరు. ఆ ఉత్తరాలు డైరెక్ట్‌గా ధునిలోకి వెళ్ళిపోతాయ్. అగ్నిం ధూతం పురోదధే, అగ్నిని ధూతగా, మెసెంజర్‌గా ....... ఇంక వాళ్ళు ఎలా మారుస్తారూ, ఏం చేస్తారూ మీ కోరికలు వాళ్ళు తీరుస్తారా, తీర్చరా దానికి చాలా ఇబ్బంది ఉంది. ఎడ్యుకేషన్ మినిష్టర్ కొడుకయినా 10వ తరగతి పాస్‌వుతే వాణ్ణి వైస్ ఛాన్సలర్ చెయ్యొచ్చేమో కానీ లెక్చరర్ చేయలేడు ఆయన. అంచేత మినిమమ్ క్వాలిఫికేషన్స్ కొన్ని prescribe చేయబడి ఉన్నాయ్ కొన్ని కొన్ని పోస్టులకి. అలాగే మనం చేసినటువంటి ఇది వరకు కర్మలు, మనం చేసినటువంటి అనేక, అనేక బాక్‌గ్రౌండ్ డ్రాప్స్ బట్టి పరిస్థితులు మారుతో ఉంటాయ్. కానీ నా అనుభవం ఏంటీ అంటే రిలీఫ్ అంటామే ఖచ్చితంగా ఈ గురుసత్తా ద్వారా లభిస్తుంది. కనక ఈ స్తర్మగామి సిద్ధ క్షేత్రాన్ని రిలీఫ్ కోసం ఉపయోగించుకోండి మీరు.పూర్తిగా మీరు ఏమడుగుతారూ, ఏం అడక్కూడదూ అని లిమిటేషన్స్ ఏమీ లేదు. ఏదైనా అడిగెయ్యొచ్చు. కాశీలో నాకోసారి టైఫాయిడ్ వచ్చింది. టైఫాయిడ్ వచ్చినప్పుడు నేను ఒక్కణ్ణి ఉంటో ఉండేవాడ్ని కనక అక్కడ ప్రెసిడెంట్, సత్యసాయి సేవా సమితి ప్రెసిడెంట్ మిశ్రాజీ అని ఉండేవాడు. రిటైర్డ్ కలక్టర్. ఆయనింటికి తీసుకెళ్ళి పోయాడు నన్ను. ఎందుకో తిక్కొచ్చింది ఒకరోజు నాకు. పెరుగు అన్నం తింటానన్నాను నేను. టైఫాయిడ్, గోలగోల చేసి పారేసాను నేను. నాకు పెరుగు అన్నం కావాలి, నేను తినాలి అని. చాలా రోజులు అయిపోయింది తినేసి. అప్పుడు ఆ కలక్టర్‌గారి అమ్మగారు ఉండేవారు. దాదీమా. పెరుగు తీసుకొచ్చి గూట్లో పెట్టి నువ్వు జ్వరం తగ్గించుకో బాబూ, జ్వరం తగ్గగానే చూసావా, పెరుగు ఇక్కడపెట్టాను నేను. హాయిగా నువ్వు తినొచ్చు. అలాగ పరిస్థితులు బట్టి గివెన్ టేక్ ప్రోసెస్‌లో వాళ్లు రెడీగా అక్కడ పెడతారు. మనం తినగలమా, తినలేమా అన్నది మన శారీరక పరిస్థితిబట్టి ఉంటుంది. గురువులుదేన్నీ నో అనరు వాళ్ళు. యస్.యస్.యస్. సత్యసాయి, ఇంకా చూస్తారాఏంటి నా పేరులోనే ఉంది గదా నేనెవర్నోను. మీరేదడిగినా యస్ అనే అంటాను అంటాడాయన శ్రీ సత్యసాయి S.S.S. ఇదీ యస్‌లే. కానీ దాన్ని మీరు ఉపయోగించుకోగలగాలి అన్నది గుర్తుంచుకోండి. నెక్స్ట్, ఇది ఇక్కడ కార్యక్రమాలు. ఇక్కడ కార్యక్రమాలలో మనకి చేతకాని, మనకి అలవికాని,మనకున్నటువంటి కష్టాల్ని వాటిని ఇక్కడ మీరు రిలీఫ్ పొందండి.

## శ్రీ హంస రామ ఆశ్రమము

అటువేపు వెళ్ళారు, శ్రీ హంస రామ ఆశ్రమంలో సాధన. ఈనాడు ఆశ్రమాలంటే ఎలా ఉన్నాయంటే పనికిరాని వాళ్ళు, ఇంటిలోంచి విసిగిపోయిన వాళ్ళు, మా కోడలు నన్ను బాగా చూట్టం లేదనో, నా కొడుకు నామాట వింటం లేదనో, పిల్లలు నేను చెప్పినట్లు వింటం లేదనో, వాళ్ళకి భగవంతుడు గుర్తొస్తున్నాడు, ఆశ్రమాలు గుర్తొస్తున్నాయ్. అన్నీబాగానే ఉంటే ఆశ్రమాలు అక్ఖర్లేదు,భగవంతుడు అక్ఖర్లేదు కానీ శ్రీ హంస రామ ఆశ్రమములో ఏమీ అక్ఖర్లేదు నాకు భగవంతుడు తప్ప అనేవాళ్ళేనాకు కావాలి. మిగతా వాళ్ళు రావలసిన పనిలేదు. రష్ అసలు అక్ఖర్లేదు. మాష్టారు ఇలా మీరు పెడితే ఎవరూ రారేమో! భలేగా ఉంటుంది ఎవరూ రాకపోతే. నేనొక్కణ్ణే కూర్చుంటాను, మీరుంటారు. హాయిగా కూర్చోవచ్చు. రష్ ఏం ఉండదు. కానీ అది అపోహ మనది. ఆ రూల్ పెడితే రష్ ఎక్కువ అవుతుంది. అంచేత రూలు ఏంటంటే మీరు అటునుంచి (సిద్ధక్షేత్రం నుంచి) అలా వచ్చారూ అంటే మాట్లాడం. మౌనంగా ఉంటాం అసలు. కంప్లీట్ సైలెన్స్. మాష్టారూ మేం ఎక్కణ్ణుంచో వచ్చాం మేం. మాట్లాడొద్దు అంటాసకా? అందుకే



ఇక్కడకు రమ్మనేది. మాట్లాడకుండా ఉండటం నేర్చుకోటానికి.

## మొదటి నియమం - మౌనం

ఇంతసేపు ఎన్ని జన్మల బట్టో మనం మాట్లాడుతోనే ఉన్నాం. ఇంక మాటలు ఆపేద్దాం మనం. అంచేత ఫస్ట్ కండిషను శ్రీ హంస రామ ఆశ్రమములో ఏంటీ అంటే మాట్లాడుకోము.

## రెండవ నియమం - అందరూ సాధకులే, ప్రత్యేక గుర్తింపు ఉండదు

రెండో కండిషను ఏంటీ అంటే ఒకరు పెద్దాకాదు, ఒకడు చిన్నాకాదు. అందరూ సాధకులే. ఎవరూ ఎవరికీ ఏవిధమైనటువంటి గుర్తింపు, ఎక్స్ట్రా ఇవ్వకూడదు. ఆశ్రమం బయట మీరు ఎలా ఉన్నా అభ్యంతరం లేదు కానీ, ఆశ్రమం లోపల అందరూ సాధకులే, అందరూ స్టూడెంట్సే, ఎవరి సాధన వాళ్ళు చేసుకుంటూ ఉంటారు. ఇంక ఎవరి సాధన వాళ్ళు చేసుకుంటోన్నప్పుడు మీరు ఏవిధమైనటువంటి పన్లు చేసినా ఏవిధమైనటువంటి వాళ్ళను ముట్టుకోటంగానీ, వాళ్ళ దగ్గిరికి వెళ్ళటంగానీ చేసినా వాళ్ళ వాళ్ళ సాధనలు బ్రేక్ అవుతాయ్. వాళ్ళ సాధనలు వాళ్ళను చేసుకోనివ్వండి. అంచేత ఆఖరికి నా పన్లు కూడా. కాస్త నన్ను మళ్ళా గుర్తు చేసుకోనివ్వండి. నేను గూడా ఆ పన్లు చేసుకోగలనని. అంచేత నా పన్లు కూడా మీరు చెయ్యొద్దు ఎవరూ ఆశ్రమంలో. ఆశ్రమం బయట సరే. ఇంక పరిస్థితులు, అక్కడున్న దేశకాల పరిస్థితులు బట్టి మనం నిర్ణయించుకుందాం.

## నిరంతరం గాయత్రీ, షోడశీ మంత్రాలకు ట్యూన్‌కండి

కానీ ఆశ్రమంలో మనం సాధన జేస్తోన్నప్పుడు మొట్టమొదట ఒక సాధన మన శ్రీ హంస రామ ఆశ్రమంలో చాలా కామన్ అయిపోవాలిది. పొద్దున 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ నిరంతరమూ గాయత్రీ మంత్ర జపం జరుగుతూ ఉండాలి. బ్రేక్ రాకూడదు. మంద్రస్వరములో గాయత్రి మంత్రజపం నిరంతరం వినిపిస్తో ఉంటుంది. మీరు ఆ మంత్రజప స్పీడుకి ట్యూన్‌కండి. మేం మనసులో చేసేసుకుంటున్నాం మాష్టారూ! వద్దు. మీ స్పీడ్‌లవీ వద్దు. ఆ టేప్‌లో ఎలా వస్తోందో గాయత్రీ మంత్రజపం. నిరంతరమూ ఆ మంత్ర జపానికి ముందు ట్యూన్‌కండి. రాత్రిళ్ళు షోడశీ మంత్రానికి ట్యూన్‌కండి. ఇది ఫస్ట్‌లెస్సన్ మనకి సాధనలో. అంచేత ఈ మన పంచసహస్ర యజ్ఞము పూర్తయ్యేంత లోపల ఇక్కడ సాధన ఇంతే. పొద్దున్నుంచి సాయత్రం వరకూ గాయత్రీ. సాయంత్రం నుంచి మళ్ళా నెక్స్టడే మార్నింగ్ వరకూ షోడశి.

## రాబోయే ఆధ్యాత్మిక విప్లవాలకు అర్జునుడిలా నిలబడండి

కానీ ఇది ఎందుకు చేయమని నేను అడుగుతున్నానూ అంటే ఈ రాబోయే రెండు సంవత్సరాలలో అద్భుతమైనటువంటి రివల్యూషన్స్, క్రాంతులు భౌతికజగత్తులోనే కాకుండా ఆధ్యాత్మిక జగత్తులో కూడా జరగబోతున్నాయి అని భవిష్యపురాణంలో చెప్పబడి ఉంది. నోస్ట్రడామస్ అనే టటువంటి వ్యక్తి తన ప్రిడిక్షన్స్‌లో చెప్పాడు. రివల్యూషన్స్ జరుగుతాయి అని చెప్పాడు కానీ ఆ రివల్యూషన్స్ ఎవరి ద్వారా ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయో వాళ్ళు చెప్పలేదు. చెప్పరు కూడా. ఎవరైనా మీడియమ్ కావొచ్చు. మహాభారతం చదువుతోన్నప్పుడు మనం కాస్త జాగ్రత్తగా చదివితే మహాభారతం మొదలెట్టేశారు శంఖారావం అయిపోయింది. ఎవరి ఆధారంగా మహాభారతం జరగుతుంది అని అనుకున్నారో వాడు గడ గడ వణకడం మొదలెట్టాడు. చెమట్లు కారటం మొదలెట్టాయ్. ఇంత పెద్ద పని నేను చేయగలనా? ఎంచేత ఎదురుగుండా భీష్ముడు కనిపిస్తున్నాడు. చావడు వాడు. వాడికి చచ్చిపోవాలనుంటేనే ఛస్తాడు తప్ప వీడి బాణాలతో చావడని తెలుసు అతనికి. అంచేత చిన్నప్పట్నుంచి ఆయన ఒళ్ళోనే పెరిగాడాయె. భీష్ముడు ఒళ్ళో పెరిగాడు అర్జునుడు. రెండవ అతను ద్రోణుడు, గురువు. ఆయనకి ఒక స్పెషల్ క్వాలిటీ ఉంది. నా చేతిలోంచి అస్త్రాన్ని నేను ఇష్టపడి కిందపెడితే తప్ప నన్ను చంపలేరు. ఆయన చేతిలో అస్త్రాలున్నంత వరకూ ఆయన్ని ఎవరూ చంపలేరు, ద్రోణాచార్యుణ్ణి, ఆయన ఇష్టపడి స్వయంగా నువు నన్ను చంపెయ్ అని ఆ ధనస్సుని కిందపడేస్తేనే చంపగలరు. ఆయన ఎదురుగుండా కనిపిస్తున్నాడు అర్జునుడికి. కర్ణుడు కనిపిస్తున్నాడు మళ్ళా. అతను హేమాహేమీ అవునో కాదో తెలీదు కానీ, అతనికి ఒకటి మాత్రం తెలుసు. ఇతని తండ్రి

మూర్ఖత్వం వల్ల ఎవరి తండ్రి మూర్ఖత్వం వల్ల? అర్జునుడి తండ్రి మూర్ఖత్వం వల్ల కర్ణుడికి ఒక ప్లస్‌పాయింట్ వచ్చింది. ఒక శక్తి, ఒక బాణం వచ్చింది. ఆ బాణం ఎవరిమీద ఎక్కుపెడితే వాడు ఠా. అది అర్జునుడి మీదే ఉపయోగించాలి అని జాగ్రత్తగా ఎనౌన్స్ చేసేసాడు. ఖచ్చితంగా అర్జునుడు. అంచేత ద్రోణాచార్యుడు వాణ్ణి పట్టుక్కూర్చున్నాడు ఆ బాణం అర్జునుడికి వెయ్యాలి తప్ప ఇంకోళ్ళ మీద వెయ్యటానికి వీల్లేదు. ఇదంతా కాకుండా జయద్రధుడు కనిపిస్తున్నాడు. శివుడుగారు మాట్లాడితే వరాలు ఇచ్చేస్తూ ఉంటాడు వాళ్ళందరికి. మళ్ళీ విష్ణువు వచ్చి దాన్ని సెట్ చేయాల్సి వస్తుంది. ఏమని వరమిచ్చాడు? అర్జునుడితో నేనే ఓడిపోయాను. అర్జునుడి జోలికినువ్వు వెళ్ళమాకు. కానీ ఇరవై నాలుగు గంటలసేపు నువ్వు మిగతా పాండవులని ఆపగలుగుతావ్ యుద్ధంలో, గెలవగలుగుతావ్. వీళ్ళే ఎదురుగుండా కనిపిస్తున్నారు. ఇంక ఏం యుద్ధం చేస్తాడు. అంచేత ఇప్పుడు నేను చెప్పబోయే రివల్యూషన్స్ కొంచెం అలాగే ఉంటాయ్ .ఇదంతా మేం ఎలా చేస్తామని మీరు అనుకోవచ్చు. దాని కోసమే ఈ బ్యాక్‌గ్రౌండ్ అంతా చెప్తోన్నది. నువ్వేం ఖంగారు పడక్కర్లేదయ్యా నువు నుంచో ఎదురుకుండా చేసేదంతా నేనే కదా రైట్ అన్నాడు. మాట్లాడితే ఓ ప్రతిజ్ఞ చేసేస్తూ ఉండేవాడు. కృష్ణుడికి తలప్రాణం తోక్కొచ్చేది. ఆ ప్రతిజ్ఞ కరక్ట్ అయ్యేటట్టు చూట్టానికి అర్జునుడి కేంపోయింది? అవుతే అయ్యింది, లేకపోతేలేదు, అంతేగా.

## నిమిత్తమాత్రులుగా నించొని అవకాశం ఉపయోగించుకోండి

అలాగ మనం చేసేదేంటే మనం ఒకసారి ఆ రాబోయే రివల్యూషన్స్ అలా తలిచేసుకుందాం మనం. చేసేస్తాం అందాం. తలనొప్పి వాళ్ళకి, మనక్కాదు. ఎలా చేయిస్తారు? మన ద్వారా ఎలా జరుగుతుంది? చూద్దాం ఎలా జరుగుతుందో ఫస్ట్ ఏంటీ అంటే కానీ అక్కడ గూడా అర్జునుడుతో ఏం చెప్తాడు అంటే శ్రీకృష్ణుడు నిమిత్తమాత్రం భవసవ్యసాచిన్, నువు నుంచోఅక్కడ నిమిత్తంగా There must be somebody there మిగతాదంతా నేనే చూసుకుంటాను అని కానీ అంత చెప్పినా 18వ అధ్యాయంలో కొచ్చేసరికి డౌటొచ్చింది కృష్ణుడికి నేను చెప్పిందంతా అర్జునుడికి అర్థమయ్యిందా, లేదా అని చాలా వంతు మాత్రం స్పిరిట్యులిజంలో చెయ్యరు కనక యథేచ్ఛసి తథాకురు నీకిష్టం అవుతే చెయి. ఇష్టం కాకపోతే మానెయ్ అన్నాడు. ఏంటి శ్రీకృష్ణుడి ధైర్యం, అర్జునుడు కనక పక్కకి తప్పుకునుంటే అతనికి ఆల్టర్‌నేటివ్‌గా నలుగురు రడీగా ఉన్నారు. ఛాన్స్ అర్జునుడు కొట్టేసాడు అది. అర్జునుడు కనక అక్కడ పక్కకి తప్పుకు పోయుంటే ఈనాడు తిట్టి ఉండేశాళ్ళం అర్జునుణ్ణి. ఆ తరువాత ఎవడో వచ్చుండేవాడు అతని ప్లేస్‌కి. వాణ్ణి పొగిడేసి ఉండేవాళ్ళం. కానీ ఇటు అర్జునుడు పక్కకి తప్పుకున్నా, ఆ తరువాత వచ్చినవాడు కూడా అర్జునుడు చేసిన పనిచేయటానికి కారకుడు ఎవడూ అంటే స్మర్తుగామి సిద్ధక్షేత్రమే, ఆ జగద్గురువే, ఆ కృష్ణుడే

## సూర్య, చంద్ర శక్తులను స్వీకరించి అగ్నికి లొంగిపోండి

అంచేత ఆ స్థాయికి మన వెళ్ళాలి అంటే రెండు శక్తుల్ని మనం బాగా అర్థం చేసుకుని మూడో శక్తికి మనం లొంగిపోవాలి. ఏంటా రెండు శక్తులు అంటే, ఒకటి సూర్యుడు యొక్క శక్తి ఇంకోటి చంద్రుడు యొక్క శక్తి. ప్రకృతిలో సూర్యుడు యొక్క శక్తిని గాయత్రీ మంత్రం ద్వారా చంద్రుడు యొక్క శక్తిని షోడశీ మంత్రం ద్వారా మనము స్వీకరిస్తాం. లొంగిపోయేది దేనికి అంటే అగ్నికి. ధుని, ఈ అగ్నిని ఈ మూడు శక్తుల్ని మన సాధనలో మనం ఉపయోగించుకోటానిక వీలుగా ధుని అక్కడ ఉండనే ఉంది. సూర్యుడు యొక్క శక్తిని ఉపయోగించుకోటానికి గాయత్రీ మంత్రాన్ని పొద్దున 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మీరు రుబ్బండి. ఇంకొక షార్ట్‌కట్ మెథడ్స్ లేవు. ఎవరు ఏమి చెప్పినా నమ్మకండి. కేవలం దణ్ణం పెడితేనేఅంతా అయిపోతే బాగానే ఉంటుంది. నాకూ చాలా ఇష్టమే కానీ, అలా జరగదు అని చాలా కష్టపడి అర్థం చేసుకున్నాను నేను. మీరూ కష్టపడాల్సిందే. కష్టపడి ఏదైనా ట్రై చేస్తే వస్తుంది తప్ప దానంతట అది ఏమీరాదు. మరి అన్నారు గదా. ఫలానావాళ్ళు అంటారు లైన్‌లో పెట్టటానికి. పరమ మోసగాళ్ళు గురువులందరూ. రుచికలిగాక మనమే పోము. అప్పుడు వాడు పోపో అంటాడు. మనం వదలం వాళ్ళని. సరే అదంతా గందరగోళం మనకొద్దు కానీ ఆ సూర్యుడు యొక్క శక్తిని గాయత్రీ మంత్రం ద్వారా మీరు స్వీకరించాలీ అంటే మకరసంక్రమణం వరకూ ఇక్కడుంటే ఓకె. ఇంటి దగ్గర ఉన్నా కూడా ఇదే అలవాటు కొనసాగించండి. మౌనంగా ఉండటం.



## సూర్య చంద్రుల శక్తికొరకే అఖండ జపము

ఇదేంటి ఇలా మౌనంగా అయిపోయారు అని వాళ్ళు వెక్కిరిస్తారేమో మాస్టారూ! చాలా ఆనందం, మనలో మార్పు వాళ్ళు గుర్తించారని. కానీ నేను మీకు చెప్తున్నాను, మీరు మౌనం అయిపోతే చాలా తమాషాగా ఒక సంఘటన జరుగుతుంది. డేల్‌కార్నీ అనేటటువంటి పేరు మీలో చాలామంది వినుంటారు అతను మనుష్యులతో ఎలా మసలాలీ, డబ్బు ఎలా సంపాదించాలి, ఇలాంటి పుస్తకాలు చాలా వ్రాశాడు ఆయన. ఆయన జీవితం ఎక్కడ్నుంచి మొదలెట్టాడూ అంటే ఒక నైట్ క్లబ్‌లో తలుపులు తీసి వేసేవాడుగా అతని జీవితాన్ని స్టార్ట్ చేసాడు అతను. చాలా గొప్పవాడు అయిపోయాడు. ఇప్పుడు లేడనుకోండి. పరమ కోటీశ్వరుడు అనొచ్చు ఆయన్ని. కోటీశ్వరుడంటే సరిపోదు, పరమ కోటీశ్వరుడుగా ఆయన శరీరాన్ని చాలించాడు. చాలా మంచి మంచి పనులు చేసాడు డేల్‌కార్నీ అనే అతను. అతను ఏం చెప్పాడూ అంటే ఎదుటి వాడు మాట్లాడుతూఉంటే మీరేమీ మాట్లాడకుండా వింటే ఒక 5, 6 గంటల తరవాత ఆ ఎదుటివాడు వెళ్ళిపోతో, వెళ్ళిపోతో ఏం చెప్తాడూ అంటే మీరు ఎంత బాగా మాట్లాడారో అని సర్టిఫికెట్ ఇచ్చి వెళ్ళిపోతాడట. మీరు నమ్మరేమో కావాలంటే మీరు చేసి చూడండి అన్నాడు. మీరేం మాట్లాడకండి, ఎదుటివాడు మాట్లాడుతూ ఉంటాడు. మీరు వింటూ ఉండండి అంతే. ఒక్కమాట మీరు మాట్లాడకండి. వాడు లేచిన తరవాత 5, 6 గంటలు నాన్‌స్టాప్‌గా మనకు సుత్తివేసేసాక వాడు మనకి షేక్‌హాండ్ ఇచ్చి వెళ్ళిపోతాట్ట, మీరు ఎంత బాగా మాట్లాడారో సార్ అని. మాట్లాడింది వాడు. మనం మాట్లాడుతున్నామా, లేదా అని ఎవ్వడూ గమనించడు. మనకి అపోహ. మనం మాట్లాడుతుంటే ఎదుటివాడు వింటున్నాడని. మీరు కాస్త జాగ్రత్తగా ఉంటే ఎదుటివాడు వాడికి కావలసిందేదో వాడు వింటాడు తప్ప మీరు మాట్లాడుతోన్నది వింటంలేదు అని మీకే అర్థం అవుతుంది. అంచేత ఇక్కణ్ణుంచి వెళ్ళిపోయిన తరవాత గూడా మౌనంగా ఉండటానికి ప్రయత్నించండి. కాని ఉత్తినే మౌనంగా ఉంటే లాభం లేదు. మౌనంగా ఉంటూ గాయత్రీ మంత్రజపాన్ని కొనసాగించండి. రాత్రిళ్ళు, షోడశీ మంత్రాన్ని కొనసాగించండి. ఈ నాలెడ్జితో. ఏ నాలెడ్జితో? పొద్దున్న సూర్యుడు యొక్క శక్తిని ఉపయోగించుకోటం నేర్చుకుంటున్నాం, (ఎండలో వద్దమ్మా పక్కకు వచ్చేసెయ్. ఎందుకు అవస్తపడ్డం. ఇంత జాగా ఉంది కదా! ఎంత సూర్యుడి శక్తి మనం ఉపయోగించుకున్నా భరించకర్లే అతన్ని.) సాయంత్రం నుంచి నెక్స్టడే వరకూ ఆ చంద్రుడు యొక్క శక్తిని ఉపయోగించుకోటానికి అఖండ జపం స్టార్ట్ చేస్తున్నాం మనం.

## జూలై 4, 1998న వచ్చే ఋషులకి అనువైన పరిస్థితులు కల్పించాలి

ఇదంతా ఎందుకు స్టార్ట్ చేసాం ఇది చేస్తున్నాం అంటే 1998 జూలై 4 ఒక డేట్ ఫిక్స్ చేసి ఉంది. 5000 సంవత్సరాల కిందటే, నాస్ట్రడామస్ చెప్పాడు డేట్‌ని, భవిష్య పురాణంలో కూడా ఇది డైరెక్ట్‌గానే చెప్పబడి ఉంది. కానీ మనం అంతగా గమనించంలే. అదేంటీ అంటే సప్తఋషులు భూమి మీదకి అవతరిస్తారు. సప్త ఋషులు భూమి మీదకు అవతరించి నప్పుడు ఆ సప్తఋషులు ఉండటానికి కానీ, ఆ సప్త ఋషులు దిగటానికి కానీ అనువైనటువంటి ఒక ప్రదేశాన్ని ఏర్పరచవలసి నటువంటి బాధ్యత మానవజాతికి ఉంది. మానవజాతికి అన్నాను నేను కావాలని. మనకుంది అంటంలే నేను. మానవజాతి మొత్తము ఆ ఏడుగురు ఋషుల యొక్క అవతరణ కొరకు ఎదురుచూస్తోంది. ఆ ఋషులు కనక కిందకి దిగాలీ అంటే కూడా మౌనం చాలా అవసరం. మునీశ్వరులు అంటూ ఉంటాం మనం. అంటే మౌనంలో ఎక్స్‌పర్ట్స్ అన్నమాట వాళ్ళు. అంచేత కూడా మీరు మౌనం చాలా అలవాటు చేసుకోవాలి. **S.S.Y.**లో, AMC అని చేయిస్తూ ఉంటారు. అక్కడ కూడా మౌనమే భగవంతుడు అని. మౌనం యొక్క శక్తి చూపిస్తూ మౌనంగా కనక మీరుండగలుగుతే ఆహారమే అఖ్ఖర్లేదు అని వాళ్ళు ప్రాక్టికల్‌గా చేసి చూపిస్తారు మీకు. A.M.C చేసిన వాళ్ళకి చాలా అనుభవాలే ఉండి ఉంటాయ్. కానీ మనకి పెద్ద అనుభవాలేం అఖ్ఖర్లేదు. ఋషులూ, వాళ్ళూ చెప్పినటువంటి దాన్ని మనం యాజ్‌టీజ్‌గా యాక్సప్ట్ చేసేస్తే మౌనంగా మనం ఉండగలుగుతే ఆ శక్తి సంచయము అనేది ఎలా జరుగుతుందో అది మనకి అనుభూతిలోకి వస్తుంది. ఇది కనక మనం చేసుకుంటే ఆ ఋషుల అవతరణకు కావల్సినటువంటి బ్యాక్‌గ్రౌండ్ తయారు అవుతుంది. అంటే స్థలాన్ని ఏర్పరచిన వాళ్ళం అవుతాం. దానికి కావల్సినటువంటి పరిస్థితులు మనం కలిగించాల్సి వస్తుంది. ఆ పరిస్థితుల గురించి 14వ తారీఖు వరకూ మనం ఈ కార్యక్రమాన్ని ఏవిధమైనటువంటి కన్ఫ్యూజన్స్ లేకుండా ఏ పనైనా మీరు చేస్తూ ఉండండి ఇక్కడ

ఆశ్రమంలో, పరవాలే. మౌనంగా ఉంటూ పగలు గాయత్రీ మంత్రజపం, సాయంత్రం లేకపోతే రాత్రి షోడశీమంత్రం. దీనికి అలవాటు పడండి బాగా మీరు. బాగాబాగా అలవాటు పడాలి.

## ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాలయజ్ఞము

ఇది అలవాటుపడిన తరువాత దీనితోపాటు అగ్నివిద్యని ఎలా కలుపుకోవాలి అనేది తెలపటానికి ఋషులే ఒక విచిత్రమైనటువంటి యజ్ఞ ప్రక్రియని అందించేసి ఉంచారు మీకు. రేపు మనం చెయబోయేటటువంటి యజ్ఞం గూడా అదే యజ్ఞము. ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద యజ్ఞము. ఆ యజ్ఞానికి కావల్సినటువంటి ఒక యంత్రం ఉన్నది. ఆ యంత్రము నిన్న సాయంత్రమే ఫైనలైజ్ అయ్యింది. 99.9% అదే మనకి బ్యాక్‌డ్రాప్ అవ్వచ్చు. ఆ యంత్రము మీకు అందరికీ కూడా అందుబాటులోకి రావచ్చు, వీలవుతే. వుయ్ ఆర్ ట్రైయింగ్. కానీ ఇక్కడ ఈ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద యంత్రము అంటే ఏమిటి? మీరే. అది గుర్తుంచుకోండి చాలా జాగ్రత్తగా. మన శరీరము, మనము పుట్టినప్పుడు ద్వాదశరాశులలో తిరుగుతోన్నటువంటి తొమ్మిది గ్రహాల యొక్క ఎఫెక్ట్ మన శరీరం మీద ఉంటుందని జ్యోతిషశాస్త్రం చెప్తుంది. ద్వాదశరాశి నవగ్రహ. ఈ నవగ్రహాలలో చంద్రుడు యొక్క ఎఫెక్ట్‌ను పట్టుకుని మనం దశా సిష్టం Calculate చేసుకుని జాతకాలలో ఈ దశ నడుస్తోంది, ఈ దశ బాలేదు, శనిలో శుక్రుడో, శుక్రుడులో శనో, పాపం వాడెవడో నడుస్తూ ఉంటాడు. వాడు నడుస్తూ ఉంటే మాకీ బాధలు వస్తున్నాయ్ అని చెప్పుకుంటూ ఉంటాం మనం. కానీ అదొక్కటే కాకుండా 108 నక్షత్ర పాదాలలో ఈ 9 గ్రహాలు తిరుగుతూ ఉంటే మన జీవిత గతి ఎలా మారుతోంది అని చెప్పేది ఇది. ఈ శరీరం, ఈ గ్రహాన్ని, ఈ యంత్రాన్ని ఉపయోగించుకోటానికి ఒక యజ్ఞవిధానం ఉంది, ఒక యంత్రం ఉంది. అవి రెండూ గూడా రేపు జరగబోయే 14వ తారీఖు యజ్ఞవిధానంలో వీలవుతే Explain చేయటానికి ట్రై చేస్తా. లేకపోతే బీజరూపంలో దాన్ని నాటేసాక, మన ఆశ్రమంలో కానీ, బయట జరిగే క్లాసెస్‌లో కానీ దాని గురించి మనం చర్చించుకుందాం.

## వేదజ్ఞానాన్ని అర్థం చేసుకునే సాధనావిధానాలు ప్రారంభించబడతాయి



అంచేత ఆ ఋషులు కిందకి దిగి మీతో మాట్లాడేది ఇది. దేహోదేవాలయ ప్రోక్తః జీవభూత సనాతనః భగవంతుడు కోసం మీరు ఎక్కడకీ వెతక్కండి. ఈ శరీరమే భగవంతుడి యొక్క అద్భుతమైనటువంటి ఆలయము. ఈ ఆలయంలో భగవంతుణ్ణి ప్రతిష్టాపన చేసుకోటానికి ఈ దేవాలయాలు నిర్మించబడతాయ్. ఇంత పెద్ద దేవాలయాలు, ఈ మానవ శరీరంలో ఉంటే దానికా అంటే, ఈ విద్యంతా గూడా ఎన్ని ఇనిస్ట్యూషన్స్ , ఎన్ని కోట్లు, కోట్లు ఖర్చుపెడుతున్నామో, ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ అనో, కేంబ్రిడ్జి యూనివర్శిటీ అనో, పీపుల్స్ యూనివర్శిటీ అనో, బెనారస్ హిందూ యూనివర్శిటీ అనో, నాగార్జున యూనివర్శిటీ అనో దానికి అఫ్లిఏటెడ్ కాలేజెస్ ఇవన్నీ గూడా విద్యాలయాలే గదా. ఇన్ని విద్యాలయాలు ఎందుకోసం ఉన్నాయంటే మన బుర్రలో విద్యని దూర్చటానికి. మన బుర్రలో ఆ విద్య లేకపోతే ఆ సర్టిఫికెట్ మనకి ఎందుకూ పనికి రాదు కదా! అలాగే ఈ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద యంత్రాన్ని మానవ శరీరం మీద సూపర్ ఇంపోజ్ చేసుకుని దీన్ని ఉపయోగించుకోలేకపోతే



అది ఎందుకూ పనికిరాదు. ఎప్పుడవుతే మనం ఈ కార్యక్రమాన్ని చేపట్టామో పాపం ఋషుల గ్గూడా ముచ్చటేసింది. మనం చేసిన పనే వీళ్ళు గూడా చేస్తున్నారు. మనం గడ్డాలు పెంచుకు చేస్తే వీళ్ళు గడ్డాలు పెంచుకోకుండా చేస్తున్నారు. అంతే తేడా అని వాళ్ళకి రావాలీ అని ఉంది. కానీ రావాలీ అని ఉంటుంది. కాని, మొన్న నేను వైజాగ్‌కి ఓ సెమినార్‌కి వెళ్ళాను. 80% లెక్చర్స్ నా కర్థంకాలే. ఎందుకు అర్థం కాలేదు అంటే అది నా ఫీల్డ్ ఆఫ్ స్టడీ కాదు. అలాగే ఆ ఋషులు వచ్చేసి వాళ్ళు ఏదేదో మాట్లాడేస్తే మనకేం అర్థంగాదు. దానికంటే ముందు మన శరీరంలో ఉన్నటువంటి ఆ ద్వాదశరాశుల్ని, మన శరీరంలో తిరుగుతోన్నటువంటి ఆ నవగ్రహాలని, మన శరీరంలో ప్రతిబింబిస్తోన్నటువంటి 28 నక్షత్రాల యొక్క 108 పాదాలు. తప్పు చెప్పలేదు నేను, 27 కాదు నక్షత్రాల సంఖ్య 28 అని చెప్తున్నాను నేను. కానీ 27 మనం కాలిక్యులేట్ చేసుకుని 27×4=108 నక్షత్ర పాదాలుగా చేస్తాం కనక ఇది మన సిలబస్. ఋషుల్ని కనక మనం కిందకి దింపాలీ అనుకుంటేగ్గి 8నెల్లే ఉంది. 8నెల్లా? ఏడు నెల్లే. ఈ ఏడు నెలలో వేదాలలో చెప్పబడిన జ్ఞానాన్నంతటినీ గూడా మనం అవగాన చేసుకోటానికి సంపూర్ణ ప్రయత్నం చేయవలసి ఉంటోంది. మకర సంక్రమణం నుంచి దానికి కావల్సినటువంటి సాధనా విధానాలు ఇక్కడ స్టార్ట్ చెయ్యబడతాయ్. ఇక్కడ స్టార్ట్ చెయ్యబడితే ఇక్కడకే మీరొచ్చి చెయ్యాలనేం లేదు. మీమీ ఊళ్ళల్లో ఇక్కడ స్టార్ట్ చేసిన ప్రతీ కార్యక్రమాన్నీ ఇక్కడ నేర్చుకున్నటు వంటి వ్యక్తులు మళ్ళా మీకు అందజేస్తూ ఉంటారు అక్కడ. కానీ రిక్వెస్ట్ ఏంటీ అంటే మీరు ఎక్కడ ఆ సాధనావిధానాలు నేర్చుకున్నా నెలకు ఓ 3 రోజులపాటు ఇక్కడకు వచ్చి ఆ సాధనా విధానాల యొక్క పెర్‌ఫెక్షన్‌ని ఇక్కడ మీరు టెస్ట్ చేసుకుని వెళుతూ ఉండాల్సి వస్తుంది. ఆ కార్యక్రమాలన్నీ కూడా 14వతేదీ నాటికి నేను క్లియర్ కట్‌గా మీరు అందజేస్తాను.

## సిద్ధక్షేత్రంలో అడగండి - ఆశ్రమంలో సాధన చేయండి

కానీ దానికి నాందిగా ఈ క్షణం నుంచే స్మర్తుగామి సిద్ధ క్షేత్రంలో మీకు ఏవిధమైనటు వంటి ఆవేదన ఉన్నా, ఏ బాధ ఉన్నా ఏమీ సంకోచించకండి. అందుకే ఉన్నారు వాళ్ళక్కడ. కాలేజిలో చదువుకుంటోన్నప్పుడు పిల్లలు ప్రిన్సిపాల్ దగ్గరికి వెళ్ళి ఘెరావ్ చేస్తారు. ఎందుకూ అంటే, మంచినీళ్ళు లేవు తాగటానికి అని. ఇస్తాడు ప్రిన్సిపాల్. ఫ్యానులు పని చేయటం లేదు, ఇస్తాడు. లైట్లు లేవు, ఇస్తాడు. డెస్కులు, బల్లలు, కుర్చీలు లేవు. ఇస్తాడు, డస్టర్లు లేవు, ఇస్తాడు. ఓవర్ హెడ్ ప్రొజెక్టర్ లేదు, ఇస్తాడు. ప్రాక్టికల్స్ చేయటానికి అపరేటస్ లేదు, ఇస్తాడు. కానీ ఇవంతా ఇచ్చాకా మనం మేం చెయ్యాల్సి వస్తుంది? సాధనలు చేయాల్సి వస్తుంది. ఇక్కడ ( స్మర్తుగామి సిద్ధక్షేత్రంలో)అడగండి. అక్కడ (శ్రీ హంస రామ ఆశ్రమంలో) సాధనలు చెయ్యండి. ఆ తేడా ప్రపంచాన్ని గుర్తించ నివ్వండి. ఆశ్రమంలో ఏదో అన్నదానాలు జరుగుతూ ఉంటాయ్. ఎవరో గురువు గారు ఉన్నారట. ఆయన ఒకసారి యస్ అంటే అన్ని రోగాలు పోతాయట, దానికోసం వస్తాము. అలాంటి వాళ్ళని ఈ ఆశ్రమం పరిధి దాటి రానివ్వకండి. మనం ఇంకొక ఆశ్రమం స్థాపించటం లేదు. ఓ స్పిరిట్యువల్ యూనివర్శిటీ, ఒక విద్యాలయాన్ని స్థాపిస్తున్నాం కనక, ఆధ్యాత్మిక విద్యాలయాన్ని, విద్యాలయం స్థాయిలో ఉంచుదాం. యూనివర్శిటీలో ఎవర్ని పడితే వాళ్ళని రానివ్వరు. ఆఖరికి పోలీస్‌లు, కలక్టర్‌లు కూడా వైస్ ఛాన్సలర్ పర్మిషన్ లేకుండా విద్యాలయం లోకి రావటానికి వీల్లేదు. అందుకే చాలా చోట్ల యూనివర్శిటీస్‌లో (స్టూడెంట్స్ గందరగోళాలు అందుకే చేస్తుంటారేమో) మళ్ళా నన్ను కొడతారేమో ఆ స్టూడెంట్స్ అందరూ వచ్చి. నేను చెప్పను నేను. అలాగ కేవలము సాధనలో అభిరుచి కలిగిన వాళ్ళను మాత్రమే మనం లోపలికి రానిద్దాం. కానీ ఇక్కడ (స్మర్తుగామి సిద్ధక్షేత్రం) ఎవరైనా రావొచ్చు. స్మర్తుగామి సిద్ధ క్షేత్రంలో మనం ఎవరం ఆపేది. ఇచ్చేవాళ్ళు ఆయన, తీసుకునేది వాళ్ళు కదా! మధ్యన పూజారులం మనం కావొద్దు. అసలు నాకు చాలా డౌటొస్తుంది. సంస్కృతంలో వాళ్ళు కావాలని పూజారి అని పేరు పెట్టారేమో. అరి అంటే శత్రువు అని అర్థం. పూజారి అంటే పూజకి శత్రువు అని అర్థమేమో నాకు డౌట్ ఇప్పుడు. కానీ అలాంటి పూజారులం మనం కావొద్దు. అడిగే వాళ్ళని అడగనివ్వండి. పొందేవాళ్ళని పొందనివ్వండి. మీరు కూడా అడగండి ఈ స్మర్తుగామి సిద్ధక్షేత్రంలో.

## ఈ సిద్ధక్షేత్రము ప్రపంచానికి కేంద్రబిందువు కావచ్చు

నేను చాలాసార్లు చెప్పాను, ఈ సిద్ధక్షేత్రము ప్రపంచానికి కేంద్రబిందువు కావొచ్చు. కానిస్తే మనం, కండిషన్ అది. నేను ఎప్పుడూ చెప్తూ ఉంటా గదా. మా అమ్మకి నామీద చాలా ఆనందం వచ్చేసి, నేను ఆవిడకు చేసే సేవను

చూసి నాయనా, బాబూ! నువ్వు వంటింట్లోకి రాకుండా ఉండటమే నాకు చేసే సేవ అనేది. హెల్ప్ చేస్తానని వెళ్ళే వాడిని కిచన్‌లోకి. నువ్వు రావొద్దురాబాబూ, కిచన్‌లోకి నువ్వు రాకపోతే బెస్ట్ హెల్ప్, నువ్వేమీ నాకు సహాయం చెయ్యొద్దని. అలాగే గురువులకి మనమేమీ సహాయం చెయ్యక్కరలేదు. వాళ్ళకీ, ఆ గురువులకీ ఉండే శిష్యులకీ మధ్య మనం సైంధవుడులాగా అడ్డు పడకుండా, వాళ్ళను రానివ్వండి. ఎవరు వచ్చినా అభ్యంతరంలే ఇక్కడ. దానికి తగిన బ్యాక్‌గ్రౌండ్ గూడా తయారు చెయ్యమని చెప్పాను అక్కడ. బాత్రూమ్స్ కూడా రెండు సెటిలయిపోతే ఈ స్మర్తుగామి సిద్ధక్షేత్రానికి నో లిమిటేషన్స్. ఎవడు ఎప్పుడు వచ్చినా చేసుకోవచ్చు. కొంచెం మనకు కావలసింది ఏంటీ అంటే ఇక్కడ గ్రిల్స్ అవీ మీరు కాస్త చూస్కోండది. ఇక్కడ కార్యకర్తలు అవీ ఏం కావాలో కాస్త డిస్కస్ చేసుకొండి, నేను ఉన్నప్పుడే. తరవాత ఇంకోటి ఏం అనిపిస్తోందంటే ఇది గూడా మూసేద్దాం మనం తలుపు. ఇటు తెరుద్దాం తలుపు. ఇది గూడా మూసెస్తే ఆ ఆశ్రమం దారివేరు, ఈ గురువుల దారి వేరు. కానీ గురువులు మనదారి కొస్తారో, మనం గురువుల దారికి వెళతామో అన్నది ఆలోచిద్దాం మనం.

## 108 సూర్యనమస్కారాలు, 112 దత్తనమస్కారాలు

అంచేత టేప్ చేద్దాం షోడశీ మంత్రాన్ని అరగంటసేపు. అంచేత సాయంత్రం ఆరు అయిపోగానే ఆ టేప్ పెడుతూ ఉండండి. పొద్దున్న గాయత్రీ మంత్రం టేప్ పెడుతూ ఉందాం. ప్రస్తుతానికి ఇలా జరగనిద్దాం 14వ తారీఖు వరకూ. కానీ ఇది చేస్తూ మిగతా కార్యక్రమాలు ఏవీ కుంటు పడకూడదు, మీకు ఇచ్చినటువంటి ఇది వరకు సాధనలు అవీ ఏవైనా ఉండి మీరు చేసుకుంటూ ఉంటే ఆ సాధనలతో పాటు ఇది బ్యాక్‌గ్రౌండ్ అన్నమాట. ఇది చేస్తున్నాం గనక మిగతాది ఆపెయ్ మన్నాను అని అనుకుంటారేమో! ఏదైనా హయ్యార్ క్లాసెస్‌కి వెళ్ళినప్పుడు కొత్త పాయింట్స్ అవీ చెప్తే దాని అర్థం ఏంటంటే కింద క్లాస్‌లో చదువుకొన్నది మర్చిపొమ్మని కాదు. కింద క్లాస్‌లో చదివింది గుర్తు ఉంచుకుంటూ పైక్లాస్‌లకి రండి అని. అలాగే ఇవాళ పొద్దున్న మీకు ఇంకో రెండు పాయింట్స్ చెప్పాను నేను. 108 సూర్యనమస్కారాలు, 112 దత్తనమస్కారాలు రోజుకి చేసేటట్టు మీ లైఫ్‌ని టైమ్ టేబుల్ ప్రకారం సెట్ చేసుకోండి. ఎలాగ? ఏవిటి? అనేది టు యువర్ ఓన్ స్వీట్ విల్. ఎక్కువైపోతుంది మాష్టారూ! టైమ్ దొరకటంలేదు మాష్టారూ, ఏం చెయ్‌గలిగేది ఏం లేదు. చెయ్యాల్సిందే. సిలబస్ పెరుగుతూపోతుంది తప్ప, సిలబస్ తగ్గదు. ఇంక షోడశీ విద్యకు వద్దాం.

## శ్రీ లోళ్ళ లక్ష్మీధరదేశికులు

ఈ షోడశీ విద్య గురించి మనం మాట్లాడుకున్నప్పుడు లోళ్ళ లక్ష్మీధరదేశికుల్ని మనము గురువుగా స్వీకరించాం. ఎందుకు ఆయన్నే గురువుగా స్వీకరించాం అంటే ఆయన బ్లాంక్ చెక్ ఇచ్చాడు గనక. చాలామంది చాలా చోట్ల ఏవంటారు అంటే ఈ శ్రీవిద్య, ఈ శ్రీమంత్రము ఇదీగూడా చాలా జాగ్రత్తగా, చాలా అధికారత్వము ఉన్నటువంటి శిష్యులకే చెప్పాలి అని. ఈయన ఉన్నాడే లోళ్ళ లక్ష్మీధర దేశికులు ఇలాంటి అమాయకుడే. మీకు ఎవరూ చెప్పరు ఈ శ్రీవిద్యను. చెప్పకపోతే ఈ విద్య నాశనమైపోతుంది. గురువు లేకుండా శ్రీవిద్య చేయలేరు కనక నన్ను మీరు గురువుగా పెట్టుకుని, శ్రీవిద్య ఎవరు ఎప్పుడు, ఎక్కడ, ఏవి చేసినా గూడా నేను వాడికి రక్షణ కలిపిస్తూ ఉంటాను అని ఓ బ్లాంక్ చెక్ ఇచ్చేశాడు ఆయన. ఆ ఇచ్చిన వాణ్ణి పట్టుకోటం బెటర్‌కదా. టీచర్స్ గూడా రకరకాలు టీచర్స్ ఉంటారు. కొందరు మంచి వాళ్ళుంటారు. కొందరు స్ట్రిక్ట్‌గా ఉంటారు. ఈయ నెవడో చాలా మంచి వాడులాగా ఉన్నాడు. ఆయన ఫొటో గూడా నేను చూళ్ళేదు. ఆయన పేరే విన్నాను నేను. కానీ ఆయనే వ్రాసుకున్నాడు. అంచేత ఒక 108 సార్లు ఆ గురువు నామాన్ని స్మరణ చేద్దాం మనం. ఎలా స్మరణ చేస్తాం? మనం కుండలినీ సాధన చెప్పుకున్నాం గదా, ఆ కుండలినీ దళాలమీద మూలాధారంలో నాలుగు సార్లు, స్వాధిష్టానము అలా అజ్ఞావరకు వస్తాం. మళ్ళా అజ్ఞానుంచి మూలాధారం వరకూ వెళ్తాం. దాంతరవాత అజ్ఞా నుంచి సహస్రారము, సహస్రారము నుంచి ఆజ్ఞా అది అది అయ్యాక మంత్ర జపం స్టార్ట్ చేద్దాం.

ఓం గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవేనమః
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః
ఓం శ్రీం లోళ్ళ లక్ష్మీధర దేశికాచార్యాయ నమః ॥108 సార్లు॥

స్వస్తి



# కుండలినీ జాగరణ విధానము - ప్రాథమిక విషయాలు

(27-12-97న వరంగల్లులో జరిగిన యుగసైనిక సాధనా శిబిరములో)



## కుండలినీ సాధనకు అందరూ అర్హులే

కుండలినీ జాగరణ విధానాన్నిగనక మీరు అర్థం చేసుకోవటానికి Try చేస్తే మళ్ళీ గుర్తుంచుకోండి, కుండలినీ జాగరణ అన్నది మీ శరీరంలో ఉన్నటువంటి గుప్త శక్తుల్ని నిద్రలేపటమే. దానికి ఎవరు అర్హులు. ఎవరు అనర్హులు అని అడక్కండి. శరీరం ఉన్నవాళ్ళందరు అర్హులే. వాళ్ళెవరైనా గావచ్చు, స్త్రీలు గావచ్చు, పురుషులు గావచ్చు, చిన్నవాళ్ళు గావచ్చు, పెద్దవాళ్ళు గావచ్చు మీకు శరీరం ఉంది, మీకు అయిదు ఇంద్రియాలు ఉన్నాయి, మీకు మనస్సు ఉంటే మీరు కుండలినీ సాధనకు అర్హులే.

ఈ సాధన ఎలా చెయ్యాలి? ముందు ఈ విషయాలను చాలా బాగా మధించుకోండి.



మూలాధారము అనగానే దానికి సంబంధించినవంతా మీ మనస్సులో మెదలాలి.
స్వాధిష్ఠానమనగానే దానికి సంబంధించిందంతా మనస్సులో మెదలాలి.
మణిపూరకమనగానే దానికి సంబంధించిందంతా మనస్సులో మెదలాలి.
అనాహతమనగానే దానికి సంబంధించిందంతా మనస్సులో మెదలాలి.
విశుద్ధి అనగానే దానికి సంబంధించిందంతా మనస్సులో మెదలాలి.
ఆజ్ఞ అనగానే దానికి సంబంధించిందంతా మనస్సులో మెదలాలి.



ఏది ఎక్కడ ఉందో మనకి చాలా స్పష్టంగా అవగాహన ఉండాలి, ఇది షట్చక్ర జాగరణ అంటాం.

## కుండలినీ శక్తిని వేద మంత్రాలను మంచికి మాత్రమే ఉపయోగించగలం

వేదమంత్రాలను కాని, కుండలినీ శక్తిని కాని మంచికి మాత్రమే ఉపయోగించగలం. చెడుకి ఉపయోగించలేము. కర్ణుడికి శాపం ఇవ్వాల్సిన అవసరం అందుకే వచ్చింది. నేను దుర్యోధనుడికి మేలు చెయ్యాలి అని స్విచ్ నొక్కేస్తానంటే గురువులు ఒప్పుకోరు. ఇంకోటి కూడ, కుండలినీ శక్తికి. వేదాలలో ఉన్న మంత్రాలకి చాలా మంచి నిజమన కథకి తప్పు అర్థం చెప్తారు. ఏమని చెప్తారో తెలుసా? వేదమంత్రాల్ని సుస్వరంగా మీరు ఉచ్చారణ చెయ్యకపోతే చాలా ప్రమాదాలు వస్తాయి, కొంపలంటుకుపోతాయి అంటారు. ఇంకేం ఉంది, అంతే ఫినిష్! దానికొక కథ చెప్తారు వాళ్ళు. తెలుసా ఏంటో కథ చెప్పేది?

## వృత్తాసుర వృత్తాంతం

ఏం చెప్తారు కథ వాళ్ళు. ఇంద్రుడ్ని చంపటానికి కావలసిన ఒక కొడుకు పుట్టాలి అని వేదమంత్రాలను ఉచ్చారణ చేసి వృత్తాసురుడ్ని కంటాడు. ఆ వేద మంత్రాలను ఉచ్చారణ చెయ్యటంలో కొంచెం పొరపాటు వచ్చి ఇంద్రుడ్ని చంపే కొడుకు కాకుండా ఇంద్రుడు చేత చంపబడే కొడుకుగా మారింది.

## విశ్వకళ్యాణానికే వేదమంత్రాలు పనిచేస్తాయి

ఆ కథ కరెక్ట్. కాని కథకి మనం ఇచ్చుకున్న అర్థం తప్పు. అర్థం ఏంట అంటే వేదమంత్రాలని మీరు చెడుకి

ఉపయోగించుకోదలుచుకున్నా ఉపయోగించుకోలేరు. ప్రకృతిని అధిగమించలేరు. ఇంద్రుడ్ని చంపాలి. ఇంద్రుడు అంటే మనస్సు. ప్రకృతిలో ఉన్నటువంటి దేవతాశక్తులు లేక ప్రకృతిలో ఉన్నటువంటి మంచి శక్తులకు ప్రతినిధి అతను. వేదమంత్రాలను ఉపయోగించి ఆ మంచిని మీరు హతమార్చాలనుకొన్నా, వేదమంత్రాలు మీకు ఉపయోగపడవు. వేదమంత్రాలు మంచికే మేలు చేస్తాయి తప్ప, మీకు మాత్రము ఉపయోగపడవు అని ఆ కథ అర్థము. దానికి అర్థము ఎలా వక్రీకరించి చెప్పి మిమ్మల్ని భయపెట్టారో చూశారా? ఏమీ చేయవు వేదమంత్రాలు. చేయగలుగుతే మంచి చేస్తాయి, లేకపోతే మీకు ఉపయోగపడవు. ఏంచేతంటే విశ్వకళ్యాణ హేతవః వేదాలను గురించి ఏం చెప్తారంటే విశ్వకళ్యాణము కొరకే వ్రాయబడ్డాయి. ఆటోమాటికల్లీ సీల్డ్. ఇప్పుడు న్యూక్లియర్ ఎనర్జీ అవీ అంటే రెండు రకాల ఉపయోగపడుతున్నాయి. వేదమంత్రాలు రెండు రకాల ఉపయోగపడవు. మీరు world peace కావాలి అనుకుంటే, అందరి క్షేమము కావాలనుకుంటే పనిచేస్తాయవి. మీరలా అనుకోరు, పనిచేయవంతే. *అంత కంటే ఏం అవవు. It will be a waste of energy, thats all అంచేత* మీరు ఏమీ కంగారు పడకండి. ఇవంతా (కుండలినీ సాధన మొదలైనవి) హాయిగా చేసుకోవచ్చు మీరు నిశ్చింతగా, హాయిగా.

## అనారోగ్యంతో ఉన్నా అద్భుతంగా పనులు చేసుకోగలుగుతారు

ఒకటి మాత్రము గ్యారంటీ. Health బాగా Improve అవుతుంది. Health Improve అయినా అవకపోయినా, నా స్వానుభవం ఏంటి అంటే మీరు ఫిజికల్‌గా ఎంత హేండీకేప్డ్ అయినా, డాక్టర్ల ప్రకారం మీరు ఎందుకూ పనికిరానివాళ్లు అని చెప్పినా, మీరు అద్భుతంగా పనులు చేయగలుగుతారు. అన్ని పనులు మీరు చేయగలుగుతారు. దానిని నేనే పెద్ద ఉదాహరణ. డాక్టర్ల ప్రకారం నేను బెడ్ మీద ఉండాలి, గత మూడేళ్ళ బట్టి. వాళ్ళ ప్రకారం ఇప్పుడంతే నేను Bed మీదే ఉన్నానేను. మరి. అంచేత ఆ రోగం ఉంటుందో ఉండదో అదివేరే విషయం. కాని ఆ రోగం మిమ్మల్ని బాధించదు అదైనా చాలుగ. ఇది గ్యారంటీ దీనివల్ల.

(ఎడిటర్ - పేజీలో కొంత Space తింటున్నందుకు పరిజనులు క్షమించాలి. హార్ట్ ఎన్‌లార్జ్‌మెంట్ (హృదయాన్ని విశాలం చేసుకొన్నారట) హై బీపీ, షుగరు మొదలైనవాటి కోసం మాష్టారు భోజనం కంటే మాత్రలే ఎక్కువ మింగుతారని మన అనుమానం. అయినా T.J.P.S. కాలేజీలో ఒకవైపు హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ బాధ్యతల్ని నిర్వర్తిస్తూ, వ్యక్తిగత సాధనలు కొనసాగిస్తూ, రచనా కార్యక్రమాన్ని కొనసాగిస్తూ నెలకు కనీసం వారం రోజులు సామూహిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటారు. విశ్వంలో జరగబోతున్న పెనుమార్పులకు ఇంకా ఆయన ఏం చేస్తున్నారో, ఎప్పుడు చేస్తున్నారో ఆయనకే తెలియాలి.

ఇవి కాకుండా ఆయనచుట్టూ చేరి ఆయన శిష్యులమని చెప్పుకునే మనము రామకృష్ణ పరమహంసని అనుక్షణము పరీక్షించిన వివేకానందని ఆదర్శముగా తీసుకుంటున్నాము అనుకొని ఆయన సహనాన్ని, ఆరోగ్యాన్నీ, మానసిక సంతులనాన్ని ఒకరం తర్వాత ఒకరం అనుక్షణం పరీక్షిస్తూ ఉంటాం. ఎలా అంటారేమో, నాకు పాదనమస్కారాలు పెట్టద్దయ్యా అంటే ఆయన ఏదో అర్జంటు పనిమీద హడావుడిగా వెళ్తున్నా నిలబెట్టేసి, ఆయన సహనాన్ని, కాళ్ళ ఆరోగ్యాన్ని పరీక్షిస్తాం. నన్ను డిస్టర్బ్ చేయకండయ్యా అంటే, మీ చేతులతోనే ఈ ప్రసాదం పెట్టండి సార్! మా పిల్లలకి అక్షింతలు వెయ్యండి, నా తలమీద ఒకసారి కొట్టండి అంటూ విసిగిస్తున్నది చాలక అర్ధరాత్రి ఒంటిగంట అయినా రెండు అయినా ఆయన చుట్టూ చేరి జోరిగల్లా ఏదో నస చేస్తూంటాం. భౌతిక కోరికలతో నాదగ్గరికి రాకండి. దానికి స్మర్తుగామి సిద్ధక్షేత్రాన్ని ఉపయోగించుకోండి అని ఆయన అంటూ ఉంటే, అవన్నీ బయటి వాళ్ళకి సార్! మీరు అడిగితే నేను ప్రాణం ఇచ్చేస్తాను కదా! అందుకని నాజ్వరాన్ని, తలపోటుని మీరే భరించండి. నా స్నేహితురాలి బాధలు కూడ మీరే అనుభవించండి సార్ అంటూ ఉంటాం.

ఇంక ఆయన ఇంటిదగ్గర ఉన్నప్పుడైతే, గురువులు ప్రేమస్వరూపులు అంటూ ఉంటారు కదా! అదెంత వరకు నిజమో అని పరీక్షించటానికి ఆయనింటికి చేరి ఏవేం పరీక్షలు చేస్తూ ఉంటామో ఊహించుకోవల్సిందే. ఎంత చెప్పినా అది తక్కువే. పరీక్షల స్థాయిని ఎవరైనా తక్కువగా అంచనా వేస్తే అది మనల్ని అవమానించటమే. గురువు సర్వజ్ఞుడు అంటూ ఉంటారు కదా, మరి ఈయన ఫోన్ ఎందుకు పెట్టించుకున్నారు అనేది పరిశోధించటానికి ఎవరో ఒకరం ఆయనకు continuesగా ఫోన్లు చేస్తూనే ఉంటాం.

ఈ పని చేస్తున్న వారిలో మిమ్మల్నందర్ని కలిపేయడం లేదండోయ్. అబ్బే, ఆ క్రెడిట్ మీ కెందుకు రానిస్తాం? ఆయన్ని ఈ విధంగా పరీక్షించటానికి మేము ఒక స్పెషల్ బృందంగా ఏర్పడ్డాం లెండి? ఈ స్పెషల్ సీక్రెట్ బృందం యొక్క స్పెషాలిటీ ఏంటంటే ఒకరికి తెలియకుండా ఒకరం ఆయన్ని పరీక్షిస్తూ ఉంటాం. కాని ఇంత ఇలాగ మనం ఆయన్ని పరీక్షిస్తూ ఉన్నప్పటి ఆయన మన తాకిడిని తట్టుకోగలుగుతూ ఉన్నారంటే, ఆయన చెప్పే కుండలినీ సాధనే కారణమేమో! అలా అయితే ఈ రెండు సంవత్సరాలలో ఆ కుండలినీ సాధన సంగతి చూసి 2000 తర్వాత ఆయన పని పడదాం)



## కుండలినీ సాధనలో ముఖ్య విషయాలు

| సంఖ్య | చక్రము | తత్వము | తన్మాత్ర | దళాలు | జ్ఞానేంద్రియం | కర్మేంద్రియం | ప్రాణం | ఉప ప్రాణం | రంగు | ఖండం | గ్రంథి | కిరణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | మూలాధారం | పృథ్వి | గంధం | 4 | ముక్కు | గుదా ద్వారం | అపానం | కూర్మం | ఎరుపు | | | 56 |
| 2. | స్వాధిష్ఠానం | జల | రసం | 6 | నాలిక | జననేంద్రియం | వ్యానం | ధనుంజయం | కాషాయం | అగ్ని | రుద్ర గ్రంథి | 62 |
| 3. | మణిపూరకం | అగ్ని | రూపం | 10 | కన్ను | కాళ్ళు | సమానం | కృకులం | పసుపు | | | 52 |
| 4. | అనాహతం | వాయువు | స్పర్శ | 12 | చర్మం | చేతులు | ఉదానం | నాగం | ఆకుపచ్చ | సూర్య | విష్ణు గ్రంథి | 54 |
| 5. | విశుద్ధి | ఆకాశం | శబ్దం | 16 | చెవులు | నోరు | ప్రాణం | దేవదత్తం | నీలం | | | 72 |
| 6. | ఆజ్ఞ | మనస్సు | మనస్సు | 2 | మనస్సు | మనస్సు | మనస్సు | మనస్సు | ఇండిగో | చంద్ర | బ్రహ్మ గ్రంథి | 64 |
| సాధనా విధానం | షట్చక్ర జాగరణ | పంచీ కరణ | | | | | | | | శ్రీవిద్య | గ్రంథి భేదన | 360 |

శరీరంలోని 72 వేల ప్రాణవాహక నాడులలో ఇడ, పింగళ, సుషుమ్న అనే మూడు నాడులు ముఖ్యమైనవి. ఇవి సూర్య, చంద్ర, అగ్ని ద్వారా నిర్దేశింపబడతాయి. సూర్యనాడి విజ్ఞానాన్ని రామాయణం, చంద్రనాడి విజ్ఞానాన్ని మహాభారతం, అగ్ని విజ్ఞానాన్ని నాలుగు వేదాలు తెలుపుతాయి. సూర్యుడు పగలుకి, చంద్రుడు రాత్రికి, అగ్ని సంధ్యాసమయానికి ప్రతీకలు. సూర్యుని 106 కిరణాలు, చంద్రుని 136 కిరణాలు, అగ్ని 118 కిరణాలు కలిపి సంవత్సరం అవుతాయి.

ఈ మూడు నాడుల ద్వారా షట్చక్ర జాగరణ (కుండలినీ జాగరణ) సాధకుడిని కాలాతీత స్థాయికి తీసుకు వెడుతుంది.